

















తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2022



తెలంగాణ ప్రభుత్వము

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2022

ప్రణాళిక శాఖ

ముందుమాట

తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సామాజిక ఆర్థిక ముఖచిత్రాన్ని (Socio Economic Outlook) ని ప్రచురించి బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెడుతుంది. ఇది వివిధ రంగాలలో రాష్ట్రం యొక్క సామాజిక ఆర్థిక స్థితిని తెలియచేస్తు, ఎక్కడైనా అభివృద్ధిలో నిర్దిష్ట అంతరములు మరియు సవాళ్ళు ఉన్నచో వాటిని గుర్తించి, పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలను సూచిస్తుంది. ఇది ప్రభుత్వ విధానాలు మరియు ప్రాధాన్యతా పథకాలు, కార్యక్రమాల సమాచారాన్ని అందిస్తూ వాటి పనితీరును విశ్లేషిస్తుంది. SEO 2022, సంబంధిత విభాగాలలో రాష్ట్రం సాధించిన ప్రధాన విజయాలను ప్రముఖంగా పేర్కొంటున్నది. ఇది జవాబుదారీతనం మరియు పారదర్శకతకు భరోసా కల్పించడంతో పాటు, 'బంగారు తెలంగాణ' సాధనకు వర్తమాన మరియు భవిష్యత్తు మార్గాలను సమగ్రంగా అధ్యయనం చేసే అవకాశాన్ని ప్రభుత్వానికి అందిస్తుంది.

SEO 2022 రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ శాఖల సమాచారం ఆధారంగా తయారు చేయబడింది మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, NITI ఆయోగ్, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే మొదలైన విశ్వసనీయ మరియు స్వయంప్రతిపత్తి సంస్థల సమాచారంతో రూపొందించబడినది. 'బాక్స్ అంశాల' ద్వారా రాష్ట్రంలో లేదా మరెక్కడైనా అమలు చేయబడి విజయవంతమైన కార్యక్రమాలు, పథకాలు, సంస్కరణలు/ఆవిష్కరణల యొక్క అధ్యయనాన్ని వివరించే ప్రయత్నం జరిగింది.

సకాలంలో అవసరమైన సమాచారాన్ని అందించడంలో ప్రభుత్వంలోని వివిధ ప్రధానమైన శాఖల సహకారం అభినందనీయం. SEO 2022 ప్రచురణలో ప్రణాళిక శాఖ సిబ్బంది, కాకతీయ గవర్నెన్స్ ఫెలోస్ (KGF) మరియు సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ (CEGIS) నుండి అంకితభావంతో కూడిన బృందం యొక్క కృషి మరియు ఈ పుస్తక అనువాద ప్రతిని వెలువరించడంలో తమ తోడ్పాటునందించిన తెలంగాణ ఎకనమిక్ అసోసియేషన్ (TEA) సంఘ అధ్యక్షులు ప్రొ. కె. ముత్యం రెడ్డి గారి నేతృత్వంలోని సభ్యులు ఇచ్చిన సహాయ సహకారాలు ప్రత్యేకంగా అభినందనీయం.

ప్రణాళిక శాఖ,
తెలంగాణ ప్రభుత్వము.

విషయ సూచిక

1	**పర్యావలోకనం**	**6**
2	**స్థూల ఆర్థిక ధోరణులు**	**12**
2.1	ఉపోద్ఘాతము	14
2.2	స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి	14
2.3	తలసరి ఆదాయం	17
2.4	రంగాల వారిగా విశ్లేషణ	19
2.5	జిల్లా స్థాయి సూచికలు	22
2.6	ప్రగతి వైపు...	25
3	**పబ్లిక్ ఫైనాన్స్**	**26**
3.1	ఉపోద్ఘాతము	28
3.2	తెలంగాణ తులనాత్మక ఆర్థిక స్వరూపం	28
3.3	తులనాత్మక ద్రవ్య స్వరూపం – వ్యయం	33
3.4	కట్టుబడిన వ్యయం	38
3.5	వనరుల సమీకరణ	38
3.6	ప్రగతి వైపు...	39
4	**వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు**	**40**
4.1	వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు -స్థూల ధోరణులు	42
4.2	భూ వినియోగ విధానం	44
4.3	వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు: ఉత్పత్తి ధోరణులు	46
4.4	ప్రభుత్వ కార్యక్రమాలు	54
4.5	ప్రగతి వైపు...	69
5	**పరిశ్రమలు**	**70**
5.1	రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక రంగం చేయూత	72
5.2	పారిశ్రామిక అభివృద్ధి ప్రోత్సహించుటకు రాష్ట్రం తీసుకున్న ముఖ్య చర్యలు	73
5.3.	వివిధ రంగాల విశ్లేషణ	81
5.4	ప్రగతి వైపు...	87

6	**సేవారంగం**		**88**
	6.1	ఉపోద్ఘాతము	90
	6.2	సేవారంగాల వారి అంతర అంశాలు	90
	6.3	ఉపరంగాల అంతర్వివరాలు	92
	6.4	సేవారంగం నందు ఉపాధి ధోరణలు	104
	6.5	ప్రగతి వైపు...	105
7	**మౌలిక సదుపాయాలు**		**106**
	7.1	ఉపోద్ఘాతము	108
	7.2	రవాణా మౌలిక సదుపాయాలు	108
	7.3	నీటి సరఫరా మరియు పారిశుధ్యం	113
	7.4	విద్యుత్ శక్తి	115
	7.5	సమాచారం (కమ్యూనికేషన్)	121
	7.6	ప్రగతి వైపు...	123
8	**ఆరోగ్యం**		**124**
	8.1	ఉపోద్ఘాతము	126
	8.2	ఆరోగ్య సూచికలో తెలంగాణ పనితీరు	126
	8.3	ఆరోగ్య మౌలిక సదుపాయాలు	128
	8.4	సంక్రమిత – అసంక్రమిత వ్యాధులు	132
	8.5	కోవిడ్ - 19	138
	8.6.	ప్రగతి వైపు...	141
9	**మాతా శిశు సంరక్షణ**		**142**
	9.1	ఉపోద్ఘాతము	144
	9.2	మాతృ సంబంధ ఆరోగ్యం మరియు పోషకాహారం	144
	9.3	శిశు ఆరోగ్యం మరియు పోషకాహారం	148
	9.4	పోషన్ అభియాన్	155
	9.5	గిరి పోషణ - పోషకాహారం పెంపొందిచడానికి ఒక వినూత్న పద్ధతి	155
	9.6	ప్రగతి వైపు...	155

10	**విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధి**	**156**
10.1	మానవ అభివృద్ధి కొరకు విద్య	158
10.2	పూర్వ పాఠశాల మరియు పాఠశాల విద్య	158
10.3	కనీస అక్షర మరియు గణిత సామర్థ్యాలు (**FLN**)	165
10.4	తెలంగాణ లో అభ్యాసన ఫలితాలు	169
10.5	విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి (**PTR**)	170
10.6	అట్టడుగు వర్గాల విద్యార్థుల కొరకు చేపట్టిన కార్యక్రమాలు	171
10.7	ఉన్నత విద్య	174
10.8	కళాశాల విద్య	175
10.9	వయోజన విద్య	175
10.10	నైపుణ్యాల అభివృద్ధి	176
10.11	ప్రగతి వైపు...	179
11	**సంక్షేమం**	**180**
11.1	ఉపోద్ఘాతము	182
11.2	షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీల సంక్షేమం	182
11.3	గృహనిర్మాణం	185
11.4	మహిళా సంక్షేమం	186
11.5	పేదరిక నిర్మూలన	190
11.6	ఆర్థిక సహాయ పథకాలు	192
11.7	అభివృద్ధి మరియు సంస్కృతి యొక్క పరిరక్షణ	193
11.8	వృద్ధులు మరియు వికలాంగుల సంక్షేమం	194
11.9	ప్రగతి వైపు...	195
12	**అడవులు మరియు పర్యావరణం**	**196**
12.1	ఉపోద్ఘాతము	198
12.2	అడవులు	198
12.3	జీవవైవిధ్యం (**Biodiversity**)	204
12.4	కాలుష్య నియంత్రణ	206
12.5	వాతావరణ సంరక్షణ మరియు చర్యలు	209
12.6	ప్రగతి వైపు...	209

13 పంచాయితీ రాజ్ – పల్లె ప్రగతి		**210**
13.1	ప్రజాస్వామ్య వికేంద్రీకరణ మరియు అభివృద్ధి.	212
13.2	తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 అమలు	212
13.3	పల్లె ప్రగతి	216
13.4	మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క గుణాత్మక అంశాలు	217
13.5	గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP)	220
13.6	పంచాయతీ రాజ్ కింద ఇతర కార్యక్రమాలు	224
13.7	ప్రగతి వైపు...	225
14 పట్టణాభివృద్ధి		**226**
14.1	పట్టణ ముఖచిత్రం	228
14.2	పట్టణ మౌలిక సదుపాయాలు	230
14.3	పట్టణ ప్రాంతాలు మరియు ఉద్యోగాలు	233
14.4	పట్టణ ప్రాంతాలు మరియు వాతావరణ మార్పు	238
14.5	పట్టణ ప్రాంతాలు, లింగత్వం	240
14.6	హైదరాబాద్‌ని అభివృద్ధి చేయడం	241
14.7	పట్టణ పరిపాలన	246
14.8	పట్టణాభివృద్ధికి నిధులు	246
14.9	ప్రగతి వైపు...	249
15 పాలన (గవర్నెన్స్)		**250**
15.1	ఉపోద్ఘాతము	252
15.2	సుపరిపాలన కోసం వికేంద్రీకరణ	252
15.3	పౌరపాలన	253
15.4	ప్రజా భద్రత, పోలీసింగ్ మరియు ఖైదీల సంక్షేమం	256
15.5	పాలనకు తోడ్పాటు ఇచ్చే సంస్థలు	259
15.6	పర్యవేక్షణ మరియు మూల్యాంకనం	261
15.7	సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDGs) మరియు పాలన	262
15.8	ప్రగతి వైపు...	263
అనుబంధాలు (Annexures)		**264**

అధ్యాయం

01



పర్యావలోకనం

కోవిడ్-19 కారణంగా గడిచిన రెండేళ్లు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలకు తీవ్ర సవాళ్లుగా మారాయి. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడడం మరియు వివిధ ప్రభావిత సమూహాలకు కనీస జీవనోపాధిని అందించడంపై ప్రధాన దృష్టిని కేంద్రీకరించాయి. ప్రజలకు మంచి ఆరోగ్యం మరియు వివిధ సదుపాయాలను కల్పించడానికి చేసిన ఆర్థిక సహాయం వలన ప్రభుత్వ ఖర్చులు పెరిగి, ఆదాయవనరుల కొరత ఏర్పడి దేశవ్యాప్తంగా ఆర్థిక ఆటంకాలకు దారితీసింది.

ఈ సందర్భంలో, కోవిడ్ మహమ్మారి ద్వారా ఏర్పడిన బహుముఖ సవాళ్లను విజయవంతంగా అధిగమించిన అతి కొన్ని రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా నిలిచింది. ఈ విజయానికి నాలుగు అంశాలు ప్రధాన భూమికను పోషించినట్టుగా చెప్పవచ్చును. అవి :

1. సానుకూల ఆర్థిక వ్యవస్థ (Resilient Economy)

2.సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ (Prudent Fiscal Management)

3.సార్వత్రిక సేవలు అందించడంలోక్రమబద్ధమైన మెరుగుదల (Systemic Improvements in Universal Service Delivery)

4. సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి : (Focused Welfare Initiatives)

సానుకూల ఆర్థిక వ్యవస్థ (Resilient Economy)

కోవిడ్ తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు కూడా, 2020-21 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి ప్రస్తుత ధరల ప్రకారం సానుకూల వృద్ధి రేటును (2.2%) సాధించింది. అయితే ఇదే సమయంలో దేశ స్థూల జాతీయ ఉత్పత్తి 1.4% కి క్షీణించింది. స్థిర ధరల (2011-12) వద్ద 2020-21లో స్థూల జాతీయ ఉత్పత్తి 6.6% కు క్షీణించగా, స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి లో క్షీణత మాత్రం కేవలం 3.5% కి మాత్రమే పరిమితమైంది.

2021-22 సంవత్సరం లో జరిగిన ఆర్థిక పునరుజ్జీవనంతో, రాష్ట్రంతో పాటు జాతీయ ఆర్థిక వ్యవస్థ కూడా పుంజుకొని 'V-ఆకారపు' పునరుద్ధరణను సాధించింది. దీంతో (2011-12)స్థిర ధరల వద్ద స్థూల జాతీయ ఉత్పత్తి 8.9% పెరగగా , స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి 11.2% కి పెరిగి జాతీయోత్పత్తి కంటే 3.6 శాతం ఎక్కువగా నమోదైంది. అయితే 2021-22లోని ప్రస్తుత ధరల ప్రకారం, తెలంగాణ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి 19.1% కు పెరిగింది. మొత్తం మీద కోవిడ్-19 మహమ్మారి వలన ఎదురైన సవాళ్లను తట్టుకొని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిలకడగా కొనసాగుతుంది.

2021-22లో తెలంగాణ నామమాత్రపు తలసరి ఆదాయం (రూ. 2.79 లక్షలు)తో, జాతీయ స్థాయి కంటే 1.86 రెట్లు (రూ.1.50 లక్షలు) ఎక్కువగా ఉండి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యకరంగా అభివృద్ధి పథంలో కొనసాగుతున్నది. 2014-15 మరియు 2021-22 మధ్య ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం యొక్కసమ్మిళిత వార్షిక వృద్ధి రేటు ఆధారంగా రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో సగటు వ్యక్తి ఆదాయం రెట్టింపు అవడానికి పట్టే కాలం భారతదేశం మొత్తానికి 8 నుండి 9 సంవత్సరాలు పడుతుండగా తెలంగాణలో అది కేవలం 5 నుండి 6 సంవత్సరాలు మాత్రమే పడుతుంది.

దేశవ్యాప్తంగా కోవిడ్ 19 ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ, రాష్ట్రంలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు బలంగా ఉన్నాయి. వ్యవసాయ రంగం 2020-21 మరియు 2021-22 లో ప్రస్తుత ధర స్థూల అదనపు విలువలో వరుసగా 12.24% మరియు 9.09% చొప్పున శీఘ్ర వృద్ధిని సాధించింది. 2014-15 మరియు 2021-22 మధ్యకాలంలో 9.75 శాతం పాయింట్ల వృద్ధిరేటుతో తెలంగాణ వ్యవసాయం మరియు అనుబంధ రంగం గత ఏడేళ్లుగా వృద్ధి బాటలో ఉంది. పెట్టుబడి మద్దతు కోసం నగదు బదిలీ (రైతు బంధు), మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు (ఉదా. మిషన్ కాకతీయ), వస్తు రూపేణా పెట్టుబడి మద్దతు మరియు సేకరణ వంటి ప్రభుత్వ విధానాల వల్ల ఇది సాధ్యమైంది.

రైతు బంధు పథకం రూ. 50,000 కోట్ల (రూ. 50,448 కోట్లు), మైలురాయిని దాటింది. 2018 వానకాలం నుండి 2021-22 యాసంగి వరకు 8 సీజన్లలో ఈ పథకం కింద దాదాపు 63 లక్షల లబ్ధిదారులకు పెట్టుబడి మద్దతు అందింది. లాక్‌డౌన్ పరిమితులు ఉన్నప్పటికీ, ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం 2019-20 మరియు 2020-21 మధ్యకాలంలో కనీస మద్దతు ధర తో 252.4 లక్షల మెట్రిక్ టన్నుల వరి మరియు 39.5 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసింది. ముఖ్యంగా, 2019-20 కంటే 2020-21 లో వరి ధాన్య సేకరణలో దాదాపు 27% వృద్ధి సాధించింది. 19వ మరియు 20వ పశు గణన (వరసగా 2012 మరియు 2019) ప్రకారం 22.21% పశుసంపద పెరుగుదలతో రాష్ట్రం అగ్రగామిగా ఉంది.

రాష్ట్రంలో అదనంగా పెరుగుతున్న వరి ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో రైతులకు లాభదాయకమైన ధరలను అందజేయడం కోసం, పంటల వైవిధ్యీకరణ ద్వారా వ్యవసాయ ఆదాయాలలో స్థిరమైన పెరుగుదల కోసం "డిమాండ్ ఆధారిత వ్యవసాయం"ద్వారా రైతులకు మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్‌పామ్ మిషన్ దీనికి ఉదాహరణ. రాబోయే స్వల్పకాలంలోనే 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

2020-21లోని ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ పరిశ్రమల రంగం స్థూల అదనపు విలువ (వృద్ధి రేటు -1.73%) క్షీణతను చవిచూసింది. కానీ 2021-22లో ఈ రంగం గుర్తించదగిన స్థాయిలో 20.23% వృద్ధి చెందింది. సేవల రంగం 2020-21 లో 0.91% వృద్ధి ఉంటె, 2021-22లో ప్రస్తుత ధరల ప్రకారం దాని స్థూల అదనపు విలువ లో 18.32% తో గణనీయమైన వృద్ధిని సాధించింది. ప్రభుత్వ స్నేహపూర్వక పెట్టుబడి విధానాలతో TS-iPASS ద్వారా జాప్యం లేని అనుమతి వ్యవస్థ స్థిరీకరించబడింది. 2021-22లో (జనవరి 2022 వరకు) రూ.6,965 కోట్లు విలువైన పెట్టుబడులతో 3,185 పరిశ్రమలు అనుమతి పొందాయి.

కృత్రిమ మేధస్సు (Artificial Intelligence), బ్లాక్‌చెయిన్ (Block chain) క్లౌడ్ అడాప్షన్(Cloud Adoption) మరియు సైబర్‌సెక్యూరిటీ (Cyber security) వంటి రంగాలలో రాబోయే తరానికి తెలంగాణ చాల అనుకూలమైన రాష్ట్రము. ఇది పెట్టుబడుల ప్రోత్సాహంతో మరియు విధానపరమైన మద్దతు ద్వారా జరుగుతున్నది. ఈ విధానం ద్వారా 2014-15 మరియు 2020-21 మధ్య వరుసగా ఎగుమతులు(రూ.66,276 కోట్ల నుండి రూ.1,45,522 కోట్లకు) మరియు IT రంగంలో ఉద్యోగకల్పన (3,71,774 నుండి 6,28,615కి) రెండింతలు రెట్టింపు అయింది. ఇది 2016లో ప్రారంభించబడిన మొదటి ICT విధానం యొక్క విజయానికి నిదర్శనం. 2021-26 కాలానికి రూపొందించిన రెండవ ICT విధానం నూతన ఆవిష్కరణలు, ఉపాధి మరియు ఎగుమతులను రెట్టింపు చేసే ఆశాజనకమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది.

సేవల రంగం లో పర్యాటకం కూడా ముఖ్యమైన ఉప-రంగం. 2021లో రామప్ప దేవాలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మరియు పోచంపల్లి గ్రామం UNWTO ఉత్తమ ప్రపంచ పర్యాటక గ్రామంగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాయి. ఈ గుర్తింపులు రాష్ట్రంలోని పర్యాటక రంగానికి ప్రేరకంగా నిలిచాయి. ఆర్థిక వ్యవస్థ మరియు ఉపాధిని పెంపొందించడానికి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని వివిధ కార్యక్రమాలతో చురుకుగా ప్రోత్సహిస్తోంది.

సమర్ధవంతమైన ఆర్థిక నిర్వహణ (Prudent Fiscal Management)

గత కొన్ని సంవత్సరాలనుండి భారత ప్రభుత్వ విధానాలు ద్రవ్య బదిలీల సమయం రెండింటిలోనూ అనిశ్చితి పెరుగుతోంది. ఇటువంటి ధోరణులు ద్రవ్య ఒత్తిడిని పెంచినప్పటికీ, మొత్తం రాబడి వసూళ్ళలో 'సొంత పన్ను రాబడి' వాటా గణనీయంగా ఉండటంతో తెలంగాణ రాష్ట్రం మెరుగ్గా ఉంది. 2017-20 మధ్యకాలంలో, రాష్ట్ర సొంత రాబడి (రాష్ట్రం యొక్క స్వంత పన్ను మరియు పన్నేతర ఆదాయం) సగటు రాబడిలో 73.8% వాటాను కలిగి ఉంది. ఇది సాధారణ రాష్ట్రాల సగటు (57.7%) కంటే ఎక్కువ. 2014 మరియు 2020 మధ్య అన్ని సాధారణ రాష్ట్రాల కంటే 'సొంత పన్ను రాబడి' (18.2%)తో తెలంగాణ అత్యధిక సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CAGR)ను నమోదు చేసింది.

మొత్తం ఆర్థిక వృద్ధిని సులభతరం చేయడం మరియు వాణిజ్య పన్నుల శాఖను బలోపేతం చేయడానికి తీసుకున్న ప్రత్యేక చర్యలు, పన్ను చెల్లింపుదారుల వివిధ బాధ్యతలను లెక్కించుటకు సాంకేతిక విశ్లేషణను ఉపయోగించడం మరియు పన్ను వసూలు అధికారుల యొక్క పని పురోగతిని పర్యవేక్షించడం వంటి నిర్దిష్ట చర్యల ద్వారా అత్యధిక సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు నమోదు చేయడం సాధ్యమైంది.

వస్తు సేవల పన్ను (GST) విధానం వల్ల (2.18 లక్షల నుండి 4.89 లక్షలు) ఇంతకు ముందు అమలులో ఉన్న విలువ ఆధారిత పన్ను (VAT) తో పోలిస్తే దాదాపు ఆదాయం రెట్టింపు అయింది. దీనితో పాటు వనరుల సమీకరణపై క్యాబినెట్ సబ్-కమిటీ చేసిన సిఫార్సు ప్రకారం 2019-20తో పోలిస్తే 2021-22 లో భూమి మార్కెట్ విలువలను క్రమబద్ధీకరణ చేయడం మరియు స్టాంప్ డ్యూటీ రేట్ల సవరణల వల్ల స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల యొక్క నెలవారీ ఆదాయం సగటున రెట్టింపు కావడానికి దారితీసింది.

ప్రభుత్వ రాబడి పెంపొందించడానికి పైన పేర్కొన్న కార్యక్రమాలతో పాటు, ప్రభుత్వ ఖజానా నుండి దుబారా లేకుండా నాణ్యమైన వ్యయానికి ప్రభుత్వం కట్టుబడింది. 2017-20 కాలంలో మొత్తం వ్యయంలో, తెలంగాణ అభివృద్ధి వ్యయం వాటా 77.4% ఇది ఇతర సాధారణ రాష్ట్రాలలో కన్నా అత్యధికం. అన్ని సాధారణ రాష్ట్రాల సగటు కేవలం 68.2% మాత్రమే. ఈ అభివృద్ధి వ్యయం రాష్ట్ర ఆదాయాలను పెంచడానికి మరియు అత్యంత బలహీన వర్గాల సంక్షేమ అవసరాలను తీర్చడానికి సహాయపడింది. 2017-20 కాలంలో వెచ్చించిన సగటు తలసరి అభివృద్ధి వ్యయం పరంగా అన్ని సాధారణ రాష్ట్రాలలో తెలంగాణ రెండవ స్థానంలో ఉంది. తెలంగాణ రాష్ట్రం అటువంటి సమర్థత తో కూడిన ఆర్థిక బాధ్యతలను నిర్వర్తిస్తుంది. 2017-20 కాలానికి, స్థూల రాష్ట్ర ఉత్పత్తి నిష్పత్తికి మొత్తం బాకీలు 22.33% వద్ద ఉన్నాయి. ఇది సాధారణ రాష్ట్రాల (27.73%) సగటు కంటే 5.4 శాతం పాయింట్లు తక్కువ.

అభివృద్ధిని వేగవంతం చేయడానికి బడ్జెట్ వనరులను అదనపు బడ్జెట్ వనరులతో భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2014-15 నుండి 2021-22 వరకు (31.1.2022 వరకు), బడ్జెట్ నుండి చేసిన వ్యయం (రూ. 1.67 లక్షల కోట్లు) కాకుండా, రూ. 1.14 లక్షల కోట్లు మూలధన వ్యయం కోసం వెచ్చించబడింది. మొత్తం మూలధన వ్యయం దాదాపు రూ. 2.82 లక్షల కోట్లు, ఇది రాష్ట్ర విభజనకు ముందు 10 సంవత్సరాలలో చేసిన మూలధన వ్యయం కంటే 5 రెట్లు ఎక్కువ. మూలధన వ్యయంలో ఇంత పెరుగుదల అపూర్వమైనది.

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ మరియు మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ అదనపు బడ్జెట్ వ్యయం మద్దతు ఇచ్చింది. వ్యవసాయ

రంగం యొక్క బలమైన వృద్ధిలో ఈ ఖర్చు యొక్క ఫలితాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. ఇది ఇతర రంగాలపై బహుముఖ ప్రభావాన్ని కలిగి ఉంది.

సార్వత్రిక సేవలు అందించడంలోక్రమబద్ధమైన మెరుగుదలలు (Systemic Improvements in Universal Service Delivery)

ప్రజా అవసరాలకు (ఆరోగ్యం, భద్రత, పోషకాహారం, విద్య, నీరు మరియు పారిశుధ్యం వంటి) మెరుగైన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, ప్రభుత్వం అధిక-నాణ్యత కలిగిన ప్రాథమిక సేవలను అందరికి అందుబాటులోకి తీసుకొచ్చింది. అనేక రకాల సేవలు అందించటంలో అత్యుత్తమ ఫలితాల ద్వారా ఇది రుజువు చేయబడింది.

మాత, శిశు ఆరోగ్యం అనే కీలక రంగంలో 2015- 16 మరియు 2019-20 మధ్య జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే సంస్థాగత జననాలు (91.5% నుండి 97% వరకు) ఉండగా ప్రభుత్వ ఆసుపత్రులలోని జననాలలో (30.5% నుండి 49.7% వరకు) మెరుగుదల ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (4 వ, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే మరియు 5 వ, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే) ప్రకారం దేశంలోని మొత్తం కోవిడ్-19 కేసులు సుమారుగా 2.8% నమోదు కాగా దానికి భిన్నంగా, కోవిడ్-19 కేసులలో తెలంగాణ వాటా దాదాపు 1.8% మరియు మరణాలలో దాని వాటా 0.8% కంటే తక్కువగా ఉంది. వలస జనాభాతో సహా కొవిడ్ -19 వ్యాక్సిన్ మొదటి డోస్ 105% కవరేజీని మరియు రెండవ డోస్ 90% కవరేజీని శీఘ్రగతిగా సాధించడంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ యొక్క పటిష్టత కనిపిస్తుంది.

ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి, కొత్త మెడికల్ కాలేజీలు మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 1,200 MBBS సీట్ల సామర్థ్యంతో 8 కొత్త మెడికల్ కాలేజీలు మంజూరు చేయబడ్డాయి. న్యూఢిల్లీ లోని AIIMS వైద్య సదుపాయాల ప్రమాణాలతో సమానంగా తెలంగాణాలో కొత్తగా కార్పొరేట్ స్థాయిలో నాలుగు తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్ (TIMS) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నారు. వరంగల్‌ను ఆరోగ్య నగరంగా , వైద్య పర్యాటక గమ్య స్థానంగా అభివృద్ధి చేస్తామని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి రూ. 1,100 కోట్లు మంజూరు చేశారు..

బస్తీ దవాఖానాల విజయాన్ని అనుసరించి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని సబ్ సెంటర్లను పల్లె దవాఖానలుగా అప్‌గ్రేడ్ చేస్తోంది. తద్వారా గ్రామీణ జనాభాకు వారి పట్టణ సహచరులకు సమానమైన నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉంటాయి. ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే పెద్ద లక్ష్యంతో, దాని స్థితిస్థాపకత మరియు ప్రభావాన్ని నిర్ధారించడానికి, నివారణ మరియు నయంచేసే అంశాలలో ఆరోగ్య పర్యావరణ వ్యవస్థ యొక్క సమగ్ర పరివర్తనకు ప్రభుత్వం పథకాలను సిద్ధం చేస్తుంది.

పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణ ఆరోగ్య ఫలితాలను ప్రభావితం చేసే కీలకమైన అంశాలు. పల్లె ప్రగతి మరియు పట్టణ ప్రగతి అనే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల ద్వారా ప్రజా వ్యవస్థలో ప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు మరియు గ్రామీణ స్థానిక సంస్థలు కొన్ని స్వచ్ఛ సర్వేక్షణ్ రౌండ్‌లలో అత్యున్నత స్థాయి పరిశుభ్రత మరియు సుస్థిరత స్కోర్‌ను 100 శాతం కలిగిఉన్నందున సన్మానించబడ్డాయి. (ఉదా. 100% పట్టణ వార్డులు ఇంటింటికీ చెత్త సేకరణ సౌకర్యాలు కలిగి ఉన్నాయి). మరియు హైదరాబాద్ బహిరంగ మలవిసర్జన రహితమైన (ODF)++ ట్యాగ్‌ని కలిగి ఉంది మరియు 2021లో 'వాటర్ ప్లస్' నగరంగా కూడా ప్రకటించబడింది.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన 11వ లక్ష్యం అయిన సురక్షితమైన బహిరంగ ప్రదేశాలను అందించడంపై దృష్టి పెడుతుంది. మహిళలకు బహిరంగ ప్రదేశాలను సురక్షితం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత. ఈ విషయంలో, మహిళల భద్రత మరియు భద్రతకు భరోసా కల్పించడంలో 'షీ టీమ్స్' విజయవంతంగా పనిచేస్తున్నాయి. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ నిర్వహించిన ప్రభావ విశ్లేషణ అధ్యయనం ప్రకారం, 2020లో, 96% మంది ఈ సేవలూ సంతృప్తికరంగామరియు అంతకంటే ఎక్కువ ఉన్నాయని వ్యక్తపరచినారు.

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేందుకు పర్యావరణ రంగంలో తెలంగాణ కు హరితహారం కింద చేస్తున్న నిరంతర ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, పల్లె ప్రకృతి వనాల కింద, 19,472 గ్రామ పంచాయతీలు మరియు ఆవాసాలలోరూ. 222.06 కోట్లతో దట్టమైన అటవీ రకం తోటలను మరియు రూ. 28.33 కోట్లు వెచ్చించి ప్రతి మండలంలో 5 బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తున్నారు. అర్బన్ ఫారెస్ట్ బ్లాకుల చొరవ కింద, హెచ్ఎండీఏ పరిధిలో 1,60,660 ఎకరాల్లో 188 ఫారెస్ట్ బ్లాక్‌లను ఏర్పాటు చేస్తారు. 2022-23 నుండి పట్టణ స్థానిక సంస్థల బడ్జెట్‌లో 10% హరిత బడ్జెట్ కింద పచ్చదనాన్ని మెరుగుపరచడానికి కేటాయించినందున తెలంగాణ కు హరితహారం మరింత పరిపూర్ణం అవుతుంది ..

ఐక్యరాజ్యసమితి ప్రకారం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో నాణ్యమైన విద్యను అందించడం ప్రధాన అంశం. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే ప్రయత్నాల్లో భాగంగా రూ. 7,289.54 కోట్ల ఆమోదిత బడ్జెట్‌తో మూడేళ్ల వ్యవధిలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి "మన ఊరు-మన బడి/మన బస్తీ-మన-బడి" కార్యక్రమాన్ని 2022 జనవరిలో ప్రారంభించారు. మెరుగైన నిలుపుదల మరియు నమోదు రేట్లకు దారితీసే అనుకూలమైన అభ్యసన వాతావరణాన్ని సృష్టించడం మన ఊరు-మన బడి ప్రధాన లక్ష్యం. దీనికి అదనంగా మౌళిక వసతుల అంశాలతో పాటు, ప్రోగ్రామ్ సామర్థ్యం మరియు జవాబుదారీతనాన్ని మెరుగుపరిచే కార్యక్రమాలు కూడా ఉంటాయి. విద్యపై మహమ్మారి ప్రభావాన్ని గుర్తించి, పాఠశాల మూసివేత కారణంగా విద్యార్థులు ప్రభావితం కాకుండా చూసేందుకు, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ దూరదర్శన్ మరియు T-SAT విద్యా తరగతుల ద్వారా డిజిటల్ పాఠాలను రూపొందించి ప్రసారం చేస్తోంది.

పై వివిధ రకాల సేవలను మెరుగుపరచడంతోపాటు, ప్రభుత్వం తన అత్యంత విలువైన ఆస్తులపై సామాజిక రాబడిని పెంచుకోవడం మరియు శ్రామిక శక్తి పై దృష్టి సారించింది . పంచాయితీ రాజ్, మహిళా & శిశు అభివృద్ధి మరియు వ్యవసాయ శాఖలలో సహాయక పర్యవేక్షణ మరియు పనితీరుకు మెరుగైన కొలమానంపై కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. అదనంగా అన్ని డిపార్ట్మెంట్ లలో కీలకమైన స్థానాల భర్తీకి ప్రాధాన్యత ఇవ్వడం , సిబ్బంది లభ్యత పెంచడం మరియు ఉత్పాదకతను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన ఫలితాలు అందించడానికి పరిపాలనా సంస్కరణల కమిటీ ఏర్పాటు చేయడమైనది.

కొత్త జిల్లాలు మరియు పరిపాలనా విభాగాల ఏర్పాటు పౌరులకు పాలనను మరింత చేరువ చేస్తున్నందున శ్రామికశక్తి పనితీరు కూడా మెరుగుపడుతోంది. మెరుగైన పరిపాలన మరియు సేవల లభ్యత కూడా రాష్ట్రంలో ఉన్నతమైన సేవా ఫలితాలకు దోహదపడే మరో కీలక అంశం. పటిష్టమైన మానవ వనరుల నిర్వహణ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాలకు సిబ్బంది నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయడం, క్రియాశీలక పరిశీలనలో ఉంది.

సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి (Focused Welfare Initiatives)

మొత్తం ఆర్థిక వృద్ధి, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ మరియు మెరుగైన సార్వత్రిక సేవా నాణ్యతను సులభతరం చేయడంతో పాటు, కులం, లింగం, వృత్తిపరమైన మరియు ఇతర వర్గాలలో అట్టడుగున ఉన్న మరియు బలహీన వర్గాల సామాజిక-ఆర్థిక ఫలితాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం స్థిరంగా కార్యక్రమాలను చేపట్టింది. వరుస లాక్‌డౌన్‌ల వల్ల ఆర్థికమరియు పరిపాలనాపరమైన అవరోధాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర సంక్షేమ పథకాలు అంతరాయం లేకుండా కొనసాగాయి. ప్రభుత్వ దృక్కోణానికి అనుగుణంగా పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా చూసుకోవడంపైనే సంక్షేమ కార్యక్రమాల విజయం ఆధారపడి ఉంటుంది.

ఎస్సీ కుటుంబాల మెరుగైన ఆర్థిక స్థితిగతుల కోసం ప్రభుత్వం తెలంగాణ దళిత బంధు పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద ఒక్కొక్క లబ్ధిదారుని కుటుంబానికి ఎలాంటి బ్యాంకుల ప్రమేయం లేకుండా పూర్తి గ్రాంట్‌గా రూ.10 లక్షలు అందిస్తుంది. సాంప్రదాయ వినియోగ ఆధారిత మద్దతుతో పోలిస్తే ఇది దీర్ఘకాలిక ఆదాయ-ఉత్పత్తి కేంద్రీకృత మద్దతు పథకం కావడం ఒక విశేషమైన లక్షణం. జనవరి 2022 వరకు హుజూరాబాద్, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17,626 మంది లబ్ధిదారులకు రూ.2,007.60 కోట్లు విడుదలయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గంలో 100 ఎస్సీ కుటుంబాలను ఎంపిక చేయడం ద్వారా 118 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని విస్తరింపచేయాలని, అంతేకాకుండా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు రూ.300 కోట్లు రాబోయే సంవత్సరాల్లోవిడుదల చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే రోజుల్లో ఈ పథకం దేశంలో సంక్షేమ వ్యయం యొక్క గొప్పతనాన్ని పునర్నిర్వచించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పెంచడం, ఉన్న వాటిని మెరుగుపరచడం ద్వారా వెనుకబడిన వర్గాల విద్యా అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2014 నుండి సాంఘిక సంక్షేమ (134 నుండి 268) మరియు గిరిజన సంక్షేమ (96 నుండి 188) రెసిడెన్షియల్ సంస్థల సంఖ్య రెండింతలు పెరిగింది. అదేవిదంగా BC సంక్షేమ రెసిడెన్షియల్ సంస్థలు (19 నుండి 281) మరియు మైనారిటీ సంక్షేమ సంస్థలు (12 నుండి 204) విపరీతంగా పెరిగాయి. ఈ పాఠశాలల్లో బోధన నాణ్యత మరియు భౌతిక వాతావరణం అత్యుత్తమ ప్రమాణాలతో ఉన్నాయి. ఈ విద్యాసంస్థలలోని విద్యార్థులలో కొందరు భారతీయ సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో (IIT), జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో (NIT) మరియు ఇతర ప్రఖ్యాత సంస్థలలో ప్రవేశాలు పొందారు.

రైతులకు ఆర్థిక మరియు సామాజిక భద్రతను కల్పించడానికి ,ఏదైనా కారణం వల్ల రైతు ప్రాణాలు కోల్పోతే వారిపై ఆధారపడిన వారికి ఆర్థిక ఉపశమనం మరియు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో , రైతు బీమాను 2018 నుండి అమలు చేస్తున్నారు. రైతుపై ఎలాంటి భారం పడకుండా మొత్తం ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుంది మరియు రైతులందరూ, వారి భూమి పరిమాణంతో సంబంధం లేకుండా దీనికి అర్హులు.తన పేరు

నమోదు చేసుకున్న రైతు ఏదైనా కారణం వల్ల మరణిస్తే, 10 రోజులలోపు రూ. 5 లక్షల బీమా సొమ్ము నామినీ ఖాతాలో జమ చేయబడుతుంది. 2018-19 నుండి ప్రభుత్వం రూ.3,763.80 కోట్ల క్లెయిమ్‌ల మొత్తాన్ని 75,276 మృతుల కుటుంబాలకు బదిలీ చేసింది.

అనధికారిక ఆర్థిక వ్యవస్థను అధికారికీకరించడంలో సహాయపడటానికి ఆర్థిక సమ్మేళనం అనేది కీలకమైన విధానం. కోవిడ్-19 లాక్‌డౌన్‌ల తర్వాత అవసరమైన ఆర్థిక వ్యవస్థను అనధికారిక రంగానికి విస్తరించడంలో సహాయపడే విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నది. స్వయం సహాయక బృందాలు మహిళల సాధికారత, జీవనోపాధిని సృష్టించడం ద్వారా ఆర్థిక సమ్మేళనంను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. 2021-22 డిసెంబర్ వరకు రూ. 8,922 కోట్లు గ్రామీణ ప్రాంతాల్లోని 1.89 లక్షల స్వయం సహాయక సంఘాలకు రుణాలుగా పంపిణీ చేయబడ్డాయి. నవంబర్ వరకు పట్టణ ప్రాంతాల్లోని 17,287 స్వయం సహాయక సంఘాలకు రూ. 1,107 కోట్లు రుణాలను పంపిణీ చేయనున్నారు. వీధి వ్యాపారులు కూడా ప్రాధాన్యత కలిగిన వర్గం, నవంబర్ 2021లో చిరువ్యాపారుల వృద్ధికి కేంద్ర సహాయపథకం కింద, 3.4 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు పంపిణీ చేయాలనే లక్ష్యాన్ని సాధించి దేశంలోనే తెలంగాణ మొదటి రాష్ట్రంగా అవతరించింది.

ఆహారం తీసుకోవడం, వైద్య సంరక్షణ, పరిశుభ్రత మరియు పారిశుధ్యం వంటి వాటిలోని అంతరాలను పరిష్కరించడానికి ప్రభుత్వం మహిళలు మరియు పిల్లల కోసం వివిధ పథకాలను అమలు చేస్తుంది. గర్భధారణ సమయంలో మరియు ప్రసవానంతర కాలంలో వేతనాల నష్టాన్ని భర్తీ చేయడానికి 2017లో ప్రారంభించిన కేసీఆర్ కిట్ పథకం కింద తల్లులకు రూ. 12,000 (ఆడపిల్లలకు రూ. 13,000) అందిస్తుంది. ప్రసవం తర్వాత, వారు నవజాత శిశువులను వెచ్చగా మరియు పరిశుభ్రంగా ఉంచడానికి అవసరమైన 15 వస్తువుల (బట్టలు, బేబీ సబ్బులు, బేబీ ఆయిల్ మొదలైనవి) కలిగి ఉన్న కిట్‌ను అందుకుంటారు. 2020-21లో దాదాపు 2.1 లక్షల కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేయగా, 2021-22లో (నవంబర్ 2021 వరకు) దాదాపు 1.5 లక్షల కిట్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత ప్రసవాల శాతం పెరగడం మరియు పథకం ప్రారంభించిన తర్వాత శిశు మరణాల రేటు మరియు మాతాశిశు మరణాల రేటు గణనీయంగా తగ్గడం ఈ పథకం యొక్క విజయం స్పష్టంగా కనిపిస్తుంది.

ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులందరికీ పౌష్టికాహారం,ఆరోగ్యకరమైన భోజనం అందిస్తుంది. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకానికి నిధులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 50:50 విభజించబడ్డాయి. అయితే, మహిళల ఆరోగ్యం మరియు సంక్షేమం దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం రేట్లను పెంచింది ఒక్కో లబ్ధిదారునికి రోజుకు అదనంగా రూ.14, మరియు పాలు మరియు గుడ్లు పొందే రోజుల సంఖ్యను 25 నుండి 30కి పెంచింది. ఈ పథకం 2021-22లో 22 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చింది. 2020-21లో కోవిడ్ తీవ్రంగా ఉన్న సమయంలో అదనంగా 18.24% మంది లబ్ధిదారులు మెరుగైన ప్రయోజనం పొందారు. ఇది అవసరంలో ఉన్న ప్రతి తల్లి మరియు బిడ్డకు చేరడంలో ప్రభుత్వం యొక్క సమర్థతను సూచిస్తుంది.

మంచి ప్రజారోగ్యాన్ని నిర్ధారించడానికి సరైన తాగునీటి సరఫరా, తగినంత పారిశుధ్య సౌకర్యాలు మరియు పరిశుభ్రమైన పరిసరాలతో తగిన గృహ సౌకర్యాల లభ్యత అవసరం. పేదలకు సరసమైన మరియు నాణ్యమైన గృహాలను అందించాలనే లక్ష్యంతో 2 పడకగదుల గృహనిర్మాణ పథకం అక్టోబర్, 2015లో ప్రారంభించబడింది. మంజూరైన 2.91 లక్షల ఇళ్లలో 1.08 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, మిగిలిన ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.

అత్యంత బలహీన వర్గాలకు మద్దతుగా సంక్షేమ చర్యలు మరియు సామాజిక భద్రతా వలయాన్ని విస్తరించేందుకు "ఆసరా" పెన్షన్ పథకం నవంబర్ 2014లో ప్రారంభించబడింది. ఇది సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు, ఫైలేరియా ప్రభావిత వ్యక్తులు, నిస్సహాయులైన నేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, పేద బీడీ కార్మికులు మరియు ఒంటరి మహిళలకు వర్తిస్తుంది. 2021-22 వరకు, 37.34 లక్షల పింఛనుదారులకు రూ.7,078 కోట్లు పంపిణి చేయడం జరిగింది.

రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది. 2014 నుండి ప్రభుత్వం వేసిన బలమైన పునాదుల కారణంగా, ఆర్థిక వ్యవస్థతో పాటు సమాజం COVID-19 మహమ్మారి యొక్క దుష్ప్రభావాలను గణనీయమైన స్థాయిలో తట్టుకోగలిగింది. 2021-22లో ఆర్థిక రాబడి మహమ్మారి పూర్వ స్థాయికి పుంజుకున్నది. ఆర్థిక వృద్ధి ఊపందుకోవడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా కొనసాగుతూ జాతీయ వృద్ధికి దోహదపడుతుంది. ఉపాధి కల్పన మరియు విస్తృత ఆధారిత పంపిణీతో అధిక ఆర్థిక వృద్ధికి అనుబంధంగా ప్రగతిశీల విధానాలను అనుసరించడంలో ప్రభుత్వ చొరవ రాబోయే సంవత్సరాల్లో తెలంగాణ శ్రేయస్సును నిర్ధారిస్తుంది.

అధ్యాయం

02









స్థూల ఆర్థిక ధోరణులు

ముఖ్యాంశాలు

- తెలంగాణ స్థూల రాష్ట్రీయోత్పత్తి (GSDP) 2021-22[1] ఆర్థిక సంవత్సరంలో 19.1% పెరిగింది. దీని విలువ ప్రస్తుత ధరలలో ముందస్తు అంచనాల ప్రకారం రూ. 11. 55 లక్షల కోట్లు.
- తెలంగాణలో 2021-22 ఆర్థిక సంవత్సరం తలసరి ఆదాయం ప్రస్తుత ధరలలో ముందస్తు అంచనాల ప్రకారం రూ.2.8 లక్షలు, ఇది జాతీయ తలసరి ఆదాయం (రూ.1.5 లక్షలు) కంటే రూ.1.3 లక్షలు ఎక్కువ.
- సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CAGR) ఆధారంగా 2014-15 నుండి 2021-22 సం.ల మధ్య కాలంలో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు కావడానికి 5 నుండి 6 సంవత్సరాలు పడుతుందని అంచనావేయగా భారత దేశం యొక్క తలసరి ఆదాయం రెట్టింపు కావడానికి దాదాపు 8 నుండి 9 సంవత్సరాల వరకు వేచి ఉండవలసి ఉంటుంది.
- 2020-21 మరియు 2021-22 సం.ల మధ్య తెలంగాణలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు అదనపు స్థూల విలువ (GVA) (ప్రస్తుత ధరలులో) 9.09% వార్షిక వృద్ధిని సాధించాయి. నేడు ఈ రంగం రాష్ట్ర జనాభాలో 48.4% మందికి ఉపాధి కల్పిస్తున్నది. అందువలన తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో వ్యవసాయ రంగ విజయం కీలకంగా ఉంటుంది.
- కోవిడ్-19 కారణంగా తెలంగాణలోని పరిశ్రమల రంగం వృద్ధి రేటు 2020-21 సం.లో (ప్రస్తుత ధరల ప్రకారం) -1.73% క్షీణించింది. కోవిడ్-19 వ్యాప్తి తగ్గు ముఖం పట్టడం వలన మరియు ప్రభుత్వం తీసుకున్న ప్రోత్సాహక చర్యల వలన 2021-22 సం. (ముందస్తు అంచనాల) ప్రకారం ఈ రంగం గణనీయంగా 20.23% వృద్ధిని సాధిస్తుంది.
- 2020-21 ఆర్థిక సంవత్సరం లో సేవల రంగం కేవలం 0.91% వృద్ధి సాధించగా, 2021-22 సం.లో ప్రస్తుత ధరల ప్రకారం 18.32% గణనీయమైన వృద్ధిని సాధించింది.
- 2020-21 మినహా 2014-15 నుండి 2021-22 వరకు అన్ని సంవత్సరాల్లో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి సేవల రంగం ప్రధాన సహకారం అందించింది.

1 All GSDP, GSVA/GVA, and PCI figures reported for Telangana for the year 2021-22 represent the Advance Estimates (AE). All GDP, GVA and PCI figures reported for India for the year 2021-22 represent the Second Advance Estimates (SAE). Wherever interstate comparisons are carried out, figures reflect Provisional Estimates (PE) released in August, 2021, on account of non-availability of state-wise Advance Estimate data.

2.1 ఉపోద్ఘాతము

పూర్వ కాలంలో సంభవించిన విపత్తుల మాదిరిగానే, COVID-19 అనే మహమ్మారి ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపించినది. ప్రపంచవ్యాప్తంగా, ఈ మహమ్మారి కారణంగా 2020 కంటే 2021 సం.లో అత్యధిక కేసులు, మరణాలు నమోదయ్యాయి. ఈ సందర్భంలో జనవరి 2022లో అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) 2021-22 సంవత్సరంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 4.4% పెరిగే అవకాశం ఉందని వేసిన అంచనాలను ప్రపంచ సామాజిక ఆర్థిక ధృక్పథం (World Economic Outlook[2]) ప్రచురించింది. 2021-22 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు బాటలు పడుతున్న సందర్భంలో, వైరస్ రూపాంతరం చెంది డెల్టా మరియు ఓమిక్రాన్ వంటి కొత్త వేరియంట్లు ఉద్భవించాయి. పర్యావసానంగా ఆర్థిక వ్యవస్థ మరోమారు కుదేలయ్యింది. దీంతో అంతర్జాతీయ ద్రవ్య నిధి వేసిన అంచనాలు సవరించబడ్డాయి. ఆ సంవత్సరానికి వారి మునుపటి అంచనాల కంటే కొద్దిగా తక్కువగా ఉంది.

2.2 స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి (Gross State Domestic Product[3])

ఒక నిర్దిష్ట సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి అయిన తుది సరుకులు మరియు సేవల మొత్తం ద్రవ్య విలువను స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి అంటారు. ఇది అత్యంత ముఖ్యమైన ఆర్థిక సూచికలలో ఒకటి. ఎందుకంటే ఇది ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థ యొక్క పరిమాణం మరియు వృద్ధిపరమైన సమాచారాన్ని అందిస్తుంది.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఏర్పడిన సంక్షోభం నుండి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకోనప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే 2020-21 సం.లో ప్రస్తుత ధరల ప్రకారం స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి పెరుగుదలను సాధించగలిగింది. ఇదే కాలంలో (2020-21) స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి వృద్ధిరేటు స్థూల జాతీయ ఉత్పత్తి వృద్ధిరేటు కంటే ఎక్కువగా ఉంది.

2021-22 సంవత్సరంలో స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి అద్భుతమైన పునరుద్ధరణతో ప్రస్తుత మరియు స్థిరమైన ధరల వద్ద అపారమైన వృద్ధిని కనబరిచింది.

2.2.1. ప్రస్తుత ధరల వద్ద స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి (GSDP at Current Prices)

భారత ప్రభుత్వ గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ 2021-22 సం.లో విడుదల చేసిన ముందస్తు అంచనాల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి విలువ రూ. 11.55 లక్షల కోట్లు (ప్రస్తుత ధరల ప్రకారం) కాగా, గత సంవత్సరంతో పోల్చుకుంటే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 19.1% వృద్ధిరేటును సాధించి COVID-19 మహమ్మారి ప్రభావం నుండి కోలుకునే బలమైన సంకేతాలను ఇస్తోంది.

రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం నుండి తెలంగాణ అభివృద్ధి గమనాన్ని పటం 2.1 వివరిస్తుంది. 2014-15 సం.లో తెలంగాణ వృద్ధిరేటు దేశ వృద్ధిరేటు కంటే 1.0 % అధికంగా ఉంది. ఈ వృద్ధి 2020- 21 సం. నాటికి 3.6 శాతం పాయింట్లకు పెరిగింది. 2021-22 సం.లో దేశ ఆర్థిక వ్యవస్థ కోవిడ్ - 19 మహమ్మారి నుండి క్రమంగా కోలుకోవడంతో ఆ తర్వాత వృద్ధిరేటు అంతరం తగ్గింది. (ఈ అంతరాన్ని భారత దేశం మరియు తెలంగాణ లో ఎలా ఉందో V-ఆకారపు పునరుద్ధరణ పటం 2.1 లో స్పష్టంగా చూడవచ్చు). 2019-20లో ఈ మహమ్మారికి ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే, తెలంగాణ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి 2021-22 సం.లో 21.8% ఎక్కువగా ఉంది. ఇదే కాలానికి భారతదేశ జాతీయ ఉత్పత్తి రెండేళ్లలో 17.8% మాత్రమే పెరిగింది.

ఈ మహమ్మారి 2020-21 సం. మధ్య కాలంలో, 14 సాధారణ కేటగిరీ రాష్ట్రాలలో[4] నమోదైన స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి

2 Source: International Monetary Fund. 2022. World Economic Outlook Update: Rising Caseloads, A Disrupted Recovery, and Higher Inflation. Washington, DC, January.


3 Gross State Domestic Product measures the size of the state's economy. It is a commonly used indicator for the performance of the state's economy. Generally a rapidly increasing GSDP is a sign of a healthy economy. GSDP is the value of all the final goods (e.g. cars, food, furniture) and services (e.g. services provided by barbers, taxi drivers, waiters) produced within the state during the year. Importantly, there are two measures of GSDP: nominal GSDP (GSDP at current prices) and real GSDP (GSDP at constant prices). While nominal GSDP is calculated by using the prices of the current year, real GSDP is calculated by using the prices of some other year designated as the 'base year' (in the context of this chapter, the base year is 2011-12). Therefore, changes in nominal GSDP between years reflect the change in both prices as well as quantity of final goods (e.g. number of cars) and services (e.g. number of haircuts) produced. In contrast, changes in real GSDP reflects only changes in the quantity of goods and services produced, since the same prices are used for all years.

4 General Category states include 18 Indian states of Andhra Pradesh, Bihar, Chhattisgarh, Goa, Gujarat, Haryana, Jharkhand, Karnataka, Kerala, Madhya Pradesh, Maharashtra, Odisha, Punjab, Rajasthan, Tamil Nadu, Telangana, Uttar Pradesh and West Bengal. These 18 states account for approximately 92% of India's population.

పటం 2.1

తెలంగాణ మరియు భారతదేశంలో ప్రస్తుత ధరల ప్రకారం స్థూల జాతీయ ఉత్పత్తి వృద్ధి రేటు (2014-15 నుండి 2021-22 సం.ల వరకు)

GDP growth (%)




Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

పటం 2.2

ప్రస్తుత ధరల ప్రకారం (2020-21) సాధారణ కేటగిరీ రాష్ట్రాల స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి వృద్ధి రేటు (తాత్కాలిక అంచనాలు)

GSDP growth (%)



Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

(తాత్కాలిక అంచనాలు) వృద్ధిరేటు పరంగా తెలంగాణ రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉంది. దీని కోసం గణాంకాలు & కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ[5] డేటాను విడుదల చేసింది (పటం 2.2 చూడండి).


బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకున్న తెలంగాణ కాలక్రమేణా స్థూల జాతీయ ఉత్పత్తి పెరుగుదలకు తోడ్పడింది (చిత్రం 2.3 చూడండి). రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరంలో, తెలంగాణ రాష్ట్రం, స్థూల జాతీయ ఉత్పత్తికి దాదాపు 4.1% వృద్ధిరేటుకు తోడ్పడింది. 2020-21 సం.లో లభించిన సమాచారం ప్రకారం 14 సాధారణ రాష్ట్రాలలో స్థూల జాతీయ ఉత్పత్తికి తెలంగాణ రాష్ట్రం అత్యధిక సహకారం అందించిన 6వ రాష్ట్రంగా నమోదైంది. 2014-15 మరియు 2021-22 సం.ల మధ్య భారతదేశ స్థూల జాతీయ ఉత్పత్తి 4.1% నుండి 4.9%కి పెరిగడానికి రాష్ట్రం యొక్క తోడ్పాటు కూడా ఉంది.

2.2.2 స్థిర ధరల వద్ద స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి (2011-12) (GSDP at Constant (2011-12) Prices)

2021-22 సంవత్సరానికి ముందస్తు అంచనా గణాంకాల ఆధారంగా, స్థిర ధరల (2011-12) వద్ద తెలంగాణ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి గత సంవత్సరం (2020-21) కంటే 11.2% పెరిగింది. 2021-22 సం.లో దేశం వాస్తవ జాతీయ ఉత్పత్తి లో 8.9% పెరుగుదలను కలిగి ఉంది. దీంతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రం యొక్క పనితీరు మెరుగ్గా ఉంది.

పటం 2.3


2014-15 నుండి 2021-22 వరకు ప్రస్తుత ధరల వద్ద భారతదేశ జిడిపి లో తెలంగాణ జిఎస్‌డిపి వాటా



Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

పటం 2.4

తెలంగాణ మరియు భారతదేశంలో స్థిర (2011-12) ధరల వద్ద స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటు (2014-15 నుండి 2021-22)



	2014-15	2015-16	2016-17	2017-18	2018-19 (TRE)	2019-20 (SRE)	2020-21 (FRE)	2021-22 (AE)
Telangana's GSDP at constant prices (in Rs. lakh crore)	4.2	4.7	5.1	5.6	6.1	6.4	6.2	6.9
India's GDP at constant prices (in Rs. lakh crore)	105.3	113.7	123.1	131.5	139.9	145.2	135.6	147.7


Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

5 Goa, Gujarat, Kerala, and Maharashtra are the 4 General Category states for which data for the year 2020-21 was not released by MoSPI. The same applies to all other indicators where MoSPI data for the year 2020-21 has been used.

పటం 2.5

సాధారణ కేటగిరీ రాష్ట్రాల (2020-21) స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి వృద్ధిరేటు స్థిరమైన ధరల (2011-12) వద్ద (తాత్కాలిక అంచనాలు)

GSDP growth (%)



Source: Ministry of Statistics and Programme Implementation (MoSPI), Government of India

రాష్ట్రం ఏర్పడిన సంవత్సరంలో జాతీయ సగటు కంటే వాస్తవ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి తక్కువ వృద్ధిరేటు కలిగి ఉన్నప్పటికీ, దాని వృద్ధిరేటు మరుసటి సంవత్సరం భారతదేశ వృద్ధిరేటు కన్నా 3.6 శాతం పాయింట్లను మించిపోయింది. 2015-16 నుండి ప్రతి సంవత్సరం జాతీయ వృద్ధిరేటు కంటే రాష్ట్ర వాస్తవ వృద్ధిరేటు ఎక్కువగా ఉంది. 2021-22 సం.లో, తెలంగాణ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి వృద్ధిరేటు మరియు భారతదేశ స్థూల జాతీయ ఉత్పత్తి వృద్ధిరేటు మధ్య అంతరం 2.3 శాతం పాయింట్లు. 2020-21 సం.లో మహమ్మారి నేపథ్యంలో, గణాంకాలు & కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం పద్నాలుగు సాధారణ కేటగిరీ రాష్ట్రాల్లో స్థిరమైన (2011-12) ధరల వద్ద స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి (తాత్కాలిక అంచనాలు) వృద్ధిరేటు పరంగా రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉంది. (చిత్రం 2.5 చూడండి)

2.3 తలసరి ఆదాయం[6]

(Per Capita Income)

ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి చేయబడిన అన్ని వస్తువులు, మరియు సేవల విలువను పౌరులందరికీ సమానంగా విభజించినట్లైతే ప్రతి వ్యక్తి కీ అందుబాటులో ఉండే మొత్తమే తలసరి ఆదాయం. 2020-21 సంవత్సరం లో తెలంగాణ నామ మాత్రపు తలసరి ఆదాయం (తాత్కాలిక అంచనాల ప్రకారం రూ. 2,37, 632) తో భారత గణాంక మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ ద్వారా విడుదల చేయబడిన సమాచారం ప్రకారం 14 సాధారణ తరగతి రాష్ట్రాలలో రెండవ అత్యధిక స్థానం లో నిలిచింది.


2021-22 సం.లో, తెలంగాణ తలసరి ఆదాయం (ముందస్తు అంచనాలు) రూ.2.79 లక్షలు. రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం నుండి తెలంగాణా యొక్క తలసరి ఆదాయం స్థిరంగా సగటు జాతీయ తలసరి ఆదాయం కంటే ఎక్కువగా ఉంది మరియు వరుసగా ప్రతి సంవత్సరం దేశ, రాష్ట్ర తలసరి ఆదాయంల మధ్య అంతరం పెరిగింది (పటం 2.6 చూడండి). 2014-15 సం.లో, తెలంగాణ తలసరి ఆదాయం జాతీయ తలసరి ఆదాయం కంటే 1.43 రెట్లు పెరగగా (తెలంగాణ తలసరి ఆదాయం జాతీయ తలసరి ఆదాయం కంటే రూ. 37,457 ఎక్కువ) ఇది 2021-22 సం. నాటికి, 1.86 రెట్లకి పెరిగింది (తెలంగాణ తలసరి ఆదాయం జాతీయ తలసరి ఆదాయం కంటే రూ. 1,28,985 ఎక్కువ). రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి సంవత్సరం భారతదేశం కంటే తెలంగాణ తలసరి ఆదాయం ఎక్కువగా ఉండటమే కాకుండా ప్రతి సంవత్సరం భారతదేశం కంటే ఎక్కువ రేటుతో వృద్ధి చెందింది.

తెలంగాణ మరియు భారత దేశ తలసరి ఆదాయం వృద్ధి రేట్ల పోలిక పటం 2.7 లో చూడవచ్చు. 2020-21 సం.లో, కోవిడ్-19 మహమ్మారి కారణంగా భారతదేశం నామమాత్రపు తలసరి ఆదాయంలో భారీ క్షీణతను (-4.0%) చవిచూడగా తెలంగాణ యొక్క తలసరి ఆదాయం 2021-22 సం.లో

6 Per Capita Income (PCI) measures the amount of money that would be available per person if the total value of all goods and services produced in the economy were to be divided equally among all citizens. An important point to note is that capital goods (e.g. machines) depreciate in value with time. To adjust for this, depreciation is first subtracted from the GSDP before calculating the PCI.

పటం 2.6


తెలంగాణ మరియు భారతదేశంలో ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం (2014-15 నుండి 2021-22)



Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

పటం 2.7

తెలంగాణ మరియు భారతదేశంలో ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం వృద్ధి రేటు (2014-15 నుండి 2021-22)



Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

కూడా (1.6%) పెరిగింది. 2021-22 సం.లో, జాతీయ తలసరి ఆదాయ వృద్ధిరేటు కంటే దాదాపు 0.7 శాతం ఎక్కువగా అంటే 18.8% తో తెలంగాణ రాష్ట్రము తలసరి ఆదాయంలో అత్యధిక పెరుగుదలను సాధించింది.

2014-15 నుండి 2021-22 సం.ల వరకు తెలంగాణ మరియు భారత దేశపు తలసరి ఆదాయపు సమ్మేళిత వార్షిక వృద్ధిరేటు ఆధారంగా (ప్రస్తుత ధరల ప్రకారం) తెలంగాణలోని సగటు పౌరుని తలసరి ఆదాయం దాదాపు 5 నుండి 6 సంవత్సరాలలో రెట్టింపు అవుతుందని ఆశించవచ్చు. అయితే దేశంలోని సగటు పౌరుల తలసరి ఆదాయం రెట్టింపు కావాలంటే దాదాపు 8 నుంచి 9 ఏళ్ల వరకు వేచి ఉండాల్సి ఉంటుంది.

2.4 రంగాల వారిగా విశ్లేషణ (Sectoral Analysis)

2.4.1 రంగాల వారిగా భాగస్వామ్యం (Sectoral Contribution)[7]


రాష్ట్రం యొక్క స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి, ఆ రాష్ట్ర వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలు, పరిశ్రమలు (మైనింగ్ మరియు క్వారీతో సహా) మరియు సేవలు అనే మూడు కీలక రంగాల భౌతిక వస్తూత్పత్తి మరియు సేవల విలువల మొత్తాన్ని కలుపగా వస్తుంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రధానంగా సేవల రంగం తెలంగాణ రాష్ట్ర స్థూల ఆర్థిక వృద్ధికి అత్యధిక సహకారం అందించింది. తర్వాత స్థానంలో పరిశ్రమలు, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు ఉన్నాయి. ముందస్తు అంచనాల ఆధారంగా ప్రస్తుత ధరల ప్రకారం 2021-22 సం.లో తెలంగాణ స్థూల రాష్ట్ర అదనపు విలువలో[8] సేవల రంగం 61.3% వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత పారిశ్రామిక రంగం (20.4%) వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగం (18.3%) వాటాను కలిగి ఉన్నాయి.

అదనపు స్థూల రాష్ట్ర విలువలో ప్రతి రంగం వాటా పటం 2.8 లో చూపబడింది. భారతదేశానికి మూడు రంగాల నుండి వస్తున్న తెలంగాణ అదనపు స్థూల రాష్ట్ర విలువలో వాటాను పటం 2.9. చూపుతుంది.

రాష్ట్రం యొక్క మొత్తం స్థూల రాష్ట్ర అదనపు విలువలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాల వాటా 2014-15 సం.లో 16.3% నుండి 2021-22 సం.లో 18.3%కి పెరిగింది. అయితే వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా జాతీయ అదనపు స్థూల విలువలో చాలా వరకు స్థిరంగా ఉంది (రెండు సంవత్సరాలలో 18.5% కి దగ్గరగా ఉంది). తెలంగాణలో ఈ రంగం పెరుగుదల దాని వృద్ధిరేటులో గణనీయమైన ప్రగతి సాధించింది. 2014-15 సం.లో వృద్ధిరేటులో 0.66% తో ప్రతికూలంగా ఉన్న ఈ రంగం 2021-22 సం.లో భారీగా పెరిగి 9.09% కి చేరింది (పటం 2.10 చూడండి).

పటం 2.8


2014-15 నుండి 2021-22 వరకు ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ అదనపు స్థూల రాష్ట్ర విలువలో రంగాల వారి వాటా



Source: Ministry of Statistics & Programme Implementation, GoI

పటం 2.9

2014-15 నుండి 2021-22 వరకు ప్రస్తుత ధరల వద్ద భారతదేశ అదనపు స్థూల రాష్ట్ర విలువలో రంగాల వారి వాటా



Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

7 Traditionally, the three sectors discussed are the primary, secondary and tertiary sectors, where the primary sector comprises the 'Agriculture and Allied Sectors', and 'Mining & Quarrying', the secondary sector comprises 'Construction', 'Manufacturing', and 'Electricity, Gas, Water Supply & other Utility Services', and the services sector comprises 'Trade, Repair, Hotels and Restaurants', 'Transport, Storage, Communication & Services related to Broadcasting', 'Financial Services', 'Real Estate, Ownership of Dwelling, & Professional Services', 'Public Administration', and 'Other Services'.

In this chapter, we divide the economy into the agriculture and allied sectors (primary sector minus the mining and quarrying subsector), the industrial sector (secondary sector plus the mining and quarrying subsector), and the services sector (tertiary sector).

8 The Gross Value Added (GVA) of any unit (sector, sub-sector, firm, etc) measures the contribution of that unit to the overall output of a country or state. It is calculated by subtracting the value of all intermediate goods and services from the total value of units output. This is done to remove any 'double counting'. For instance, assume that a firm buys oranges and sells orange juice. The value of the oranges should be subtracted while calculating the firm's gross value added, as this is already included in the final value of the orange juice.

పటం 2.8 మరియు 2.9 లో పొందుపరిచిన గణాంకాల ప్రకారం పారిశ్రామిక రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థ కంటే తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు తక్కువ తోడ్పాటును అందించినది. అయినను, రాష్ట్రంలో పారిశ్రామిక రంగం చాలా ఉత్సాహంగా ఉంది. ఉపాధి కల్పనకు మరియు ఇతర రంగాలలో ఉత్పాదకతను పెంచడానికి పారిశ్రామిక అభివృద్ధి చాలా కీలకమని తెలంగాణ ప్రభుత్వం గుర్తించినందున, పారిశ్రామిక రంగం స్థిరమైన వృద్ధిని సాధించడానికి అనేక చర్యలు చేపట్టింది. ఇందులో TS- iPASS వంటి వ్యాపార సంస్కరణలు, T-IDEA మరియు T-PRIDE వంటి వ్యవస్థాపక పథకాలు మరియు ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్‌లు, TS-Globalinker వంటి కార్యక్రమాల తోపాటు SAP మరియు Sapio Analytics వంటి ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యాలతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడుల సానుకూల ప్రభావం రాబోయే కొద్ది సంవత్సరాల్లో కనిపిస్తుంది. అనేక సంవత్సరాల పాటు ఈ ప్రయోజనాలు రాష్ట్రానికి అందుతాయి. ఈ పథకాల వివరాలు పరిశ్రమల అధ్యాయంలో చర్చించబడ్డాయి.

తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటైన సేవల రంగం 2021-22 సం.లో స్థూల అదనపు విలువ 61.3% వాటాను కలిగి ఉంది. ఇదే రంగంలో భారత దేశ అదనపు స్థూల విలువ (52.8%) కంటే రాష్ట్రం యొక్క అదనపు స్థూల విలువ (61.3%) వాటా ఎక్కువగా ఉంది.


2.4.2 రంగాల వారిగా వృద్ధి రేట్లు (Sectoral Growth Rates)

పటం 2.10 తెలంగాణ మరియు భారతదేశానికి 2014-15 నుండి 2021-22 సం.ల వరకు ప్రస్తుత ధరల ప్రకారం రంగాల వారీగా వృద్ధిరేటును ప్రతిబింబిస్తుంది. పరిశ్రమలు మరియు సేవల రంగాలు కొవిడ్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, భారతదేశంలో 2021-22 సంవత్సరంలో గత సంవత్సరం విలువల కంటే పుంజుకుంది. 2020-21 సం.లో వరుసగా -1.63% మరియు -4.65% నుండి 2021-22 సం.లో 25.93% మరియు 17.57%కి పెరిగింది. భారతదేశంలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు 2021-22 సం.లో 9.83% వృద్ధిని సాధించాయి. (పటం 2.10 చూడండి).

తెలంగాణలో, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు ప్రస్తుత ధరల ప్రకారం అదనపు స్థూల అదనపు విలువలో 2020-21 మరియు 2021-22 సం.లలో వరుసగా

పటం 2.10

తెలంగాణ మరియు భారతదేశంలో ప్రస్తుత ధరల ప్రకారం రంగాల వారీగా అదనపు స్థూల విలువ వృద్ధి రేటు (2014-15 నుండి 2021-22)




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

12.24% మరియు 9.09% వృద్ధిని నమోదు చేశాయి (పటం 2.10 చూడండి). గ్రామీణ తెలంగాణకు వెన్నెముకగా ఉన్న 'వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు' రాష్ట్ర జనాభాలో 48.4% మందికి ఉపాధి కల్పించడం గమనార్హం. అందువల్ల, తెలంగాణ రాష్ట్రంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో ఆర్థికంగా అభివృద్ధిని సాధించడం చాలా కీలకం.

2014-15 మరియు 2021-22 సం.ల మధ్యకాలంలో ప్రస్తుత ధరల ప్రకారం వృద్ధి రేటు 9.75 శాతం పాయింట్ల పెరుగుదలతో గత ఏడు సంవత్సరాలుగా వ్యవసాయం మరియు అనుబంధ

పటం 2.11

(2011-12 ఆధారిత సంవత్సరం) తెలంగాణ సాధారణ పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (IIP)



Source: Directorate of Economics and Statistics, Government of Telangana

రంగం వృద్ధి బాటలో ఉంది. 2020-21 సం.లో మహమ్మారి గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు కూడా ఈ రంగం వృద్ధిరేటు భారతదేశం కంటే ఎక్కువగా ఉంది. 2020-21 సం.లో దేశంలోని వ్యవసాయం మరియు అనుబంధ రంగం 7.48% వృద్ధి చెందగా, తెలంగాణ వ్యవసాయం మరియు అనుబంధ రంగం ప్రస్తుత ధరల ప్రకారం 12.24% వృద్ధిని సాధించింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు మిషన్ కాకతీయ వంటి కొత్త నీటిపారుదల పథకాలు మరియు రైతు బంధు పథకం, భీమా పాలసీలు (రైతు భీమా) మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 24x7 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా వంటి వినూత్న వ్యవసాయ మద్దతు విధానాలతో సహా అనేక అంశాల ద్వారా ఈ వృద్ధి సాధించబడింది.

రైతు బంధు పథకం వంటి విధానాలు ప్రాథమిక రంగానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, ద్వితీయ మరియు తృతీయ రంగాలపై కూడా ప్రభావం చూపాయి. ఉదాహరణకు రైతు బంధు కింద రైతుల ఖాతాల్లోకి ప్రత్యక్ష ప్రయోజన బదిలీ విధానంలో రైతుల చేతుల్లో నగదును పెంచడానికి దారి తీశాయి. తద్వారా వ్యవసాయేతర రంగాలలో కూడా ప్రభావాన్నిసృష్టించారు. పారిశ్రామిక రంగం ద్వారా ఉత్పత్తి చేయబడిన వస్తువులను కొనుగోలు చేయడానికి మరియు సేవలను పొందేందుకు రైతులు నగదును ఉపయోగించారు.

2021-22 సం.లో తెలంగాణలో పారిశ్రామిక రంగం కోవిడ్ ప్రభావం నుండి కోలుకొని బలమైన వృద్ధిని చూసింది. అంతకుముందు సంవత్సరం కంటే 20.23% వృద్ధి చెందింది (పటం 2.10 చూడండి). ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా పారిశ్రామిక రంగంలోని ఉప రంగమైన తయారీ రంగమే ఉద్యోగాల కల్పనకు కీలకమైంది. ఈ ఉత్పాదక రంగం తెలంగాణలో 2021-22 సం.లో బాగా పుంజుకొని వార్షిక వృద్ధి రేటు 28.59% సాధించినది. భారతదేశంలో ఈ ఉప-రంగం వృద్ధి రేటు 2021-22 సం.లో 22.78% ఉంది. ఇది తెలంగాణ వృద్ధి కంటే 5.81 శాతం తక్కువ. అదే సమయంలో, తెలంగాణలో గనులు మరియు తవ్వకం ఉప రంగాలు 13.24% వృద్ధిని సాధించాయి. ఆ తర్వాత నిర్మాణ ఉప రంగం 10.38% వృద్ధిని సాధించింది. విద్యుత్ ఉపరంగం 7.38% వృద్ధిని సాధించింది.

పారిశ్రామిక కార్యకలాపాలలో పుంజుకోవడం పారిశ్రామికోత్పత్తి సూచిక (IIP)[9] లో కూడా ప్రతిబింబిస్తుంది. నెలవారీ పారిశ్రామికోత్పత్తి సూచిక 2020 లో మూడు ఉపరంగాలలోని (మైనింగ్, తయారీ మరియు విద్యుత్ వినియోగాలు) విలువతో పోల్చితే 2021-22 ఆర్థిక సంవత్సరంలోని అదే నెలల విలువలతో పోలిస్తే పారిశ్రామిక రంగం పుంజుకున్నట్టుగా తెలుస్తుంది (పటం 2.11 చూడండి). ఏప్రిల్ 2021 సం.లో, పారిశ్రామిక ఉత్పత్తి యొక్క సాధారణ సూచిక ఏప్రిల్ 2020 విలువ కంటే 97.4% అధికంగా ఉంది. 2021 సం. తరువాత అన్ని నెలల్లో ఈ రంగాలలో ఏటేట వృద్ధి మధ్యస్తంగా ఉంది. కానీ ఈ 3 ఉప రంగాలలో మాత్రం చాల నెలల వృద్ధి ధనాత్మకంగా నిలకడగా ఉంది. ఇది పారిశ్రామిక రంగం కింద ఉన్న అన్ని ఉప-రంగాల బలమైన పునరుద్ధరణను ప్రతిబింబిస్తుంది.

తెలంగాణ రాష్ట్రం, 2020-21 సం.తో పోలిస్తే 2021-22 సం.లో

9 The Index of Industrial Production (IIP) is a composite indicator that measures the short-term changes in the volume of production of a basket of industrial products during a given period, with respect to that in a chosen base period. The index is computed and published by the Central Statistical Organisation (CSO) on a monthly basis.

సేవరంగంలో అధిక జనసాంద్రత గల 'హోటల్స్ మరియు రెస్టారెంట్లు' ఉపరంగంలో అదనపు స్థూల విలువ వృద్ధి 29.94% పెరుగగా వాయు రవాణా ఉప రంగంలో 13.31% మరియు రైల్వేలు, 10.34% పెరుగుదల సాధించాయి. ఇతర ఉప రంగాలైనటువంటి కమ్యూనికేషన్ మరియు ప్రసారానికి సంబంధించిన సేవలు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, 'రియల్ 'ఎస్టేట్, నివాసం మరియు వృత్తిపరమైన సేవల యాజమాన్యం వంటి ఇతర ఉప-విభాగాలలో వరసగా 2021-22 సం.లో 21.10%, 19.58% మరియు 14.40% స్థూల అదనపు విలువలో వార్షిక వృద్ధి సాధించి కోవిడ్ మహమ్మారి తగ్గుదల తర్వాత బలమైన పునరుద్ధరణను సాధించింది.

సేవల రంగంలో వృద్ధిని పునరుద్ధరించే లక్ష్యంతో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ఇది ప్రత్యక్ష పరిణామం. IT / ITeS రంగాలను ద్వితీయ శ్రేణి పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేలా ప్రోత్సహించడానికి "తెలంగాణ IT ఇన్వెస్ట్ మెంట్ వింగ్" ఏర్పాటు, వ్యవసాయ ఆవిష్కరణల (AI4AI) చొరవ కోసం కృత్రిమ మేధస్సును ప్రారంభించడం, బ్లాక్‌చెయిన్ కార్యక్రమాలను ప్రోత్సహించడం మహిళా పారిశ్రామికవేత్తల హబ్ (WE-హబ్) మరియు ప్రభుత్వ ఇంక్యుబేటర్లకు నిధులు సమకూర్చడం వంటివి ఇందులో ఉన్నాయి.

పట్టిక 2.1

పట్టిక 2.1 తెలంగాణలో ఉప రంగాల పారిశ్రామికోత్పత్తి సూచిక వృద్ధి రేటు (%) (2020-21 నుండి 2021-22)

Growth (%)

Less than 0 | 1 to 10 | 11 to 50 | 51 to 100 | Above 100

	Mining and Quarrying	Manufacturing	Electricity	General
April	149.4	39.6	111.1	97.3
May	58.6	1.1	29.3	29.0
June	143.8	13.3	10.4	31.2
July	3.3	5.5	4.2	4.3
August	16.6	17.4	9.4	11.9
September	3.5	7.1	-5.0	-2.0
October	64.8	27.8	14.4	25.0

2.4.3 అదనపు స్థూల విలువ వృద్ధి రేటుకు రంగాల భాగస్వామ్యం

(Sectoral Contribution to Growth Rates of Gross Value Added)

2014-15 నుండి 2021-22 సం. వరకు తెలంగాణ మరియు భారతదేశంలో ప్రస్తుత-ధరల ప్రకారం అదనపు స్థూల విలువ వృద్ధికి వ్యవసాయ మరియు దాని అనుబంధరంగాలు, పరిశ్రమలు , సేవారంగం అనే మూడు రంగాల తోడ్పాటు పటం 2.12 ప్రతిబింబిస్తుంది. తెలంగాణలో, 2020-21 సంవత్సరం మినహా, అదనపు స్థూల రాష్ట్రీయ విలువ వృద్ధి ప్రధానంగా సేవల రంగ వృద్ధి ద్వారా పెరిగింది. 2016-17 సం. నుండి తెలంగాణ ప్రభుత్వం ద్వారా ప్రోత్సహించబడుతున్న రైతు బంధు మరియు రైతు భీమా పథకాలచే వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలు పునరుజ్జీవనం చెంది ఆర్థిక వృద్ధికి ప్రధాన తోడ్పాటును అందిస్తున్నాయి.

భారతదేశానికి కూడా, 2020-21 సం. మినహా అన్ని సంవత్సరాల్లో సేవల రంగం దేశ ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదక శక్తిగా ఉంది. 2021-22 సం.లో పరిశ్రమలు మరియు సేవల రంగాలు జాతీయ స్థాయిలో ఆర్థిక వృద్ధిని సాధించాయి.


2.5 జిల్లా స్థాయి సూచికలు (District-level Indicators)

2.5.1 జిల్లా స్థాయి స్థూల ఉత్పత్తి (Gross District Domestic Product)

స్థూల రాష్ట్రీయ ఉత్పత్తికి జిల్లా స్థాయి వాటా (Contribution) అనేది రాష్ట్రంలోని వివిధ జిల్లాల సాపేక్ష ఆర్థిక పరిమాణాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ముఖ్యమైన సాధనం (పటం 2.13 చూడండి). తెలంగాణ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తికి జిల్లావారిగా అందించే వాటా(Contribution) ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు వేరుగా ఉంటుంది. COVID-19 మహమ్మారి యొక్క ప్రభావం తో జిల్లాలలో స్థూల జిల్లా ఉత్పత్తిలో అత్యధిక వ్యత్యాసలను చూపించింది. అయితే, COVID-19 కారణంగా ఆర్థిక క్షీణత కనపడినప్పటికి, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 22 జిల్లాలు 2020-21 సం.లో తమ స్థూల జిల్లా ఉత్పత్తిలో సానుకూల వృద్ధిని సాధించాయి. 33 జిల్లాలలో 26 జిల్లాల వృద్ధిరేటు ఆ సంవత్సర జాతీయ వృద్ధిరేటు (-1.4%) కంటే

పటం 2.12

తెలంగాణ స్థూల రాష్ట్రీయ అదనపు విలువ వృద్ధికి ప్రస్తుత ధరల ప్రకారం వివిధ రంగాల సహకారం (2014-15 నుండి 2021-22)



పటం 4.11A

వరి మరియు పత్తి విస్తీర్ణం 2015-16 మరియు 2020-21 మధ్య (లక్ష ఎకరాల్లో)



పటం 4.11B


వరి మరియు పత్తి ఉత్పత్తి 2015-16 మరియు 2020-21 మధ్య (లక్ష మెట్రిక్ టన్నులు)



Source: Directorate of Economics and Statistics, GoTS

పటం 4.10B

మొక్కజొన్న మరియు కందుల ఉత్పత్తి 2015-16 మరియు 2020-21 మధ్య కాలంలో (లక్ష మెట్రిక్ టన్నుల లో)



Source: Directorate of Economics and Statistics, GoTS

అయితే, 2018-19 మరియు 2019-20 మధ్య పప్పుధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటును పరిశీలిస్తే, తెలంగాణ జాతీయ స్థాయిలో 4వ స్థానంలో నిలిచింది. జాతీయ వృద్ధి రేటు 4.3%తో పోలిస్తే తెలంగాణ వృద్ధి రేటు 20.49% అధికం. వివిధ సంవత్సరాలలో మొక్కజొన్న మరియు కందుల యొక్క మొత్తం ఉత్పత్తి వివరాలను పటం 4.10Bలో చూపబడింది.

4.3.4 గడిచిన సంవత్సరాలలో ప్రధాన పంటల దిగుబడి


రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యతను పెంచడంలో నిరంతర ప్రయత్నం చేయడం వలన వివిధ పంటల విస్తీర్ణం మరియు ఎకరానికి దిగుబడి పెరగడానికి దారితీసింది పటం 4.12 లో 2015-16మరియు 2020-21 మధ్య ప్రధాన పంటల దిగుబడి ధోరణులను తెలుసుకోవచ్చు .

4.3.5 ఎరువుల వినియోగం

సాగులో ఉన్న భూమి యొక్క విస్తీర్ణం, పంట రకం, పంట విధానం మరియు పంట సాంద్రత , నేల రకం మరియు దానిస్థితి, వ్యవసాయ-వాతావరణ పరిస్థితులు, రైతుల కొనుగోలు సామర్థ్యం, నీటిపారుదల మరియు ఇతర అంశాలు ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని నిర్ణయిస్తాయి. రాష్ట్రంలో ప్రధాన ఎరువుల వినియోగం 2018లో 28 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2020లో 39 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. 2019-20 మరియు 2020-21 మధ్య జిల్లాల్లో ఎరువుల వినియోగ శాతం వృద్ధిని పటం 4.13 లో చూడవచ్చు. జిల్లాల మధ్య చూసినప్పుడు వరంగల్ అర్బన్ -51.68% వృద్ధి రేటు ఉండగా మహబూబాబాద్ మరియు సిద్దిపేట జిల్లాలు ఎరువుల వినియోగ వృద్ధి అత్యధిక స్థాయిలో పెరిగింది.

పటం 4.12


2015-16 మరియు 2020-21 మధ్యకాలంలో సంవత్సరాల వారిగా ప్రధాన పంటల దిగుబడి



Source: Directorate of Economics and Statistics, GoTS

పటం 4.13

జిల్లాలవారిగా 2019-20 మరియు 2020-21 మధ్య ఎరువుల వినియోగంలో పెరుగుదల శాతం



State average 19.0

District	Change in fertiliser consumption (%)	District	Change in fertiliser consumption (%)
మహబూబాబాద్	143.6	మహబూబ్ నగర్	25.2
సిద్దిపేట	123.2	నాగర్ కర్నూల్	24.4
సంగారెడ్డి	92.6	భద్రాది – కొత్తగూడెం	21.7
నిర్మల్	92.2	సూర్యాపేట	20.1
జయశంకర్	89.0	పెద్దపల్లి	16.2
వరంగల్ రూరల్	75.8	ఖమ్మం	10.6
కుమరం భీమ్	68.7	రంగారెడ్డి	10.5
జనగాం	60.5	జోగులాంబ – గద్వాల్	5.7
మంచిర్యాల	49.5	నిజామాబాద్	-3.4
జగిత్యాల	47.7	మెదక్	-15.7
యాదాద్రి – భువనగిరి	46.1	ఆదిలాబాద్	-19.2
రాజన్న సిరిసిల్ల	43.4	ములుగు	-22.5
కామారెడ్డి	36.4	కరీంనగర్	-31.8
నల్గొండ	36.2	నారాయణ్ పేట్	-47.8
వనపర్తి	31.6	వరంగల్ అర్బన్	-51.7
వికారాబాద్	29.2	మేడ్చల్ – మల్కాజ్గిరి	-52.5

Note: Districts arranged in descending order of increase in gross sown area.
Source: Department of Agriculture, GoTS

4.3.6 ఉద్యాన వనాలు


రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం 2020-21లో, 11.57 లక్షల ఎకరాలు. దీని ఉత్పత్తి 59.03 లక్షల మెట్రిక్ టన్నులు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన పంటలు మొత్తం వ్యవసాయ విస్తీర్ణంలో (214.48 లక్షల ఎకరాలు) 5.39% వాటాను కలిగి ఉంది. అయితే ఈ రంగం ఉత్పత్తుల విలువ 26% (వ్యవసాయ పంటల విలువ రూ.89,058 కోట్లు, ఉద్యాన పంటల విలువ రూ.22,774 కోట్లు). ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం 2015-16 మరియు 2020-21 మధ్య 304% (2015-16లో 3.8 లక్షల ఎకరాల నుండి 2020-21 నాటికి 11.57 లక్షల ఎకరాలకు) వృద్ధి చెందింది. మామిడి, తీపి నారింజ, యాసిడ్ లైమ్, జామ, దానిమ్మ, టమాటా, బెండకాయ, ఆయిల్‌పామ్, జీడిపప్పు, మిరపకాయలు మరియు పసుపు రాష్ట్రంలోని ప్రధాన ఉద్యాన పంటలు. 2020-21లో, మొత్తం ఉద్యాన పంటలఉత్పత్తి 59.03 లక్షల మెట్రిక్ టన్నులు, ఇది 2015-16తో పోలిస్తే 101% పెరిగింది.

4.3.7 తెలంగాణలో పశుసంపద రంగం

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 29 లక్షల కుటుంబాలు తమ జీవనోపాధి కోసం పశుసంపద రంగంలో నిమగ్నమై ఉన్నాయి.

పటం 4.14

ప్రధాన ఉద్యాన పంటల ఉత్పత్తి 2015-16 మరియు 2020-21లో (లక్షల మెట్రిక్ టన్నులలో)



Source: Horticulture Department, GoTS


గ్రామీణ మరియు పాక్షిక పట్టణ ప్రాంతాలకు అత్యంత లాభదాయకమైన మరియు ఆదాయాన్ని అందించే రంగాలలో ఒకటిగా పశుసంపద రంగం అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రంలో పశుసంపద 2012 నుండి 2019 మధ్య కాలంలో 22.09% వృద్ధితో 26.7 మిలియన్ల నుండి 32.6 మిలియన్లకు పెరిగింది. ఇదే కాలంలో భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాలలో పశుసంపద పెరుగుదలలో తెలంగాణ, పశ్చిమ బెంగాల్ తర్వాత రెండవ స్థానంలో ఉంది. 2012 మరియు 2019 మధ్య (19వ మరియు 20వ పశుగణన) పశువుల సంపద మార్పును పటం 4.15 చూపిస్తుంది.

పశు సంపద లో, తెలంగాణ గొర్రెల సంపద 19.1 మిలియన్లతో మొదటి స్థానంలో ఉంది. 2012 నుండి 2019 మధ్య కాలంలో గొర్రెల సంపద 48.51% పెరిగింది. 2019-20 వాస్తవ అంచనాల ప్రకారం, పశువుల రంగంలో స్థూల అదనపు విలువ మొత్తంలో పాలు మరియు మాంసందాదాపు 76%ఉంది. పటం 4.16 లో ప్రతి ఉప-రంగంకు మరియు స్థూల అదనపు విలువ వివరాలు తెలుపుతుంది.

తెలంగాణ రాష్ట్రంలో, పశువుల ద్వారా ఉత్పత్తి చేయబడిన స్థూల ఉత్పత్తి విలువ సంవత్సరాల నుండి క్రమంగా పెరిగింది. 2014-15లో రూ.36,886 కోట్ల నుంచి 2020-21(తాత్కాలిక అంచనాలు) ప్రకారం రూ.1,04,832 కోట్లకు గణనీయంగా పెరిగింది. ఈ ధోరణులను పటం 4.17లో చూడండి.

పటం 4.15


పశువుల సంపద లో2012 మరియు 2019 మధ్య మార్పు శాతం



Source: 20th Livestock Census, GoI

పటం 4.16


తెలంగాణలో పశువుల స్థూల ఉత్పత్తి విలువ విభజన (2019-20)



Source: Animal Husbandry Department

పటం 4.17

తెలంగాణలో 2014-15 నుండి 2020-21 మధ్య పశుసంపద రంగానికి సంబంధించిన స్థూల ఉత్పత్తి విలువ ధోరణులు



Source: Animal Husbandry Department

4.4 ప్రభుత్వ కార్యక్రమాలు

రైతు ఆత్మహత్యలు, తీవ్ర రుణభారం మరియు నీటిపారుదల సౌకర్యాల కొరత వంటి గత బాధల నుండి తెలంగాణ వేగంగా బయటపడి, వ్యవసాయ రంగంలో రైతు స్నేహపూర్వక కార్యక్రమాలకు నమూనాగా మారింది. రైతు బంధు మరియు రైతు బీమా వంటి పథకాలు ఐక్యరాజ్యసమితిలో ప్రశంసలు పొందాయి. అలాగే వీటిని కేంద్ర ప్రభుత్వం మరియు ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి స్థూల రాష్ట్రీయ అదనపు విలువ లో ప్రాథమిక రంగం వాటా స్థిరంగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు పథకం, కొత్త నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం(ప్రధాన మరియు మధ్యతరహా) వంటి వాటిని బలోపేతం చేయడం మరియు ఇప్పటికే ఉన్నవాటిని క్రమబద్ధీకరించడం, వ్యవసాయానికి 24x7 ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, పశుసంపద మరియు మత్స్య పెంపకాన్ని ప్రోత్సహించడం, గొర్రెల పంపిణీ పథకం మొదలైన వాటి ఫలితంగా రాష్ట్రంలో హరిత, తెలుపు మరియు నీలం విప్లవాలు సాకారం అయ్యాయి.

ఆలస్యం దేనికైనా పర్వాలేదు కానీ వ్యవసాయానికి కాదు' అనే ప్రభుత్వ విధానంతో రైతులకు వ్యవసాయ ఉత్పాదకాలకు నిధులు (పెట్టుబడి సహాయంగా) మరియు రుణ సదుపాయాలు సకాలంలో అందిస్తుంది. అంతేకాకుండా,మంచి దిగుబడినినిర్ధారించడానికి వివిధ వ్యవసాయ ఉత్పదకాల (విత్తనాలు, ఎరువులు మొదలైనవి) లభ్యతను కల్పించడం మరియు సరైన సేవలను అందించడం చాలా కీలకం. గతంలో చర్చించినట్లుగా, కొంత కాలంనుండి ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ సరిఅయిన విధంగా మార్కెట్ అనుసంధానం చేయడం కోసం సౌకర్యాలను సృష్టించడం కూడా చాలా ముఖ్యం. ఇటీవల, రాష్ట్ర ప్రభుత్వం, అనేకమైన సమస్యను ఎదుర్కోవడానికి, ఆయిల్ పామ్ సాగు ద్వారా వైవిధ్యతను ప్రోత్సహించడం మరియు పశుపోషణను మెరుగుపరచడంలో మరింత దృష్టి కేంద్రీకరించడం వంటి నిర్మాణాత్మక సంస్కరణలను ప్రారంభించడమైంది.

వ్యవసాయ రంగం వృద్ధికి ఆర్థిక తోడ్పాటు కీలకం. వ్యవసాయం మరియు అనుబంధ ఉత్పత్తులకు నానాటికీ పెరుగుతున్న డిమాండ్‌తో, రైతులకు నిధులు పొందేందుకు ఇబ్బందిలేని పరిస్థితులను కల్పించడం అవసరం. రైతుల భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు విధాలుగా తోడ్పాటునందిస్తోంది. మొదటిది, రైతులందరికీ ఆర్థిక సహాయాన్ని అందించే రైతు బంధు మరియు రెండవది బ్యాంకుల ద్వారా పొందే రుణాలను పెంచడం.

4.4.1 రైతు బంధు (పెట్టుబడి మద్దతు)

రైతుల ఉత్పాదకాల కొరకు ఆర్థిక సహాయం ప్రాముఖ్యతను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వం 2018లో రైతు బంధు పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా భూమిని కలిగి ఉన్న రైతులకు సంవత్సరానికి ఎకరాకు రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ (ఒక రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 7,500), జార్ఖండ్ (సన్నకారు మరియు చిన్నకారు రైతుకు సంవత్సరానికి రూ. 5,000) మరియు పశ్చిమ బెంగాల్ (సంవత్సరానికిరూ.5,000). అంతేకాకుండా, తెలంగాణ ప్రభుత్వం భూపరిమాణంతో సంబంధం లేకుండా భూమిని కలిగి ఉన్న రైతులందరికీ ఈ పథకాన్ని విస్తరించింది. తెలంగాణ ప్రభుత్వం చేత ప్రవేశపెట్టిన ప్రత్యక్ష పెట్టుబడి మద్దతును ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ICRIER) క్లుప్తంగా రూపొందించిన నివేదికలో కూడాసిఫార్సు చేయబడింది. ఎందుకంటే ఇది ఇతర ప్రత్యామ్నాయాలతో పోలిస్తే మెరుగైనది, అమలు చేయడం సులభం, మరియు ఎక్కువ పారదర్శకత కలిగిఉంది[9].

యాసంగి 2021-22లో, దాదాపు 63 లక్షల మంది రైతులు ఈ పథకం కింద పెట్టుబడి మద్దతు పొందారు. ఇందులో 72.58% సన్నకారు రైతులు (<2.48 ఎకరాలు) మరియు 18.30% చిన్న రైతులు (2.48 - 4.94 ఎకరాలు). పెద్ద రైతులు (>24.78 ఎకరాలు) లబ్ధిదారులలో 0.1% మాత్రమే ఉన్నారు. 2021-22 యాసంగిలో 148 లక్షల ఎకరాలు సాగయ్యాయి.

ఈ పథకం కింద రూ. 7,412 కోట్లు పంపిణీ చేశారు. మొత్తంగా రూ. 50,448 కోట్లు 8 సీజన్లలో (వానకాలం 2018 నుండి యాసంగి 2021-22 వరకు) లబ్ధిదారులకు (పటం 4.18C) పంపిణీ చేయబడ్డాయి.

యాసంగి 2021-22లో మొత్తం 63 లక్షల మంది లబ్ధిదారులలో 53% మంది BC వర్గానికి చెందినవారు. దాదాపు 13% మంది SC మరియు ST వర్గాలకు చెందినవారు. ఇతరులు దాదాపు 21% మంది లబ్ధిదారుల్లో ఉన్నారు (పటం 4.18B).

రైతు బంధు కింద పంపిణీ చేసిన మొత్తం సొమ్ములో 48% బీసీలకు, 30% 'ఇతరులకు' 13% ఎస్టీలకు, 9% ఎస్సీలకు


9 Gulati, A., Chatterjee, T., & Hussain, S. (2018). Supporting Indian farmers: Price support or direct income/investment support?.

పటం 4.18A

యాసంగి 2021-22లో భూకమతాల కేటగిరీ ప్రకారం రైతు బంధు లబ్ధిదారులు

Total Beneficiaries: 63,00,619

Share of beneficiaries (%)




Source: Department of Agriculture, GoTS

పటం 4.18B

యాసంగి 2021-22లో సామాజిక వర్గం ప్రకారం రైతు బంధు లబ్ధిదారులు

Total Beneficiaries: 63 lakhs

Share of beneficiaries (%)



Source: Department of Agriculture, GoTS

పంపిణీ చేశారు. 2021-22లో మొత్తం వ్యవసాయ బడ్జెట్ వ్యయంలో, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కింద 55% రైతు బంధు పథకానికి కేటాయించబడింది.

4.4.2 వ్యవసాయ రుణం

సుస్థిరమైన మరియు సమతౌల్య వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ముఖ్యమైన ఉత్పాదకాలలో రుణం ఒకటి. చిన్న మరియు సన్నకారు రైతులపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యాధునిక సాంకేతికతను అవలంబించడానికి పంట ఉత్పత్తిని మెరుగుపరచడానికి వారి ఆదాయాన్ని పెంచడానికి వీలుగా రైతులకు సకాలంలో తగిన రుణ మద్దతుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ రూపొందించిన వార్షిక రుణ ప్రణాళిక , 2021-22 సంవత్సరంలో వ్యవసాయ రంగానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం రూ. 91,541 కోట్లు. మొత్తం లక్ష్యంలో రూ. 75,977 కోట్లు పంట రుణాలకు

పటం 4.18C

వానాకాలం 2018-19 నుండి యాసంగి 2021-22 వరకు రైతు బంధు పథకం స్థితి

కాలం	లబ్ధి దారుల సంఖ్య లక్షలలో	పంపిణీ చేయబడిన మొత్తం (రూ. కోట్లలో)
వానాకాలం 2018	50.25	5,236
యాసంగి 2018-19	49.13	5,252
వానాకాలం 2019	51.61	6,126
యాసంగి 2019-20	42.42	4,406
వానాకాలం 2020	58.02	7,289
యాసంగి 2020-21	59.32	7,367
వానాకాలం 2021	60.84	7,360
యాసంగి 2021-22	63.00	7,412

Source: Department of Agriculture, GoTS

కేటాయించగా, వ్యవసాయ టర్మ్ లోన్లు మరియు వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు రూ. 32,101 కోట్లు కేటయించారు. మొత్తం లక్ష్యంలో సెప్టెంబర్ 2021 వరకు వ్యవసాయ రంగానికి రూ. 31,813 కోట్లు పంపిణీ చేయగా మిగిలిన రుణాలు పంపిణి ప్రక్రియలో ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాముఖ్యత కారణంగా, షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు వ్యవసాయానికి రుణం 2015 నుండి 2021 మధ్య 92% పెరిగింది (2015లో రూ.41,300 కోట్ల నుండి 2021లో రూ.79,689 కోట్లకు).

పంట రుణమాఫీ

రైతుల కష్టాలను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూనే రాష్ట్రంలోని రైతుల బకాయి రుణాలను మాఫీ చేసింది. దీని ప్రకారం, 2014-15 నుండి 2018-19 మధ్య, ప్రభుత్వం రాష్ట్రంలో (4) వార్షిక వాయిదాలలో 35,29,944 మంది రైతులకు బకాయి ఉన్న పంట రుణాల మొత్తం రూ. 16,124 కోట్లు మాఫిచేసింది. రాష్ట్ర ప్రభుత్వం లక్షరూపాయల లోపు వరకు రెండో పంట రుణమాఫీని ప్రారంభించింది. పంట రుణాల మాఫీకి 2020-21లో 4.07 లక్షల మంది రైతులకు రూ . 733 కోట్లు మాఫిచేసింది.

4.4.3 ప్రమాద తీవ్రతను తగ్గించడం-రైతు బీమా

రైతులకు ఆర్థిక మరియు సామాజిక భద్రతను నిర్ధారించడానికి, తెలంగాణ ప్రభుత్వం 2018 నుండి రైతు సామూహిక జీవిత బీమా పథకం (రైతు బీమా) పేరుతో ఒక వినూత్న పథకాన్ని రూపొందించి అమలు చేసింది. ఏదైనా కారణం వల్ల రైతు ప్రాణాలు కోల్పోతే, కుటుంబ సభ్యులు/ఆశ్రితులకు ఆర్థిక ఉపశమనం మరియు సామాజిక భద్రత కల్పించడం రైతు సామూహిక జీవిత బీమా పథకం (రైతుబీమా) యొక్క ప్రధాన లక్ష్యం.ఈ పథకం కింద పేరు నమోదు చేసుకున్న రైతు సహజ మరణంతో సహా ఏదైనా కారణం వల్ల మరణించిన సందర్భంలో, రూ. 5.00 లక్షల బీమా మొత్తం (10) రోజులలో నిర్ణీత నామినీ ఖాతాలో జమ చేయబడుతుంది. రైతుపై ఎలాంటి భారం పడకుండా, వారి భూమి పరిమాణంతో సంబంధం లేకుండా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. 2018-19 నుండి, ప్రభుత్వం రూ.3,763.80 కోట్ల మేరకు క్లెయిమ్‌లను పరిష్కరించింది మరియు ఆ మొత్తాన్ని 75,276 మృతుల కుటుంబాలకు బదిలీ చేసింది[10].

10 As on 24.02.2022


2020-21 సంవత్సరంలో, రైతు బీమా కింద 32.7 లక్షల మంది రైతులు నమోదు చేసుకోగా 28,708 మంది రైతులకు రూ.1,435 కోట్లు పంపిణీ చేశారు. పథకం ప్రారంభం నుండి వచ్చిన మొత్తం క్లెయిమ్‌లలో, అత్యధికంగా 46% క్లెయిమ్‌లు 49-59 సంవత్సరాల వయస్సు (30,279) వారికి చెందినవి. ఆతర్వాత 36% క్లెములు 39-48 వయస్సు గల వారు (23,435).

4.4.4 ఉత్పాదకాలు: నీటిపారుదల, ఉచిత విద్యుత్, విత్తనాలు మరియు ఎరువులు

సకాలంలో అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాల లభ్యత వ్యవసాయ ఉత్పత్తిని పెంచుతుంది. రాష్ట్రంలోని రైతులకు విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందుల సరఫరా కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన నిఘా నిర్వహిస్తుంది. నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడానికి, రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వచ్చింది. వ్యవసాయానికి 24x7 ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తుంది. భారతదేశంలో రైతులందరికీ ఎటువంటి ఖర్చు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.

పటం 4.19

రైతు బీమా పథకం కింద 2018-19 మరియు 2020-21 మధ్య పరిష్కరించి మరియు చెల్లించిన క్లెయిమ్‌లు



Source: Department of Agriculture, GoTS

4.4.4.1 విత్తనాలు మరియు ఎరువులు

విత్తనం వ్యవసాయోత్పత్తికి అత్యంత ముఖ్యమైన మరియు కీలకమైన ఉత్పాదకం. నిజానికి, వ్యవసాయోత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి ఇది అత్యంత ఖర్చుతో కూడుకున్న సాధనం. అనుకూలమైన వాతావరణ పరిస్థితులు మరియు సారవంతమైన నేలతో, రాష్ట్రం ప్రపంచ విత్తనాగారం (Seed Bowl of the World)గా మారడానికి అవకాశం ఉంది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకు సరఫరా చేసేందుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం 2021-22 మధ్యకాలంలో సబ్సిడీ కింద 1.92 లక్షల క్వింటాల పచ్చిరొట్ట విత్తనాన్ని పంపిణీ చేసింది. ఉత్పాదకతను మెరుగుపరచడంలో ఎరువుల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో సరఫరా చేయడానికి ప్రయత్నాలు చేసింది. 2014-15 నుండి 2020-21 మధ్య కాలంలో మొత్తం ఎరువుల సరఫరా 25.36 లక్షల టన్నుల నుండి45% తో 36.87 లక్షల టన్నులకు పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం విత్తన పంపిణీతో పాటు విత్తనోత్పత్తి మరియు నాణ్యత ప్రమాణాల ధృవీకరణ కూడా చేస్తుంది. ఇందుకు కాను తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TSSDC) రాష్ట్రంలో వ్యవసాయ శాఖ విత్తన అవసరాన్ని తీర్చే నోడల్ ఏజెన్సీ పనిచేస్తుంది. వానకాలం-2021లో వివిధ రకాల పంటల విత్తనోత్పత్తి 2.45 లక్షల క్వింటాళ్లు పంటల వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 2021-22 యాసంగిలో 2.35 లక్షల క్వింటాళ్ల పప్పుదాన్యాలు, నూనెగింజలు మరియు మినుముల విత్తనోత్పత్తి జరిగింది. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లకు కూడా తెలంగాణ రాష్ట్రం విత్తనాలను సరఫరా చేస్తున్నది.

విత్తన ధృవీకరణ

విత్తన ధృవీకరణ ప్రక్రియ ద్వారా వ్యవసాయ సమాజానికి నోటిఫైడ్ రకాలకు చెందిన అధిక-నాణ్యత గల విత్తనాలను నిర్వహించడం మరియు అందుబాటులో ఉంచడం తెలంగాణ స్టేట్ సీడ్&ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ (TSSOCA) ప్రధాన కర్తవ్యం. 2020-21లో, రాష్ట్రంలో ధృవీకరించబడిన విత్తనాల ఉత్పత్తి కోసం TSSOCA కింద 1.5 లక్షల ఎకరాలు నమోదు చేయబడ్డాయి. 2019 నుంచి 2021 వరకు రాష్ట్రంలో 2,981 ఎకరాల విస్తీర్ణంలో 306 మంది రైతులు సేంద్రీయ ధ్రువీకరణకోసం నమోదు చేసుకున్నారు.

పట్టిక 4.1

అంతర్రాష్ట్ర విత్తనాల సరఫరా 2018-19 నుండి 2021-22 వరకు

Year	Crop	Qty. in Qtls
2018-19	Paddy, Bengal Gram	**17,641**
2019-20	Paddy	**21,000**
2020-21	Paddy	**55,143**
2021-22	Paddy, Blackgram	**13,722**

Source: Department of Agriculture

4.4.4.2 వ్యవసాయానికి ఉచిత విద్యుత్

తెలంగాణ ప్రభుత్వం జనవరి 1, 2018 నుండి రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ను సరఫరాచేస్తున్నది. రాష్ట్రం సరఫరా చేస్తున్న విద్యుత్ లో దాదాపు 40% వ్యవసాయానికి సంబంధించింది. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 6.39 లక్షల కొత్త వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వటంతో పాటు రూ. 3,196 కోట్ల పెట్టుబడి తో మొత్తం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 25.63 లక్షలకు చేరుకుంది. 2014-15 నుంచి ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా కోసం వ్యవసాయ రంగానికి సబ్సిడీపై రూ. 39,200 కోట్లు వెచ్చించింది.వ్యవసాయ అవసరాల కోసం అఖిల భారత స్థాయిలో తెలంగాణ అత్యధిక శాతం (41.25%) విద్యుత్ను వినియోగిస్తోంది (58,365 GWh మొత్తం శక్తిలో 24077 GWh)[11]

4.4.4.3నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం

నీటిపారుదల హామీ పంటల సాగు మరియు రైతు ఆదాయాలకు కీలకం. ఎందుకంటే ఇది బలహీనమైన రుతుపవనాల నుండి రైతులను రక్షించి ఉత్పాదకతను పెంచుతుంది. దీనితోపాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరిచి భూగర్భజల స్థాయిని పెంచుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత, భారీ మరియు మధ్యతరహా నీటితరహా ప్రాజెక్టులపై ప్రభుత్వం రూ.1,28,596 కోట్ల వ్యయం చేసింది. దీని కారణంగా 2014-15 మరియు 2020-21 మధ్య స్థూల నీటిపారుదల ప్రాంతం 119% తో గణనీయంగా పెరిగింది. 72.70 లక్షల ఎకరాల నీటిపారుదల లభ్యతను సృష్టించబడింది. రాష్ట్రంలో నీటి

11 Agriculture Statistics at a Glance, 2020, MoAFW, GoI

వనరులను ప్రాధాన్యతా ప్రాతిపదికన పెంపొందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల వల్ల ఈ పెరుగుదల జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క వివిధ కార్యక్రమాలు పటం 4.20లో చూపిన విధంగా స్థూల నీటిపారుదల రంగంలో గణనీయమైన పెరుగుదలకు దారితీసింది.

నీటిపారుదల మెరుగుదలకు చర్యలు


రాష్ట్రంలో నీటిపారుదల పరిధిని భారీగా పెంచేందుకు ప్రభుత్వం బహుముఖ విధానాన్ని అవలంబించింది. ఈ క్రింది వ్యూహాలను ప్రభుత్వం అవలంబిస్తున్నది.

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మరియు జె. చొక్కారావు దేవాదుల ఎత్తి పోతల పథకం(ఎల్ఐఎస్) వంటి కొత్త నీటిపారుదల ప్రాజెక్టులు మరియు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను చేపట్టడం.

'మిషన్ కాకతీయ' కింద రాష్ట్రంలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు మరియు నీటి వనరుల పునరుద్ధరణ.

పటం 4.20

స్థూల నీటిపారుదల విస్తీర్ణం 2014-15 మరియు 2020-21 మధ్య ధోరణులు (అన్ని వనరులు) (లక్ష ఎకరాల్లో)



Source: Directorate of Economics and Statistics, GoTS

నాగార్జున సాగర్, నిజాం సాగర్ మరియు శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్‌ల వంటి పాత ప్రాజెక్టులను ఆధునీకరించడం.

మెరుగైన నీటి వినియోగ సామర్థ్యం మరియు పంట ఉత్పాదకతను సాధించడానికి నీటిపారుదల వ్యవస్థల సమర్థవంతమైన నిర్వహణ.

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (MGKLIS) మరియు J చొక్కారావు దేవాదుల ఎత్తి పోతల పథకం (JCRDLIS) వంటి రాష్ట్రంలో చేపట్టిన కొన్ని గుర్తింపబడిన ప్రాజెక్టులు నీటిపారుదల సౌకర్యాలను భారీగా పెంచాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదల ప్రాజెక్టుల కింద సాధించిన పురోగతి పట్టిక 4.2లో వివరించబడింది.

సూక్ష్మ నీటిపారుదల

ప్రధానంగా ఉద్యాన పంటలను సూక్ష్మ నీటిపారుదల పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా మెరుగైన నీరు మరియు ఎరువుల వినియోగ సామర్థ్యం కోసం ప్రత్యేక సబ్సిడీలతో రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. తెలంగాణ స్టేట్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ యొక్క ప్రభావంను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు చేసిన అంచనా[12] ప్రకారం ఉపరితల నీటిపారుదలతో పోల్చినప్పుడు సూక్ష్మ నీటిపారుదుల పద్ధతి ద్వారా నీటి ఆదా 8.8 నుండి 53.3%, ఎరువుల వినియోగ సామర్థ్యం 30.1 నుండి 110.6%మరియు వివిధ పండ్లు, కూరగాయలు వాణిజ్య క్షేత్ర పంటలలో ఉత్పత్తి ఖర్చులు 27.3% నుండి15.4% వరకు తగ్గినవి.

ఈ ప్రాజెక్ట్ ద్వారా 7.17 లక్షల ఎకరాలుసూక్ష్మ నీటిపారుదల విదానంలోకి వచ్చి ,రూ.1,924.96 కోట్ల ప్రయోజనం 2.7 లక్షల మంది రైతులకు చేకూరింది.రాష్ట్ర ప్రభుత్వం కూరగాయలు, పూల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు 2014-15 లో ప్రతిష్టాత్మకమైన పాలీ హౌస్‌ల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పటి వరకు, రాష్ట్రవ్యాప్తంగా పాలీహౌస్‌ల కింద 1,324.47 ఎకరాల విస్తీర్ణం రూ. 291.68 కోట్లతో 1,190 మంది రైతులకు చేరువైంది. అంతేకాకుండా మామిడి, సిట్రస్, దానిమ్మ, జామ మొదలైన పండ్ల పంటల కోసం 28,819 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వచ్చింది .

4.4.4.4 వ్యవసాయ యాంత్రీకరణ

వ్యవసాయ యాంత్రీకరణ ప్రధాన లక్ష్యం పంటల ఉత్పాదకతను మెరుగుపరచడానికి సబ్సిడీపై కస్టమ్హైరింగ్ సెంటర్స్ (CHCs) ద్వారా వివిధ వ్యవసాయ యంత్రాలను సరఫరా చేయడంతో వ్యవసాయ ఉత్పత్తి లభ్యతను మెరుగుపరచడం. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించే కొత్త పథకాన్ని అమలు చేస్తోంది.వ్యవసాయ కూలీల సమస్య పరిష్కారానికి రాష్ట్రంలో వచ్చే మూడు నాలుగేళ్లలో వ్యవసాయ యాంత్రీకరణను 45 శాతం నుంచి 90 శాతానికి రెట్టింపు

12 Rao, V. Praveen, and H. P. Singh. "Telangana State Microirrigation Project: A Special Purpose Vehicle to Avert Water Scarcity and Enhance Yield, Incomes and Environmental Sustainability." International Journal of Innovative Horticulture 8, no. 2 (2019): 82-91.

పట్టిక 4.2

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదల పథకాల సాధన మరియు స్థితి

కార్యక్రమం వివరణ	తెలంగాణ ఏర్పడక ముందు	తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధించిన ఘనతలు
ప్రాజెక్టుల నిర్మాణం	చిన్న ఎత్తిపోతల పథకాలు సమర్థవంతంగా పనిచేయకపోవడం	చేపట్టబడిన భారీ ప్రాజెక్టులు: 1) కాళేశ్వరం ప్రాజెక్ట్ (18.25 లక్షల ఎకరాలు) 2) సీతా రామ ఎత్తిపోతల పథకం (3.87 లక్షల ఎకరాలు) 3)జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం (5.58 లక్షల ఎకరాలు) 4)రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం (2.03 లక్షల ఎకరాలు) 5)మహాత్మగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (4.24 లక్షల ఎకరాలు) మరియు జవహర్ నెట్టంపాడు ఎత్తిపోతల పథకం (2.00 లక్షల ఎకరాలు)
మీడియం ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణ	పగుళ్లు ఏర్పడినప్పుడు, నష్టం వాటిల్లినప్పుడు మాత్రమే మరమ్మతులు చెపట్టేవారు.	రూ.5349 కోట్ల వ్యయంతో 27,665 చెరువులు పునరుద్ధరించబడ్డాయి మరియు 15.05 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం, 8.93 టీఎంసీల నిల్వసామర్థ్యం పునరుద్ధరించడం జరిగింది.
చెక్ డ్యామ్‌లు నిర్మాణం	అతిస్వల్పం	మొదటి దశలో 1,200 చెక్‌డ్యామ్‌లకు రూ. 3850.00 కోట్లు మంజూరు చేయడమైంది,638 చెక్‌డ్యామ్‌లు పురోగతిలో ఉన్నాయి. మిగిలిన 562 చెక్‌డ్యామ్‌లు రెండవ దశలో చేపట్టాల్సిఉంది.
నీటిపారుదల ప్రాజెక్టుల వినియోగం	కచ్చితమైన నీటి సరఫరా లేకపోవడం వలన ఐపి వినియోగం చాలా తక్కువ, 57.86 లక్షల ఎకరాలకు గాను సుమారు 20 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి పారుదల వినియోగం ఉండేది.	వివిధ ప్రాజెక్టుల నిర్మాణం, లిఫ్టులు, పునరుద్ధరణ కారణంగా భారీ నీటి ట్యాంకులు, చెక్ డ్యామ్‌ల ద్వారా నీటిపారుదల వినియోగం 2020-21లో 85.89 లక్షల ఎకరాలకు పెరిగింది. మరియు మన రాష్ట్రం వరి ధాన్యం ఉత్పత్తిలో అతిపెద్ద రాష్ట్రంగా ఆవిర్భవించింది.
భూగర్భ జలాల పెరుగుదల	-	గత 6 సంవత్సరాలలో భూగర్భ జలాలు 4.14 మీటర్లు పెరిగాయి
మత్స్య సంపద	ఎలాంటి ప్రత్యేక ఆసక్తి చూపబడలేదు	ప్రస్తుతం రాష్ట్రం, లోతట్టు చేపల పెంపకం (ఇన్ లాండ్ ఫిషింగ్) లో 3వ స్థానం మరియు చేపల ఉత్పత్తిలో 8వ స్థానంలో ఉంది

Source: Irrigation & CAD Department, GoTS

చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి వ్యవసాయ యాంత్రీకరణ (ట్రాక్టర్లు, హార్వెస్టర్లు మరియు టార్పాలిన్లు మొదలైన వ్యవసాయ ఉపకరణాలను అందించడం) కోసం రూ. 951.28 కోట్లు ఖర్చు చేశారు. దీని వలన 6.66 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 19,352 ట్రాక్టర్‌లను అందించింది. ఎందుకంటే తెలంగాణ వ్యవసాయ యాంత్రీకరణ లభ్యత (ట్రాక్టర్ లభ్యత పరంగా) 2.886kW/ha (1.075 kW/ఎకరం) వద్ద ఉంది. ఇది జాతీయ సగటు 1.35 kW/ha కంటే ఎక్కువ/హె (0.54 kW/acre). నాబార్డ్ కన్సెల్టెన్సీ సర్వీసెస్ అంచనాల ప్రకారం, రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ లభ్యత 2024 నాటికి 3.5 kW/ha (1.4 kW/acre) మరియు 2030 నాటికి 4.0 kW/ha (1.6 kW/acre)ని సాధించగలదు

4.4.5 రైతు వేదిక ద్వారా వ్యవసాయ విస్తరణ

ఒకటి నుండి మూడు గ్రామాలతో కూడిన ప్రతి అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ క్లస్టర్‌లో రైతులను ఒకే వేదిక క్రిందకు తీసుకురావడానికి మరియు వారికి అధిక రాబడిని పొందేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుంది. మొత్తం 2601 రైతువేదికల నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం 2595 నిర్మించబడ్డాయి. ఒక్కొక్క రైతువేదిక నిర్మాణానికి రూ. 22 లక్షల అవసరం ఉండగా ఇందులోరూ. 12 లక్షలు వ్యవసాయ శాఖ వాటా గా మరియు రూ.10 లక్షలు MGNREGA నిధుల నుండి సమకూర్చుకోబడినాయి.

లాభదాయకమైన పంటలను పండించడానికి రైతులు పంటల మార్కెట్‌పై సమాచారాన్ని పంచుకోవడానికి ఈ రైతువేదికలు రూపొందించబడ్డాయి. గ్రామం, మండలం, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రైతులకు మరియు వ్యవసాయ దాని

అనుబంధ విభాగాల మధ్య సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయుటకువారధిగా1,60,990 మంది సభ్యులతో తెలంగాణ రైతుబంధు సమితిని ఏర్పాటుచేయడమైంది.

ఇంకా, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను, ముఖ్యంగా ధాన్యాలను ఆరబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బహుళ ప్రయోజనం గల సిమెంట్ 'కల్లం' (ఎండబెట్టే ప్లాట్‌ఫారమ్‌లు) నిర్మాణాన్ని ప్రారంభించింది. ఇప్పటి వరకు 49,170 సిమెంట్ కల్లాల ఏర్పాటుకు ప్రతిపాదించగా ఇప్పటివరకు 19,309, రూ. 124.00 కోట్ల వ్యయంతో పూర్తి చేయబడ్డాయి.

4.4.6 నిర్మాణాత్మక సంస్కరణలు

రైతులు ఏ పంటలు పండించాలి మరియు అందుబాటులో ఉన్న మార్కెట్ సమాచారాన్ని ఎవిధంగా సేకరించలో తెలియక పోవడాన్ని,రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయుటకు నియమించబడిన కమిటీ చైర్మన్ డా.అశోక్ దల్వాయ్ గుర్తించడమైంది. ఉత్పత్తి పెరుగుదలతో డిమాండ్ మరియు సరఫరాల మధ్య ఉన్న అగాధంతో రైతుకు తక్కువ ప్రతిఫలం లభిస్తున్నది. ఇందుకు కాను రాష్ట్ర ప్రభుత్వం పంటల వైవిధ్యం (ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటలకు మద్దతు ఇవ్వడం ద్వారా) మరియు అనుబంధ రంగాల విస్తరణతో రైతుల ఆదాయాలను పెంచడానికి బహుముఖవ్యూహాలను రూపొందించింది.


4.4.6.1. పంట వైవిధ్యం

రాష్ట్రంలో స్థిరమైన వ్యవసాయ వృద్ధికి పంటల వైవిధ్యం అవసరం. ఇది రైతుల ఆదాయాలను, ధరల హెచ్చుతగ్గులను తట్టుకునేలా చేస్తూ అధిక వ్యవసాయ ఆదాయాన్ని పొందుటకు సహాయపడుతుంది. ఒకే రకమైన పంటపై ఎక్కువగా ఆధారపడకుండా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం పంటల వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతపై దృష్టిని కేంద్రీకరించింది.ఇందుకు గాను వేరుశెనగ, ఎండు పువ్వు, నువ్వులు, బెంగాల్ పెసర, నల్ల శనగ, పచ్చి శనగ, ఆముదం, ఆవాలు, కుసుమ, ఆయిల్‌పామ్ మరియు జొన్న వంటి పంటలను సిఫార్సు చేసింది. 2020-21లో, పెద్దపల్లి, కరీంనగర్ మరియు సూర్యాపేట (అతి తక్కువ వైవిధ్యం కలిగినవి)తో పోలిస్తే నిర్మల్, వికారాబాద్ మరియు సంగారెడ్డి(అత్యంత ఎక్కువ వైవిధ్యభరితమైనవి) లలో గణనీయంగా ఎక్కువ పంటల వైవిధ్యీకరణ (పంటల వైవిధ్య సూచీ[13] ద్వారా కొలవబడినది) జరిగింది.

రాష్ట్రంలోని జిల్లాల వారీగా మండల స్థాయి సూచిక కూడా తయారు చేయబడింది.పటం 4.22 2020-21 సంవత్సరానికి మండల స్థాయి పంటల వైవిధ్య సూచీని అంచనా వేస్తుంది.

పటం 4.21

జిల్లాల వారీ పంటల వైవిధ్య సూచి 2020-21



District	Crop Diversification Index
నిర్మల్	0.80
వికారాబాద్	0.78
సంగారెడ్డి	0.76
రంగారెడ్డి	0.75
జోగులాంబ	0.74
వరంగల్ రూరల్	0.71
నారాయణ్ పేట్	0.71
మహబూబ్ నగర్	0.69
నాగర్ కర్నూల్	0.68
ఖమ్మం	0.68
కామారెడ్డి	0.66
భద్రాది – కొత్తగూడెం	0.65
మహబూబాబాద్	0.64
మేడ్చల్ – మల్కాజ్గిరి	0.61
ఆదిలాబాద్	0.60
జయశంకర్	0.60


District	Crop Diversification Index
సిద్దిపేట	0.58
జనగాం	0.57
వరంగల్ అర్బన్	0.57
నల్గొండ	0.56
మంచిర్యాల	0.55
వనపర్తి	0.53
యాదాద్రి – భువనగిరి	0.52
కుమరం భీమ్	0.50
ములుగు	0.45
నిజామాబాద్	0.44
రాజన్న సిరిసిల్ల	0.43
జగిత్యాల	0.42
మెదక్	0.40
సూర్యాపేట	0.36
కరీంనగర్	0.34
పెద్దపల్లి	0.33

Note: Districts arranged in descending order of index value.
Source: Department of Agriculture, GoTS

13 The Index of Crop Diversification (CDI) value ranges between 0 and 1 and higher the value, greater the diversification. Gibbs and Martin's Method for Demarcating Crop Diversification has been used to compute Index of Crop Diversification. Index of Crop Diversification = 1 - [∑x2 / (∑x)2] where X is the percentage of total cropped area under an individual crop.

పటం 4.22

మండల స్థాయి పంటల వైవిధ్య సూచి 2020-21



Source: Department of Agriculture, GoTS

4.4.6.2. ఆయిల్ పామ్ సాగు

ఆయిల్ పామ్ సాగు అనేది అత్యధిక చమురు దిగుబడినిచ్చే శాశ్వత పంట అయినందున దేశీయంగా వంటనూనె లభ్యతను పెంచడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. నాణ్యమైన విత్తనాలను నాటడం నీటిపారుదల మరియు సరైన నిర్వహణతో, ఆయిల్ పామ్ రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశం ఉంది. ఇతర నూనెగింజల పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ హెక్టారుకు 4 టన్నుల నూనె దిగుబడితో 10 నుండి 46 రెట్లు ఎక్కువ నూనెను ఉత్పత్తి చేస్తుంది. కావున , ఇది సాగుకు చాలా అనుకూలమైనది.

రాష్ట్రానికి అవకాశం

భారతదేశంలో ఒక్కొక్క వ్యక్తి వంటనూనెసగటు వినియోగం 16కిలోలు, సగటున సంవత్సరానికి 22 మిలియన్ మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా ప్రస్తుత ఉత్పత్తి 7 మిలియన్ మెట్రిక్ టన్నులు మాత్రమే. మిగిలిన 15 మిలియన్ మెట్రిక్‌టన్నుల వంటనూనెను ఇండోనేషియా మరియు మలేషియా నుండి భారీ విదేశీ మారకద్రవ్యాన్ని వెచ్చించి దిగుమతి చేసుకుంటున్నాము. మొత్తం వంటనూనె దిగుమతులలో, పామాయిల్ వాటా 60%. అంటే సంవత్సరానికి రూ.60,000 నుండి రూ.70,000 కోట్ల విలువైన 9 నుండి 10 మిలియన్ మెట్రిక్ టన్నులు.

ప్రస్తుతం, భారతదేశంలో ఆయిల్ పామ్ సాగు 3.30 లక్షల హెక్టార్లలో (8.25 లక్షల ఎకరాలు) వార్షిక తాజా పండ్ల బంచ్‌ల ఉత్పత్తి 16.85 లక్షల మెట్రిక్ టన్నులు మరియు క్రూడ్ పామ్ ఆయిల్ ఉత్పత్తి 2.81 లక్షలమెట్రిక్ టన్నులు. భారతదేశంలో

ఆయిల్ పామ్ కింద స్వయం సమృద్ధి సాధించడానికి, అదనంగా 28 లక్షల హెక్టార్లు (70 లక్షల ఎకరాలు) సాగు అవసరం.

దేశంలో తెలంగాణ ఆయిల్ పామ్ విస్తీర్ణంలో 21,382 హెక్టార్లతో (53,455 ఎకరాలు) 6వ స్థానంలో, ఉత్పాదకతలో (ఎకరానికి 8 మెట్రిక్ టన్నులు వార్షిక తాజా పండ్ల బంచ్‌ల)1వ స్థానంలోమరియు చమురు వెలికితీత రేటు 19.22 % (2020-21)తో ఒకటవ స్థానంలో ఉంది. రాష్ట్రంలో క్రూడ్ పామాయిల్ అవసరం 3.66 లక్షల మెట్రిక్ టన్నులు కాగా కేవలం 0.45 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే జరుగుతున్నది.


తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, పంటల వైవిధ్యీకరణకు మిషన్ మోడ్‌లో భాగంగా20లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ ను సాగుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 2022-23 మధ్యకాలంలో 26 జిల్లాలను గుర్తించింది. రూ.471.93 కోట్లు(భారత ప్రభుత్వ వాటా: రూ.283.16 కోట్లు మరియు రాష్ట్ర వాటా: రూ.188.77 కోట్లు)తో 1.00 లక్షల హెక్టార్ల (2.5 లక్షల ఎకరాలు)లో ఆయిల్ పామును సాగుచేయడానికి ప్రణాళిక సిద్ధంచేసింది. రాబోయే సంవత్సరాలలో మిగతా విస్తీర్ణం ను కూడా సాగులోకి తేవాలని యోచిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 11 ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించుటకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీగా మొదటి సంవత్సరం ఎకరాకు రూ. 26,000 చొప్పున, ఆ తర్వాత రెండవ, మూడవ మరియు నాల్గవ సంవత్సరంలో వరసగా ప్రతిసంవత్సరం ఎకరాకు రూ. 5000 గా పెట్టుబడి ప్రోత్సాహకాన్ని మరియు సూక్ష్మ /డ్రిప్ ఇరిగేషన్ కింద ఆర్థిక సహాయాన్ని (రూ.23,000/హెక్టారుచొప్పున)అందిస్తున్నది. రైతులకు రాయితీలను అందచేయడంలో ప్రదానఉద్దేశం ఆయిల్ పామ్ సాగుచేయడానికిప్రోత్సహించడం.గ్రామస్థాయిలో ఆయిల్‌పామ్ విత్తనాలుఅందుబాటులో ఉండేలా అటవీ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో పామ్ నర్సరీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సేంద్రీయ వ్యవసాయం

సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ప్రారంభించింది. సాంప్రదాయ వ్యవస్థలతో పోలిస్తే సేంద్రీయ వ్యవస్థలు అధిక దిగుబడిని పొందడానికి వాతావరణ విపరీత పరిస్థితులు మరియు చిన్న భూకమతాల విధానం[15] అనే రెండు

పటం 4.23

తెలంగాణలో 2014-15 మరియు 2019-20 (అంచనాలు) మధ్య ఆయిల్ పామ్ ఉత్పత్తి [14]



Source: Agriculture Statistics at a Glance, MoAFW, GoI

ముఖ్యఅంశాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 88% మంది రైతులు చిన్న భూకమతాలను కలిగిఉండి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది. అధిక నాణ్యత గల ఆహారాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉండడం, సహజ వనరులు మరియు పర్యావరణాన్ని మెరుగుపరుచడం, ఆదాయాన్ని పెంచుకోవడం, (దిగుబడిలో స్వల్ప తగ్గుదల నేపథ్యంలో కూడా ఉత్పత్తిపై అధిక ధర) మరియు రైతుల శ్రేయస్సుకు దోహదపడడం మొదలగు ప్రయోజనాలుసేంద్రీయ వ్యవసాయం ద్వారా ఏర్పడుతాయి.

4.4.6.3. పశుసంరక్షణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం

పశుసంపద ఉత్పత్తితో వ్యవసాయేతర కార్యకలాపాల వైవిధ్యంద్వారా రైతుల ఆదాయాన్నిరెట్టింపు చేయవచ్చని భారత ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు వ్యూహంలో భాగంగా తెలియజేసింది.ముఖ్యంగా అసాధారణ వాతావరణ పరిస్థితులలో పశుసంపద రైతులకు అదనపు ఆదాయాన్ని

14 Provisional

15 Volume VI, “Strategies For Sustainability in Agriculture”, Report of the Committee on Doubling Farmers Income.

మరియు ఉపాధిని అందిస్తుంది. తెలంగాణ రాష్ట్రం, వివిధ పథకాలతో రైతులకు మద్దతు ఇచ్చేవిధంగా పశుసంపద రంగానికి ప్రాధాన్యతనిస్తూన్నది. దీని ద్వారా గత కొంత కాలం నుండి పాలు, గుడ్లు మరియు మాంసం ఉత్పత్తిలో పెరుగుదలఏర్పడి, 2019-20 సంవత్సరానికి అఖిల భారత స్థాయిలో, తెలంగాణ మాంసం ఉత్పత్తిలో 5వ స్థానం (జాతీయ ఉత్పత్తిలో 9.86%), గుడ్ల ఉత్పత్తిలో 3వ స్థానం (జాతీయ ఉత్పత్తిలో 12.94%.) మరియు పాల ఉత్పత్తిలో 13వ స్థానం (జాతీయ ఉత్పత్తిలో 2.82%)కలిగిఉంది.

పశుసంవర్ధక రంగంలో స్థిరమైన వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క వివిధ పథకాలు కారణమని చెప్పవచ్చు. సంవత్సరాలుగా, రాష్ట్ర ప్రభుత్వం ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి సమగ్ర దృక్పథంతో పథకాలను ప్రవేశపెట్టింది. మాంసం, పాలు మరియు గుడ్ల ఉత్పత్తి ధోరణులు 2014- 15 నుండి 2020-21 మధ్య కాలానికి సంబంధించి పటం 4.24 చూపుతుంది.

గొర్రెల పెంపకం మరియు అభివృద్ధి కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పెంపకం మరియు అభివృద్ధి కార్యక్రమానికి రూ.1.25 లక్షల యూనిట్ ధరతో (20+1) గొర్రెలను సరఫరా చేయుటకు 75% సబ్సిడీతో రూ.5,000 కోట్లు మొత్తం ప్రాజెక్టు వ్యయంతో సాంప్రదాయ గొర్రెల కాపరి కుటుంబాలకు మద్దతు ఇవ్వడం ద్వారా గొర్రెల కాపరి వర్గాల ఆర్థిక ప్రమాణాలు పెరిగాయి.

ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటి (2017) నుండి ఇప్పటి వరకు, ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల్లోని 3,80,878 మంది సభ్యులకు మొత్తం 79.98 లక్షల గొర్రెలు పంపిణీ చేయబడ్డాయి. బహిరంగ మార్కెట్‌లో గొర్రెల ధర పెరగడంతోపాటు రవాణా ధరలను కూడా పెంచుతూ, గొర్రెల పెంపకం మరియు అభివృద్ధి కార్యక్రమం (2021-22 మరియు 2022-23) 2 వ దశ లో ప్రభుత్వం యూనిట్ ధరను రూ.1,25,000/ నుండిరూ.1,75,000/ పెంచి 3.5 లక్షల లబ్ధిదారులకు పంపిణి చేయుటకు నిశ్చయించింది. ఈ పథకం అమలు తర్వాత, రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి 43.5% వృద్ధి చెంది (2016-17 నుండి 2019-20 మధ్య) 5.9 లక్షల టన్నుల నుండి 8.5 లక్షల టన్నులతో కర్ణాటక (45 వృద్ధి రేటుతో అదే కాలంలో %) కంటే వెనుకబడి ఉంది.

Box 4.3

నూతన వ్యవసాయం :ఒక అధ్యయనం

(Innovative Farming: A Case study)

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన రైతులు గత మూడేళ్లుగా సేంద్రియ వ్యవసాయానికి అలవాటుపడి తమ పొలాల్లో నల్ల, ఎర్ర వరి సాగు చేశారు. ఎకరానికి 21 క్వింటాల్ దిగుబడితో, నలుపు మరియు ఎరుపు రంగు వరిని పండిస్తూ ఖరీఫ్ 2021లో దాదాపు ఎకరానికి రూ.3.5 లక్షల ఆదాయాన్ని పొందినారు. గతంలో సంప్రదాయ వ్యవసాయంలో ఎకరానికి రూ.50-60 వేల ఆదాయం మాత్రమే ఆర్జించేవారు. ఇది రాష్ట్రంలోని ఇతర రైతులు అనుసరించడానికి మరియు వ్యవసాయం నుండి మరింత ప్రతిఫలం పొందేందుకు మార్గాన్ని చూపుతుంది. ఇటీవల సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కూడా ఇద్దరు రైతులు నల్ల, ఎర్ర వరి పంటను విజయవంతంగా పండించారు.

ఆర్థిక ప్రయోజనాలే కాకుండా, బ్లాక్ మరియు బ్రౌన్ రైస్‌లో అనేక పోషకాలు (ప్రోటీన్, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, సహజ ఫైబర్, ఇనుము అధిక కేలరీలలో) ఉన్నందున ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వ్యాధినిరోధకాలు (అనామ్లజనకాలు) పుష్కలంగా ఉండటం వల్ల కార్డియో-వాస్కులర్ వ్యాధులు, మధుమేహం మరియు క్యాన్సర్‌ను కూడా నివారిస్తుంది.





పాడి పరిశ్రమ రంగం

రైతులు తమ ఆదాయాలను పెంచుకోవడానికి మరియు వారి కుటుంబాలకు మరింత పోషకమైన ఆహారాన్ని అందించడానికి పాడి పరిశ్రమ ఒక ముఖ్యమైన మార్గం. రైతులను పాడి వ్యవసాయం చేసుకునేలా ప్రోత్సహించేందుకు, సహకార డెయిరీల సభ్యులకు ప్రతినెలా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ద్వారా సేకరించే పాలకు లీటరుకు రూ.4/- ప్రోత్సాహకంగా అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందుకుగాను సంవత్సరానికి రూ.100.00 కోట్లు ఖర్చు చేస్తారు. ప్రతి సంవత్సరం దాదాపు 2.93 లక్షల మంది పాలు పోసేవారు లబ్ధి పొందుతున్నారు. 2014-15 మరియు 2020-21 మధ్య కాలంలో ఈ కార్యక్రమం కోసం రూ.343.00 కోట్లు ఖర్చు చేయబడింది. 2014-15 మరియు 2020-21 మధ్య, పాల ఉత్పత్తి 37% వృద్ధిని సాధించింది (2014-15లో 42 లక్షల టన్నుల నుండి 2020-21 నాటికి 57.6 లక్షల టన్నులకు). దీని వలన తలసరి పాల లభ్యత కూడా పెరిగి 2015లో 321gm/రోజుకు నుండి 2020లో 410gms/రోజుకు పెరిగింది.

పశు గ్రాసం మేత

రాష్ట్రవ్యాప్తంగా 138.92 లక్షల పశుసంపద యూనిట్లకు, పశుగ్రాసం ఉత్పత్తి కీలక పాత్ర పోషిస్తుంది. పాల ఉత్పాదకతను పెంచడానికి అధిక దిగుబడినిచ్చే పాడి జంతువులకు పచ్చి మేత అవసరం. స్థానికంగా పశుగ్రాసాన్ని పండించుటకు మరియు అందుబాటులో ఉంచడానికి రైతులను ప్రోత్సహిస్తూ పశుగ్రాస విత్తనాన్ని సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దాని ప్రాముఖ్యతను తెలియజేసింది. దీని ప్రకారం 2020-21లో సుమారు 1.60 లక్షల మెట్రిక్ టన్నుల ఎండు మేత ఉత్పత్తితో 797 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనం సరఫరా చేయబడింది. ఫీడ్ మరియు ఫీడర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 2021-22 సంవత్సరంలో రూ. 442.52 లక్షల బడ్జెట్ నిర్ణయించడమైంది.

పౌల్ట్రీ

భారత దేశంలో 1,586 కోట్ల వార్షిక గుడ్ల ఉత్పత్తితో 2020-21లో తెలంగాణ 3వ స్థానంలో ఉంది. ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2015 నుండి 5,894 పౌల్ట్రీ ఫారాలకు 200/ యూనిట్ల వినియోగం వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది. భారతీయ రిజర్వు బ్యాంకు తాజా గణాంకాల ప్రకారం 2019-20 సంవత్సరంలో దేశంలో మొత్తం గుడ్ల ఉత్పత్తిలో 12.94% తో, తెలంగాణ రాష్ట్రం గుడ్ల ఉత్పత్తిలో 3వ అగ్రగామిగా ఉంది.


ఆక్వాకల్చర్

తెలంగాణ రాష్ట్రంలో ఆదాయంతో పాటుగా ఉపాధిని కల్పిస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లోఆక్వాకల్చర్ఒకటి. పౌష్టికాహారం మరియు ఆహార భద్రత కల్పించడం ద్వారా తెలంగాణలోని మత్స్యకార కుటుంబాలకు సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో ఈ రంగం ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.

తెలంగాణ 100% గ్రాంట్‌ను అందించడం ద్వారా తగిన సంఖ్యలో నాణ్యమైన విత్తన చేప పిల్లలతో తగినన్ని నీటి వనరులను నిల్వ చేసిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. మహిళా గ్రూపులకు

పటం 4.24

తెలంగాణలో మాంసం, పాలు మరియు గుడ్ల ఉత్పత్తి 2014-15నుండి 2020-21 మధ్య కాలంలో



Source: Animal Husbandry Department

ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, జిహెచ్ఎంసి పరిదిలో మరియు జిల్లాల్లో పచ్చి చేపల విక్రయాలు మరియు రెడి-టు-ఈట్ ఆహారం అనే రెండు రకాల వినియోగం కోసం రూ. 15.00 కోట్లు వెచ్చించి 150 అనువైనవాహనాలను ఏర్పాటు చేసింది. మత్స్యకార కుటుంబాల సంక్షేమం కోసం 2014-15 లో రాష్ట్ర ప్రభుత్వం సామూహిక ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించింది .

మత్స్యకార కుటుంబాలకు కలిపిస్తున్న మద్దతు మరియు ప్రోత్సాహకాల ద్వారా గత కొన్ని సంవత్సరాల నుండి చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి పెరుగింది. చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి 2014-15లో 2.68 లక్షల టన్నులు (2.6 లక్షల టన్నుల చేపలు మరియు 8.3 వేల టన్నుల రొయ్యలు) నుండి 2020-21 నాటికి 3.48 లక్షల టన్నులకు (3.4 లక్షల టన్నుల చేపలు మరియు 11.7 వేల టన్నుల రొయ్యలు) పెరిగింది. అదే కాలంలో ఉత్పత్తి విలువ కూడా రూ. 2,637 కోట్ల నుండి రూ.5,229 కోట్లకు పెరిగింది.

4.4.7 మార్కెట్ అనుసంధానం


ఉత్పాదకత ఒక శక్తివంతమైన వ్యవసాయ రంగంలో ఆవశ్యకమైన అంశం అయినప్పటికీ, అధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులు మార్కెట్‌కి చేరేలా చేయడానికి మెరుగైన మార్కెటింగ్ అనుసంధానం , పంటకోత తర్వాత నిర్వహణ మరియు ప్రాసెసింగ్ అవసరం. ప్రభావవంతమైన పంటకోత నిర్వహణ నష్టాలను తగ్గించడమే కాకుండా మార్కెట్ చేయబడిన వ్యవసాయ ఉత్పత్తుల విలువను కూడా పెంచుతుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన వివరాలు క్రింద ఉన్నాయి.

4.4.7.1 సేకరణ

ప్రభుత్వం రైతుల నుండి వరి మరియు బియ్యాన్ని చక్కగా వ్యవస్థీకృతం చేసి, సమర్థవంతంగా మరియు సకాలంలో సేకరించడం వల్ల వారి ఉత్పత్తులను విక్రయించడానికి మధ్యవర్తులపై ఆధారపడటం తగ్గింది. దీంతో సాగును పెంచే దిశలో రైతులు మరింత ముందుకెళ్లారు. మార్కెట్ లభ్యతపై COVID-19 ప్రభావాన్ని తగ్గించడానికి, లాక్‌డౌన్ పరిమితులు ఉన్నప్పటికీ 2019-20 మరియు 2020-21 మధ్య వరి మరియు పత్తి కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వరి మరియు పత్తి కొనుగోలు కేంద్రాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించబడ్డాయి. పట్టిక 4.3 లో 2019-20 మరియు 2020-21లో జరిగిన వరి మరియు పత్తి సేకరణ వివరాలను తెలియజేయడమైంది.

పటం 4.25

2019-20లో జాతీయ గుడ్డు ఉత్పత్తిలో ప్రత్యేక కేటగిరీ కాని రాష్ట్రాల వివరాలు (%)



Source: RBI Handbook of statistics on Indian Economy 2020-21

తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా పౌరసరఫరాల శాఖగత 7 సంవత్సరాలలో భారీ పరిమాణంలో వరిని కొనుగోలు చేసి(పటం 4.26), రైతులందరికీ కనీస మద్దతు ధర అందేలా చూసింది. పారదర్శకమైన మరియు రైతు స్నేహపూర్వకమైన సేకరణ విధానాల ద్వారా గత కొన్నేళ్లుగా లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరింది .

గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా సేకరించిన వరి ధాన్య శాతం ను పై పటం 4.26 తెలియజేస్తుంది. అనిశ్చితి ఉన్న సంవత్సరాలలో, రైతులకు లాభదాయకమైన ధరలు లభించేలా ప్రభుత్వం కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి.భారత దేశంలోని ప్రధాన రాష్ట్రాలనుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కొన్నేళ్లుగా సేకరించిన బియ్యంలో కూడా ఈ ధోరణి అనుసరించబడింది. భారత దేశం లోని ప్రధాన రాష్ట్రాలనుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

పట్టిక 4.3

వరి మరియు పత్తి సేకరణ 2019-20 మరియు 2020-21లో


Crop	Year	Number of PPCs	Quantity Purchased (LMTs)	No.of Farmers Benefitted (lakhs)	Purchase Value (Rs. crore)
Paddy	2019-20	10,078	111.26	19.74	20,383.95
	2020-21	13,474	141.07	21.63	26,608.88
Total		23,552	252.4	41.37	46,992.83
Cotton	2019-20	-	21.62	9.15	11,749
	2020-21	-	17.89	5.49	10,167
Total		-	39.51	14.64	21,916

Source: Department of Civil Supplies & Cotton Corporation of India

వారు సేకరించిన వరి ధాన్య వివరాల ధోరణులను పటం 4.27 తెలియజేస్తుంది. తెలంగాణ రాష్ట్ర వాటా సంవత్సరాలుగా స్థిరమైన పెరుగుదలను చూసింది. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వవిధానంలో మార్పులు వచ్చినప్పటికీ , మొత్తం సేకరణలో తెలంగాణ రాష్ట్రం 16% వాటాను అందించింది. అయినప్పటికి దాన్యసేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుండి వివరణ కోరింది. దీనిద్వారా రైతులు ఏ పంటలు పండించాలి మరియు లాభదాయకమైన ధరలను ఎలా పొందాలి అనే వాటిపై రైతులు మార్గదర్శకత్వం పొందుతారు.

పటం 4.26

రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన వరి ధాన్యం 2015-16 నుండి 2020-21 వరకు (లక్ష మెట్రిక్ టన్నుల్లో)



Source: Department of Civil Supplies


పత్తి సేకరణ విషయానికి వస్తే, 2019-20లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసిన పత్తి వివరాలను పటం 4.28 లో చూడుము . భారతదేశంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జరిగే మొత్తం కొనుగోళ్లలో దాదాపు 50% తెలంగాణ రాష్ట్రం నుంచే జరుగుతుందనేది గమనించాల్సిన అంశం .

4.4.7.2 రాష్ట్రంలోమిల్లింగ్ మరియు గిడ్డంగి సామర్థ్యం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి రాష్ట్రం వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనకు చైతన్యవంతంగా కృషి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2200 రైస్ మిల్లులు ఏటా కోటి టన్నుల బియ్యాన్ని మిల్లింగ్ చేయగలవు[16]. గతంలో ఈ మిల్లులు తమ

పటం 4.27

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా బియ్యం సేకరణలో5 అగ్ర రాష్ట్రాల సహకారం2015-2020 మధ్య % లో




Source: Food Corporation of India Data

16 https://cm.telangana.gov.in/2020/03/integrated-grain-and-rice-policy-in-telangana/

పటం 4.28


2019-20 లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి సేకరణ వివరాలు (లక్ష క్వింటాలలో)



Source: Ministry of Agriculture and Farmers Welfare, GoI

పటం 4.29

తెలంగాణలో 2014-15 నుండి 2020-21 మధ్య సంవత్సరాల వారీగా సగటు వేర్‌హౌస్ సామర్థ్యం (లక్ష మెట్రిక్ టన్నుల్లో)



Source: Department of Agriculture, GoTS

సామర్థ్యానికి తగ్గట్టుగా వరి ధాన్యాన్ని సేకరించుకునేవికావు. రాష్ట్ర ప్రగతిశీల వ్యవసాయం కేంద్రీకృత విధానాల కారణంగా, పరిస్థితి మారిపోయింది మరియు వరి ధాన్యం సమృద్ధిగా సరఫరా అవుతున్నది. అంతేగాకుండా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో, రైస్ మిల్లులు మరింత మిల్లింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.వరి ఉత్పత్తి విపరీతంగా పెరిగిన నేపథ్యంలో మరిన్ని కొత్త మిల్లుల అవసరం ఉంది. రైస్ మిల్లర్లకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా దీన్ని సులభతరం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఇంకా, రాష్ట్ర గిడ్డంగుల సామర్థ్యాన్ని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ చట్టబద్ధమైన సంస్థ సామర్థ్యాన్ని2014 నుండి దాదాపు 140% పెరుగుదలతో 9 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 23 లక్షల మెట్రిక్ టన్నుల కి విజయవంతంగా పెరిగింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి మొత్తం గిడ్డంగుల సంఖ్య 70 నుండి 313కి పెరిగింది. అంతేకాకుండా,తెలంగాణ రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ లాభదాయక కార్యకలాపాలతో సమకూర్చిన నిధులతో రాష్ట్రంలో అదనంగా 3 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులు నిర్మించబడినవి.

4.4.7.3 వ్యవసాయ ఎగుమతులు

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో వ్యవసాయ ఎగుమతులు ప్రధానపాత్ర పోషిస్తూ మరియు వ్యవసాయోత్పత్తిని ఎగుమతి మార్కెట్‌కకు అనుసంధానం చేయడం కీలకమైన దశగా భావించవచ్చు. ఈ అనుసంధానాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, మాంసం మరియు పత్తి మొదలగు ఉత్పత్తులు రాష్ట్రంలోని వ్యవసాయం మరియు అనుబంధ రంగాల నుండి జరిగే ఎగుమతులలో ప్రధానమైనవి. రాష్ట్రం ప్రపంచంలోని 18 దేశాలకు విత్తనాలను ఎగుమతి చేస్తూ , దేశంలోని 65% విత్తన అవసరాలను రాష్ట్రం తీరుస్తుంది


4.4.7.4 ఆహార తయారీ

రాష్ట్రంలో పెరుగుతున్న ఆహార ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో తెలంగాణ స్టేట్ ఫుడ్ ప్రాసెసింగ్ విధానాన్ని రూపొందించింది. తెలంగాణ రాష్ట్రం వరి, మొక్కజొన్న, నిమ్మ, ద్రాక్ష, మామిడి మరియు సోయాబీన్ మొదలగు వ్యవసాయ ఉత్పత్తులను గణనీయంగా కలిగి ఉంది. రాష్ట్రం ముఖ్యంగా పసుపు మరియు తీపి నారింజ ఉత్పత్తిని అత్యధికంగా కలిగిఉంది. కొత్త విధానం ప్రకారం, రైస్ మిల్లు పరిశ్రమలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, పండ్లు, పూలు, కూరగాయలు, మాంసం, చికెన్, చేపలు, పాలు మరియు పాల ఉత్పత్తుల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయబడతాయి.

అదనంగా 53 లక్షల ఎకరాల విస్తీర్ణానికి నీటిపారుదల సౌకర్యాన్ని 2024-25 వరకు కల్పిస్తూ, దీనికి మద్దతుగా

పటం 4.30

తెలంగాణలో వ్యవసాయం మరియు అనుబంధ ఎగుమతులు 2020-21- (రూ. కోట్లలో)



Source: State Export Commissioner, Commerce & Export Promotion Dept GoTS

రాష్ట్రవ్యాప్తంగా 10,000 ఎకరాలలో ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లను ఏర్పాటు చేయడానికి రూ.25,000 కోట్ల మూలధన పెట్టుబడితో ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలను ఆకర్షించేవిధంగా దాదాపు 70,000 మంది సిబ్బందికి ప్రత్యక్ష ఉపాధికల్పించడం ఈ విధానం యొక్క ఉద్దేశం.

అంతేగాకుండా , రాష్ట్ర ప్రభుత్వం 2020-21 నుండి 2024-25 వరకు ఐదు సంవత్సరాల వ్యవధిలో భారత ప్రభుత్వంతో కలిసి " ఫార్మలైజేషన్ అఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్" ను రూ.10,000 కోట్లతో అమలు చేయడానికి నిశ్చయించింది. ప్రతిపాదిత పథకం కింద, మైక్రో ఫుడ్ ఎంటర్‌ప్రైజెస్ తమ యూనిట్ల విస్తరణ మరియు ఆధునీకరణ కోసం రూ.10 లక్షల పరిమితితో అర్హత గల ప్రాజెక్ట్ వ్యయంలో యూనిట్ ఒక్కంటికి 35% క్రెడిట్ లింక్డ్ సబ్సిడీతో సహా సేవల ప్యాకేజీతో మద్దతునిస్తుంది. ఈ పథకం వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ విధానంపై దృష్టి సారిస్తుంది. ఇది కొత్తగా ఆవిర్భవిస్తున్న అన్ని యూనిట్లకు వర్తిస్తుంది. ఆర్థిక సంవత్సరం2022లో 1,168 యూనిట్ల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు కాను పోర్టల్‌లో నమోదైన మొత్తం దరఖాస్తులు 1,510 ఉండగా ఇందులో 1122 దరఖాస్తులు డిసెంబర్ 31, 2021 నాటికి సమర్పించబడ్డాయి. దరఖాస్తుల మంజూరు ప్రక్రియ వివిధ దశల్లో ఉంది మరియు 31-డిసెంబర్2021 నాటికి 78 రుణాలు మంజూరు చేయబడ్డాయి. ఆర్థిక సంవత్సరం 2022లో, మొత్తం రూ.24.84 కోట్ల ప్రారంభ మూలధనం మంజూరు చేసి 6,307 స్వయం సహాయక బృందాల (SELF HELP GROUPS)సభ్యులకు గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం సంఘం(society for elimination of rural poverty) ద్వారా పంపిణీ చేయబడింది.

ఈ నామ్ (e-NAM)

నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (e-NAM) వ్యవసాయ మార్కెటింగ్‌లో ఏకరూపతను ప్రోత్సహించడం, దేశవ్యాప్తంగా మార్కెట్‌లను ఏకీకృతం చేయడం మరియు సమాచార అసమానతను తొలగించే ఉద్దేశంతో ప్రారంభించబడింది. ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పండ్లు మరియు కూరగాయలతో సహా దాదాపు 175 వస్తువులు ఇ-నామ్‌లో వర్తకం చేయబడతాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం, 57 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఈ-నామ్ అమలు చేయబడింది. నిజామాబాద్‌లోని వ్యవసాయమార్కెట్ కమిటీ విజయవంతంగాఈ-నామ్ను అమలుచేసినందుకుప్రధానమంత్రి ఎక్సలెన్స్ అవార్డు లభించింది.

పట్టిక 4.4

ఈ-నామ్ కింద సాధించిన విజయాలు (31 అక్టోబర్ 2021 నాటికి)

Quantity Traded	**41,76,606 MT**
Volume	**13,587 Crores**
Number of traders registered	**5,730**
Number of commission agents registered	**4,682**
Number of farmers registered	**18,23,522**

Source: Agriculture Marketing Department

తెలంగాణ, దేశంలోనే ఈ-నామ్ కింద "తూకం అనుసంధానం మరియు చెల్లింపులను" (Weighing Integration and Payments) అమలు చేసిన మొదటి రాష్ట్రం . ఇ-నామ్ కింద సంవత్సరాలవారీగా సాధించిన విజయాల సంక్షిప్త వివరాలను మరియు లావాదేవీల గణాంకాలు పట్టిక 4.4లో చూపబడింది.

4.5 ప్రగతి వైపు...

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించింది. వ్యవసాయ కార్యకలాపాల కోసం కార్మికులను నిమగ్నం చేయడంలో రైతులపై భారాన్ని తగ్గించడానికి, రాష్ట్ర శాసనసభమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను వ్యవసాయ కార్యకలాపాలతో అనుసంధానించడానికి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తద్వారా కూలీల ఖర్చు రైతులతో పాటు ప్రభుత్వాలు పాక్షికంగా భరిస్తాయి. రాష్ట్రంలో సుస్థిర వ్యవసాయ వృద్ధికి పంటల వైవిధ్యంలో భాగంగా నూనె గింజల ఉత్పత్తిని చేపట్టడం మరింత లాభదాయకమైనది. ఇది ధరల హెచ్చుతగ్గులను తట్టుకోగలిగేలా రైతుల ఆదాయాన్నినిలకడగా ఉంచుతుంది. రైతులు వరిపంటను మాత్రమే పండించకుండా ఇతర బహుళ పంటలను పండించి మిగులును ఎగుమతి చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకునేవిధంగా ,రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున వైవిధ్యభరితమైన ప్రణాళికలను రూపొందించింది.

విస్తీర్ణం యొక్క ఖచ్చితత్వం మరియు దిగుబడి అంచనాలను మెరుగుపరచడానికి, తెలంగాణ ప్రభుత్వం 'క్రాప్ బుకింగ్ ఎన్‌హాన్స్‌మెంట్'ను అమలు చేస్తోంది. యాసంగి 2021-22లో రిమోట్ సెన్సింగ్ ద్వారా మెరుగైన ప్రాంత అంచనాను ప్రయోగాత్మకంగా అమలు చేయడానికి ప్రణాళికను సిద్ధంచేస్తున్నది. అధునాతన సిబ్బంది నిర్వహణ మరియు సహాయక పర్యవేక్షక పద్ధతులను అమలుచేయుడం ద్వారా లబ్ధిదారుల (రైతు) అనుభవాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం యోచిస్తోంది. పెరిగిన వ్యవసాయోత్పత్తికి అనుగుణంగా ఆవిష్కరణలు, అగ్రి-టెక్ స్టార్టప్‌లు మరియు రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలు మరియు సాంకేతిక పద్ధతులను సరఫరా చేయడానికి ప్రభుత్వం 'ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ'ని ప్రవేశపెట్టింది. ఈ విధానం ప్రపంచ వేదికపై పోటీ పడేలా చేస్తుంది. ఇంకా, ఈ విధానం ద్వారా, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంపద , పాలు మరియు మత్స్య రంగాల నుండి మిగులు ఉత్పత్తులను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.

అధ్యాయం

05







పరిశ్రమలు

ముఖ్యాంశాలు

- పరిశ్రమల అభివృద్ధి మరియు ప్రోత్సాహం ప్రభుత్వం యొక్క విధాన ప్రాధాన్యతలలో ఒకటి. 2021-22లో ఈ రంగం అదనపు స్థూల విలువలో ప్రస్తుత ధరల ప్రకారం 20.40% మరియు ఉద్యోగ కల్పనలో 18.23%గా (2019-20) ఉంది. 2020-21 మరియు 2021-22లో పారిశ్రామిక రంగ అదనపు విలువ 20.23% పెరుగుదలను సాధించింది.
- 2014-15 నుండి 2021-22 మధ్య అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరల) వృద్ధి రేటు నాలుగు పారిశ్రామిక ఉపరంగాలలో మూడింటిలో జాతీయ స్థాయి సగటుకన్న ఎక్కువగా ఉంది. గనులు, త్రవ్వకంలో 1.5 రేట్లు, తయారీ రంగంలో 1.4, విద్యుత్తు మరియు ఇతర వినియోగ సేవలలో 1.3 రెట్లుగా ఉంది.
- వివిధ కాలాల్లో నిర్వహించిన శ్రామిక సర్వే 2019-20 ప్రకారం తయారీ రంగంతో పాటు నిర్మాణ రంగం ఉద్యోగ కల్పనలో రెండు ముఖ్య ఉపరంగాలుగా ఉన్నాయి. శ్రామిక జనాభాలో తయారీ రంగం 10.69% మరియు నిర్మాణ రంగం 6.62% ఉద్యోగితను సమకూర్చాయి.
- 2021-22 సంవత్సరంలో (జనవరి 2022 వరకు) TS-iPASS ద్వారా 3,185 పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు ఇవ్వగా రూ.6,965 కోట్ల కొత్త పెట్టుబడులు వచ్చాయి.
- నీతి ఆయోగ్ ప్రచురించిన ఎగుమతుల సంసిద్ధత సూచిక 2020 ప్రకారం, తెలంగాణ రాష్ట్రం ఓడరేవులు లేని రాష్ట్రాల్లో రెండవ స్థానంలో మరియు మొత్తం ఎగుమతుల సంసిద్ధతలో ఆరవ స్థానంలో ఉంది.
- 2020-21 సం.లో తెలంగాణ రాష్ట్రం రూ. 64,539 కోట్ల విలువ గల సరుకులను ఎగుమతి చేసింది. ఔషధాలు, మొత్తం ఎగుమతుల్లో సేంద్రీయ రసాయనాలు 65% ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం నుండి 26.3% విలువ గల దిగుమతులతో అమెరికా అతిపెద్ద దిగుమతి దేశంగా ఉంది.
- 2016 నుండి సులభతర వ్యాపారంలో రాష్ట్రం దేశంలో 3వ ర్యాంకును నిలకడగా సాధించింది. ఇది రాష్ట్రంలో చేపట్టిన TS-iPASS, T-PRIDE పథకాలు, 1.5 లక్షల ఎకరాల భూమి బ్యాంక్ మరియు 63 ప్రత్యేక ఆర్థిక మండళ్ళ ద్వారా సాధ్యపడింది.
- తెలంగాణ 2014లో విద్యుత్ లోటు కలిగిన రాష్ట్రం నుండి 2021 ఆగస్ట్ వరకు 16.6GWతో విద్యుత్ మిగులు రాష్ట్రంగా అవతరించింది. రాష్ట్రంలో 16 లక్షల పారిశ్రామిక యూనిట్లకు నిరంతర విద్యుత్తును అందిస్తున్నది.
- వస్త్ర పరిశ్రమ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం కైటెక్స్, యగోస్ మరియు గణేశ ఎకోస్పర్ లాంటి కంపెనీల ద్వారా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు రూ.2,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. అన్ని పారిశ్రామిక వాడలు కలిపి దాదాపు 5 లక్షల కొత్త ఉద్యోగాలను సమకూర్చే అవకాశం ఉంది.

5.1 రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక రంగం చేయూత

16వ శతాబ్దంలో వచ్చిన పారిశ్రామిక విప్లవం నుండి ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక రంగం ఆర్థిక వృద్ధిని మరియు శ్రామిక ఉత్పాదకతను పెంపొందించడంలో కీలక పాత్రను పోషించింది. దక్షిణ కొరియా, సింగపూర్ మరియు తైవాన్ వంటి దేశాలు పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా అత్యంత వృద్ధి రేటును సాధించి ప్రపంచంలో ధనిక దేశాలుగా ఆవిర్భవించాయి. ఈ దేశాలు అవలంబించిన పారిశ్రామిక ఆధారిత వృద్ధి వ్యూహం ద్వారా ఉత్పాదకతను పెంపొందించడం, గ్రామీణులను ఈ రంగంలోనికి ఆకర్షించడం వల్ల విజయాన్ని సాధించాయి. అందువల్ల పారిశ్రామిక రంగం పెంపొందించే అనుకూల వాతావరణాన్ని ఏర్పరచడం దేశ ఆర్థిక అభ్యున్నతికి కీలకమవుతుంది.

తెలంగాణ రాష్ట్రంలో కూడా పారిశ్రామిక రంగం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మరియు జీవనోపాధి అవకాశాలను కల్పించడంలో ప్రధాన భూమికను కలిగి ఉంది. 2021-22లో మొత్తం పారిశ్రామిక రంగం (గనుల త్రవ్వకం సహా) అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరల వద్ద)లో రూ. 2,12,069 కోట్లుగా ఉంది. ఇది తెలంగాణ రాష్ట్ర అదనపు స్థూల విలువలో 20.4%. 2021-22లో పారిశ్రామిక రంగ అదనపు స్థూల విలువ 20.23%కి పెరిగింది. ఇదే సమయంలో జాతీయ స్థాయిలో ఈ పెరుగుదల 25.93%గా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక అదనపు విలువ పెరుగుదలపై కరోనా ప్రభావం తాత్కాలికమేనని, ఈ రంగం యొక్క పటిష్టతను తెలియజేస్తుంది. ఇది రాష్ట్రం అనుసరించిన వృద్ధి లక్ష్యంగా ఎంచుకున్న పారిశ్రామిక విధానాల వల్ల సాధ్యపడింది.

5.1.1 ఉపరంగాల విశ్లేషణ

5.1.1.1 ఉపరంగాల తోడ్పాటు

మొత్తం పారిశ్రామిక రంగ జోడింపు విలువలో 56.90% తయారీ ఉపరంగం నుండి సమకూర్చబడింది. మిగితాది నిర్మాణ రంగం, గనులు, త్రవ్వకాలు, విద్యుచ్ఛక్తి మరియు ఇతర వినియోగ సేవలు అందించాయి (పటం 5.1).


5.1.1.2 ఉపరంగాల వృద్ధి:

2014-15 మరియు 2021-22 మధ్య కాలంలో, నాలుగింటిలో మూడు పారిశ్రామిక ఉప– రంగాలలో జాతీయ స్థాయి కంటే తెలంగాణ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CARG) ఎక్కువగా

పటం 5.1

ప్రస్తుత ధరల వద్ద పారిశ్రామిక రంగం యొక్క స్థూల రాష్ట్ర విలువ జోడింపులో ఉపరంగాల వాటా (2021-22)

పరిశ్రమల నుండి మొత్తం GSVA
(2021-22): Rs. 2,12,069 crore




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India, 2022

ఉన్నది (పటం 5.2). త్వరితగతిన ఆర్థిక పురోగతిని సాధించడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి చేపట్టిన సులభతర వ్యాపారం, ప్రపంచస్థాయి మౌలిక వసతులు మరియు సామర్థ్యం గల పెట్టుబడిదారులకు కల్పించిన ఆర్థిక రాయితీలు తోడ్పడ్డాయి.

పారిశ్రామిక రంగంలో గల నాలుగు కీలక ఉప రంగాలలో, విద్యుత్ మరియు ఇతర వినియోగాలు 2014 మరియు 2022 మధ్య కాలంలో అత్యధిక పెరుగుదల చూశాయి. పటము 5.2లో చూపిన విధంగా 2014-15 మరియు 2021-22 మధ్య కాలంలో, విద్యుత్ మరియు ఇతర వినియోగాలు సాదారణ GSVA 13.64% సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CAGR)

పటం 5.2

2014-15 నుండి 2021-22 మధ్య కాలంలో తెలంగాణా మరియు భారత దేశం లో పారిశ్రామిక రంగం లో ఉప రంగాల నామ మాత్రపు సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు



Source: Ministry of Statistics and Programme Implementation, Government of India, 2022


సాధించింది, ఇది జాతీయ CAGR కంటే సుమారుగా 1.3 రేట్లు. అదే విధంగా తయారీ రంగం CAGR 12.01% తో జాతీయ CAGR కంటే సుమారుగా 1.41 రేట్లు మరియు గనులు మరియు క్వారీయింగ్ రంగం CAGR 11.35% తో జాతీయ CAGR కంటే సుమారుగా 1.48 రెట్లు ఎక్కువ.

5.1.1.3 ఉద్యోగ కల్పన

వివిధ కాలాల్లో చేసిన శ్రామిక సర్వే 2019-20 నివేదిక ప్రకారం రాష్ట్రంలోని పని చేయు వయోజనులలో 18.23% మంది పారిశ్రామిక రంగంలో ఉద్యోగాలు పొందారు. ఇది దాదాపు 25,69,134 మంది పారిశ్రామిక రంగంలో పొందిన ఉద్యోగితగా చెప్పవచ్చు. 6.6% మరియు 10.7% లతో ఈ రంగంలో నిర్మాణం మరియు తయారీరంగం రెండు ఉపరంగాలు రాష్ట్ర శ్రామిక శక్తికి ఉపాధిని అందిస్తున్నాయి[1] (పటం 5.3). మిగిలిన రెండు ఉప రంగాలు కలిపి 0.93% శ్రామికులకు ఉపాధినిస్తున్నాయి.

పటం 5.3

2019-20[2] లో తెలంగాణా లో పారిశ్రామిక రంగం లోని ఉప రంగాలలో ఉపాధి పొందుతున్న శ్రామికుల (15-59 సంవత్సరాల వయస్సు) శాతం



Source: Ministry of Statistics and Programme Implementation, GoI; Periodic Labour Force Survey, 2019-20

5.2 పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించుటకు రాష్ట్రం తీసుకున్న ముఖ్య చర్యలు:

5.2.1 TS-iPASS తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు అనుమతి మరియు స్వయం దృవీకరణ వ్యవస్థ


TS-iPASS చట్టం 2014 రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, పాలనాపరమైన అవరోధాలను అధిగమించడానికి చేయబడింది. తద్వారా పరిశ్రమలు కావలసిన అన్నీ అనుమతులను కేవలం 30 రోజులలో కల్పిస్తూ, దేశంలోనే అతి తక్కువ కాలంలో ఈ పని చేసే రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ రకమైన భరోసా తెలంగాణాకు మాత్రమే ఉండటం వల్ల సులభతర వ్యాపారంలో 2016 నుండి ఉన్నతమైన ర్యాంకు సాధించిందని పారిశ్రామిక మరియు అంతర్గత వ్యాపార ఉన్నతి విభాగం తెలిపింది.

1 All absolute figures on employment in industries are estimated figures calculated based on PLFS data, and may vary slightly from the actual figures.

2 All figures are estimated from PLFS 2019-20, and might differ slightly from actual figures.

పటం 5.4

2015 నుండి జనవరి 2022 వరకు టిఎస్-ఐపాస్ క్రింద మంజూరైన అనుమతుల సంఖ్య



Source: TS-iPASS, 2022


2014-15 మరియు 2021-22 (జనవరి, 2022 వరకు) మధ్య కాలంలో 18,761 పారిశ్రామిక అనుమతులు రూ.2,26,806 కోట్ల పెట్టుబడులతో అంగీకారం పొందాయి. ఈ పెట్టుబడులు 16.32 లక్షల మందికి ఉద్యోగితను కల్పించాయి. 2015-16తో పోలిస్తే, TS-iPASS ద్వారా పొందిన అనుమతులు 2021-22 వరకు రెండింతల కన్నా ఎక్కువయ్యాయి. దీని సంచిత వార్షిక వృద్ధి రేటు 12.9%. అనుమతులు ఇవ్వబడిన పరిశ్రమల సంఖ్య 2019-20తో పోలిస్తే 2020-21 మరియు 2021-22లో చాలా ఎక్కువ (అనుమతుల వృద్ధి 2019-20 నుండి 2021-22 వరకు 13.5%), కాని ఇదే కాలంలో సూక్ష్మ పారిశ్రామిక యూనిట్లు (MSME) ఎక్కువ అనుమతులు పొందడంతో పాటు కరోనా మహమ్మారి కారణంగా, పెట్టుబడులు 60.27% మరియు ఉద్యోగిత 48.27%కు తగ్గినవి. ఈ అనుమతులు గతంలో 2019-20లో 56.2% ఉండగా 2020-21, 2021-22లో 70%గా ఉన్నాయి. 2015 నుండి అనుమతులు పొందిన అన్నీ పారిశ్రామిక యూనిట్లలో 95.6% MSMEలు కాగా 4.4% మాత్రమే పెద్ద యూనిట్లు (పటం 5.5).

5.2.1.1: 2015 మరియు జనవరి 2022 మధ్య జిల్లా వారీగా పనితీరు

- మేడ్చల్-మల్కాజ్ గిరి (22.2%), సంగారెడ్డి (8.25%) మరియు కరీంనగర్ (7.4%) అనుమతులు పొంది పరిశ్రమలు ఏర్పాటు చేయబడిన మొదటి మూడు జిల్లాలు (పటం 5.6A చూడుము).
- సంగారెడ్డి (7.59%), రంగారెడ్డి (7.29%) మరియు భద్రాద్రి కొత్తగూడెం (6.57%) జిల్లాలు రాష్ట్రంలో అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి (పటం 5.6B చూడుము).
- TS-iPASS ద్వారా వచ్చిన పెట్టుబడుల సహాయంతో, ఉద్యోగ ఉపాది కల్పనాలో 11.68% తో వరంగల్ జిల్లా రాష్ట్రంలోనే ఉన్నత స్థానం కలిగి ఉన్నది.

పటం 5.5

2015 నుండి జనవరి 2022 మధ్య కాలం లో టిఎస్-ఐ పాస్ ద్వారా జిల్లాల వారీగా అనుమతులు పొందిన యూనిట్లు, పెట్టుబడులు, ఉపాధి




Source: TS-iPASS, 2022

పటం 5.6

TS-iPASS ప్రకారం 2015 నుండి జనవరి 2022 వరకు జిల్లా వారిగా యూనిట్ల అనుమతులు, పెట్టుబడులు మరియు ఉద్యోగిత


5.6A యూనిట్ల సఖ్య



32 to 159 | 160 to 314 | 315 to 373 | 374 to 612 | 613 to 3,805

మేడ్చల్ – మల్కాజ్గిరి	3,805	మెదక్	453	సూర్యాపేట	235
సంగారెడ్డి	1,410	వికారాబాద్	420	ఆదిలాబాద్	184
కరీంనగర్	1,273	మహబూబాబాద్	361	నిర్మల్	174
రంగారెడ్డి	1,137	వరంగల్ రూరల్	360	కుమరం భీమ్	167
జగిత్యాల	790	సిద్దిపేట	358	నాగర్ కర్నూల్	153
వరంగల్ అర్బన్	650	మంచిర్యాల	344	జయశంకర్	123
ఖమ్మం	624	పెద్దపల్లి	341	జోగులాంబ	91
రాజన్న సిరిసిల్ల	594	కామారెడ్డి	319	వనపర్తి	77
యాదాద్రి – భువనగిరి	556	భద్రాది – కొత్తగూడెం	319	ములుగు	57
నిజామాబాద్	553	మహబూబ్ నగర్	295	నారాయణ్ పేట్	49
నల్గొండ	519	జనగాం	274	హైదరాబాద్	32


5.6B పెట్టుబడి (కోట్ల రూపాయలలో)



41 to 565 | 566 to 976 | 977 to 2,487 | 2,488 to 5,566 | 5,567 to 16,910

సంగారెడ్డి	16,910	సూర్యాపేట	3,226	రాజన్న సిరిసిల్ల	665
రంగారెడ్డి	16,240	నల్గొండ	2,799	నిజామాబాద్	627
భద్రాది – కొత్తగూడెం	14,640	కామారెడ్డి	2,409	నిర్మల్	601
పెద్దపల్లి	13,320	సిద్దిపేట	2,239	వరంగల్ రూరల్	586
మేడ్చల్ – మల్కాజ్గిరి	12,283	జోగులాంబ	2,219	మహబూబాబాద్	551
మహబూబ్ నగర్	6,417	నాగర్ కర్నూల్	1,509	జగిత్యాల	352
మంచిర్యాల	5,858	వనపర్తి	1,416	హైదరాబాద్	195
యాదాద్రి – భువనగిరి	5,127	ఖమ్మం	992	కుమరం భీమ్	128
కరీంనగర్	3,991	నారాయణ్ పేట్	979	జయశంకర్	90
మెదక్	3,927	వికారాబాద్	965	ఆదిలాబాద్	89
జనగాం	3,562	వరంగల్ అర్బన్	670	ములుగు	41

5.6C ఉపాధి



466 to 1,829 | 1,830 to 4,244 | 4,245 to 7,678 | 7,679 to 17,016 | 17,017 to 1,90,884

వరంగల్ రూరల్	1,90,884	భద్రాది–కొత్తగూడెం	9,283	మహబూబాబాద్	3,496
రంగారెడ్డి	1,60,382	ఖమ్మం	7,932	నాగర్ కర్నూల్	3,224
సంగారెడ్డి	1,07,716	వరంగల్ అర్బన్	7,615	వనపర్తి	2,838
మేడ్చల్ – మల్కాజ్గిరి	96,624	సూర్యాపేట	7,237	జయశంకర్	1,834
యాదాద్రి – భువనగిరి	22,732	రాజన్న సిరిసిల్ల	6,047	జోగులాంబ-గద్వాల్	1,826
మహబూబ్ నగర్	22,587	కామారెడ్డి	5,511	కుమరం భీమ్	1,718
మెదక్	18,393	జగిత్యాల	5,277	ఆదిలాబాద్	1,663
కరీంనగర్	14,951	వికారాబాద్	5,012	నిర్మల్	1,438
నల్గొండ	13,540	పెద్దపల్లి	4,270	నారాయణ్ పేట్	1,435
సిద్దిపేట	9,920	మంచిర్యాల	4,139	హైదరాబాద్	1,138
నిజామాబాద్	9,584	జనగాం	4,033	ములుగు	466

Note: Districts arranged in descending order with respect to relevant indicator. Source: TS-iPASS, 2022

5.2.1.2 రంగాల వారీగా పురోగతి

TS-iPASS ద్వారా రంగాల వారీగా అనుమతులు ఇవ్వబడిన యూనిట్లు పటం 5.7లో చూపబడినవి.

- 2015-16 మరియు 2021-22 మధ్య ఆహార తయారీ మరియు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అనుమతులు పొందడంలో ముందు వరుసలో ఉన్నాయి. వీటి యొక్క సంచిత వార్షిక వృద్ధిరేటు 23.2%గా ఉంది. ఇది తెలంగాణ రాష్ట్ర ఆహార విధానాన్ని సూచిస్తుంది (పటం 5.7ఎ).
- మొత్తం పెట్టుబడులలో 2015-16 లో 10% నుండి 2021-22 లో 46% తో ఔషధ మరియు రసాయనాలు పెరుగుదలను ఆకర్షించినాయి. పునరుత్పాదక శక్తి 2015-16 లో 10.4% నుండి 2020-21 లో 19% తో పెట్టుబడుల వాటాను రెండింతలు చేసుకున్నాయి (పటం 5.7బి).

పటం 5.7

2015 నుండి జనవరి 2022 మధ్య కాలం లో రంగాల వారీగా యూనిట్ల సంఖ్య

5.7A యూనిట్ల సఖ్య

	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
ఇంజనీరింగ్	161	337	619	603	618	570	503
ఆహార శుద్ధి	240	241	372	468	450	662	838
కోల్డ్ స్టోరేజ్ తో సహా ఇతర వ్యవసాయ ఆధారిత యూనిట్లు	160	117	250	314	420	580	447
సిమెంట్ మరియు కాంక్రీట్ ఉత్పత్తులు	84	119	226	260	278	503	230
గ్రానైట్, స్టోన్ క్రషింగ్	83	162	261	204	224	235	186
ఇతరములు	513	574	1,040	931	934	924	1,091
మొత్తం	**1,241**	**1,550**	**2,768**	**2,780**	**2,924**	**3,474**	**3,295**

5.7B పెట్టుబడి (కోట్ల రూపాయలలో)

	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
ధర్మల్ పవర్ ప్లాంట్లు	10,098	7,846	37,934	5,628	140	0	0
రియల్ ఎస్టేట్ పారిశ్రామిక పార్కులు మరియు ఐటి నిర్మాణాలు	133	4,818	4,432	22,472	5,122	1,152	152
సోలార్ మరియు ఇతర పునరుత్పాదక విద్యుత్	2,187	2,201	11,599	807	363	3,039	1,341
ఔషధాలు మరియు రసాయనాలు	2,304	2,297	1,644	2,203	2,125	4,694	6,115
ఎరువులు	0	3,161	109	65	5,269	72	19
ఇతరములు	7,331	5,848	10,935	8,572	9,038	7,148	5,497
మొత్తం	**22,053**	**26,171**	**66,653**	**39,747**	**22,057**	**16,105**	13,124

5.7C ఉపాధి

	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
రియల్ ఎస్టేట్ పారిశ్రామిక పార్కులు మరియు ఐటి నిర్మాణాలు	0	41,066	1,08,170	3,95,964	1,64,023	98,958	40
టెక్స్ టైల్స్	824	1,378	2,543	1,88,972	3,262	3,963	1,345
ఔషధాలు మరియు రసాయనాలు	12,123	13,654	15,094	11,916	11,462	14,215	33,537
ఆహార శుద్ధి	7,710	10,941	8,293	14,074	8,456	10,417	9,634
ఇంజనీరింగ్	3,690	4,952	11,885	10,831	12,804	8,192	8,610
ఇతరములు	37,622	36,267	61,604	41,608	38,050	27,695	24,990
మొత్తం	**61,969**	**1,08,258**	**2,07,589**	**6,63,365**	**2,38,057**	**1,63,440**	**78,156**

Source: TS-iPASS, 2022

- TS-iPASS ద్వారా అనుమతి పొందిన పరిశ్రమలలో, 2016-17 మరియు 2020-21 మధ్య కాలంలో IT రంగం 50% కంటే ఎక్కువ నూతన ఉద్యోగితను కల్పించడంలో ఆధిపత్యం కనబరచినది. కానీ 2021-22లో ఔషధ రంగం కొత్త ఉద్యోగ కల్పనలో (42.9%) అధిక మొత్తం కలిగి ఉన్నది. సుల్తాన్పూర్ లో వైద్య పరికరాల పార్కు మరియు హైదరాబాద్ లో ఫార్మాసిటీ స్థాపన వల్ల సాధ్యపడింది. (పటం 5.7C).

5.2.2 పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు

T-IDEA (తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మరియు పారిశ్రామిక వేత్తల పురోగతి) మరియు T-PRIDE తెలంగాణ రాష్ట్ర దళిత పారిశ్రామిక వేత్తలకు శీఘ్రగతిన అనుకూలతలు కల్పించే ప్రోత్సాహక పథకం. ఇవి రాష్ట్ర పారిశ్రామిక విధానంలో రెండు ముఖ్య భాగాలుగా చెప్పవచ్చు. T-IDEA రాష్ట్రంలో పరిశ్రమల పురోగతి కొరకు రాయితీలు కల్పిస్తుంది కాగా, T-PRIDE రాష్ట్రప్రభుత్వం యొక్క అధునాతన మరియు కీలకమైన విధానం ద్వారా అట్టడుగు వర్గాల్లో ముఖ్యంగా SC, STలు, స్త్రీలు మరియు దివ్యాంగులను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

5.2.2.1 T-IDEA: తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మరియు పారిశ్రామిక వేత్తల పురోగతి పథకం ద్వారా ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు కొన్ని ప్రోత్సాహకాలను అందిస్తుంది. స్టాంప్ డ్యూటీ, విద్యుత్, వడ్డీ మరియు పెట్టుబడి రాయితీలు, మూలధన సహాయం మరియు ఇతరసేవలు పేటెంట్ రిజిస్ట్రేషన్, నాణ్యతా నియంత్రణ మొదలైనవి కల్పిస్తుంది. ఇది ప్రారంభమయిన 2014-15 నుండి అందించిన రాయితీలు 47.3% పెరిగాయి (పటం 5.8). జనవరి, 2022 వరకు ప్రభుత్వం ఈ పథకం కింద మొత్తంగా రూ. 2,965.10 కోట్లు సహాయం చేసింది.


5.2.2.2 T-PRIDE: తెలంగాణ రాష్ట్ర దళిత పారిశ్రామిక వేత్తలకు శీఘ్ర అనుకూలతలు కల్పించే ప్రోత్సాహక పథకం.

T-PRIDE ప్రత్యేకంగా పారిశ్రామిక రంగంలో SC, STలు, స్త్రీలు మరియు దివ్యాంగులకు అవకాశం కల్పించడం ద్వారా ఈ రంగంలో సమానత్వం సాధించడానికి ఉద్దేశించబడింది. T-IDEA మాదిరిగానే ఈ పథకం పై వర్గాలకు వివిధ ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పిస్తుంది.

అర్హులైన సామాజిక వర్గాలకు T-PRIDE ద్వారా విడుదల చేయబడిన మొత్తాన్ని పటం 5.9 చూపిస్తుంది. 2016-17 మరియు 2020-21 మధ్య కాలంలో పంపిణీ మొత్తం 234% కి పెరిగింది. జనవరి, 2022 నాటికి 12,602 SC మరియు 11,694 ST ధరఖాస్తుదారులు రూ. 1,150.5 కోట్లు రాయితీ పొందటం జరిగింది.

పటం 5.8

2014-15 నుండి 2021-22 మధ్య టి-ఐడియా (T–IDEA) క్రింద మంజూరు చేయబడిన మొత్తం క్లెములు మరియు మొత్తం (కోట్ల రూపాయలలో)




Source: T-IDEA, 2022

5.2.3 తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TSIIC)

TSIIC పారిశ్రామిక పార్కుల ఏర్పాటు మరియు అభివృద్ధికి తెలంగాణాలో ఏర్పాటు చేయబడిన ప్రధాన సంస్థ. ప్రభుత్వం 1.5 లక్షల ఎకరాల భూమిని ఈ సంస్థకు కేటాయించింది. ఇది 2014 మరియు 2021 మధ్య 19,961 ఎకరాలను గుర్తించి స్వాధీనం చేసుకుంది. రూ. 31,439 కోట్ల పెట్టుబడులతో 1.09 లక్షల మందికి పైగా ఉపాధిని కల్పించింది. ఈ భూమిని జహీరాబాద్ పారిశ్రామిక పార్కు, కాకతీయ మెగాటెక్స్టైల్ పార్కు, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్, సుల్తాన్ పూర్ వైద్య పరికరాల పార్కు, సిరిసిల్లా నందు ఆపెరల్ వీవింగ్ పార్కు మరియు చందనవెల్లి, దండు మల్కాపూర్ లో పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి ఉపయోగించారు. మొత్తం 28 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయగా మరొక 80 అభివృద్ధిలో ఉన్నాయి.

పటం 5.9

2014-15 నుండి 2021-22 మధ్య టియెస్-ప్రైడ్ (TS-PRIDE) క్రింద మంజూరు చేయబడిన మొత్తం (కోట్ల రూపాయలలో)



Source: T-PRIDE, 2022

5.2.4 సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (MSMEs)

భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న Invest India portal ప్రకారం, జాతీయ స్థాయిలో 100 మిలియన్ లకు పైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తూ మొత్తం పరిశ్రమలలో 95% గా MSMEలు వ్యవసాయ రంగం తరువాత రెండవ స్థానంలో ఉన్నాయి. పారిశ్రామిక రంగాన్ని విస్తృతపరచడానికి MSME రంగం ఉపకరిస్తుంది. ఇవి జీవనోపాధి అవకాశాలను పెంచడానికి, పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి, ఎగువ మరియు దిగువ రంగాలలో ఉత్పాదకతను పెంచడానికి తోడ్పడుతుంది. TS-iPASS ప్రకారం దాదాపు 16,365 MSME యూనిట్లు జనవరి 2015 మరియు జనవరి 2022 మధ్య కార్యకలాపాలను ప్రారంభించాయి మరియు 2.44 లక్షల ఉద్యోగాలను సృష్టించాయి.

UDYAM Portal యొక్క సమాచారం ప్రకారం, MSMEలు ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, సంగారెడ్డి, రంగారెడ్డి మరియు కరీంనగర్ లలో కేంద్రీకృతమై ఉన్నాయి. అందులోనూ హైదరాబాద్ అన్నీ జిల్లాల కంటే అధిక భాగం కలిగి ఉంది (పటం 5.10). 2015 నుండి స్థాపించిన కొత్త యూనిట్లలో, రూ. 1 కోటి కంటే తక్కువ పెట్టుబడి మరియు రూ. 5 కోట్ల వ్యాపార విలువ కలిగిన సూక్ష్మ యూనిట్లే (60.4%) ఉన్నాయి. ప్రభుత్వం ఈ రంగం లక్ష్యంగా అనేక కార్యక్రమాలను చేపట్టింది.

5.2.4.1 తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ (TSIDC)

TSIDC రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలను గుర్తించి, ఆర్థిక సేవలను, స్టార్టప్ కంపెనీలకు సహాయం మరియు సంస్థ పరిధిలో గల ప్రాజెక్టులకు, ఆర్థిక వెసులుబాటు కలిగే విధంగా కృషి చేస్తుంది. ప్రస్తుతం దీని క్రింద 95 యూనిట్లకు పైబడి రూ.42.95 కోట్ల పెట్టుబడిని కలిగి ఉన్నాయి. వీటిలో 23 యూనిట్లు స్టాక్ మార్కెట్ వాటాలు గుర్తింపుపొంది వ్యాపారం చేస్తున్నాయి.

5.2.4.2 పారిశ్రామిక హెల్త్ క్లినిక్ లు (TICHCL)


తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ లిమిటెడ్ ఒక బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీ , దీనిని 2017లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. MSMEలో ఖాయిలాపడిన (మూత పడిన) యూనిట్లను పునరుద్ధరించడానికి మరియు పునరావాసం కల్పించడానికి ఇది తోడ్పడుతుంది. ఈ సంస్థ చెల్లించగలిగే శక్తి లేని యూనిట్లను గుర్తించి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి నిరర్థక ఆస్తులుగా మారకుండా కాపాడుతుంది. స్త్రీలు నిర్వహించే సంస్థలు, వ్యాపారాలకు ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. TIHCS జూలై 2021లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా ఒత్తిడిలో ఉన్న MSME లను, అవగాహన కార్యక్రమాల ద్వారా, వనరుల పంపకం, ఆర్థిక క్రమశిక్షణను పెంపొందిస్థాయి. ప్రధానంగా సలహాలు, సూచనలు, ఆర్థిక వనరుల సహాయం గతంలో ఏర్పాటయిన సూక్ష్మ యూనిట్లకు అందిస్తాయి. అక్టోబర్ 2021 వరకు 356 విచారణలను నిర్వహించి పరిష్కరించింది. ఇందులో 34 యూనిట్లకు, రూ.407.28 లక్షల నిధులను అందించింది.

5.2.4.3 ప్రైవేటు సంస్థలతో భాగస్వామ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలైన SAP, సాపియో ఎనలిటిక్స్ మరియు బాంటేస్టాక్ ఎక్ఛేంజ్ తో ఒప్పందం చేసుకొని MSMEలకు సాంకేతిక విషయాలు, ఇతర సేవలలో తోడ్పడుతుంది. SAPతో చేసుకున్న ఒప్పందం ద్వారా డిజిటల్, ఆర్థిక మరియు సాఫ్ట్ నైపుణ్యాలను అందిస్తుంది. సాపియో ఎనలిటిక్స్ ద్వారా అకౌంటింగ్ మరియు ఆటోమేషన్ కొరకు సాఫ్ట్ వేర్ సేవలను మరియు బాంటేస్టాక్ ఎక్ఛేంజ్ ద్వారా స్టాక్ మార్కెట్ లిస్టింగ్ కావడానికి తోడ్పడుతుంది.

పటం 5.10

తెలంగాణా లో జిల్లాల వారిగా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంఖ్య (13 జనవరి 2022 నాటికి ఉద్యమ్ పోర్టల్ లో నమోదు ఆధారంగా)



District	Number of MSMEs	District	Number of MSMEs
హైదరాబాద్	48,224	మంచిర్యాల	3,017
రంగారెడ్డి	26,520	భద్రాది – కొత్తగూడెం	2,884
మేడ్చల్ – మల్కాజ్గిరి	25,752	ఆదిలాబాద్	2,730
నల్గొండ	11,177	కామారెడ్డి	2,716
కరీంనగర్	9,777	మహబూబాబాద్	2,463
నిజామాబాద్	8,989	రాజన్న సిరిసిల్ల	2,415
వరంగల్ అర్బన్	7,972	వికారాబాద్	2,401
మహబూబ్ నగర్	6,434	నాగర్ కర్నూల్	2,384
సంగారెడ్డి	6,323	జనగాం	1,730
ఖమ్మం	5,725	వనపర్తి	1,615
సూర్యాపేట	5,559	నిర్మల్	1,590
యాదాద్రి – భువనగిరి	3,948	జోగులాంబ – గద్వాల్	1,365
పెద్దపల్లి	3,526	జయశంకర్–భూపాలపల్లి	1,352
మెదక్	3,504	కుమరం భీమ్	755
సిద్దిపేట	3,377	నారాయణ్ పేట్	511
వరంగల్ రూరల్	3,099	ములుగు	497
జగిత్యాల	3,031		

Districts arranged in descending order of the number of registered MSMEs on UDYAM Portal
Ministry of Micro, Small and Medium Enterprises, Government of India

5.2.4.4 TS Globallinker

2019 ప్రభుత్వం TS Globallinkerను ప్రారంభించింది. ఇది MSMEలను ప్రపంచస్థాయి కొనుగోలు మరియు అమ్మకందారులతో అనుసంధానం చేస్తుంది. ఈ రంగానికి గల అవకాశాలను కూడా తెలియజేస్తుంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 3 లక్షల MSMEలు మరియు తెలంగాణ నుండి 7,000 ఈ వేదిక పై నమోదు చేసుకున్నాయి. ఇది Confederation of All India Traders‌తో కూడా అనుసంధానం చేయబడింది. ఇందులో భాగంగా Kiranalinker అనే Online grocery platform ద్వారా COVID-19 సమయంలో కిరాణా వ్యాపారులకు అందుబాటులోకి తెచ్చింది.

5.2.4.5 అత్యవసర ఋణహామీ పథకము (ECLGS)

భారత ప్రభుత్వం ఈ పథకాన్ని MSMEల కొరకు కోవిడ్-19 మొదటి దశలో ప్రారంభించింది. ఈ పథకం కింద బ్యాంకులు మరియు బ్యాంకింగెతర ఆర్థిక సంస్థలు , MSMEలకు అత్యవసర ఋణం అందించిన వాటికి భారత ప్రభుత్వం 100% హామీ ఇచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు[3] ప్రకారం 13.5 లక్షల MSMEలు ఈ పథకం ద్వారా పరిరక్షించబడినాయి. తెలంగాణలో కూడా 5.9% ఋణాలు నిరర్థక ఆస్తులుగా మారకుండా కాపాడాయి. ఈ పథకంలో ఎక్కువ ప్రయోజనం పొందిన అయిదు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.

5.2.4.6 ప్రధాన మంత్రి ఉద్యోగ కల్పన పథకం (PMEGP)

కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన ఈ పథకం పర్యవేక్షణ తెలంగాణ ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డుకు (TSKVIB) అప్పగించబడింది. ఇది గ్రామీణ తెలంగాణలో ఖాదీ సంస్థలకు అవసరమైన ఋణ సహాయం (Margin Money) అందిస్తుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సూక్ష్మ సంస్థలకు రాయితీతో కూడిన ఋణాలను ఇస్తుంది. TSKVIB ఈ పథకం క్రింద 2021-22లో రూ.1,484.95 లక్షలు, 383 యూనిట్లకు అందించింది. ఖమ్మం, రంగారెడ్డి మరియు ఆదిలాబాద్ లో గల 37.8% యూనిట్లు అవసరమైన ఋణ సహాయాన్ని పొందాయి.

3 SBI Research, (2022), "The ECLGS that saved 13.5 lakh MSME units, 1.5 crore jobs & 14% of Outstanding MSME loans turning into NPA", State Bank of India (SBI)

5.2.4.7 మహిళా పారిశ్రామిక వేత్తల హబ్ (We-Hub)

We-Hub 2017లో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది పెట్టుబడికి అనువైన సౌకర్యాలను, (Incubation Facilities), ప్రభుత్వంతో మరియు ప్రపంచస్థాయి సహకారులతో (Collaborators) నూతన మహిళా పారిశ్రామిక వేత్తలను అనుసంధానం చేస్తుంది. ప్రధానంగా ద్వితీయ మరియు తృతీయ శ్రేణి నగరాల్లో మహిళా పారిశ్రామిక వేత్తలకు అవసరమైన నైపుణ్యాలను, శాస్త్ర సాంకేతిక మరియు ఇంజనీరింగ్ రంగాల్లో యువ మహిళలకు అభిరుచిని పెంచడానికి కార్యక్రమాలు చేపడుతుంది. We-Hub స్థాపించిన మూడు సంవత్సరాలలో 1,495 స్టార్టప్ లలోరూ.56.8 కోట్ల నిధులను సమకూర్చుకుని 2800 ఉద్యోగాలను సృష్టించింది. 86% కంటే ఎక్కువ అంకుర సంస్థలు రెండేళ్లకు పైబడి మనుగడను కలిగి ఉన్నాయి..

5.2.4.8 Technology –Hub (T-Hub)

T-Hub 2015లో స్థాపించబడింది. ఇది నూతన కల్పనలకు కావలసిన అనుకూలమైన వాతావరణాన్ని రాష్ట్రంలో ఏర్పరుస్తుంది. అంకుర సంస్థలకు కావలసిన కార్పొరేషన్లు మరియు ఇతరభాగస్వాములనుప్రోత్సహిస్తుంది. రాష్ట్రflagship programme Lab 32 ద్వారా 22 అంకుర సంస్థలకు కావలసిన సంబందిత సేవలను అందించింది. T-Fundకు అనుబంధమైన T-Hubకు రాష్ట్ర బడ్జెట్ నుండి 2021-22లో రూ.15 కోట్లు కేటాయించారు. తెలంగాణ నూతన కల్పనల విధానంలో T-Hub ముందు ఉంది TSIIC మరియు ఇతర భాగస్వాములతో కలిసి అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నది. మూడు ధఫాలుగా ఇచ్చిన ప్రోత్సాహకాల్లో 52 అంకుర సంస్థలను ప్రభావితం చేసింది మరియు అవసరమైన రూ.1.8 కోట్ల నిధులు పొందింది.

5.2.5 ఒక జిల్లా – ఒక ఉత్పత్తి వస్తువు (ODOP)

ఒక జిల్లా – ఒక ఉత్పత్తి వస్తువు (ODOP) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన పథకం. జిల్లాల వారీగా ఉత్పత్తి చేయగలిగే వస్తువులను గుర్తించి వాటికి విదేశీ మార్కెట్లో అమ్మకం కొరకు సహాయపడుతుంది. District as Export Hubs (DEH) కింద ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 2021లో ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు జిల్లాకు సంబందించిన కార్యాచరణ ప్రణాళికలను జిల్లా, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ అధికారుల సహాయంతో అమలు చేస్తుంది.

ఇది గ్రామీణ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో పోటీ ఉత్పత్తులను అందించి MSMEలకు ఉత్పత్తి, ఎగుమతిలో ఉన్న అవరోధాలపై దృష్టి కేంద్రీకరిస్తుంది. తద్వారా తయారీ రంగంలో పెట్టుబడులను, ఉద్యోగితను పెంపొందిస్తుంది.

Box 5.1

ప్రభుత్వాలు ఎగుమతులను ఎందుకు ప్రోత్సహిస్తాయి?

మార్కెట్ల అనుసంధానం మరియు పెట్టుబడుల సహాయంతో స్థానిక ఉత్పత్తిదారుల ఎగుమతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. వస్తువుల ఎగుమతుల వల్ల కలిగే ఒక ముఖ్య ప్రయోజనం అంతర్జాతీయ మార్కెట్లో సంబంధాన్ని, వినియోగదారుల సంఖ్యను పెంచుతుంది. ఇది ఎక్కువ స్థాయిలో ఉత్పత్తి చేయడానికి మరియు లాభాలు పొందడానికి తోడ్పడుతుంది.

సంబంధిత సాంకేతిక విజ్ఞానాన్ని బదిలీ చేయడం అంతర్జాతీయ వ్యాపారం వల్ల కలిగే మరొక ప్రయోజనం. దీనితో పాటు ఆ వస్తువు ఉత్పత్తికి సంబంధించిన పరిజ్ఞానంలో ఉన్న ఖాళీలు (Gaps) గుర్తించడం, వినియోగదారుల నుండి వస్తువులకు సంబంధించిన అభిప్రాయం తెలుసుకొని ఉత్పత్తి ప్రక్రియను మెరుగుపరచడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులకు దోహదపడుతుంది. వీటివల్ల ఎగుమతిదారుల ఆర్థిక వనరులు పెరుగుతాయి కాబట్టి ప్రభుత్వాలు ఎగుమతులను ప్రోత్సహించి ఉత్పాదకతను పెంచుతాయి.

ఎగుమతుల ద్వారా వృద్ధిని సాధించిన దేశంగా దక్షిణ కొరియా ఒక మంచి ఉదాహరణ. తూర్పు ఆసియా పులిగా పిలువబడే ఈ దేశం నిజతలసరి ఆదాయాన్ని ఒక దశాబ్ద కాలం (1962-1972) లో రెట్టింపు చేసుకోగలిగింది. 1950లో స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పుడు ఇది ప్రపంచంలో అత్యంత పేదదేశాలలో ఒకటి. ఇప్పుడు 15 అత్యంత ధనిక దేశాల్లో ఒకటిగా ఉంది. ఇది తన కృషినంతా ఎగుమతి నమూనాపై కేంద్రీకరించింది. ప్రభుత్వం అత్యంత ఎక్కువ ప్రోత్సాహకాలను, రుణాలను ఎగుమతి లక్ష్యాలు సాధించడానికి స్థానిక ఉత్పత్తిదార్లకు కల్పించింది. ప్రభుత్వం రోడ్లు, ఓడరేవులు, టెలీకమ్యూనికేషన్ మరియు ఇతర మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టి ఎగుమతులను ప్రోత్సహించింది. రెండు దశాబ్దాల కాలంలోనే స్థూల జాతీయోత్పత్తిలో తయారీ రంగం వాటా 10% నుండి 35%కు పెరిగింది. ఇది అధిక స్థాయిలో వేతనాలు పెరగడానికి తోడ్పడింది.

ఒక జిల్లా ఒక ఉత్పత్తి వస్తువు పథకం కూడా కొన్ని ఉత్పత్తుల ఎగుమతులను పెంచడానికి చేపట్టిన కార్యక్రమం. అందువల్ల 2021లో ఈ పథకంలో భాగంగా ఎగుమతులను పెంచే కార్యక్రమాలు, ప్రదర్శనలు హైదరాబాద్ మరియు ఇతర నగరాల్లో నిర్వహించారు.

Reference:

Hong, W. (2007). 8. Export Promotion and Employment Growth in South Korea. In Trade and Employment in Developing Countries, Volume 1 (pp. 341-392). University of Chicago Press.

5.3 వివిధ రంగాల విశ్లేషణ

(Sectoral Insights)

5.3.1 చేనేత మగ్గాలు, వస్త్ర మరియు హస్తకళలు

5.3.1.1 చేనేత మగ్గాలు

చేనేత వస్త్రాల తయారీ రాష్ట్రంలో అతి పెద్ద కుటీర పరిశ్రమ. చేనేత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రాధాన్య కార్యక్రమాలను అమలు చేస్తున్నది. అందులో కొన్ని ముఖ్యమైన పథకాలు:

- నేతన్నకు చేయూత (Thrift Fund Scheme) - చేనేత కార్మికులలో పొదుపును పెంపొందించెందుకు ఈ పథకాన్ని జూన్ 2017లో ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో నేత కార్మికుడి వేతనంలో తన వాటా కింద

8% జమచేస్తే ప్రభుత్వం 16% జమచేస్తుంది. ఈ పథకం నేతన్నకు సామాజిక భద్రతను కల్పిస్తుంది. 2020-21 COVID-19 మహమ్మారి పనికి ఆటంకం కలిగించినందున, ప్రభుత్వం మూడు సంవత్సరాల నిబంధనను ఎత్తివేసి కార్మికులను అందుబాటులో ఉన్న మొత్తాలను ఉపసంహరించుకోవడానికి వెసులుబాటు కల్పించింది. ఈ పథకం విజయవంతంగా అమలు పరచడం వల్ల 20,537 మంది చేనేత కార్మికులు RD1 ఖాతా (లబ్దిదారుని వాటా) కింద రూ. 32.14 కోట్లు మరియు RD2 ఖాతా (ప్రభుత్వం వాటా) కింద రూ. 64.28 కోట్లు మొత్తంగా రూ.96.43 కోట్లు విడుదల చేయబడ్డాయి.

- **చేనేత మిత్ర (Input Subsidy Linked Wage Compensation Scheme):** పోటీ మార్కెట్లో లాభాలు తగ్గకుండ చేనేత కార్మికుల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం ఉత్పాదకాలపై రాయితీ పథకాన్ని ప్రారంభించింది. నూలు, రంగులు మరియు రసాయనాలపై 40% ఇన్-పుట్ సబ్సిడీని ప్రకటించింది. ఈ పథకం 2021లో ప్రతిష్టాత్మక 73వ SKOCH అవార్డ్ గెలుచుకుంది.

- **ఋణ సహాయం:** జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, ప్రాథమిక చేనేత కార్మికులకు ద్రవ్యఋణాలను రోజు వారీగా మగ్గాలను నడిపించుకోవడానికి ఇస్తుంది. 2020-21లో 86 నేత సంఘాలకు రూ.1,200.50 లక్షలు పంచబడ్డాయి.

- **పావలా వడ్డీ పథకం:** చేనేత కార్మికుల సహకార సంఘాల, APEX సంఘం, చేనేత సంఘాలు మరియు Artisan Credit Cards కింద వచ్చు వ్యక్తిగత కార్మికులపై వడ్డీ భారం తగ్గించేందుకు పావలా వడ్డీ పథకం కింద ప్రభుత్వం 2020-21వ సంవత్సరంలో రూ.152.16 లక్షలు విడుదల చేసింది.

- **తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మికుల సహకార పరపతి సంఘం (TSCO)**: TSCO అనేది 2017లో నమోదు కాబడి తెలంగాణాలో నేత కార్మికుల ద్వారా ఉత్పత్తి కాబడిన ఉత్పత్తులకు ప్రాతినిధ్యం వహించి మార్కెటింగ్ చేసే శిఖర చేనేత సహకార సంఘం. ప్రస్తుతం, దేశ వ్యాప్తంగా ఈ సంఘం 29 షోరూంలను కలిగి ఉంది. 2020-21లో అమ్మకాల మొత్తం రూ.498 కోట్లు. దీనికి ఆదనంగా సంఘం 2019లో Shopify అనే ఈ-కామర్స్ స్టోర్ ని కూడా ప్రారంభించి ఆన్-లైన్ అమ్మకాల ద్వారా 2020-21లో రూ.55.14 లక్షలకు పైగా సంపాదించింది. అంతే కాకుండా ప్రభుత్వం పంచే బతుకమ్మ చీరలు, యూనిఫారాల అమ్మకం మొదలగు వాటి ద్వారా ఈ సంఘం రూ. 453.37 కోట్లు సంపాదించింది.

5.3.1.2 వస్త్ర పరిశ్రమ (Textiles)

రాష్ట్రంలో వస్త్ర పరిశ్రమలో నూతన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పరిశ్రమలు మరియు వస్త్ర పార్కులు అభివృద్ధి చేయడం జరిగింది. రాష్ట్రంలోనే అతి ఎక్కువ పత్తి పండించే వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును ప్రభుత్వం 2017లో స్థాపించింది. ఇది రూ.11,586 కోట్ల పెట్టుబడి సామర్థ్యం కలిగి 2,000పైగా ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ పార్క్ లో దేశంలోనే మేటి కంపెనీలైన గణేష ఏకొస్పియర్, యంగోన్ కార్పొరేషన్ మరియు కిటెక్స్ వంటివి రూ.2000 కోట్లకు పైగా పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆపెరల్ పార్కును 2021లో రాజన్న సిరిసిల్లా జిల్లాలో ఏర్పాటుచేసింది. దీని ప్రాథమిక లక్ష్యం మహిళా శ్రామికశక్తిని వస్త్రాలు మరియు ఆపెరల్ ఉత్పత్తికి మళ్ళించడం. దీని ప్రతిపాదన వ్యయం రూ.174.86కోట్లు. గోకల్ దాస్ ఇమాజెస్ ప్రై.లీ. మరియు టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ ప్రై.లీ. వంటి అనేక సంస్థలు రూ.174.86 కోట్లతో యంత్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చాయి.

5.3.1.3 హస్త కళలు

తెలంగాణ వృత్తి కళాకారులకు పుట్టినిల్లు, ప్రధానంగా కళాత్మక బొమ్మలు, కలప వస్తువులు, సిల్వర్ ఫిల్గ్రీ మరియు ఇత్తడి గాజులు మొదలైనవి తయారుచేయబడుతాయి. ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ బొమ్మలు ఒక ఉదాహరణ, ఇది 2009లో బౌగోళిక హక్కుల కింద గుర్తిచబడింది. అదే రీతిలో ఈ జిల్లాలోని ఉషేగావ్ గ్రామం 'దోక్రా మెటల్' కళాత్మక వస్తువులకు పేరు. జనగాం జిల్లా పెంబర్తి, మెటల్ క్రాఫ్ట్ జ్ఞాపికలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి.

తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (TSHDC), హస్తకళల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే బాధ్యతను మరియు కళాకారుల సంక్షేమాన్ని చూసుకుంటుంది. 2015 నుండి 'గోల్కొండ' ట్రేడ్ మార్కును స్వంతం చేసుకొని దీని కింద హస్తకళలను ప్రోత్సహిస్తుంది. దేశంలో TSHDCకి 10 ఎంపోరియంలు, ఇందులో రెండు ఇతర రాష్ట్రాల్లో ఉన్నాయి. ఇందులో జరిగిన అమ్మకాల విలువ 2020-21లో రూ.1617

లక్షలు మరియు 2021-22లో రూ.3400 లక్షలు. ఈ కార్పొరేషన్ తన విధులను నిర్వహించడానికి ప్రభుత్వం ఒక కోటి రూపాయల సహాయాన్ని అందించింది.

5.3.2 జీవ శాస్త్రాలు మరియు ఔషదాలు
(Life Sciences and Pharmaceuticals)

రాష్ట్రంలో అత్యధికంగా ఎగుమతి చేయబడేవి ఔషదాలు. ఇవి 2015-16 నుండి సగటున మొత్తం సరుకుల ఎగుమతిలో 30%. ఈ రంగాన్ని పటిష్టం చేయడానికి ప్రభుత్వం హైదరాబాద్ ఫార్మసిటీ ప్రాజెక్టును స్థాపించింది. పూర్తయిన తరువాత ఇది ప్రపంచంలో అతిపెద్ద ఔషధ సమూహంగా రూపొందుతుంది. ఇందులో రూ.6400 కోట్ల పెట్టుబడులు మరియు 4.2 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నది.

5.3.2.1 వైద్య పరికరాల పార్కు

తెలంగాణ ప్రభుత్వం, వైద్య పరికరాలను వ్యూహాత్మక వృద్ధి సాధించే అంశంగా గుర్తించింది. 2021 వరకు కూడా 80% దేశ అవసరాలు ఇతర దేశాల నుండి దిగుమతుల ద్వారా సమకూర్చబడ్డాయి. కావున ఈ రంగంలో స్థానిక పారిశ్రామిక పునాది అత్యంత వృద్ధి సామర్థ్యాన్ని కలిగి ఉంది. అందువల్ల దేశంలో (హైదరాబాద్) అతి పెద్ద వైద్య పరికరాల పార్కును సుల్తాన్‌పూర్‌లో 2017లో స్థాపించింది. ఇది 302 ఎకరాల్లో విస్తరించబడి, 50 కంపెనీలు తయారీ మరియు పరిశోదన-అభివృద్ధి సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఈ పార్కులో మొత్తం పెట్టుబడి రూ.1,424 కోట్లు మరియు ఇది 7,000 ఉద్యోగాలను సృష్టించింది. ఇంజనీరింగ్ మరియు ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో అనేక

Box 5.2

హైదరాబాద్ ఔషధ పరిశ్రమ:

ప్రపంచ స్థాయిలో పోటీ పడే పరిశ్రమకున్న ఒక ప్రధాన లక్షణం అవి సమూహాలుగా స్థాపించబడతాయి. భౌగోళికంగా కొద్ది ప్రాంతాల్లో కేంద్రీకరించబడి ఉంటాయి మరియు వీటి చుట్టూ కూడా సారూప్య వస్తువులు, సేవలు అందించే సంస్థలు నెలకొల్పబడుతాయి. రెండు విధాలుగా ఈ సమూహాలు పోటీ ప్రయోజనాన్ని పొందుతాయి. మొదట సమూహంలోని అన్నీ సంస్థలు మంచి పేరును సంపాదించుకుంటాయి. గ్లోబల్ మార్కెటులో ఇది సంస్థలన్నింటికి ఉపయోగపడుతుంది. మరొక విధంగా నూతన కల్పనలు మరియు విజ్ఞానం, సమాచారం పంచుకోవడం ద్వారా లబ్ధిపొందుతాయి. పరిశ్రమలు ఒకచోట కేంద్కృతమైనపుడు ఇతరుల నుంచి ఆచరణాలను నేర్చుకోవడం సాధ్యమవుతుంది. అదేవిధంగా ప్రభుత్వం కూడా విశ్వవిద్యాలయాలను, సమీక్షించే సంస్థలను, ప్రయోగశాలలను, ఇతర సంస్థలను ఏర్పాటుచేసి సమూహ వృద్ధికి, విజయానికి తోడ్పడుతుంది.

హైదరాబాద్ ఫార్మా పరిశ్రమ ఈ రకమైన లబ్ధిని పొందడంలో మినహాయింపు కాదు. 1999లో స్థాపించిన జీనోమ్ వ్యాలీ, 600 చ.కి.మీ విస్తరించబడి దాదాపు ప్రపంచ వాక్సిన్ లో మూడవ వంతు అందించగలిగింది. ప్రపంచంలో కోవిడ్-19 వ్యాపించినప్పుడు హైదరాబాద్ లో ఉన్న కంపెనీలు పరిశోదన, అభివృద్ధి మరియు వ్యాక్సిన్ తయారీలో అగ్ర భాగాన నిలిచాయి. రెండు కంపెనీలు భారత్ బయోటెక్ మరియు బయలాజికల్-ఇ కోవిడ్ నియంత్రణకు వాక్సిన్ ఉత్పత్తి చేసి భారత్ మరియు మధ్యస్థ, తక్కువ ఆదాయం కలిగిన దేశాలకు అందించగలిగాయి. మూడవ హైదరాబాద్ స్థానికత గల సంస్థ డా.రెడ్డీస్ లబొరేటరీస్, రష్యా అభివృద్ధి చేసిన స్పుత్నిక్-వి వ్యాక్సిన్ తయారుచేసింది. భారత్ బయోటెక్ ప్రపంచంలో ఉన్న వ్యాక్సిన్ కొరతను పూరించడానికి 108 లక్షల డోసులను ఎగుమతి చేయడానికి ప్రతిపాదించింది. హైదరాబాద్ లో ఉన్న ఔషద సంస్థల సమూహం వ్యాక్సిన్ ఉత్పత్తి మరియు ప్రపంచ వ్యాప్తంగా సరఫరా చేయగలమనే అంశాన్ని నిరూపించింది. పారిశ్రామిక సమూహాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ముందు వరుసలో ఉంది. జీనోమ్ వ్యాలిలో గల భారత బయోటెక్ ప్రధాన కార్యలయం జీవశాస్త్రంలో మొట్టమొదటి పరిశోధన-అభివృద్ధి కేంద్రం. జీనామ్ వ్యాలిని విజయనికి చిహ్నంగా తీసుకుంటే మన పారిశ్రామిక సమూహాలు కూడా నాణ్యతాయుతమైన వైద్య వస్తువులకు ప్రపంచానికి సరఫరదారుగా వెలుగొందే అవకాశం ఉంది.

సూక్ష్మ మరియు మధ్యతరహా పారిశ్రామిక యూనిట్లు పని చేస్తున్నాయి. ఇంతే గాక పార్కులో నిరంతర విద్యుత్ సరఫరా కాలుష్యాన్ని శుద్దిచేసే ప్లాంటు, వేగవంతమైన పరీక్షా కేంద్రాలు, వైద్య పరికరాలను పరీక్షించే సౌకర్యాలు మరియు గిడ్డంగులు అందుబాటులో ఉన్నాయి.

5.3.3 ఆహార శుద్ది

రాష్ట్ర పారిశ్రామిక విధానం 2014 ప్రకారం, ఆహార శుద్ది ఒక ముఖ్యమైన ప్రాధాన్య రంగం గా గుర్తిచబడింది. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాల్లో నుండి వచ్చిన ఉత్పత్తిలో 25% ఆహార శుద్ది జరుగుతున్నది మరియు 12.5% మార్కెట్ చేయబడి వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువ అవుతున్నది.

ఆహార శుద్దికి సంబందించిన పరిశ్రమలు వ్యవసాయ రంగాన్ని ఇతర ఉత్పాదక పరిశ్రమలతో అనుసంధానం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రం 4 పెద్ద ఆహార శుద్ది పార్కులు నిజామాబాద్, ఖమ్మం, జోగులంబ గద్వాల మరియు జహీరాబాద్ జిల్లాలో నెలకొల్పబడ్డాయి. రూ.492 కోట్ల విలువగల ఈ ప్రాజెక్టు, రూ.208 కోట్ల విలువగల 7 శీతల గిడ్డంగులతో అనుసంధానించబడిన ప్రాజెక్టులున్నాయి. నిజామాబాద్ అగ్రో పార్కు 5000 M.T. సామర్థ్యం కలిగిన గిడ్డంగులు, శీతల గిడ్డంగి, ఆహార పరీక్షా కేంద్రాలు, రైతు శిక్షణ కేంద్రాలు, నీరు, విద్యుత్ సౌకర్యాలు కలిగి ఉంది. జహీరాబాద్ 10,000 M.T. గిడ్డంగి సామర్యంతో, శీతల గిడ్డంగులు, డీప్ ఫ్రీజర్, టెట్రా ప్యాక్ లైన్స్ మరియు గామా ఇర్రేడియేషన్ ప్లాంటు కలిగి ఉంది. అదే విధంగా, రాగ మయూరి మెగాఫుడ్ పార్కు జోగులాంబ గద్వాల జిల్లాలో 5000 M.T. శీతల గిడ్డంగి, మసాలా దినుసుల శుద్ది ప్లాంటు, రెఫర్ వాహనాలు, పరీక్ష కేంద్రాలున్నాయి. ప్రభుత్వం ఈ రకమైన పార్కులు మరికొన్నింటిని రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి సంకల్పించింది.

తెలంగాణ ప్రభుత్వం ఆహారశుద్ది పరిశ్రమలను మరింతగా వృద్ది చేయడానికి ఆహారశుద్ది మరియు నిల్వ విధానాన్ని 2021లో తీసుకువచ్చింది. ఈ విధానం యొక్క ముఖ్య లక్ష్యం (Special Food Processing Zones) ప్రత్యేక ఆహారశుద్ది మండళ్లను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం. ఆహారశుద్ది పరిశ్రమలను ఆకర్షించడానికి విద్యుత్ రాయితీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నిధులు, భూమి రాయితీలు మొదలైన ఇతర ప్రయోజనాలను ఈ మండళ్ళకు అందిస్తుంది. రూ.25,000 కోట్ల పెట్టుబడులు మరియు 70,000 మందికి జీవనోపాధీ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

5.3.4 త్రవ్వకం (Mining)

తెలంగాణ వైవిద్యతతో కూడిన భూగర్భ ఖనిజాలను, కొన్ని ఖనిజ పరిశ్రమలకు ఉపయోగపడే ప్రత్యేక వనరులను కలిగి ఉంది. ప్రభుత్వం 88,809 హెక్టార్ల భూమిని గనులు మరియు త్రవ్వకాల కొరకు కేటాయించింది. రాష్ట్రంలో 1904 ఖనిజ పరిశ్రమలుఉన్నాయి. ఇందులో జోగులాంబ-గద్వాల (723), ఖమ్మం (463), వికారాబాద్ (234), మరియు కొమరమ్ భీమ్ (183) యూనిట్ల గరిష్ట వాటాను కలిగి ఉన్నాయి. 2019-20లో రాష్ట్రంలో ఖనిజ ఉత్పత్తి ద్వారా రాష్ట్రం మొత్తం రూ.3,715.78 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2014-15 నుండి 2019-20 మధ్య కాలంలో రూ.19,776 కోట్ల విలువైన ఖనిజ ఆదాయ వసూళ్లు సాధించబడ్డాయి (పటం 5.11).

తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TSMDC) అన్వేషణ మరియు త్రవ్వకం కార్యకలాపాల ద్వారా ఖనిజ వనరులను అభివృద్ధి చేయడానికి బాధ్యత వహిస్తుంది. TSMDCని 2016లో గనుల మంత్రిత్వ శాఖ నేషనల్ అన్వేషణ ఏజెన్సీ (NEA)గా ప్రకటించింది మరియు రాష్ట్రం లోపల మరియు వెలుపల ఖనిజాల అన్వేషణను చేపట్టింది.


5.3.4.1. ఇసుక త్రవ్వకం

ఇసుక త్రవ్వకం విధానం, 2014 ప్రకారం, కొన్ని ప్రవాహాల నుండి ఇసుక వెలికితీత మరియు సరఫరా TSMDCకి అప్పగించబడింది. TSMDC 70 ఇసుక కలిగిన ప్రాంతాలలో (నవంబర్ 2021 నాటికి) పనిచేయడానికి పర్యావరణ అనుమతులను కలిగి ఉంది, మరో 100 ఇసుక కలిగిన ప్రాంతాలు 2021-22 చివరి నాటికి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. గృహనిర్మాణం మరియు నీటిపారుదల రంగాలలో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు కార్పొరేషన్ ఇసుకను సరఫరా చేస్తుంది.

2020-21 సంవత్సరంలో ఇసుక తవ్వకాల వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.783.75 కోట్ల ఆదాయం సమకూరింది. ఇది నేరుగా 5,250 మందికి ఉపాధి కల్పించింది. 2021-22 నవంబర్ వరకు, రాష్ట్ర ఖజానాకు అందించిన సహకారం రూ. 546 కోట్లు. ఆదాయంలో దాదాపు మూడింట ఒక వంతు జిల్లా మినరల్ ఫౌండేషన్‌కు వెళుతుంది, ఇది స్థానిక జనాభాకు ప్రయోజనం చేకూర్చడానికి మరియు మౌలిక సదుపాయాలు, పాఠశాలలు, ఆరోగ్య సౌకర్యాలు మరియు మరుగుదొడ్ల నాణ్యతను మెరుగుపరచడానికి నిధులను అందిస్తుంది.

పటం 5.11

2014-15 నుండి 2019-20 మధ్య కాలం లో తెలంగాణా లో ఖనిజ వనరుల నుండి సమకూరిన సంవత్సరాల వారి ఆదాయం (ఆదాయం రూ. కోట్ల లో)



Source: Department of Mines and Geology, Government of Telangana, 2022

రాష్ట్రంలో అక్రమ ఇసుక మైనింగ్‌ను పర్యవేక్షించడానికి మరియు అరికట్టడానికి, ఇసుక ధరలను కొనుగోలుదారులకు తెలియజేయడానికి మరియు ఇసుక అక్రమ రవాణాను నిరోధించడానికి TSMDC ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. అదనంగా, CCTV కెమెరాలు మరియు తూనిక యంత్రాలు వంటి మానిటరింగ్ టూల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. ఆన్‌లైన్ ఇసుక సేల్స్ మేనేజ్‌మెంట్ మరియు మానిటరింగ్ సిస్టమ్ 2020లో SKOCH గ్రూప్ నుండి డిజిటల్ ఇండియా గోల్డ్ అవార్డును అందుకుంది.

5.3.4.2. బొగ్గు

దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో కంటే అత్యధికంగా బొగ్గు నిక్షేపాలు తెలంగాణలో ఉన్నాయి. ఇది 11,394.76 మిలియన్ టన్నుల నిర్ధారించబడిన బొగ్గు నిల్వలు కలిగి ఉంది. దేశంలో నిర్ధారించబడిన మొత్తం డిపాజిట్లలో 7.04% వాటాను కలిగి ఉంది. మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 75 % నిల్వలు ఉన్నాయి.

M/s సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL), రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, తెలంగాణలో ప్రాథమిక బొగ్గు గనుల సంస్థ. ఇది భారతదేశంలో రెండవ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మొత్తం బొగ్గు ఉత్పత్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 42.5% పెరిగింది, 2020-21లో 32.65 మిలియన్ టన్నుల నుండి డిసెంబర్ 2021-22 వరకు 46.52 మిలియన్ టన్నులకు పెరిగింది.

2021లో సింగరేణి థర్మల్ ప్లాంట్ పై యాప్‌ను సమర్థవంతంగా వినియోగించినందుకు మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ ద్వారా అవార్డు పొందింది. అదే సంవత్సరంలో, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (PLF)[4] పరంగా దేశంలో థర్మల్ ప్లాంట్ అత్యుత్తమ పవర్ ప్లాంట్‌గా కూడా ప్రకటించబడింది. కంపెనీ 219 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కోసం సోలార్ ఎక్సలెన్సీ అవార్డు 2021ని కూడా అందుకుంది. 2021-22 మొదటి మూడు త్రైమాసికాలలో కంపెనీ రూ.18,907 కోట్ల లావాదేవీలు కలిగి ఉంది మరియు గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికాలతో పోలిస్తే లాభంలో 227% పెరుగుదలతో రూ.1,070 కోట్ల లాభాన్ని నమోదు చేసింది.

5.3.5 ఎగుమతుల రంగం

వస్తువులు మరియు సేవల ఎగుమతులు తెలంగాణకు ఆదాయం, ఉపాధి మరియు పెట్టుబడులకు కీలకమైన వనరు. 2020-21లో, తెలంగాణ రాష్ట్ర GSDPలో 21.4% వాటాతో అంతర్జాతీయ మార్కెట్‌లకు రూ.2,10,081 కోట్ల విలువైన వస్తువులు మరియు సేవలను విక్రయించింది. వీటిలో ఎక్కువ భాగం (69.3%తో) సేవల రంగం నుండి వచ్చింది. 2020లో NITI ఆయోగ్ సంకలనం చేసిన ఎగుమతి సంసిద్ధత సూచికలో తెలంగాణ ఓడరేవులు లేని రాష్ట్రాలలో రెండవ స్థానంలో నిలిచింది. అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ ఎగుమతి అనుకూల వాతావరణం కల్పించడంలో 5వ స్థానంలో ఉంది. అభివృద్ధి చేయబడిన ఎగుమతి, మౌలిక సౌకర్యాలు, వ్యాపారానికి ఉపకరించే వ్యవస్థ, పరిశోధన మరియు అభివృద్ధి వసతులు రాష్ట్రంలో ఉన్నాయి. వ్యాపార దిక్సూచిని కల్పించే 10 రాష్ట్రాల్లో ఒకటిగా మరియు ఎగుమతిదారులకు ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ పోర్టల్ ఏర్పాటు చేయడంలో 15 రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది.

ఎగుమతి సంసిద్ధత సూచిక ప్రకారం ఎగుమతి ఆధారిత పరిశ్రమల పూర్తి సామర్థ్యం పొందటానికి పెట్టుబడిదార్ల సదస్సులు నిర్వహించడం, ఆర్థిక వనరుల అందుబాటు, అంతర్జాల సౌకర్యం, పరిశోధన సంస్థల ఏర్పాటు దోహదం చేస్తాయి. తెలంగాణకు ఉన్న సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అంశాలలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని కల్పించడం, రవాణా వసతులు మరియు ఆర్థిక వనరుల అందుబాటు మొదలైనవి విధానపరంగా కల్పించడం ద్వారా ఎగుమతి వృద్ధిని సాధించవచ్చు.

4 PLF is a measure of the ratio between the actual produced energy at a power plant and the maximum possible energy that a power plant can produce. Singareni Thermal Power Plant achieved a PLF of 87.18%. In the second place, Telangana State's GENCO had a PLF of 73.98%

5.3.5.1 సరుకుల ఎగుమతి

2020-21లో తెలంగాణ రూ.64,539.42 కోట్ల విలువైన సరుకులను ఎగుమతి చేసింది. ఇందులో ఔషధ వస్తువులు మరియు సేంద్రీయ రసాయనాల మొత్తం సరుకుల ఎగుమతుల్లో దాదాపు 65% ఉన్నాయి. పటం. 5.12 ముఖ్యమైన సరుకుల ఎగుమతులు చూపుతుంది.


పటం 5.13లో, 2015-16 నుండి రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో మొదటి 5 వస్తువులు చూపబడినవి. ఇందులో ఏ సంవత్సరంలో చూసినా ఔషదాలు మరియు సేంద్రీయ రసాయనాలు మొత్తం ఎగుమతుల్లో దాదాపు 60%కు దగ్గరగా ఉన్నాయి.

తెలంగాణలో ఉత్పత్తి చేసే వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉంది. నీతి ఆయోగ్ రూపొందించిన 2020 ఎగుమతి సన్నద్ధత సూచిక ప్రకారం, 80 దేశాలలో తెలంగాణ ఎగుమతులకు మంచి ప్రాధాన్యత ఉంది. అందువల్ల, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో తెలంగాణ నాల్గవ అత్యధిక అంతర్జాతీయ మార్కెట్ ప్రవేశాన్ని కలిగి ఉంది. పటం. 5.14 తెలంగాణ ఉత్పత్తుల యొక్క ప్రధాన దిగుమతిదారులను చూపుతుంది. వాటిలో ఎక్కువ భాగం USA (26.3%), చైనా (6.8%), మరియు రష్యా (4.0%) లు ఉన్నాయి.

ఎగుమతి చేయబడిన వస్తువులు తెలంగాణ అంతటా ఉత్పత్తి చేయబడతాయి, అయినా, ఏప్రిల్ మరియు సెప్టెంబర్ 2021 మధ్య, దాదాపు 5 జిల్లాలు (మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి మరియు మెదక్) రాష్ట్రం

పటం 5.12

రాష్ట్ర ఎగుమతులలో వివిధ సరకుల వాటా (2020-21)




Source: Commerce & Export Promotion Department, Government of Telangana, 2022

నుండి జరిగిన మొత్తం ఎగుమతుల్లో 75% పైగా ఉన్నాయి (పటం 5.15). ఎగుమతులను సమకూర్చిన ఇతర జిల్లాలలో నల్గొండ (3.0%), ఖమ్మం (2.6%), మరియు యాదాద్రి భువనగిరి (1.7%) ఉన్నాయి. ఒక జిల్లా – ఒక ఉత్పత్తి వస్తువు వంటి విధానాలను ప్రారంభించడంతో, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల ఎగుమతి సామర్థ్యాన్ని విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

పటం 5.13


2015-16 నుండి 2020-21 మధ్య కాలం లో తెలంగాణ నుండి అత్యధికంగా ఎగుమతి చేయబడిన బోదటి 5 రకాల సరుకులు



Source: Commerce & Export Promotion Department, Government of Telangana, 2022

పటం 5.14

2020-21 తెలంగాణ సరకులను ఎగుమతి చేసిన మొదటి 10 దేశాలు




Source: Commerce & Export Promotion Department, Government of Telangana

5.4 ప్రగతి వైపు...

2019-20లో ప్రపంచబ్యాంక్ భారతదేశంలో వ్యాపారం చేయడంలో తెలంగాణను 3వ అత్యంత ఆకర్షణీయమైన గమ్య స్థానంగా ప్రకటించింది. ఎగుమతి మరియు తయారీ రంగంలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచింది. పారిశ్రామిక అభివృద్ధికి తయారీ మరియు ఉపాధి కేంద్రీకృత విధానం ద్వారా పరిశ్రమ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 2014లో తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి పెట్టుబడిదారుల

పటం 5.15

ఏప్రిల్-సెప్టెంబర్ 2021 లో తెలంగాణా నుండి సరకుల ఎగుమతులలో మొదటి 5 జిల్లాలు



Source: Commerce & Export Promotion Department, Government of Telangana, 2022

అనుకూల వాతావరణాన్ని పెంపొందించేందుకు అనేక చర్యలు తీసుకున్నారు. TS-iPASS, పారిశ్రామిక పార్కుల, పెట్టుబడుల ఆకర్షణకు అనేక రాయితీలు, నైపుణ్యాలు కలిగిన శ్రామిక శక్తి మొదలైన పారిశ్రామిక విధానంలో భాగంగా ప్రభుత్వం సుసాధ్యం చేస్తున్నది.

పరిశ్రమ రంగంపై కోవిడ్-19 ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను మరింత పటిష్టంగా పెంచాలని భావిస్తోంది. తెలంగాణ అంతటా కొత్త పారిశ్రామిక పార్కులను సృష్టించడానికి, పోటీతత్వ మౌలిక సదుపాయాలు మరియు సమర్థత కలిగిన పెట్టుబడిదారులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, పరిశోధన మరియు అభివృద్ధి, జీవశాస్త్రాలు మొదలైన రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడం మరియు అణగారిన సమాజంలోని మహిళలు మరియు సభ్యుల వ్యవస్థాపక ప్రతిభను ప్రోత్సహించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఆహార శుద్ధి, వస్త్ర ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రాన్ని ఈ రంగాల్లో ఒక ఎగుమతి హబ్ గా తీర్చిదిద్దాలని భావిస్తున్నది.

అధ్యాయం

06







సేవా రంగం

ముఖ్యాంశాలు

- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో అదనపు సేవారంగం విలువ ప్రధాన పాత్ర కలిగి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కూడ ఇది ప్రధాన రంగంగా ఉండి 2021-22 సం.లో అదనపు స్థూల రాష్ట్ర విలువ (GSVA) లో ప్రస్తుత ధరల వద్ద 61.33 % వాటాను కలిగి ఉంది.
- సేవా రంగం నుండి అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరల్లో) యొక్క సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CAGR) తెలంగాణ రాష్ట్రములో 2014-15 మరియు 2021-22 సం.ల మధ్య 12.13 %. ఇది దేశ సగటు 9.53% కన్నా 2.3% ఎక్కువగా నమోదు అయింది.
- రియల్ ఎస్టేట్, గృహ యాజమాన్యం, వృత్తి పరమైన సేవలు, సేవారంగములో ముఖ్యమైన ఉపరంగాలు. ఇవి రాష్ట్రంలో 2021-22 సం.లో అదనపు విలువలో మూడవ వంతు 33.79% గా ఉంది. ఇది మొత్తం అదనపు రాష్ట్ర విలువలో కూడా అతి పెద్ద ఉపరంగంగా ఉండి 20.73% వాటా కల్గి ఉంది.
- కోవిడ్ వల్ల సేవలలో ఆటంకాలు ఏర్పడినప్పటికి తెలంగాణ సేవారంగము అదనపు విలువ 2020-21 సం.లో ధనాత్మక వృద్ధి రేటు 0.91% (ప్రస్తుత ధరల వద్ద) కలిగి ఉంది. ఇదే సమయంలో దేశంలో ఋణాత్మక వృద్ధి రేటు (-4.65%) గా ఉంది.
- మొత్తం శ్రామికుల్లో దాదాపు మూడవ వంతు శ్రామికులు (33.32%) సేవారంగంలో పని చేస్తున్నారు. సేవారంగములో పని చేస్తున్న మొత్తం శ్రామికుల్లో మూడవ వంతుకు పైగా (37.75%) వాణిజ్యం, హోటళ్లు మరియు రెస్టారెంట్ల ఉపరంగంలో పని చేస్తున్నారు.
- సేవారంగంలో తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాల నుండి 68.07% మంది పని చేస్తుండగా, దేశ పట్టణ జనాభాలో 61.48% ఈ రంగంలో ఉన్నారు. ఇందుకు భిన్నంగా గ్రామీణ తెలంగాణ లో 15.66% సేవారంగంలో ఉండగా గ్రామీణ భారత దేశంలో 18.47% మంది పని చేస్తున్నారు.
- 2014-15 మరియు 2020-21 సం.ల మధ్య తెలంగాణ నుండి ఐటి ఎగుమతులు 14.01% సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CAGR) సాధించింది. ఐటి రంగంలో మొత్తం ఉద్యోగాలు ఇదే సమయంలో 3.7 లక్షల నుండి 6.28 లక్షలకు పెరిగినవి. ఇది 2016 సం.లో ఐటి రంగం యొక్క అభివృద్ధి కొరకు చేసిన ICT విధాన ఫలితంగా చెప్పవచ్చు. ప్రభుత్వం ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి రెండవ ICT విధానం (2021-26) ను ప్రవేశ పెట్టింది.
- పర్యాటక రంగంలో తెలంగాణ 2021 సం.లో రెండు ప్రపంచ స్థాయి గుర్తింపులను పొందింది.
  - ములుగు జిల్లాలోని రామప్ప గుడి ప్రపంచ వారసత్వ కట్టడంగా ఐక్యరాజ్యసమితి (UNESCO) గుర్తించింది.
  - యదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామాన్ని అత్యుత్తమ పర్యాటక గ్రామంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ (UNWTO) అవార్డును ప్రధానం చేసింది.
- నూతన భవన నిర్మాణంలో ఉన్న పాలనాపరమైన ఆటంకాలను అధిగమించడానికి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవన అనుమతులు మరియు స్వయం ధృవీకరణ వ్యవస్థ (TS-bPASS) ను ప్రవేశ పెట్టింది. ఇది ఏకగవాక్ష (సింగిల్ విండో) పద్ధతిలో భవన నిర్మాణ అనుమతులకు ఉపకరిస్తుంది.
- రాష్ట్ర ప్రభుత్వం 2020 సం.లో ధరణి పోర్టల్ ను ఆవిష్కరించింది. ఇది సేవా రంగంలో ఒక నూతన ఆవిష్కరణ. వ్యవసాయ భూమి లావాదేవీలకు, రిజిస్ట్రేషన్లకు మరియు మ్యుటేషన్లకు ఉపయోగపడుతుంది. ఒక సంవత్సర కాలంలోనే ఈ పోర్టల్ ద్వారా 8 లక్షలకు పైగా లావాదేవీలు నిర్వహించబడినాయి.

6.1 ఉపోద్ఘాతము

సేవల రంగం ను తృతీయ రంగం అని కూడా పిలుస్తారు. సేవా రంగంలో అభౌతిక రూపంలో ఉండే సేవల అమ్మకాలు, కొనుగోళ్ళు మాత్రమే జరుగుతాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క అదనపు విలువలో ఇది అతి పెద్ద రంగంగా ఆవిర్భవించింది. ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తి 2020[1] లో ఇది 59.94% వాటాను కలిగి ఉంది. ఈ రంగంలో విస్తృతమైన సేవలు అనగా వాణిజ్యం, హోటళ్లు మరియు రెస్టారెంట్లు, రవాణా, నిల్వ మరియు సమాచార వ్యవస్థ, ఆర్థిక భీమ,స్థిరాస్థి రంగం(రియల్ ఎస్టేట్), వ్యాపార సేవలు, సామాజిక మరియు వ్యక్తిగత సేవలు మొదలైనవి ఉంటాయి.

సేవారంగం, ఇతర రంగాలైన వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి చాలా కీలకం. ఇతర రంగాలకు కావల్సిన విద్యుత్, సమాచార వ్యవస్థ, రవాణా, బ్యాంకింగ్ లాంటి సేవలు అందిస్తుంది. విద్యా, ఆరోగ్య సేవలు జీవన నాణ్యతను పెంచడానికి మరియు ఉత్పాదకత పెరుగుదల, వ్యాపార విస్తరణ, ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయి.

నోబెల్ బహుమతి గ్రహీత సైమన్ కుజ్నెట్స్, దేశ ఆర్థిక వృద్ధిలో నిర్మాణాత్మక మార్పులు ఉంటాయని అవి వ్యవసాయం నుండి పరిశ్రమలకు మరియు సేవరంగానికి మార్పులు జరుగుతాయని పేర్కొన్నారు. అందువల్ల అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల్లో సేవారంగం అదనపు విలువలోనూ మరియు ఉపాధికి సహకార పరంగా ఉంటుంది.

తెలంగాణ విషయానికొస్తే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సేవల రంగం అత్యధిక సహకారం అందించింది. 2021-22 సంవత్సరంలో మొత్తం అదనపు స్థూల రాష్ట్ర విలువ (GSVA) 61.3% ఈ రంగం నుండి వచ్చింది. శ్రామిక శక్తిలో కూడా మూడవ వంతు మందికి ఈ రంగం ఉపాధి కల్పిస్తున్నది. ఇది ఉత్పత్తి, వృద్ధి మరియు ఉద్యోగితలో కీలకరంగం. అంతేకాక రాష్ట్రానికి అత్యధిక మొత్తంలో విదేశీ మూలధనాన్ని తేగలిగింది. గత ఏడు సంవత్సరాల్లో పెట్టుబడులు, విజ్ఞానం మరియు ఇతర రంగాల అభివృద్ధికి తోడ్పడింది.

6.2 సేవా రంగాల వారి అంతర అంశాలు (Sectoral Insights):


6.2.1 రంగాల వారి కూర్పు

2021-22 సంవత్సరంలో తెలంగాణ అదనపు స్థూల రాష్ట్ర విలువ (ప్రస్తుత ధరలు) 61.3% (రూ.6,37,476 కోట్లు) వాటా సేవా రంగం నుండి సమకూరింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ప్రధాన రంగంగా సేవా రంగం అవతరించింది. (పటం 6.1)

గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సేవారంగం వాటా ప్రకారం 18 ప్రత్యేకతలు లేని రాష్ట్రాల్లో మూడవ స్థానం లో ఉంది. అంతేకాక రాష్ట్ర సేవా రంగం వాటా దేశ సగటు కన్న ఈ మూడు సంవత్సరాల్లో ఎక్కువగా ఉంది (పటం 6.2). ఇది ఇతర రాష్ట్రాల్లో కన్న ముందంజలో ఉన్నట్లుగా తెలియజేస్తుంది.

పటం 6.1

2021-22లో ప్రస్తుత ధరల వద్ద రాష్ట్ర స్థూల విలువ జోడింపు లో వివిధ రంగాల వాటా (తోడ్పాటు)



Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

6.2.2 రంగాల వారి వృద్ధి రేటు :


రాష్ట్ర సేవారంగంలో, అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) 2014-15 సం.లో రూ.2,86,011 కోట్ల నుండి 2021-22లో రూ. 6,37,476 కోట్లకు అనగా 7 సంవత్సరాల్లో 122.89% వృద్ధిని సాధించింది (పటం 6.3). ఇదే సమయంలో అదనపు దేశ స్థూల విలువలో రూ.59,62,478 కోట్ల నుండి రూ.1,12,75,865 కోట్లకు అనగా 89.11% పెరుగుదలను సాధించింది.

2014-15 మరియు 2021-22 సం.ల మధ్య, రాష్ట్రంలో అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) లో సేవారంగం యొక్క సంచిత వార్షిక వృద్ధి రేటు 12.13% గా ఉంది. ఇది దేశ స్థాయిలో 9.53% గా ఉంది. అనగా రాష్ట్రం దాదాపు 2.3% పాయింట్లు ఎక్కువ వృద్ధిని సాధించింది. ఈ కాలవ్యవధిలో ఒక్క 2018-19

1 World Bank National Accounts Data and OECD National Accounts Data. https://data.worldbank.org/indicator/NV.SRV.TOTL.ZS

పటం 6.2


2018-19 నుండి 2020-21 మధ్య కాలం లో ప్రస్తుత ధరల వద్ద స్థూల విలువ జోడింపు/ స్థూల రాష్ట్ర విలువ జోడింపులు సేవా రంగం యొక్క వాటా



* 14 out of the 18 Non-Special Category states with data available in 2020-21
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

పటం 6.3

2014-15 నుండి 2021-22 మధ్యకాలంలో ప్రస్తుత ధరల వద్ద సేవల రంగం స్థూల విలువ జోడింపు



Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India


సం.లో మినహాయించి మిగతా అన్ని సంవత్సరాల్లో తెలంగాణ వృద్ధిరేటు, దేశ వృద్ధిరేటు కన్న ఎక్కువగా ఉంది. (పటం 6.4)

తెలంగాణలో మరియు దేశం మొత్తం లో కోవిడ్ కారణంగా, సేవారంగంలో ఉండే ఉపరంగాల అంతర్గత సంబంధాల వల్ల వాటి సేవలకు అంతరాయం ఏర్పడి తీవ్రమైన ప్రభావం చూపింది. అయినప్పటికి 2020-21 సం. లో తెలంగాణ సేవారంగం అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు)లో ధనాత్మక వృద్ధిరేటు 0.91% సాధించగా, జాతీయ స్థాయిలో ఇది ఋణాత్మకం-4.65% గా ఉంది.

కోవిడ్ మహమ్మారి ప్రభావం నుండి బయటపడిన సమయంలో కూడా రాష్ట్ర సేవల రంగం పెరుగుదల దేశం కన్నా ఎక్కువగా ఉంది. 2021-22 సం.లో రాష్ట్ర సేవల రంగం వృద్ధిరేటు 18.32% ఉండగా జాతీయ స్థాయి వృద్ధిరేటు 17.57% గా ఉంది.

పటం 6.4

2015-16 నుండి 2021-22 మధ్యకాలంలో ప్రస్తుత ధరల వద్ద సేవల రంగం అదనపు స్థూల విలువ వృద్ధిరేటు (సంవత్సరాల వారిగా)



Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

6.3 ఉపరంగాల అంతర్వివరాలు

6.3.1 ఉప రంగాల సహకారం

అదనపు సేవారంగం విలువ (ప్రస్తుత ధరలు) లో స్థిరాస్థి రంగం(రియల్ ఎస్టేట్), గృహనిర్మాణం మరియు ఇతర వృత్తి నైపుణ్య సేవల ఉపరంగం 2021-22 సం.లో 33.79% వాటాతో ఎక్కువ భాగాన్ని సమకూర్చినది. అలాగే వ్యాపారం, మరమ్మత్తులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు 27.40% వాటా కలిగి ఉన్నాయి. (పటం 6.5)


2014-15 మరియు 2021-22 సం.ల మధ్య వ్యాపారం, మరమ్మత్తులు, హోటళ్లు మరియు రెస్టారెంట్ల నికర వాటలో పెరుగుదల ఉంది. ఈ వ్యవధిలోని అన్ని సంవత్సరాల్లో రియల్ ఎస్టేట్, గృహనిర్మాణం, వృత్తి నైపుణ్య సేవల ఉపరంగం మొత్తం సేవారంగం అదనపు స్థూల విలువలో మూడవ వంతు కన్నా ఎక్కువగా ఉంది (పటం 6.5). ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ఈ రంగాలు అభివృద్ధిని సాధించాయి. మొదటి ICT విధానం (2016) మరియు Telangana State Innovation cell (TSIC) ప్రధానంగా IT/ITes రంగాల సామర్థ్యాన్ని మరియు మౌలిక వసతులను పెంపొందించడానికి ఉపయోగపడింది. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు అనుమతి మరియు స్వయం ధృవీకరణ వ్యవస్థ (Ts-iPASS) మరియు తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ అనుమతులు మరియు

సేవల రంగంలో ఏయే అంశాలుంటాయి?.

1. **వ్యాపారం, మరమ్మత్తులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు**
   - ఎ) వ్యాపారం మరియు మరమ్మత్తు సేవలు
   - బి) హోటళ్లు మరియు రెస్టారెంట్లు
2. **రవాణా, నిల్వ, సమాచార మరియు ప్రసార సాధనములు**
   - ఎ) రైల్వేలు
   - బి) రోడ్డు రవాణా
   - సి) నీటి రవాణా
   - డి) విమాన రవాణా
   - ఇ) రవాణా రంగ సంబంధిత సేవలు
   - ఎఫ్) నిల్వ వసతులు
   - జి) సమాచార మరియు ప్రసార సాధనాలు
3. **ఆర్థిక సేవలు**
4. **స్థిరాస్థి రంగం (రియల్ ఎస్టేట్), గృహ నిర్మాణం మరియు వృతి నిపుణుల సేవలు**
5. **ప్రజా పరిపాలన**
6. **ఇతర సేవలు**

పటం 6.5

2014-15 నుండి 2021-22 మధ్యకాలంలో తెలంగాణాలో ప్రస్తుత ధరల వద్ద సేవల రంగం అదనపు స్థూల రాష్ట్ర విలువలో ఉపరంగాల వారి వాటా



Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

స్వయం ధృవీకరణ వ్యవస్థ (Ts-bPASS) వంటి ఏకగవాక్ష పద్ధతుల (Single Window System) ద్వారా అనుమతులు త్వరగా ఇవ్వడానికి ఉపయోగపడింది.


6.3.2 ఉపరంగాల వృద్ధి

వ్యాపారం, మరమ్మత్తులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు ఉపరంగం, 2014-15 మరియు 2021-22 సం.ల మధ్య (ప్రస్తుత ధరలలో) అత్యధిక సంచిత వార్షిక వృద్ధిరేటు (CAGR) 15.35% సాధించింది. స్థిరాస్థి రంగం (రియల్ ఎస్టేట్), గృహనిర్మాణం మరియు వృత్తిపరమైన నైపుణ్య సేవల ఉపరంగం సంచిత వార్షిక వృద్ధిరేటు 12.09 % (పటం 6.6).

కరోనా వల్ల అధికంగా ప్రభావితమైన ఉపరంగాలు 'మరమ్మత్తులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు, రవాణా, నిల్వ మరియు సమాచార మార్పిడి. 2019-20 మరియు 2020-21 మధ్య కాలం లో వ్యాపారం, మరమ్మత్తులు, హోటళ్లు మరియు రెస్టారెంట్ల ఉపరంగం స్థూల విలువ జోడింపు 8.54% తగ్గిపోగా, 'రవాణా, నిలవ మరియు సమాచార మార్పిడి' ఉపరంగం స్థూల విలువ జోడింపు 1.89% తగ్గిపోయింది.

పటం 6.6

2014-15 మరియు 2021-22 మధ్య కాలంలో ప్రస్తుత ధరల వద్ద సేవల రంగం క్రింద ఉపరంగాల సమ్మిళిత వార్షిక వృద్ధిరేటు



Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

6.3.3 స్థిరాస్థి, వ్యాపారం మరియు వృత్తి నైపుణ్య సేవలు

తెలంగాణ లో ప్రస్తుత ధరల వద్ద స్థిరాస్థి, వ్యాపారం, మరియు వృతి సేవల ఉపరంగం స్థూల విలువ జోడింపు 2014-15 లో 96,912 కోట్ల రూపాయల నుండి 2021-22 లో 2,15,426 కోట్ల రూపాయలకు పెరిగింది. అనగా ఈ రంగం 7 సంవత్సరాల కాలంలో 122.29% వృద్ధిని నమోదు చేసింది (పటం 6.7).

స్థిరాస్థి, వ్యాపారం, మరియు వృతి సేవల ఉపరంగం లో ఐటి మరియు ఐటి ఆధారిత సేవల రంగం రాష్ట్ర అవతరణ తర్వాత గణనీయమైన మరియు సుస్థిర మైన వృద్ధి సాధించింది. ఈ ఉపరంగం పై ప్రభుత్వం యొక్క ప్రత్యేక దృష్టి కారణంగా ఇది సాధ్యమైంది.

6.3.3.1 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఐటి ఆధారిత సేవలు


తెలంగాణ రాష్ట్రంలో సమాచార సాంకేతిక రంగం (IT) వేగంగా వృద్ధి చెందుతున్న రంగాల్లో ఒకటి. దేశ IT రంగాన్ని ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తేవడంలో హైదరాబాద్ నగరం కీలక పాత్రను పోషించింది.

2014-15 సం.లో IT ఎగుమతులు రాష్ట్రం నుండి రూ.66,276 కోట్లుగా ఉన్నాయి. ఇవి 2020-21 సం. నాటికి రెండింతలకు పైగా పెరిగి రూ. 1,45,522 కోట్లకు చేరినాయి. ఈ సమయంలో IT రంగం యొక్క ఎగుమతులు సంచిత వార్షిక వృద్ధి రేటు 14.01% గా ఉన్నది.

ఐటి ఎగుమతులు 2018-19 మరియు 2019-20 సం.ల మధ్య కాలంలో 17.93% వృద్ధి రేటు కలిగి ఉంది. ఇది 2020-21 లో 12.98% కి తగ్గింది. అయినప్పటికి రాష్ట్రంలో IT ఎగుమతులు రూ. 79,246 కోట్లకు పెరిగాయి. కోవిడ్ మహమ్మారి కష్టకాలంలో ఇంటినుండి పని చేసే పద్ధతిని IT కంపనీలు అనుసరించినప్పటికి ITఎగుమతులలో ఈ పెరుగుదల సంభవించినది.

పటం 6.7

2014-15 మరియు 2021-22 మధ్య కాలంలో తెలంగాణలో ప్రస్తుత ధరల వద్ద రియల్ ఎస్టేట్ మరియు వృత్తిపర సేవలు జి.వి.ఎ




Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

2014-15 సం.లో IT/ITeS రంగాల్లో మొత్తం 3,71,774 మంది ప్రత్యక్షంగా ఉద్యోగాలను పొందారు. 2020-21 సం. నాటికి ఈ సంఖ్య 6,28,615 కు పెరిగింది. ఈ సమయంలో 2,56,841 ఉద్యోగాలు కొత్తగా సృష్టించబడినాయి. ఒక్క 2020-21 సం.లోనే 46,489 కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. (పటం 6.8)

పటం 6.8

2014-15 మరియు 2020-21 మధ్య కాలంలో తెలంగాణలో ఐటి ఎగుమతులు మరియు ఐటి ఆధారిత రంగాలలో ఉపాధి కల్పన



Source: Information Technology, Electronics and Communications Department, Government of Telangana

6.3.3.2 IT మరియు ITes రంగాన్ని ప్రోత్సహించడానికి చేపట్టిన చర్యలు

6.3.3.2.1 తెలంగాణ ICT విధానం 2016 - విజయ పథం

తెలంగాణ ప్రభుత్వం మొదటి సమాచార, సాంకేతిక విధానాన్ని (ICT) 2016 సం.లో ప్రవేశ పెట్టింది. ఈ విధానం ద్వారా ఐటి కంపెనీలకు తెలంగాణ ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా రూపొందాలని ప్రతిపాదించింది. దీని వల్ల సాంకేతిక రంగంలో పారిశ్రామికవేత్తలు, నూతన ఆవిష్కరణలకు తెలంగాణ రాష్ట్రం, దేశంలో ఒక కేంద్రంగా రూపు దిద్దుకోవాలని ఆశించింది. IT రంగంలో వృద్ధి రేటును పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 2016 సం.లో విధాన నిర్ణయాలు ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్స్, ఆవిష్కరణలు, గ్రామీణ సాంకేతికత, సమాచార కేంద్రాలు, ఓపెన్ డాటా, సైబర్ సెక్యూరిటి, సమాచార విశ్లేషణ, IOT మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాలు మొదలగు వాటి కొరకు చేసింది.

రాష్ట్రంలో మొదటి ICT విధానం విజయం సాధించినట్లు IT మరియు ITes రంగంలో సాధించిన ఎగుమతులు మరియు ఉద్యోగిత ధోరణులలో ప్రతిఫలించింది.

6.3.3.2.2 రెండవ ICT విధానం (2021-2026)

తెలంగాణ రెండవ ICT విధానం, డిజిటల్ సాధికారత, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలను ఈ రంగ వృద్ధి చోదకులుగా ప్రోత్సహించడం వంటి అంశాలపై కేంద్రీకరించింది. 2020-21 సం.లో ఈ రంగ ఎగుమతులు రూ.1.45 లక్షల కోట్లుగా ఉన్నాయి. వీటిని 2026 సం. నాటికి రూ.3 లక్షల కోట్లకు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇదే సమయంలో (2026 నాటికి) ఈ రంగంలో ఉద్యోగిత 6.3 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని నిర్ణయించింది.

6.3.3.2.3 పంపిణీ చేయబడిన వృద్ధి–GRID విధానం మరియు IT ప్రత్యేక ఆర్థిక మండలి

తెలంగాణ ప్రభుత్వం ఈ రంగంలో సాధించించిన వృద్ధిని హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలకు విస్తరించాలని మరియు ఈ ఫలాలు హైదరాబాద్ చుట్టు ఉన్న చిన్న పట్టణాలకు కూడ అందాలని గుర్తించింది.

ఈ విధానంలో పశ్చిమ హైదరాబాద్ కు వెలుపల IT యూనిట్లను ఏర్పాటు చేసే కంపనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నది. IT పార్కులు ఉప్పల్, పోచారం, కొంపల్లి, కొల్లూరూర్, శంషాబాద్ ప్రాంతాల్లో అభివృద్ధి చేయబడుతున్నాయి. మహేశ్వరం మరియు రావిర్యాలలో రెండు ఎలక్ట్రానిక్ తయారీ సమూహాలు (క్లస్టర్) అభివృద్ధి దశలో ఉన్నాయి. ప్రభుత్వం ద్వితీయ మరియు తృతీయ శ్రేణి నగరాల్లో ముఖ్యంగా వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్, సిద్దిపేట, నల్గొండ మరియు నిజామాబాద్ జిల్లాల్లో 53 IT ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (IT-SEZ) ఏర్పాటు చేయడానికి ప్రణాళిక చేసింది. వరంగల్, కరీంనగర్ మరియు ఖమ్మంలో ITటవర్స్ ఇప్పటికే పని చేస్తున్నాయి. మహబూబ్ నగర్, నిజామాబాద్ మరియు సిద్దిపేటలో ఇవి నిర్మాణంలో ఉన్నాయి.

6.3.3.3 రియల్ ఎస్టేట్ సేవలు ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలు

6.3.3.3.1 ధరణి

ధరణి వెబ్ పోర్టలును వ్యవసాయ భూముల లావాదేవీలకు సేవల రంగం లో వచ్చిన ఆవిష్కరణగా చెప్పవచ్చు. ఇది ఒక్క ప్రక్రియలోనే భూ లావాదేవిని పూర్తి చేయగల సౌకర్యం. ఇది 100% ముందస్తు రిజిస్ట్రేషన్లకు సమయం తీసుకోవడానికి మరియు తక్షణ వారసత్వ, ఇతర హక్కులు పొందడానికి పౌరులకు దగ్గరగా తీసుకురాబడిన సేవగా చెప్పవచ్చు. చెల్లించవలసిన స్టాంప్ డ్యూటిని వ్యక్తుల ప్రమేయం లేకుండా కంప్యూటర్ ద్వారా లెక్కించబడుతుంది మరియు ఇట్టి లెక్కింపులో ఏ అధికారికి విచక్షణాధికారాలు ఉండవు. 2021 సం. అక్టోబర్ వరకు 8,52,874 లావాదేవీలు దీని ద్వారా నిర్వహించబడినవి.

6.3.3.3.2 TS-bPASS

నూతన భవన నిర్మాణాలకు పాలనా పరమైన ఆటంకాలను అధిగమించడానికి ప్రభుత్వం “తెలంగాణ రాష్ట్ర భవన అనుమతులు మరియు స్వయం ధృవీకరణ వ్యవస్థ (TS-bPASS)” ను ప్రవేశ పెట్టింది. ఇది ఏక గవాక్ష పద్ధతిలో వేగంగా భవన నమూనాలకు అనుమతులు ఇవ్వడానికి దోహదం చేస్తుంది.

TS-bPASS కొత్త నియమాల ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి ఫ్లోర్ నివాస భవనాలకు అనుమతి తీసుకునే పద్ధతిని ఎత్తివేసింది. లే అవుట్ అనుమతిని ఆన్ లైన్ ద్వారా పంపిస్తే సరిపోతుంది. ఈ పోర్టల్ ద్వారా భూమి ఉపయోగానికి సంబంధించిన మరియు భూమి ఉపయోగ మార్పుకు సర్టిఫికేట్ (NALA) లను పొందవచ్చు.

6.3.3.4 నైపుణ్యం మరియు ఆవిష్కరణ ప్రోత్సాహకానికి చర్యలు

6.3.3.4.1 తెలంగాణ అకాడమి, నైపుణ్యం మరియు విజ్ఞానం (TASK)

విజ్ఞానం మరియు నైపుణ్యాలను ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు మరియు విద్యా సంస్థలలో పెంచడానికి ఏర్పాటు చేయబడిన సంస్థ తెలంగాణ నైపుణ్య మరియు విజ్ఞాణాభివృద్ధి అకాడమీ (TASK). దీని ద్వారా ప్రధానంగా నైపుణ్యాల అభివృద్ధి, వ్యవస్థాపకత లక్షణాల పెంపు మరియు ప్రభుత్వ యంత్రాంగం యొక్క సామర్థ్యాలను పెంపొందించడం మొదలైన సేవలు అందించబడతాయి.

ఇది స్థాపించినప్పటి నుండి 3,07,847 మంది విద్యార్థులకు శిక్షణా సౌకర్యం కల్పించింది. 700 కళాశాలలను ఈ కార్యక్రమాల పరిధిలోకి తీసుకు వచ్చింది. 2,918 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు, టెక్నాలజీ ఎంటర్ ప్రేన్యూయర్ షిప్ ప్రోగ్రాం (TEP) క్రింద ప్రవేశం పొందారు. తద్వారా సాంకేతిక సంబంధమైన ఉత్పత్తులు, సేవలు సృష్టించడానికి తోడ్పడ్డాయి. 1329 మంది ఉద్యోగులు తెలంగాణ వైద్య విధాన పరిషత్ నుండి (TVVP) ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన శిక్షణ పొందారు.

TASK సంస్థ 2021 సం.లో గ్లోబల్ ఎడ్యుకేషన్ మరియు స్కిల్ సమ్మిట్ నుండి ప్రతిష్టాత్మక youth transformation initiative అవార్డ్ ను పొందింది. ఈ అవార్డ్ ను ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఒకేసారి అత్యధిక సంఖ్యలో విద్యార్థులకు F-Tech 2.0 ప్రోగ్రాంలో శిక్షణ ఇచ్చినందుకు సంపాదించింది.

6.3.3.4.2 తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణల విభాగం (TSIC)

తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త ఆవిష్కరణలు జరగాలనే లక్ష్యంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (TSIC) ఏర్పాటు చేయబడింది. తెలంగాణ రాష్ట్రంలో ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడం కోసం తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ పాలసీ కింద 2017 సం.లో ప్రారంభించబడినది. ఆవిష్కర్తలు, స్టార్ట్-అప్‌లు, వ్యవస్థాపకులు మొదలైన వారికి ఈ సెల్ ప్రోత్సాహం అందిస్తోంది. పాఠశాలస్థాయి నుండే ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించడాన్ని ప్రచారం చేయడం, స్టార్టప్ లను ప్రోత్సహించడం దీని ద్వారా జరుగుతుంది.

ఇది యూనిసెఫ్ మరియు ఇంక్విలాబ్ ఫౌండేషన్ సమన్వయంతో, ఆవిష్కరణలను అభివృద్ధి చేసే ఆలోచనలను పాఠశాలల్లో మరియు విద్యార్థుల్లో పెంపొందిస్తుంది. పాఠశాల విద్యార్థుల నుండి వచ్చిన 7,092 ఆలోచనల్లో ఉత్తమమైన 25 ఆవిష్కరణలను 2020 సం.లో ప్రదర్శించడం జరిగింది. తెలంగాణ సోషల్ స్టార్టప్ నెట్ వర్క్ (TSSN) ద్వారా 297 సోషల్ స్టార్టప్స్, 35 ఇన్క్యుబేటర్స్, 30 యన్.జి.వోలు, 77 మెంటర్స్ మరియు 23 మంది పెట్టుబడిదారులతో నెలవారీగా సమీక్షలు నిర్వహించి స్టార్టప్ కమ్యూనిటీని ఒకే వేదిక పైకి తీసుకు వచ్చి వనరులు పంచుకోవడానికి మరియు అవకాశాలు పెంచుకోవడానికి సహాయ పడుతుంది.

6.3.3.4.3 టెక్నాలజీ హబ్ (T-Hub)


T-Hub 2015 సం.లో ప్రారంభించబడింది. దీని ద్వారా నూతన ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలను పెంచడానికి కావలసిన వ్యవస్థాపకత లక్షణాలను ప్రోత్సహించడానికి హైదరాబాద్ లో స్థాపించారు. స్థాపించినప్పటి నుండి ఇది 1,800 జాతీయ మరియు అంతర్జాతీయ స్టార్టప్ లను మంచి సాంకేతిక పరిజ్ఞానం, టాలెంట్, మెంటర్స్, కస్టమర్లు, కార్పొరేట్లు, పెట్టుబడిదార్లు, ప్రభుత్వ ఏజెన్సీ లను సమన్వయం చేసి అందించింది.

6.3.3.4.4 మహిళా పారిశ్రామిక వేత్తల హబ్ (We-Hub)

2017 సం.లో మహిళా పారిశ్రామిక హబ్ ను ప్రారంభించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం, మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి తోడ్పడుతుంది. 2018 సం. నుండి ఇది 1,495 స్టార్టప్

పటం 6.9

2014-15 మరియు 2021-22 మధ్య కాలంలో తెలంగాణలో ప్రస్తుత ధరల వద్ద అదనపు స్థూల విలువ



Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

లను మరియు సూక్ష్మ/మధ్యతరహా పారిశ్రామికవేత్తలను, 4,527 మంది మహిళా పారిశ్రామికవేత్తలను ఇందులో భాగస్వాములను చేసింది.

6.3.4 ఆర్థిక సేవలు

ఆర్థిక సేవల రంగంలో తెలంగాణ అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) 2014-15 సం.లో రూ.30,261 కోట్ల నుండి 2021-22 సం.లో రూ. 54,659 కోట్లకు వృద్ధిని సాధించింది. ఇది గత 7 సంవత్సరాల్లో 80.62% పెరుగుదల సాధించింది. (పటం 6.9)


6.3.4.1 బ్యాంకింగ్ మరియు భీమా

ఆర్థిక సేవలలో బ్యాంకింగ్ మరియు భీమా ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటితో పాటు వృత్తి నిపుణుల సలహాలు, సంపద నిర్వహణ, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్, ట్రెజరీ మరియు ఋణ సాధనాలు, టాక్స్ మరియు ఆడిట్ సంబంధిత సేవలు, మూలధన పునర్నిర్మాణము మరియు పోర్ట్‌ఫోలియో నిర్వహణ లాంటివి కూడా ఉంటాయి.

బ్యాంకింగ్ మరియు భీమా సేవలకు మరియు ఆర్థిక వృద్ధికి ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. 2020-21 సం. నాటికి తెలంగాణలో ప్రతి లక్ష జనాభాకు 15.24 బ్యాంక్ శాఖలున్నాయి. రాష్ట్రంలో ఉన్న మొత్తం బ్యాంకు శాఖలు 5,750. ఇందులో 3,079 పబ్లిక్ రంగ బ్యాంకులు, 1,271 ప్రైవేట్ రంగ బ్యాంకులు, 456 సహకార బ్యాంకులు, 918 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, 14 సూక్ష్మ స్థాయి బ్యాంకులు మరియు 12 ఇతర బ్యాంకులు.

పటం 6.10


30 సెప్టెంబర్ 2021 నాటికి తెలంగాణలో ప్రాంతాల వారీగా బ్యాంకు శాఖల విస్తరణ



Source: State Level Bankers Committee, Telangana

పటం 6.11

ప్రస్తుత సేవల వద్ద అదనపు స్థూల రాష్ట్ర విలువలు బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ యొక్క వాటా (ప్రత్యేక హోదా లేని రాష్ట్రాలు)



	GSVA వాటా (%)	
	2019-20	2020-21
మహారాష్ట్ర	9.92	NA
తెలంగాణ	5.88	5.92
తమిళనాడు	5.69	5.96
గుజరాత్	5.35	NA
హర్యానా	5.04	5.71
కర్ణాటక	5.00	4.89
పశ్చిమ బెంగాల్	5.00	4.88
పంజాబ్	4.93	5.15
బీహార్	4.41	4.81
కేరళ	4.06	NA
గోవా	3.90	NA
ఆంధ్రప్రదేశ్	3.62	3.99
ఒడిశా	3.61	4.08
ఉత్తరప్రదేశ్	3.35	3.59
ఛత్తీస్‌గఢ్	3.29	3.53
రాజస్థాన్	3.23	3.42
మధ్యప్రదేశ్	3.20	3.29
ఝార్ఖండ్	3.04	3.10

Note: States arranged in descending values for 2019-20.
Source: RBI Handbook of Statistics on Indian States

రాష్ట్రంలో మొత్తం బ్యాంకు శాఖల్లో దాదాపు మూడవ వంతు (31.0%) గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా, మరొక మూడవ వంతు (33.7%) మెట్రోపాలిటన్ నగర శాఖలుగా ఉన్నాయి (పటం 6.10).


బ్యాంకింగ్ మరియు భీమా నుండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సమకూరిన మొత్తం

తెలంగాణలో బ్యాంకింగ్ మరియు భీమా సేవలవాటా అదనపు స్థూల రాష్ట్ర విలువ (ప్రస్తుత ధరలో) 2020 -21 సం.లో 5.92%. ఇది సమాచారం అందుబాటులో[2] ఉన్న

2 Non-Special Category States with no data available for 2020-21 are Goa, Gujarat, Kerala and Maharashtra. However, in 2019-20, the share of Banking and Insurance in the GSVA (at constant prices) in Telangana was higher than that for all these 4 states.

పటం 6.12

2014-15 మరియు 2020-21 మధ్య కాలంలో బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ రంగాల స్థూల విలువ జోడింపు సమ్మిళిత వార్షిక వృద్ధిరేటు (ప్రత్యేక హోదా లేని రాష్ట్రాలు)



Note: Data not available for Goa, Gujarat, Kerala and Maharashtra.
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

ప్రకారం ప్రత్యేకతలు లేని 14 రాష్ట్రాల్లో తెలంగాణ రెండవ స్థానం కలిగి ఉన్నది. 2019-20 సంవత్సరంలో కూడ రాష్ట్రం ప్రత్యేకతలు లేని రాష్ట్రాల్లో బ్యాంకింగ్ మరియు భీమా రంగంలో GSVA 5.88%తో, తెలంగాణ రెండవ స్థానంలో ఉన్నది (పటం 6.11).

బ్యాంకింగ్ మరియు భీమా రంగం యొక్క వృద్ధి రేటు

తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకింగ్ మరియు భీమా రంగం అదనపు స్థూల విలువ 2014-15 సం. మరియు 2020-21 సం.ల మధ్య 9.84 %.

2019-20 మరియు 2020-21 సం.ల మధ్య బ్యాంకింగ్ మరియు భీమా అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలలో) రూ.51,24,901 కోట్ల నుండి రూ.53,14,522 కోట్లకు పెరిగింది. అనగా పెరుగుదల 3.70%. అందుబాటులో ఉన్న సమాచారం[3] ప్రకారం ఈ ఉపరంగంలో 2014-15 మరియు 2020-21 సం.ల మధ్య అదనపు స్థూల విలువ అత్యధిక సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు 6 ను 14 ప్రత్యేకతలు లేని రాష్ట్రాల్లో సాధించినది. (పటం 6.12)

6.3.5 వాణిజ్యము, మరమ్మతులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు


ఈ ఉపరంగాన్ని రెండు ఉప విభాగాలుగా విడగొట్టడం జరిగింది. వాణిజ్యం మరియు మరమ్మతు సేవలు అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) 2021-22 సం.లో 92.75% కలిగి ఉంది. హోటళ్లు మరియు రెస్టారెంట్ల ఉపరంగం 2020-21 సం.లో అదనపు స్థూల విలువ లో 7.25% వాటా కల్గి ఉంది.

అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) లో వాణిజ్యము మరియు మరమ్మతులు తెలంగాణలో 2014-15 సం.లో రూ.56,974 కోట్ల నుండి 2020-21 సం.లో రూ.1,61,991

3 The data for Goa, Gujarat, Kerala and Maharashtra was not available for 2020-21.

పటం 6.13

2014-15 మరియు 2021-22 వరకు వ్యాపారం, మరమ్మత్తు, హోటళ్ళు మరియు రెస్టారెంట్ల స్థూల విలువ జోడింపు (తోడ్పాటు మరియు వృద్ధి రేటు)



Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

కోట్లకు పెరిగింది. అనగా 7 సంవత్సరాల వ్యవధిలో ఈ పెరుగుదల 184.32%. ఇదే సమయంలో హోటళ్లు మరియు రెస్టారెంట్ల అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) 2014-15 సం.లో రూ. 7,295 కోట్లు కాగా 2020-21 సం.లో రూ. 12,662 కోట్లుగా ఉంది. ఇది 73.58% పెరుగుదల గా నమోదు అయింది.(పటం 6.13).

కోవిడ్ కన్నా ముందు సంవత్సరాల్లో వాణిజ్యము మరియు మరమ్మతుల అదనపు స్థూల విలువ ప్రత్యేకమైన పెరుగుదలను నమోదు చేసింది. కానీ హోటళ్లు మరియు రెస్టారెంట్ల విషయంలో ఇలా జరుగలేదు. హోటళ్లు, రెస్టారెంట్ల అదనపు స్థూల విలువలో ప్రతి సంవత్సరంలో పెరుగుదల కోవిడ్ సమయం వరకు ఉన్నప్పటికి, వ్యాపారం మరియు మరమ్మత్తులకన్నా తక్కువగా ఉంది. ఈ ఉపరంగంలోని రెండు భాగాలు వ్యాపారం మరియు మరమ్మత్తులు మరొకటి హోటళ్లు, రెస్టారెంట్లు రెండింటిలోను మనుషుల మధ్య భౌతికంగా సంబంధాలు ఉన్నప్పుడే కార్యకలాపాలు కొనసాగుతాయి. అందువల్ల కోవిడ్ యొక్క ప్రభావం ఈ రంగాల పై చాలా ఎక్కువగా ఉంది.

కోవిడ్ సమయంలో చాలా వరకు రిటైల్ అవుట్ లెట్లు, రెస్టారెంట్లు ఇంటికి డెలివరీ చేసే పద్ధతిని అనుసరించాయి. ఆహారం, కిరాణం షాపులు కూడ నగర ప్రాంతాల్లో మెరుగైన ఇతర పద్ధతులను అనుసరించాయి.

2021-22 సం.లో అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) మొత్తం అన్నీ కలిసి వ్యాపారం, మరమ్మత్తులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు కోవిడ్ ముందు సమయం కన్నా (2019-20) రూ.26,990 కోట్లు (పటం 6.13) పెరిగాయి. కానీ కోవిడ్ సమయంలో 2019-20 మరియు 2020-21 సం.లలో అదనపు స్థూల విలువ వ్యాపారం మరియు మరమ్మతుల ఉపరంగం 7.87% తగ్గింది. అనగా రూ.1,36,009 కోట్ల నుండి రూ.1,25,308 కోట్లకు పడిపోయింది. ఇదే సమయంలో హోటళ్లు మరియు రెస్టారెంట్లు 16.39% తగ్గుదలతో రూ.11,655 కోట్ల నుండి రూ.9,745 కోట్లకు పడిపోయింది.

2021-22 సంవత్సరంలో అదనపు స్థూల విలువ వ్యాపారం, మరమ్మతుల వాటా 25.41% ఉండగా హోటళ్లు మరియు రెస్టారెంట్లకు 1.99% గా ఉంది.


6.3.6 రవాణా, నిల్వ వసతులు, ప్రసార మరియు సమాచార సాధనాలు

ఈ ఉపరంగం 7 విభాగాలుగా విభజించబడింది. అవి సమకూర్చిన మొత్తం 2021-22 సం.లో (ప్రస్తుత ధరల్లో) ఈ విధంగా ఉంది.

- రైల్వేలు, రోడ్డు రవాణ మరియు విమాన రవాణ వరుసగా 5.94%, 59.78% మరియు 2.09% గా ఉన్నాయి.
- రవాణాకు సంబంధించిన ఇతర సేవలు 9.43% గా ఉన్నాయి.
- నిల్వ వసతుల యొక్క వాటా 1.28% గా ఉంది.
- సమాచార మరియు ప్రసార సాధనాలు రెండో అతి పెద్ద మొత్తంలో 21.49% సమకూర్చిన ఉపరంగంగా ఉంది.
- తెలంగాణలో రవాణ ఉపరంగం అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరలు) 2014-15 సం.లో రూ. 35,866 కోట్ల నుండి 2021-22 సం.లో రూ. 58,324 కోట్లకు పెరిగింది. అనగా 6 సంవత్సరాల వ్యవధిలో దీని యొక్క పెరుగుదల 62.62% (పటం 6.14)

పటం 6.14

ప్రస్తుత ధరల వద్ద 2015-16 నుండి 2021-22 వరకు రవాణా రంగ స్థూల విలువ జోడింపు (తోడ్పాటు మరియు వృద్ధి రేటు)



Abbreviations: AE- Advance Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

విమానం, రైల్వేలు మరియు రోడ్డు రవాణా ఉపరంగాలు మనుషుల మధ్య సంబంధం ఎక్కువగా ఉండే రంగాలు. కోవిడ్ ప్రభావం వీటిపై ఎక్కువగా ఉంది. 2019-20 మరియు 2020-21 సం.ల మధ్య విమానయాన ఉపరంగం అదనపు స్థూల విలువ (ప్రస్తుత ధరల్లో) రూ. 291 కోట్లు తగ్గింది అనగా 21.30% తగ్గుదల నమోదు చేసింది. ఇదే సమయంలో రైల్వేల అదనపు స్థూల విలువ రూ. 222 కోట్లు తగ్గి 6.61% పడిపోయింది. రోడ్డు రవాణా రూ. 1,046 కోట్లు తగ్గి 3.06% పడిపోయింది(పటం 6.14).

అన్ని ఉపరంగాలు కన్నా, కోవిడ్ కారణంగా రోడ్డు రవాణ ఉపరంగం ఎక్కువ తగ్గుదలను నమోదు చేసింది. రోడ్డు రవాణ ఉపరంగం ఎక్కువ తగ్గుదలను నమోదు చేయడానికి, ప్రయాణికులు ఇతర సౌకర్యాలైన వ్యాపారం, హోటళ్లు, రెస్టారెంట్లతో తక్కువ సంబంధం కలిగి ఉండటం ఒక కారణంగా చెప్పవచ్చు. దీనివల్లనే కోవిడ్ కారణంగా రోడ్డు రవాణా ఎక్కువ ప్రభావితమైంది. దీనిలోని అన్ని ఉపరంగాలు కలిసి 2019-20 మరియు 2020-21 సం.ల మధ్య 10.26% పాయింట్లను తక్కువగా నమోదు చేసింది.

ఇతర సేవలైన హోటళ్లు రెస్టారెంట్లు తదితరాలతో ప్రయాణికుల సంబంధం తక్కువగా ఉండడం వల్ల కోవిడ్ యొక్క ప్రభావం రైల్వేలు మరియు విమానయాన సేవల మీద కొంత తక్కువగా కన్పిస్తుంది.

6.3.7 పర్యాటక రంగం

తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా, చారిత్రకంగా సుసంపన్నమైన సంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఎన్నో జలపాతాలు, కొండలు, పురాతన రాజుల కోటలు, దేవాలయాలు మరియు దర్గాల వంటి అనేక రకాల పర్యాటక ప్రదేశాలతో భారత దేశంలో ఒక శక్తివంతమైన పర్యాటక కేంద్రంగా ఉద్భవించడానికి అవసరమైన అన్ని లక్షణాలను కలిగి ఉంది.


6.3.7.1 పర్యాటకుల వివరాలు

రాష్ట్రంలో దేశీయ పర్యాటకుల సంఖ్య 2014-15 సం.లో 7,23,99,113 నుండి 2019-20 సం.లో 14.69% పెరుగుదలతో పర్యాటకుల సంఖ్య 8,30,35,894 కు చేరింది. ఇదే సమయంలో విదేశీ పర్యాటకుల సంఖ్య 75,171 నుండి 3,23,326 కు పెరిగింది. అనగా 4.3 రేట్లు ఎక్కువ.

కోవిడ్ సమయంలో, రవాణ నిబంధనలు, లాక్ డౌన్ మరియు సరిహద్దుల మూసివేత కారణంగా, దేశీయ పర్యాటకుల సంఖ్య

పటం 6.15

తెలంగాణలో మొత్తం పర్యాటకుల రాక (2014-15 నుండి 2021-22)



Source: Department of Tourism, Government of Telangana

2019-20 మరియు 2020-21 సం.ల మధ్య 4,29,80,313 కు గణనీయంగా తగ్గింది. ఇదే సమయంలో విదేశీ పర్యాటకుల సంఖ్య 2,76,626 కు తగ్గింది. (పటం 6.15).

6.3.7.2 అంతర్జాతీయ గుర్తింపు మరియు పురస్కారాలు

6.3.7.2.1 రామప్ప గుడి

ములుగు జిల్లాలో గల రామప్ప గుడిని ప్రపంచ వారసత్వ కట్టడంగా యునెస్కో (UNESCO) 2021 సం.లో గుర్తించింది. ఇది రుద్రేశ్వర గుడిగా ప్రసిద్ధి పొంది కాకతీయుల కాలంలో (1123- 1323 CE)

రుద్రదేవ మరియు రేచర్ల రుద్ర రాజుల పరిపాలనలో నిర్మించబడింది. గుడి నిర్మాణంలో గ్రానైట్ మరియు డోలరైట్ శిలలను ఉపయోగించి అందమైన శిల్పాకృతులతో స్థంభాలు,ఇతర భాగాలను అలంకరించారు. గుడి గోపురం ఒక ప్రత్యేక ఆకృతిలో బరువు తక్కువగా ఉండడానికి అతి తేలికైన ఇటుకలు (నీటిలో తేలియాడే ఇటుకలు) ఉపయోగించారు.

6.3.7.2.2 పోచంపల్లి గ్రామం

పోచంపల్లి గ్రామము, 28 చ.కి.మీ వైశాల్యం కలిగి హైదరాబాద్ పరిసరాల్లో గల నేత కార్మికుల నివాసం. 2021 సం.లో ఐక్య

రాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ (UNWTO) చేత మంచి పర్యాటక గ్రామంగా గుర్తింపు పొందింది. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి, ప్రోత్సహించి, పర్యాటక సేవల ద్వారా ఈ వారసత్వాన్ని సుస్థిరం చేసినందుకు ఈ గుర్తింపు లభించింది. గ్రామంలోని నేత కార్మికులు చేనేత చీరలు, బెడ్ షిట్లు, సిల్క్ మరియు కాటన్ ఫాబ్రిక్స్ తదితర వస్త్రాలను ఉత్పత్తి చేసి అమ్మకాలు చేస్తారు. పోచంపల్లి ఇక్కత్ నమూనాలు ఇంతకు ముందే బౌగోళిక గుర్తింపు పొంది ఉన్నాయి.

6.3.7.2.3 పురస్కారాలు

పేరెన్నికగన్న గుస్సాడి నృత్యకారుడు శ్రీ కనక రాజును తేదీ 10.11.2021 న పద్మశ్రీ అవార్డుతో సన్మానించారు. కళలు మరియు సంస్కృతికి అతడు అందించిన సేవలకు గాను ఈ బహుమానం పొందాడు.

ఈ మధ్యనే తెలంగాణ జానపద గాయకుడు శ్రీ దర్శనం మొగులయ్య గారు అనాదిగా వస్తున్న తన కుటుంబ సాంప్రదాయాన్ని సజీవంగా ఉంచడమే కాకుండా, కిన్నెర వాయిద్యాన్ని నూతన పద్ధతిలో 12 మెట్ల కిన్నెరగా తిరిగి అభివృద్ధి చేసి వాయించడంలో కీలక పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించింది. కూచిపూడి నృత్య కారిణి శ్రీమతి గడ్డం పద్మజా రెడ్డి మరియు జానపద కళాకారుడు శ్రీ రామచంద్రయ్య మొదలగు వారు పద్మశ్రీ అవార్డులను 26.01.2022 నాడు పొందారు.

6.3.7.3 పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వ చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి పండుగలు, తీర్థ యాత్రలు, భద్రత చర్యలు, ఆరోగ్యకరమైన ఆతిథ్య సేవలు, జీవనోపాధి అవకాశాలు మొదలగు వాటికి సహాయ సహకారాలను అందిస్తున్నది.

6.3.7.3.1 పర్యాటక వలయాలు

టూరిజం సర్క్యూట్‌లు ఒకే గమ్యస్థానంలో గల నగరాలు మరియు గ్రామాల మధ్య పరస్పర సంబంధాలు మరియు సాధారణ పర్యాటక అవకాశాలను వెలుగులోకి తీసుకురావడానికి దోహదమవుతాయి రాష్ట్రంలో ముఖ్యమైన పర్యాటక వలయాలు క్రింద చూపబడినవి.

- ఆదివాసీ పర్యాటక వలయం: ములుగు- లక్నవరం- మేడారం-తాడ్వాయి-దామరవాయి- మల్లూర్ -బోగత జలపాతం.
- వారసత్వ వలయం: కుతుబ్ షాహీ వారసత్వ పార్క్ - పైగా సమాధులు - హయాత్ బక్షి మసీదు రేమండ్స్ సమాధులు.
- ప్రకృతి వీక్షణ వలయం: సోమశిల రిజర్వాయర్ - సింగోటం రిజర్వాయర్ – అక్క మహాదేవి గుహలు -శ్రీశైలం -మన్ననూర్ - మల్లిల తీర్థం -ఉమా మహేశ్వర గుడి.

6.3.7.3.2 పండుగలు, తీర్థ యాత్రలు, వారసత్వ సందర్శన మార్గాలు

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం జాతర (సమ్మక్క -సారలమ్మ జాతర). ఇది ఇద్దరు దేవతలను గౌరవించే ఆసియాలో అతి పెద్ద గిరిజన జాతర. ఇక్కడకు దాదాపు కోటి మంది భక్తులను వస్తారు. ఈ జాతర జరిగే ప్రతిసారి, ప్రభుత్వం త్రాగు నీరు, పరిశుధ్యం, అత్యవసర వైద్య సదుపాయాలు మొదలైన విస్తృతమైన ఏర్పాట్లు చేస్తుంది. కోవిడ్ మహమ్మారి కాలములో కోవిడ్ కు సంబంధించిన పరీక్షలు, టీకా సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. 2022 సంవత్సరంలో ఫిబ్రవరి 14 నుండి 20 వరకు మేడారం జాతర ఉత్సవాలు జరిగాయి.

బతుకమ్మ

బతుకమ్మ పండుగ అనేది శీతాకాల ఆరంభంలో పూచే అందమైన రకరకాల ఔషధ గుణాలున్న పూలను ఆలయ గోపురం నమూనాలో పేర్చి తొమ్మిది రోజుల పాటు తెలంగాణలో ఆడపడుచులు జరుపుకొనే అతి పెద్ద పూల పండుగ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. 2017 సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం పండుగ సందర్భంగా ఆహార భద్రత పథకంలో చేరిన వయోజన మహిళలందరికి బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుంది.

ప్రతి సంవత్సరం పర్యాటకులను ఆకర్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మరొక పండుగ పతంగుల పండుగ. హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ నందు 2020 సం.లో నిర్వహించిన ఈ పండుగకు దాదాపు 13 లక్షల మండి పర్యాటకులు హాజరయ్యారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో 6 ప్రదర్శనలు, 3 వేడుకలు, ఒక రోడ్ షో నిర్వహించింది.

ప్రభుత్వం నెలలో రెండవ శని, ఆదివారాల్లో వారసత్వ స్థలాల సందర్శనకు ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో ప్రజలు, విద్యార్థులు, పరిశోధకులు, చరిత్రకారులు, నిపుణులు పాల్గొని సంపన్నమైన

Box 6.1

MICE (Meetings, Incentives, Conferencing and Exhibitions) Tourism
సభలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు మరియు ప్రదర్శనలు - పర్యాటకం

MICE అనగా సభలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు మరియు ప్రదర్శనలు. హైదరాబాద్ నగరం దేశంలోనే ఒక అతిపెద్దఐ.టి.హబ్‌గారూపొందింది. నగరంలో ఉన్న మౌలిక వసతుల కారణంగా బహుళ జాతి సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలు, సమావేశాలు ఇక్కడ నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంది. నగరానికున్న వారసత్వ సంపదతో పాటు అభివృద్ధి చెందుతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, వివిధ సంస్థల ప్రతినిధులు ఇక్కడ పని చేయడానికి, విరామ సమయం గడపడానికి తోడ్పడుతుంది. నగరానికున్న అనుకూలతలవల్ల పర్యాటకులకు ఇది ఒక వ్యాపార హబ్ గా అభివృద్ధి చెందుతుంది. ప్రతి సంవత్సరం దాదాపు 20 అంతర్జాతీయ సమావేశాలు మరియు 30-40 జాతీయ స్థాయి కార్యకలాపాలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారు.

2014 సం.లో ICCA (International Congress and Convention Association) యొక్క వార్షిక సర్వేలో హైదరాబాద్ రెండవ అత్యుత్తమ MICE గమ్యస్థానంగా గుర్తించబడినది. అప్పటి నుండి ఇది అంచెలంచలుగా ఎదుగుతూ వస్తున్నది. భారత ప్రభుత్వ జాతీయ పర్యాటక రంగ అవార్డులలో 2014, 2015 సం.లలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ అండ్ లియోనా రెండు అవార్డులను గెలుచుకుంది.

2016 సం.లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (HICC) మరియు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సంయుక్తంగా దాదాపు 100 సభలు, సమావేశాలు, ప్రదర్శనలు చేశాయి. అంతేకాకుండా నాస్కామ్ (NASSCOM) గేమింగ్ మరియు డెవలపర్స్ కాన్ఫరెన్స్, పౌల్ట్రీ ఎగ్జిబిషన్, జియో స్పేషియల్ వరల్డ్ ఫోరం, వరల్డ్ ఎండోస్కోపి కాన్ఫరెన్స్, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డ్రాట్ టాలరెన్స్, నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గాస్ట్రిక్ సర్జన్స్ వంటి వాటివల్ల ఎక్కువ మంది ప్రతినిధులు ఆకర్షింపబడటం వలన 2019 సం. వరకు దాదాపు 85-90% హోటళ్ళకు గిరాకీ పెరిగింది[4].

మన వారసత్వ కట్టడాలు, ఆసక్తికర విషయాలు నగరం చుట్టు పక్కల గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

6.3.7.3.3 పర్యటకుల కొరకు TS-iPASS

పర్యాటక సంబంధిత సేవలు వేగంగా అందుబాటులోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం TS-iPASS ద్వారా ఒక పోర్టల్ అభివృద్ధి చేసింది. ఇది హోటళ్లు, రిసార్టుల, లాడ్జింగ్ ల రిజిస్ట్రేషన్, మార్గ మధ్యంలో ఉండే వసతులు, పర్యాటక కార్యకలాపాలకు త్వరగా అనుమతులు లైసెన్సులు మొదలైనవన్నీ పొందడానికి ఉపయోగపడుతుంది.

6.3.7.3.4 ఆతిథ్య మరియు రవాణా సేవలు

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (TSFDC) రాష్ట్రంలో 45 హరిత హోటళ్లు నిర్వహిస్తుంది. ఇవి ముఖ్యమైన పర్యాటక గమ్య స్థానాల వద్ద నాణ్యమైన వసతి, ఆరోగ్యకరమైన ఆహారం కల్పిస్తాయి. హరిత హోటళ్ళలో కాన్ఫరెన్స్ హాళ్లు, బోర్డు రూములు, బ్యాంకెట్ హాళ్ళు, ఆడిటోరియంలు, వ్యాయామశాలలు, స్విమ్మింగ్ పూల్ లు, బార్లు మొదలైన సౌకర్యాలు లభిస్తాయి. ఈ కార్పొరేషన్ ముఖ్యమైన పర్యాటక స్థలాలకు టూర్ ప్యాకేజీలను కల్పిస్తుంది. ఇందులో దర్శన వసతులు, నివాసం, ఆహారం, గైడ్ సేవలు మొదలైన వసతులు అందించబడుతాయి.


6.3.8: సేవా రంగా వృద్ధి రేటులో ఉపరంగాల యొక్క సహకారం

రాష్ట్రంలో సేవారంగ వృద్ధి రేటులో (ప్రస్తుత ధరలు) 2015-16, 2016-17 సం.లలో ప్రధాన వాహకాలుగా ఆర్థిక సేవలు, స్థిరాస్థి రంగం (రియల్ ఎస్టేట్) మరియు వృత్తి నిపుణుల సేవలు మరియు 2017-18, 2018-19 సం.లలో (పటం 6.16) వ్యాపారం, మరమ్మతులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు,

4 2019. Care Ratings, Indian Hotel Industry - Review FY19 and Outlook, October 31.

పటం 6.16

తెలంగాణలో ప్రస్తుత ధరల వద్ద సేవల స్థూల విలువ జోడింపు వృద్ధిలో ఉపరంగాల తోడ్పాటు



Source: Ministry of Statistics and Programme Implementation, Government of India

రవాణా, నిల్వ వసతులు, సమాచార ప్రసార సాధనాలు ఉన్నాయి. 2019-20 సం.లో పైన పేర్కొన్న రెండు ఉపరంగాలు దాదాపు సమాన వాటాలను అందించాయి.

2021-22 సం.లో కోవిడ్ నుండి కోలుకుంటున్న సమయంలో వ్యాపారం, హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, నిల్వ వసతి, సమాచార ప్రసార సాధనాల సేవలు సేవరంగా వృద్ధికి తోడ్పది మొత్తం వృద్ధి రేటు 18.32% లో 8.20 శాతపు పాయింట్ల వాటాను కలిగి ఉన్నాయి.

జాతీయ స్థాయిలో 2015-16 మరియు 2019-20 సం.ల మధ్య ఎక్కువ సంవత్సరాలు ఆర్థిక సేవలు, రియల్ ఎస్టేట్ మరియు వృత్తి నిపుణుల సేవలు సేవారంగం యొక్క పెరుగుదలకు దోహదం చేశాయి. కానీ కోవిడ్ తరువాతి కాలం (2021-22) లో వ్యాపారం, మరమ్మతులు, హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, నిల్వ వసతి, సమాచార, ప్రచార సేవలు పెద్ద మొత్తంలో సేవరంగా వృద్ధికి తోడ్పడ్డాయి.

కోవిడ్ విపత్కర కాలం (2020-21) నందు వ్యాపారం, మరమ్మతులు, హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, నిల్వ మొదలైనవి జాతీయ మరియు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అదనపు విలువ (GVA) తగ్గడానికి కారణమయ్యాయి. ఈ తగ్గుదల తెలంగాణలో తక్కువగా ఉంది. మొత్తం సేవారంగం ఈ సంవత్సరంలో దేశ స్థాయిలో 4.65% తగ్గుదలను నమోదు చేయగా తెలంగాణలో ఇది 0.91% గా పెరిగింది.


6.4 సేవారంగం నందు ఉపాధి ధోరణులు

తెలంగాణలో మూడింట ఒక వంతు (33.32 %) శ్రామికులు సేవారంగంలో పనిచేస్తున్నారు. జాతీయ స్థాయిలో ఇది 30.77% గా ఉంది. పట్టణ ప్రాంతాల్లో సేవారంగం శ్రామికుల వాటా 2017-18 సం. నుండి జాతీయ స్థాయి కన్నా తెలంగాణలో ఎక్కువగా ఉంది. ఇందుకు భిన్నంగా గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ స్థాయి కన్నా తక్కువగా ఉంది (పటం 6.17).

తెలంగాణలో సేవారంగం నుండి పొందే ఉపాధి, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది గ్రామీణ ప్రాంతాల్లో తక్కువగా ఉంది. వివిధ కాలాల్లో చేసే శ్రామిక శక్తి సర్వేల ప్రకారం 2018-19 సం.లో రాష్ట్రంలో 68.07% పట్టణ శ్రామికులు సేవారంగంలో పనిచేస్తున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే శ్రామికుల శాతం 15.6% మాత్రమే (పటం 6.18). దీనికి ప్రధాన కారణం పట్టణ ప్రాంతాల్లో వ్యాపారం, మరమ్మతులు, హోటళ్లు, స్థిరాస్థి రంగం (రియల్ ఎస్టేట్) మరియు ఇతర సేవల్లో అవకాశాలు ఎక్కువగా లభించడమే ప్రధాన కారణం.

పటం 6.17

మొత్తం శ్రామికులలో సేవల రంగ శ్రామికుల వాటా: తెలంగాణ మరియు భారతదేశం (2017-18, 2018-19 మరియు 2019-20)



Source: Periodic Labour Force Surveys 2017-18, 2018-19 and 2019-20

సేవారంగంలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువగా శ్రామికులు (37.75%), వ్యాపారం, హోటళ్లు, రెస్టారెంట్లు ఉపరంగంలో పని చేస్తున్నారు. 21.48% శ్రామికులు, రవాణా, నిల్వ వసతి, కమ్యూనికేషన్ ఉప రంగంలో ఉన్నారు. ఈ రెండు కలిపి 59.23% ఉపాధిని సేవారంగంలో పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పైన పేర్కొన్న మొదటి ఉపరంగం 31.01% మరియు రెండవది 21.00% కాగా రెండు కలిసి 52.01%. పట్టణ ప్రాంతాల్లో కూడా ధోరణి ఇదే విధంగా ఉంది. మొదటి ఉపరంగం 40.46% వాటా రెండవ ఉపరంగం 21.51% శ్రామికులకు ఉపాధి కల్పిస్తున్నది. ఇవి రెండు కలిపి పట్టణ ప్రాంతాల్లో 61.97% వాటా కలిగి ఉన్నాయి.


6.5 ప్రగతి వైపు...

ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో సేవారంగం యొక్క ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉంది. ఇది అదనపు విలువ మరియు ఉపాధి కల్పనలోనూ కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సేవారంగం తో కూడిన ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని ప్రణాళికతో ముందుకు పోవుచున్నది.

సేవారంగం వృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర కలిగి ఉంటుందని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ రంగంలోని పరిశ్రమలకు సంస్థాగతమైన సహాయ సహకారాలను అందిస్తున్నది. ప్రత్యేకంగా స్టార్టప్ ల కొరకు T-Hub, WE-Hub, TSIC మరియు T-Works ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (AI), బ్లాక్ చైన్ టెక్నాలజీ మరియు డ్రోన్ టెక్నాలజీని ప్రోత్సహిస్తుంది. దీనితో పాటు నైపుణ్యాలను పెంపొందించే సంస్థ TASK ను ఏర్పాటు చేసింది. ఇది సాంకేతిక

పటం 6.18

తెలంగాణలో ఉపరంగాల వారీగా ఉద్యోగిత గ్రామీణ /పట్టణ ప్రాంతాలు[5] (2019-20)



Source: Directorate of Economics and Statistics, Government of Telangana

పరిజ్ఞానంలో వచ్చే మార్పులను పెంపొందించుకోవడానికి ఉపయోగ పడుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం సేవారంగంలో వచ్చిన ఆవిష్కరణలను ఇతర రంగాలతో ముఖ్యంగా వ్యవసాయంతో అనుసంధానం చేయాలని కృషి చేస్తున్నది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో అతి ముఖ్య రంగం మరియు IT ద్వారా ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ మరియు ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమ చర్యలను అరికట్టడానికి తోడ్పడింది. వివిధ రంగాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం అనుసంధించడానికి T-Fiber మరియు నాణ్యతతో కూడిన రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నది. ఈ చర్యలన్నీ ఆర్థిక వృద్ధికి, వివిధ రంగాలు ఉత్పాదకత పెంపొందించడానికి మరియు ఉపాధి కల్పనకు దోహదం చేస్తుంది.

5 Other services include (i) Accommodation and Food service activities, (ii) Information and communication, (iii) Financial and insurance activities, (iv) Real estate activities, Professional, scientific and technical activities, (v) Administrative and support service activities, (vi) Public administration and defence; compulsory social security, (vii) Education, (viii) Human health and social work activities; (ix) Arts, entertainment and recreation; (x) Other service activities; (xi) Activities of households as employers; undifferentiated goods- and services-producing activities of households for own use.

అధ్యాయం

07







మౌలిక సదుపాయాలు

ముఖ్యాంశాలు

- తెలంగాణ రాష్ట్రములో మొత్తం రహదారి నిడివి 1,07,871 కి.మీ. వీటిలో 67,276 కి.మీ గ్రామీణ రహదారులు, 3,910 కి.మీ జాతీయ రహదారులు, 9,013 కి.మీ.లు గ్రేటర్ హైదరబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ రోడ్లు, మరియు మిగిలిన 27,672 కి.మీ రాష్ట్ర రహదారులు మరియు జిల్లా రోడ్లు.
- తెలంగాణ రాష్ట్రములో డిసెంబర్ 2021 నాటికి మొత్తం వాహనముల సంఖ్య 1,42,73,565. వీటిలో దాదాపుగా 74.2% ద్విచక్ర వాహనములు, 13.2% మోటార్ కార్లు, 3.1% ఆటో రిక్షాలు మరియు మిగిలిన 9.5% ఇతర వాహనములు కలవు.
- మిషన్ భగీరత పథకము ద్వారా రాష్ట్రములోని 23,890 గ్రామీణ ఆవాసములకు (బాహ్య వలయ రహదారి (ORR) వెలుపల ఉన్నవి), పట్టణ స్థానిక సంస్థలలో విలీనం అయిన 653 గ్రామీణ ఆవాసములకు, 121 పట్టణ స్థానిక సంస్థలకు, 22,882 పాఠశాలలకు, 27,310 అంగన్ వాడి కేంద్రాలకు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలకు శుద్దిచేయబడిన ఉపరితల జలాలను సరఫరా చేయడం జరుగుతుంది.
- హర్యానా, గోవా రాష్ట్రాలతో పాటుగా తెలంగాణ రాష్ట్రము కూడా అన్ని గ్రామీణ ప్రాంతాల నివాసాలకు 100% నల్లాల ద్వారా త్రాగునీటి సదుపాయము కల్పించడం జరిగినది.
- తెలంగాణలో 2014-15 సం. లో వ్యవస్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9,470 మెగా వాట్లు కాగా ఇది 80% వృద్ధితో 2020-21 సం. నాటికి 17,218 మెగా వాట్లకు పెరిగింది.
- తెలంగాణ రాష్ట్రములో 2021 సం.లో పునరుత్పాదక శక్తి వనరుల నుండి మొత్తం 3,806 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. దీనిలో 3,489 మెగావాట్లు సౌర శక్తి ద్వారా, 128 మెగావాట్లు పవన శక్తి ద్వారా, 74 మెగావాట్లు బగాస్సీ (చెరుకు పిప్పి) కోజనరేషన్ ద్వారా, 63 మెగావాట్లు వ్యర్థ పదార్థముల ద్వారా, 45 మెగావాట్లు బయోమాస్ ద్వారా మరియు 7 మెగావాట్లు చిన్నతరహా జలవిద్యుత్ యూనిట్ల ద్వారా ఉత్పత్తి జరుగుతుంది.
- 2018-19 సం. నాటికి విద్యుత్ సరఫరా నష్టాలలో దేశ సగటు విలువ 20.66% తో పోల్చినచో తెలంగాణ రాష్ట్రం 14.85% తో దేశంలోని అతితక్కువ విద్యుత్ సరఫరా నష్టం కల రాష్ట్రాలతో పోల్చితే 3 వ స్థానములో ఉన్నది.

7.1 ఉపోద్ఘాతము

ఒక ప్రాంత ఆర్థిక అభివృద్ధి మరియు సంక్షేమం, ప్రాథమిక భౌతిక మౌలిక వసతులైన అభివృద్ధి చెందిన రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ వ్యవస్థ, మురుగునీటి పారుదల వ్యవస్థ, నీటి వసతి మరియు విద్యుచ్ఛక్తి వ్యవస్థల మీద ఆధారపడి ఉంటుంది. రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి ప్రభుత్వం ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. 2018 సం. వరకు రాష్ట్రములోని అన్నీ గృహములను 100% విద్యుదీకరణ చేయడంలో సాధించిన ప్రగతి ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.

ఈ అధ్యాయములో 5 కీలక రంగాలయిన రవాణా వ్యవస్థ, నీటి వసతి, మురుగునీటి పారుదల వ్యవస్థ, విద్యుత్శక్తి మరియు కమ్యూనికేషన్ రంగాల గురించి వివరించడం జరిగినది. భౌతిక మౌలిక సదుపాయాలైన ప్రజా సేవలు, పరిశ్రమలు, ఆరోగ్యం మరియు విద్య గురించి 4, 5, 8 మరియు 10 వ అధ్యాయాలలో వివరించబడ్డాయి.

7.2 రవాణా మౌలిక సదుపాయాలు

తెలంగాణ భూపరివేష్టిత రాష్ట్రం అయినందున, ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకోవడానికి, అన్ని ప్రాంతాలను అనుసంధానం చేయుటకు భూ రవాణా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది. అంతేకాకుండా రాష్ట్రం యొక్క ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే అంశాలలో రవాణా వ్యవస్థ ముఖ్యమైనది. తెలంగాణ రాష్ట్రము నందు రోడ్డు, రైల్ మరియు వాయు మార్గాలు అనే ముఖ్యమైన మూడు పద్ధతులలో రవాణా జరుగుతుంది. వీటికి అదనంగా, హైదరాబాద్ నందు రోడ్డు మార్గానికి అనుబంధంగా ఆధునీకరించబడిన మెట్రో రైల్ కూడా ఏర్పాటు చేయడం జరిగినది.

7.2.1 రోడ్డు మార్గం

తెలంగాణ రాష్ట్రము నందు (1) జాతీయ రహదారులు (2) రోడ్లు మరియు భవనముల శాఖచే నిర్వహించబడుతున్న రోడ్లు (3) పంచాయతీ రాజ్ శాఖచే నిర్వహించబడుతున్న రోడ్లు (4) హైదరాబాద్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ చే నిర్వహించబడుతున్న రోడ్లు కలవు.

తెలంగాణ రాష్ట్రం నందు మొత్తము 1,07,871 కి.మీ. ల పొడవైన రోడ్డు మార్గాలలో 62.37% గ్రామీణ రోడ్లు, 25.65% రాష్ట్ర మరియు జిల్లా రహదారులు, 3.62% జాతీయ రహదారులు మరియు 8.36% హైదరాబాద్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లు కలవు (పట్టిక 7.1 చూడండి).

పట్టిక 7.1

తెలంగాణ రోడ్ నెట్ వర్క్ (2020-21)

రహదారి రకం	పొడవు కి.మీ. లలో
1. జాతీయ రహదారులు	3,910
2. ఆర్ అండ్ బి రోడ్లు	27,672
3. గ్రామీణ రోడ్లు (PR&RD)	67,276
4. జిహెచ్ఎంసి రోడ్లు	9,013
5. మొత్తం రోడ్ నెట్ వర్క్ (1+2+3+4)	**1,07,871**


Source: (1) Roads & Buildings Department, (2) Panchayat Raj Engineering Department

తెలంగాణలో జాతీయ రహదారులు మినహాయిస్తే మిగిలిన రాష్ట్ర రహదారులు 1,03,961 కి.మీ. లలో 50% కంటే ఎక్కువగా తారు రోడ్లు, 10% సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, దాదాపుగా 9% కంకర రోడ్లు కలవు. (చిత్రం 7.1 చూడండి).

రాష్ట్రములోని మిగతా జిల్లాలతో పోల్చితే హైదరాబాద్ పట్టణము ఎక్కువ రోడ్డు నిడివిని కలిగివున్నది. హైదరాబాద్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ నందు మొత్తము 9,013 కి.మీ. ల రోడ్ల నందు 2,846 కి.మీ. (31.58%) తారు రోడ్లు, 6,187 కి.మీ. (68.42%) సిమెంట్ కాంక్రీట్ రోడ్లు కలవు. నల్లగొండ జిల్లా 7,511 కి. మీ. ల రోడ్లతో రాష్ట్రములో రెండవ స్థానములో ఉన్నది.

పటం 7.1

నిర్మాణ సామాగ్రి ఆధారంగా తెలంగాణ రోడ్ నెట్ వర్క్ (2020-21)



Note: R&B- Roads and Buildings Roads, PRED- Rural Roads, GHMC- Hyderabad Roads

Source: (1) Roads & Buildings Department, (2) Panchayat Raj Engineering Department

పట్టిక 7.2

తెలంగాణ లో అన్ని వాతావరణ పరిస్థితులకు అనువైన రోడ్లు శాతం (2020-21)

Type of Road	All-weather roads (km)	Total Length (km)	Percentage of all-weather roads
R&B Roads	26,750	27,672	96.67%
PRED Roads	36,847	67,276	54.77%
GHMC Roads	9,013	9,013	100.00%
Total	**72,609**	**1,03,961**	**69.84%**

Note: National Highways are excluded. Source: (1) Roads & Buildings Department, (2) Panchayat Raj Engineering Department

అన్ని రకాల వాతావరణ పరిస్థితులలో మనగగలిగే తారు రోడ్లు, సిమెంట్ కాంక్రీట్ రోడ్లు మరియు కంకర రోడ్లను ఆల్ వేదర్ రోడ్స్ గా పరిగణిస్తారు. తెలంగాణ రాష్ట్రము నందు ఈ రకమైన రోడ్లు జాతీయ రహదారులు కాకుండా దాదాపుగా 72,609 కి.మీ. (70%) కలవు. హైదరాబాద్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ వారి మొత్తం రోడ్లు, రోడ్లు మరియు భవనముల శాఖ రోడ్లలో దాదాపుగా 97% ఆల్ వేదర్ రోడ్స్. గ్రామీణ ప్రాంత రోడ్లలో దాదాపుగా 55% ఈ రకమైన రోడ్లు కలవు.

రోడ్ల సాంద్రత


తెలంగాణ రాష్ట్రం 2020-21 సం. వరకు ప్రతి 100 చదరపు కిలోమీటర్లలో 96 కి.మీ. ల రోడ్ల సాంద్రతను కలిగివున్నది. హైదరాబాద్ జిల్లా ప్రతి 100 చదరపు కిలోమీటర్లకు 4,154 కి.మీ. రోడ్ల గరిష్ట సాంద్రతను కలిగివున్నది. వరంగల్ గ్రామీణ జిల్లా, కరీంనగర్ జిల్లాలు ప్రతి 100 చదరపు కిలోమీటర్లకు గాను వరుసగా 130.3 కి.మీ., 121.1 కి.మీ. రోడ్ల సాంద్రతను కలిగివున్నాయి. (చిత్రం 7.2 చూడండి).

7.2.2 వాహనముల సంఖ్య

2021 సం. వరకు తెలంగాణా రాష్ట్రములో మొత్తం వాహనముల సంఖ్య 1,42,73,565. వీటిలో దాదాపుగా 74.2% ద్విచక్ర వాహనములు, 13.2% మోటార్ కార్స్ / క్యాబ్స్, 3.1% ఆటో రిక్షాలు కలవు. (పట్టిక 7.3 చూడండి).

పటం 7.2

జిల్లాల వారీగా రహదారి సాంద్రత (2020-21)



State average **96.24**

District	Road Density (km per 100 square km)	District	Road Density (km per 100 square km)
హైదరాబాద్	4,148	పెద్దపల్లి	95
వరంగల్ రూరల్	130	నిజామాబాద్	95
కరీంనగర్	121	కామారెడ్డి	91
ఖమ్మం	114	నారాయణ్ పేట్	90
జనగాం	112	వనపర్తి	89
సిద్దిపేట	112	మేడ్చల్ – మల్కాజ్గిరి	89
యాదాద్రి – భువనగిరి	111	సంగారెడ్డి	88
రాజన్న సిరిసిల్ల	110	జోగులాంబ – గద్వాల్	86
వికారాబాద్	108	ఆదిలాబాద్	71
వరంగల్ అర్బన్	104	జయశంకర్–భూపాలపల్లి	70
నల్గొండ	104	నిర్మల్	69
సూర్యాపేట	103	మంచిర్యాల	65
జగిత్యాల	102	నాగర్ కర్నూల్	64
రంగారెడ్డి	101	కుమరం భీమ్	61
మహబూబ్ నగర్	101	భద్రాది – కొత్తగూడెం	53
మెదక్	97	ములుగు	38
మహబూబాబాద్	95		

Note:(1) Roads include Rural Roads (PRED), Roads & Building Department Roads (km) and National Highways (km);
(2) Districts arranged in descending order of road density.
Source: (1) Panchayat Raj Engineering Department (2) Roads and Buildings Department, Government of Telangana

7.2.2.1 ఎనీవేర్ – ఎనీటైమ్ ఇనిషియేటివ్ (ఎక్కడైనా – ఎప్పుడైనా సేవల లభ్యత)

సేవలలో పారదర్శకతను పెంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనీవేర్ – ఎనీటైమ్ ఇనిషియేటివ్ అనే మొబైల్ అప్లికేషన్ ను ప్రవేశపెట్టినది. దీని ద్వారా ప్రాంతీయ రవాణా కార్యాలయము నుండి ప్రజలకు అవసరమైన సేవలను అంతర్జాలము (ఆన్ లైన్) నుండి పొందవచ్చు. ఈ సదుపాయము T-App ఫోలియోతో అనుసంధానించబడింది. 'ఎనీటైమ్ ఎనీవేర్' యాప్ కృత్రిమ మేధస్సు ఆధారంగా liveness detection and Deep-Learning ను పరిశీలిస్తు మొబైల్ ఫోన్ ద్వారా పంపిన దరఖాస్తుదారుని ఫోటోను తనిఖీ చేసి ధృవీకరిస్తుంది. ఇది దరఖాస్తుదారుని భౌతికతను పరిశీలిస్తుంది.

పట్టిక 7.3

డిసెంబర్ 1, 2021 నాటికి తెలంగాణలో రిజిస్టర్ అయిన వాహనాల సంఖ్య

	Type	Number
1.	ఆటో – రిక్షాలు	4,38,867
2.	కాంట్రాక్టు క్యారేజి వాహనాలు	5,121
3.	ఈ – రిక్షా, ఈ– కార్ట్	221
4.	విద్యా సంస్థల వాహనాలు	27,840
5.	వస్తు రవాణా వాహనాలు	5,64,155
6.	మ్యాక్సీ క్యాబులు	30,577
7.	మోటార్ సైకిళ్ళు	1,05,90,094
8.	మోటారు కార్లు	17,78,225
9.	మోటారు క్యాబులు	1,10,455
10.	ప్రయివేటు సర్వీసు వాహనాలు	2,981
11.	స్టేజ్ క్యారేజి వాహనాలు	9,400
12.	ట్రాక్టరు మరియు ట్రైలర్ లు	6,32,973
13.	ఇతరములు	82,656
	మొత్తం	1,42,73,565

Source: Transport Department, Government of Telangana

7.2.3 భవనములు

ప్రజాసేవకు మరియు ప్రజల ఉపయోగార్థము కల్పించే సదుపాయాలలో భవనములు ఎంతో ముఖ్య పాత్రను పోషిస్తాయి. హైదారాబాద్ నగరము నందు క్రొత్త సచివాలయము, పోలీస్ కమిషనరేట్ మరియు 26 జిల్లాలలో నూతన సమీకృత జిల్లా కార్యాలయములు నిర్మాణములో ఉన్నాయి.

7.2.4 తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజలకు సకాలములో, చౌకైన మరియు నాణ్యమైన బస్సు సేవలను అందిస్తుంది. ఈ సంస్థ 6,631 స్వంత మరియు 3,044 అద్దె బస్సులతో మొత్తము 9,675 బస్సులను 3,549 అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర మార్గాలలో నడుపుతుంది.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉన్న మొత్తం బస్సులలో గ్రామీణ ప్రాంతాలలో 68%, పట్టణ జనాభాకు 32% సేవలను అందిస్తుంది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 21 డివిజన్లలో 97 బస్ డిపోలను నిర్వహిస్తు అన్ని స్థాయిలలో 47,592 మంది ఉద్యోగులను కలిగి ఉన్నది.

ప్రతి రోజు 54.52 లక్షల మంది ప్రజలు 60.80% అక్యుపెన్సీ రేషియో తో TSRTC బస్సులలో ప్రయాణిస్తున్నారు. నవంబర్ 2021 నందు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క రోజువారీ ఆదాయము రూ. 11.53 కోట్లు. వాణిజ్య పరంగా ఆదాయమును పెంచుకొనుటకు ప్రైవేట్ మరియు ప్రభుత్వ సంస్థలకు సరుకులు/వస్తువులను చేరవేయుటకు పార్సిల్ మరియు కార్గో సేవలను ప్రారంభించినది. నవంబర్ 2021 వరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దాదాపుగా 52.51 లక్షల పార్సిల్లను చేరవేసి రూ. 75.15 కోట్ల ఆదాయమును సముపార్జించింది.

పర్యావరణ అనుకూల కార్యక్రమాలు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హైదరబాద్ నగరాన్ని "గ్రీన్ సిటీ" గా చేయుటకు మరియు వాయు కాలుష్యాన్ని తగ్గించుటకు "ఫాస్టర్ అడాప్షన్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికిల్ స్కీమ్" ద్వారా 40 విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టినది. దీనికోసం 4,488 kw సౌర విద్యుత్ ఉత్పత్తితో సగటున 65 లక్షల యూనిట్ల విద్యుత్ తయారీ కోసం 3 సంస్థలతో అవగాహన ఒప్పందాలను చేసుకున్నది. సోలార్ PV రూఫ్ టాప్ ప్రాజెక్ట్ ను స్థాపించడం వలన సంవత్సరానికి రూ. 2.26 కోట్లు పొదుపు చేయగలిగింది. దీనివల్ల 7,300 టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను ప్రతి సంవత్సరానికి తగ్గించగల్గింది.

అవార్డులు మరియు గుర్తింపులు

1. అక్టోబర్ 2019 నుండి సెప్టెంబర్ 2020 మధ్యకాలములో ఒక లీటర్ ఇంధనానికి వచ్చే కిలోమీటర్ల మైలేజ్ (KMPL) ను పెంచినందుకు పెట్రోలియం కన్సర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్ (PCRA) నుండి జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రెండవ ఉత్తమ రాష్ట్ర రవాణా సంస్థగా అవార్డ్ ను పొందినది.

2 అక్టోబర్ 2019 నుండి సెప్టెంబర్ 2020 మధ్యకాలనికి ఒక లీటర్ ఇంధనానికి వచ్చే కిలోమీటర్ల మైలేజ్ (KMPL) ను పెంచినందుకు రాష్ట్ర స్థాయిలో హయాత్ నగర్ -1, ఉప్పల్ మరియు దిల్ సుఖ్ నగర్ డిపోలు ఉత్తమ డిపోలుగా గౌరవ రాష్ట్ర గవర్నర్ నుండి అవార్డ్ ను పొందాయి.

3. తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి వనరుల అభివృద్ధి సంస్థ (TSREDCL) తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్స్ ను ప్రవేశపెట్టగా, 2021 సంవత్సరానికి ఇంధన సంరక్షణ నందు సత్తుపల్లి డిపో బంగారు పతకము సాధించినది.

7.2.5 హైదరబాద్ నగరము నందు పట్టణ రవాణా మౌలిక సదుపాయాలు

రోడ్ల అభివృద్ధి

రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపుగా 28.97% జనాభాతో హైదరబాద్ నగరం రాష్ట్రానికి అభివృద్ధి కేంద్రంగా మారింది. పరిశ్రమలు, విద్యా సంస్థలు పెరగడం వలన ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటం, వైద్య సేవల సౌకర్యాల అవసరం వలన స్వల్ప/దీర్ఘ కాలం హైదరబాద్ నగరంలో ఉండుటకు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా హైదారాబాద్ నగరం నందు సులువుగా ప్రయాణించడానికి ఆధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయవసిన అవసరం ఉన్నదున రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకృత వ్యూహాలను రూపొందించడం పై దృష్టి సారించినది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకం (SRDP)" క్రింద పై ఓవర్స్, బ్రిడ్జ్ లు, అండర్ పాస్ లతో కూడిన 22 రవాణా మౌలిక సదుపాయాలను నిర్మించినది. GHMC ప్రాంతంలో దాదాపు 710 కి.మీ ప్రధాన రహదారుల (3 వరుసలు మరియు అంతకంటే ఎక్కువ) నిర్వహణ పనుల కోసం సమగ్ర రహదారి నిర్వహణ కార్యక్రమం (CRMP) ప్రవేశపెట్టబడింది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మిస్సింగ్ లింక్ కారిడార్స్, స్లీప్ రోడ్స్ ను గుర్తించి వాటిని అభివృద్ధి చేయాలని నిర్ణయించినది.

హైదరాబాద్ నగరం చుట్టూ సగటున 50-60 కి.మీ. దూర వ్యాసం (రేడియస్) తో ప్రాంతీయ బాహ్య వలయ రహదారి (RRR) ప్రతిపాదించబడినది. భారత ప్రభుత్వం కూడా 2016 సం.లో సంగారెడ్డి, చౌటుప్పల్ పట్టణాలను జాతీయ రహదారులకు కలుపుతూ రెండు రోడ్ల విస్తరణ[1] పనులను ఆమోదించినది.

హైదరబాద్ మెట్రో రైల్

హైదరబాద్ నగరంలో పెరుగుతున్న కాలుష్యం స్థాయిలను తగ్గించడానికి మరియు ట్రాఫిక్ రద్దీని నివారించడానికి 69 కి.మీ. ల పొడవైన హైదరబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు(HMR) ను చేపట్టడం జరిగినది. హైదరబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ద్వారా కోవిడ్ –19 లాక్ డౌన్ విధించకముందు మూడు వేర్వేరు రూట్లలో ప్రతి రోజు దాదాపుగా 4 లక్షల ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేసినది. మెట్రో రైల్ ప్రాజెక్టు (HMR) రెండవ దశలో భాగంగా 31 కి.మీ. ల పొడవైన మెట్రో రైల్ మార్గాన్ని రాయదుర్గం నుండి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, శంషాబాద్ వరకు సుమారుగా రూ. 5,100 కోట్లతో ఏర్పాటు చేయడానికి సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (DPR) ను సిద్ధం చేస్తున్నది.

హైదరాబాద్ విమానాశ్రయం

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరబాద్ నగరం నుండి 60 దేశీయ గమ్యస్థానాలతో మరియు 12 అంతర్జాతీయ గమ్యస్థానాలతో అనుసంధానించబడినది. ఈ విమానాశ్రయం, ప్రత్యేక ఫార్మా జోన్ ను కలిగి 1,50,000 MT ల నిర్వహణ సామర్థ్యంతో కూడిన ఇంటిగ్రేటెడ్ కార్గో సౌకర్యాన్ని కలిగి ఉన్నది.

1 The two road stretches are: (i) Northern part with a design length of 158.4 km:- Sangareddy (on NH 161)-Narsapur-Toopran-Gajwel-Jagdevpur-Bhongir-Choutuppal (on NH 65) and (ii) Southern part with a design length of 181.87 km:- Choutuppal(on NH 65)-Shadnagar-Sangareddy (on NH 65).


ఏప్రిల్ 2021 నుండి నవంబర్ 2021 వరకు 70.8 లక్షల ప్రయాణికుల చేరవేతతో గత సంవత్సరం కంటే 95% వృద్ధిని నమోదుచేసినది. 2020 సం.లో 36.1 లక్షలు ప్రయాణికులను చేరవేసినది. (చిత్రం 7.3 చూడండి).

ఏప్రిల్ 2020 నుండి నవంబర్ 2020 వరకు మొత్తము ఎయిర్ ట్రాఫిక్ మూమెంట్స్ 43,156 నుండి 70,326 కు పెరిగి 63% వృద్ధిని నమోదు చేసింది. అలాగే సరకు రవాణాలో 68,452 MT నుండి 92,013 MT లకు పెరిగి 34% వృద్ధిని నమోదుచేసినది. (చిత్రం 7.4 చూడండి).

ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు "గుడ్ స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రాక్టీసెస్ (WHO-GSDP) సర్టిఫికేట్ ను హైదారాబాద్ ఎయిర్ పోర్ట్ సరకు రవాణ టెర్మినల్ కు ఇవ్వడం జరిగినది. ఎయిర్ పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వారు వార్షిక విమానాశ్రయ సేవ నాణ్యత (ASQ) సర్వే 2020 ప్రకారం ఏసియా-పసిఫిక్ ప్రాంతములో సంవత్సరానికి "15 నుండి 25 మిలియన్ల" ప్రయాణికులకు సేవలందించిన విభాగంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంకు ఉత్తమ ఎయిర్ పోర్ట్ గా అవార్డ్ రావడం జరిగినది.

పటం 7.3

హైదరాబాద్ విమానాశ్రయం లో ప్రయాణీకుల రద్దీ (2020-21 మరియు 2021-22)




Source: GMR Hyderabad International Airport Limited

7.2.6 ప్రయాణికుల సేవలు మరియు సరకు రవాణ విధానం (లాజిస్టిక్స్)

స్థిరమైన ఆర్థికాభివృద్ధి కోసం ప్రయాణికుల సేవలు మరియు సరకు రవాణ విధానం (లాజిస్టిక్) అనే మౌలిక సదుపాయాలు అవసరం. పటిష్టమైన, సరళమైన లాజిస్టిక్ వ్యవస్థ గొలుసుకట్టు సరఫరాను మెరుగుపరుస్తూ ఆర్థిక వ్యవస్థలో పోటీతత్వాన్ని పెంపొందిస్తుంది. రాష్ట్ర ప్రామిశ్రామిక విధాన ముసాయిదా (ఇండస్ట్రియల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఫర్ ద స్టేట్) 2014 క్రింద ఉన్న 14 ప్రధానమైన రంగాలలో లాజిస్టిక్స్ అనేది ఒకటి. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నందు మంగలపల్లి లాజిస్టిక్స్ పార్క్ ను 22 ఎకరములలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ

పటం 7.4

హైదరాబాద్ విమానాశ్రయం లో కర్గో ఎయిర్ ట్రాఫిక్ కదలికలు (2020-21 మరియు 2021-22)



Source: GMR Hyderabad International Airport Limited

లాజిస్టిక్ పార్క్ ను ప్రభుత్వ – ప్రైవేట్ భాగస్వామ్యము లో నిర్మిస్తున్న దేశములోనే మొదటి సమీకృత లాజిస్టిక్స్ పార్క్.

రాష్ట్రములోనే మొదటిసారిగా గోదాములు, పార్కింగ్ సౌకర్యము, రిటైల్ వ్యాపార సౌకర్యాలతో కూడిన లాజిస్టిక్ పార్క్ ను 40 ఎకరముల విస్తీర్ణములో బాటసింగారం నందు రూ. 50 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేస్తున్నది.

7.3. నీటి సరఫరా మరియు పారిశుధ్యం

మానవాభివృద్ధికి మరియు ఆర్థికవృద్ధికి నీటిలభ్యత అత్యంత కీలకం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటి నుండి నీటి వనరులను పెంపొందించడం మరియు ఏర్పాటు చేయడం విధాన ప్రాధాన్యతగా ఉంది. సకాలంలో వ్యవసాయానికి సాగునీరు, గృహాలకు తాగునీరు మరియు పారిశ్రామిక రంగానికి తగిన నీటి సరఫరా కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. నీటి సరఫరా ఎంత ముఖ్యమో పారిశుద్ధ్య సేవలు కూడా అంతే ముఖ్యం. ఇది ఆరోగ్యం, భద్రత, పర్యావరణంపై దాని బహుళ ప్రభావాలను చూపిస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతి మరియు పట్టణ ప్రగతి కార్యక్రమాలలో పారిశుధ్యాన్ని ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుంది. స్వచ్ఛ్ భారత్ మిషన్‌కు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా స్వచ్ఛ్ తెలంగాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.


7.3.1 మిషన్ భగీరత

రాష్ట్రం మొత్తానికి సురక్షితమైన, తగినంత, స్థిరమైన మరియు శుద్ధి చేయబడిన తాగునీటిని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ అనే ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టినది. (హైదరాబాద్ పట్టణము నందు ప్రత్యేక నీటి సరఫరా వ్యవస్థ ఇప్పటికే ఉంది అమలులో ఉన్నది). మిషన్ భగీరథ పథకము యొక్క 26 విభాగాల ద్వారా ఉపరితల-శుద్ధి చేసిన నీటిని నల్లా కనెక్షన్ల ద్వారా అన్ని గ్రామీణ ప్రాంత నివాసాలకు సరఫరా చేస్తుంది. మరోవైపు, పట్టణ స్థానిక సంస్థలు (ULBలు) లకు పెద్దమొత్తంలో నీటి సరఫరా అందుతుంది.

ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తలసరి రోజుకు 100 లీటర్లు (LPCD), మున్సిపాలిటీలు/నగర్ పంచాయతీలలో 135 LPCD మరియు మున్సిపల్ కార్పొరేషన్లుకు 150 LPCD చొప్పున శుద్ధి చేయబడిన తాగునీటిని అందిస్తుంది. మొత్తం నీటిలో 10% పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి కేటాయించబడింది.

పటం 7.5

పని చేస్తున్న నల్లా కనెక్షన్లు ఉన్న గృహాల శాతం (2022)



రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం	పని చేస్తున్న నల్లా కనెక్షన్లు ఉన్న గృహాలు (శాతం)
తెలంగాణ	100.0
గోవా	100.0
అండమాన్ మరియు నికోబార్ దీవులు	100.0
పుదుచ్చేరి	100.0
దాద్రా& నగర్ హవేలీ మరియు డయూ & డామన్	100.0
హర్యానా	100.0
పంజాబ్	97.8
హిమాచల్ ప్రదేశ్	91.9
గుజరాత్	90.2
బీహార్	88.8
సిక్కిం	78.8
మహారాష్ట్ర	66.9
మణిపూర్	61.7
జమ్ము& కాశ్మీర్	56.7
అరుణాచల్ ప్రదేశ్	51.8
ఆంధ్రప్రదేశ్	51.8
ఉత్తరాఖండ్	50.6

	పని చేస్తున్న నల్లా కనెక్షన్లు ఉన్న గృహాలు (శాతం)
మిజోరాం	46.5
కర్ణాటక	45.2
ఒడిశా	42.0
త్రిపుర	40.1
తమిళనాడు	40.0
నాగాలాండ్	38.5
కేరళ	37.8
మధ్యప్రదేశ్	37.3
మేఘాలయ	33.7
లడఖ్	29.4
అస్సాం	29.2
రాజస్తాన్	22.1
పశ్చిమ బెంగాల్	17.7
ఝార్ఖండ్	17.7
ఛత్తీస్‌గఢ్	16.1
ఉత్తరప్రదేశ్	13.2

Note: 1. All values are as of 15th January 2022. 2. States arranged in descending order of coverage.
Source: Jal Jeevan Mission Dashboard, Ministry of Jal Shakti, Government of India

మిషన్ భగీరథ ద్వారా ఔటర్ రింగ్ రోడ్ వెలుపల ఉన్న మొత్తం 23,890 గ్రామీణ ప్రాంత ఆవాసాలకు, పట్టణ స్థానిక సంస్థలలో విలీనమైన 653 గ్రామీణ ప్రాంత అవాసాలకు మరియు 121 పట్టణ స్థానిక సంస్థలకు శుద్ధి చేయబడిన తాగునీటిని అందిస్తుంది. ఇది దాదాపు 272.36 లక్షల జనాభాను లక్ష్యంగా చేసుకుంది, ఇందులో 75.52% గ్రామాలు మరియు మిగిలినవి పట్టణాలు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 22,882 పాఠశాలలు, 27,310 అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలకు నల్లా కనెక్షన్‌ల ద్వారా నీటిని సరఫరా చేయబడుతుంది.

కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం, భారతదేశంలో, అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుటుంబాలకు స్థిరమైన ఉపరితల వనరుల ద్వారా 100% కుళాయి కనెక్షన్‌లు అందించిన హర్యానా, గోవా రాష్ట్రాలతో కలిసి తెలంగాణ రాష్ట్రం ప్రథమ రాష్ట్రముగా నిలిచినది. (చిత్రం 7.5 చూడండి). డిసెంబర్ 2021 వరకు మిషన్ భగీరథ కింద తాగునీటి పథకాలకు మొత్తం దాదాపు రూ. 35,836 కోట్లు ఖర్చు చేశారు.

7.3.2. స్వచ్ఛ్ భారత్ మిషన్‌కు అనుగుణంగా స్వచ్ఛ్ తెలంగాణ

గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత, పరిశుభ్రత మరియు మెరుగుదలను తీసుకురావాలి అనే లక్ష్యంతో 2014లో భారత ప్రభుత్వం స్వచ్ఛ్ భారత్ మిషన్‌ను ప్రారంభించింది. 2014లో తెలంగాణలో పారిశుద్ధ్య సేవలు 27.32% మాత్రమే అందుబాటులో ఉన్నవి. ఆ తర్వాత 5 సంవత్సరాలలో ప్రభుత్వం 30 లక్షల మరుగుదొడ్లను నిర్మించింది. వీటిలో 19 లక్షలకు[2] పైగా మరుగుదొడ్లు స్వచ్ఛ్ భారత్ మిషన్-గ్రామీణ్ (SBM-G) కింద నిర్మించబడ్డాయి (చిత్రం 7.6 చూడండి). ఫలితంగా 2019 సం.లో తెలంగాణ బహిరంగ మలవిసర్జన రహిత (ODF) రాష్ట్రంగా ప్రకటించబడింది.

2020 సం.లో ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా రాష్ట్రం లోని సిద్దిపేట, పెద్దపల్లి జిల్లాలు దేశంలోనే ఉత్తమ జిల్లాలుగా అవార్డ్ అందుకున్నాయి. గందగి ముక్త్ భారత్ కార్యక్రమం కింద గరిష్ట 'శ్రమదాన్' (ప్రయత్నం) లో తెలంగాణ ప్రథమ స్థానం సాధించింది.


తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఘన మరియు ద్రవ పదార్థ వ్యర్థాల నిర్వహణలో పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన్య కార్యక్రమం అయిన పల్లె ప్రగతి కార్యక్రమం నందు దృష్టి సారించింది. SBM ఫేజ్ - II కింద తెలంగాణ ప్రభుత్వం జిల్లా పరిపాలకులను మరియు పంచాయతీ రాజ్ సంస్థలను బాధ్యులను చేస్తూ పటిష్టమైన ODF ప్లస్ వ్యూహం అభివృద్ధి చేసింది.

ODF ప్లస్ వ్యూహం: బహిరంగ మల విసర్జన రహిత వ్యూహం

ODF ప్లస్ వ్యూహం నందు బహిరంగ మల విసర్జన రహితం నందు స్థిరత్వం సాధించడం (ODF-S), ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ (SLWM) మరియు ప్రస్ఫుటమైన పరిశుభ్రత సాధన (VC) అనేవి కీలకమైన భాగాలు. గ్రామీణ సమాజంలో ODF-S మరియు SLWM లక్ష్యాల సాధన కోసం

పటం 7.6

స్వచ్ఛ భారత్ – గ్రామీణ కింద తెలంగాణ పనితీరు



Source: Swachh Bharat- Gramin Dashboard

2 As of 31 December 2020

సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్స్ (IEC) ల యొక్క కీలక పాత్రను తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది.

7.4 విద్యుత్ శక్తి

ఆర్థికాభివృద్ధి కోసం చేసే ఉత్పత్తి మరియు వినియోగ ప్రక్రియలలో ప్రాథమిక పెట్టుబడిగా విద్యుత్ కీలకంగా ఉంటుంది. తెలంగాణలో ప్రధాన విద్యుత్ వనరులు థర్మల్ పవర్ ప్లాంట్లు, హైడల్ పవర్ స్టేషన్లు మరియు పునరుత్పాదక శక్తి వనరులు. అన్ని గృహాలకు, వ్యవసాయ మరియు పారిశ్రామిక వినియోగదారులకు 24x7 నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

7.4.1 విద్యుత్ సరఫరా మరియు పద్ధతులు

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు డిమాండ్ ఎక్కువగా ఉండి 2,700 MW కొరత ఉండేది. ఆ సమయంలో గృహ మరియు ఇతర వర్గాలకు 4-8 గంటల విద్యుత్ సరఫరా ను నిలిపివేయాల్సి వచ్చేది. అంతేకాకుండా రాష్ట్రంలోని పరిశ్రమలు వారములో రెండు పవర్ హాలిడే రోజులు అనుభవించాల్సి వచ్చింది. 4-6 గంటలపాటు అస్తవ్యస్తమైన విద్యుత్ సరఫరా వలన వ్యవసాయ రంగంలో పంట నష్టాల ఫలితంగా రైతు ఆత్మహత్యలు చోటుచేసుకొనేవి. అంతేకాకుండా విద్యుత్ సరఫరా రాత్రి సమయానికి పరిమితం చేయబడడం వలన రైతులు ప్రమాదాల బారినపడి పాము కాటు వంటి అనేక సమస్యలు ఎదుర్కొనారు.

రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిరంతర మరియు క్రమబద్ధమైన ప్రణాళికలతో, విద్యుత్ రంగంను ఏడేళ్లలో పునర్నిర్మాణం చేసినది. అన్ని రంగాలలోని వినియోగదారులందరు (గృహ, వ్యవసాయం మరియు పరిశ్రమలు) ఇప్పుడు 24x7 నమ్మకమైన నాణ్యమైన విద్యుత్ సరఫరాను పొందుతున్నాయి. మరొక ముఖ్య విషయమేమిటంటే తెలంగాణ ఒక్కటే 25.92 లక్షల వ్యవసాయదారులకు 24x7 ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తుంది.

2021-22 సం.II బడ్జెట్ లో వ్యవసాయం మరియు ఇతర సబ్సిడీ వర్గాలకు ఉచిత విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖకు ప్రభుత్వం సబ్సిడీ కింద రూ. 10,500 కోట్లు కేటాయించినది. మరీ ముఖ్యంగా గత ఐదేళ్లుగా ఏ వర్గానికి చెందిన వినియోగదారులకు విద్యుత్ సుంకం పెంచలేదు.

వ్యవస్థాపిత విద్యుత్శక్తి సామర్థ్యం

2014 సం.IIలో తెలంగాణ ఏర్పడే సమయానికి వ్యవస్థాపిత విద్యుత్ సామర్థ్యం[3] 9,470 MW తో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది.

ప్రభుత్వ నిరంతర ప్రయత్నాల వల్ల తెలంగాణలో విద్యుత్ స్థాపిత సామర్థ్యం 2014-15 సం.IIలో 9,470 మెగావాట్ల నుంచి 2020-21 సం.IIరానికి 17,218 మెగావాట్లకి పెరిగింది. సమ్మిళిత వార్షిక వృద్ధి (CAGR)లో 2020-21 లో జాతీయ సగటు 3.25% కంటే దాదాపు 7 శాతం పాయింట్లు ఎక్కువ వృద్ధి తో 10.48% నమోదు చేసినది. (చిత్రం 7.7 మరియు చిత్రం చూడండి 7.8),


2019-20 మరియు 2020-21 సం. మధ్య స్థాపిత సామర్థ్యంలో వృద్ధిరేటు పరంగా దేశంలోని సాధారణ రాష్ట్రాల విభాగంలో తెలంగాణ మూడో స్థానంలో మరియు దక్షిణ భారత రాష్ట్రాలలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ కాలంలో రాష్ట్రంలో 7.45% విద్యుత్ స్థాపిత సామర్థ్యం పెరిగింది.

తలసరి విద్యుత్ లభ్యత

తెలంగాణ రాష్ట్రం 2014-15 నుండి 2020-21 సం. మధ్య తలసరి విద్యుత్ లభ్యత 1.6 రెట్లు పెరుగుదలను కలిగి ఉన్నది.

పటం 7.7

తెలంగాణ లో స్థాపిత విద్యుత్ సామర్థ్యం (2014-15 నుండి 2020-21)



Source: Central Electricity Authority, Ministry of Power, Government of India

3 Installed Capacity means the summation of the guaranteed rated capacity of the generating units at the rated head, or the capacity as decided in consultation with the Central Electricity Authority from time to time considering the uprating, de-rating etc.

2020-21 సం.ll నాటికి 1,905 KWH అత్యధిక తలసరి విద్యుత్ లభ్యతలో దేశంలోనే రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉంది (చిత్రం 7.9 చూడండి). ఇది భారత దేశపు విలువ 1,031 KWH కన్నా దాదాపు 1.8 రెట్లు ఎక్కువ. 2014-15 నుండి 2020-21 సం.llల మధ్య సమ్మిళిత వార్షిక వృద్ధి (CAGR) 8.74% తో తలసరి విద్యుత్ లభ్యతలో అన్ని రాష్ట్రాలలో తెలంగాణ రెండవ స్థానంలో ఉన్నది. అఖిల భారత విలువ కేవలం 3.24%.


2014-15 సం.లో, తెలంగాణలో తలసరి విద్యుత్ లభ్యత 1,152 KWH కాగా జాతీయ సగటు 852 KWH (చిత్రం 7.10 చూడండి). రాష్ట్రంలో 2020-21 సం. నాటికి దాదాపు 1.6 రెట్లు పెరిగి తలసరి విద్యుత్ లభ్యత 1,905 KWH కు పెరిగింది. అయితే దేశంలో తలసరి విద్యుత్ లభ్యత దాని 2014-15 విలువకు 1.21 రెట్లు పెరిగింది.

విద్యుత్ వనరులు

తెలంగాణ మొత్తం ఒప్పంద సామర్థ్యం (contracted capacity) 2014-15 నుండి 2020-21 సం. మధ్య 7,872 MW నుండి 16,614 MW పెరిగి రెట్టింపు అయ్యింది. (చిత్రం 7.11 చూడండి).

పటం 7.8

సాధారణ రాష్ట్రాల స్థాపిత విద్యుత్ సామర్థ్య వృద్ధి రేటు




Note: States arranged in descending order of growth rate between 2019-20 and 2020-21.

Source: Central Electricity Authority, Ministry of Power, Government of India

పటం 7.9


సాధారణ రాష్ట్రాల తలసరి ఇందన లభ్యత (CAGR) (2014-15 నుండి 2020-21)



Source: Central Electricity Authority, Ministry of Power, Government of India

పటం 7.10

సంవత్సరాల వారిగా ఇంధన లభ్యత – తెలంగాణ, భారత దేశం (2014-15 నుండి 2020-21) ల మధ్య పోలిక




Source: Central Electricity Authority, Ministry of Power, Government of India

పునరుత్పాదక శక్తి వనరులు 2020-21 సం.లో రాష్ట్రంలోని మొత్తం ఒప్పంద సామర్థ్యంలో దాదాపు ఐదవ వంతు (23%)ని కలిగి ఉన్నాయి. ఇందులో సోలార్, పవన, బగాస్, బయోమాస్, మున్సిపల్/పారిశ్రామిక వ్యర్థాలు & చిన్న జలశక్తి వనరులు ఉన్నాయి. రాష్ట్రానికి మొత్తం కాంట్రాక్ట్ సామర్థ్యంలో సగానికి పైగా థర్మల్ రంగం నుండి 15% జల విద్యుత్ వనరుల నుండి వస్తుంది. (చిత్రం 7.12A చూడండి). 2020-21 లో మొత్తం కాంట్రాక్ట్ కెపాసిటీలో సగానికి పైగా రాష్ట్రం నుండి అందితే కేంద్రం దాదాపు 16% తోడ్పడింది. మొత్తం కాంట్రాక్ట్ సామర్థ్యంలో దాదాపు మూడింట ఒక వంతు ప్రైవేట్ రంగం కలిగి ఉంది (చిత్రం 7.12 B చూడండి).

పటం 7.11

సంవత్సరాల వారిగా కాంటాక్ట్ ఇంధన సామర్థ్యం (2014-15 నుండి 2020-21)



Source: Energy Department, Government of Telangana


7.4.2 విద్యుత్ ప్రసార (ట్రాన్స్మిషన్) మరియు పంపిణీ

రాష్ట్రంలో ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (TRANSCO) ద్వారా విద్యుత్ ప్రసారం నిర్వహించబడుతుంది. అదేవిధంగా, విద్యుత్ పంపిణీ తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (TSSPDCL) మరియు తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (TSNPDCL)ల ద్వారా జరుగుతుంది.

దేశంలోని 28 రాష్ట్రాలలో 2018-19 సం.II నాటికి విద్యుత్ ప్రసార నష్టంలో తెలంగాణ 3వ స్థానంలో ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం, 2018-19 సం.IIలో విద్యుత్ ప్రసార మరియు పంపిణీ నష్టం అఖిల భారత విలువ 20.66%తో పోలిస్తే తెలంగాణ రాష్ట్ర విలువ 14.85% కాగా, తక్కువ ప్రసార నష్టాలు కలిగిన రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం కాకుండా హిమాచల్ ప్రదేశ్ మరియు పంజాబ్ 14.29% మరియు 14.73% వరుసగా ఉన్నాయి.

పటం 7.12

తెలంగాణ కాంట్రాక్టెడ్ సామర్థ్యం (1 సెప్టెంబర్ 2021 నాటికి)



Source: Energy Department, Government of Telangana

7.4.3 వినియోగ ధోరణులు

తెలంగాణలో గత కొన్ని సంవత్సరాల నుండి తలసరి విద్యుత్ వినియోగం మరియు తలసరి విద్యుత్ లభ్యతల ధోరణి ఒకేలా ఉంది. ఈ రెండు అంశాలు 2014-15 నుండి 2019-20 సం.ll వరకు స్థిరమైన పెరుగుదలలో ఉన్నాయి మరియు 2020-21 సం.ll, కరోన మహమ్మారి సంవత్సరంలో స్వల్పంగా తగ్గాయి. 2019-20 మరియు 2020-21 సం.llల మధ్య తలసరి వినియోగం 0.78% తగ్గింది.

ఉదాహరణకు, 2014-15 సం.llలో తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం 39,519 మిలియన్ యూనిట్లు (MU) కాగా 2020-21 సం.ll నాటికి 7.6% CAGR తో 17,488 MU పెరిగి 57,007 MU కి పెరిగింది.

2014-15 మరియు 2020-21 సం.llల మధ్య కంటే 2014-15 నుండి 2019-20 సం.llల వరకు CAGR ఎక్కువగా ఉంది. ఈ కాలంలో జనాభా 2.5 లక్షలు పెరుగుతుందని అంచనా ప్రకారం చూసినప్పుడు COVID-19 కారణంగా విద్యుత్ వినియోగంలో తగ్గుదలని ప్రతిబింబిస్తుంది. (చిత్రం 7.13 చూడండి).

తెలంగాణలో విద్యుత్ వినియోగదారులలో గృహ, వ్యవసాయ మరియు పారిశ్రామిక వినియోగదారులు కలరు. (చిత్రం 7.14 చూడండి).


2020-21 సం.ll నాటికి, రాష్ట్రంలో 1,65,48,929 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి, వీటిలో 25,62,623 (15.49%) వ్యవసాయం, 1,20,56,385 (72.85%) గృహ మరియు 19,29,921 (11.66%) పారిశ్రామిక రంగానికి చెందినవి.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పోల్చితే 21,17,547 కనెక్షన్లతో హైదరాబాద్ జిల్లా అత్యధిక వినియోగదారులను కలిగి ఉండగా, 1,51,326 కనెక్షన్లతో కొమరం భీమ్ అత్యల్ప కలెక్షన్లను కలిగి ఉంది. వ్యవసాయ కనెక్షన్ల శాతం మెదక్ జిల్లాలో అత్యధికంగా ఉంది, ఇక్కడ మొత్తం 3,14,731 కనెక్షన్లలో 30.84% వ్యవసాయ కనెక్షన్లను కలిగి ఉంది. గృహ వినియోగదారుల కనెక్షన్లు అత్యధికంగా మేడ్చల్ జిల్లాలో ఉన్నాయి. మొత్తం 14,77,047 కనెక్షన్లలో గృహ కనెక్షన్లు 86.67% ఉన్నాయి. పారిశ్రామిక కనెక్షన్లు హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా ఉన్నాయి. మొత్తం 21,17,547 కనెక్షన్లలో 18.96% పారిశ్రామిక కనెక్షన్లు.

పటం 7.13

తెలంగాణ లో విద్యుత్ వినియోగం (2014-15 నుంచి 2020-21 వరకు)

Electricity Consumption (Million Units)



Source: Central Electricity Authority, Ministry of Power, Government of India

7.4.4 పునరుత్పాదక విద్యుత్ శక్తి


ప్రపంచ శక్తిలో 80% మరియు విద్యుత్ ఉత్పత్తిలో 66% శిలాజ ఇంధనాల నుండి వస్తుందని, ఇది వాతావరణ మార్పులకు కారణమైన గ్రీన్‌హౌస్ వాయువు (GHG) ఉద్గారాల విడుదలకు దాదాపు 60% దోహదపడుతుందని ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (UNEP) పేర్కొన్నది.

దక్షిణ ప్రాంత రాష్ట్రాలతో పోలిస్తే, తెలంగాణ దాని మొత్తం స్థాపిత సామర్థ్యంలో పునరుత్పాదక ఇంధనం వాటా తక్కువగా ఉన్నది. ఇది దాదాపుగా 22% గా ఉంది, (పట్టిక 7.4 చూడండి). 7.5% రెన్యూవబుల్ పర్చేజ్ ఆబ్లిగేషన్ (RPO) సమ్మతిని సాధించడానికి 2022 సం. నాటికి రాష్ట్రానికి దాదాపు 5,000 మెగావాట్ల సౌరశక్తి అవసరం. RPO ఆదేశాలకు అనుగుణంగా, ప్రభుత్వం వివిధ పునరుత్పాదక వనరులతో ఉత్పాదక లక్ష్యాలతో పునరుత్పాదక ఇంధన ప్రణాళిక 2030 ను రూపొందించింది (పట్టిక 7.4 చూడండి).

తెలంగాణ 2020 సం. నాటికి దాని మొత్తం విద్యుత్ లో (17,218 MW) దాదాపు ఐదవ వంతు (3806 MW) పునరుత్పాదక ఇందన వనరుల నుండి ఉత్పత్తి చేస్తుంది.

పటం 7.14

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కనెక్షన్ల పంపిణీ (2020-21)



	మొత్తం విద్యుత్ కనెక్షన్లు	గృహ	వ్యవసాయ	పారిశ్రామిక – ఇతరములు
హైదరాబాద్	**21,17,547**	81.04	0.00	18.96
రంగారెడ్డి	**17,72,531**	80.46	6.21	13.34
మేడ్చల్ – మల్కాజ్గిరి	**14,77,047**	86.67	1.38	11.96
నిజామాబాద్	**7,59,333**	65.77	22.78	11.45
నల్గొండ	**7,32,026**	62.20	27.78	10.02
సంగారెడ్డి	**6,74,775**	74.73	13.97	11.30
ఖమ్మం	**6,22,958**	73.43	16.76	9.81
హనుమకొండ	**5,48,660**	78.39	9.13	12.48
మహబూబ్ నగర్*	**5,18,813**	68.41	20.58	11.01
కరీంనగర్	**5,16,269**	69.93	19.11	10.96
సిద్దిపేట	**5,08,729**	61.57	29.59	8.84
జగిత్యాల	**4,86,945**	64.44	26.75	8.82
సూర్యాపేట	**4,85,598**	63.45	27.56	8.99
భద్రాది – కొత్తగూడెం	**4,06,457**	78.88	10.59	10.53
యాదాద్రి – భువనగిరి	**3,93,628**	63.39	26.78	9.83
కామారెడ్డి	**3,92,485**	65.26	24.97	9.76
పెద్దపల్లి	**3,41,437**	70.06	20.83	9.12
మహబూబాబాద్	**3,24,276**	65.82	26.30	7.88
మంచిర్యాల	**3,16,631**	76.06	13.31	10.64
మెదక్	**3,14,731**	59.48	30.84	9.68
వికారాబాద్	**3,14,616**	69.53	19.79	10.69
నాగర్ కర్నూల్	**3,08,364**	60.49	30.31	9.20
నిర్మల్	**3,03,197**	70.11	20.28	9.61
వరంగల్	**2,88,043**	64.30	27.42	8.28
రాజన్న సిరిసిల్ల - రెస్కో	**2,80,554**	65.34	25.85	8.81
జయశంకర్ – భూపాలపల్లి**	**2,66,479**	68.95	23.21	7.84
జనగాం	**2,65,369**	61.16	30.64	8.20
ఆదిలాబాద్	**2,45,305**	77.92	11.08	11.00
వనపర్తి	**2,11,800**	66.11	24.06	9.83
జోగులాంబ – గద్వాల్	**2,03,000**	68.91	21.92	9.17
కొమరం భీమ్	**1,51,326**	83.41	6.93	9.65
	1,65,48,929	**72.85**	**15.49**	**11.66**

* Including Narayanpet ** Including Mulugu Note: Districts arranged in descending order of total electrical connections.
Source: Directorate of Economics and Statistics (as of 1st September 2021)

పట్టిక 7.4

మొత్తం స్థాపిత సామర్థ్యం లో పునరుత్పాదక ఇంధన వాటా

రాష్ట్రాలు	స్థాపిత పునరుత్పాదక ఇంధన సామర్థ్యం (MW)	మొత్తం స్థాపిత సామర్థ్యం (MW)	పునరుత్పాదక ఇంధన వాటా
కర్ణాటక	**19,427**	**30,091**	**64.56%**
తమిళనాడు	**18,142**	**33,695**	**53.84%**
కేరళ	**2,509**	**5,837**	**42.99%**
ఆంధ్రప్రదేశ్	**10,870**	**25,484**	**42.65%**
తెలంగాణ	**3,806**	**17,218**	**22.10%**
ఇండియా	**1,52,366**	**3,82,151**	**39.87%**

Source: (1) Central Electricity Authority (2) Ministry of New and Renewable Energy, Government of India

మొత్తం పునరుత్పాదక విద్యుత్ శక్తి ఉత్పత్తిలో 90% కంటే ఎక్కువ సౌర శక్తి (3,489 MW), పవన శక్తి (128 MW), వ్యర్థ పదార్థాలతో (63 MW), బగాస్సే కోజెనరేషన్ (74 MW), బయోమాస్ (45 MW), మరియు చిన్న జలవిద్యుత్ యూనిట్ల (7 MW) ద్వారా ఉత్పత్తి అవుతుంది.

పునరుత్పాదక ఇంధనంలో ప్రైవేటు రంగ పెట్టుబడులను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2015-16 సం. మరియు 2020-21 సం. మధ్య రాష్ట్రంలో సౌర మరియు ఇతర పునరుత్పాదక ఇంధన వనరులకు (పవన, చిన్న జల విద్యుత్, బయోమాస్, బగాస్ మరియు వ్యర్థాలతో విద్యుత్) సంచిత పెట్టుబడి రూ.19,582 కోట్లు. రాష్ట్రంలో 86 సౌర శక్తి కంపెనీలు ఉండగా వాటిలో 12 కంపెనీలు రూ.100 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడిని కలిగి ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర సోలార్ పాలసీ 2015 సం. భవిష్యత్ లో వచ్చే సౌర శక్తి ఉత్పతిదారులకు వివిధ ప్రోత్సాహకాలను అందించింది. 2014-15 సం.లో సౌర విద్యుత్ శక్తి స్థాపిత సామర్థ్యం 74 మెగావాట్ల నుంచి 2020-21 సం.లో 3,489 మెగావాట్లకు దాదాపు 54 రెట్లు పెరగడం ద్వారా ఈ విధానం విజయవంతమైంది. సౌర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి పంపిణీ ఉత్పత్తి నమూనా (Distributed Generation Model) ను రాష్ట్రం విజయవంతంగా అమలు చేసింది. ఈ నమూనా పంపిణీ వ్యవస్థలో ఎక్స్ట్రా హై టెన్షన్ (EHT) లెవల్ నందు ప్రభుత్వం రూ.533 కోట్లను ఆదా చేసేందుకు అధికంగా సహాయపడింది. డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి ఉన్నందున ప్రభుత్వం దాదాపు 122 MU శక్తిని మరియు రూ. 49 కోట్లు ప్రభుత్వ ఖజానాలో ఆదా చేసింది.

7.4.5 తెలంగాణ ఎలక్ట్రిక్ వాహన విధానం (2020-2030)

ఎక్కువ కాలుష్యాన్ని విడుదల చేసే ఇంటర్నల్ కంబషన్ ఇంజన్ (ICE) వాహనాలకు ఎలక్ట్రిక్ వాహనాలు (EVలు) మంచి ప్రత్యామ్నాయం అని ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికల్ & ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 (TEVP 2020-2030)[4] ప్రస్తుతం ఉన్న FAME-II పథకం[5] ఆధారంగా రూపొందించబడింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పరిశోధన & అభివృద్ధి (R&D) మరియు తయారీ ద్వారా ఎలక్ట్రిక్ వెహికల్స్ & ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (EV&ESS) కి తెలంగాణను హబ్‌గా మార్చాలని పాలసీ భావిస్తోంది. వ్యక్తిగత మరియు వాణిజ్య రవాణా మొత్తం ఖర్చులో గణనీయమైన తగ్గింపును ఈ విధానం విస్తృత లక్ష్యంగా కలిగి ఉంటుంది.

TEVP 2020-30[6] సరఫరా మరియు డిమాండ్ లు రెండు వైపులా బలమైన ప్రోత్సాహక ఏర్పాటు వ్యూహాన్ని రూపొందించింది. ఎలక్ట్రానిక్స్ పాలసీ 2016 క్రింద సరఫరాలో లభించే రాయితీలు మరియు ప్రోత్సాహకాల ద్వారా EV & ESS రంగాలు ప్రోత్సహించబడతాయి. ఈ ప్రోత్సాహకాలు మెగా మరియు వ్యూహాత్మక ప్రాజెక్టులకు వాటియొక్క ప్రాముఖ్యతను బట్టి అందించబడతాయి. ఇది ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌లను (EMC) మరియు ఇండస్ట్రియల్ పార్కులు గుర్తించి EV & ESS తయారీ కంపెనీలను ప్రోత్సహిస్తుంది.

4 For more details, please see: https://tsredco.telangana.gov.in/Updates_2020/Telangana_EVES_policy_2020_30.pdf

5 Faster Adoption of Hybrid and Electric Vehicles (FAME)- II scheme is being implemented since April 2019 by Department of Heavy Industries, Government of India. The scheme suggested states to offer fiscal and non-fiscal incentives to improve the use case for adoption of Electric Vehicles.

6 TEVP 2020-2030 considers an investment of more than Rs.200 crores in plant and machinery or providing employment to more than 1000 persons as a 'mega project'.

ఎలక్ట్రానిక్స్ పాలసీ 2016, డిమాండ్ వైపు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, మూడు-సీట్ల ఆటో-రిక్షాలు, ఎలక్ట్రిక్ 4-వీలర్లు, బస్సులు మరియు ట్రాక్టర్లకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను కలిగి ఉన్నది. ఈ పాలసీ EVలు వ్యాప్తిచెందడానికి అవసరమైన EV-ఛార్జింగ్ మౌలిక సదుపాయాల లభ్యత మరియు సౌలభ్యాన్ని గుర్తిస్తూ ఛార్జింగ్ సదుపాయాలకు మద్దతు ఇస్తుంది.

EVల యొక్క డిమాండ్ పెంచడానికి, హైదరాబాద్‌లో ఛార్జింగ్ సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర పట్టణ ప్రాంతాలను అనుసంధానించడం మరియు పాలసీని కాలానుగుణంగా సమీక్షించడం కోసం ప్రభుత్వం సీనియర్ అధికారులతో కూడిన స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తుంది.

7.5 సమాచారం (కమ్యూనికేషన్)

సమాచార మౌలిక వసతులు అనేవి వివిధ డిజిటల్, బ్రాడ్‌కాస్టింగ్, ప్రింటెడ్ మరియు టెలికమ్యూనికేషన్ సేవలు నిర్వహించబడే కమ్యూనికేషన్ వ్యవస్థకు వెన్నెముక. ఇది ఇంటర్నెట్, టెలిఫోన్లు, టెలివిజన్, కేబుల్ టెలివిజన్లు, రేడియో, వార్తాపత్రికలు మరియు ఇతర పత్రికలు వంటి కమ్యూనికేషన్ పద్ధతుల శ్రేణిని కలిగి ఉంటుంది.

7.5.1 డిజిటల్ మౌలిక వసతులు

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి మరియు స్థిరమైన పెరుగుదలకు సమ్మిళిత డిజిటల్ మౌలిక సదుపాయాల వ్యవస్థ అవసరం. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ ఇండియాలో భాగంగా డిజిటల్ తెలంగాణను రూపొందించింది. డిజిటల్ తెలంగాణ, సరఫరా మరియు డిమాండ్ అనే రెండింటి ఆధారంగా అభివృద్ధి చేయబడుతుంది.

సరఫరా వైపు, వాటర్ గ్రిడ్ యొక్క కందకాలను, కాలువలను ఉపయోగించి ప్రతి ఇంటికి ఆప్టిక్ ఫైబర్ కేబుల్ (OFC) వేయడం ద్వారా మొత్తం రాష్ట్రంలో 4G సేవలను అందించడం మరియు ప్రధాన నగరాలు, పట్టణాల్లో Wi-Fi సదుపాయాన్ని అందుబాటులో ఉంచడం ద్వారా డిజిటల్ సౌకర్యాల సార్వత్రిక లభ్యతను కల్పించడం మరియు ఇ-పంచాయత్ పథకం కింద ప్రతి పంచాయతీలో వన్-స్టాప్ కియోస్క్‌ను ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిమాండ్ వైపు, గృహ-స్థాయి డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమం, పాఠశాల కంప్యూటర్ అక్షరాస్యత కార్యక్రమం, మీ-సేవా సేవల విస్తరణ మరియు పౌర సేవలకు ప్రభుత్వ కార్యాలయాల్లో సాంకేతిక పరిష్కారాలను గుర్తించడం మొదలగునవి ఉంటాయి.


T-ఫైబర్ గ్రిడ్

T-Fiber ప్రాజెక్ట్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని గృహాలు, ప్రభుత్వ సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థలను OFC ద్వారా కనెక్ట్ చేయడం మరియు వారికి హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

క్యారియర్-గ్రేడ్ టెలికాం OFC నెట్‌వర్క్ ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యాలయం (SHQ) నుండి జిల్లా ప్రధాన కార్యాలయం (DHQ), మండల్ హెడ్‌క్వార్టర్స్ (MHQ) మరియు గ్రామ పంచాయతీలకు (GP) నెట్‌వర్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది నెట్‌వర్క్ ను గృహాలకు 4-100 Mbps మరియు సంస్థలు మరియు కంపనీలకు అవసరానికి తగ్గట్టు 20-100 Mbps పంపిణీ చేయగల సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. టి-ఫైబర్, మిషన్ భగీరథ కింద ప్రస్తుతం ఉన్న కందకాలు మరియు నాళాలను ఉపయోగించుకుంటుంది. రాష్ట్రంలో T-Fiber అమలు చేసే ఏజెన్సీగా తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్ అనే స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) ని ప్రభుత్వం ఏర్పాటీ చేసింది మరియు ఈ ప్రాజెక్ట్ 31 మార్చి 2022 వ తేదీ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జనవరి 2022 నాటికి ప్రాజెక్ట్ జనవరి 2022 నాటికి దాదాపు 82% ట్రాన్స్‌మిషన్ & డిస్ట్రిబ్యూషన్ ఛానెల్‌లు వేయడం మరియు 71% ప్లాస్టిక్ రేంజ్ మరియు డ్రైయర్ కోడ్ లేయింగ్ పూర్తయ్యాయి (చిత్రం 7.15 లో ప్రతిబింబిస్తుంది).

పటం 7.15


టి-ఫైబర్ పురోగతి స్థితి (2022)



Note: (1) Status as of January 2022, (2) Abbreviations: T&D - Transmission and Distribution, DRT- Plastic range and dryer cord
Source: Information Technology, Electronics & Communications Department, Government of Telangana

పటం 7.16

తెలంగాణ లో మొత్తం టెలిఫోన్ వినియోగం (2022)



Note: Data as of 10th January 2022.

Source: The Indian Telecom Services Performance Indicators July-September, 2021, Telecom Regulatory Authority of India

7.5.2 టెలిఫోన్ సేవలు

తెలంగాణలో దాదాపు 4.22 కోట్ల టెలిఫోన్ చందాదారులున్నారు. వీరిలో 98% వైర్‌లెస్ చందాదారులు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1.79 కోట్లు (99.8%) వైర్‌లెస్ చందాదారులు మరియు దాదాపు 40,000 వైర్‌లైన్ చందాదారులు ఉన్నారు. మొత్తం 2.42 కోట్ల పట్టణ చందాదారులలో, దాదాపు 97% వైర్‌లెస్ టెలిఫోన్‌లను ఉపయోగిస్తున్నారు (చిత్రం 7.16 చూడండి).

జూన్ 2020 నాటికి దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ రెండవ అత్యధిక టెలిడెన్సిటీ (100 జనాభాకు మొబైల్ కనెక్షన్‌ల సంఖ్య) 110 ని కలిగి ఉంది (చిత్రం 7.17 చూడండి). ఇది అన్ని రాష్ట్రాలలో 7వ అత్యధిక విలువ.

7.5.3 తపాలా సేవలు


భారతదేశ తపాలా సేవల పరిధిలో తెలంగాణ పోస్టల్ సర్కిల్‌లో 31 మార్చి 2021 నాటికి 47 ప్రధాన తపాలా కార్యాలయాలు (హెడ్ పోస్టాఫీసులు), 1,724 ఉప తపాలా కార్యాలయాలు (సబ్ పోస్టాఫీసులు), 7,308 బ్రాంచ్ పోస్టాఫీసులు మరియు 27,031 లెటర్ బాక్స్ లు ఉన్నాయి. పొదుపు పథకాలు, పాస్‌పోర్ట్ సేవలు, ఆధార్ సేవలు మరియు దస్త్రాల సేకరణ సేవలను కూడా తపాలా సర్కిల్ అందిస్తుంది.

7.5.4 రేడియో స్టేషన్లు

26 మే 2020 నాటికి, తెలంగాణలో 15 ఆల్ ఇండియా రేడియో (AIR) స్టేషన్లు ఉన్నాయి వీటిలో 12 F.M, 2 M.W మరియు 1 S.W. స్టేషన్లు కలవు. తెలంగాణలో 11 ఆపరేషనల్ ప్రైవేట్ F.M. రేడియో స్టేషన్లు ఉన్నాయి వీటిలో 8 హైదరాబాద్‌లో మరియు 3 వరంగల్ లో ఉన్నాయి.

పటం 7.17

రాష్ట్రాల వారిగా మొబైల్ టెలీ డెన్సిటీ (జూన్ 2020)




	Number of mobile phones per 100 persons
గోవా	177
హిమాచల్ ప్రదేశ్	146
కేరళ	123
పంజాబ్	122
ఉత్తరాఖండ్	114
హర్యానా	113
తెలంగాణ	110
మిజోరం	110
తమిళనాడు	102
మహారాష్ట్ర	101
కర్ణాటక	100
సిక్కిం	99
గుజరాత్	95
ఆంధ్రప్రదేశ్	86

	Number of mobile phones per 100 persons
అరుణాచల్ ప్రదేశ్	84
రాజస్థాన్	82
పశ్చిమ బెంగాల్	81
త్రిపుర	76
ఒడిశా	75
నాగాలాండ్	74
మణిపూర్	73
మేఘాలయ	70
ఛత్తీస్‌గఢ్	68
ఉత్తరప్రదేశ్	68
అస్సాం	68
మధ్యప్రదేశ్	65
ఝార్ఖండ్	58
బీహార్	51

Note: States arranged in descending order of mobile tele-density. Source: Department of Telecommunications, Government of India

పటం 7.18

తెలంగాణ లో రెజిస్టర్డ్ ప్రింటెడ్ పబ్లికేషన్స్



Source: Office of Registrar of Newspapers for India, Government of India

7.5.5 టెలివిజన్ మరియు కమ్యూనిటీ రేడియో

రాష్ట్రంలో హైదరాబాద్ మరియు వరంగల్ లో రెండు దూరదర్శన్ స్టూడియో కేంద్రాలు మరియు హైదరాబాద్‌లో డిజిటల్ హై పవర్ టీవీ ట్రాన్స్ మీటర్ (HPT) ప్రాజెక్ట్ ఉన్నాయి.

భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ప్రకారం, తెలంగాణలో 11 కమ్యూనిటీ రేడియో స్టేషన్లు నమోదు చేయబడ్డాయి. వాటిలో 10 ప్రైవేట్ కమ్యూనిటీ రేడియో స్టేషన్లు. పబ్లిక్ రేడియో స్టేషన్ ను యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తుంది. తెలంగాణలో 127 బహులా వ్యవస్థ (మల్టిపుల్ సిస్టమ్) ఆపరేటర్లు (MSO) నమోదై ఉన్నారు.

7.5.6 పీరియాడికల్స్ మరియు వార్తాపత్రికలు

జనవరి 2022 నాటికి తెలంగాణ నుండి రోజువారీ వార్తాపత్రికలు, వార మరియు మాస పత్రికలు మరియు ఇతర పత్రికలతో సహా మొత్తం 1,015 నమోదిత పత్రికలు ప్రచురణలో ఉన్నాయి. (చిత్రం 7.18 చూడండి). ఇందులో దేశ వ్యాప్త బహుళ సంచికలతో ప్రచురించే వార్తాపత్రికలు కూడా ఉన్నాయి.

మొత్తం నమోదైన ప్రచురణలలో సగానికి పైగా తెలుగులో ప్రచురించగా, ఉర్దూ మరియు ఇంగ్లీష్ వరుసగా 17.6% మరియు 13.1% వాటాను కలిగి ఉన్నాయి. నమోదిత ప్రచురణలలో దాదాపుగా 37.4% రోజువారీ ప్రచురణలు (ఎక్కువగా వార్తాపత్రికలు). మొత్తం నమోదిత ప్రచురణలలో దాదాపు 38% నెలకు ఒకసారి విడుదల చేయబడతాయి మరియు 12.3% వారానికొకసారి ప్రచురించబడతాయి.

7.6 ప్రగతి వైపు...

రవాణా, ఇంధనం, నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం మరియు కమ్యూనికేషన్‌తో సహా అన్ని కీలక రంగాలలో మౌలిక సదుపాయాల సామర్థ్యాలను మెరుగుపరచడం ప్రభుత్వం లక్ష్యం. ఇందులో భాగంగా వ్యూహాత్మక రహదారి అభివృద్ధి ప్రణాళిక, కీలకమైన రహదారి నిర్వహణ ప్రాజెక్ట్, పునరుత్పాదకత వంటి విధాన కార్యక్రమాలు ఎనర్జీ ప్లాన్ 2030, తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ (2020-2030) మరియు SBM-G కింద ODF ప్లస్ వ్యూహం రాష్ట్రంలో స్థిరమైన మరియు సమగ్రమైన భౌతిక మౌలిక సదుపాయాల వ్యవస్థను ఏర్పాటుచేస్తుంది.

అధ్యాయం

08









ఆరోగ్యం

ముఖ్యాంశాలు

- NITI ఆయోగ్ యొక్క వార్షిక ఆరోగ్య సూచిక 2019-20 ప్రకారం తెలంగాణ రాష్ట్రం మొత్తం పనితీరుపై 19 పెద్ద రాష్ట్రాల్లో ఒకే ఒక్క రాష్ట్రం గా మంచి ప్రతిభను కనబరిచినది. అంతేకాక పనితీరులో కూడా క్రమంగా పెరుగుదలను సాధిస్తుంది. ఈ రెండు అంశాల్లో రాష్ట్రం 3వ స్థానంన్ని కలిగి ఉంది.
- ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంలో భాగంగా, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCలు) మరియు అర్బన్ PHCలు, ప్రస్తుతం ఆరోగ్యం మరియు సంరక్షణ కేంద్రాలు (HWCలు)గా పనిచేస్తున్న వాటిలో పెద్ద రాష్ట్రాలుగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లు ప్రకటించబడ్డాయి.
- IPHS (2012) నిబంధనల ప్రకారం 2019-20 సంll నాటికి, తెలంగాణ ఆరోగ్య ఉప కేంద్రాలలో (HSC) అసిస్టెంట్ నర్స్ మిడ్‌వైవ్‌ల (ANM) ల సంఖ్య మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHC) మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (UPHC) లలో మెడికల్ అధికారులు తగినంతగా ఉన్నారు. జిల్లా ఆసుపత్రులలో నిపుణులైన డాక్టర్ల కొరత అతి తక్కువ స్థాయిలో ఉంది.
- 2021 సం.లో, తెలంగాణ ప్రభుత్వం నాలుగు తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్ (TIMS) ఆసుపత్రులను గచ్చిబౌలి, సనత్ నగర్, అల్వాల్ మరియు దిల్‌సుఖ్ నగర్ లలో కార్పొరేట్ ఆసుపత్రులతో సమతూగే మౌలిక సదుపాయాలతో ప్రతిపాదించినది.
- రాష్ట్రంలో వైద్య విద్యను పటిష్టం చేసేందుకు (8) కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను సంగారెడ్డి, మహబూబాబాద్, మంచిర్యాల, వనపర్తి, కొత్తగూడెం, జగిత్యాల, నాగర్‌కర్నూల్ మరియు రామగుండం లలో మొత్తం 1,200 మంది విద్యార్థుల సామర్థ్యం తో అనుమతులు ఇచ్చింది.
- పట్టణ పేదలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం 256 బస్తీ దవాఖానలను పట్టణ పేదల నివాస స్థలాలకు సమీపంలో ఏర్పాటు చేసింది. ఇవి ఉచితంగా 53 రకాల వైద్య సేవలను, ఔట్ పేషెంట్ సేవలు, ఔషదాల, ల్యాబ్ సౌకర్యం, ప్రసవపూర్వ మరియు ప్రసవానంతర ఆరోగ్య పరిరక్షణ తదితర సేవలు అందిస్తాయి.
- బస్తీ దవాఖానాలు సమర్థవంతంగా పనిచేస్తున్న ధృష్ట్యా, ఇదే తరహాలో గ్రామీణ ప్రాంతాలలో సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి ఆరోగ్య ఉప కేంద్రాలను "పల్లె దవాఖానాలు"గా అభివృది చేయడం జరిగినది. ఇప్పటి వరకు 573 ఉప కేంద్రాలను పల్లె దవాఖానలుగా మార్చడం జరిగినది.
- అత్యంత ప్రతిష్టాత్మకమైన “ఆరోగ్యశ్రీ” పథకం ద్వారా ఎక్కువ మంది పేద ప్రజలకు ఆరోగ్య భీమా సేవలు అందుబాటులోకి తేవడానికి, దీనిని భారత ప్రభుత్వం యొక్క ఆయుష్మాన్ భారత్ తో అనుసంధానం చేసి “ఆయుష్మాన్ భారత్ - ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (AB PM-JAY) – ఆరోగ్యశ్రీగా తెలంగాణ ప్రభుత్వం మార్చింది.
- COVID-19 మహమ్మారి నేపథ్యంలో ప్రజల్లో ఏర్పడిన భావోద్వేగ, మానసిక మరియు సామాజిక సమస్యలను పరిష్కరించడానికి, తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ‘జాతీయ మానసిక ఆరోగ్య పథకం’ ప్రవేశపెట్టింది.
- 09.02.2022 నాటికి తెలంగాణ ప్రభుత్వం 18 సంll ల వయస్సు పైబడిన వారికి కోవిడ్-19 టీకా యొక్క మొదటి డోస్‌ను 100% మరియు రెండవ డోస్ టీకా 89% పూర్తి చేసినది.
- ఫిబ్రవరి 9, 2022 నాటికి, 15-18 సంll. వయస్సు గల వారికి 76% మొదటి డోస్ టీకాను పూర్తి చేసినది.
- 09.02.2022 నాటికి 3.60 లక్షల ముందు జాగ్రత్త (బూస్టర్) డోసును కూడా అత్యంత కీలక రంగాల్లో పనిచేస్తున్న వారికి మరియు 60+ సం. వయస్సు గ్రూపు వారికి ఇవ్వడం జరిగినది.

8.1 ఉపోద్ఘాతము

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నిర్వచనం ప్రకారం 'ఆరోగ్యం' అనగా మనిషి శారీరకంగా, మానసికంగా మరియు సామాజికంగా పూర్తి హాయిగా జీవించే ఒక స్థితి. ఇది ఒక జబ్బు కాని, అనారోగ్యం లేకపోవడమనే అర్థం కాదు. ప్రతి ఒక్కరూ అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఆరోగ్యాన్ని పొందడం ఒక ప్రాథమిక హక్కు. ప్రపంచమంతటా గుర్తించబడిన ఒక అంశం, ఆరోగ్యవంతమైన జనాభా, సుస్థిర అభివృద్ధికి సమానత్వంతో కూడిన స్థిరమైన ఆర్థిక వృద్ధికి మరియు సంపదకు తోడ్పడుతుంది.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం 2014 తర్వాత నుండి ప్రభుత్వ ప్రమేయం ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచవచ్చని గుర్తించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ధృష్ట్యా రోగ నివారణ మరియు వైద్యం రెండింటిపై దృష్టిసారించినది. ఇది పౌరుల జీవితకాలాన్ని పెంచడమే కాకుండా, మంచి జీవితాన్ని అందిస్తుంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, ప్రభుత్వం ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి పెట్టుబడులను పెంచినది. COVID-19 దృష్ట్యా నాణ్యమైన వైద్యసేవలు అందించడంపై దృష్టి కేంద్రీకరించినది. ప్రభుత్వ ఆసుపత్రుల స్థితిగతులను సమీక్షించడానికి మరియు ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో గల మంచి ఆచరణాలను అధ్యయనం చేయడానికి ఒక మంత్రివర్గ ఉపసంఘంని ప్రభుత్వం నియమించినది.

రాష్ట్రంలో ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి, ముఖ్యంగా బలహీనవర్గాల ప్రజల కోసం, ప్రభుత్వ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. తద్వారా ఆరోగ్య వసతులు పెంచడానికి, వాటి అందుబాటు, నాణ్యమైన వైద్య సేవలు ఆందాలనే అంశాలపై దృష్టి సారించినది. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న "ఆరోగ్య తెలంగాణ" మరియు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై నమ్మకం కలిగించడానికి 2021-22 సం.లో ఆరోగ్యానికి రూ.6,295 కోట్లు బడ్జెట్ కేటాయించినది. ఇందులో రూ.1,010 కోట్లు జాతీయ ఆరోగ్య మిషన్‌కు ఆరోగ్య సేవలు అందించడానికి కేటాయించింది.

గత రెండు సంవత్సరాలుగా, ప్రభుత్వం COVID-19 ప్రభావాన్ని తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంది. జనవరి 2022 నాటికి, దేశంలోనే 18 ఏళ్లు పైబడిన వారిలో మొదటి డోస్ వ్యాక్సినేషన్ 100 శాతం ఇచ్చిన రాష్ట్రం గా గుర్తించబడినది. ఫిబ్రవరి 9, 2022 నాటికి 89 శాతం మంది రెండవ డోస్ టీకాను కూడా పొందారు. రాష్ట్రవ్యాప్తంగా 3,500 ప్రభుత్వ కేంద్రాలు మరియు 264 ప్రైవేట్ కేంద్రాలు కోవిడ్ టీకాలను ఇవ్వడంలో నిమగ్నమయ్యాయి. 10,000 మంది టీకా వేసే సిబ్బంది మరియు 35,000 మంది ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

8.2 ఆరోగ్య సూచికలో తెలంగాణ పనితీరు

రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు తీవ్ర కృషి చేస్తోంది. దీనియొక్క ఫలితాన్ని NITI ఆయోగ్ వార్షిక ఆరోగ్య సూచిక, 2019-20 లో గుర్తించగలిగే పనితీరులో చూడవచ్చు. ఈ సూచిక ఆరోగ్య రంగంలో పనితీరును తెలియచేసే 24 సూచికల ఆధారంగా లెక్కించబడింది. ఇవి మూడు ప్రధాన క్షేత్రాలుగా ఉంటాయి.

(ఎ). ఆరోగ్య ఫలితాలు

(బి). పాలన మరియు సమాచారం

(సి). ముఖ్యమైన ఉత్పాదకాలు మరియు ప్రక్రియలు.

వార్షిక ఆరోగ్య సూచిక అనేది సమగ్ర ఆరోగ్య వ్యవస్థల పనితీరు మరియు ఆరోగ్య ఫలితాలలో ప్రగతిని సూచించే ఒక కొలమానం. 19 పెద్ద రాష్ట్రాలలో[1] తెలంగాణ 2015-16 సం.లో 11వ స్థానంలో నిలిచింది. ఇది 2017-18 సంలో 10వ స్థానానికి, 2018-19 సం.లో 8వ స్థానానికి, 2019-20 సం.లో 3వ స్థానానికి చేరుకుంది (చిత్రం 8.1a చూడండి). ఇంకా, 2019-20 సం.లో ఈ రంగం యొక్క పనితీరులోను మరియు 2018-19 సం.లో మెరుగైన పనితీరులోను ఒకే ఒక్క రాష్ట్రంగా గుర్తింపు పొందింది. 19 పెద్ద రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మెరుగైన పనితీరులో 3వ స్థానంలో ఉంది (చిత్రం 8.1b చూడండి).

ఆరోగ్య సూచిక యొక్క 3 అంశాల్లో తెలంగాణ పనితీరు గమనించదగినదిగా ఉంది.


a) ఆరోగ్య ఫలితాలు:

ఆరోగ్య ఫలితాలు విభాగం, పెద్ద రాష్ట్రాల విషయంలో మూడు అంశాల్లో 70% వెయిటేజీని కలిగి ఉంటుంది. ఇందులో 4 ప్రధాన ఫలితాల సూచికలు, 7 మధ్యస్థ ఫలితాల సూచికలుంటాయి. వీటిలో మాతా, శిశు ఆరోగ్యం, క్షయ మరియు HIV వంటి

1 Larger states category has 19 states namely Andhra Pradesh, Assam, Bihar, Chhattisgarh, Gujarat, Haryana, Himachal Pradesh, Jharkhand, Karnataka, Kerala, Madhya Pradesh, Maharashtra, Odisha, Punjab, Rajasthan, Tamil Nadu, Telangana, Uttar Pradesh, Uttarakhand.


పటం 8.1a

పెద్ద రాష్ట్రాలు: నీతి ఆయోగ్ యొక్క రాష్ట్రాల వారి ఆరోగ్య సూచిక స్కోరు (2019-20)



పటం 8.1b

నీతి ఆయోగ్ ఆరోగ్య సూచీ స్కోరు (2018 -19 నుండి 2019-20) లో రాష్ట్రాలవారీ మెరుగైన పనితీరులో ర్యాంకులు.



Source: Annual State Health Index Round IV, NITI Aayog (2019-20)

వివిధ అంశాలుంటాయి. తెలంగాణ రాష్ట్రం 7 సూచికలలో 'ఫ్రంట్-రన్నర్'గా మరియు 4 సూచికలలో 'అచీవర్'గా వర్గీకరించబడింది. తద్వారా 19 పెద్ద రాష్ట్రాల్లో మొత్తం 'ఆరోగ్య ఫలితాల సూచిక స్కో ర్' పరంగా మూడవ స్థానంలో నిలిచింది.

b) ముఖ్యమైన ఉత్పాదకాలు మరియు ప్రక్రియలు

పెద్ద రాష్ట్రాలకు, మొత్తం సూచికలలో 17% వెయిటేజీతో మూడు అంశాల్లో రెండవ ప్రాముఖ్యత కలిగి ఉన్నది. ఇది 9 సూచికలను (27 ఉప సూచికలుగా విభజించబడింది) కలిగి ఉంటుంది. ఇందులో ప్రధానంగా ఆరోగ్య వ్యవస్థలు, ఆరోగ్య రంగంలో మానవ వనరుల లభ్యత, కార్యాచరణ, జనన మరియు మరణ నమోదు మరియు రాష్ట్ర వ్యయంలో ఆరోగ్యంపై చేసిన వ్యయం వంటివి ఉంటాయి.

17 ఉప సూచికలలో తెలంగాణ 'ఫ్రంట్-రన్నర్' గా, 3 ఉప సూచికలలో 'అచీవర్' గా, మరియు 6 ఉప సూచికలలో 'ఆస్పిరెంట్'గా వర్గీకరించబడింది. 1 సూచిక సమాచారం అందుబాటులో లేదు. ఈ విభాగంలో 19 పెద్ద రాష్ట్రాలలో మొత్తంగా ఐదవ స్థానంలో ఉంది.

C) పాలన మరియు సమాచారం:

మొత్తం సూచికలలో 13% వెయిటేజీ కలిగి ఈ విభాగం మూడింట్లో తక్కువ ప్రాముఖ్యతను కలిగియున్నది. ఇందులో

ఒక సూచిక ఆరోగ్య పర్యవేక్షణ, సమాచార విశ్వనీయతను మరియు 3 సూచికలు పాలనను తెలుపుతాయి.

తెలంగాణ 1 సూచికలో 'ఫ్రంట్-రన్నర్' గా వర్గీకరించబడింది మరియు 3 సూచికలలో 'అచీవర్'గా వర్గీకరించబడింది, తద్వారా 19 పెద్ద రాష్ట్రాలలో పాలన మరియు సమాచారం విభాగంలో ఎనిమిదో ర్యాంక్ ను సాధించినది.

8.3 ఆరోగ్య మౌలిక సదుపాయాలు

ఆరోగ్య వసతులు మొత్తం ఆరోగ్య వ్యవస్థకు నాడీ కేంద్రంగా ఉంటాయి. విస్తృతంగా చూచినప్పుడు ఇందులో అర్హతలు గల యంత్రాంగం, తాజా సమాచారం మరియు సమాచార వ్యవస్థలు మరియు ప్రజారోగ్య అవసరాలను తీర్చే సంస్థలు మొదలైనవి. ప్రజారోగ్యానికి కావలిసిన బాధ్యతలను చేపట్టడానికి అవసరమైన పునాదిని కల్పిస్తాయి. తెలంగాణ ప్రభుత్వం 2014-15 సం. నుంచి రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు అవసరమైన పెట్టుబడులు కేటాయిస్తుంది.

8.3.1 ప్రధాన సూచికలలో రాష్ట్రం యొక్క పనితీరు

2019-20 సం.ll లో తెలంగాణ రాష్ట్ర పనితీరు పైన పేర్కొన్న మూడు ప్రధాన ఆరోగ్య మౌలిక వసతులలో మంచి స్థానాన్ని కలిగి ఉన్నది.

- రాష్ట్ర సమాచారం మరియు IPHS (2012) ప్రమాణాల ప్రకారం, తెలంగాణాలో ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైవ్‌లు (ANMలు) మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో వైద్య అధికారుల కొరత లేదు.
- రాష్ట్ర సమాచారం ప్రకారం, పెద్ద రాష్ట్రాలలో, స్టాఫ్ నర్సుల సంఖ్యను PHC లలో, పట్టణ PHC (UPHC, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (CHC) మరియు పట్టణ CHC (UCHC) లలో 80% పైగా కలిగి ఉన్నది.
- పెద్ద రాష్ట్రాలలో తెలంగాణ జిల్లా ఆసుపత్రులలో నిపుణులైన వైద్యులు 90% పైగా కలిగి ఉన్నది.
- భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (MoHFW) విడుదల చేసిన సమాచారం ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రమే అన్ని PHC లు మరియు అర్బన్ PHC లను హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లుగా[2] మార్చబడ్డాయి.
- రాష్ట్ర సమాచారం ప్రకారం, ఐదు పెద్ద రాష్ట్రాలలో (కర్ణాటక, కేరళ, పంజాబ్, మరియు తమిళనాడు) తెలంగాణ 100% అధిక First Referral units (FRU)[3] కలిగి ఉంది.
- కర్ణాటకతో పాటు, అన్ని జిల్లా ఆసుపత్రులు 70% కంటే కయాకల్ప్[4] స్కోర్‌ను కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.
- ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారి ప్రకారం అన్ని జిల్లా ఆసుపత్రులలో ప్రసూతి గదులు మరియు ప్రసూతి ఆపరేషన్ థియేటర్లు LaQshya[5] క్రింద ధృవీకరించబడిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.
- ఆసుపత్రి ప్రసవాలపై హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (HMIS) పోర్టల్ మరియు రిజిస్ట్రార్ జనరల్, ఇండియా కార్యాలయం (Sample Registration System (SRS)) విడుదల చేసిన సమాచారం తో పోల్చితే రాష్ట్ర సమాచారం ప్రకారం పెద్ద రాష్ట్రాలలో తెలంగాణ అతి తక్కువ తేడా 1.07% ను కలిగి ఉంది.
- సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (CRS) నుండి వచ్చిన డేటా ప్రకారం పెద్ద రాష్ట్రాలలో తెలంగాణ అత్యధిక జనన నమోదు (100.00%) మరియు రెండవ అత్యధిక మరణాల నమోదు (98.60%) కలిగి ఉంది.

---

2 HWC are envisaged to deliver expanded range services that go beyond Maternal and child health care services to include care for non -communicable diseases, palliative and rehabilitative care, oral, eye and ENT care, mental health and first level care for emergencies and trauma, including free essential drugs and diagnostic services as a component of Ayushman Bharat.

3 A functional FRU is essential to provide specialized services close to the community and can help in improving access and decongesting the patient load at higher level facilities.

4 Kayakalp scheme promotes cleanliness, hygiene and infection control practices in public healthcare facilities, through incentivising and recognising such public healthcare facilities that show exemplary performance in adhering to standard protocols of cleanliness and infection control.

5 LaQshya'- quality improvement initiative in labor room & maternity OT, aimed at improving quality of care for mothers and newborn during intrapartum and immediate postpartum period.

8.3.2 తెలంగాణలో భౌతిక ఆరోగ్య మౌలిక సదుపాయాలు

భౌతిక ఆరోగ్య మౌలిక సదుపాయాలు ఆరోగ్య సేవలను అందించడానికి కీలక పాత్ర పోషిస్తాయి. అత్యవసర పరిస్థితులలో భౌతిక ఆరోగ్య సౌకర్యం దగ్గరగా ఉండటం వల్ల రోగికి ఆరోగ్య సేవలు త్వరగా అందించే వీలు కలుగుతుంది. భౌతిక ఆరోగ్య మౌలిక సదుపాయాలు లేకపోవడం, దీర్ఘకాలిక చికిత్సకు అవసరమయ్యే సేవలను పెంచడంలో పరిమితులు ఏర్పడతాయి.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రోగులకు సరైన సేవలను అందించడానికి ప్రభుత్వం ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందుబాటులో ఉంచుతుంది. రాష్ట్రంలోని రోగులకు 4 సివిల్ డిస్పెన్సరీలు, 2 కంటి ఆసుపత్రులు, 4 ప్రసూతి ఆసుపత్రులు, 1 పిల్లల ఆసుపత్రి, 1 చెవి ముక్కు గొంతు (ENT) ఆసుపత్రి, 1 ఫీవర్ హాస్పిటల్, 2 ఛాతీ సంబంధింత ఆసుపత్రులు, 21 జిల్లా ఆసుపత్రులు, 44 సబ్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్, 82 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, 604 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 232 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4,693 ఆరోగ్య ఉప కేంద్రాలు, 2,250 హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలు మరియు 256 బస్తీ దవాఖానాల ద్వారా సేవలు అందుతున్నాయి.

8.3.3 తెలంగాణలోని ప్రధాన ఆరోగ్య సంస్థలు మరియు గమ్యస్థానాలు

రాష్ట్రంలో ఉన్న మరియు వేరే రాష్ట్రాల నుండి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో ఆరోగ్య రంగం సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు తెలంగాణను "ఆరోగ్య సంరక్షణ గమ్యస్థానంగా" మార్చే లక్ష్యంతో, కొత్త ఆరోగ్య సంస్థలను స్థాపించడానికి తెలంగాణ ప్రభుత్వం గణనీయమైన పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థలలో కొన్ని ఇప్పటికే పని చేస్తుండగా మరికొన్ని రాబోయే కొద్ది సంవత్సరాలలో పని చేయడం ప్రారంభించే అవకాశం ఉంది. వీటిని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించబడుట వలన ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని అత్యుత్తమ సంస్థలతో పోల్చవచ్చు. ఈ సంస్థల వివరాలు ఈ విభాగంలో అందించబడ్డాయి.

8.3.3.1 అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (AIIMS), తెలంగాణ

ప్రాంతీయగా ఉన్న ఆరోగ్య సంరక్షణ సేవలలో ఉన్న తారతమ్యాలను తొలగించుట, అందరికీ అందుబాటులో ఆరోగ్య సేవలు కల్పించుట మరియు దేశంలో నాణ్యమైన వైద్య విద్య కోసం సౌకర్యాలను పెంపొందించే లక్ష్యంతో 2003లో ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (PMSSY) ప్రకటించబడింది.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ AIIMS అనేది PMSSY యొక్క 7వ దశలో స్థాపించబడిన అత్యున్నత ఆరోగ్య సంస్థలలో ఒకటి. ఈ ఇన్‌స్టిట్యూట్ 2019 సంవత్సరంలో ప్రారంభించబడి అప్పటి నుండి రోగులకు అవుట్-పేషెంట్, ఇన్-పేషెంట్, టెలిమెడిసిన్, సర్జరీలు, ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (ICU) మరియు పరిశోధనాత్మక సేవలను అందిస్తోంది. అదనంగా, AIIMS బీబీనగర్ రాష్ట్రంలో వైద్య విద్యను అందించే ఒక ప్రధాన సంస్థ. దీని మొదటి బ్యాచ్ నందు 50 మంది విద్యార్థులు వైద్య విద్యను 2024 సం.లో పూర్తి చేయబోతున్నారు.

8.3.3.2 తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్ (TIMS)

తెలంగాణ వైద్య విజ్ఞాన పరిశోదన సంస్థ (TIMS) హైదారాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న అత్యాధునికమైన వసతులు కలిగిన మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్. ఇందులో 137 ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (ICU)/ వెంటిలేటర్ బెడ్‌లు మరియు 843 ఆక్సిజన్ పడకలు సహా మొత్తం 1,261 పడకలు ఉన్నాయి. COVID – 19 మహమ్మారి కారణంగా ఈ ఆసుపత్రి ప్రత్యేకమైన కోవిడ్ ఆసుపత్రిగా గుర్తింపు పొందింది మరియు జనవరి 2022 సం. వరకు కరోన సంబంధిత 14,108 ఔట్-పేషెంట్ కేసులకు చికిత్సలను అందించినది.

2021లో, తెలంగాణ ప్రభుత్వం GHMC మరియు దాని పరిధిలోని ప్రాంతాల కోసం మరో నాలుగు TIMS ఆసుపత్రులను గచ్చిబౌలి, సనత్ నగర్, అల్వాల్ మరియు దిల్‌సుఖ్‌నగర్‌లలో ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు రూపొందించినది. ఇవి కార్పొరేట్ ఆసుపత్రులు మరియు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS), న్యూఢిల్లీ నిర్దేశించిన వైద్య మౌలిక సదుపాయాల ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి. ఈ ఆసుపత్రుల నిర్మాణం రానున్న కొద్ది నెలల్లో ప్రారంభం కానుంది.

8.3.3.3 వరంగల్ నగరం – తెలంగాణ యొక్క ఆరోగ్య నగరం

2021 సం.లో వరంగల్ ను ఆరోగ్య నగరంగా మరియు ఆరోగ్య పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వరంగల్ లో అధునాతన ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం శంకుస్థాపన చేసి రూ.1100 కోట్లు మంజూరు చేసింది. 15 ఎకరాల విస్తీర్ణంలో 24 అంతస్తుల ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ సేవల కోసం 800 పడకలతో సహా 2,000 పడకలు ఉండే విధంగా నిర్మించనున్నారు. ఈ ఆసుపత్రి 36 రకాల సూపర్ స్పెషాలిటీ విభాగాలు, దాదాపు 500 మంది వైద్యులు, 1,000 మందికి పైగా నర్సులు, పారామెడిక్స్ మరియు ఇతర సిబ్బంది ఉంటారు. ఈ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య విభాగాలు, అవయవ మార్పిడి, కీమోథెరపీ మరియు రేడియేషన్ థెరపీ సౌకర్యాలు మరియు హెలికాప్టర్ల సేవల ద్వారా రోగులను వేగంగా ఆసుపత్రికి చేర్చడం పాటు మెడికల్ మరియు డెంటల్ కాలేజీతో అనుసంధానించబడి ఉంటుంది.

8.3.3.4 నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (NIMS)

నిజాం వైద్య విజ్ఞాన సంస్థ ఉన్నత నాణ్యతతో కూడిన వైద్యసేవలు, వైద్య విద్య మరియు పరిశోధనా సౌకర్యాలను అందించడానికి మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు పారామెడికల్ కోర్సులను అందించడానికి స్థాపించబడింది. సూపర్ స్పెషాలిటీలు మరియు బ్రాడ్ స్పెషాలిటీలతో సహా 34 విభాగాలు ఉన్నాయి. పడకల సామర్థ్యాన్ని 1,500 నుండి 4,000కి పెంచాలని మరియు అదనపు సౌకర్యాలు, ప్రత్యేకతలు మరియు విభాగాలతో మౌలిక సదుపాయాలను విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది.

8.3.3.5 మెహదీ నవాజ్ జంగ్ (MNJ) క్యాన్సర్ వైద్య సంస్థ

MNJ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ తెలంగాణలోని ఏకైక క్యాన్సర్ రిఫరల్ హాస్పిటల్. రాష్ట్రంలోని పేద రోగులకు ఉచిత సమగ్ర క్యాన్సర్ చికిత్సను అందిస్తోంది. ఇది 450 పడకల పెద్ద క్యాన్సర్ ఆసుపత్రి మరియు బోధనా ఆసుపత్రి. ఇక్కడ సంవత్సరానికి 10,000 మంది కొత్త రోగులకు ప్రతి సంవత్సరం చికిత్స అందిస్తూ సుమారు 2,500 మేజర్ & మైనర్ సర్జరీలు జరుగుతాయి. ప్రతిరోజు 400 మంది రోగులు రేడియోథెరపీని మరియు 350 మంది కీమోథెరపీని పొందుతున్నారు. ఈ ఆసుపత్రిలో ఏటా 1.5 లక్షలకు పైగా క్యాన్సర్ సంబంధిత రోగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. ఇంకా, ఎల్లప్పుడు ఈ ఇన్‌స్టిట్యూట్‌లో 500 నుండి 550 మంది క్యాన్సర్ రోగులు చికిత్స పొందుతుంటారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక మరియు ఒరిస్సా వంటి పొరుగు రాష్ట్రాల రోగులకు క్యాన్సర్ చికిత్సను అందించే ప్రధాన వైద్య పర్యాటక కేంద్రంగా కూడా ఈ సంస్థ పనిచేస్తుంది.

8.3.3.6 తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP)

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP) 2014-15 సం.లో ఏర్పాటు చేయబడింది. ద్వితీయ శ్రేణి ఆసుపత్రులను (ఎంపిక చేసిన జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, మాతా శిశు ఆరోగ్య ఆసుపత్రులు, అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరియు సివిల్ డిస్పెన్సరీలు) నిర్వహించడానికి ఏర్పాటు చేయబడింది. ప్రస్తుతం రాష్ట్రంలో 9,320 పడకల సామర్థ్యంతో 122 వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు ఉన్నాయి. ఈ ఆసుపత్రులు ఎక్కువగా మాతా శిశు వైద్యం, సాధారణ వైద్యం, శస్త్రచికిత్సలు, నేత్ర వైద్యం, చిన్న పిల్లల వైద్యం, ఆర్థోపెడిక్స్, చర్మ సంబంధిత వైద్యం, ENT మొదలైన సేవలను అందిస్తాయి. జిల్లా వైద్యశాలలకు మరియు బోధనాసుపత్రులకు మధ్యవర్తిగా ఉంటూ రాష్ట్రంలోని రోగుల చికిత్సలో ఎక్కువ భాగం తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులచే అందించబడుతుంది.

రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, TVVP ఆధ్వర్యంలో జిల్లా/ఏరియా ఆసుపత్రులలో 17 ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (ICU) మరియు 36 డయాలసిస్ కేంద్రాలు, 34 బ్లడ్ బ్యాంకులు మరియు 17 బ్లడ్ స్టోరేజ్ సెంటర్లు ప్రస్తుతం పనిచేస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం TVVP ఆసుపత్రులలో 5,909 పోస్టులను నియామకం చేయడం వలన మొత్తం క్యాడర్ ప్రస్తుతం 11,609 కి చేరుకుంది. 2014-15 సం. మరియు 2020-21 సం. మధ్య TVVP ఆసుపత్రులలో పడకల సంఖ్య 3,898 కు పెరిగింది.

COVID-19 మహమ్మారి సమయంలో, TVVP తన నియంత్రణలో ఉన్న ఆసుపత్రులకు 750 పల్స్ ఆక్సిమీటర్లు, 97 వెంటిలేటర్లు, 299 ఆక్సిజన్ సిలిండర్లు, 78 బైలెవల్ పాజిటివ్ ఎయిర్ ప్రెజర్ యూనిట్లను అందించింది. గత 2 సంవత్సరాలలో TVVP పరిధిలోని ఆసుపత్రుల పనితీరు (టేబుల్ 8.1) లో ఇవ్వబడింది. 2019-20 సం.లో TVVP ఆసుపత్రులు వాటికి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాయి. 2020-21 సం.లో కూడా ఈ ఆసుపత్రులు తమ లక్ష్యాలను సాధించే దిశగా మంచిగా పని చేస్తున్నాయి.

8.3.3.7 డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ కింద వైద్య సంస్థలు

ప్రస్తుతం డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ క్రింద 9 బోధనాసుపత్రులు మరియు 12 ప్రత్యేక ఆసుపత్రులు (స్పెషాలిటీ హాస్పిటల్స్) పనిచేస్తున్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని 9 బోధనాసుపత్రుల్లో 11,215 పడకలు ఉన్నాయి. వీటితోపాటు మరో 4,538 పడకలను పెంచాలని ప్రతిపాదించారు.

8.3.3.8 టెలిమెడిసిన్

రాష్ట్ర జనాభాలో 52.16% మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వీరిలో చాలామంది అత్యవసర మరియు వైద్య నిపుణుల సేవలు అందుబాటులో లేని మారుమూల ప్రాంతాల్లో ఉంటున్నారు. రాష్ట్రంలో అత్యాధునిక వసతులున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులున్నప్పటికీ మారుమూల ప్రాంతాల్లో నివసించే పౌరులకు సేవలు అందించలేకపోతున్నందున సాంకేతికత పరిజ్ఞానంను ద్వారా వైద్య సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నది. ప్రభుత్వం, టాటా ట్రస్ట్ సహకారంతో, 2019 సం.లో డిజిటల్ హెల్త్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రామ్ ను ప్రారంభించినది. దీని లక్ష్యాలు...

- డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వ వైద్య కళాశాలలు & ఇతర కేంద్రాలలోని ప్రత్యేక వైద్య నిపుణులను అనుసంధానం చేయడం.
- రోగనిర్ధారణ సామర్థ్యాలను పెంచడం మరియు అవసరమైన మందులు మరియు వినియోగ వస్తువుల సరఫరాను బలోపేతం చేయడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద రోగుల రద్దీని తగ్గించడం.

ఈ ప్రోగ్రామ్ కింద సకాలంలో వైద్య సలహాలను అందించడానికి 17 స్పెషాలిటీలలో 530 పైగా స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి అయా విభాగాల్లో సేవలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని 29 జిల్లాల్లో 55 స్పెషాలిటీ హబ్‌ల వైద్య సేవలను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం కింద 2020-2021 సం.లో 45,000 పైగా టెలికన్సల్టేషన్‌లు నిర్వహించబడ్డాయి.

8.3.4 వైద్య విద్య యొక్క స్థితి

వైద్య సేవలపై దృష్టి సారించడంతో పాటు గత కొన్నేళ్లుగా ప్రభుత్వం వైద్య విద్యకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. కొత్త వైద్య కళాశాలలను ప్రారంభించడంతో పాటు ఇప్పటికే ఉన్న MBBS మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లను పెంచడం మరియు అవసరమైన చోట సిబ్బంది మరియు మౌలిక సదుపాయాలలో అంతరాలను పూడ్చడంపై దృష్టి సారించింది.

రాష్ట్ర ఏర్పాటు సమయంలో, తెలంగాణలో 850 MBBS సీట్లతో ఐదు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. తదనంతరం, నాలుగు కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభించడంతో మొత్తం MBBS సీట్ల సంఖ్య 1450కి చేరుకుంది. అదనంగా 9 మెడికల్ కాలేజీలలో 6 కళాశాలల్లో సీట్ల సంఖ్యను పెంచడంతో మొత్తం MBBS సీట్లు 1,450 నుండి 1,650 కి పెరిగినాయి. ఈ సంవత్సరం ప్రభుత్వ

పట్టిక 8.1

TVVP ఆసుపత్రుల పనితీరు

అభివృద్ధి సూచిక	2019 - 20 లక్ష్యం	2019 - 20 సాధించినవి	2019 - 20 %	2020 - 21 (as of November 2020) లక్ష్యం	2020 - 21 (as of November 2020) సాధించినవి	2020 - 21 (as of November 2020) %
ఔట్ పేషెంట్స్	1,28,03,350	1,53,91,299	120	1,30,40,950	77,46,963	59
ఇన్ పేషెంట్స్	11,22,120	13,35,694	119	11,46,600	8,18,985	71
ముఖ్యమైన శస్త్రచికిత్సలు	60,300	98,990	164	62,280	78,101	125
కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు	58,900	42,699	72	60,520	35,964	59
ప్రసవాలు	94,320	1,46,856	156	97,920	1,39,346	142
ఎక్స్-రేలు	2,55,240	3,77,780	148	2,59,200	2,17,131	84
యూఎస్‌జి	97,410	2,52,911	260	1,00,290	1,72,136	172
ఈసిజి	74,440	1,62,569	218	75,810	1,04,033	137
ప్రయోగశాల పరీక్షలు	43,20,720	94,74,028	219	44,34,120	52,00,299	117

Source: Department of Health, Medical and Family Welfare, Government of Telangana

వైద్య కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల సంఖ్యను 838 నుండి 866 కు పెంచారు మరియు రాష్ట్రంలోని ప్రత్యేక వైద్య విద్య (సూపర్ స్పెషాలిటీ) సీట్ల మొత్తం 92 కి చేరుకుంది.

8.3.4.1 నూతన వైద్య కళాశాలలు

2021 సం.లో సంగారెడ్డి, మహబూబాబాద్, మంచిర్యాల, వనపర్తి, కొత్తగూడెం, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మరియు రామగుండం లలో 1200 MBBS సీట్ల సామర్థ్యంతో 8 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వం మంజూరు చేసింది.

8.3.4.2 దంత కళాశాలలు

వైద్య కళాశాలలతో పాటు, ప్రభుత్వం హైదరాబాద్‌లో సం.నికి 100 మంది గ్రాడ్యుయేట్లు మరియు 27 పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల సామర్థ్యం తో ప్రభుత్వ దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రిని నిర్వహిస్తుంది.

8.3.4.3 నర్సింగ్ కళాశాలలు మరియు పాఠశాలలు

రాష్ట్రంలో నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు, ప్రభుత్వం 380 గ్రాడ్యుయేట్ మరియు 30 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల సామర్థ్యంతో 6 నర్సింగ్ కళాశాలలను నిర్వహిస్తున్నది. అదనంగా, 287 జనరల్ నర్సింగ్ మరియు మిడ్‌వైఫరీ (GNM) విద్యార్థుల సామర్థ్యంతో 6 నర్సింగ్ పాఠశాలలు తెలంగాణాలో పనిచేస్తున్నాయి.

వైద్య సేవలను మరింత నాణ్యతతో అందించడానికి 730 సీట్ల సామర్థ్యంతో 14 కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు అనుమతి ఇచ్చింది. వీటిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవలనే ఒక కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ప్రారంభించింది. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా బోధనాసుపత్రులలో 1,108 స్టాఫ్ నర్సులను కూడా ప్రభుత్వం నియమించింది.

8.4 సంక్రమిత – అసంక్రమిత వ్యాధులు

8.4.1 వ్యాధుల స్థితిగతులు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ మరియు గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజెస్ స్టడీ (GBDS) సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో ప్రపంచవ్యాప్తంగా సంక్రమిత (కమ్యూనికేబుల్) వ్యాధుల నుండి అసంక్రమిత (నాన్-కమ్యూనికేబుల్) వ్యాధుల వైపు పరివర్తన జరుగుతున్నట్లు తేల్చినది.

తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సమాచారం ప్రకారం, మరణాల పరంగా, మొత్తం వ్యాధులలో 27.6% సంక్రమిత వ్యాధులైన మాతృ, నవజాత మరియు పోషకాహార వ్యాధుల కారణంగా సంభవిస్తున్నాయి. అసంక్రమిత వ్యాధులు (NCDలు) మరియు గాయాల వల్ల మరణాలు వరుసగా 59.2% మరియు 13.2% సంభవిస్తున్నాయి. అసంక్రమిత వ్యాధులలో హృదయ

Box 8.1

పబ్లిక్ హెల్త్ కేడర్: ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను పటిష్టం చేయడానికి తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారం.

1959 సం.లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్త్ సర్వే అండ్ ప్లానింగ్ కమిటీ (ముదలియార్ కమిటీ) 'ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం పనిచేసే సిబ్బందికి సమగ్రమైన మరియు విశాల దృక్పథం మరియు రాష్ట్ర స్థాయిలో పరిపాలనానుభవం తో పాటు అంకితభావం ఉండాలి' అని పేర్కొంటూ ప్రత్యేక ఆరోగ్య సేవా కేడర్‌ను సిఫార్సు చేసింది. కొన్ని ఇతర రాష్ట్రాలలో, తమిళనాడు రాష్ట్రం నందు ప్రజారోగ్యం మరియు నివారణ వైద్యం (పబ్లిక్ హెల్త్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్) విభాగం కింద అంకితభావంతో పనిచేసే ప్రత్యేక పబ్లిక్ హెల్త్ కేడర్‌ను కలిగి ఉంది. ప్రజారోగ్యంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఉన్న అధికారులు ఈ విభాగాన్ని నిర్వహిస్తారు.

Continued on next page...

1980 సం. నుండి, ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా క్లిష్టమైన ఆరోగ్య మౌలిక సదుపాయాల విస్తరణతో పాటుగా బహుళార్ధసాధక వైద్య సిబ్బంది పథకాన్ని అమలు చేసింది. ఇది ప్రజారోగ్యాన్ని పటిష్టం చేయడం ద్వారా ఆరోగ్య వ్యవస్థను సమర్థవంతంగా మార్చింది.

పబ్లిక్ హెల్త్ కేడర్ అనేది ప్రజారోగ్యంలో అర్హత కలిగిన సిబ్బందిని కలిగి వారి ఉద్యోగ బాధ్యతల్లో ఆరోగ్యానికి సంబంధించిన సామాజిక మరియు పర్యావరణ సమస్యలను నివారించడానికి ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టడం, అలాగే ఆరోగ్య సంరక్షణ సేవలు ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సేవలు సక్రమంగా అందించడంలో నిర్వహణ బాధ్యతలు ఉంటాయి.

తమిళనాడులో ప్రజారోగ్య బృంద (పబ్లిక్ హెల్త్ కేడర్) నిర్మాణం

వైద్య రంగంలో సేవలందిస్తున్న సిబ్బందితో కాకుండా పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ కింద ప్రత్యేకమైన నిధులతో తమిళనాడు పబ్లిక్ హెల్త్ యాక్ట్, 1939 శాసనం ద్వారా స్వతంత్రంగా ఉండే సిబ్బందితో పబ్లిక్ హెల్త్ కేడర్ అనేది ఏర్పాటు చేయబడింది.

ప్రాథమిక ఆరోగ్య సేవలు మరియు దానికి సంబంధించిన పరిపాలనా అంశాల నిర్వహణ 162 మంది సభ్యులతో కూడిన పబ్లిక్ హెల్త్ కేడర్ యొక్క బాధ్యత. క్షేత్ర స్థాయి సిబ్బందిగా, మునిసిపాలిటీ స్థాయిలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్లు (MHOలు) మరియు PHC స్థాయిలో మెడికల్ ఆఫీసర్ (MO-PHC) ఉంటారు. వీరు నిఘా మరియు సమాచార ప్రచారము వంటి వివిధ ప్రజారోగ్య సంబంధిత కార్యకలాపాలకు బాధ్యత వహిస్తారు. ఈ బృందం డిప్యూటీ డైరెక్టర్ స్థాయి అధికారి క్రింద పనిచేస్తారు.

ప్రజారోగ్య బృంద (PH) కేడర్ యొక్క ప్రయోజనాలు

1. అంకితభావం, అనుభవజ్ఞులైన ప్రజారోగ్య వృత్తి నిపుణులను సృష్టిస్తుంది
2. ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ ఆరోగ్య పరిరక్షణ సేవలను నిరంతరం అందించే వ్యవస్థ ఉంటుంది.
3. వివిధ ఆరోగ్య విధానాల రూపకల్పన, అమలు మొదలగు విషయాల్లో కావలసిన సమాచార మరియు పరిశోధనలకు సహకారం అందిస్తుంది.
4. సౌకర్యాల కల్పనకు కావలసిన నిధుల కేటాయింపు మరియు వనరుల సమర్థ వినియోగం చేపడుతుంది.
5. వివిధ రంగాల మధ్య సమన్వయం మరియు స్థానిక సంస్థలకు సహకారాన్ని పటిష్టపరుస్తుంది.

నెలవారీ తలసరి ఆరోగ్య వ్యయం (MPCE) (ఆరోగ్యంపై నెలవారీ తలసరి ఖర్చులు) తమిళనాడులో 9.1%గా ఉంది. ఇది దేశంలో నాగాలాండ్ మరియు గోవా తర్వాత మూడవ స్థానంలో ఉంది. తమిళనాడులో ప్రభుత్వ ఆరోగ్య వ్యయ శాతం GSDPలో 0.8%. ఇది జాతీయ స్థాయిలో GDPలో 1.3% వ్యయం కంటే తక్కువ. ఈ రకంగా తక్కువ వ్యయంతో కూడిన రాష్ట్ర ఆరోగ్య వ్యయంతో పాటు ఈ రంగంలో మెరుగైన పనితీరును కనపరచడం ప్రజారోగ్య బృందం వల్లనే సాధ్యపడింది. ఇటువంటి ఏర్పాటు పౌరులకు మరియు రాష్ట్రానికి అత్యంత తక్కువ వ్యయంతో పరిష్కారంగా చెప్పవచ్చు.

References:

1. Muraleedharan, Vr & Dash, Umakant & Gilson, Lucy. (2011). T.N. 1980s-2005: A success story in India

2. NITI Aayog (Health and Nutrition Division). (2018). Consultation on Developing a Public Health Cadre in India ., (pp. 10-12). New Delhi.

3. Gupta, M. D., Desikachari, B. R., Somanathan, T. V., & Padmanaban, P. (2009). How to Improve Public Health Systems - Lesson from Tamil Nadu. The World Bank, Development Research Group.

4. National Health Accounts 2017-18, Ministry of Health and Family Welfare, Government of India.

5. Adapted from “How to Improve Public Health Systems, Lessons from Tamil Nadu”, Monica Das Gupta et al 2009

6. Report of the Health Survey and Planning Committee (August 1969- October 1961), Ministry of Health

సంబంధ వ్యాధులు, నవజాత శిశువు రుగ్మతలు, అతిసారం మరియు శ్వాస సంబంధ వ్యాధులు ఎక్కువ మంది మరణాలకు కారణమవుతున్నాయి. సంక్రమిత వ్యాధులలో AIDS, క్షయ (TB), దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు (మలేరియా, డెంగ్యూ మరియు చికున్‌గున్యా) మరియు ఇటీవలి COVID-19 అత్యంత క్లిష్టమైనవి. రాష్ట్రంలో వ్యాధుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

8.4.2 వ్యాధుల భారాన్ని తగ్గించడానికి కీలక కార్యక్రమాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధుల భారాన్ని తగ్గించడానికి ఈ క్రింది కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య పథకాలు రెండింటినీ అమలు చేస్తోంది.

8.4.2.1 క్యాన్సర్, మధుమేహం, హృదయ సంబంధిత వ్యాధులు మరియు స్ట్రోక్ (NPCDCS) నివారణ మరియు నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం

NPCDCS కార్యక్రమం రక్తపోటు, మధుమేహం, నోటి, గర్భాశయ మరియు రొమ్ము క్యాన్సర్‌ల ముందస్తు వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స కోసం పనిచేస్తుంది. NFHS-5 సర్వే (2019-20) ప్రకారం రాష్ట్రంలో మధుమేహం మరియు రక్తపోటు వ్యాధులు పెరుగుతున్నాయి. వ్యాధులను ముందస్తుగా నిర్ధారణ చేయడానికి, తెలంగాణ ప్రభుత్వం 7 జిల్లా-స్థాయి NCD క్లినిక్‌లు మరియు 47 CHC NCD క్లినిక్‌ల ద్వారా వయోజనుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తోంది.

దీని ఫలితంగా, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే-2021 సందర్భంగా నిర్వహించిన 'హెల్తీ అండ్ ఫిట్ నేషన్' ప్రచారంలో సబ్ సెంటర్ స్థాయిలో అధిక రక్తపోటు, షుగర్, గుండెపోటు, పక్షవాతం మరియు క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో నిలిచింది.

8.4.2.2 HIV/AIDS మరియు తెలంగాణ రాష్ట్ర AIDS కంట్రోల్ సొసైటీ (TSACS)

రాష్ట్రంలో AIDS తో బాధపడుతున్న 1.58 లక్షల మందికి చికిత్సను అందించడానికి మరియు వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి, తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (TSACS) ద్వారా 1,194 సమగ్ర కౌన్సెలింగ్ మరియు పరీక్షా కేంద్రాలను, 99 చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇవి యాంటీరెట్రోవైరల్ థెరపీ (ART), ఇతర సంబంధిత చికిత్సలు మరియు కౌన్సెలింగ్ సేవలను అందిస్తాయి.

ఇంకా, 50 సురక్షా క్లినిక్‌లు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు(STI) / పునరుత్పత్తి మార్గము అంటువ్యాధులు (RTI) నివారణ ప్రయత్నాలకు తోడ్పాటు, సమాచారాన్ని అందించడానికి మరియు అవగాహన కల్పించడానికి స్థాపించబడ్డాయి. రాష్ట్రంలో 194 బ్లడ్ బ్యాంకులు రక్తం అవసరమైన హెచ్ఐవి రోగులకు సహాయ సేవలను అందిస్తాయి.

8.4.2.3 హెల్త్ ప్రొఫైల్ పథకం

ప్రస్తుతం రాష్ట్రంలోని ములుగు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలులో ఉన్న 'హెల్త్ ప్రొఫైల్ స్కీమ్' రెండు లక్ష్యాలను కలిగి ఉంది - (i) ప్రజలందరి ఆరోగ్య స్థితిగతులకు సంబంధించిన డిజిటలైజ్డ్ సమాచారాన్ని రూపొందించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర పరిస్థితులు మరియు ఇతర అనారోగ్యాల విషయంలో సరైన చికిత్సను సులభంగా అందించడం (ii) రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉండే ప్రత్యేక వ్యాధుల వివరాలను నమోదు చేసి అవసరమైన నివారణ చర్యలు తీసుకోవడం మరియు ఆ ప్రాంతానికి చెందిన నిర్దిష్ట ఆరోగ్య సమస్యలకు స్థానిక పరిష్కారాలను అమలు చేయడం.

ఇందులో ప్రతి ఇంటి నుండి సమాచారాన్ని సేకరించి ప్రతి వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని తెలియచేసే ఆరోగ్య కార్డు ఇవ్వబడుతుంది.

8.4.2.4 బస్తీ దవాఖానాలు

'బస్తీ దవాఖానాలు' పట్టణ పేదలకు ఆరోగ్య సంరక్షణ సేవలను అందుబాటులోకి తేవడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమం. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ పేదలు నివసించే ప్రాంతాల్లో ఇప్పటివరకు 256 బస్తీ దవాఖానాలు స్థాపించబడ్డాయి. ఒక బస్తీ దవాఖానా 5,000 నుండి 10,000 మందికి సేవలందిస్తోంది. ఈ కేంద్రాలు ఔట్ పేషెంట్ కన్సల్టేషన్, మందులు, ప్రాథమిక ల్యాబ్ డయాగ్నసిస్, ప్రసవపూర్వ/ప్రసవానంతర సంరక్షణ మరియు అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు వంటి 53 రకాల ఉచిత ఆరోగ్య సేవలను అందిస్తాయి. బస్తీ దవాఖానాలలో టెలిమెడిసిన్ ద్వారా నిపుణులైన వైద్యుల సేవలు కూడా అందించబడతాయి. బస్తీ దవాఖానాలు, రోగుల ప్రయాణ మరియు నిరీక్షణ సమయాన్ని

తగ్గిస్తాయి మరియు ఇతర NHM ప్రోగ్రామ్‌లతో సమన్వయంతో సేవలందించడం ద్వారా రోగులకు ఖర్చును తగ్గిస్తాయి.
2018 సం. లో ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో 256 బస్తీ దవాఖానాల ద్వారా రూ.80.82 కోట్లు విలువైన ఆరోగ్యసేవలను 69.18 లక్షల మంది వినియోగించుకున్నారు. బస్తీ దవాఖానాల సేవలను రాష్ట్రంలోని ఇతర పట్టణ ప్రాంతాలకు అందించడానికి జూన్ 2022 నాటికి 141 పట్టణాలలో 288 కొత్త బస్తీ దవాఖానలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

8.4.2.5 పల్లె దవాఖానాలు


పట్టణ పేదలకు అందుతున్న నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కూడా అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య ఉప కేంద్రాలను "పల్లె దవాఖానాలు"గా మార్చే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. పల్లె దవాఖానాలలో స్థానిక ప్రజలకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలతో పాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ల్యాబ్స్, ఔషదాల పంపిణీ మరియు టెలిమెడిసిన్ ద్వారా నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇప్పటి వరకు 573 ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానలుగా అభివృద్ధి చేశారు.

8.4.2.6 తెలంగాణ వ్యాధి నిర్ధారణ పథకం

వైద్య సేవల కోసం రోగనిర్ధారణ పరీక్షలకయ్యే ఖర్చులు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, చాలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చవకైన రోగనిర్ధారణ పరీక్షల సౌకర్యాలు లేవు. ఈ అంతరాన్ని తగ్గించడానికి, తెలంగాణ ప్రభుత్వం 2018లో 'తెలంగాణ వ్యాధి నిర్ధారణ పథకం' ను ప్రారంభించినది. ఇది అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాలను కలిగి తక్కువ ధరలో ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షల సేవలు అందించే ఒక కేంద్రం. పట్టణ ఆరోగ్య కేంద్రాలు (యుపిహెచ్‌సిలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సిహెచ్‌సిలు), ఏరియా హాస్పిటల్స్ (ఎహెచ్‌లు) మొదలైనవి దీని క్రింది స్థాయిలో భాగమవుతాయి. ఈ నమూనా హైదరాబాద్ జిల్లాలో అభివృద్ధి చేయబడి తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించబడింది. ప్రస్తుతం రాష్ట్రంలో 20 జిల్లా స్థాయి డయాగ్నస్టిక్ కేంద్రాలు మరియు 300 ఉప కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా స్థాయి కేంద్రాలు అత్యాధునిక యంత్రాలైన ఆటో-ఎనలైజర్‌లు, డిజిటల్ ఎక్స్ రేలు, అల్ట్రాసౌండ్ స్కాన్ మిషన్లు, మామ్మోగ్రామ్‌లు మొదలైన వాటితో సహా హై-ఎండ్ డయాగ్నస్టిక్ పరికరాలతో 60కి పైగా రకాల పరీక్షలను నిర్వహిస్తాయి. 8 మినీ- కేంద్రాల ద్వారా ఇమేజింగ్ సేవలు అందించబడతాయి. ముమ్ముందు 13 కొత్త జిల్లా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు మరియు రాబోయే నెలల్లో, ఇమేజింగ్ సేవలను 19 జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది. ఇంకా, భవిష్యత్తులో, అన్ని జిల్లాల్లో ఈ డయాగ్నస్టిక్ కేంద్రాలతో పాటు కోవిడ్ నిర్ధారణ కోసం RT-PCR ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.

పటం 8.2

2018 సం. నుండి తెలంగాణ డయాగ్నోస్టిక్స్ పథకం లబ్ధిదారులు మరియు మొత్తం పరీక్షలు



Source: Department of Health, Medical and Family Welfare, Government of Telangana

పటం 8.2, ప్రకారం 2018 సం. నుండి పథకం యొక్క వార్షిక లబ్ధిదారుల వివరాలను అందిస్తుంది. 2018 మరియు నవంబర్, 2021 సం.ల మధ్య ఈ పథకం కింద పరీక్షించబడిన రోగుల సంఖ్య 206.28% పెరిగింది మరియు ఆ కాలంలో నిర్వహించిన పరీక్షల సంఖ్య 271.46% పెరిగింది.

8.4.2.7 తెలంగాణ డయాలసిస్ పథకం

దేశంలో పౌరులకు నాణ్యమైన డయాలసిస్ సేవలను ఉచితంగా అందిస్తున్న కొన్ని రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డయాలసిస్ సేవలను అందించే లక్ష్యంతో 42 డయాలసిస్ కేంద్రాలు జిల్లా మరియు ఉప-జిల్లా ఆసుపత్రులలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంలో స్థాపించబడ్డాయి. ఈ కేంద్రాలలో సుమారు 6 లక్షల డయాలసిస్ సెషన్‌లు నిర్వహించబడుతున్నాయి. దీని వలన సంవత్సరానికి సగటున 8,500 మంది రోగులు ప్రయోజనం పొందుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 68,968 మంది లబ్ధిదారులకు డయాలసిస్ చేయడం కోసం ప్రభుత్వం రూ.555.83 కోట్లు ఖర్చు చేసింది.


8.4.2.8 ఆరోగ్యశ్రీ పథకం (ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ - ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (AB PM-JAY) - ఆరోగ్యశ్రీ)

ఆరోగ్యశ్రీ పథకం (AS) అనేది తెలంగాణాలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా అమలు చేయబడుతున్న ఒక ప్రత్యేకమైన రాష్ట్ర ప్రభుత్వ-ప్రాయోజిత ఆరోగ్య బీమా పథకం. రాష్ట్రంలోని 87.5 లక్షల దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (BPL) కుటుంబాలకు అధిక మొత్తంలో ఆరోగ్యం మీద చేసే ఖర్చును తగ్గించి నగదు రహిత నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ఈ పథకం యొక్క లక్ష్యం. ఈ పథకం క్రింద లబ్ధిదారులకు, ఒక కుటుంబానికి ఒక సంవత్సరానికి 5 లక్షల విలువైన ఆరోగ్య సేవలు మరియు అత్యాధునిక వైద్యసేవలు అవసరమయ్యే వ్యాధులకు రూ. 10 లక్షల వరకు లబ్ధి చేకూర్చబడుతుంది. మే 2021లో, తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని భారత ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ - ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన (AB PM-JAY) తో అనుసంధానం చేసింది. ప్రస్తుత ఆరోగ్యశ్రీ లబ్ధిదారులందరూ ఈ పథకం పరిధిలోకి వస్తారు. అదనంగా, PMJAY కింద పొందగలిగే 646 రకాల వైద్య సేవలు రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందించబడతాయి.

2014-15 మరియు 2019-20 సం.ల మధ్య, ఈ పథకం కింద లబ్ధిదారుల సంఖ్య 42.3% పెరిగింది మరియు చేసిన వ్యయం 48.6% పెరిగింది (చిత్రం 8.3 చూడండి). COVID-19 మహమ్మారి సమయంలో లబ్ధిదారుల సంఖ్య మరియు పథకంపై ఖర్చు తగ్గింది.

పటం 8.3

ఆరోగ్యశ్రీ పథకం (2014-15 నుండి 2021-22 వరకు) ఖర్చులు మరియు లబ్ధిదారులు



Source: Department of Health, Medical and Family Welfare, Government of Telangana

8.4.2.9 AYUSH (ఆయుర్వేదం, యోగా & నేచురోపతి, యునాని, సిద్ధ మరియు హోమియోపతి)

రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ ప్రభుత్వం, జాతీయ ఆయుష్ మిషన్ (నామ్) తో కలిసి ఆయుష్ వైద్య విధానాలను ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం, ఆయుష్ విభాగం కింద 860 డిస్పెన్సరీలు, ఆసుపత్రులు మరియు సంస్థలు పనిచేస్తున్నాయి. ఆయుర్వేదం, యునాని మరియు హోమియోపతి యొక్క 3 వ్యవస్థలలో ఫార్మసీలను కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఆయుష్ డిస్పెన్సరీలు/ ఆసుపత్రుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. ప్రస్తుతం హైదరాబాద్, వరంగల్ జిల్లాల్లో ఆయుష్ వెల్‌నెస్ సెంటర్లు పనిచేస్తుండగా, ఇతర జిల్లా ఆసుపత్రుల్లో ఆయుష్ విభాగాలను పటిష్టం చేస్తున్నారు. ఆయుష్ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందించడానికి, ప్రభుత్వం 421 ఆయుష్ డిస్పెన్సరీలను హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లుగా అభివృద్ధి చేయడానికి మరియు అనంతగిరి హిల్స్ వికారాబాద్, సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రులను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలను చేపట్టింది.

8.4.2.10 ఉద్యోగుల మరియు జర్నలిస్ట్ ఆరోగ్య పథకం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ నగదు రహిత చికిత్స అందించడానికి, ఉద్యోగులు మరియు జర్నలిస్ట్ ఆరోగ్య పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది. ఈ పథకం కింద నమోదు చేసుకున్న 12,04,654 మంది లబ్ధిదారులకు వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ఔట్ పేషెంట్ చికిత్సలు అందించబడ్డాయి మరియు 344 గుర్తించబడిన ఆసుపత్రుల ద్వారా ఇన్‌పేషెంట్ చికిత్సలు అందించబడుతున్నాయి. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, రూ.1,245.3 కోట్ల వ్యయంతో సుమారు 3 లక్షల మంది వ్యక్తులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు.

8.4.2.11 అత్యవసర ఆరోగ్య రవాణా సేవలు (అత్యవసర 108), MCH (102), ఫిక్స్‌డ్ డే హెల్త్ సర్వీసెస్ (104) మరియు ఉచిత హెర్స్ (మృతదేహ రవాణా) సేవలు

వివిధ వర్గాల లబ్ధిదారులకు ఆరోగ్య సంబంధిత అవసరాల కోసం తెలంగాణ ప్రభుత్వం ఈ క్రింది ఉచిత రవాణా సేవలను అందిస్తుంది.

- **108 సేవలు:** అత్యవసర సమయాల్లో రోగులకు సహాయం చేయడానికి 394 అంబులెన్స్‌ల ద్వారా సంవత్సరంలో 365 రోజులు 24 గంటల పాటు ఉచిత రవాణ సేవలు అందించబడుతుంది.

- **102 సేవలు:** 300 అమ్మ ఒడి వాహనాల ద్వారా ANC తనిఖీలు మరియు ప్రసవాల కోసం గర్భిణీ స్త్రీలకు ఉచిత రవాణా అందించబడుతుంది. ఈ సేవ ప్రతి నెల సగటున 98,648 మంది మహిళలకు అందిస్తుంది.

- **104 సేవలు:** 104 వాహనముల ద్వారా PHC లేదా CHC నుండి 3 కి.మీల పైబడి దూరంలో ఉన్న గ్రామీణ నివాసాల వద్ద నెలకు ఒకసారి ఒక నిర్ణీత రోజు గర్భిణీ స్త్రీల వైద్య పర్యవేక్షణ, శిశువులు మరియు పిల్లలకు చికిత్స అందించడానికి మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సేవలు అందించబడుతాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 198 మొబైల్ వాహనుల ద్వారా సేవలు అందించబడుతున్నాయి. వీటిలో ప్రాథమిక రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహించడానికి వైద్య మరియు ల్యాబ్ సౌకర్యాలు, టీకాలు మరియు రక్త నమూనాలను నిల్వ చేయడానికి కోల్డ్ చైన్ యూనిట్ పరికరాలు మొదలైనవి ఏర్పాటు చేయబడి ఉంటాయి.

- **ఉచిత హెర్స్ (మృతదేహ రవాణా) సేవలు:** ఈ సేవ కింద పనిచేసే 41 వాహనాలు చనిపోయిన వారిని ఆసుపత్రుల నుండి వారి కుటుంబం ఎంపిక చేసుకున్న ప్రదేశానికి రవాణా చేస్తాయి.

8.4.2.12 జాతీయ పాలియేటివ్ కేర్ కార్యక్రమం

క్యాన్సర్, అవయవ వైఫల్యం, పక్షవాతం, కార్డియో-వాస్కులర్ మొదలైన వ్యాధులతో చివరి దశలో బాధపడుతున్న రోగులకు సరైన జీవిత చరమాంక సంరక్షణ అవసరం. దీనిని దృష్టిలో ఉంచుకుని, నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ పాలియేటివ్ కేర్ (NPPC) కింద రాష్ట్రం సమగ్ర పాలియేటివ్ హెల్త్ కేర్ ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ఈ ప్రోగ్రామ్ త్రిముక వ్యూహాన్ని కలిగి ఉంది. అవి, (i) ఆసుపత్రిలో చేరిన రోగులకు సేవలు (ii) ఇంటి వద్ద అందించే సంరక్షణ సేవలు (iii) అవుట్ పేషెంట్ సేవలు.

ఆసుపత్రిలో చేరిన రోగుల కోసం 18 పాలియేటివ్ హెల్త్ కేర్ సెంటర్లు స్థాపించబడ్డాయి. ఇంటి వద్ద అందించే సంరక్షణ సేవలు కోసం 110 సబ్ సెంటర్లు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో (SC-HWCలు) పాలియేటివ్ హోమ్ కేర్ చేపట్టాలని ప్లాన్ చేయబడింది మరియు ఔట్ పేషెంట్ల కోసం 30 మొబైల్ హోమ్ కేర్ సర్వీస్ యూనిట్లు ఏర్పాటు చేశారు.

8.4.2.12.1 వృద్ధాప్య సంరక్షణ (జెరియాట్రిక్ కేర్)

పెరుగుతున్న ఆయుర్దాయంతో, రాష్ట్రంలో వృద్ధుల జనాభా పెరుగుతోంది. వారి కుటుంబాల్లో వారికి తగ్గిన ప్రాధాన్యం వల్ల నిర్లక్ష్యానికి మరియు ఒంటరితనానికి గురవుతున్నారు. అందువల్ల వృద్ధులకు చికిత్స మరియు వారి సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ద్విముఖ వ్యూహం అవలంబించింది. ప్రతి మంగళవారం సబ్ సెంటర్ మరియు పిహెచ్‌సి స్థాయిలలో వారానికోసారి ప్రత్యేక వృద్ధుల క్లినిక్‌లు నిర్వహించబడతాయి మరియు వృద్ధులకు జీవనశైలి మార్పులపై కౌన్సెలింగ్ అందించబడుతుంది.

8.4.2.13 జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (NTPC)

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (NTCP) మొత్తం 33 జిల్లాల్లో పొగాకు నియంత్రణ చట్టాలను పర్యవేక్షించడం మరియు జిల్లా స్థాయిలో ఔషధ చికిత్స సౌకర్యాలను అందించడంతోపాటు నివారణ సౌకర్యాలను ఏర్పాటు చేయడం మరియు వాటిని బలోపేతం చేయడం వంటి లక్ష్యంతో అమలు చేయబడుతోంది. దీని అమలు కోసం ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీలు (డీఎల్‌సీసీ) ఏర్పాటయ్యాయి. పోలీసు శాఖ సమన్వయంతో దాడులు చేసేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినారు. 2014 సం. నుండి ఇప్పటి వరకు, మొత్తం 90,000 జరిమాన చలాన్లు జారీ చేయబడ్డాయి.

8.4.2.14 జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం

పౌరుల భావోద్వేగ, మానసిక మరియు సామాజిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తూ, తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని అమలుచేస్తూ, జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద జిల్లా మానసిక ఆరోగ్య నిపుణుల (DMHP) బృందాల నియామకాన్ని చేపట్టింది. అదనంగా, మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ఒక ప్రత్యేకమైన యాప్ అభివృద్ధి చేయబడింది. ఇది సాధారణంగా వచ్చే మానసిక ఆరోగ్య రుగ్మతలను గుర్తిస్తుంది. ఈ యాప్ ప్రస్తుతం 9 జిల్లాల్లోని ఎంపిక చేసిన PHC లలో ప్రయోగాత్మకంగా అమలు చేయబడుతోంది. మొత్తం 1.8 కోట్ల మంది జనాభాలో 6.2 లక్షల

మంది ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నట్లు గుర్తించారు. రిస్క్ పీడిత వ్యక్తులను గుర్తించి మానసిక వైద్యులచే చికిత్స, మెడికల్ ఆఫీసర్లు (MO) ద్వారా రోగులకు చికిత్స అవసరమైతే, జిల్లా అసంక్రమిత వ్యాధుల క్లినిక్లలో మానసిక ఆరోగ్య వార్డులో ఆసుపత్రి సేవలు అందించబడతాయి.

8.5 కోవిడ్ - 19

ఇంఫ్లూయెంజా యుగం తర్వాత ఉద్భవించిన Covid-19, ప్రపంచ ఆరోగ్య రంగాన్ని తీవ్ర ప్రభావితం చేసి దీని యొక్క కొత్త వైవిధ్యాల ఆవిర్భావం కారణంగా 2021-22 సంవత్సరంలో కూడా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థలపై వినాశనం కొనసాగింది. రాష్ట్రంలో 2021-22 సంవత్సరంలో రెండు కోవిడ్-19 దశలు మే 2021లో మరియు మరొకటి జనవరి 2022లో నమోదయ్యాయి. ప్రభుత్వం పెరుగుతున్న కేసుల ధృష్ట్యా స్వల్పకాలిక చర్యలుగా పరీక్ష సౌకర్యాలు కల్పించడం మరియు జ్వర సర్వేలు నిర్వహించడం వంటివి మరియు దీర్ఘకాలిక చర్యలుగా COVID ఆసుపత్రులలో పడకల సంఖ్యను పెంచడం, ఆక్సిజన్ సరఫరా వంటి చర్యలు తీసుకోవడం జరిగినది. T-డయాగ్నోస్టిక్స్ ఇనిషియేటివ్ ద్వారా (i) రోగనిర్ధారణ సౌకర్యాలు, (ii) పెద్ద ఎత్తున టీకా డ్రైవ్లను చేపట్టడం మరియు (iii) ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాలు మరియు ప్రస్తుత వైద్య వ్యవస్థలను కొత్తగా సృష్టించడం మరియు మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకుంది.

ఇంకా, COVID-19 వ్యాప్తిని అరికట్టడానికి ముందుజాగ్రత్తలను తీసుకోవడం, మాస్క్ లను ఉపయోగించడం, తరచుగా చేతులు కడుక్కోవడం మరియు బహిరంగ ప్రదేశాల్లో భౌతిక దూరాన్ని పాటించడం వంటివి ప్రభుత్వం తప్పనిసరి చేసింది.

8.5.1 కోవిడ్ 19 - కేసులు

10 ఫిబ్రవరి 2022 నాటికి, రాష్ట్రంలో నమోదైన కోవిడ్-19 కేసుల సంఖ్య 7.81 లక్షలు. అందులో 19,850 మంది చికిత్స/ఐసోలేషన్లో ఉంచబడినారు. 7.57 లక్షల మంది కోలుకున్నారు (తెలంగాణలో రికవరీ రేటు 96.9%). దేశంలో మొత్తం కేసుల్లో తెలంగాణ రాష్ట్రంలో నమోదైన కేసులు కేవలం 1.84% (పట్టిక 8.2 చూడండి).

రాష్ట్రంలో మరణాలు 0.53%గా నమోదైంది. భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాలలో కన్న ఇది అతి తక్కువ, మరియు జాతీయ సగటు మరణాలు 1.19% లో దాదాపు సగం. మొత్తంగా, COVID-19 కారణంగా ప్రాణనష్టాన్ని తగ్గించడంలో రాష్ట్రం మంచి పనితీరును కనపరచినది.

8.5.2 కోవిడ్ - 19 పరీక్షలు

COVID-19 కేసులపై సమగ్ర నిఘా కోసం ఒక దేశం/రాష్ట్రం ప్రతి 1 మిలియన్ జనాభాకు రోజుకు 140 పరీక్షలు నిర్వహించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సిఫార్సు చేసింది. ఈ సంఖ్య ఆధారంగా, తెలంగాణలో రోజుకు 5,600 కోవిడ్-19 పరీక్షలు నిర్వహించాలని సిఫార్సు చేయబడింది.

COVID-19 మహమ్మారి వ్యాప్తి చెందినప్పటి నుండి రాష్ట్రంలో 3.27 కోట్ల పరీక్షలు నిర్వహించబడ్డాయి. తేదీ 09.02.2022 నాటికి రాష్ట్రంలో రోజువారీ పరీక్షలు 61,573 కాగా ఇది WHO ప్రకారం సిఫార్సు చేయబడిన రోజువారీ విలువ కంటే దాదాపు 11 రెట్లు ఎక్కువ. దీనివల్ల రాష్ట్రంలో కోవిడ్-19 రోగులను ముందస్తుగా గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం సాధ్యమైనది.

8.5.3 కోవిడ్ - 19 టీకా

COVID-19 వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్ వివిధ వయసుల వ్యక్తుల కోసం దశలవారీగా ప్రారంభించబడింది. జనవరి, 2021 నుండి 60 ఏళ్లు పైబడిన వ్యక్తులకు, మే, 2021 నుండి 18 ఏళ్లు పైబడిన వ్యక్తులకు మరియు జనవరి 3, 2022 నుండి, 15-18 సంవత్సరాల వయస్సు గల వ్యక్తుల కోసం ప్రారంభించబడింది.


రాష్ట్రంలో అత్యధిక ప్రజలకు టీకా వేయడానికి ప్రభుత్వం మిషన్ మోడ్ విధానాన్ని అవలంబించింది. ఫిబ్రవరి 9, 2022న తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన మీడియా బులెటిన్ ఆధారంగా, కోవిడ్ వ్యాక్సినేషన్లో రాష్ట్రం సాధించిన కీలక విజయాలు క్రింద పేర్కొనబడ్డాయి.

- డిసెంబర్ 2021లో 18+ వయస్సు వారికి COVID-19 మొదటి డోస్ టీకా 100% సాధించి, దేశంలోనే మొదటి పెద్ద రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

పట్టిక 8.2

కోవిడ్ – 19 కేసులు – తెలంగాణ మరియు ఇండియా (10.2.2022 వరకు)

	Total cases	Deaths
Telangana	7,80,836	4,103
India	4,24,78,060	5,06,520



Source: MyGov Portal, GoI

- ఫిబ్రవరి 2022 నాటికి, రాష్ట్ర జనాభాలో 18+ వయస్సు గల 89% మంది రెండవ డోస్ టీకాను తీసుకున్నారు.
- 15-17 సంవత్సరాల వయస్సు గల వారికి, మొదటి నెలలోనే (03.01.2022 నుండి 09.02.2022 వరకు) 76% టీకా కవరేజ్ సాధించబడింది.
- ఫ్రంట్‌లైన్ కార్మికులు మరియు 60 ఏళ్లు పైబడిన వారికి (10 జనవరి, 20 22-9 ఫిబ్రవరి, 2022) ముందు జాగ్రత్త/బూస్టర్ డోస్‌లను ప్రారంభించిన నెల రోజుల్లోనే రాష్ట్రంలో 3.60 లక్షల డోసులు అందించబడ్డాయి.

8.5.4 కోవిడ్ - 19 సంబంధిత విధానాలు / సంక్షేమ చర్యలు

కోవిడ్-19 బాధితులకు చికిత్స చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిండ్రోమిక్ విధానాన్ని అవలంబించింది. దీనిలో రోగుల పరీక్ష ఫలితాల కోసం వేచి చూడకుండా వ్యాధి లక్షణాల ఆధారంగా చికిత్స అందించడం జరిగినది. ఈ విధానం వల్ల రాష్ట్రంలోని కోవిడ్ లక్షణాలతో ఉన్న వ్యక్తులందరికీ ముందస్తు చికిత్స అందుబాటులోకి వచ్చింది. దీని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రిలో చేరడం మరియు ఆక్సిజన్ పై ఆధారపడే అవసరం తగ్గింది. సిండ్రోమిక్ చికిత్సతో పాటు, ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు మహమ్మారి సమయంలో పౌరులందరికీ ప్రాథమిక పోషకాహారం అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం బహుళ చర్యలను అమలు చేసింది. వీటి వివరాలు ఈ విభాగంలో అందించబడ్డాయి.


8.5.4.1 కోవిడ్ మహమ్మారి సమయంలో ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయడానికి తీసుకున్న చర్యలు

8.5.4.1.1 జ్వర సర్వేలు

మే, 2021 మరియు జనవరి, 2022 రెండు దశలలో పెరుగుతున్న కోవిడ్ కేసుల దృష్ట్యా ఆరోగ్య, పంచాయత్ రాజ్/మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఇతర విభాగాల వారు సభ్యులుగా 21,150 వైద్య బృందాలు జ్వర సర్వేలను నిర్వహించాయి. సర్వేలలో భాగంగా 1 కోటి కుటుంబాలను

పటం 8.4


జిల్లాల వారిగా 18+ వయస్సు వారికి రెండవ డోసు కోవిడ్-19 టీకా వివరాలు



89% of the state's population in the 18+age group has received the second dose of vaccination coverage

The districts of Karimanagar, Hanamkonda, Khammam, Yadadri Bhuvangiri and Jangaon have achieved 100% vaccination of both the doses.





District	Second dose coverage (%)
కరీంనగర్	102
వరంగల్ అర్బన్	102
జనగాం	100
ఖమ్మం	100
యాదాద్రి – భువనగిరి	100
మెదక్	99
రంగారెడ్డి	98
మహబూబాబాద్	97
రాజన్న సిరిసిల్ల	97
సిద్దిపేట	95
ములుగు	94
ఆదిలాబాద్	93
జగిత్యాల	93
భద్రాది – కొత్తగూడెం	92
మహబూబ్ నగర్	92
నల్గొండ	92
మంచిర్యాల	91

District	Second dose coverage (%)
వరంగల్ రూరల్	91
జయశంకర్	89
పెద్దపల్లి	87
నిర్మల్	86
నాగర్ కర్నూల్	85
సూర్యాపేట	85
హైదరాబాద్	83
నిజామాబాద్	82
సంగారెడ్డి	82
కామారెడ్డి	81
మేడ్చల్ – మల్కాజ్గిరి	81
నారాయణ్ పేట్	80
జోగులాంబ – గద్వాల్	77
వనపర్తి	74
వికారాబాద్	69
కుమరం భీమ్	66

Note: Districts arranged in descending order of coverage.
Source: Department of Health, Medical and Family Welfare, Government of Telangana

పటం 8.5


జిల్లాల వారిగా 15-17 సం.ల వయస్సు గలవారికి మొదటి డోస్ టీకా యొక్క సమాచారం.



76% of the population in the age group of 15-17 years has received the first dose of the vaccination

The districts of Hanamkonda, Bhadradri Kothagudem, Mahabubnagar and Khammam have achieved 100% of the first dose of COVID-19 vaccine among the age group of 15-17.

First dose coverage (%)
- 50 to 60
- 60 to 70
- 70 to 80
- 80 to 90
- Above 90



District	First dose coverage (%)
హనుమకొండ	107
భద్రాది – కొత్తగూడెం	103
మహబూబ్ నగర్	101
ఖమ్మం	101
రాజన్న సిరిసిల్ల	98
నారాయణ్ పేట్	98
వనపర్తి	97
ఆదిలాబాద్	94
సంగారెడ్డి	93
జోగులాంబ – గద్వాల్	92
నిర్మల్	90
జనగాం	90
ములుగు	89
సూర్యాపేట	83
పెద్దపల్లి	83
కామారెడ్డి	82
నాగర్ కర్నూల్	80

District	First dose coverage (%)
జయశంకర్ భూపాలపల్లి	77
సిద్దిపేట	76
కరీంనగర్	76
యాదాద్రి – భువనగిరి	75
మెదక్	73
మహబూబాబాద్	73
మంచిర్యాల	72
నిజామాబాద్	70
నల్గొండ	67
వరంగల్ రూరల్	63
మేడ్చల్ – మల్కాజ్గిరి	63
జగిత్యాల	63
వికారాబాద్	58
హైదరాబాద్	57
రంగారెడ్డి	56
కుమరం భీమ్	54

Note: Districts arranged in descending order of coverage.
Source: Department of Health, Medical and Family Welfare, Government of Telangana

సర్వే చేయడం జరిగినది మరియు రోగ లక్షణ వ్యక్తులకు హోమ్ ఐసోలేషన్ కిట్‌లు అందించబడ్డాయి.

8.5.4.1.2 పరీక్ష నిర్వహణ సామర్థ్యాల పెంపుదల

రాష్ట్రంలో కోవిడ్ రాకముందు కేవలం ఒక్కటే RT-PCR ల్యాబ్ ఉండగా సెప్టెంబర్, 2021 నాటికి 27 ల్యాబ్ లకు పెంచడం జరిగినది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కనీసం ఒక RT-PCR ల్యాబ్ ఉండేలా మరో 8 RT-PCR ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినది. రాష్ట్రంలో పరీక్ష సామర్థ్యం పెంచడం కోసం అత్యాధునిక CATH ల్యాబ్‌లు, CT స్కానింగ్ యంత్రాలు మరియు COBAS యంత్రాన్ని కూడా కొనుగోలు చేసింది.

8.5.4.1.3 కోవిడ్-19 రోగుల కోసం పెరిగిన హాస్పిటల్ పడకల సామర్థ్యం

రాష్ట్రంలోని COVID-19 రోగుల కోసం హాస్పిటల్ పడకల సామర్థ్యం ఫిబ్రవరి, 2021 మరియు జనవరి, 2022 మధ్య మూడు రెట్లు పెరిగి 16,210 నుండి 56,206 కి చేరుకున్నాయి. (పట్టిక 8.3 చూడండి). రాష్ట్రంలోని మొత్తం ఆసుపత్రి పడకలలో 27.9% ప్రభుత్వ ఆసుపత్రులలో, 72.1% ప్రైవేట్ ఆసుపత్రులలో ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం హాస్పిటల్ పడకలలో 39.3% సాధారణ పడకలు, 39.3% ఆక్సిజన్ పడకలు మరియు 21.3% ఐసియు పడకలు కలవు.

8.5.4.1.4 ఆక్సిజన్ సౌకర్యాల పెంపుదల

COVID యొక్క రెండవ దశ రాష్ట్ర ఆసుపత్రులలో ఆక్సిజన్ కొరతను సృష్టించింది. ఈ పరిమితిని పరిష్కరించడానికి, ప్రభుత్వ ఆసుపత్రులలో 25,390 ఆక్సిజన్ పడకలు, ఆక్సిజన్ నిల్వ కోసం 24 ప్రధాన ఆసుపత్రులలో లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని మరియు ఆక్సిజన్ రవాణా కోసం 27 ISO ఆక్సిజన్ ట్యాంకర్లను సమకూర్చినది. రాష్ట్రంలో ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 135 MT (మిలియన్ టన్నులు) నుండి 327 MTకి పెంచారు. దీన్ని రోజుకు 545 మెట్రిక్ టన్నులకు పెంచాలని ప్రతిపాదించారు. చిన్న పిల్లల కోసం 5,200 ICU/ఆక్సిజన్ పడకలు ప్రత్యేకంగా ఏర్పాటుచేసింది. దీనికి అదనంగా (Corporate Social Responsibility) CSR

పట్టిక 8.3

కోవిడ్-19 కొరకు ప్రత్యేకంగా ఏర్పాటైన ఆసుపత్రుల పడకల స్థితి

	Number of Hospitals	Regular Beds	Oxygen Beds	ICU Beds	Total Beds
Government	110	5,501	7,857	2,340	**15,698**
Private	1,214	16,614	14,239	9,655	**40,508**
Total	**1,324**	**22,115**	**22,096**	**11,995**	**56,206**

Source: Media Bulletin, 9 Feb 2022, Government of Telangana (https://covid19.telangana.gov.in/)

కింద 26 ప్రెజర్ స్వింగ్ అబ్సార్ప్షన్ (PSA) ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్లు స్థాపించబడ్డాయి మరియు PM కేర్స్ కింద 50 ప్లాంట్లు స్థాపించబడ్డాయి. అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా PSA ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించగా, ఇప్పటి వరకు 98 ఆసుపత్రులు ఏర్పాటు చేసే పనిలో ఉన్నాయి.

8.5.4.2 కోవిడ్ ప్రభావిత పౌరులకు సహాయం మరియు సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరిన కోవిడ్-19 రోగులందరికీ అత్యంత నాణ్యమైన చికిత్స, ఉచిత మందులు మరియు ప్రత్యేక పోషకాహారం అందించబడ్డాయి. ఇంకా, కోవిడ్ యొక్క రెండవ దశలో మే 2021 మరియు నవంబర్ 2021 మధ్య ప్రతి నెలా ప్రతి తెల్ల రేషన్ కార్డ్ కలిగిన వారికి రూ. 324 కోట్ల ఖర్చుతో 10 కిలోల బియ్యం పంపిణీ చేయబడింది. అలాగే రాష్ట్రంలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లోని 2,03,473 మంది బోధన, బోధనేతర సిబ్బందికి ఒక్కొక్కరికి ఉచితంగా 25 కిలోల చొప్పున బియ్యం అందించారు. దీనికోసం ఏప్రిల్ 2021 నుండి జూన్ 2021 వరకు రూ.52.26 కోట్లు ఖర్చు చేయడం జరిగినది.

8.6 ప్రగతి వైపు...

రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాల విస్తరణ మరియు మెరుగుదల కోసం పెట్టుబడులలో గత ఏడాది గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఆరోగ్య పర్యావరణ వ్యవస్థ మహమ్మారి నేపథ్యంలో చురుకుగా ఉండి గరిష్ట సంరక్షణ మరియు కనీస ప్రాణనష్టాన్ని కల్పించినది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (లక్ష్యం 3 - మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు)లో ఊహించిన విధంగా అందరికీ అధిక-నాణ్యత ఆరోగ్య సేవలను అందించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే వ్యాధుల నిర్మూలనకు మరియు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి ప్రత్యేక దృష్టితో సిబ్బంది అభివృద్ధి, కొత్త మరియు అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి సారించినది.

అధ్యాయం

09









మాతా శిశు సంరక్షణ

ముఖ్యాంశాలు

- గత దశబ్ద కాలం లో తెలంగాణ లో మాతృ మరణాల రేటు 43 శాతం తగ్గింది. 2010-12 లో 110 ఉండగా 2016-18 లో 63 గా ఉంది.
- ప్రతి 1000 జననాలకు జాతీయ కుటుంబ సర్వే-4 - NFHS-4 (2015-16) మరియు జాతీయ కుటుంబ సర్వే-5 - NFHS-5 (2019-20) మధ్య శిశు మరణాల రేటు (IMR) 27.7 నుండి 26.4 కు తగ్గింది.
- ఆసుపత్రి జననాలు 91.5 శాతం నుండి 97 శాతానికి NFHS -4 మరియు NFHS-5 మధ్య పెరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రి జననాలు 30.5 శాతం నుండి 49.7 శాతం కు ఈ రెండు సర్వేల మధ్య కాలం లో పెరిగాయి.
- శిశువులకు రోగ నిరోధక టీకాలు 12-23 నెలల వయస్సు వారికి 2015-16 నుండి 2019-20 మధ్య 79.1 శాతం నుండి 87.4 శాతానికి పెరిగాయి.
- స్త్రీలు ఆపద సమయాల్లో లేక లింగ ఆధారిత హింస నుండి రక్షణ కు 24/7 హెల్ప్ లైన్ (181) GVK – EMRI తో సంయుక్తంగా నిర్వహిస్తుంది. అదే విధంగా అంగన్ వాడీ సేవలకు ప్రత్యేక హెల్ప్ లైన్ – 155209 అందుబాటులో ఉంది.
- అంగన్ వాడీ సెంటర్ల దగ్గర నమోదైన స్త్రీ లకు మరియు పిల్లలకు అనుబంధ పోషకాహార కార్యక్రమం కొరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. దీని వల్ల లబ్ధి దారులకు అనుబంధ పోషకాహారం 25 రోజుల నుండి 30 రోజులకు పెరిగింది.

9.1 ఉపోద్ఘాతము

భారత దేశ జనాభా లెక్కలు 2011 ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 350.04 లక్షలు ఉండగా, ఈ మొత్తం లో పునరుత్పాదక వయస్సులో[1] ఉన్న మహిళల సంఖ్య 107.8 లక్షలు. 0-4 సంవత్సరాల మధ్య వయసు పిల్లలు మొత్తం 31.32 లక్షలు (ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం 2021). 2021 లో నీతీ ఆయోగ్ వారి నివేదిక ప్రకారం తెలంగాణ జనాభాలో 13.74 శాతం బహుళ విధాలైన పేదరికాన్ని ఎదుర్కొంటున్నది. పేదరికం ఫలితంగా సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల పౌష్టికాహార లోపం, సరైన ఆరోగ్య సంరక్షణ లేకపోవడం, పరిశుభ్రత, పారిశుధ్య లోపం, మరియు ప్రతికూల పర్యావరణ పరిస్థితులు ఉంటాయి. (Panda et.al., 2020). అందువలన, ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్రం లో మాతా, శిశు ఆరోగ్యం మరియు పోషకారం యొక్క వృద్ధి కొరకు స్త్రీలు మరియు పిల్లల కు ఆరోగ్య సేవలు మరియు పోషకాహారం అందించడం జరుగుతుంది.

ప్రభుత్వం వివిధ రకాలైన సంక్షేమ కార్యక్రమాలు మరియు ఇతర పధకాలతో పాటు పిల్లలకు, కౌమార బాలికలు మరియు స్త్రీలకు కనీస ఆరోగ్యం మరియు పౌష్టికాహారం అందించే కార్యక్రమాలు అమలు చేస్తున్నది. మాతా మరియు శిశు ఆరోగ్య కార్యక్రమాలు ఒక జీవిత చక్ర పద్ధతి లో అమలు చేసినప్పుడు సమర్ధవంతంగా పని చేస్తాయి మరియు ఆరోగ్యం, పోషకాహారం వివిధ తరాల మధ్య సమతూకం కలిగి ఉంటుంది. ఇందులో మంచి పోషకాహార అందుబాటు, పోషకాహార లోపం గుర్తించి నివారించడం, సంస్థాగతమైన సహాయం అందరికీ అందుబాటులో ఉంచే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. తల్లి యొక్క ఆరోగ్యం, శిశువు ఆరోగ్యంలో ప్రతిబింబిస్తుంది. తల్లి ఆరోగ్యం సాదారణంగా, గర్భధారణ కన్నా ముందు, గర్భధారణ సమయంలో, ప్రసవానంతర సమయాల్లో ఉన్న ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయించ బడుతుంది. ఈ విధంగా ఆరోగ్యం మరియు పోషకాహార కార్యక్రమం పరిధి, శిశువు 6 సంవత్సరాల వయస్సు వరకు, కౌమార బాలికలు, గర్భధారణ సమయంలో, పాలిచ్చే తల్లుల విషయం లో గర్భధారణ ముందు, ప్రసవం, ప్రసవానంతర అవసరాల వరకు ఉంటుంది.

రాష్ట్రంలో అన్నీ జిల్లాలలో కలిపి 35,700 అంగన్ వాడి కేంద్రాలున్నాయి. ఇవి 149 సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ICDS) ప్రాజెక్టుల క్రింద ఉన్నవి. అంగన్ వాడీ కేంద్రాల క్రింద లబ్ధి దారుల సంఖ్య 22 లక్షలు. దీని ద్వారా అందే ప్రయోజనాలు, శిశువులు జననం మొదలుకొని 6 సంవత్సరాల వయసు వరకు, కౌమార బాలికలు మరియు గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అవసరమైన ఆహారం, సూక్ష్మ పోషకాల సరఫరా, పిల్లలకు మొదటి దశలో అభివృద్ధి, విద్య మరియు అవసరమైన సలహాలు, సూచనలు అందించబడతాయి. ఆరోగ్య రంగంలో 2021-22 కాలం లో 7.95 లక్షల పై బడి స్త్రీలు 'అమ్మ ఒడి' కార్యక్రమం ద్వారా లబ్ధి పొందగా, 1.5 లక్షల గర్భస్థ స్త్రీలు కె.సి.ఆర్ కిట్ల ప్రయోజనం పొందారు. ఈ రెండు కీలకమైన పధకాలు, మాతా, ఆరోగ్య రక్షణ మరియు వారి సంక్షేమం కొరకు సంస్థాగతమైన సహాయంగా అందిస్తున్నాయి.

ఇవి కాకుండా, ఇతర పధకాలు కొన్ని ఆరోగ్యం మరియు పోషకాహారం కు సంబంధించి వివిధ సమూహాలకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నవి ఈ విభాగంలో చర్చించబడ్డాయి. ఇందులో ఆరోగ్యం, పోషకాహారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, పధకాల వల్ల సాధించిన ప్రగతిని, ఫలితాలను సమీక్షించడం జరిగింది. ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన అధునాతన పద్ధతులను పేర్కొని అవి ఏవిధంగా వివిధ వర్గాలకు అభిలషణీయ ఆరోగ్యం మరియు పోషకాహారం అందించడం లో తోడ్పడుతున్నాయో వివరించడం జరిగింది.

9.2 మాతృ సంబంధ ఆరోగ్యం మరియు పోషకాహారం


మాతృ సంబంధ ఆరోగ్యంలో ఆసుపత్రి సేవలు మరియు నాణ్యమైన ఆరోగ్య పరిరక్షణ సేవలు అత్యంత ముఖ్యమైనవి. వీటి ద్వారా వ్యాధుల నివారణ, అనారోగ్యం, మరణాలు మరియు సమస్యాత్మక గర్భాలు, సమయనికన్న ముందు ప్రసవాలు నియంత్రించ వచ్చు. (Adisse, 2003), గర్భిణీ స్త్రీలు, పోషకాహార లోపాలు ఒక ముఖ్య అంశంగా పరిగణించాలి. ఈ లోపాలు గర్భస్థ మహిళలకు తీవ్ర సమస్యను సృష్టిస్తాయి. పోషకాహార లోపం పుట్టబోయే బిడ్డకు కూడా కొనసాగుతుందని గతం లో జరిగిన పరిశోధనల ద్వారా తేటతెల్లమైంది. ఉదాహరణకు తల్లుల రక్తహీనతతో పాటు, విద్యాస్థాయి, కుటుంబ సంపద మొదలగునవి పిల్లల రక్తహీనతతో దగ్గరి సంబంధం కలిగి ఉన్నాయి. తల్లులలో ఉండే తీవ్రమైన రక్త హీనత, తల్లి పాలలో ఉండే ఇనుము (Iron) శాతాన్ని

1 Women of reproductive age are considered to be women between the ages of 15-49 years according to the World Health Organisation. For all official purposes, interventions and measurements, this is the age group that is considered. FHS data also considers the same age group for its classifications and statistics on women.

పటం 9.1

తెలంగాణ మరియు భారత దేశం లో మాతృ మరణాల రేటు. (2010-12 to 2016-18)

గత కొద్ది సంవత్సరాలలో మాతృ మరణాల రేటు తెలంగాణ లో గణనీయంగా తగ్గింది.



Source: Special Bulletin on Maternal Mortality in India of various years - Sample Registration System

ప్రభావితం చేసి పిల్లలలో పోషకాహార లోపాలను కలిగిస్తుంది (Onyenheo et. al., 2019). ప్రసవ సమయంలో రక్తహీనత, పిల్లల జనన సమయంలో బరువు మరియు నిర్ధారిత సమయం కన్నా ముందు ప్రసవాలతో పాటు, రక్త హీనత ఒక ప్రమాద కారకంగా పరిణమిస్తుంది (Wharton, 2002). తెలంగాణ ప్రభుత్వం మాతృ ఆరోగ్యం మరియు పోషకాహారం ప్రాముఖ్యత దృష్ట్యా, దీనికి సంబందించి సమగ్రమైన నివారణ, చికిత్సలు, పునరావాస ప్రోత్సాహక సేవలు తల్లులు మరియు పిల్లలకు అందించడం ద్వారా మంచి ఫలితాలను సాధించింది.

9.2.1 మాతృ ఆరోగ్యంలో ఫలితాలు

రాష్ట్రం మాతృ ఆరోగ్య సూచికలలో, గర్భధారణ సమయం, ప్రసవానంతర సేవలు, పోషకాహారం, రోగ నిరోధక టీకాలు, రవాణా సేవలకు సంబందించి చెప్పుకోదగిన అభివృద్ధి సాధించింది. సాధించిన ఫలితాల్లో మూడు ప్రధానమైన సూచికలు ఈ క్రింద వివరించబడినాయి.

9.2.2.1.1 మాతృ మరణాల రేటు (MMR)

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే రిపోర్టు (NFHS) ల ప్రకారం, రాష్ట్రంలో మాతృ మరణాల రేటు క్రమంగా తగ్గుతున్నది. ఒక సంవత్సర కాలంలో సజీవంగా పుట్టిన ప్రతి లక్ష మంది శిశువులకు, ప్రసవ సమయం లో లేక 42 రోజుల లోపు చనిపోయిన స్త్రీల సంఖ్యను మాతృ మరణాల రేటు గా వ్యవహరిస్తారు. గత దశాబ్ద కాలంలో MMR 43 శాతం తగ్గింది. 2010-12 లో 110 ఉండగా, 2016-18 లో 63 కు తగ్గింది (పటం 9.1).

తెలంగాణ ఇప్పటికే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో మూడవ లక్ష్యమైన 'హెల్త్ అండ్ వెల్ బీయింగ్" లో ఒకటైన '2030 నాటికి MMR 70 కన్నా తక్కువగా ఉండే స్థితి సాధించాలనే' లక్ష్యాన్ని అధిగమించింది. దేశం లో 18 సాధారణ కేటగిరి రాష్ట్రాల లో తక్కువ MMR తో 4వ స్థానం లో ఉంది. తలసరి ఆదాయం లో తెలంగాణకు సమానంగా ఉన్న రాష్ట్రాలలో తక్కువ ఎంఎంఆర్ లో మూడోవ స్థానంలో ఉంది.


9.2.1.2 ఆసుపత్రుల ద్వారా సంరక్షణ

ప్రసవ సమయంలో వచ్చే వివిధ సమస్య లకు ఆసుపత్రి ద్వారా చికిత్స అందించే సౌకర్యాలను అందుబాటులో ఉంచడం వల్ల మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించ వచ్చు. 88.5 శాతం తల్లులు గర్భధారణ సమయంలో పర్యవేక్షణ, చికిత్సలు మొదటి మూడు నెలల కాలంలో పొందారు. రాష్ట్రం లో ఆసుపత్రి జననాలు NFHS-4 (2015-16) ప్రకారం 91.5

పటం 9.2

తెలంగాణ మరియు ఇతర 18 సాధారణ కేటగిరి రాష్ట్రాలలో మాతృ మరణాల నిష్పత్తి (2016-17 నుండి 2018-19)

తెలంగాణ మాతృ మరణాల నిష్పత్తి లో 18 పెద్ద రాష్ట్రాలలో తక్కువగా కలిగి ఉన్న 4వ రాష్ట్రం.



Source: Special Bulletin on Maternal Mortality in India (2016-18)-Sample Registration System

శాతం ఉండగా అది NFHS-5 (2019-20) లో 97 శాతానికి పెరిగింది. NFHS-5 ప్రకారం 96.7 శాతం తల్లులు గర్భధారణ సమయంలో మాతా మరియు శిశు సంరక్షణ కార్డులు పొందారు. గర్భ ధారణ సమయం లో కుటుంబాలు స్వయంగా చేసే ఖర్చు 2015-16 లో రూ. 4,218 ఉండగా 2019-20 లో రూ. 3,846 కు తగ్గింది. ప్రసవానికి సంబందించి సేవలు అందుబాటులో ఉండడం వల్ల లబ్ధి దారులకు ఆర్థిక భారం తగ్గింది. ప్రభుత్వ పథకాలైన అమ్మఒడి మరియు కె.సి.ఆర్ కిట్స్ తో పాటు ప్రసవానంతర ఆసుపత్రుల సేవలు మొదలైనవి తెలంగాణ లో శిశు జననాల యొక్క ప్రమాణాలను పెంచగలిగాయి.

9.2.1.3 రక్త హీనత స్థాయి

NFHS-5 ప్రకారం 57 శాతం స్త్రీలు దేశంలో రక్త హీనత కలిగి ఉన్నారు. ఇదే సర్వే ప్రకారం తెలంగాణ లో కూడా 15-49 సంవత్సరాల మధ్య వయస్సు లో ని స్త్రీలు దాదాపు 57.6 శాతం మంది రక్త హీనత సమస్యను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో గర్భిణీ స్త్రీల లో 53.2 శాతం రక్త హీనత కలిగి ఉన్నారు. రక్త హీనత లోపం తో ఉన్న స్త్రీలు ప్రసవ సమయం లో లేక ప్రసవం తరువాత రక్త స్రావాన్ని తట్టుకునే శక్తిని కోల్పోయి వ్యాధులకు గురి అవుతారు. గర్భ ధారణ సమయం లో రక్త హీనత వల్ల, గర్భాశయం లోపల పిండం పెరుగుదల తగ్గిపోవడం, ముందస్తు ప్రసవం, తక్కువ బరువుతో శిశు జననం మరియు మాతా, శిశు మరణాలు సంభవిస్తాయి. రక్త హీనత కు వివిధ కారణాలున్నాయి, ఇందులో ఇనుము (ఐరన్) ధాతు లోపం 50 శాతం పాఠశాల బాలికలలో మరియు పునరుత్పాదక దశ వయస్సు లోని మహిళల్లో ప్రధాన కారణంగా ఉంది. అందువల్ల ప్రభుత్వం వివిధ రకాలైన చర్యలు మరియు పథకాలను ఈ సమస్యలు పరిష్కరించడానికి చేపట్టింది. ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు పంపిణీ చేయడం, అవగాహన కార్యక్రమాలు, అనేమియా ముక్త్ భారత్ మరియు 'పోషణ్ అభియాన్' క్రింద నిర్వహించింది. తెలంగాణ లో 63 శాతం గర్భిణీ స్త్రీలు, 2020-21 లో 100 రోజులకు పైగా ఈ ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలను వాడారు. ఇది 2015-16 లో 52.7 శాతం మాత్రమే. ఇది ఒక గణనీయమైన మార్పు గా చెప్పవచ్చు.

9.2.2 మాతృ ఆరోగ్యం మరియు పోషకాహార ఫలితాలను ప్రభావితం చేసే అంశాలు

మాతృ ఆరోగ్యం వివిధ అంశాల తో ముడిపడి ఉంటుంది. అందువల్ల వివిధ పథకాలు, కార్యక్రమాలు రాష్ట్రం లో మాతృ ఆరోగ్యం మరియు పోషకాహారానికి సంబందించి అమలు చేయడం జరిగింది.

9.2.2.1 అమ్మ ఒడి

రాష్ట్ర ప్రభుత్వం 2018 లో అమ్మ ఒడి పేరుతో ఆపత్కాల వాహన (అంబులెన్స్) సేవలను ప్రారంభించింది. దీని ద్వారా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలకు, ప్రసవానికి మరియు ప్రసవానంతరం రోగ నిరోధక టీకాలు మరియు పాలిచ్చే తల్లుల ఆరోగ్య సంరక్షణ అవసరాలకు ఉచిత రవాణా సేవలు ఏర్పాటు చేయాడ్డాయి. రాష్ట్రం లోని 33 జిల్లాలలో 300 వాహనాలు ఈ పథకం క్రింద హెల్ప్ లైన్ ద్వారా సేవలు అందిస్తున్నాయి. 2020-21 లో దాదాపు 10.85 లక్షల లబ్ధి దారులు ఈ

సేవలు ఉపయోగించుకున్నారు. ఈ సంవత్సరం (2021-22) నవంబర్ 2021 వరకు 7.95 లక్షల మంది ఈ సేవలను ఉపయోగించుకున్నారు.

9.2.2.2 కె.సి.ఆర్. కిట్

ఆసుపత్రి ప్రసవాలు ప్రోత్సహించడానికి మరియు మాత శిశు ఆరోగ్యం పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వము కె.సి.ఆర్. కిట్ పధకాన్ని 2017 లో ప్రారంభించింది. విజయవంతమైన పధకాలలో ఇది ఒకటిగా చెప్పవచ్చు. ఈ పధకం కింద తల్లులకు రూ. 12,000/- (ఆడ శిశువు అయినట్లైతే రూ.13,000/-) ఆర్థిక సహాయం అందిస్తారు. గర్భధారణ సమయం లో మరియు ప్రసవనంతరం వేతన నష్టాన్ని భర్తీ చేసే ఉద్దేశ్యం తో ఈ మొత్తాన్ని అందిస్తారు. ప్రసవం తర్వాత 15 వస్తువులతో (పిల్లల బట్టలు, నాణ్యమైన బేబీ సబ్బు, నూనె, పౌడర్, దోమ తెర, బొమ్మలు, నాప్కిన్ లు, డయిపర్ లు) మొదలైన వాటితో కూడిన కిట్ అందిస్తారు. ఇది నూతన శిశువును వెచ్చగా ఉంచడానికి మరియు వారి శుభ్రత కు ఉపకరిస్తుంది. ఏప్రిల్ 2020 మరియు మార్చ్ 2021 మధ్య దాదాపు 2.1 లక్షల కేసిఆర్ కిట్లు లబ్ధి దారులకు సరఫరా చేయగా, 2021-22 (ఏప్రిల్ మరియు నవంబర్ 2021 ల మధ్య) దాదాపు 1.5 లక్షల కిట్లు పంపిణీ చెయ్యడం జరిగింది.

2017లో ఈ పధకం ప్రారంభించినప్పటి నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి. 2015-16 మరియు 2019-20 మధ్య ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య దాదాపు రెండింతలైంది. 30.5% నుండి 49.7% పెరిగింది. ఈ ప్రసవాలలో అతి తక్కువగా మాత్రమే సిజేరియన్ ప్రసవాలు ఉండడం వల్ల తల్లులకు ఆరోగ్య సమస్యలు తగ్గడమే కాకుండా ఖర్చులు కూడా బాగా తగ్గాయి. ఈ పధకం ప్రారంభించిన తరువాత మాతృ మరియు శిశు మరణాలు గణనీయంగా తగ్గాయి.

9.2.2.3 ఎ.ఎన్.సి. (ANC) సందర్శనలు

జాతీయ ఆరోగ్య మిషన్ యొక్క మాతృ ఆరోగ్య మార్గదర్శకాల ప్రకారం గర్భ ధారణ మొత్తం సమయం లో పరీక్షల నిమిత్తం కనీసం 4 వైద్య సందర్శనలు తప్పనిసరిగా జరగాలి. రవాణా సర్వీసు 102 (అమ్మ ఒడి – ఉచిత అంబులెన్స్ రవాణా సర్వీసు) గర్భిణీ స్త్రీ లకు ANC సేవల కొరకు రవాణా సౌకర్యాన్ని అందిస్తున్నది. మొదటి మూడు నెలల గర్భం సమయంలో (Antenatal Checkup (ANC) వైద్య పరీక్షలు చేయించుకున్న మహిళలు NFHS-4 ప్రకారం 83% ఉండగా NFHS-5 వరకు 88.5% కి పెరిగింది. ఇదే కాలంలో, నమోదు చేయబడిన గర్భిణుల సంఖ్యతో పాటు, జారీ చేయబడిన మాతృ మరియు శిశు రక్షణ కార్డుల సంఖ్య 89% నుండి 96.7 శాతం కు పెరిగింది.

9.2.2.4 'అనేమియా ముక్త్ భారత్'


రక్త హీనత ఎదుర్కొడానికి భారత ప్రభుత్వం 'అనేమియా ముక్త్ భారత్' (AMB) అనే ఒక కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. ఇది జీవనచక్ర పద్ధతి (Life Cycle Approach) లో మహిళలు, కౌమారులు, మరియు పిల్లలలో రక్త హీనతను తగ్గించడానికి తోడ్పడుతుంది. ఈ పధకం మాతృ ఆరోగ్యం దృష్ట్యా, గర్భం సమయంలో వైద్యుల దగ్గరకు వెళ్ళి పరీక్ష చేయించుకోవడం రక్తహీనత గుర్తింపు మరియు చికిత్స లో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అనేమియా ముక్త్ భారత్ పధకం అమలులో 2021 సంవత్సరం నాల్గోవ త్రైమాసికం లో రాష్ట్రం దేశంలోనే 5వ స్థానం లో ఉంది. ఈ కాలం లో 95% మంది గర్భిణీ స్త్రీలు 180 ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు పొందారు. మొత్తం 33 జిల్లాలలో, 5 మినహాయించి (వరంగల్ అర్బన్-88.5%; మహబూబాబాద్-87.9%; సంగారెడ్డి-84%; రంగారెడ్డి-81.2%; మరియు వరంగల్ రూరల్-63%) మిగతా జిల్లాల్లో 90% గర్భిణీ స్త్రీలు రాష్ట్రం లో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు పొందారు.

9.2.2.5 ఆరోగ్య లక్ష్మి

ఆరోగ్య లక్ష్మి పధకంలో అంగన్ వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులకు ఆరోగ్య కరమైన పౌష్టికాహారం అందించబడుతుంది. ఈ పధకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తి లో నిధులు సమకూరుస్తాయి. అయినప్పటికీ మహిళల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం ఒకొక్కరికీ రోజుకు రూ.14/- చొప్పున అదనంగా కేటాయిస్తున్నది. దీని వల్ల లబ్ధి దారులకు పాలు మరియు గ్రుడ్లు పొందే రోజులు 25 నుండి 30 కి పెరిగాయి. ఈ పధకం లో గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులందరికీ నెలలో 25 రోజులు పూర్తి పౌష్టికాహార భోజనం (రైస్, దాల్, ఆకు కూరలు) మరియు 200ml పాలు మరియు ఒక గ్రుడ్డు నెలకు 30 రోజులు అందించబడుతాయి. వీటితో పాటు వీరందరికీ ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు 100 రోజులు గర్భం సమయంలో అందించబడుతాయి. కోవిడ్ సమయం లో అంగన్ వాడీ కేంద్రాలు మూతపడడం వల్ల అనుబంధ పోషకాహారం ఇంటికి ఇవ్వడం జరిగింది. తద్వారా లబ్ధిదారుల పోషకాహారంలో లోటు రాలేదు. ఆహారంతో పాటు గర్భిణీ స్త్రీలకు IFA మాత్రలను ప్రతి

పటం 9.3

ఆరోగ్య లక్ష్మి పధకం క్రింద లబ్ధి దారుల (తల్లులు మరియు పిల్లలు) సంఖ్య (2026-17 నుండి 2021-22).



Source: Women Development & Child Welfare Department

రోజు అందించారు. ఆహారం మరియు మాత్రలు అందించడం ద్వారా గర్భిణీల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం జరగలేదు. 2021-22 లో ఈ పధకం ద్వారా 22,00,346 గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు మరియు 7 నెలల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు (బాలామృతం మరియు అనుబంధ పోషకాహార కార్యక్రమం ద్వారా) లబ్ధిపొందారు. కోవిడ్ మహమ్మారి ప్రభలిన 2020-21 లో కూడా లబ్ధి దారుల సంఖ్య 18.24% పెరిగింది. స్త్రీలు మరియు పిల్లల్లో చివరి వ్యక్తి వరకు ఈ పధకం లబ్ధి చేకూర్చిందనడానికి ఇది ఒక సూచిక గా చెప్పుకోవచ్చు (పటం 9.3).

9.2.2.6 గృహ సందర్శనలు మరియు సలహాలు (ఇంటింటికీ అంగన్ వాడీ)

సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ICDS) లో భాగంగా లబ్ధి దారులకు సలహాల కోసం అంగన్ వాడి సహాయకులు గృహ సందర్శన చేస్తారు. ఇంటింటికీ అంగన్ వాడీ పుస్తకం, ఒక మార్గదర్శకంగా మరియు పోషకాహారం పై ఒక విద్యా వనరుగా ఉపయోగపడుతుంది. ఆహార పద్ధతులు, ఆరోగ్య ముందు జాగ్రతలు, పరిశుభ్రత, పారిశుధ్యం అందుకు తగు విధంగా తోడ్పడుతుంది.

లాక్ డౌన్ సమయంలో అంగన్ వాడి టీచర్లు ఫోన్ ద్వారా లేక హోమ్ రేషన్ తీసుకునే సమయంలో గర్భిణుల మరియు పాలిచ్చే తల్లులకు సలహాలందించారు. అత్యవసర సమయాల్లో అంగన్ వాడి టీచర్లు గర్భిణుల ఇళ్లను సందర్శించారు.

9.3. శిశు ఆరోగ్యం మరియు పోషకాహారం

0-6 మధ్య వయస్సు గల పిల్లలు తెలంగాణ జనాభాలో 11.14% ఉన్నారు. ఇది చాలా కీలకమైన మరియు ప్రాముఖ్యత గల జనాభా. వీరికి అవసరమైన ఆరోగ్యం, పోషకాహారం మరియు విద్య అందించడం వల్ల వారికి సమాన అవకాశాలు గల భవిష్యత్తు లభిస్తుంది. తద్వారా మంచి ఆరోగ్యం, పోషకాహారం, మరియు విద్య వల్ల ఆర్థిక మరియు ఉత్పాదక రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తారు. దీనిని గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మకంగా, పిల్లలు కేంద్రంగా, ఆరోగ్యం, పోషకాహారం మరియు విద్యపైన పెట్టుబడులను పెట్టింది. ఈ విధానాల వల్ల మెరుగైన శిశు ఆరోగ్యం, పోషకాహార లోపంలో తగ్గుదల మరియు పిల్లలకు విద్య అందుబాటు లాంటి మంచి ఫలితాలు సాధ్యమైనాయి.

9.3.1 పిల్లల ఆరోగ్యం మరియు పోషకాహార ఫలితాలు

9.3.1.1 ఆరోగ్య ఫలితాలు

పిల్లల ఆరోగ్యం యొక్క నిర్ణాయకాలలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించింది. ఇందులో ప్రధానంగా శిశువు జన్మించిన నాలుగు వారాల లోపు సేవలు, పోషకాహారం, రోగనిరోధక టీకాలు మరియు రక్త హీనత కు సప్లిమెంట్లు మొదలైనవి అందించడం లో మెరుగైన తీరు కనబరిచింది. ప్రభుత్వం ఈ సేవలను సంస్థాగత మరియు డిజిటల్ పద్ధతుల్లో సమాచారాన్ని నమోదు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధ్యమయ్యాయి. అందువల్ల శిశు మరణాల రేటు (IMR), నియోనాటల్ (4 వారాలలోపు శిశువుల) మరణాల రేటు (NMR), 5 సంవత్సరాల లోపు మరణాల రేటు (U5MR) మరియు రోగనిరోధక శక్తి మొదలగు అంశాలలో మెరుగైన తీరు కనబరచింది.

9.3.1.2 చిన్న పిల్లల మరణాల రేటు (CMR)

తెలంగాణ చిన్న పిల్లల మరణాల రేటుకు సంబంధించిన అన్నీ సూచికలలో గణనీయమైన తగ్గుదలను సాధించగలిగింది. ప్రతి వెయ్యి మంది పిల్లలలో 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాల సంఖ్య ను 'యు5యమ్ఆర్' గా నిర్వచిస్తారు. ఇది 2015-16 లో 31.7 ఉండగా 2019-20 సంవత్సరానికి 29.4 కు తగ్గింది. అలాగే, నవజాత శిశువుల మరణాల రేటు 2015-16 లో 20 ఉండగా, 2019-20 లో 16.8 కు తగ్గింది (పటం 9.4). రాష్ట్ర ఆవిర్భావం నుండి శిశు మరణాల (IMR) రేటు లో రాష్ట్రం గణనీయమైన తగ్గుదల నమోదు చేసుకుంది – ఇది 2014 లో

Box 1

పిల్లల అభివృద్ధిని పెంపొందించడానికి ఇద్దరు సిబ్బంది నమూనా


పిల్లలకు మొదటి దశలో విద్య మరియు అభివృద్ధి వారి యొక్క మొత్తం అభివృద్ధి పైన మరియు వారి జీవిత కాలంలో సాధించే ఫలితాల పైన ప్రభావం కలిగి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఐసిడిఎస్ ద్వారా వారికి అవసరమైన పోషకాహారం ప్రీ-స్కూల్ మరియు కౌన్సిలింగ్ లాంటి సేవలు అందించబడుతున్నాయి. అయినప్పటికీ NFHS-4 (2015-16) మరియు NFHS-5 (2019-20) మధ్య ఇరవై రెండు రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో పిల్లలలో పోషకాహార లోపం పెరిగినట్లుగా వెల్లడైంది. దీనికి తోడుగా భారతదేశం యొక్క ప్రపంచ ఆకలి సూచిక 2020-21 లో 130 దేశాలలో 101 స్థానం నుండి 116కు పడిపోయింది. ASER, 2019 అధ్యయనం ప్రకారం, 21 శాతం, మొదటి గ్రేడ్ పిల్లలు పదాల స్థాయిలో ఉన్నారు.

అంగన్ వాడీ కేంద్రాలు ఇద్దరు సిబ్బందిని కలిగి ఉంటాయి, వారు అంగన్ వాడీ వర్కర్లు మరియు అంగన్ వాడీ హెల్పర్. అంగన్ వాడీ వర్కర్లు అన్నిరకాల సేవలు ఈ కేంద్రంలో నిర్వహించాల్సి ఉంటుంది. అవి పిల్లల మొదటి దశ విద్య, పోషకాహారం మరియు ప్రీ-స్కూల్ విద్య మరియు పాలనాపరమైన విధులు అంగన్ వాడీ కేంద్రంలో మరియు కమ్యూనిటిలో కూడా చూడాల్సిన బాధ్యత ఉంటుది. అంగన్ వాడీలో విద్య, మధ్యాహ్న భోజనం మరియు పోషకాహార సప్లిమెంట్లు మొదలైనవి ఉంటాయి. కమ్యూనిటీ స్థాయి బాధ్యతల్లో సరైన పోషకాహారం, ఆరోగ్య పద్ధతులపై అవగాహన కల్పించడానికి గృహ సందర్శనలు, పిల్లల పోషక స్థితిని పర్యవేక్షించడం మరియు పోషకాహార లోపం ఉన్నవారికి అనుబంధ పోషకాహార ప్యాకెట్ల పంపిణీ మరియు ASHA, ANM ల సమన్వయంతో రోగ నిరోధకత క్యాంపుల నిర్వహణ, అంగన్ వాడీ సెంటర్ల లోని పిల్లలకు వైద్య పరీక్షలు చేపట్టవలసి ఉంటుంది. వీటికి తోడుగా పాలనా పరమైన అంశాలలో దాదాపు 14 రకాల రిజిస్ట్రేషన్లను నిర్వహించాల్సి ఉంటుంది (PEO, 2011). చివరిగా ఇతర ప్రభుత్వ కార్యకలాపాల్లో సహాయం అందించాలి. ముఖ్యంగా సర్వేలు చేపట్టడం, ఎన్నికల బూత్ ల నిర్వహణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం మొదలైనవి ఉంటాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని పెద్ద మొత్తంలో ఒక యాదృచ్ఛిక నియంత్రిత ప్రయోగం (Randomised Controlled Experiment) ను తమిళనాడులో నిర్వహించడం జరిగింది. ఇది అంగన్ వాడీలో మరొక అదనపు సిబ్బంది ఉండడంవల్ల కలిగే ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి చేపట్టారు. (Ganimian et. al., 2021). ఈ ప్రయోగం వెనుక ఉద్దేశ్యం అంగన్ వాడీ వర్కర్ యొక్క పని భారాన్ని తగ్గించి, వివిధ రకాలైన పనులలో సామర్థ్యాన్ని పెంపొందించడం. తమిళనాడు విషయంలో ప్రధానంగా బోధనా సమయాన్ని పెంచాలని ఈ పరిశోధనలు చేపట్టారు. ప్రస్తుతమున్న అంగన్ వాడీ వర్కర్ ను బోధన నుండి తప్పించి ఆరోగ్యం మరియు పోషకాహార అంశాలపై కేంద్రీకరిస్తున్నారు.

ఒక అదనపు వర్కర్ ను అంగన్ వాడీల్లో నియమించి పిల్లలకు మొదటి దశలో విద్య పై శ్రద్ధ చూపడం వల్ల మనం చేసే పెట్టుబడికి మంచి ఫలితాలు ఉంటాయని తమిళనాడులో చేసిన ప్రయోగం తెలుపుతున్నది. ఇటువంటి తోడ్పాటు వల్ల (ఎ) ప్రీ-స్కూల్ విద్య పై రెండింతలు సమయం వెచ్చించ వచ్చు. (బి) ఆరోగ్యం, పోషకాహార అంశాలకు మూడింతల సమయాన్ని కేటాయించవచ్చు, (సి) పిల్లల గణితం మరియు భాషలను నేర్చుకొనే స్థాయిలో గణనీయమైన పెరుగుదల, (డి) 34 శాతం తీవ్రమైన పోషకాహార లోపం తగ్గుదల (ఇ) పెరుగుదల ఆగిపోయిన పిల్లల (stunted children) లో 16 శాతం తగ్గుదల, మొదలైన వాటితో పాటు, ఈ రకమైన తోడ్పాటు అధిక వ్యయ సామర్థ్యం కలిగినదని నిరూపితమైంది. అదనంగా అంగన్ వాడీలో ఒకరిని నియమించడం వల్ల భవిష్యత్తులో లబ్ధిదారులకు వచ్చే ప్రయోజనాల యొక్క ప్రస్తుత డిస్కౌంట్ విలువ, ఒకరిని ఆధనంగా నియమించడం వల్ల ప్రభుత్వానికి అయ్యే వ్యయం కన్నా 13 రేట్లు ఎక్కువగా ఉంటుందని తేలింది. పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాన్ని కూడా తీసుకున్నప్పుడు, చేసిన వ్యయం కన్నా 17 నుంచి 22 రెట్లు అధికంగా ఫలితాలు ఉంటాయని నిరూపితమయింది.

పటం 9.4


తెలంగాణ లో శిశు మరణాల రేట్లు



Source: National Family Health Survey- Round 4 and 5

పటం 9.5


పిల్లల మరణాల రేటు – ఇండియా మరియు తెలంగాణ (2014-2019)



Source: Sample Registration System

పటం 9.6

తెలంగాణ లో ఆసుపత్రి జననాలు – నవజాతా శిశు మరణాల (NMR) రేటు (2015-16 నుండి 2019-20) వరకు



Source: National Family Health Survey-Round 4 and 5

35 ఉండగా 2019 నాటికి 23 కు తగ్గి దేశ సగటు అయిన 30 కన్నా దిగువలో ఉన్నది. (పటం 9.5).


ఆసుపత్రి జననాలకు మరియు నవజాత శిశు మరణాల రేటుకు (NMR) దగ్గరి సంబంధం ఉన్నట్లుగా తెలంగాణ గణాంకాల ద్వారా తేలింది (పటం 9.6). ఆసుపత్రి జననాలు పెరిగిన కొద్ది అనగా 2015-16 లో 91.5% నుండి 2019-20 లో 97% పెరగడం వల్ల 5 సంవత్సరాల లోపు శిశు మరణాల సంఖ్య తెలంగాణ లో ఇదే కాలంలో గణనీయంగా 20% నుండి 16.8% కి తగ్గింది. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు & కెసిఆర్ కిట్ల పంపిణీ వల్ల నవజాత శిశు మరణాలు (ఎన్ఎంఆర్) తగ్గాయి. ఇది జాతీయ ఎన్ఎంఆర్ 24.9 కన్నా చాలా తక్కువ.

9.3.1.3 రోగ నిరోధకత

రాష్ట్రం రోగనిరోధక శక్తి విషయంలో మంచి పెరుగుదలను సాధించింది. 2015-16 లో 79.1 శాతం పిల్లలు, రెండు సంవత్సరాల వయస్సు లోపు వారు పూర్తి రోగనిరోధక శక్తి పొందారు (పటం 9.7). 2019-20 లో రోగనిరోధక శక్తి ని పొందిన రెండు సంవత్సరాల లోపు వారు 87.4% కాగా 2020-

పటం 9.7

రోగనిరోధక శక్తిలో – ఇండియా మరియు తెలంగాణ స్థితి



Source: National Family Health Survey- Round 4 and 5

21 నాటికి 96 శాతంకి పెరిగింది. ఇది ASHA మరియు అంగన్ వాడీ వర్కర్లు పిల్లలకు టీకాలు వేయించమని తల్లిదండ్రులకు ఇచ్చిన ప్రోత్సాహం మరియు ప్రచారం వల్ల సాధ్యపడింది. పైన చూపబడిన పటం 9.7 ప్రకారం రాష్ట్రం స్పష్టంగా పిల్లల రోగనిరోధకశక్తి విషయంలో దేశం కన్నా మంచి పనితీరును కనబరచినట్లు వెల్లడైంది.

9.8.2 పిల్లల పోషకాహార ఫలితాలు


ఇప్పటి వరకు జరిపిన పరిశోధనల ప్రకారం పోషకాహార లోపం పిల్లల భౌతిక మరియు మానసిక అభివృద్ధిని, పాఠశాలలో నేర్చుకునే సామర్థ్యాన్ని మరియు ఎదిగిన వయస్సులో వారి ఉత్పాదకతను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. తెలంగాణలో పోషకాహార విషయంలో మూడు రకాలైన సమస్యలను ఎదుర్కొంటున్నది. పోషకాహార లోపం, అధిక పోషకాహారం (obesity) మరియు రక్తహీనత. ఇందులో ప్రభుత్వం ఎక్కువగా పోషకాహార లోపంపై దృష్టి సారిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా, పోషకాహార లోపాన్ని కొలవడానికి నాలుగు రకాలైన సూచికలున్నాయి. ఇవి తక్కువ బరువు, ఎదుగుదల లోపం, పోషకాల్లో వృధా మరియు రక్తహీనత. వీటికి తోడుగా తల్లిపాలు త్రాగించడం కూడ పోషకాహారం మరియు పిల్లల ఆరోగ్యానికి ఒక సూచికగా చెప్పవచ్చు. 2020 నుండి కోవిడ్-19 సవాళ్ళ దృష్ట్యా పిల్లల పోషకాహార స్థితి దెబ్బతినకుండా ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టి పోషకాహారం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ICDS కార్యక్రమం క్రింద తెలంగాణాలో 22,00,346 లబ్ధిదారులకు సేవలందిస్తున్నది. ఇందులో గర్భిణి స్త్రీలు, పాలిచ్చే తల్లులు మరియు 5 సం॥లోపు వయస్సుగల పిల్లలున్నారు.

పుట్టుకతో బరువు తక్కువగా ఉండడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవడం, మరణాలు సంబంవించడమే కాక పిల్లల యొక్క స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావాన్నికలిగిస్తుంది. పిల్లల్లో ఎదుగుదల లోపం, తక్కువ బరువు మరియు పూర్తి తల్లి పాలతో పోషణ మొదలగు అంశాల్లో రాష్ట్రం జాతీయ సగటు కన్నా మెరుగైన పనితీరును కనబరిచింది. ఇతర అంశాలయిన పోషకాల వృధా, రక్త హీనత మరియు ముందునుండి తల్లి పాలతో పోషణ లాంటి వాటిలో జాతీయ సగటు కన్న కొద్ది తక్కువగా ఉన్నది (పటం. 9.8)

తక్కువ బరువున్న పిల్లల విషయం లో తెలంగాణ జాతీయ సగటుకన్నా మెరుగుగా ఉన్నది. సాధారణ కేటగిరి రాష్ట్రాల్లో 3వ స్థానంలో మరియు దక్షిణాది రాష్ట్రాల్లో 2వ స్థానంలో 7.14% తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు కలిగి ఉన్నది (పటం. 9.9).

పటం 9.8


5సం॥ లోపు పిల్లలలో ప్రధాన పోషకాహార ఫలితాలు : ఇండియా మరియు తెలంగాణ



Source: National Family Health Survey-5

పటం 9.9

తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు(%): తెలంగాణ మరియు ఇతర సాధారణ కేటగిరి రాష్ట్రాలతో పోలిక



Source: National Family Health Survey-5

9.3.3 పిల్లల ఆరోగ్య ఫలితాలను ప్రభావితం చేసే చర్యలు

9.3.3.1 పిల్లల ఆరోగ్య పరిరక్షణ సేవలు

రాష్ట్రంలో 314 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వాటిని 24 గంటలు తల్లుల మరియు పిల్లల సంరక్షణ కొరకు అందుబాటులో ఉంచి ఆసుపత్రిలో ప్రసవాలు జరిపించడం ద్వారా శిశు మరణాలను తగ్గిస్తున్నారు. వీటితో పాటు 29 ప్రత్యేక 'అప్పుడే పుట్టిన శిశువుల సంరక్షణ యూనిట్లు' 46 ప్రత్యేక 'పుట్టిన శిశువుల స్థిరీకరణ యూనిట్లు' మరియు 562 'పుట్టిన శిశువుల పరిరక్షణ యూనిట్లు' రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేశారు. వీటి ద్వారా పిల్లల మరణాలను తగ్గించి నవజాత శిశువుల సంరక్షణను రాష్ట్రం చేపట్టింది. ఈ యూనిట్లు పుట్టుక సమయంలో రక్షణ, అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువుల నిర్వహణ, ఊపిరి ఆడని పరిస్థితులు మరియు ప్రమాదకర స్థితిలో ఉన్న నవజాత శిశువుల రక్షణ మరియు వ్యాధి నిరోధకత సేవలు అందిస్తాయి.

9.3.3.2 పోషకాహార పునరావాస కేంద్రాలు - (NRCs)

పోషకాహార లోపం పైకి కనిపించని సమస్య. ఇది పిల్లల మనుగడ, ఆరోగ్యం, పెరుగుదల మరియు అభివృద్ధికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. 5 సం॥లోపు పిల్లల్లో తీవ్రమైన పోషకాహార లోపంతో జరిగే మరణాలను నివారించడానికి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ క్రింద పోషకాహార పునరావాస కేంద్రాలను (NRCs) ఏర్పాటు చేసింది. ఇది పోషకాహార మరియు వైద్య నిర్వహణ సేవలను, తీవ్రమైన పోషకాహార లోపం కలిగిన పిల్లలకు అందిస్తుంది. రాష్ట్రంలో 12 NRCs పనిచేస్తున్నాయి. ఇందులో ఇరవై పడకల సౌకర్యంతో 10, పది పడకలవి 2 ముఖ్యంగా గిరిజన ప్రాంతాల పై దృష్టి సారిస్తున్నాయి.

9.3.3.3 కంగారూ-తల్లి రక్షణ కేంద్రాలు

రాష్ట్రంలో 22 కంగారూ-తల్లి రక్షణ కేంద్రాలు (KMCs) ఉన్నాయి. ఇవి తల్లులకు మరియు నవజాత శిశువులకు సులభ వ్యయ సామర్థ్యంతో కూడిన నివారణ చర్యలు అందిస్తున్నాయి. ఇందులో తల్లి పాలు త్రాగించే సేవలు, శిశువులను తల్లులకు చేరువగా (skin-to-skin contact) ఉంచి అనుబంధం పెంచడం వంటి పద్ధతులను పెంపొందిస్తాయి. వీటి వల్ల శిశువులకు వ్యాధులు సోకే ప్రమాదం తగ్గుతుంది. ఇది శిశు అభివృద్ధికి తోడ్పడడమే కాక, తల్లి-శిశువు మధ్య బంధాన్ని పెంచి తల్లి మరియు శిశువు మధ్య ఒత్తిడిని తగ్గిస్తుంది. 2015 మరియు డిసెంబర్ 2020 మధ్య కాలంలో SNCU లలోని 1,81,157 మొత్తం ప్రవేశాలకు గాను 27,103 నవజాత శిశువులకు రక్షణ చర్యలు KMC లలో మధ్య అందించబడ్డాయి.

Box 2

వికేంద్రీకరణ పద్ధతి లో ఇంటికి తీసుకెళ్ళే రేషన్ యొక్క ఉత్పత్తి మరియు పంపిణీ

కేరళ ప్రభుత్వం ఇంటికి తీసుకెళ్లే రేషన్ యొక్క ఉత్పత్తి మరియు పంపిణిలో వికేంద్రీకరణ పద్ధతిని అనుసరిస్తున్నది. దీనిని "కుడుంబ శ్రీ మరియు పేదరిక నిర్మూలన మిషన్" తో సంయుక్తంగా నిర్వహిస్తున్నది. ఇంటికి తీసుకెళ్ళే రేషన్‌ను 2016లో కేరళ సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ICDS) క్రింద ప్రారంభించింది. ఇందులో మహిళ మరియు శిశు విభాగము (WCD) కేరళ మరియు ఐకరాజ్య సమితి ప్రపంచ ఆహార కార్యక్రమము (UNWFP), "కుడుంబశ్రీ మిషన్"తో సంయుక్తంగా రక్తహీనత మరియు సూక్ష్మ పోషకాల లోపాలను సరిదిద్దడానికి పనిచేస్తాయి. ఒక మిశ్రమ ఆహారం, "అమృతం న్యూట్రిమిక్స్" తోడ్పడుతున్నది (తెలంగాణలో బాలామృతం వలె), దీనిని కుడుంబ శ్రీ సమూహాలు తయారుచేసి 6 నుండి 36 నెలలు వయసులోపు పిల్లలకు అందిస్తున్నారు.

"కుడుంబ శ్రీ" పనిచేసే విధానం కమ్యూనిటీ ఆధారంగా ఉంటుంది. కమ్యూనిటీ ఆధారిత సంస్థలు (CBOs) గ్రామ పంచాయితి, మున్సిపాలిటి లేక కార్పొరేషన్ స్థాయిలో ఉంటాయి. వీటికి బేస్ యూనిట్‌గా పొరుగు ప్రాంతాల సమూహాలుంటాయి. "కుడుంబ శ్రీ" స్థాపించిన సూక్ష్మ సంస్థలు, పొరుగు ప్రాంతాల సమూహాల స్థాయిలో (ఇందులో 5-10 శిక్షణ పొందిన స్థానిక మహిళలుంటారు) అమృతం నూట్రిమిక్స్ ను తయారుచేస్తారు. మొత్తం 241 యూనిట్ల సూక్ష్మ సంస్థలు, 38,511 రాష్ట్ర అంగన్ వాడిలలో నమోదు చేసుకున్న 5 లక్షల మంది పిల్లలకు న్యూట్రి మిక్స్ సరఫరా చేస్తుంది. ప్రతి శిశువుకు నెలకు 3.5 కి.గ్రాల న్యూట్రిమిక్స్ అందించబడుతుంది. 100 గ్రాముల న్యూట్రిమిక్స్ లో ఉండే పదార్థాలు - గోధుమ (45 గ్రా), సోయా (10 గ్రా), శనగపప్పు (15 గ్రా), వేరుశనగ (10 గ్రా) మరియు పంచదార (20 గ్రా)

2019 లో మహిళ మరియు శిశు అభివృద్ధి విభాగము, కేరళ, UNWEP, "కుడుంబ శ్రీ" మిషన్ న్యూట్రిమిక్స్ ను పరిపుష్టం చేయడానికి 11 సూక్ష్మ పోషకాలను ఇందులో చేర్చింది. ఐరన్, విటమిన్-సి, కాల్షియం, జింక్, విటమిన్-ఎ, థయామిన్, రిబోఫ్లేవిన్, నియసిన్, విటమిన్ బి6, ఫోలిక్ ఆసిడ్ మరియు విటమిన్ బి12.

పిల్లల పోషక అవసరాలను తీర్చడంతో పాటు, ఈ పధకం స్థానిక మహిళాసాధికారతను కల్పించడంలో కూడా విజయవంతమయింది. స్థానిక మహిళలు సూక్ష్మ సంస్థల సహాయంతో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించగలిగారు. న్యూట్రిమిక్స్ కు మంచి స్పందన తో పాటు తల్లుల నుండి మరియు అంగన్ వాడి కేంద్రాల్లో సేవలు అందించేవారి నుండి డిమాండు బాగా పెరిగింది. ఈ వికేంద్రీకరణ నమూనా ఇతర ప్రాంతాల్లో కూడ అనుసరించడానికి, యూనిట్ల సంఖ్య పెంపొందించడానికి, సుస్థిరంగా కొనసాగించడానికి తద్వారా పోషకాహార లోపాన్నిఎదుర్కోవడానికి మరియు అట్టడుగు సమూహాల మహిళల సాధికారితకు ఉపయోగకరంగా ఉంటుంది.

9.3.4 పిల్లల పోషకాహారాన్ని ప్రభావితం చేసే చర్యలు

ప్రభుత్వం పిల్లల పోషకాహార ఫలితాలు సాధించడానికి వివిధ రకాలైన చర్యలు తీసుకుంది. ఫలితంగా NFHW-5 ప్రకారం, పోషకాహార స్థితి మెరుగయినట్లుగా ప్రతిబింబించింది. ఈ మధ్య కాలం ఆకాంక్ష జిల్లాల్లో(Aspirational Districts) ఒకటైన భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా, చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని ICDS క్రింద ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టింది. 2021 నవంబర్‌లో, ఈ జిల్లా దేశంలోని 112 ఆకాంక్ష జిల్లాల్లో, ఆరోగ్యం మరియు పోషకాహారం విషయంలో 9వ స్థానాన్ని సాధించింది. ఈ జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి తీసుకున్న చొరవను, ఆకాంక్ష జిల్లాల సమీక్షా కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రశంసించారు.

9.3.41 అనుబంధ పోషకాహార కార్యక్రమం

పోషకాహార లోపాన్ని ఎదుర్కొనడానికి అనుబంధ పోషకాహార కార్యక్రమం ICDS లో ఒక ముఖ్యమైన భాగము. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు 3 నుండి 6 సం॥ మధ్య వయస్సు వారికి అనుబంధ పోషకాహారంతో పాటు వేడిగా వండిన స్నాక్ ఇవ్వబడుతుంది. 2021-22లో దీని కొరకు విడుదల చేసిన మొత్తం రూ. 139.23 కోట్లలో, నవంబర్ 2021 వరకు దాదాపు 81% (రూ. 112.77 కోట్లు) ఖర్చు చేయబడినాయి. బడ్జెట్ కేటాయింపుల ప్రకారం 50% పైబడి ప్రభుత్వం 7 నెలల నుండి 3 సం॥ల పిల్లలకు ఒక్కొక్కరికి రోజుకు రూ.1.79 లు; 3-6 సం॥ వారికి రూ. 1.96 మరియు పోషకాహార లోపం ఉన్న వారికి రూ.5.75 చొప్పున అదనపు వ్యయం చేస్తున్నది.

తెలంగాణలో 3-6సం॥ల పిల్లలకు కిలో కాలరీస్ (K.Cal.) లో ఇచ్చే ఆహారం 'భారత ప్రభుత్వ జాతీయ ఆహార రక్షణ బిల్ 2013' లో సూచించిన, కనిష్ట స్థాయికన్నా ఎక్కువగానే ఉంది. పిల్లలు తీవ్రమైన, తక్కువ బరువు లేక పోషకాహార లోపం (SUW, SAM, MAM) ఉన్న వారికి, అదనపు ఆహారంగా, అనగా రెండింతలు కిలో కాలరీస్ (K.Cal.) కలిగిన ఆహారం, అంగన్ వాడి కేంద్రంలో ఇవ్వడం జరుగుతున్నది. దీని క్రింద ఒక వేడిగా వండిన ఆహారం మరియు స్నాక్ 25 రోజులకు మరియు 3-6 సం॥ పిల్లలకు 30 రోజులకు గ్రుడ్డు ఇవ్వబడుతుంది.

9.3.4.2 బాలామృతం

ప్రభుత్వం 7 నెలల నుండి 3సం॥ వయస్సు పిల్లలకు, అధిక కాలరీలు గల ఆహారమైన 'బాలామృతం" ను అందిస్తున్నది. ఇందులో గోధుమ, శనగపప్పు, పాలపొడి, నూనె మరియు పంచదారతో పాటు ఇతర పోషకాలు ఐరన్, కాల్షియం మరియు విటమిన్లు కలిగి ఒక రోజుకు సిఫారసు చేయబడిన ఆహారం ఇవ్వబడుతుంది. ఒక రోజుకు 3-5 సార్లు 100 గ్రా. చొప్పున పిల్లలకిస్తారు. బాలామృతాన్ని పాకెట్ల (2.5 KG) రూపంలో నెలకు ఒక్కొక్కరికి పంపిణి చేస్తారు. ఇది ప్రతినెల మొదటి తేదీన (పోషకాహార ఆరోగ్య దినం-1), బాలామృతం ప్యాకెట్‌తో పాటు 16 గ్రుడ్లు 7 నెలలనుండి 3సం॥ పిల్లలకు నెలకొకసారి ఇస్తారు. వీటితో పాటు 3 సం॥ నుండి 6సం॥ పిల్లలకు నెలకు 30 గ్రుడ్లు సరఫరా చేస్తారు.

ప్రభుత్వం 'బాలామృతం ప్లస్' ను కూడ రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. ఇది ఎక్కువ పోషకాలు అనగా అదనపు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు మరియు సూక్ష్మ పోషకాలతో కూడిన ఆహారం. ప్రత్యేకంగా తీవ్ర పోషకాహార లోపం, ఒక మోస్తరు పోషకాహార లోపం కలిగిన పిల్లలకు అనుబంధ ఆహారంగా సూపర్వైజర్ పర్యవేక్షణలో అందిస్తారు.

పర్యవేక్షణలో అందించే అనుబంధ ఆహార కార్యక్రమం తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మంచి ఫలితాలను రాబట్టడానికి ఉద్దేశించిన ఒక కమ్యూనిటి ఆధారిత కార్యక్రమం. NFHS-5 ప్రకారం 21.7% పిల్లలు, పోషకాల లోపం వల్ల చనిపోయే ప్రమాదం ఉన్న పిల్లలు (Wasted Children), ఇందులో 8.4% తీవ్రమైన మరణ ప్రమాదం కలిగిన పిల్లలు (Severely Wasted Children) ఉన్నారు. ప్రభుత్వం ICMR, జాతీయ పోషకాహార సంస్థ (NIN) మరియు UNICEF సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో అనుబంద ఆహార కార్యక్రమాన్ని (SSFP) డిసెంబర్ 2020లో ప్రారంభించింది. దీనిని పైలట్ ప్రాజెక్టు కింద కుమురం భీమ్ ఆసిఫాబాద్, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో చేపట్టారు. ఇది తక్కువ వ్యయం తో చేపట్టగలిగె ప్రత్యామ్నాయ కార్యక్రమం

ఈ కార్యక్రమం Supervisory Supplimentory Feeding Programme (SSFP) క్రింద ఇతర సేవలు - పిల్లల యొక్క ఎదుగుదల మరియు వైద్య సమీక్ష, అకలి పరీక్ష, పోషకాహార చికిత్స వంటి సేవల తో పాటు తీవ్రమైన పోషకాహార లోపం గల పిల్లలకు ఔషదాలు మొదలగునవి అందిస్తారు. వీటితో పాటు పోషకాహారం మరియు ఆరోగ్య విద్య, పక్షానికొకసారి అంగన్‌వాడి సందర్శన, బరువును బట్టి బాలామృతం ప్లస్ ఆహారం, SSFP నుండి డిశ్చార్జి తరువాత 6 నెలల వరకు పర్యవేక్షణ ఉంటుంది.

9.4 పోషన్ అభియాన్

మార్చి 2018లో ప్రారంభించబడిన పోషన్ అభియాన్ భారత ప్రభుత్వం యొక్క ఒక ప్రధాన కార్యక్రమం. ఇది పిల్లలలో, గర్భిణి స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులలో పోషకాహార ఫలితాలు పెంపొందించడానికి ఉద్దేశించబడింది. ఇది పోషకాహార లోపం సవరించి ఎదుగుదల లోపాన్ని తగ్గించడం, రక్త హీనత, జనన సమయంలో తక్కువ బరువు వంటి విషయాలపై దృష్టిని కేంద్రీకరిస్తుంది. ఈ కార్యక్రమాన్ని వివిధ రంగాల సమన్వయం తో మంచి సేవలు అందించడం, ICT సాంకేతికతతో పిల్లల మరియు స్త్రీల పర్యవేక్షణ, మొదటి 1000 రోజులకు ఆరోగ్య మరియు పోషకాహార సేవలు, ప్రజలను సమీకరించడం మొదలైనవి ఇందులో చేపడతారు. రాష్ట్రంలో అంగన్‌వాడి టీచర్లందరికీ ఇవ్వబడిన స్మార్ట్ ఫోన్లతో 'పోషన్ ట్రాకర్' ద్వారా లబ్దిదారులందరి సమాచారాన్ని సేకరిస్తారు.

9.5 గిరి పోషణ - పోషకాహారం పెంపొందిచడానికి ఒక వినూత్న పద్ధతి

తెలంగాణలో గిరిజన జనాభా యొక్క పోషకాహార స్థితిని పెంపొందించడానికి, గిరిజన సంక్షేమ విభాగం (TWD), 'అగ్రి బిజినెస్ అండ్ ఇన్నొవేషన్ ప్లాట్‌ఫామ్ (AIP), ఇక్రిసాట్‌తో సంయుక్తంగా గిరి పోషణ ప్రాజెక్టును ప్రారంభించింది. ఇది గిరిజన పిల్లలు, స్త్రీల యొక్క ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి చేపట్టిన ఒక నూతన పద్ధతి. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం గిరిజన సమాజానికి ఆహార విషయాల పై అవగాహన కల్పించి, 3 నుండి 6సం॥ల పిల్లలకు, స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లులకు ప్రస్తుత ఆహారానికి అదనంగా, అందుబాటులో ఉండే పోషకాహారాన్ని అనుబంధ ఆహారంగా చేర్చి గతంలో కన్నా మెరుగైన ఆహార వైవిధ్యాన్ని మరియు పోషకాహారం తీసుకునే ఏర్పాటు కొరకు కృషి చేస్తుంది.

లక్ష్యంగా పెట్టుకున్న లబ్దిదారులకు పోషకాహార వస్తు ఉత్పత్తులు అందించబడతాయి – (1) మూడు రెడి-టు-కుక్ (RTC) ఆహార ఉత్పత్తులు - మల్టీగ్రేన్ మీల్, జొవార్ మీల్, మల్టీగ్రేన్ స్వీట్‌మీల్, (2) మూడు రెడీ-టు-ఈట్ (RTE) ఆహార ఉత్పత్తులు – పీ-నట్ - సెసామి చిక్కి, పీనట్ - ప్రైడ్ గ్రామ్ చిక్కి మరియు జొవార్ బైట్స్. ఈ ఉత్పత్తులు ఇక్రిసాట్ (ICRISAT) ద్వారా అభివృద్ధి చేయబడి గుర్తింపు పొందాయి. గిరిజన మహిళలు నడిపించే FSSAI లైసెన్సు పొందిన MSME యూనిట్లు వీటిని ఉత్పత్తి చేస్తాయి. ఈ ఆహార ఉత్పతులు రెండు రకాలు (బ్రేక్ ఫాస్ట్ మరియు స్నాక్స్) గా అంగన్‌వాడి సెంటర్ల వద్ద వారంలో 6 రోజులు ప్రతి రోజు అందిస్తారు.

9.6 ప్రగతి వైపు...

విధానపరమైన సంస్కరణల ద్వారా మరియు నూతన పద్ధతులలో లక్ష్యాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి మహిళలు మరియు పిల్లల యొక్క పోషకాహారం మరియు ఆరోగ్యం పెంపొందించడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగంగా యుక్త వయస్కుల యొక్క పోషకాహారం మరియు ఆరోగ్య అంశాల పై దృష్టి కేంద్రీకరిస్తున్నది. ఈ క్రమంలో ఆరోగ్య మరియు పోషకాల కిట్లను యుక్త వయస్సు బాలికలకు వచ్చే సంవత్సరం నుండి సరఫరా చేయాలని నిర్ణయించింది. దీనికి తోడుగా వివిధ విభాగాల సమన్వయం తో ఆరోగ్యం మరియు పోషకాహార అంశాలను లక్ష్యంగా చేసుకుని పని చేస్తున్నది. రక్తహీనత ఎదుర్కోవడం, లబ్దిదారుల పై సమర్ధవంతమైన పర్యవేక్షణ మరియు అభిప్రాయ సేకరణ, సేవల అందుబాటు, నాణ్యత, పౌరుల లక్ష్యంగా ఇ-గవర్నెన్స్ లో మార్పులు మొదలైన చర్యలు ప్రభుత్వం చేపడుతుంది మరియు సిబ్బంది యొక్క సామర్థ్యాన్ని వివిధ స్థాయిలలో పెంపొందించే దిశగా ముందుకు సాగుతున్నది.

అధ్యాయం

10









విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధి

ముఖ్యాంశాలు

విద్య అనేది ప్రస్తుత తరాలను నైపుణ్యాలున్న మరియు పనిచేయగల భవిష్యత్తు శ్రామిక శక్తిగా మరియు సంపాదన సామర్థ్యంను పెంపొందించ గలిగేదిగా రూపాంతరం చెందించడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది. విద్యారంగంలో పెట్టుబడి తరతరాలుగా ఉన్న పేదరికాన్ని తొలగిస్తుంది మరియు మానవాభివృద్ధిని ప్రొత్సహిస్తుంది.

- రాష్ట్రంలో ఉన్న మొత్తం పాఠశాలలు 2019-20 లో 40,900 నుండి 2020-21 కి 41,220 కు పెరిగినవి.
- కొవిడ్-19 ఆర్థిక ప్రభావం వలన 2,35,439 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 2021-22 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలకు మారడం జరిగింది.
- 2019-20 లో తెలంగాణ రాష్ట్రంలో మూడు దశలలో మార్పు (పరివర్తన) అంటే ప్రాథమిక దశ నుండి ప్రాథమికోన్నత దశకు 98.75%, ప్రాధమికోన్నత దశ నుండి ఉన్నత పాఠశాల స్థాయికి 99.25% మరియు ఉన్నత స్థాయి నుంచి అత్యున్నత పాఠశాల స్థాయికి 74.15% ఉండగా ఇది జాతీయ సగటులు వరుసగా 92.8%, 91.4% మరియు 71.6% కన్నా ఎక్కువగా ఉన్నాయి.
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో "మన ఊరు-మన బడి / మన బస్తి-మన బడి" కార్యక్రమాన్ని జనవరి 2022 లో రూ.7,289.54 కోట్లతో ప్రభుత్వం అంకురార్పణ చేసింది. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలో రాబోయే మూడు సంవత్సరాలలో అవస్థాపన సౌకర్యాలను మెరుగుపరచడం జరుగుతుంది. దీని ద్వారా 26,067 ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల ప్రభుత్వ పాఠశాలలో 19,84,167 విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు.
- 2021-22 విద్యా సంవత్సరంలో పిల్లలకు తరగతి గది అవతల నేర్చుకునే అవకాశాలను విస్తరించడానికి రాష్ట్ర విద్యా సాంకేతిక సంస్థ (State Institute of Educational Technology-SIET) వారు తెలుగు, ఆంగ్లం మరియు ఉర్దూ మాధ్యమాలలో 2,180 డిజిటల్ పాఠాలను రూపొందించి T-SAT మరియు DDK ఛానల్ల ద్వారా ప్రసారం చేయడం వలన 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు సగటున 85% విద్యార్థులు వీక్షించడం జరిగింది.
- రాష్ట్రంలో అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం గురుకుల విద్యా సంస్థలు నెలకొల్పడం జరిగింది. గురుకుల విద్యాసంస్థల సంఖ్య 2014లో 298 నుండి 2022 వరకు 978 కి పెంచడం జరిగింది.
- 2014 నుండి ఫిబ్రవరి 2022 మధ్య 713 కళాశాలలు Telangana Academy for Skill and Knowledge (TASK) తో నైపుణ్యాల అభివృద్ధి భాగస్వామ్యం కోసం నమోదు చేసుకోవడం జరిగింది. 450 అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా 13,087 అధ్యాపకులకు మరియు 5,77,148 విద్యార్థులకు విజయవంతంగా శిక్షణ ఇవ్వడం అయింది.

10.1 మానవ అభివృద్ధి కోసం విద్య

86వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చబడిన 21A ఆర్టికల్ ఏం చెబుతోందంటే "రాజ్యం 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించాలని నిర్ణయించబడింది". ప్రాథమికోన్నత స్థాయి విద్యను పూర్తి చేసే వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను విధిగా అందించాలని, అది పొందడం పిల్లల హక్కు అని, ఉచిత మరియు నిర్బంధ విద్య (RTE) చట్టం 2009 తెలియజేస్తుంది.

అందరికీ విద్యను అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పై దృష్టి సారించింది. తెలంగాణ రాష్ట్రంలో 2020-21లో ఉన్న పాఠశాలలు మరియు కళాశాలలు రాష్ట్రం యొక్క విద్యా రేఖా చిత్రాన్ని (పటం 10.1) క్లుప్తంగా తెలుపుతుంది. వీటితో పాటు హైదరాబాదులో నలభై ప్రధాన పరిశోధన విద్యా సంస్థలు వివిధ రంగాలలో (ఫార్మా రంగం, రక్షణ రంగం, గ్రామీణాభివృద్ధి మొదలైన వాటిల్లో) పరిశోధనలను సాగిస్తున్నాయి. ఈ సంస్థలు వివిధ రంగాల పరిశోధన అవసరాలను తీర్చడమే కాకుండా సంబంధిత రంగాలకు ఎక్కువ ప్రభావం చూపగలిగిన నిపుణులను అభివృద్ధి చేస్తాయి.

రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలను నెలకొల్పడంతో పాటు నైపుణ్యాలు కలిగిన ప్రభావంతమైన ఉపాధి యోగ్యమైన యువత మరియు వ్యవస్థాపకులను తయారుచేయడానికి, పరిశ్రమలకు - విద్యకు భాగస్వామ్యం కల్పించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుంది. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి నైపుణ్యాభివృద్ధి సంస్థలను తెలంగాణ ప్రభుత్వం నెలకొల్పింది. అవి, జ్ఞాన కేంద్రాలు (TSKC), నైపుణ్యాలు మరియు జ్ఞానం కోసం తెలంగాణ అకాడమీ (TASK) మరియు పారిశ్రామిక శిక్షణ సంస్థ (ITI) లను నెలకొల్పడం జరిగింది.


10.2 పూర్వ పాఠశాల మరియు పాఠశాల విద్య

10.2.1 పూర్వ ప్రాథమిక విద్య

పూర్వపాఠశాల విద్య అనేది అధికారిక పాఠశాలలో చేరడానికి పిల్లలను ముందు గానే తయారు చేస్తుంది, పిల్లలు నేర్చుకోవడానికి అవసరమైన గట్టి పునాది వేస్తుంది. పిల్లల యొక్క భావోద్వేగాలు, సామాజిక మరియు వ్యక్తిగత వృద్ధిని చెందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తమ దృష్టి ని పూర్వపాఠశాలను రాష్ట్రమంతా మెరుగుపరచడం మీద కేంద్రీకరించింది. అంగన్ వాడి కేంద్రాలను సమర్థవంతంగా నడిపించడానికి, ఒకటొవ తరగతి పిల్లల నమోదు ప్రక్రియ సాఫీగా జరగడానికి ప్రభుత్వం ఆ కేంద్రాలను ప్రాథమిక పాఠశాల ఆవరణలో నడపడానికి నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉన్న 35,700 అంగన్వాడీ కేంద్రాలకు గాను 15,167 అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోనే నడుస్తున్నాయి. పాఠశాలలకు సొంత భవనాలు సమకూర్చడానికి ప్రత్యేక డ్రైవ్ ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పటం 10.1

2020-21 లో విద్యా సంస్థలు మరియు విద్యార్థుల నమోదు




Source: Department of Women Development & Child Welfare, Department of School Education, and Department of Higher Education, Government of Telangana

1 Enrolment figure pertains to enrolment through Degree Online Services Telangana (DOST) portal

పటం 10.2

2020-21 లో యాజమాన్యం వారిగా పాఠశాలల వర్గీకరణ



Source: Department of School Education

Table 10.1

2020-21 లో యాజమాన్యం వారిగా పాఠశాలల సంఖ్య

విద్యా సంస్థల రకాలు	ప్రైమరీ	అప్పర్ ప్రైమరీ	హై స్కూల్	మొత్తం
కేంద్ర ప్రభుత్వ	0	2	70	**72**
ప్రభుత్వ మరియు స్థానిక సంస్థలు	18,233	3,154	4,680	**26,067**
ప్రభుత్వ సంక్షేమ / గురుకుల పాఠశాలలు మరియు ఇతర రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు	1,557	113	1,756	**3,426**
ఎయిడెడ్	289	125	256	**670**
ప్రయివేటు	646	4,244	6,095	**10,985**
మొత్తం	**20,725**	**7,638**	**12,857**	**41,220**

Source: Department of School Education, Government of Telangana

పూర్వ ప్రాథమిక విద్య జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్ వర్క్ పరిధికి లోబడి వాటి యొక్క లక్ష్యాలను సాధించడానికి 2018-19 సంవత్సరంలో పూర్వ పాఠశాల పాఠ్యప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం సవరించడం జరిగింది. పాఠ్యప్రణాళిక ఫ్రేమ్ వర్క్ అనేది పిల్లవాడిలో వచ్చే వివిధ పరిణామాలైన అభిజ్ఞ (Cognitive), భౌతిక, దృష్టి మరియు భాషాపరమైన అభివృద్ధిని వేగవంతం చేయడం కొరకు ఉద్దేశింపబడి సరైనటువంటి బోధనా పరమైన సాధనాలపై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. ఈ సాధనాల వల్ల 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు అవసరమైన నైపుణ్యాలను పొంది తద్వారా పాఠశాలకు సంసిద్ధులై ఉంటారు. అంగన్వాడీ కేంద్రాల్లోని వర్కర్లు పూర్వ ప్రాథమిక విద్య బాధ్యతలతో (ECE) పాటు పౌష్టికాహారం మరియు ఆరోగ్యం బాధ్యతలను కూడా నిర్వహించవలసి ఉంటుంది. ఇది అంగన్వాడీ వర్కర్ పూర్వ ప్రాథమిక విద్యలో వెచ్చించే కాలం తగ్గిపోయి పిల్లలు నేర్చుకునే అవకాశం కోల్పోవడానికి దారితీస్తుంది. అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేసే ఒకే ఒక్క వర్కర్ పై భారాన్ని తగ్గించి కేంద్రానికి హాజరయ్యే పిల్లల అభ్యసనను కోల్పోకుండా ఉండటానికి తెలంగాణ ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్య పై దృష్టి కేంద్రీకరించడానికి అదనపు వర్కర్లను ఇవ్వడానికి పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా ప్రణాళికలు రచించింది. ఇది అభ్యసన ఫలితాలను మెరుగుపరుస్తుందని అంచనా వేయడమైంది, అంతే కాకుండా మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాఠశాలలకు సంసిద్ధులను చేస్తుంది.

10.2.2 పాఠశాల విద్య

పాఠశాల అనేది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఒక అభ్యాసన కేంద్రం, తోటి విద్యార్థులతో ఆడడం, పోట్లాడడం, స్నేహితులతో ముచ్చటించటము అందులో భాగమే. ఉదయమే అసెంబ్లి నిర్వహించడం, జాతీయ పండుగలు, ఇతర సందర్భాలలో పండుగ జరుపుకోవడం, విహార యాత్రలకు వెళ్ళడం చదువులో భాగమే. చదువులో భాగమైన ఈ కార్యక్రమాలన్నీ పాఠశాలకు అభ్యసన సమూహం అనే లక్షణాన్ని చేకూరుస్తాయి. (NCF – 2005) 2020-21 విద్యా సంవత్సరంలో Covid-19 పాఠశాలలను మూసివేసేటట్టు చేసింది, పాఠశాలలో ఉండే ఒక క్రమ బద్ధ విధానాన్ని చెరిపేసింది. రాష్ట్ర విద్యా సాంకేతిక సంస్థ (స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజి – SIET) వారు తెలుగు, ఆంగ్లం మరియు ఉర్దూ మాధ్యమాల్లో 2180 డిజిటల్ పాఠాలను రూపొందించి TSAT మరియు డిడికే ఛానల్ ల ద్వారా ప్రసారం చేయడం వలన మూడవ తరగతి నుంచి పదో తరగతి వరకు సగటున 85 శాతం విద్యార్థులు ఈ పాఠాలను వీక్షించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలను జులై 2021 నుండి పునఃప్రారంభించడం జరిగింది.

2020-21 నాటికి రాష్ట్రంలో 41,220 పాఠశాలలు ఉన్నాయి వాటిలో 71 శాతం రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక సంస్థల యాజమాన్యంలో నడిపిస్తున్నాయి. 26.6 శాతం పాఠశాలలు ప్రైవేటు యాజమాన్యం కింద ఉన్న 1.6 శాతం పాఠశాలలు (Aided) ప్రభుత్వ సహాయంతో నడిచేవి కాగా, ఒక శాతం కన్నా


పటం 10.3

జిల్లాల వారిగా 2020-21 సంవత్సరానికి అంచనా వేసిన జనాభా ప్రకారం లక్ష మందికి అందుబాటులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలలు

రాష్ట్ర సగటు **84**

లక్ష జనాభా కు పాఠశాలలు

0 to 50 | 51 to 88 | 89 to 105 | 106 to 117 | 118 to 160



జిల్లాలు	లక్ష జనాభా కు పాఠశాలలు	ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల సంఖ్య
కుమరం భీమ్	160	720
ములుగు	133	353
మెదక్	133	898
వికారాబాద్	130	1,054
మహబూబాబాద్	129	898
నిర్మల్	117	735
కామారెడ్డి	117	1,011
జయశంకర్ – భూపాలపల్లి	114	430
భద్రాది – కొత్తగూడెం	111	1,064
ఆదిలాబాద్	109	677
నాగర్ కర్నూల్	109	825
సిద్దిపేట	107	976
జనగాం	105	508
మహబూబ్ నగర్	104	835
యాదాద్రి – భువనగిరి	103	712
నల్గొండ	103	1,483
నారాయణ్ పేట్	102	500

జిల్లాలు	లక్ష జనాభా కు పాఠశాలలు	ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల సంఖ్య
వనపర్తి	102	518
వరంగల్ రూరల్	99	645
రాజన్న సిరిసిల్ల	97	489
మంచిర్యాల	97	714
సూర్యాపేట	96	950
ఖమ్మం	96	1,215
సంగారెడ్డి	95	1,262
జోగులాంబ – గద్వాల్	88	461
జగిత్యాల	88	783
నిజామాబాద్	82	1,156
పెద్దపల్లి	75	548
కరీంనగర్	71	651
రంగారెడ్డి	62	1,309
వరంగల్ అర్బన్	50	492
మేడ్చల్ – మల్కాజ్గిరి	23	505
హైదరాబాద్	20	690

Note: Districts arranged in descending order of schools per lakh population.
Source: Department of School Education, Government of Telangana


పటం 10.4

జిల్లాల వారిగా, 2020-21 సంవత్సరానికి అంచనా వేసిన జనాభా ప్రకారం లక్ష మందికి అందుబాటులో ఉన్న ప్రైవేటు పాఠశాలలు (ఎయిడెడ్ మరియు అన్-ఎయిడెడ్)

రాష్ట్ర సగటు **37**

లక్ష జనాభా కు ప్రయివేటు పాఠశాలలు

16 to 20 | 21 to 26 | 27 to 29 | 30 to 36 | 37 to 66




జిల్లాలు	లక్ష జనాభా కు ప్రయివేటు పాఠశాలలు	ప్రయివేటు పాఠశాలల సంఖ్య
మేడ్చల్ – మల్కాజ్గిరి	66	1,443
రంగారెడ్డి	64	1,364
హైదరాబాద్	61	2,131
వరంగల్ రూరల్	49	318
నిజామాబాద్	36	507
వరంగల్ అర్బన్	34	336
జగిత్యాల	34	307
కరీంనగర్	33	301
నిర్మల్	33	206
మహబూబ్ నగర్	33	266
సంగారెడ్డి	33	443
నల్గొండ	31	442
వనపర్తి	31	156
మంచిర్యాల	31	227
నారాయణ్ పేట్	29	140
సూర్యాపేట	27	266
కుమరం భీమ్	27	123

జిల్లాలు	లక్ష జనాభా కు ప్రయివేటు పాఠశాలలు	ప్రయివేటు పాఠశాలల సంఖ్య
ఖమ్మం	26	324
రాజన్న సిరిసిల్ల	25	125
భద్రాది – కొత్తగూడెం	24	228
యాదాద్రి – భువనగిరి	24	166
వికారాబాద్	24	196
ఆదిలాబాద్	24	151
జోగులాంబ – గద్వాల్	24	128
పెద్దపల్లి	24	178
సిద్దిపేట	23	212
నాగర్ కర్నూల్	23	177
జనగాం	20	95
కామారెడ్డి	20	175
జయశంకర్ – భూపాలపల్లి	19	70
మహబూబాబాద్	19	132
ములుగు	18	47
మెదక్	16	109

Note: Districts arranged in descending order of schools per lakh population.
Source: Department of School Education, Government of Telangana

పటం 10.5

సంవత్సరాల వారీగా, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలలో నమోదు శాతం



Source: Department of School Education, Government of Telangana

తక్కువ పాఠశాలను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి (పటం10.2). క్లుప్తంగా యాజమాన్యాలు మరియు గ్రేడ్ల వారిగా పాఠశాల వర్గీకరణ (పట్టిక 10.1).

రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక సంస్థలు 26,067 పాఠశాలలను కలిగి ఉన్నాయి (పటం 10.3). ప్రైవేటు ఎయిడెడ్ మరియు అన్ ఎయిడెడ్ పాఠశాలలు 11,655 ఉన్నాయి (పటం 10.4). లో చూడవచ్చు.

10.2.2.1 పాఠశాలలో నమోదు

రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలో కలిపి 60.47 లక్షల మంది విద్యార్థులు 2021-22 సంవత్సరంలో నమోదు కావడం జరిగింది. ఇందులో 53.71 శాతం ప్రైవేటు పాఠశాలల్లో నమోదు అయితే 46.29 శాతం మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యారు. అయితే నవంబర్ 2021 వరకు కోవిడ్ ప్రభావం వల్ల చితికిపోయిన కుటుంబాలు తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు మార్చారు. అట్టి పిల్లల సంఖ్య 2,35,439 గా నమోదు అయింది. ప్రభుత్వ పాఠశాలలలో 2020-21 లో విద్యార్థుల శాతం 44.9 గా ఉంటే 2021-22 లో 46.29 శాతం గా ఉంది (పటం - 10.5).

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి రాష్ట్రం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల బోధన మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం, కమ్యూనికేషన్ లాంటి నైపుణ్యాలు అందించడం జరిగింది.

పాఠశాల విద్యలో, ప్రాథమిక దశ మినహాయిస్తే మిగతా అన్ని దశలలో బాలురు 1,79,322 మంది ఎక్కువగా నమోదు కావడం జరిగింది. నమోదులో బాలుర నిష్పత్తి ఎక్కువగా ఉంది. వివిధ స్థాయిలలోని విద్య లో లింగ వారీగా నమోదు వివరాలు పట్టిక 10.2 లో చూడవచ్చు.

2020-21 సంవత్సరంలో అన్ని రకాల పాఠశాలలో మొత్తం నమోదు అయిన బాలురలో 48.9% బాలురు వెనుకబడిన తరగతుల నుండి (BC), 23.4% సాధారణ వర్గం (OC)

Table 10.2


2020-21 లో తెలంగాణ లో లింగాల వారీ గా, విద్య యొక్క స్థాయి ప్రకారం నమోదు

	Enrolment of Boys	Enrolment of Girls	**Total Enrolment**	Share of Girls Enrolment compared to Boys (%)
Primary	4,75,831	490,587	**9,66,418**	**50.76**
Upper Primary	4,31,699	389,488	**8,21,187**	**47.43**
High Schools	22,06,097	20,54,230	**42,60,327**	**48.22**
Total	**31,13,627**	**29,34,305**	**60,47,932**	**48.52**

Source: Department of School Education, Government of Telangana

పటం 10.6

సామాజిక వర్గాల వారీగా 2020-21 లో అన్నీ పాఠశాలలో, బాలుర మరియు బాలికల నమోదు




Source: Department of School Education , Government of Telangana

నుండి, 16.78% షెడ్యూల్డ్ కులాలు (SCs) నుండి, మరియు 10.98 శాతం షెడ్యూల్డ్ జాతుల (STs) నుండి ఉన్నారు. అదే సంవత్సరానికి మొత్తం నమోదైన బాలికలలో వెనుకబడిన తరగతుల వారి నుండి 48.9%, సాధారణ వర్గం నుండి 23.2% షెడ్యూల్డ్ కులాల నుండి 17.1%, మరియు షెడ్యూల్డ్ జాతులు నుండి 10.7% బాలికలు ఉన్నారు (పటం 10.6).

పటం 10.7

సాధారణ కేటగిరి రాష్ట్రాలలో ప్రాథమిక పాఠశాలల యందు GER




Source: UDISE 2019-20

10.2.2.2 స్థూల నమోదు నిష్పత్తి (GER)

2020-21 విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలోని బాలుర GER 110.20 ఉండగా బాలికలది 111.08 ఉన్నది. అదేవిధంగా ప్రాథమికోన్నత పాఠశాలలో బాలురది 104.35, బాలికలు 103.07. GER 100 కన్నా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది, ఇది విద్యార్థులు నేర్చుకునే స్థాయిని బట్టి వయసుల వారి సమూహాలందరికీ రాష్ట్ర ప్రభుత్వం విద్యావకాశాలను కల్పించే సామర్థ్యాన్ని సూచిస్తుంది. UDISE (Unified District Information System for Education) 2019-20 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల GER (111.9) ఉండి ఇది జాతీయ సగటు కంటే (102.7) ఎక్కువగా ఉంది. దేశంలో సాధారణ కేటగిరి రాష్ట్రాలలో తెలంగాణ, పశ్చిమ బెంగాల్ (113.3) రాష్ట్రం తరువాత రెండవ స్థానంలో నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ప్రాథమిక స్థాయిలో అత్యధిక స్థానంలో ఉన్నది. (పటం 10.7). ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా తెలంగాణ GER (97.4) జాతీయ సగటు (89.7) కంటే ఎక్కువగా ఉన్నది. దేశంలో సాధారణ కేటగిరి రాష్ట్రాలలో, తెలంగాణ ఐదవ ర్యాంకులో మరియు దక్షిణాది రాష్ట్రాల్లో రెండవ ర్యాంకులో ఉన్నది (పటం 10.8).

పటం 10.8


సాధారణ కేటగిరి రాష్ట్రాలలో ప్రాథమికోన్నత పాఠశాలల యందు GER



Source: UDISE 2019-20

పటం 10.9

2019-20 లో పాఠశాలలలో మౌలిక వసతుల శాతం



Source: UDISE 2019-20

10.2.2.3 పాఠశాలలో అవస్థాపక సౌకర్యాలు

నాణ్యమైన మౌలిక సదుపాయాలు అనేవి మంచి అభ్యాసనా వాతావరణాన్ని పెంపొందిస్తాయి మరియు పిల్లల భద్రతకు దోహదపడతాయి. అవి విద్యార్థుల అభ్యాసన ఫలితాలను మరియు ధారణను అనుకూలంగా ప్రభావితం చేస్తాయి. UDISE (2019-20) అనుసరించి ఆ సౌకర్యాల కల్పనలో తెలంగాణ రాష్ట్రం జాతీయ సగటు (కంటే పాఠశాలలో విద్యుత్, పనిచేసే శౌచాలయాల సౌకర్యం, గ్రంథాలయాలు మరియు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ర్యాంపుల వంటి సూచికలలో) బాగా ముందుంది (పటం-10.9).

రాష్ట్రంలో 2019-20 లో రక్షిత త్రాగునీటి సౌకర్యం ఉన్న పాఠశాలలు 92.45 శాతం, కంప్యూటర్ సౌకర్యం ఉన్న పాఠశాలలు 20.81 శాతం మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల సౌకర్యాలతో ఉన్న పాఠశాలలు 2.4 శాతం ఉండి అవి 2020-21 నాటికి వరుసగా 95.6%, 34.3% మరియు 6.25% కి పెరగడం జరిగింది.

10.2.2.4 కోవిడ్-19 కాలంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఆర్థిక సాయం


అనుకోకుండా వచ్చిన కోవిడ్-19 మహమ్మారి దృష్ట్యా మన రాష్ట్రంలోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయులకు మరియు బోధనేతర సిబ్బందికి ప్రతినెల మేలు రకమైన బియ్యం 25 కిలోలు మరియు రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరిగింది (1 ఏప్రిల్ నుండి జూన్ 2021).

10.2 2.5 పరివర్తన రేటు (ట్రాన్సిషన్ రేట్స్)

పరివర్తన రేటు అనేది ఒక తరగతి నుండి మరో తరగతికి నమోదైన మొత్తం విద్యార్థులు ఎంత శాతం ముందుకు సాగుతున్నారని తెలిపేది. 2019-20 సంవత్సరంలో జాతీయ సగటు కన్నా రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో పరివర్తన రేటు

పటం 10.10

2019-20 లో పాఠశాలల యందు విద్య యొక్క స్థాయిల మధ్య పరివర్తన (తరువాతి తరగతికి మరే) రేట్లు



Source: UDISE 2019-20

Box 10.1

మన ఊరు-మనబడి / మనబస్తీ-మనబడి:

అభ్యాస ఫలితాల మీద పాఠశాల భౌతిక వాతావరణం యొక్క ప్రభావం సానుకూల సహ సంబంధం కలిగి ఉన్నదని పరిశోధనలు తెలుపుతున్నాయి లాటిన్ అమెరికాలో చేసిన అధ్యయనాలు ఏమి చెబుతున్నాయి అంటే కనీస సౌకర్యాలు అయిన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుధ్య కాలువలు లేక పోవడానికి హింస, విచక్షణ మరియు నేర్చుకోవడానికి మరిమిత అవకాశానికి సంభందం ఉన్నదని తెలుపుతున్నాయి. అంతేకాకుండా అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం, భౌతిక అభ్యసన వాతావరణం మెరుగుపరచడం అనేది విద్యార్థుల నమోదును, నిలుపుదలను మరియు సమానత్వాన్ని ప్రోత్సహిస్తాయి.

పిల్లల స్నేహపూర్వక విద్యా వసతుల అందుబాటు, గాలి వెలుతురు ఉన్న తరగతి గదులు మరియు వినోద ప్రదేశాలు పిల్లల్లో నమ్మకాన్ని చొప్పిస్తాయి. విద్యార్థులకు వారి విద్యాసంస్థలకు ఉన్న విలువ మరియు వాటికున్న ప్రాతినిధ్య స్థానాన్ని తెలుపుతుంది. తెలంగాణ ప్రభుత్వం 2021-22 సంవత్సరం నుండి మూడు సంవత్సరాల్లో ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలలు మౌలిక సౌకర్యాల సమగ్రాభివృద్ధి కొరకు అదనపు తరగతి గదులు, మరమ్మతులు, అవసరమైన ఫర్నీచర్, మరుగుదొడ్లు మరియు డిజిటల్ తరగతి గదుల్లాంటి ఇతర సౌకర్యాలు కల్పించాలని 'మన ఊరు – మనబడి / మన బస్తి – మనబడి' అనే ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రకటించడం జరిగింది. ఈ పథకం కింద 26,067 ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలలో 19,84,167 విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు.

ఈ పథకం కొరకు ప్రభుత్వం 7,289.54 కోట్ల రూపాయలను కేటాయించింది. పనులన్నీ కూడా పాఠశాల నిర్వహణ కమిటీ (SMCs) ల ద్వారా అమలు చేయడం జరుగుతుంది. అది ప్రస్తుతం నిర్దేశించ బడిన ఆర్థిక పరిమితులకు లోబడి ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం ద్వారా, పారదర్శకంగా మరియు త్వరితగతిన అమలు చేయడం, ఏ పనైనా పైన నిర్దేశించిన పరిమితులకు లోబడి జిల్లా కలెక్టర్ ప్రక్రియను అనుసరిస్తూ చేపడతారు. అదనంగా ప్రతి ఎమ్మెల్యే & ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 'నియోజకవర్గ అభివృద్ధి నిధుల' నుండి రెండు కోట్ల రూపాయలను 'మన ఊరు మనబడి – మనబస్తి మనబడి' పథకం కింద స్థానిక ప్రభుత్వ పాఠశాలలో / అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు మెరుగుపరచడం కోసం ఖర్చు చేయడం జరుగుతుంది.


2021-22 సంవత్సరం నుండి 3,497 కోట్ల రూపాయల అంచనా బడ్జెట్ మొదటి దశ క్రింద 35 శాతం పాఠశాలను (9123) మండలం ను యూనిట్ గా తీసుకుని, ఎక్కువ నమోదు కలిగిన అన్ని రకాల పాఠశాల నుండి షార్ట్ లిస్ట్ చేసి, అందులో వసతులు మెరుగుపరుస్తారు.

Reference

Peter Barett, Alberto Trevas et al, The Impact of School Infrastructure on Learning 2019 and the G.O.Ms.No. 4, dated 3-2-2022, School Education Department, GoTS

పటం 10.11

2019-20 లో పాఠశాలల యందు బాలికల విద్య యొక్క స్థాయిల మధ్య పరివర్తన (తరువాతి తరగతికి మరే) రేట్లు



Source: UDISE 2019-20

(ట్రాన్సిషన్ రేట్) ఎక్కువగా ఉన్నది. రాష్ట్ర పరివర్తన రేటు ప్రాథమిక నుండి ప్రాథమికోన్నతకు జాతీయ సగటు కన్నా 5.95 శాతం పాయింట్లు ఎక్కువగా ఉన్నది. ప్రాథమికోన్నత నుండి సెకండరీ కి జాతీయ సగటు కన్నా 7.85 శాతం పాయింట్లు ఎక్కువగా ఉన్నది, మరియు సెకండరీ నుండి ఇంటర్మీడియట్ కి జాతీయ సగటు కన్నా 2.55 శాతం ఎక్కువగా ఉన్నది (పటం-10.10).


2019-20 లో బాలికల పరివర్తన రేటు ప్రాథమిక నుండి ప్రాథమికోన్నత (99.47%), ప్రాథమికోన్నత నుండి ఉన్నత (99.68%) మరియు ఉన్నత నుండి ఇంటర్మీడియట్ కి (77.71%). ఇవి జాతీయ సగటు పరివర్తన రేటులైన వరసగా 93.09%, 89.92% మరియు 73.09% కన్నా ఎక్కువ గా ఉన్నాయి. (పటం 10.11).

10.3 కనీస అక్షర మరియు గణిత సామర్థ్యాలు (FLN):

అభ్యసన ఫలితాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అది పునాది గ్రేడులన్నింటిలో ఒక ముఖ్య సూచికగా ఉన్నది. 'జాతీయ సాధన సర్వే 2017' ప్రకారం, మూడో తరగతి భాషలో విద్యార్థుల సగటు సాధన బాగున్నటువంటి మొదటి 5 రాష్ట్రాల సాధన 72% తో ఉత్తరాఖండ్ 5వ ర్యాంకు మరియు 78% తో ఆంధ్రప్రదేశ్ మొదటి

పటం 10.12

NSA 2017 ప్రకారం జిల్లాల వారిగా గణితం లో మూడవ తరగతి విద్యార్థుల యొక్క సగటు పనితీరు




Source: National Achievement Survey 2017

ర్యాంకుల మధ్య మారుతూ ఉంది. ఇది మూడో తరగతి పునాది అక్షరాస్యతను 25 శాతం విద్యార్థులు దేశం మొత్తంలో సాధించ లేదని తెలుపుతుంది. అదేవిధంగా మూడవ తరగతి గణితం లో విద్యార్థుల సాధన అత్యధికంగా ఉన్న ఐదు రాష్ట్రాలలో 70 శాతం తో పశ్చిమ బెంగాల్ 5వ ర్యాంకు మరియు 74 శాతం తో కర్ణాటక మొదటి ర్యాంకుల మధ్య మారుతూ ఉన్నాయి. ఇది మూడవతరగతి గణితం లో తగిన కనీస సామర్థ్యాలను దేశం మొత్తం లో 30 శాతం మంది విద్యార్థులు నేర్చుకోలేదని తెలుపుతుంది. తెలంగాణ మూడవ తరగతి గణితం లో 68.5% విద్యార్థుల సగటు సాధనలో దేశం లోనే ఆరో స్థానంలో నిలిచింది (పటం 10.2).

తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 30 జిల్లాలు గణితంలో 70 శాతం పైపడి సాధించినాయి. (పటం 10.13). రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఒక్క అదిలాబాద్ జిల్లా తప్ప గణితంలో 60

పటం 10.13

NAS 2017 ప్రకారం జిల్లాల వారిగా గణితం లో మూడవ తరగతి విద్యార్థుల యొక్క సగటు పనితీరు



రాష్ట్ర సగటు **68.3%**


District	Average performance (%)
సిద్దిపేట	76.0
వనపర్తి	75.6
జనగాం	75.5
ఖమ్మం	75.1
మేడ్చల్ – మల్కాజ్గిరి	74.1
మంచిర్యాల	73.6
వరంగల్ అర్బన్	73.3
రంగారెడ్డి	72.5
రాజన్న సిరిసిల్ల	71.8
నల్గొండ	71.4
హైదరాబాద్	71.2
సంగారెడ్డి	70.7
నిర్మల్	70.4
వికారాబాద్	70.3
జగిత్యాల	68.5
మహబూబాబాద్	67.7

District	Average performance (%)
పెద్దపల్లి	66.8
భద్రాది – కొత్తగూడెం	66.8
మహబూబ్ నగర్	66.5
కామారెడ్డి	66.3
నిజామాబాద్	66.1
వరంగల్ రూరల్	66.0
సూర్యాపేట	66.0
జయశంకర్ – భూపాలపల్లి	65.7
యాదాద్రి – భువనగిరి	65.3
జోగులాంబ – గద్వాల్	64.9
కరీంనగర్	63.9
మెదక్	63.7
కుమరం భీమ్	60.8
నాగర్ కర్నూల్	60.5
ఆదిలాబాద్	51.1

Note: 1. Districts arranged in descending order of average performance. 2. NAS 2017 was conducted before Mulugu and Narayanpet districts were formed. Here, they are shown as part of the districts they were created from (Jayashankar and Mahabubnagar, respectively).
Source: National Achievement Survey, 2017

పటం 10.14

NAS 2017 ప్రకారం జిల్లాల వారిగా భాష లో మూడవ తరగతి విద్యార్థుల యొక్క సగటు పనితీరు



రాష్ట్ర సగటు **67.3%**


District	Average performance (%)
సిద్దిపేట	76.7
వనపర్తి	75.6
రంగారెడ్డి	75.3
మంచిర్యాల	74.5
ఖమ్మం	74.1
హైదరాబాద్	73.5
సంగారెడ్డి	73.4
జనగాం	73.4
నల్గొండ	71.6
వరంగల్ అర్బన్	71.6
నిర్మల్	71.4
కామారెడ్డి	70.1
రాజన్న సిరిసిల్ల	70.0
మేడ్చల్ – మల్కాజ్గిరి	69.9
నిజామాబాద్	69.0
వికారాబాద్	68.1

District	Average performance (%)
మహబూబాబాద్	67.3
భద్రాది – కొత్తగూడెం	66.2
సూర్యాపేట	65.7
జయశంకర్–భూపాలపల్లి	64.4
మహబూబ్ నగర్	64.2
మెదక్	63.4
కరీంనగర్	63.1
నాగర్ కర్నూల్	62.7
జగిత్యాల	62.1
జోగులాంబ – గద్వాల్	61.4
యాదాద్రి – భువనగిరి	60.7
పెద్దపల్లి	60.5
కుమరం భీమ్	59.2
వరంగల్ రూరల్	59.0
ఆదిలాబాద్	50.5

Note: 1. Districts arranged in descending order of average performance. 2. NAS 2017 was conducted before Mulugu and Narayanpet districts were formed. Here, they are shown as part of the districts they were created from (Jayashankar and Mahabubnagar, respectively).
Source: National Achievement Survey, 2017

పటం 10.15

NAS 2017 ప్రకారం జిల్లాల వారిగా గణితం లో ఐదవ తరగతి విద్యార్థుల యొక్క సగటు పనితీరు



రాష్ట్ర సగటు **56.3%**

District	Average performance (%)
ఖమ్మం	66.0
మంచిర్యాల	64.1
మేడ్చల్ – మల్కాజ్గిరి	63.7
జనగాం	63.3
సంగారెడ్డి	63.1
సిద్దిపేట	62.5
రంగారెడ్డి	60.6
హైదరాబాద్	60.3
వనపర్తి	59.7
పెద్దపల్లి	59.6
రాజన్న సిరిసిల్ల	59.4
నిజామాబాద్	59.2
మహబూబ్ నగర్	58.4
సూర్యాపేట	57.0
నల్గొండ	56.8
వరంగల్ అర్బన్	56.8

District	Average performance (%)
కరీంనగర్	56.6
వికారాబాద్	55.9
జగిత్యాల	55.0
వరంగల్ రూరల్	55.0
నాగర్ కర్నూల్	53.7
భద్రాది – కొత్తగూడెం	53.4
యాదాద్రి – భువనగిరి	52.5
నిర్మల్	51.8
కామారెడ్డి	51.0
మెదక్	51.0
జయశంకర్–భూపాలపల్లి	50.9
జోగులాంబ – గద్వాల్	50.5
మహబూబాబాద్	49.9
కుమరం భీమ్	48.5
ఆదిలాబాద్	40.9


Note: 1. Districts arranged in descending order of average performance. 2. NAS 2017 was conducted before Mulugu and Narayanpet districts were formed. Here, they are shown as part of the districts they were created from (Jayashankar and Mahabubnagar, respectively).
Source: National Achievement Survey, 2017

శాతం పైబడి సాధించాయి. మూడో తరగతి భాష సగటు సాధన లో 67.7 శాతం తో తెలంగాణ జాతీయ సగటు సాధన 67% కన్నా స్వల్పంగా ఎక్కువుంది. 3వ తరగతి భాషలో తెలంగాణ లోని 31 జిల్లాలకు గాను 13 జిల్లాలు 70 శాతం పైబడి సాధించినాయి (పటం 10.14). సిద్దిపేట జిల్లా భాష మరియు గణితం రెండిట్లోనూ మంచి పనితీరు కనబర్చిన జిల్లాగా ఉంది.

పిల్లలకు కనీస అక్షర మరియు గణిత సామర్థ్యాలు (FLN) నేర్పించాల్సిన అవసరం గురించి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం FLN ను మెరుగుపరచడానికి రాష్ట్రవ్యాప్తంగా మదింపు మరియు నివారణ పథకాన్ని ప్రారంభించింది. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులందరికీ సంవత్సరంలో రెండుసార్లు (ఏ.బి.సి Attainment of Basic Competencies) - ప్రాథమిక సామర్థ్యాల సాధన) లను ABC మదింపు చేయడం జరిగింది. ఇది ఎనిమిదో తరగతి వరకు ఉన్న పిల్లలందరిలో ఉన్న FLN నైపుణ్యాలను అవగాహన చేసుకోవడానికి మూల్యాంకనం చేయడానికి తోడ్పడింది. ఈ మదింపులో ఏ పిల్లల కైతే సామర్థ్యాలను సాధించడానికి అదనపు సహాయం అవసరం అవుతుందో వారి కోసం భాష మరియు గణితంలో 45 నుండి 60 రోజుల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలందరిలో పఠనా నైపుణ్యాలను పెంపొందించడానికి 2021 సెప్టెంబర్ నుండి పఠనా సవాలును ప్రారంభించారు. విద్యార్థులు చదవడం అనేది ప్రాథమిక సామర్థ్యంతో పాటు స్వతంత్రంగా చదవడం చదివే అలవాటును దృడపరచడం అనే లక్ష్యంతో ప్రభుత్వం READ (రీడ్, ఎంజాయ్ అండ్ డెవలప్) చదువు, ఆనందించు మరియు అభివృద్ధి చెందు అనే 100 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించింది. అన్ని పాఠశాలలో 1-9 తరగతి విద్యార్థుల కోసం 'చదవడం' ప్రచారాన్ని 2022 ఫిబ్రవరి నుండి ప్రారంభించినారు. క్లిష్టమైన అభ్యసన ఫలితాలను గుర్తించడానికి మరియు వాటి కొలిచే సూచికలను నిర్ణయించడానికి భాష మరియు గణిత పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్వర్క్ ను అదనంగా ఖరారు చేశారు.

పటం 10.16

NAS 2017 ప్రకారం జిల్లాల వారిగా భాష లో ఐదవ తరగతి విద్యార్థుల యొక్క సగటు పనితీరు



రాష్ట్ర సగటు **56.6%**


District	Average performance (%)
మేడ్చల్ – మల్కాజ్గిరి	66.8
మంచిర్యాల	65.4
జనగాం	64.3
సంగారెడ్డి	61.6
హైదరాబాద్	61.5
ఖమ్మం	60.8
రంగారెడ్డి	60.5
నిజామాబాద్	60.4
సిద్దిపేట	60.0
వనపర్తి	60.0
వరంగల్ అర్బన్	58.6
రాజన్న సిరిసిల్ల	58.4
మహబూబ్ నగర్	58.0
కరీంనగర్	57.8
నాగర్ కర్నూల్	56.7
సూర్యాపేట	56.0

District	Average performance (%)
పెద్దపల్లి	55.8
వికారాబాద్	55.8
నల్గొండ	55.3
భద్రాది – కొత్తగూడెం	55.2
నిర్మల్	54.4
కామారెడ్డి	53.9
జగిత్యాల	53.2
జోగులాంబ – గద్వాల్	53.2
జయశంకర్ – భూపాలపల్లి	53.1
వరంగల్ రూరల్	52.4
మహబూబాబాద్	51.7
మెదక్	50.7
యాదాద్రి – భువనగిరి	50.3
కుమరం భీమ్	49.8
ఆదిలాబాద్	43.0

Note: 1. Districts arranged in descending order of average performance. 2. NAS 2017 was conducted before Mulugu and Narayanpet districts were formed. Here, they are shown as part of the districts they were created from (Jayashankar and Mahabubnagar, respectively).
Source: National Achievement Survey, 2017

పటం 10.17

NAS 2017 ప్రకారం జిల్లాల వారిగా గణితం లో ఎనిమిదొవ తరగతి విద్యార్థుల యొక్క సగటు పనితీరు



రాష్ట్ర సగటు **37.1%**


District	Average performance (%)
ఆదిలాబాద్	31.0
జయశంకర్ – భూపాలపల్లి	31.3
భద్రాది – కొత్తగూడెం	32.3
మహబూబాబాద్	33.2
వరంగల్ రూరల్	33.5
సూర్యాపేట	33.9
నల్గొండ	35.1
కుమరం భీమ్	35.2
జగిత్యాల	35.3
యాదాద్రి – భువనగిరి	35.4
కరీంనగర్	35.9
నాగర్ కర్నూల్	35.9
మెదక్	36.0
వికారాబాద్	36.1
మేడ్చల్ – మల్కాజ్గిరి	36.4
వనపర్తి	36.6

District	Average performance (%)
జనగాం	37.6
జోగులాంబ – గద్వాల్	37.7
మహబూబ్ నగర్	38.1
రాజన్న సిరిసిల్ల	38.2
పెద్దపల్లి	38.6
హైదరాబాద్	38.7
ఖమ్మం	38.9
వరంగల్ అర్బన్	38.9
నిర్మల్	40.0
మంచిర్యాల	40.7
రంగారెడ్డి	40.7
కామారెడ్డి	41.2
నిజామాబాద్	41.5
సంగారెడ్డి	42.1
సిద్దిపేట	46.5

Note: 1. Districts arranged in descending order of average performance. 2. NAS 2017 was conducted before Mulugu and Narayanpet districts were formed. Here, they are shown as part of the districts they were created from (Jayashankar and Mahabubnagar, respectively).
Source: National Achievement Survey, 2017

పటం 10.18

NAS 2017 ప్రకారం జిల్లాల వారిగా భాషలో ఎనిమిదొవ తరగతి విద్యార్థుల యొక్క సగటు పనితీరు



రాష్ట్ర సగటు **52.6%**

District	Average performance (%)
మంచిర్యాల	58.1
హైదరాబాద్	56.9
సిద్దిపేట	56.5
వరంగల్ అర్బన్	55.7
కరీంనగర్	55.2
నిర్మల్	54.9
పెద్దపల్లి	54.8
సంగారెడ్డి	54.6
నిజామాబాద్	54.6
వనపర్తి	54.5
రంగారెడ్డి	54.1
ఖమ్మం	54.1
మేడ్చల్ – మల్కాజ్గిరి	53.5
జగిత్యాల	53.4
జనగాం	53.3
భద్రాది – కొత్తగూడెం	53.2

District	Average performance (%)
కుమరం భీమ్	53.1
జయశంకర్–భూపాలపల్లి	52.6
రాజన్న సిరిసిల్ల	52.5
కామారెడ్డి	52.2
మహబూబ్ నగర్	52.2
వరంగల్ రూరల్	51.5
వికారాబాద్	51.5
నాగర్ కర్నూల్	50.8
జోగులాంబ – గద్వాల్	50.6
సూర్యాపేట	50.4
నల్గొండ	49.6
యాదాద్రి – భువనగిరి	48.1
మహబూబాబాద్	47.6
మెదక్	47.3
ఆదిలాబాద్	43.6

Note: 1. Districts arranged in descending order of average performance. 2. NAS 2017 was conducted before Mulugu and Narayanpet districts were formed. Here, they are shown as part of the districts they were created from (Jayashankar and Mahabubnagar, respectively).
Source: National Achievement Survey, 2017

10.4 తెలంగాణలో అభ్యాసన ఫలితాలు

దేశం మొత్తం మీద విద్యార్థుల అభ్యాసన ఫలితాలను అంచనా వేయడానికి భారత ప్రభుత్వం జాతీయ సాధన సర్వే నిర్వహించడం జరిగింది.

ఈ సర్వేలో విద్యార్థి సాధనను భాష, గణితం మరియు పర్యావరణ శాస్త్రంలలో అంచనా వేయటం జరిగింది. మూడో తరగతిలో కనీస అక్షర మరియు గణితాన్ని కొలవడం కంటే ఐదు మరియు ఎనిమిదో తరగతులలో విద్యార్థుల సాధన కీలకం. ఐదు మరియు ఎనిమిదవ తరగతులు పాఠ్య ప్రణాళిక మరియు పరివర్తన కోణాల్లో ముఖ్యమైనవి.

ఐదో తరగతి తెలంగాణ విద్యార్థులు గణిత సాధనలో 57 శాతం తో జాతీయ సగటు 53 శాతం కంటే ముందున్నారు. జిల్లాల వారీగా సాధన చూస్తే అదిలాబాద్ అత్యల్ప సగటు సాధనతో (40.9 శాతం) ఉండగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అత్యధిక సాధనతో (63.7 శాతం) తో ముందుంది. అదిలాబాదు, కుమరం భీమ్ మరియు మహబూబాబాద్ మినహాయిస్తే మిగతా అన్నీ జిల్లాలు 50 శాతం పైపడి సాధించారు. (పటం 10.15).

భాష సాధనలో అత్యల్పంగా ఆదిలాబాద్ జిల్లా ఐదవ తరగతి విద్యార్థులు (43 శాతం) ఉండగా, మేడ్చల్-మల్కాజ్గిరి అత్యధికంగా (67 శాతం) ఉన్నాయి. ఆదిలాబాద్ మరియు కుమురం భీమ్ జిల్లాలు మినహాయిస్తే మిగతా అన్ని జిల్లాలు 50 శాతం పైగా సాధించాయి (పటం 10.16).

ఎనిమిదో తరగతి విద్యార్థులకు సంబంధించి భాష మరియు గణిత సాధనలో అదిలాబాద్ జిల్లానే అత్యల్పంగా (వరుసగా 31 శాతం మరియు 43.6 శాతం)తో నిలిచింది. అత్యధికంగా

Table 10.3

తరగతులు మరియు లింగాల వారిగా వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయుల సంఖ్య (అన్ని యాజమన్యాలలో)


	Male	Female	Total
Total	**1,31,671**	**1,73,926**	**3,05,597**
Pre Primary only	108	1,120	1,228
Pre Primary & Primary	1,305	4,798	6,103
Primary Only	35,554	62,256	97,810
Primary & Upper Primary	10,217	22,921	33,138
Upper Primary only	9,449	17,158	26,607
Upper Primary & Secondary	37,507	33,864	71,317
Secondary only	15,633	19,818	35,451
Secondary & Higher Secondary	1,678	1,698	3,376
Higher Secondary Only	20,220	10,293	30,513

Source: UDISE Data 2019-20

సిద్దిపేట జిల్లా (46.5 శాతం) మరియు హైదరాబాద్ (56.9 శాతం) తో వరసగా నిలిచాయి. (పటం10.17 మరియు పటం 10.18). అదిలాబాదు, నల్గొండ మరియు మెదక్ జిల్లాలు మినహాయిస్తే రాష్ట్రం లోని మిగితా అన్నీ జిల్లాలు 50 శాతం పైబడి సాధించాయి.

పటం 10.19

ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో విద్యార్థి – ఉపాధ్యాయుల నిష్పత్తి (PTR), 2020-21



Source: Department of School Education, Telangana

10.5 విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి (PTR)

రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో మొత్తం 3,05,597 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. అందులో ప్రభుత్వ పాఠశాలలో 1,52,298 మంది పనిచేస్తుంటే, 4006 మంది ప్రభుత్వ ప్రభుత్వం సహాయం పొందే పాఠశాలలలో పని చేస్తున్నారు, 1,48,814 మంది గుర్తింపు పొంది ఎట్లాంటి ప్రభుత్వ సహాయం పొందని పాఠశాలలలో పనిచేస్తున్నారు ఇతరులు 479 గా ఉన్నారు (పట్టిక 10.3).

తరగతుల స్థాయికి సమానమైన అభ్యాసం పొందటంలో విద్యార్థి - ఉపాధ్యాయ నిష్పత్తి కీలకంగా ఉంటుంది. 2009 RTE చట్టంను అనుసరించి ఈ నిష్పత్తి ప్రాథమిక స్థాయిలో 30:1, ప్రాథమికోన్నత స్థాయిలో 35:1 గా ఉండాలి. 2020-21 సంవత్సరం లో తెలంగాణలో ప్రాథమిక స్థాయిలో ఈ నిష్పత్తి 20:1 గా ఉంటే, ప్రాథమికోన్నత స్థాయి లో 16:1 గా ఉంది, మరియు సెకండరీ లో 19:1 గా ఉన్నది. (పటం 10.19)

2019-20 UDISE (Unified District Information System for Education) అనుసరించి రాష్ట్రం ప్రాథమిక స్థాయిలో 22:7 PTR తో సాధారణ కేటగిరి రాష్ట్రాల్లో నాలుగో స్థానంలో నిలిచింది, తెలంగాణ ప్రాథమికోన్నత మరియు సెకండరీ స్థాయి లో వరుసగా 13.1 మరియు 9.9 PTR తో సాధారణ కేటగిరి రాష్ట్రాల లో ద్వితీయ స్థానంలో నిలిచింది (పటం 10.20).

పటం 10.20

తెలంగాణ లో పిటిఆర్ వర్సెస్ నాన్ స్పెషల్ కేటగిరి రాష్ట్రాలలో పిటిఆర్, 2019-20

1 to 5 | 6 to 10 | 11 to 15 | 16 to 18

State	PTR			Rank		
	Primary level	Upper-Primary level	Secondary level	Primary level	Upper-Primary level	Secondary level
గోవా	27.3	17.6	9.9	12	9	1
తెలంగాణ	**22.7**	**13.1**	**9.9**	5	2	2
రాజస్తాన్	24.8	12.0	11.4	8	1	3
హర్యానా	23.3	16.9	12.2	6	7	4
తమిళనాడు	20.1	15.1	12.6	3	4	5
పంజాబ్	25.0	22.3	13.9	9	14	6
కేరళ	25.9	20.3	14.8	11	12	7
ఆంధ్రప్రదేశ్	24.4	16.8	15.9	7	6	8
కర్ణాటక	20.9	16.3	16.1	4	5	9
ఛత్తీస్‌గఢ్	19.3	17.8	17.2	2	10	10
ఒడిశా	16.0	14.9	17.6	1	3	11
పశ్చిమ బెంగాల్	29.5	27.6	18.3	14	18	12
మహారాష్ట్ర	25.7	26.2	20.3	10	17	13
ఉత్తరప్రదేశ్	30.6	24.4	28.7	16	16	14
మధ్యప్రదేశ్	27.5	17.2	29.2	13	8	15
గుజరాత్	29.8	23.3	32.6	15	15	16
ఝార్ఖండ్	30.6	22.0	33.7	17	13	17
బీహార్	55.4	19.4	51.8	18	11	18
ఇండియా	**26.5**	**18.5**	**18.5**			

Note: States arranged in order of PTR rank for secondary schools.
Source: UDISE 2019-20

10.6 అట్టడుగు వర్గాల విద్యార్థుల కొరకు చేపట్టిన కార్యక్రమాలు


సామాజిక సమూహాల పరంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు అతిపెద్ద వాటాను (49 శాతం) కలిగి ఉన్నారు. దాని తర్వాత సాధారణ వర్గం వారు 23.2 శాతం, షెడ్యూల్డ్ కులాల వారు 16.9 శాతం, మరియు షెడ్యూల్డ్ తరగతులవారు 10.9 శాతం ఉన్నారు. ప్రతి వర్గంలో లింగ నిష్పత్తిలో జాతీయ సగటు (~48 శాతం) తో సమానంగా ఉన్నారు. బడుగు, బలహీన వర్గాల, మరియు మైనార్టీ వర్గాల విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది, దానిని సాధించడానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుంది.

10.6.1 బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గురుకుల పాఠశాలలు

2021-22 విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వం 978 గురుకులపాఠశాలు స్థాపించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి దృష్టిని కేంద్రీకరించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గురుకుల పాఠశాలలను మూడు రెట్లు పెంచడం జరిగింది, అంటే 2014-15 లో 298 గురుకులాలు ఉంటే 2021-22 నాటికి 978కి పెంచింది (పటం 10.21).

పటం 10.21

బిసి, ఎస్సీ, ఎస్టీ, ఇతర మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీలు



Source: Departments concerned

10.6.2. గురుకుల పాఠశాలలో రకాలు

10.6.2.1. తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ (TREIS)

సాంఘికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన గ్రామీణ పిల్లలకు గురుకుల పద్ధతిలో నాణ్యమైన విద్యను అందించడానికి TREIS సొసైటీ (2021-22 నాటికి) 37 విద్యా సంస్థలను నిర్వహిస్తోంది. 2020-21 సంవత్సరం లో మంజూరైన 22,960 సీట్లలో (అదే సంవత్సరం లో) 21,789 విద్యార్థులు చేరినారు. 2020-21 సంవత్సరం లో గురుకుల విద్యా సంస్థ నుండి పదవ తరగతిలో 100% విద్యార్థులు సఫలీకృతులయ్యారు. ఇంటర్మీడియట్లో 95.3% శాతం ఉత్తీర్ణత సాధించారు. దీనికి అదనంగా సుమారు 50 మంది విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులు చదవడానికి దేశంలోని ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలైన IIT, IIIT, మరియు NIT లకు ఎంపిక కావడం జరిగింది.

10.6.2.2 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (TSWREIS)

ప్రభుత్వం TSWREIS సంస్థ ద్వారా 268 గురుకుల విద్యా సంస్థలను (అందులో 173 సంస్థలు బాలికల కోసమే) దాదాపు 1.5 లక్షల మంది విద్యార్థులతో నిర్వహిస్తుంది. ఈ పాఠశాలలో అడ్మిషన్లని రిజర్వేషన్ ఆధారంగా (SC-75%, SCC-2%, ST-6%, BC-12%, Minorities-3% మరియు OC / EBC-2%) చేస్తారు. ఈ సంవత్సరంలో స్కూల్ ఆఫ్ పైన్ ఆర్ట్స్ అండ్ టెక్నాలజీ, రుక్మాపూర్ సైనిక్ పాఠశాల, అర్మేడ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, భువనగిరి, 26 క్రీడా అకాడమీలు మరియు 87 స్వేచ్ఛ పాఠశాలలు నడుస్తున్నాయి. వీనితో పాటు రాష్ట్రం మొత్తంమీద 872 ఎస్సీ హాస్టల్స్ ఈ సంస్థ నడిపిస్తుంది, అందులో ప్రాథమికోన్నత స్థాయి నుండి పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయి వరకూ 74,000 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలను కల్పిస్తుంది. ఈ సంస్థల విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించారు. సెకండరీ పాఠశాల పరీక్షల్లో వంద శాతం విజయం సాధించారు. ఇంటర్మీడియట్ లో 89.38 శాతం మరియు డిగ్రీలో 88.79 శాతం ఉత్తీర్ణత సాధించారు. దేశంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలయిన అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయము, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, అశోక్ విశ్వవిద్యాలయం, జేఎన్టియూ మరియు టిఐఎస్ఎస్ లాంటి వాటిలో 400 మంది విద్యార్థులు పైబడి ప్రవేశాన్ని పొందినారు.

10.6.2.3 తెలంగాణ షెడ్యూల్ తెగల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (TTWREIS)

ప్రస్తుతం ఈ సంస్థ 188 గురుకుల విద్యాలయాలను 1 నుండి 10వ తరగతి వరకు & ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలను ఆంగ్ల మాధ్యమ బోధనతో నడుపుతున్నది. వీటిలో 69 విద్యాలయాలు కేవలం బాలురకు, 103 విద్యాలయాలు కేవలం

బాలికలకు మరియు 16 విద్యాలయాలు ఉభయుల కొరకు నడుస్తున్నాయి. ప్రత్యేక సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల సంస్థ (EMRS) ను జులై 2020 లో నెలనెలకొల్పి నాణ్యమైన విద్యను సెడ్యూల్ తరగతుల పిల్లలకు అందివ్వడం జరుగుతుంది. తెలంగాణలో మొత్తం 23 EMRS విద్యాలయాలు పనిచేస్తున్నాయి.

10.6.2.4 తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాలయాల సంస్థ (TMREIS)

మైనారిటీ వర్గాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన వారికి నాణ్యమైన విద్యను ప్రసాదించడం కోసం TMREIS గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 31జిల్లాలోని 204 గురుకుల పాఠశాలలలో 67,234 విద్యార్థులు చదువుతున్నారు.

10.6.2.5 మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (MJPTBCWREIS)

బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల నిర్వాహణ కోసం ఈ సంస్థను 2014 లో నెలకొల్పడం జరిగింది. 261 పాఠశాలలను, 19 జూనియర్ కళాశాలలను మరియు ఒక డిగ్రీ కళాశాలను స్థాపించినారు. అన్నింటిలో కలిపి 1,32,440 సీట్లు ఉన్నాయి. 2021-22 సంవత్సరంలో 119 BC గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి (9,650 సీట్లతో) అప్ గ్రేడ్ చేయడం జరిగింది. బీసీ విద్యార్థులకు ఇవి ఒక ముఖ్యమైన విద్యా సంస్థలు గా రూపు దిద్దుకున్నాయి. జేఈఈ, నీట్, ఎంసెట్ ప్రవేశ పరీక్షలలో విజయ సాధనకు యోగ్యత కలిగిన విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడానికి సూపర్ 100 మరియు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లాంటి కార్యక్రమాల ద్వార చొరవ తీసుకోవడం జరిగింది. పోటీ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచడానికి సంస్థ తన సేవలను అందరి విద్యార్థులకు విస్తరించింది.

10.6.2.6 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (KGBV) బాలికల కోసం ప్రత్యేకం. సమాజంలో వెనుకబడిన మరియు అననుకూలమైన వర్గాలకు చెందిన బాలికల కొరకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవటమే ఈ పాఠశాలల లక్ష్యం. ఈ పథకాన్ని దేశంలో విద్యా పరంగా వెనుకబడిన మండలాల్లో, ఎక్కడైతే స్త్రీల అక్షరాస్యత జాతీయ సగటు కన్నా తక్కువ ఉందో ఎక్కడైతే అక్షరాస్యతలో లింగభేదం జాతీయ సగటు కన్నా ఎక్కువ ఉందో, ఆ మండలాల్లో ప్రవేశపెట్టి. కేజీబీవీ లో 6 నుండి 12 తరగతులు (ఇంటెర్మీడియట్) ఉంటాయి. ప్రస్తుతం రాష్ట్రం లో 475 KGBV లు ఉన్నాయి. వాటిలో 267 కేజిబివిలు 6 నుండి 10 తరగతులు మరియు 208 కేజిబివిలు 6 నుంచి ఇంటర్ వరకు నడుస్తున్నాయి. 6 నుండి 10 తరగతులలో 91,617 మంది బాలికలు నమోదవ్వగా , ఇంటెర్మీడియట్ లో 22,453 మంది బాలికలు నమోదయ్యారు.

10.6.2.7 ఆదర్శ పాఠశాలలు

భారత ప్రభుత్వం, దేశంలో విద్యాపరంగా వెనుకబడిన మండలాల్లో దశలవారీగా ఆరు వేల ఆదర్శ పాఠశాలలను నెలకొల్పాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రాల పార్య ప్రణాళికను అనుసరించి ఈ పాఠశాలలలో 6 నుండి ఇంటెర్మీడియట్ వరకు ఆంగ్లం బోధనా బాషగా ఉంటుంది. 2013-14 లో 194 ఆదర్శ పాఠశాలలను రాష్ట్రం లో నెలకొల్పడం జరిగింది. 2015-16 లో భారత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని నిలిపివేసి ఈ పథకాన్ని డీ-లింక్ చేసింది. అప్పటి నుండి తెలంగాణ ప్రభుత్వమే ఈ పాఠశాలలు నడిపించే పూర్తి బాధ్యతను తీసుకుంది.

10.6.3 అట్టడుగు వర్గాల విద్యార్థులకు సహాయం

తెలంగాణ ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనార్టీ వర్గాల, అర్హత కలిగిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఆర్థిక సహాయాన్ని పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు కూడా ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ రూపంలో అందిస్తుంది.

10.6.3.1 ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు

విద్యార్థులు బడి మానివేయడాన్ని తగ్గించడానికి ఫీజు రియంబర్స్మెంట్, ప్రీ-మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్ లను రాష్ట్రం అందిస్తుంది. 2014 నుండి 2022 ల మధ్య రాష్ట్ర ప్రభుత్వం 402.54 కోట్ల రూపాయలను ప్రీ-మెట్రిక్ మరియు 7,153.11 కోట్ల కోట్ల రూపాయల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల రూపంలో ఎస్సీ, ఎస్టీ మరియు బిసి విద్యార్థులకు అందించింది. 2021-22 సంవత్సరం లో ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు కూడా పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్లకు 25.22 కోట్ల రూపాయలు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ కు 79.76 కోట్ల రూపాయలను చెల్లించింది.

10.6.3.2 బీసీ ల కొరకు మహాత్మ జ్యోతిబా పూలే విదేశీ విద్య నిధి; ఎస్‌సి, మరియు ఎస్‌టి ల కొరకు డా. బి.ఆర్ అంబేడ్కర్ విదేశీ విద్య నిధి పథకం మరియు మైనారిటీల కొరకు ముఖ్యమంత్రి ఉపకార వేతనం

విదేశీ విద్య కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ లకు చెందిన విద్యార్థులకు, ఎవరి కుటుంబ ఆదాయం అయితే ఐదు లక్షల రూపాయలకు లోబడి ఉంటుందో వారికి ప్రభుత్వం విదేశీ విద్య ఉపకార వేతనాలు అందిస్తుంది. ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి 1,790 పైబడి బీసీ, 699 ఎస్సి, 204 ఎస్టీ, మరియు 2235 మైనార్టీ విద్యార్థులు ప్రయోజనం పొందారు. ప్రభుత్వ 385.87 కోట్ల రూపాయలు దీనిపై ఖర్చు చేసింది.

10.7 ఉన్నత విద్య

రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థ లో చేరడానికి ప్రభుత్వం అనేక విద్యా కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో చేపట్టడం ద్వారా భిన్నమైన విద్యార్థుల సమూహాన్ని సృష్టించింది. ఉన్నత విద్యలో 3712 జూనియర్ కళాశాలలు మరియు 1086 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. రాష్ట్రంలో రెండు విశ్వవిద్యాలయాలను 'పొటెన్షియల్ ఫర్ ఎక్సలెన్సీ' క్రింద UGC ఎంపిక చేసింది. ఒకటి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం రెండవది ఉస్మానియా విశ్వవిద్యాలయము, 9 కళాశాలలను కూడా సెంటర్ ఫర్ పొటెన్షియల్ ఫర్ ఎక్సలెన్సీ పథకం క్రింద UGC ఎంపిక చేసింది.

2019-20 ఆవర్తన కార్మిక శక్తి సర్వే (Periodic Labour Force Survey) ప్రకారం వయోజనులు (15 సంవత్సరాల పైబడిన వారు) మొత్తం జనాభాలో 17.9 శాతం మంది సెకండరీ విద్యను, 15.9 శాతం మంది ఉన్నత విద్యను పూర్తి చేశారు (18.3 శాతం మంది గ్రాడ్యుయేట్స్, 7.8 శాతం మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్). ఈ గణాంకాలన్నీ కూడా సంబంధిత జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలోని ఉన్నత విద్యను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్య, కళాశాలల విద్యా మరియు సాంకేతిక విద్యా విభాగాలుగా ఉపవిభజన చేయబడతాయి.

10.7.1 ఇంటర్మీడియట్ విద్య

ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థను(10+2) తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ నియంత్రిస్తుంది, మరియు పర్యవేక్షిస్తుంది. 2020-21 సంవత్సరంలో రాష్ట్రంలోని మొత్తం జూనియర్ కళాశాలలు 3712, అందులో మొత్తం విద్యార్థుల నమోదు 9,53,667 (మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం కలిపి).

10.7.1.1 ఇంటర్మీడియట్ స్థాయిలో నమోదు

2015-16 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత విద్య మరియు ఉచిత పుస్తకాలను అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2020-21 'RBI హాండ్ బుక్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్' ప్రకారం రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో బాలుర స్థూల నమోదు 53 శాతం, బాలికల స్థూల నమోదు 61 శాతంగా ఉంది (పటం 10.22). ఇది జాతీయ బాలుర సగటు 50.5 శాతం మరియు బాలికల సగటు 52.4 శాతం కంటే ఎక్కువ.


2020-21 అదే 'RBI హ్యాండ్ బుక్' ప్రకారం దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ GER లో మూడవ స్థానం లో నిలిచింది.

10.7.1.2 విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి (PTR)

2019-20 UDISE ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థి-ఉపాధ్యాయుల నిష్పత్తి 22:1 గా ఉన్నది ఇది

పటం 10.22


ఇంటర్మీడియట్ విద్యలో స్థూల నమోదు రేటు (లింగాల వారీగా)



Source: RBI Handbook of Indian States 2020-21

పటం 10.23

ఇంటర్మీడియట్ విద్యలో GER – తెలంగాణ వర్సెస్ దక్షిణాది రాష్ట్రాలు (2020-21)



Source: RBI Handbook of Indian States 2020-21

జాతీయ సగటు 27:1 కన్నా తక్కువగా ఉన్నది. దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ, కేరళతో పాటు రెండవ ఉత్తమ PTR కలిగిన రాష్ట్రంగా ఉంది. కేవలం తమిళనాడు PTR 21:1 కన్నా కొద్దిగా వెనుకబడి ఉన్నది.

10.8 కళాశాల విద్య

మహిళా విద్య మరియు వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి అండర్-గ్రాడ్యుయేట్ మరియు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రోత్సహించే మరియు నియంత్రించే నిమిత్తం కళాశాల విద్య కమిషనరేటును ఏర్పాటు జరిగింది. 2014-15 సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కేవలం 15 మాత్రమే. అవి ఇప్పుడు 88 కు చేరినాయి. రాష్ట్రంలో 128 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పనిచేస్తున్నాయి, అందులో 9 కళాశాలలకు యూజీసీ స్వతంత్ర ప్రతిపత్తిని ప్రదానం చేసింది. రాష్ట్రంలోని మొత్తం డిగ్రీ కళాశాలలు 1086. వీటిలో 2020-21 సంవత్సరంలో దోస్త్ (DOST – Degree Online Services, Telangana) ద్వారా నమోదు అయిన విద్యార్థుల సంఖ్య 2,50,391.

ఆల్ ఇండియా సర్వే అప్ హైయర్ ఎడ్యుకేషన్ (AISHE) 2019-20 ప్రకారం తెలంగాణ ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (35) జాతీయ సగటు (27) కన్నా అధికం. ఈ నివేదిక ప్రకారం ప్రతి లక్ష జనాభాకు 53 కళాశాలలతో తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో నిలిచి దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కువ కళాశాలల సాంద్రత కలిగి ఉన్నది. సగటున ప్రతి కళాశాలకు 545 మంది విద్యార్థుల నమోదుతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో నిలిచింది. 2019-20 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం లింగ సమానత్వం సూచి (GPI) 1.05 తో జాతీయ సగటు GPI, 1.01 కన్నా ఎక్కువగా ఉన్నదని నివేదిక తెలుపుతున్నది. లింగాల మధ్య విద్యయొక్క అందుబాటును GPI కొలుస్తుంది మరియు GPI స్కోర్ ఒకటి కంటే ఎక్కువగా ఉంటే మహిళలు అసమాన స్థితిలో ఉన్నట్టు.

10.8.1 రాష్ట్రీయ ఉచ్చతర అర్హత శిక్ష అభియాన్ (RUSA) 2.0

రాష్ట్రీయ ఉచ్చతర అర్హత శిక్ష అభియాన్ (RUSA) రాష్ట్ర స్థాయిలో ప్రణాళికాబద్ధంగా ఉన్నత విద్య అభివృద్ధి చేయడం ద్వారా ఉన్నత విద్యలో నాణ్యత, సమానత్వం, మరియు అందుబాటును మెరుగు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం 2013 లో ప్రారంభించడం జరిగింది. RUSA 1.0 క్రింద ఉస్మానియా విశ్వవిద్యాలయం, JNTUలాంటి విశ్వవిద్యాలయాలలో ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను వృద్ధి చెందించడం మరియు 58 ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అదనపు తరగతి గదులు, టాయిలెట్ సౌకర్యాలతో నవీనీకరించడం జరిగినది. RUSA 1.0 భౌతిక వసతుల మీద దృష్టి కేందీకరిస్తే, RUSA 2.0 నాణ్యత ను పెంపొందించడం, పరిశోధన మరియు ఆవిష్కరణల మీద ఎక్కువగా దృష్టి సారిస్తుంది.

రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో నాణ్యతను పెంపొందించడానికి ఎంపికలో రాష్ట్రంలో 9 సమర్థత కేంద్రాలను నెలకొల్పడం ద్వారా పరిశోధన మరియు అభివృద్ధి కొరకు వందకోట్ల నిధులతో ఉస్మానియా విశ్వవిద్యాలయము ఎంపిక చేయడం జరిగింది. RUSA 1.0 మరియు 2.0 ఆదర్శ డిగ్రీ కళాశాలలను నెలకొల్పే భాగంలో రాష్ట్రంలోని ఆకాంక్ష జిల్లాలలో (Aspirational Districts) వరుసగా 4 మరియు 3 ఆదర్శ డిగ్రీ కళాశాలలను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు అందించడం జరిగింది.

10.9 వయోజన విద్య

వయోజనుల లో 100% అక్షరాస్యత సాధించడం అనేది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో (SDGs) భాగంగా ఉన్నది. 2011 జనాభా లెక్కలను అనుసరించి పురుషుల అక్షరాస్యత 75.04% ఉంటే స్త్రీలలో 57.99% గా ఉన్నది.

10.9.1 చదవడం-రాయడం ప్రచారం

2020-21 నుండి సంవత్సరకాలంలో ప్రాథమిక అక్షరాస్యత కార్యక్రమాల కింద నిరక్షరాస్యులైన 15 సంవత్సరాల పైబడిన 2.20 లక్షల వయోజనులందరికీ క్రియాత్మక అక్షరాస్యతను చేస్తున్నారు. ఈ కార్యక్రమం, తెలంగాణ రాష్ట్రానికి చదవడం, వ్రాయడం ప్రచారం కింద భారత ప్రభుత్వం 'ప్రాజెక్టు అప్రైజల్ బోర్డు' (PAB) రూ. 5.18 కోట్ల వ్యయం తో 2.20 కోట్ల నిరక్షరాస్య వయోజనులకు చదవడం, వ్రాయడం నేర్పించే కార్యక్రమానికి ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమాన్ని ఆస్పిరేషనల్ జిల్లాలైన భద్రాద్రి - కొత్తగూడెం, జయశంకర్ - భూపాలపల్లి మరియు కుమురం భీమ్ - ఆసిఫాబాద్ లలో అమలు పరచుటకు ప్రతిపాదించడం జరిగింది. దీనితో పాటు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 100% అక్షరాస్యత సాధించడానికి 'ప్రతి ఒక్కరూ ఒకరికి విద్యను బోధించాలి' (Each One – Teach One' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. సమాజంలో విద్యావంతులైన ప్రతి ఒక్కరిని కనీసం ఒక చదువు రాని వారిని చదువరిని చేయడంలో పాలుపంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతుంది.

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS) కూడా చదువు పూర్తి చేసుకునే అవకాశం కోల్పోయిన వారందరికీ అవకాశాన్ని కల్పిస్తుంది మరియు సార్వత్రిక మరియు దూర విద్యాభ్యాసం ద్వారా చదువుకోవాలనే కోరిక ఉన్న వారికి వీలు కల్పిస్తుంది. వీరు ఇంటర్మీడియట్ మరియు సెకండరీ కోర్సులను అందిస్తారు. TOSS నందు 2014-15 లో 49,354 మంది ప్రవేశాలు తీసుకోగా 2020-21 నాటికి ఇవి 50,502 కు పెరిగినాయి.

10.10 నైపుణ్యాల అభివృద్ధి
(Skill Development)

జాతీయ నైపుణ్యాల అభివృద్ధి ప్రోగ్రాం (NSDP) 2015, భారతదేశాన్ని ఎక్కువ నైపుణ్యాలు కలిగిన దేశంగా తయారు చేయడానికి అవసరమైన లక్ష్యాలు మరియు అవుట్-పుట్ లను గుర్తించింది. 2022 నాటికి దేశంలోని 24 రంగాలలో 10,973 మిలియన్ కార్మికులు అవసరం అవుతారని NSDP నివేదిక తెలుపుతుంది.

ఈ డిమాండ్ ను చేరుకోవడానికి వృత్తి విద్య శిక్షణను నేర్చుకోవాలని ఆకాంక్షించే యువతపై ప్రభుత్వం దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తోంది. ఇది పరిశ్రమలకు మరియు యజమానులకు అవసరమైన నైపుణ్యాలను, జాతీయ నైపుణ్య ప్రమాణాలను సమన్వయం చేస్తుంది.

తెలంగాణాలో స్థానికంగా ఉన్న ప్రతిభతో 80 శాతం శ్రామిక శక్తి అవసరాలను తీర్చే దిశగా నైపుణ్యాలను పెంచడం మరియు శిక్షణ ఇవ్వటానికి, 'తెలంగాణ 2021-26 ITC విధానం' కోరుకుంటుంది. దీని కొరకు ప్రతి సంవత్సరం అయిదు లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2022 భారతదేశం నైపుణ్యాల నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ కలిగి ఉద్యోగ యోగ్యమైన మహిళలు అధికంగా ఉన్నారు. కంప్యూటర్ నైపుణ్యాల లభ్యతలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మూడవ ర్యాంకును పొందింది. రాష్ట్రంలో సమాన ఉద్యోగవకాశాలు మరియు ప్రాతినిధ్యంను కల్పించే సానుకూల పరిస్థితి ఉంది. రాష్ట్రంలో నైపుణ్యాల అభివృద్ధికి అనేక మార్గాలు ఉన్నాయి. వృత్తి విద్య కళాశాలల్లో సాంకేతిక విద్యను పారిశ్రామిక శిక్షణ ద్వారా నేర్చుకుంటారు.

10.10.1 వృత్తి విద్య

యువతకు ప్రత్యేకమైన జ్ఞానాన్ని ఉద్యోగ పరమైన నైపుణ్యాలు మరియు సంబంధిత వృత్తి పై అవగాహన కల్పిస్తూ వృత్తి విద్య ఉపాదిని ప్రోత్సహిస్తోంది. జాతీయ నైపుణ్యాల అర్హత ఫ్రేంవర్క్ (NSQF) ద్వారా ఉన్నత పాఠశాల స్థాయి నుండి వృత్తి విద్యకు స్పష్టమైన మార్గాన్ని నిర్దేశించినారు. 2021-22 విద్యా సంవత్సరం కొరకు రాష్ట్రంలోని 194 ఆదర్శ పాఠశాల లోని ప్రతి పాఠశాలలో రెండు ట్రేడ్ లను అందించడం జరుగుతుంది. రాష్ట్రంలో మొత్తం 10 ట్రేడ్ లను 384 వృత్తి శిక్షకుల ద్వారా అందించడం జరుగుతుంది. 2019-20 సంవత్సరం లో 52,870 విద్యార్థులు వృత్తి విద్యను పొందినారు. రాష్ట్రంలోని ఇతర వృత్తిపరమైన సంస్థలైన TASK, TSKC మొదలైనవి పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శిక్షణను ఇస్తున్నాయి.

10.10.1.1 విజ్ఞానం మరియు నైపుణ్యాల కొరకు తెలంగాణ అకాడమీ (TASK)

యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి, మరియు విద్యా సంస్థలు, పరిశ్రమల మరియు ప్రభుత్వ సంస్థలు కలిసి పని చేసే (synergy) లక్ష్యం తో తెలంగాణ ప్రభుత్వం 2014లో TASK ను నెలకొల్పింది. ప్రజలకు నైపుణ్యాభివృద్ధి సంస్థ

అందుబాటును మెరుగుపరచడానికి ప్రభుత్వం అయిదు కేంద్రాలను వరంగల్, కరీంనగర్, ఖమ్మం, హైదరాబాదు మరియు సిరిసిల్లలో నెలకొల్పడం జరిగింది.

యువత కోసం అవసరమైన నైపుణ్యాలను మరియు 80కి పైగా సాంకేతిక మరియు సాంకేతికేతర నైపుణ్యాలను TASK అందిస్తుంది. 2014 ప్రారంభం నుండి ఫిబ్రవరి 2022 వరకు TASK తో నైపుణ్యాల అభివృద్ధి కొరకు మొత్తం మీద 713 కళాశాలలు భాగస్వామిగా నమోదు చేసుకోవడం జరిగింది. 450 అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాల (FDP) ద్వారా 13,087 మంది అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. 5,77,148 మంది విద్యార్థులు విజయవంతంగా శిక్షణ పొందినారు. మరియు 608 మంది యువతను రక్షణ దళాలలో చేరటానికి తయారు చేసింది.

2014 ఫిబ్రవరి 2022 మధ్య 5200 మంది యువతకు TASK కింద ఫినిషింగ్ స్కూల్ కార్యక్రమం ద్వారా శిక్షణ ఇచ్చినారు. అదేవిధంగా సాంకేతిక వ్యవస్థాపకత (TEP) కార్యక్రమం క్రింద 2014 నుండి మొత్తంగా 2918 మంది విద్యార్థులు శిక్షణ తీసుకున్నారు. 'i4TS - Innovation for Telangana State' లో భాగంగా యువతలో గ్రామీణ వ్యవస్థాపకత మరియు సాంఘిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్రం కొరకు ఆవిష్కరణలు వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రం మొత్తం మీద 7000 కు పైగా యువతను ప్రోత్సహించారు.

10.10.2 సాంకేతిక విద్య

సాంకేతిక విద్య యొక్క ముఖ్య ఉద్దేశ్యం: ఈ విద్యను చవకగా అందరికీ అందుబాటులోకి తేవటమే కాకుండా, ఉపాది విపణి (మార్కెట్) కి అవసరమైన నైపుణ్య శ్రామికులను కూడా అందించడం. 2021 నాటికి రాష్ట్రం మొత్తం మీద అన్ని యజమాన్యాలలో కలిపి 1410 సాంకేతిక విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో 1,39,485 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ప్రధాన వృత్తి విద్య కళాశాలలైన MBA, MCA, Engineering, Medicine, Polytechnic మరియు B.Pharmacy వివరాల కోసం పటం 10.24 చూడండి.

రాష్ట్రం మొత్తం మీద 54 ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యాసంస్థలు ఉన్నాయి. పాలిటెక్నిక్ విద్యాసంస్థలలో ఇస్తున్న డిప్లమా ఇన్ ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ / సాంకేతిక కోర్సులలో ప్రవేశం కోరేవారికి తెలంగాణ సాంకేతిక విద్య మరియు శిక్షణ స్టేట్ బోర్డ్ పాలిటెక్నిక్ సాధారణ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోంది.

2021-22 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలలోనే డిప్లొమా కోర్సులకు ఎక్కువ డిమాండ్ ఉన్నది అనే విషయం 54 కళాశాలలకు గాను 43 కళాశాలలో 100 శాతం సీట్ల కేటాయింపు నమోదు ద్వారా తెలుస్తుంది. ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో మొత్తం నమోదు అయిన విద్యార్థుల సంఖ్య 21,258, అందులో 13,901 మంది విద్యార్థులు బాలురయితే 7,357 మంది విద్యార్థులు బాలికలు. ప్రైవేటు సాంకేతికత

పటం 10.24

ప్రధాన వృతి కళాశాలల సఖ్య – అందులో చేర్చుకునే విద్యార్థుల సఖ్య (2020-21)

Type of College	Number of Colleges	Intake
Poly-Technic	132	33,292
MBA	276	33,030
MCA	38	2,596
Engineering	182	98,988
B.Pharmacy	122	10,030
Medical	33	7,199
Total	**783**	**1,85,135**

Source: Department of Technical Education, Telangana

పటం 10.25

సాంకేతిక కాలేజీలలో నమోదు (2021-22)

Management Type	Boys Enrolled	Girls Enrolled	Total
Govt Colleges	13,901	7,357	21,258
Aided Colleges	27	784	811
Private Colleges	40,858	10,156	51,014

Source: Department of Technical Education, Government of Telangana

కళాశాలలలో నమోదైన విద్యార్థులు మొత్తం సంఖ్య 51,014, అందులో 40,858 మంది బాలురైతే 10,156 మంది బాలికలు. (పటం 10.25).

2021-22 విద్యా సంవత్సరంలో సాంకేతిక విద్యా విభాగం చేపట్టినటువంటి ముఖ్యమైన కార్యక్రమాలు పాలిటెక్నిక్ విద్యా సంస్థల నిర్మాణం మరియు నవీనీకరణ, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కొరకు నైపుణ్యాల కార్యక్రమం కొరకు ఇండియన్ బిజినెస్ స్కూల్ తో అవగాహన ఒప్పందం (MoU) పై సంతకం చేయడం.

10.10.3 పారిశ్రామిక శిక్షణ

ఉపాధి మరియు శిక్షణ విభాగం ద్వారా ప్రభుత్వం స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక శిక్షణను యువతకు ఉద్యోగ అర్హమైన నైపుణ్యాలను నిర్మించడానికి శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్రములో 289 ITI లు (పారిశ్రామిక శిక్షణా సంస్థలు) పనిచేస్తున్నాయి అందులో 225 సంస్థలు ప్రైవేటు వారివి మరియు 64 సంస్థలు ప్రభుత్వం వారివి. వీటిలో మొత్తం సీట్ల సామర్థ్యం 73,300. దాదాపు 33 ట్రేడ్లలో శిక్షణను అందిస్తున్నారు. 2014 సంవత్సరం నుండి 1,83,538 మంది శిక్షణార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అందులో 46,145 మందికి ఉపాధి లభించింది. భారత ప్రభుత్వం సూక్ష్మ చిన్న తరహా మరియు మధ్య తరహా సంస్థలు (MSME , GoI) జీవనోపాధికి ఆర్థిక సహాయం అందించే వ్యాపార ఇంక్యుబేటర్ పథకంలో భాగంగా వ్యవస్థాపకతను ప్రోత్సహించడం కొరకు ఇంక్యుబేటర్ కేంద్రాలను నెలకొల్పడానికి 6 ప్రభుత్వ ITI లను సిరిసిల్ల, వనపర్తి, ఖమ్మం, నిజామాబాద్, మేడ్చల్, మరియు కరీంనగర్ లలో గుర్తించడం జరిగింది.

భారత ప్రభుత్వం, నైపుణ్యాలను బలపరచడం కొరకు పారిశ్రామిక విలువను పెంపొందించడం క్రింద రాష్ట్రానికి 10 ITI లను మంజూరు చేసింది. అదనంగా ITI లలో శిక్షణ నాణ్యతను పెంపొందించడానికి, పరిశ్రమలు అనుసంధానాన్ని కల్పించడం కొరకు ట్రైనింగ్, ఉద్యోగ శిక్షణ మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR)గా వారిని నియామకం చేపట్ట బడింది. CSR క్రింద ప్రస్తుతము 48 ఐటిఐ లు 48 పరిశ్రమలతో ఒప్పందం చేసుకున్నాయి.

తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్
(Digital Employment Exchange of Telangana)

ఉపాధి కల్పన వాతావరణాన్ని మెరుగుపరచడం కొరకు ప్రభుత్వం డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (DEET) ను ప్రారంభించింది. కృత్రిమ మేధస్సు అందించిన ప్లాట్ఫాం మీద యజమానులను మరియు భావి ఉద్యోగార్థులను కలిపే నెట్వర్క్ గా DEET పనిచేస్తుంది. అనేక పరిశ్రమలలో మానవ వనరుల అవసరం లో అభివృద్ధి మరియు సాంకేతిక విజృంభణను పరిగణంలోకి తీసుకుని ఈ అప్లికేషన్ ను ప్రారంభించడం జరిగింది.

10.11 ప్రగతి వైపు...

విద్య లోని అన్ని స్థాయిలలో నమోదు నిష్పత్తి మెరుగుపరచడానికి ప్రభుత్వం విశేషమైన ప్రగతిని కనబరిచింది. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ఫీజుల నియంత్రణ కొరకు చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడానికి ప్రోత్సహిస్తున్నది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా ఏ విద్యార్థి కూడా అభ్యసన విజయాలలో కానీ, నమోదు లో కాని వెనుకబడి పోకుండా ఉండటం కోసం ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసింది. అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం కోసం FLN మీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించింది. క్రొత్త శకానికి కావలసింది రాబోయే డొమైన్ జ్ఞానం, కృతిమ మేధస్సు, నానో టెక్నాలజీ మొదలైనవి. పరివర్తన మార్పులో విద్యా విధానాలకు కారకాలను చూడడం అనేది చాలా క్లిష్టమైనది. రాష్ట్రంలో విద్య యొక్క భవిష్యత్తును మరియు కార్మిక శక్తిని అవసరానుగుణంగా మార్చడానికి ప్రభుత్వం డిజిటల్ తరగతి గదులను ప్రవేశపెడుతుంది మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక నుండి ప్రయోజనం పొందడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

అధ్యాయం

11









సంక్షేమం

ముఖ్యాంశాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి 2021 సంవత్సరం లో దళిత బంధు పేరుతో ఒక కుటుంబానికి పది లక్షల రూపాయల సహాయాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ డబ్బులను బ్యాంకుకు లేదా ప్రభుత్వానికి కానీ మళ్లీ చెల్లించవలసిన అవసరం లేదు. ఈ ఆర్థిక సహాయంతో దళిత కుటుంబాలు స్థిరమైన ఆదాయాన్ని పొందే విధంగా, వారికి నచ్చిన వ్యాపారాన్ని గానీ మరియు ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి వెసులుబాటు ఇచ్చింది.
- పేద ప్రజలకు ప్రభుత్వమే పూర్తిస్తాయిలో ఖర్చును భరించి, రెండు పడక గదుల గృహాలను నిర్మించి, 2021 నవంబర్ నాటికి 10, 445 కోట్ల రూపాయలతో 1,07,612 గృహాలు నిర్మించడం జరిగింది.
- రాష్ట్ర ప్రభుత్వం 2014 -15 సం. నుండి 38 లక్షల లబ్ధిదారులకు, ప్రతి సంవత్సరం దాదాపుగా 45,883 కోట్ల రూపాయలను ఆసరా పింఛన్ ద్వారా అందివ్వడం జరుగుతుంది (జనవరి 2022 వరకు).
- అట్టడుగు, అణగారిన వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించడానికి 2014 సంవత్సరంలో 134 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఉండగా అవి 2021 నాటికి 268 కు పెంచడం జరిగింది. 2014 లో 96 ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు కూడా 2021 నాటికి 188 కు, వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు 19 నుంచి 281 కు మరియు అల్ప సంఖ్యాక (Minorities Welfare) వర్గాల సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను 12 నుంచి 204 కు పెంచడం జరిగింది.
- 2021-22 సం.లో మహిళలు, పిల్లల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఆరోగ్య లక్ష్మి పథకం కింద ప్రభుత్వం 118 కోట్లు రూపాయలను దాదాపు 22 లక్షల మంది లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారు. నవంబర్ 2021-22 సం. వరకు దాదాపు 1.51 లక్షల మంది లబ్ధిదారులు రూ.186 కోట్ల ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (Direct Benefit Transfer – DBT) తోపాటు, కేసీఆర్ కిట్‌లు అందుకున్నారు.
- కల్యాణలక్ష్మి / షాదీ ముబారక్ పథకం 2014 సం.లో ప్రారంభమైనప్పుటి నుండి 2021 సం. వరకు దాదాపు 10 లక్షల వివాహాలు జరిగాయి. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందిన మొత్తం లో 1.9 లక్షల షెడ్యూల్డ్ కులాలు, 1.1 లక్షల షెడ్యూల్డ్ తెగలు, 4.55 లక్షల వెనుకబడిన తరగతుల వారు మరియు 1.97 లక్షల మైనారిటీ వధువులు పథకం నుండి ప్రయోజనం పొందారు.
- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, రాష్ట్రంలో మొత్తం 47.53 లక్షల మంది మహిళలను 4.39 లక్షల స్వయం సహాయక సంఘాలు మరియు 17,886 గ్రామ సంస్థలుగా ఏర్పాటు చేశారు.
- బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ లకు దామాషా ప్రకారం నిధుల కేటాయింపు కోసం 2017 సం.లో ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం రూపొందించబడింది. దాదాపు 18,000 కోట్ల రూపాయలు 2021-22 సంవత్సరంలో (ఫిబవరి 2022 వరకు) షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వారి ప్రత్యేక ప్రయోజనం కోసం ఉపయోగించబడ్డాయి.
- గొర్రెల పంపిణీ పథకం కింద యాదవ, గొల్ల కుర్మ సామాజిక వర్గాల వారు 3.81 లక్షల మంది లబ్ధిదారులకు ప్రభుత్వం 79.98 లక్షల గొర్రెలను పంపిణీ చేసింది.

11.1 ఉపోద్ఘాతము

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అనేది విధాన రూపకల్పనలో ప్రధాన అంశంగా ఉంది. రాష్ట్రం లోని పేద మరియు అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు మరియు పథకాలను ప్రారంభించింది. ఈ సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక సమానత్వం తోపాటు ఆర్థికంగా మరింతగా బలోపేతం చేసి వారికి అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేయటం జరుగుతుంది.

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలైన షెడ్యూల్స్ కులాలు (SCలు), షెడ్యూల్స్ తెగలు (STలు), వెనుకబడిన తరగతులు (BCలు), మైనారిటీ వర్గాలు, మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్లు మరియు దివ్యాంగులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలు వంటి వారిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సంక్షేమ పథకాల యొక్క ముఖ్య లక్ష్యాలను ప్రజలకు అవసరమయ్యే విధంగా వారికి అందుబాటులోకి తీసుకువచ్చి, పటిష్టమైన ప్రణాళికతో మరియు చిత్తశుద్ధితో లబ్దిదారులకు చేరవేసినట్లయితే ప్రభుత్వం ఆశించిన సామాజిక మరియు ఆర్థిక ప్రగతి సాధించవచ్చు.

11.2 షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీల సంక్షేమం

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీల వర్గాలు సంక్షేమం, సామాజిక న్యాయం సాధించడానికి మరియు సమాజంలోని వ్యక్తులందరికీ కుల, మత, లింగ భేదం లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ నవ సమాజ నిర్మాణానికి అవసరమైన పటిష్ట కార్యక్రమాలను చేపడుతోంది. కొన్ని దశాబ్దాలుగా నిరాధారణకు గురైనటువంటి సబ్బండ వెనుకబడిన కులాలు, గిరిజన ప్రజలు మరియు మైనార్టీలకు సామాజిక పరంగా, విద్యాపరంగా మరియు ఆర్థిక పరంగా అభివృద్ధి చెందిన కులాలకు దీటుగా అవకాశాన్ని కల్పిస్తూ సామాజిక అభివృద్ధికి బాటలు వేస్తుంది.

11.2.1 దళిత బంధు

2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమాలలో ఒకటి దళిత బంధు. రాష్ట్రంలోని "షెడ్యూల్స్ కులాల ప్రజల ఆర్థిక అభ్యున్నతి కోసం దళిత బంధు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం కింద ప్రతి లబ్దిదారుని కుటుంబానికి రూ. 10 లక్షలను పూర్తి గ్రాంట్‌గా, ఎటువంటి బ్యాంక్ రుణం లేకుండా ఆదాయాన్ని పెంచుకోవడానికి చేయబోయే ఉపాధి కార్యక్రమాలకు అవసరమైన వాహనాలు, దుకాణాలు, యంత్ర పరికరాల వంటి వాటికి యజమానులను చేయడం జరుగుతుంది. తద్వారా ప్రజలకు ఉపాధి మార్గం లభించి, ఆర్థిక కష్టాల నుంచి బయటపడడం జరుగుతుంది.

యాదాద్రి-భువనగిరి జిల్లాలోని ఆలేర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని వాసలమర్రి (గామంలో ఆగస్టు 4, 2021 న ఈ పథకం ప్రారంభించబడింది. జనవరి 2022 సం. వరకు హుజూరాబాద్‌లో 17,554 దళిత కుటుంబాలకు రూ.2,000 కోట్లు విడుదల చేశారు. ఆలేర్ నియోజకవర్గం లోని 72 దళిత కుటుంబాలకు రూ.7.60 కోట్లు ఇవ్వడం జరిగింది. తదనంతరం మధిర (ఎస్సీ),[1] తుంగతుర్తి (ఎస్సీ), జుక్కల్ (ఎస్సీ), అచ్చంపేట్ (ఎస్సీ) మరియు కల్వకుర్తి మొదలైన మరో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నియోజకవర్గాల్లోని 2,500 దళిత కుటుంబాలకు, 250 కోట్లు ఆర్థిక సహాయాన్ని విడుదల చేయడం జరిగింది.

సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కులాల అభ్యున్నతికి అవసరమైనటువంటి కార్యక్రమాలను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసి దళిత బంధు స్కీం కి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ దళిత బంధు పథకం 118 అసెంబ్లీ నియోజకవర్గాలలో అమలు చేయడం జరుగుతుంది. ప్రతి నియోజకవర్గానికి 100 దళిత కుటుంబాలకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే లబ్ధి చేకూరేలా విధానాల రూపకల్పన చేయడం జరిగింది. దీనికి గాను మూడు వందల కోట్ల రూపాయలను రాష్ట్రం లోని 33 జిల్లాలకు విడుదల చేయడం జరిగింది.


11.2.2 షెడ్యూల్డ్ కులాలు/ షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధులు (SC/ST SDFs)

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి వారి అభివృద్ధిని వేగవంతం చేసేందుకు, సమానత్వాన్ని సాధించడానికి, ఆర్థికంగా, విద్యాపరంగా మరియు మానవాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడంతోపాటు వారి భద్రత మరియు సామాజిక గౌరవాన్ని కాపాడటం మరియు SC లు మరియు ST ల మధ్య సమానత్వాన్ని ప్రోత్సహించడం కోసం తెలంగాణ ప్రభుత్వం “షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధి (ప్రణాళిక,

1 SC - Scheduled Caste

పటం 11.1


యస్.సి అభివృద్ధి నిధుల కింద ఖర్చు చేసిన మొత్తం (2017-18 నుండి 2020 -21 సం. వరకు)



Source: Scheduled Caste Development Department, Government of Telangana

పటం 11.2

యస్.టి. అభివృద్ధి నిధుల కింద ఖర్చు చేసిన మొత్తం (2017-18 నుండి 2020 -21 సం. వరకు)



Source: Scheduled Tribes Development Department, Government of Telangana

కేటాయింపు మరియు ఆర్థిక వనరుల వినియోగం) చట్టం"ను 2017 సం.లో ఆమోదించింది. ఈ చట్టం ఫలితంగా 15.45% రాష్ట్ర పథకాల నిధి నుండి షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి మరియు అభివృద్ధికి కేటాయింపులు జరిగాయి. అదేవిధంగా షెడ్యూల్డ్ తెగలకు 9.08% నిధులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ఒక ఆర్థిక సంవత్సరంలో వినియోగించబడిన నిధులను, ఆ తర్వాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఈ నిధి నుండి వచ్చిన డబ్బులు ఏ ఇతర సామాజిక వర్గానికి మరియు ఇతర ఖర్చులకు వాడుకోవడానికి అవకాశం లేకుండా పూర్తిగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించుకోవడానికి చట్టబద్ధత కల్పించింది.

2021-22 సం. నాటికి దేశం మొత్తంలో దళితుల అభివృద్ధికి సంబంధించిన నిధుల ఖర్చుకు పూర్తిస్తాయిలో చట్టబద్ధత కల్పించిన నాలుగు రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఒకటి (మిగిలిన మూడు రాష్ట్రాలు ఆంధప్రదేశ్, ఉత్తరాఖండ్ మరియు తమిళనాడు). తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 18 వేల కోట్ల రూపాయలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన నిధులు 2021-22 వ సంవత్సరానికి ఖర్చు చేయడం జరిగింది (ఫిబవరి 2022 వరకు).

యస్.సి. ల అభివృద్ధికి సంబంధించిన పథకాలన్నీ కూడా షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధి కింద మరియు పెడ్యూల్స్ తెగలకు సంబంధించిన పథకాలన్నీ కూడా షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధికి చేర్చడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ కార్యక్రమాలలో ప్రధానమైనటువంటివి అయిన కల్యాణ లక్ష్మీ, ఆసరా పెన్షన్ లు, ఇంటింటికి నల్లా కార్యక్రమం, యస్.సి., యస్.టి. ల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సన్న బియ్యం, కేసీఆర్ కిట్లు మొదలైన పథకాలన్నీ కూడా ప్రత్యేక అభివృధి నిధి కింద ఇవ్వడం జరుగుతుంది. పటం 11.1 మరియు పటం 11.2 లలో యస్.సి., యస్.టి. ప్రత్యేక అభివృద్ధి నిధులకు సంబంధించిన మొత్తం ఖర్చు వివరాలు మరియు చట్టం యొక్క అమలు ద్వారా జరిగిన ఖర్చు వివరాలను 2017 నుంచి 2020-21 సం. వరకు చూపించడం జరిగింది.

11.2.3 రాష్ట్రం లోని షెడ్యూల్డ్ కులాలు (యస్.సి. లు), షెడ్యూల్డ్ తెగలు (యస్.టి. లు), వెనుకబడిన తరగతులు (బీ.సీలు), మెనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు

దశాబ్దాలుగా రాష్ట్రంలో యస్.సి., యస్.టి, బీసీలకు జరిగిన చారిత్రక అన్యాయాలను తొలగించడంతోపాటు మైనార్టీల హక్కులను పరిరక్షించడం ద్వారా సాధికారత సాధించేలా

చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన కార్యక్రమాలను రూపొందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించడం తోపాటు పూర్తి స్థాయిలో న్యాయం చేయడానికి చిత్తశుద్ధితో పని చేస్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో ఉన్నటువంటి యస్.సి., యస్.టి, బీసీ, మైనార్టీలు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుంది.

ప్రస్తుతం, యస్.సి., యస్.టి, బీసీ, మైనార్టీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారు విద్యాసంస్థలు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రవేశాల కోసం వరుసగా 15%, 6%, 25%, 4% మరియు 10% రిజర్వేషన్లను పొందుతున్నారు. ఈ కార్యక్రమాలను సజావుగా అమలు చేయడానికి మెరుగైన సమాచార అవసరాన్ని గుర్తించి, తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించి జనాభా గణన 2021 లో భాగంగా కులాల వారీగా వెనుకబడిన తరగతుల జనాభా గణనను చేపట్టాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

11.2.4 షెడ్యూల్డ్ తెగలకు (ST లు) భూమి హక్కులు & గిరి వికాసం

2006 సం.లో 'షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం' ప్రకారం ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు అటవీ భూమిని కలిగి ఉండి జీవించే హక్కు మరియు "రక్షణ, పునరుత్పత్తి హక్కులు" కల్పించింది. అంతేకాకుండా తరతరాలుగా వస్తున్నటువంటి అటవీ సంపదకు సంబంధించిన వాటిని కాపాడుకోవడానికి పూర్తి స్వేచ్ఛను మరియు భవిష్యత్ తరాలకు ఈ అటవీ సంపదను అందించడానికి పూర్తి హక్కులు కల్పించడం జరిగింది. జనవరి 2022 నాటికి, ప్రభుత్వం 3,08,614 ఎకరాలకు సంబంధించిన 96,676 వ్యక్తులకు మరియు 4,54,054 ఎకరాలకు సంబంధించిన 721 కమ్యూనిటీ టైటిల్స్ లకు సర్టిఫికేట్ లను జారీ చేసింది.

“గిరి వికాసం” పథకం ద్వారా చిన్న & సన్నకారు షెడ్యూల్డ్ తెగ (ST) రైతులు సాగు చేయలేని వ్యవసాయ భూములను, సారవంతమైన నేలలుగా మార్చుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టడానికి, తద్వారా సుస్థిరమైనటువంటి వ్యవసాయ అభివృద్ధికి దోహదపడింది. డిసెంబర్ 2021 నాటికి, 6,118 మంది యస్.టి. రైతులకు చెందిన 18,228 ఎకరాల భూమిని రూ.43.1 కోట్లతో సాగు భూమిగా మార్చారు.

11.2.5 షెడ్యూల్డ్ కులాలు (యస్.సి. లు), షెడ్యూల్డ్ తెగలు (యస్.టి. లు), వెనుకబడిన తరగతులు (బీ.సీలు), మైనార్టీలకు విద్యాపరమైన తోడ్పాటు

పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి అంటే నాణ్యమైన విద్య ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. తదనుగుణంగా వివిధ రకాలైన పథకాల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారు సామాజికంగా, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మరియు ప్రపంచ స్థాయిలోనూ పోటీపడి లబ్ధి చేకూరడానికి అవకాశం ఏర్పడింది.

11.2.5.1 గురుకుల (రెసిడెన్షియల్) పాఠశాలలు మరియు కళాశాలలు

2014 సం.లో తెలంగాణ ఏర్పడినప్పటి నుండి, ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సంఖ్యను 2014 సం.లో 134 నుండి 2021 నాటికి 268 కి రెట్టింపు చేసింది. ఇదే స్థాయిలో గిరిజన సంక్షేమ విద్యాలయాలు 2014 సం.లో 96 నుంచి 2021 సం.లో 188 కి పెరిగాయి. అలాగే బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు కూడా 19 నుంచి 2021 సం. నాటికి 281 కి పెరిగాయి మరియు మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాలు 2014 సం.లో 12 ఉండగా, అవి 2021 సం.లో 204 కి పెంచడం జరిగింది. ఈ పాఠశాలల్లో నూతన విద్యా పద్ధతుల ద్వారా నాణ్యమైన విద్యతో పాటు, చదువుకోడానికి అవసరమైనటువంటి ఆహ్లాదకరమైన వాతావరణంతో విద్యా బోధన చేయడం జరుగుతుంది. తద్వారా ఈ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు దేశంలోని అత్యంత ప్రముఖమైనటువంటి ఐ.ఐ.టీ., ఎన్.ఐ.టి మరియు కేంద్ర విశ్వవిద్యాలయాలతో పాటు వైద్యవిద్యలోను సీట్లు పొందడం జరిగింది. దానితో పాటు యస్సీ లలో ఉన్నటువంటి మహిళలో ఉన్నత విద్యను అభ్యసించడాన్ని పోత్సహించడం కోసం కొత్తగా 30 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలను నెలకొల్పడం జరిగింది. ప్రస్తుతం ఈ కళాశాలల్లో 17,014 మంది మహిళలు చదువుతున్నారు. అదేవిధంగా యస్.టి. మహిళల కోసం కొత్తగా 22 ప్రత్యేక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయగా ఈ కళాశాలల్లో 9,159 మంది మహిళలు చదువుతున్నారు. ఈ రెసిడెన్షియల్ విద్యాసంస్థలతో పాటు ప్రత్యేక సంక్షేమ హాస్టళ్లను కూడా ఆయా సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నాయి.

11.2.5.2 ఉపకార వేతనాలు

రాష్ట్రంలోని యస్.సి., యస్.టి, బీసీ, మైనార్టీ వర్గాల వారి విద్యకు సహాయం చేయడానికి ప్రభుత్వం స్కాలర్షిప్స్ మరియు ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా ఆర్థిక సహాయాన్నిఅందిస్తుంది. ప్రతి విద్యా సంవత్సరంలో 4.86 లక్షల మంది యస్సీ విద్యార్థులు మరియు 1.27 లక్షల మంది యస్.టి. విద్యార్థులు ప్రీ మెటిక్ స్కాలర్షిప్ లతో సహాయం పొందుతున్నారు. సుమారు 2.5 లక్షల మంది యస్సీ విద్యార్థులు, 1.4 లక్షల యస్.టి విద్యార్థులు, 1.2 లక్షల మైనార్టీ విద్యార్థులు మరియు 10.10 లక్షల మంది బీసీ విద్యార్థులు పోస్ట్ మెటిక్ స్కాలర్షిప్స్, ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ తో సహాయం పొందుతున్నారు.

11.2.5.2.1 విదేశీ విద్య కోసం ఉపకార వేతనాలు


సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైనటువంటి ఆర్థిక సహాయం చేయడం కోసం రాష్ట్రప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్షిప్లను అందిస్తుంది. ఈ ఉపకార వేతనాలను పొందాలంటే ఆ కుటుంబం యొక్క వార్షిక ఆదాయం 5 లక్షల కన్నా తక్కువగా ఉండాల్సిన అవసరం ఉంది. విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్లు పొందినటువంటి విద్యార్థులకు ఒక్కొక్కరికి గరిష్టంగా 20 లక్షల వరకు సహాయం చేయడం జరుగుతుంది. యస్సీ., యస్.టి. విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్షిప్ పథకానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి అని, బి.సి. మరియు ఈబిసి విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్కు మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి అని మరియు మైనార్టీ విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ లకు చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం అనే పేర్లు మీద ఇవ్వడం జరుగుతుంది. ఫిబవరి 2022 వరకు ఉన్న సమాచారం మేరకు యస్.సి., యస్.టి, బీసీ, మైనార్టీ స్కాలర్షిప్లను ప్రారంభించిన నాటి నుంచి మొత్తం 699 యస్సీ, 204 యస్.టి., 1790 బి.సి, 2,235 మంది మైనార్టీ విద్యార్థులు ఈ స్కాలర్షిప్లను అందుకున్నారు.

11.3 గృహనిర్మాణం

కుటుంబ సంక్షేమంలో సురక్షితమైన, నివాసయోగ్యమైన గృహము ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. గౌరవప్రదమైన మరియు సామాజిక జీవనాన్ని సాధించడానికి గృహాలు కీలక భూమిక పోషిస్తాయి. గృహము అనేటటువంటిది వివిధ భౌతిక ముప్పుల నుండి ఆశ్రయం కల్పించడమే

పటం 11.3

2016-17 నుండి 2021-22 మధ్య 2-BHK హౌసింగ్ కింద నిర్మించిన గృహాల సంఖ్య



Source: Department of Housing, Government of Telangana

కాకుండా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి సరైన త్రాగునీటి సరఫరా, తగినంత పారిశుధ్య సౌకర్యాలు మరియు పరిశుభ్రమైన పరిసరాలతో తగిన గృహ సదుపాయాల లభ్యత అవసరం.

11.3.1 రెండు పడకల గదుల ఇంటి నిర్మాణం


పేదలకు సరసమైన మరియు నాణ్యమైన గృహాలను అందించాలనే లక్ష్యంతో, ప్రభుత్వం అక్టోబర్ 2015 సం.లో 2 పడక గదుల గృహాల కార్యక్రమాన్ని (ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద, 2016 మరియు 2021 సం.ల మధ్య మొత్తం 2,91,057 గృహాలు మంజూరు చేయబడ్డాయి. వాటిలో 1,07,612 ఇళ్లు నిర్మాణం నవంబర్ 2021 సం. వరకు పూర్తయ్యాయి (పటం11.3). మిగిలిన ఇళ్ళు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయి. ఈ కార్యక్రమం (పారంభించినప్పటి నుండి నవంబర్ 2021 సం. వరకు రూ. 10,445 కోట్లు ఇళ్ల నిర్మాణం కోసం ఖర్చు చేయడం జరిగింది. గృహ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాలను చేయడానికి (గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (GHMC), హైదరాబాద్ మినహా మిగిలిన రాష్ట్రం మొత్తానికి తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ (TSHC) అమలు చేసే ఏజెన్సీగా ఉంది.

ప్రతి ఇల్లు 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక వంటగది మరియు రెండు మరుగుదొడ్లను కలిగి ఉంటుంది. ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 5.04 లక్షలు, పట్టణ

ప్రాంతాల్లో రూ.5.30 లక్షలు మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో రూ. 7.00 లక్షల నుండి రూ.7.90 లక్షల మధ్య ఖర్చు అవుతుంది. 2BHK ప్రోగ్రామ్, 2018-19 సం.లో ఇ-గవర్నన్స్ లో అద్భుతమైన పనితీరు కనబరుడం వల్ల PMAY-U (ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన – అర్బన్) అవార్డును అందుకుంది.

పటం 11.4

ప్రత్యేక కేటగిరీ కాని రాష్ట్రాల్లో రాష్ట్ర మరియు కేంద్ర ప్రాయోజిత గృహ పథకం కింద లబ్ధిదారులు



Source: Mission Antyodaya 2020

జనాభా యొక్క ప్రాదేశిక విస్తరణ మరియు సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం నిర్దిష్ట సామాజిక సమూహాల కోసం ఈ రెండు పడక గదుల ఇళ్లలో వాటాను కేటాయించింది. గ్రామీణ ప్రాంతాల్లో 50% ఇళ్ళు యస్సి., యస్.టి. లకు, 7% మైనార్టీలకు మరియు 43% ఇతర వర్గాలకు రిజర్వ్ చేయబడ్డాయి. పట్టణ ప్రాంతాల్లో ఇది యస్సి లకు 17%, యస్.టి. లకు 6%, మైనార్టీలకు 12% మరియు ఇతర వర్గాలకు 65% గా ఉంది. అదనంగా, మాజీ సైనికులకు మరియు మాజీ సైనికుల వితంతువులకు 2% రిజర్వేషన్ మరియు వికలాంగులకు 5% రిజర్వేషన్ కేటాయించబడింది.

రాష్ట్ర ప్రజలకు అవసరమైన పక్కా గృహాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన ప్రగతిని సాధించింది. ప్రత్యేక హోదాలేని 18 రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా మందికి ప్రయోజనం చేకూర్చుడం జరిగింది. కేంద్ర హౌసింగ్ స్కీమ్ (34%)తో పోల్చినప్పుడు, రాష్ట్ర-నిర్దిష్ట హౌసింగ్ స్కీమ్ నుండి ఎక్కువ కుటుంబాలు (66%) ప్రయోజనాలను పొందాయి. పేద దళిత ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు అవసరమైన గృహాలను ప్రభుత్వమే నిర్మించి అందించే వాటిలో తెలంగాణ రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. పటం 11.4 నాన్-స్పెషల్ కేటగిరీ రాష్ట్రాలలో రాష్ట్ర ప్రాయోజిత మరియు కేంద్ర ప్రాయోజిత (ప్రత్యేకంగా PMAY – U) పథకాల కింద ప్రయోజనాలను పొందిన కుటుంబాల శాతం చూపిస్తుంది.

11.4 మహిళా సంక్షేమం

రాష్ట్రంలో అన్ని రంగాలలో సమానమైన అభివృద్ధి కోసం, ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళా సంక్షేమం మరియు సాధికారతపై దృష్టిసారించి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాలు ఉపాధిలో లింగ భేదాన్ని తగ్గించడం, ఆదాయాన్ని మెరుగుపరచడం మరియు ఇంటిలో కుటుంబానికి సంబంధించిన విధాన నిర్ణయాలు చేయడంలోనూ మరియు ఆర్థిక శక్తిని బలోపేతం చేయడంపై దృష్టిపెట్టడం జరిగింది. మహిళలకు సరిపడా ఆరోగ్యం మరియు పౌష్టికాహారం అందేలా ఆరోగ్య లక్ష్మీ, కేసీఆర్ కిట్ల వంటి కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. వివాహాల సమయంలో ఆర్థిక సహాయం అందించడానికి మరియు మహిళల సాధికారత కోసం SHG సమూహాల యొక్క భారీ నెట్వర్క్ ను ప్రారంభించేందుకు ప్రభుత్వం చొరవ కూడా తీసుకుంది. పై కార్యక్రమాలతో పాటుగా, కేంద్ర ప్రాయోజిత పథకాలైన ఐసిడిఎస్, సప్లిమంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్, పోషణ్ అభియాన్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం మరియు పునరుద్ధరణ, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ సర్వీసెస్, వుమన్ స్టేట్ రిసోర్స్ సెంటర్స్, బేటీ పడావో బేటీ బచావో వంటి పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ట్రాఫికింగ్ మరియు వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ బాధితుల కోసం ఉజ్వల పథకాన్ని అమలు చేస్తుంది. అంతేకాకుండా విద్యా సంస్థల్లో నమోదు మరియు ప్రభుత్వ ఉద్యోగాల ప్రత్యక్ష నియామకాలలో మహిళలకు 33.3% రిజర్వేషన్లు కల్పిస్తోంది.

పట్టిక 11.1

భారతదేశంలోని ఇతర రాష్ట్రాల అంతటా వివాహ సహాయ పథకాల పోలిక.

పథకం పేరు	రాష్ట్రం	అర్హత –	బహుమతి మొత్తం
కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్,[3]	తెలంగాణ,	తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2 లక్షలకు మించ కుండా ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ కుటుంబాలకు చెందిన వధువులకు	రూ. 1,00,116,
వైఎస్ఆర్ పెళ్లి కానుక[4]	ఆంధ్ర ప్రదేశ్,	ఎస్సి / ఎస్టి / బిసి మైనారిటీలు, దివ్యాంగులు, నిర్మాణ కూలీల వర్గానికి చెందిన అవివాహిత బిపిఎల్ వధువులు	వధువు, వరుడు కులాన్ని బట్టి ఇది రూ. 20,000 నుండి రూ. లక్ష మధ్యన ఉంది,
ముఖ్యమంత్రి వివాహ్ షగున్ యోజన[5]	హరియాణ	బిపిఎల్, భర్తను కోల్పోయిన మహిళలు (రూ.1 లక్ష కంటే తక్కువ ఆదాయం) బిపిఎల్ కుటుంబాలు, నిరాశ్రయ మహిళల కుమార్తెలు, క్రీడాకారిణిలు, దివ్యాంగులు, రెండున్నర ఎకరాల భూమి కలిగిన కుటుంబాలకు చెందిన యువతులు లేదా అన్ని వనరుల నుంచి వార్షిక ఆదాయం రూ. 1.00 లక్ష కంటే తక్కువ ఉన్న కుటుంబాలకు చెందిన యువతులు	రూ. 31,000/- రూ. 71,000/- మధ్యన ఉంటుంది,
ముఖ్యమంత్రి కన్య వివాహ్ / నిఖా యోజన[6]	మధ్య ప్రదేశ్,	భర్తను కోల్పోయిన బిపిఎల్ మహిళలు, విడాకులు తీసుకున్న బిపిఎల్ మహిళలు, బిపిఎల్ కుటుంబాలకు చెందిన యువతులు	రూ. 51,000 (దివ్యాంగులకు కొంత తేడాతో)
బిదాయి (షాదీ స్కీమ్)[7]	కర్నాటక	అవివాహిత / విడాకులు తీసుకున్న బిపిఎల్ కార్డు కలిగిన మహిళలు మరియు రాష్ట్రం లోని ముస్లిం, క్రిస్టియన్, జైన్, బౌద్ధ మరియు పార్శీ వర్గాలకు చెందిన మహిళలు	రూ. 50,000/-

11.4.1 కళ్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ (వివాహ సహాయం) కులాంతర వివాహాలకు ఆర్థిక సహాయం

యస్.సి., యస్.టి, బీసీ మరియు మైనారిటీ కుటుంబాలకు (తల్లితండ్రులిద్దరి ఉమ్మడి ఆదాయం సంవత్సరానికి రూ.2,00,000 మించకుండా) చెందిన అవివాహిత బాలికలకు[2] (18 ఏళ్ళు పైబడిన) వారి వివాహ సమయంలో రూ.1,00,116 లను ఒకేసారి ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం 'కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్' పథకాన్ని ప్రారంభించింది.. 2019 సం. మధ్య నుండి ప్రభుత్వం, పెళ్లికాని వికలాంగ బాలికలకు వారి కులం మరియు మతంతో సంబంధం లేకుండా రూ.1,25,145 ఆర్థిక సహాయం అందిస్తోంది.

డిసెంబర్ 2021 సం. వరకు మొత్తం 1.9 లక్షల యస్సి, 1.1 లక్షల యస్.టి., 4.3 లక్షల బిసి, 1.9 లక్షల మైనారిటీ కుటుంబాలు ఈ పథకం నుండి లబ్ధిపొందాయి మరియు ప్రభుత్వం దాదాపు రూ. 8,085 కోట్ల రూపాయల మొత్తాన్ని పంపిణీ చేసింది. ఈ చొరవ బాల్య వివాహాలను గణనీయంగా అరికట్టడమే కాకుండా వివాహాలకు సంబంధించిన ఆర్థిక భారం నుండి చాలా వరకు ఉపశమనం పొందింది.

పట్టిక 11.1 వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందించే రాష్ట్రాలలోని పథకాల పోలికను చూపిస్తుంది. మిగతా అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.1,00,116 ఇస్తూ దేశంలోనే అత్యంత ఉదారమైన రాష్ట్రంగా నిలుస్తుంది.

2 The Grant amount is transferred to the bank account of the unmarried girl's mother

3 Source: https://yadadri.telangana.gov.in/scheme/kalyana-lakshmi-shaadi-mubarak/

4 Source - http://www.ysrpk.ap.gov.in/

5 Source - http://haryanascbc.gov.in/mukhya-mantri-vivah-shagun-yojna

6 Source - http://socialjustice.mp.gov.in/social-assistance

7 Source: https://dom.karnataka.gov.in/new-page/Bidaai%20(Shaadi%20Scheme)/en

సమాజంలోని కులతత్వ దురాచారాన్ని ఎదుర్కోవడానికి మరియు సామాజిక సమైక్యత లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం కులాంతర వివాహం చేసుకున్న ప్రతి జంటకు రూ. 2.5 లక్షల వరకు నగదు (పోత్సాహాన్ని అందించడం ద్వారా ఎస్సీ యువత మరియు ఇతర కులాల యువత మధ్య కులాంతర వివాహాలను (ప్రోత్సహిస్తుంది. 2021-22 సంవత్సరంలో 1,830 కులాంతర వివాహిత జంటలకు రూ. 29.28 కోట్ల మొత్తాన్ని పంపిణీ చేశారు. 2014 సం. నుండి కులాంతర వివాహం చేసుకున్న 10,179 జంటలకు రూ.108.75 కోట్లు పంపిణీ చేయబడింది.

11.4.2 భూమి కొనుగోలు పథకం

పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలన్నా మరియు సమాజ అభివృద్ధికి అయిన ప్రజలకు భూమి కలిగి ఉండటం అనేది చాలా కీలకం. ఈ నేపథ్యంలో "భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాలు" మహిళలకు 3.00 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి వారికి కేటాయించాలనే లక్ష్యంతో 2014 సం.లో భూమి కొనుగోలు పథకం (ప్రారంభించబడింది. 100% సబ్సిడీతో భూమి కొనుగోలు పథకం అమలులో ఉంది.

ఈ పథకం కోసం రాష్ట్రంలోని 30 జిల్లాల్లో (హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం మరియు మేడ్చల్ మినహా) ఎకరానికి రూ. 2.00 లక్షల నుండి రూ. 7.00 లక్షల వరకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడానికి జిల్లా కలెక్టర్‌లకు అధికారాలు ఇవ్వబడ్డాయి.

భూమి కొనుగోలు పథకం కింద 6,942 మంది లబ్దిదారులకు రూ.761.42 కోట్లతో (2014 నుంచి డిసెంబర్ 2021 సం. వరకు) 16,993.27 ఎకరాలను పంపిణీ చేశారు. 2021-22 సం.లో రూ.25.32 కోట్లతో 261 మంది లబ్దిదారులకు 451.35 ఎకరాలు పంపిణీ చేశారు.

11.4.3 స్వయం సహాయక బృందాలు (SHGలు)

స్వయం సహాయక బృందాలు అనేది గ్రామీణ స్థాయినుంచి ఒక ఉద్యమంగా ప్రారంభించబడి మహిళల్లో ఒక నూతన చైతన్యాన్ని కలిగించి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా వారి జీవితాల్లో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఈ స్వయం సహాయక బృందాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం "సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (SERP)" ద్వారా మహిళలు మరియు వారి సమాఖ్యలను నిర్మించడం మరియు అవసరమైన శిక్షణ కార్యక్రమాలతో ఆర్థికంగానూ స్వయంసమృద్ధి సాధించే దిశగా ప్రయాణం సాగిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 47.53 లక్షల మంది మహిళలు 4.39 లక్షల స్వయం సహాయక సంఘాలు మరియు 17,886 విలేజ్ ఆర్గనైజేషన్లుగా ఏర్పాటు చేయబడ్డారు. 2021-22 సంవత్సరంలో (నవంబర్ 2021 వరకు) ఏర్పడిన SHGల సంఖ్య 15,865.

ఈ స్వయం సహాయక సంఘాలన్నింటికీ బ్యాంకు లింకేజీలను సులభతరం చేయడంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, స్వయం సహాయక సంఘాలకు ప్రతి సంవత్సరం పంపిణీ చేయబడిన మొత్తం 2014-15 సం.లో రూ.3,738.67 కోట్ల నుండి 2020-21 సం. నాటికి రూ.10,448.03 కోట్లతో దాదాపు మూడు రెట్లు పెరిగింది (2021-22 గణాంకాల ప్రకారం డిసెంబర్ వరకు మాత్రమే).

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడానికి "MEPMA" రాష్ట్ర నోడల్ ఏజెన్సీ. ఇప్పటి వరకు రూ.102.82 కోట్లతో పట్టణ SHG మహిళల ద్వారా 13,425 సూక్ష్మ సంస్థలు స్థాపించబడ్డాయి. 2021-22 సం.లో 17,287 స్వయం సహాయక బృందాలకు బ్యాంక్ లింకేజీ (SHG – BL) కింద రూ.1,107.32 కోట్లు మరియు స్వయం ఉపాధి కార్యక్రమం (SEP) కింద 1,241 మంది లబిదారులకు రూ.113.92 కోట్లు అందించబడ్డాయి.

11.4.4 ఆరోగ్య లక్ష్మి & కేసిఆర్ కిట్‌లు

ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులందరికీ పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన భోజనం అందిస్తుంది. గర్భిణీ మరియు పాలిచ్చే స్త్రీలు సప్లిమెంటరీ న్యూటిషన్ యొక్క నాణ్యత మరియు ఆమోదయోగ్యతను పెంపొందించడం, గర్భిణీ మరియు పాలిచ్చే స్త్రీలు 90 పైబడి IFA మాత్రలు తీసుకునేలా చేయడం, రక్తహీనతతో/ పోషకాహార లోపం ఉన్న గర్భిణీ మరియు పాలిచ్చే మహిళల సంఖ్యను తగ్గించడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు. తల్లుల వివరాలను సేకరించి అంగన్‌వాడీ కేంద్రాలలో (AWCs) నమోదును మెరుగుపరచడం వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. భారత ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు మించి, మహిళల ఆరోగ్యం మరియు సంక్షేమం దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం ఒక్కో లబ్దిదారునికి రోజుకు 14 రూపాయల అదనపు కేటాయింపును అందించడం ద్వారా రోజువారీ రేట్లను పెంచింది. అంతేకాకుండా లబ్దిదారులకు పాలు, గుడ్లు అందజేసే రోజుల సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం 25 నుంచి 30 కి పెంచింది.

ఈ పథకం ద్వారా 2021-22 సం.లో రూ.118 కోట్లతో 7 నెలల నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు (బాలామృతం మరియు అనుబంధ పోషకాహార కార్యక్రమం కింద), గర్భిణీ స్త్రీలు, బాలింతలు మొత్తము 22,00,346 మందికి ప్రయోజనం చేకూర్చింది.

సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా ప్రసూతి మరియు శిశు మరణాల రేటును తగ్గించే లక్ష్యంతో, జూన్ 2017లో KCR కిట్ కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ పథకం కింద, ప్రసవానంతర తల్లులు 15 వినియోగ వస్తువులతో కూడిన కిట్‌ని అందుకుంటారు. ఈ పథకం కింద, ప్రసవం ముందు, తర్వాత వచ్చే వేతన నష్టాల భర్తీకి తల్లులకు ₹12,000 (ఆడపిల్ల పుడితే ₹13,000) ఆర్థిక సహాయం అందించబడుతుంది. నవంబర్ 2021-22 సం. వరకు దాదాపు 1.51 లక్షల మంది లబ్ధిదారులు కేసీఆర్ కిట్‌లతో పాటు రూ.186 కోట్ల ప్రత్యక్ష ప్రయోజన బదిలీని పొందారు. రాష్ట్రంలో సంస్థాగత జననాలలో 2015-16 (NFHS-4) లో 30.5% నుండి 2019-20 (NFHS-5) లో 49.7% పెరుగుదలను బట్టి ఈ పథకం యొక్క మెరుగైన ప్రభావం కనిపిస్తుంది.

11.4.5 మహిళా శక్తి కేంద్రాలు (MSK లు)

మహిళా శక్తి కేంద్రాలు (MSK) అనేది 60:40 కేంద్ర-రాష్ట్ర వాటాతో కేంద్ర ప్రాయోజిత పథకం.

MSK పథకం గ్రామీణ మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్యం మరియు పౌష్టికాహారం వంటి అవకాశాలతో సాధికారత కల్పించేందుకు 'వన్ స్టాప్ కన్వర్జెంట్ సపోర్టు సేవలను అందించడం' లక్ష్యంగా ఉంది. మహిళా శక్తి కేంద్రాలు రాష్ట్రంలో అమలు చేస్తున్న మహిళలకు సంబంధించిన పథకాలు, కార్యక్రమాలు మరియు చట్టాల పై అవగాహన కల్పిస్తాయి. అలాగే పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013, ప్రీ-కాన్సెప్షన్ మరియు ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్ 1994, బాల్య వివాహ చట్టం 2006, వివాహాల తప్పనిసరి రిజిస్ట్రేషన్ చట్టం, 2002, RTE 2009 మొదలైన వాటిపై అవగాహన మరియు ప్రచారం నిర్వహిస్తాయి.

11.4.6 వన్ స్టాప్ కేంద్రాలు (సఖి కేంద్రాలు)

వన్ స్టాప్ కేంద్రాలను సఖి సెంటర్లు అని కూడా పిలుస్తారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో డిసెంబర్ 2017 సం.లో, ప్రైవేట్ మరియు బహిరంగ ప్రదేశాలలో, పని చేసే ప్రదేశంలో, కుటుంబంలో, సంఘంలో మరియు ఇతర పొంతాలలో హింసకు గురైన మహిళలకు సమగ్రమైన సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేశారు. సఖీ కేంద్రాలు 2017 నుండి అక్టోబర్ 2021 సం. వరకు 32,114 కేసులను నిర్వహించాయి. ఇది సఖీ కేంద్రాల యొక్క విస్తరణను తెలియచేస్తుంది. నమోదైన మొత్తం కేసుల్లో దాదాపు 66% గృహహింసకు సంబంధించినవే.

మహిళలకు రక్షణ కల్పించడం కోసం మహిళా హెల్ప్ లైన్ (WHL) నెంబర్ 181 ను తెలంగాణలో 19 ఆగష్టు, 2017 న 6-సీటర్ కాల్ సెంటర్‌తో ప్రారంభించబడింది. హింసకు గురైన మహిళలు/బాలికలకు మద్దతునిచ్చేందుకు సఖీ కేంద్రం WHL తో అనుసంధానించబడింది.

11.4.7 భరోసా కేంద్రాలు

భరోసా కేంద్రాలు అనేది శారీరకంగా, లైంగికంగా, ఆర్థికంగా లేదా మానసికంగా తీవ్రమైన వేధింపులకు గురైన మహిళలు మరియు పిల్లలకు సమగ్ర మద్దతును అందించడానికి ఏర్పాటు చేయబడిన కీలకమైన సహాయ కేంద్రాలు. 2016 సం.లో హైదరాబాద్‌లో తొలి కేంద్రాన్ని, 2018 సం.లో వికారాబాద్‌లో, 2020 సం.లో సంగారెడ్డి, వరంగల్‌లో కొత్త కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట, నల్లొండ, మేడ్చల్, ఖమ్మం, హైదరాబాద్ లోని పాతబస్తీలో భరోసా సెంటర్లు ఏర్పాటు దశలో ఉన్నాయి.

11.4.8 భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణ (SHE) బృందాలు

షీ టీమ్‌లు 2014 సం.లో తెలంగాణ పోలీసు విభాగంగా ఏర్పాటయ్యాయి. మహిళలపై ఈవ్-టీజింగ్, వెంబడించడం, బహిరంగంగా లేదా కార్యాలయాలు, విద్యాసంస్థలు, నివాస ప్రాంతాలు లేదా సోషల్ మీడియాలో వేధింపులు వంటి నేరాలను ఎదుర్కోవడమే దీని లక్ష్యం. ప్రస్తుతం రాష్ట్రంలో 331 షీ టీమ్స్ పని చేస్తున్నాయి. అక్టోబర్ 2014 మరియు సెప్టెంబర్ 2021 సం. మధ్య మొత్తం 54,231 ఫిర్యాదులు అందాయి, దీనితో 19,411 మంది నేరస్తులను అరెస్టు చేశారు.


11.4.9 లైంగిక వేధింపుల ఎలక్ట్రానిక్ బాక్స్ (T-She Box)

లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదు నమోదును సులభతరం చేయడానికి వ్యవస్థీకృత లేదా అసంఘటిత, (ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ప్రతి మహిళకు ఆమె పనితో సంబంధం లేకుండా సింగిల్ విండో యాక్సెస్‌ను అందించే ప్రయత్నంగా ప్రభుత్వం T-She Box అనే మొబైల్ మరియు వెబ్ యాప్‌ని ఏర్పాటు చేసింది.

2021-22 సం.లో, దీనిలో 4,376 అంతర్గత ఫిర్యాదుల కమిటీలు (ICC) మరియు 28 స్థానిక ఫిర్యాదుల

పటం 11.5

ఆసరా పెన్షన్ పథకం కింద లబ్ధిదారుల సంఖ్య మరియు పంపిణీ చేసిన మొత్తం (2014-15 నుంచి 2021-22 వరకు)



Source: Society for Elimination of Rural Poverty, Government of Telangana

కమిటీలు (LCC) నమోదు చేయబడ్డాయి. అంతేకాకుండా, హైదరాబాద్‌లో ట్రాఫికింగ్ బాధితుల భద్రత కోసం ప్రభుత్వం కొత్త కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది.

11.5 పేదరిక నిర్మూలన

"పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడానికి దాని యొక్క ముఖ్య కారకాలు ఏమిటి అనే అంశాలపై ప్రధానంగా ప్రభుత్వం దృష్టి పెట్టి, పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి, రాష్ట్రంలో ఉన్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు అనేక మార్పులు చేర్పులు చేసి వాటిని మరింత పటిష్టపరిచి నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి ఉన్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలను, ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) మరియు 100% సబ్సిడీ కల హౌసింగ్ స్కీమ్ లను మరింత మెరుగుపరిచి అర్హులైన ప్రజలందరికీ లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది.

ఇంకా, రాష్ట్ర స్థాయి సంస్థలైన సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (SERP) మరియు మున్సిపల్ ఏరియాలలో పేదరిక నిర్మూలన కోసం మిషన్ (MEPMA) ల ద్వారా మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలకు (SHG) మరింత సహకారాన్ని అందిస్తూ గ్రామీణ మరియు పట్టణ పేదరికాన్ని పూర్తిగా రూపుమాపడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది.

పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం బహుముఖ అంశాల ఆధారంగా రూపొందించిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (బహుమితీయ పేదరిక సూచిక (MPI)) ఆధారంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. నీతి ఆయోగ్ (NITI Aayog) యొక్క బహుమితీయ పేదరిక సూచిక (MPI) ప్రాథమిక నివేదిక 2021 ప్రకారం, మూడు సమానమైన వెయిటేజీ గల ఆరోగ్యం, విద్య మరియు జీవన ప్రమాణాలు ప్రకారం భారతదేశంలో ప్రతి నలుగురిలో ఒకరు పేదవారు కాగా, తెలంగాణలో ఇది కేవలం ఏడుగురు వ్యక్తులులో ఒకరు మాత్రమే పేదవారు ఉన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వం ఆరోగ్యం (KCR కిట్‌లు, ఆరోగ్యలక్ష్మి, గిరి పోషణ, ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, విద్య (మన ఊరు మన బడి ద్వారా పాఠశాలల మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం) మరియు జీవన ప్రమాణాలలో (గృహం, నైపుణ్యాభివృద్ధి, ఆస్తుల కల్పన, ఉచిత విద్యుత్ మొదలైనవి) మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యంగా కార్యక్రమాలకు రూపకల్పన చేయడం జరిగింది.

11.5.1 ఆసరా పెన్షన్

సంక్షేమం మరియు సామాజిక భద్రత అనే కీలకమైన వ్యూహంలో భాగంగా, సమాజంలోని అత్యంత బలహీన వర్గాలను

పట్టిక 11.2

రాష్ట్రంలో అమలవుతున్న బియ్యం పంపిణీ పథకాలు

పథకం పేరు	లబ్ధిదారుల వివరాలు	అర్హత	వినియోగదారులు చెల్లించే మొత్తం	ప్రతి నెల పంపిణీ చేసే మొత్తం
ఆహార భద్రత కార్డులు	84.74 లక్షల కుటుంబాలు 271.83 లక్షలు లబ్ధి దారులు	బిపిఎల్ కుటుంబాలు	ప్రతి కేజీకి 1.రూ.	కుటుంబంలోని సభూల సంఖ్య పై పరిమితి లేకుండా ఒక్కో సభ్యునికీ 6 కేజిలు
అంత్యోదయ అన్న యోజన కార్డులు	5.67 లక్షల కుటుంబాలు, 15.51 లక్షల లబ్దిదారులు	అత్యంత పేదలు, ఆదిమ గిరిజనులు, నిర్వాసితులు, వితంతువులు మొ.	రూ. 1 ప్రతి కేజి.	కార్డు పై 35 కేజిలు
అత్యోదయ అన్నపూర్ణ	5,777 కుటుంబాలు 6,021 లక్షల లబ్దిదారులు	వయో వృద్ధులు / వృద్ధులు	ఉచితం	ప్రతి లబ్ది దారునికి 10 కేజిలు
సంక్షేమ హాస్టళ్లు మరియు సంస్థలు (ఎస్‌సి,ఎస్‌టి, బిసి)	4,119 హాస్టళ్లు, సంస్థల్లోని 9.24 లక్షల విద్యార్థులు	సంక్షేమ హస్తళ్లలో చదివే విద్యార్థులు	ఉచితం	ప్రీ మెట్రిక్ విద్యార్థులకు ప్రతీ నెల 15 కేజిలు, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ప్రతి నెల 18 కేజిలు
మధ్యాహ్న భోజన పథకం	22.05 లక్షల లబ్దిదారులు	ప్రభుత్వ పాటశాలలల్లో చదివే విద్యార్థులు	ఉచితం	1-5 తరగతి ప్రతీ రోజూ ఒకరికి 100 గ్రా. 6-10 తరగతి ప్రతీ రోజూ ఒకరికి 150 గ్రా.
అంగన్వాడీ కేంద్రాలు	11.58 లక్షల లబ్ది దారులు	3-6 సం. లోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు / పాలిచ్చే తల్లులు	ఉచితం	3-6 సం. లోపు పిల్లలకు ప్రతీ ఒక్కరికీ ప్రతీ రోజూ 75 గ్రా, గర్భిణీ స్త్రీలు / పాలిచ్చే తల్లులకు ప్రతీ ఒక్కరికీ ప్రతీ రోజూ 150 గ్రా.

Source: Civil Supplies department, Government of Telangana

ఆదుకోవడానికి ప్రభుత్వం నవంబర్ 2014 సం.లో "ఆసరా పెన్షన్" పథకాన్నిప్రవేశపెట్టింది. ఈ పథకం సమాజంలోని వివిధ వర్గాలు ప్రత్యేకించి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవి-ఎయిడ్స్ తో బాధపడుతున్న వ్యక్తులు, ఫైలేరియా ప్రభావిత వ్యక్తులు (గ్రేడ్ – II & III), నిస్సహాయులైన నేత కార్మికులు, గీత కార్మికులు, పేద బీడీ కార్మికులు మరియు ఒంటరిగా ఉన్న స్త్రీలకు భరోసాని మరియు శక్తిని కల్పించే ఉద్దేశ్యంతో ప్రారంభించడం జరిగింది.

2021-22 సం.లో (జనవరి 2022 వరకు), 37.34 లక్షల మంది పింఛనుదారులకు దాదాపు రూ.7,078 కోట్లు పంపిణీ చేశారు. 2014 నుండి సగటున దాదాపు 38 లక్షల మంది లభిదారులు ఈ పథకం కింద సంవత్సరానికి కవర్ చేయబడుతున్నారు (పటం. 11.5).

నవంబర్ 2014 సంలో పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి జనవరి 2022 సం. వరకు దాదాపు రూ. 45,882 కోట్లు పంపిణీ చేయబడ్డాయి (పటం. 11.5). జూన్ 2019 నుండి వికలాంగులకు నెలకు పెన్షన్ మొత్తాన్ని రూ. 1500/- నుండి రూ. 3016/- కి మరియు అన్ని ఇతర వర్గాల పింఛనుదారులకు నెలకు రూ. 1000/- నుండి రూ. 2016/- కు పెంచబడింది.

11.5.2 ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)

ప్రభుత్వం ప్రాధాన్యత కలిగిన కుటుంబాలకు వారి అర్హతను బట్టి సబ్సీడీ ధరలకు నిత్యావసర వస్తువులు మరియు ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తోంది. 17,013 సరసమైన ధరల దుకాణాల (FPS) ద్వారా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)ను చురుగ్గా అమలు చేస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం, జాతీయ ఆహార భద్రతా చట్టం (NFSA) కింద భారత ప్రభుత్వంచే నిర్దేశించిన 1.91 కోట్ల (వ్యకులు/ యూనిట్‌లు) తో పాటు మరొక 96 లక్షల మందికి PDS వ్యవస్థను విస్తరించింది. తద్వారా డిసెంబర్ 2021 నాటికి రాష్ట్రంలో 2.87 కోట్ల మంది లబ్దిదారులకు ప్రయోజనం కల్పించింది. కేంద్ర ప్రభుత్వం లబ్దిదారులకు కేజీ బియ్యానికి మూడు రూపాయలుగా ధర నిర్ణయించి ఒక వ్యక్తికి ఐదు కేజీల బియ్యం గాను పంపిణీ చేస్తున్నది. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక వ్యక్తికి 6 కేజీల బియ్యం, ఒక కేజీ ఒక రూపాయి గా నిర్ణయించి కుటుంబంలోని సభ్యులందరికీ ఒక్కొక్కరికి ఆరు కేజీల బియ్యం చొప్పున ఇచ్చే విధంగా ఈ పథకానికి మార్పులు చేయడం జరిగింది. ఆహార భదతతో పాటు, రాష్ట్రం దీపం పథకం కింద 18,90,533 పేద మరియు అట్టడుగు కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లను అందించింది.

ఈ కార్యక్రమంపై మొత్తం వ్యయం 2014 సం.లో రూ. 1,140 కోట్ల నుండి 2021 సం.లో రూ. 2,281 కోట్లకు రెట్టింపు చేయబడింది. 2021-22 సంవత్సరంలో, ప్రజా పంపిణీ వ్యవస్థ రాష్ట్రంలోని దాదాపు 3.36 కోట్ల మంది లబ్దిదారులకు ప్రయోజనం కలిగింది.

11.5.3 కోవిడ్-19 కి ప్రభుత్వ చర్యలు

కోవిడ్ -19 మహమ్మారి మరియు తదనంతర లాక్‌డౌన్‌లు ప్రజల జీవితాలను, ముఖ్యంగా జనాభాలోని అట్టడుగు వర్గాలను ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. కోవిడ్-19 మహమ్మారి 2వ దశ సమయంలో 'పేద కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులందరికీ నెలకు ఒక్కొక్కరికి అదనంగా 10 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసింది. ఈ పంపిణీ మే మరియు నవంబర్ 2021 మధ్య 7 నెలల పాటు కొనసాగింది. దీనికి అదనంగా రూ. 324 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది.

ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సహాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నుండి జూన్, 2021 వరకు 2,03,473 మంది టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేసి రూ. 52.26 కోట్లు ఖర్చు చేసింది. ప్రైవేట్ పాఠశాలల సిబ్బందికి ఈ విధమైన సహకారం అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.

11.6 ఆర్థిక సహాయ పథకాలు

ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడానికి అవసరమైన సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వీటి ముఖ్య ఉద్దేశం, 1) ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ఆస్తులు పెంచడం, 2) స్వయం/వేతన ఉపాధికి దారితీసే నైపుణ్యాల పెంపుదల కోసం శిక్షణా కార్యక్రమాలను అందించడం మరియు 3) వ్యవస్థలో ఉన్న ఆర్థిక అసమానతలను / అంతరాలను రూపుమాపడానికి అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలను ఎస్సీలు, ఎస్టీలు మరియు ఇతర బలహీన వర్గాలకు అందించడానికి సంక్షేమ పథకాలు చేయటం.

11.6.1 గొర్రెల పంపిణీ పథకం

రాష్ట్రంలోని యాదవ, గొల్ల కుర్మ సామాజిక వర్గాలకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోంది. 2017 సం.లో కార్యక్రమం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 3.81 లక్షల మంది లబ్దిదారులకు మొత్తం 79.98 లక్షల గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. 2017 మరియు అక్టోబరు 2021 సం.ల మధ్య రాష్ట్ర ప్రభుత్వం 75% సబ్సిడీతో రూ. 3,572 కోట్లు ఖర్చు చేసింది.

బహిరంగ మార్కెట్‌లో గొర్రెల ధర పెరగడం మరియు రవాణ ఖర్చుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, SRDP కార్యక్రమం (2021-22 మరియు 2022-23 సం.లు) రెండవ దశలో, ప్రభుత్వం గొర్రెల ఒక యూనిట్ ధరను రూ.1,25,000 నుండి రూ.1,75,000 పెంచింది.

11.6.2 యస్సీ, యస్.టి. మరియు బి.సి. వర్గాలకు ఉచిత విద్యుత్ సరఫరా

ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నది. దీని ద్వారా దాదాపు 19.73 లక్షల యస్సీ కుటుంబాలు మరియు 1.47 లక్షల యస్.టి. కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సం. నుండి లాండ్రీలు / ధోబీఘాట్‌లు మరియు సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని రూపొందించింది. దీని ద్వారా రజక మరియు నాయీ బాహ్మణ వర్గాలకు చెందిన 54,035 మంది లబ్ధి పొందుతున్నారు.

11.6.3 వ్యవస్థాపకత అభివృద్ధి (టి-ప్రైడ్)

"షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ తెగలు (ST) మరియు అర్హులైన శారీరక వికలాంగుల (PHC) లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి ప్రభుత్వం 2014 సం.లో తెలంగాణ స్టేట్ ప్రోగ్రామ్ ఫర్ రాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యుర్స్ (T-PRIDE) అనే ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీ పథకాన్ని ప్రారంభించింది.

ఋణ సౌకర్య సదుపాయం కల్పించడమే కాకుండా, ఇండస్ట్రియల్ పార్కులలో ప్లాట్ల ప్రాధాన్యత కేటాయింపు మరియు ఇంటెన్సివ్ ఎంటర్‌ప్రైన్యూర్ మరియు స్కిల్ ప్రోగ్రాములను తీసుకువచ్చింది. 2014 సం.లో పథకం ప్రారంభించినప్పటి నుంచి 2022 జనవరి వరకు 23,742 మంది యస్.టి. పారిశ్రామికవేత్తలకు రూ.1052 కోట్లు, 22,955 మంది యస్సి పారిశ్రామికవేత్తలకు రూ.1032 కోట్లు, 1708 PHC లకు రూ.93 కోట్లు మంజూరయ్యాయి.

11.7 అభివృద్ధి మరియు సంస్కృతి యొక్క పరిరక్షణ

తరతరాలుగా తెలంగాణ విభిన్న భాషలు మరియు సంస్కృతుల సమ్మేళన ప్రదేశంగా ప్రసిద్ధి చెందింది. భారతదేశం యొక్క మిశ్రమ సంస్కృతి, బహుళవాదాలకు మరియు సమగ్రతకు ఇది ఉత్తమ ఉదాహరణ. ఈ ప్రాంతం మొత్తం మీద గంగా - జమునా తెహజీబ్ కు మరియు రాజధాని హైదరాబాద్ 'మినియేచర్ ఇండియా'గా పేరు తెచ్చుకోవడంలో ఆశ్చర్యం లేదు.

రాష్ట్రం యొక్క ఈ మిశ్రమ సంస్కృతిని కాపాడవలసిన ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించింది. గిరిజన సంస్కృతిని పరిరక్షించేందుకు గాను ప్రభుత్వం జోడేఘాట్‌లో కుమురం భీమ్ జ్ఞాపకార్థం 20 కోట్ల రూపాయలతో గిరిజన మ్యూజియం నిర్మించింది. ఇంకా 12 గిరిజన భవన్‌లు, ఆదివాసీ భవన్, బంజారా భవన్‌లు ఒక్కొక్కటి రూ.20 కోట్లతో మంజూరైన వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి.

గిరిజన సమాజానికి చెందిన సంత్ సేవాలాల్ జయంతి, కుమురం భీమ్ వర్ధంతి, నాగోబా జాతర, బొరాపూర్ జాతర, జంగూబాయి జాతర, నాంచారమ్మ జాతర మొదలైన ప్రధాన జాతరలు మరియు పండుగలను ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తుంది. గిరిజనుల పండుగలలో సమ్మక్క సారక్క జాతర లేదా మేడారం జాతరను ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన మత సమ్మేళనంగా ద్వైవార్షికంగా జరుపుకుంటారు. సమ్మక్క సారక్క జాతర లేదా మేడారం జాతర అనేది తెలంగాణ రాష్ట్ర పండుగ. ప్రతి జాతర సమయంలో, లాజిస్టిక్స్, తాగునీరు, పారిశధ్యం మరియు అత్యవసర ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడానికి ప్రభుత్వం విస్తృతమైన ఏర్పాట్లు చేస్తుంది. 2022 సంవత్సరానికి సంబంధించిన వేడుకలు ఫిబవరి 14 నుండి 20 వరకు జరిగాయి. దాదాపు ఒక కోటి మంది యాత్రికులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

Box 11.1

తెలంగాణలో వృద్ధులు – వారికి మద్దతు కార్యక్రమాలు

స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ MoSPI ప్రచురించిన ఇటీవలి నివేదిక 'భారత దేశం - వృద్ధులు (ఎల్డర్లీ ఇన్ ఇండియా)' ప్రకారం దేశంలోని మిగిలిన ప్రాంతాల కంటే దక్షిణ భారత రాష్ట్రాల్లో వృద్ధుల జనాభా ఎలా ఎక్కువగా కలిగి ఉన్నాయో తెలిపింది.

భారతదేశంలోని 10 'వృద్ధాప్య జనాభా రాష్ట్రాలు' (60 ఏళ్లు పైబడిన వారిలో కనీసం 5 మిలియన్ల జనాభా ఉన్న రాష్ట్రాలు) లలో ఒకటిగా వృద్ధుల జీవన నాణ్యత సూచిక 2021 (Quality of Life for Elderly Index 2021) లో తెలంగాణ 38.9 స్కోర్‌ను సాధించింది. ఇది వృద్ధుల జీవన నాణ్యత మెరుగుదల ఆవశ్యకతను తెలియచేసింది[8].


రాష్ట్ర ప్రభుత్వం వయోజనుల కోసం కేంద్రీకృత విధానాలు, చర్యలు మరియు పథకాలపై మరియు వైద్య కళాశాలలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో వృద్ధుల సంరక్షణ పై దృష్టి పెట్టాలి. సామాజిక భద్రత పరంగా, నిరాశ్రయులైన వృద్ధుల కోసం షెల్టర్లను పునరుద్ధరించడం, సబ్సిడీ బీమా మరియు వైద్య ఖర్చులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రవాణా, ఆర్థిక స్వావలంబనను ప్రారంభించడానికి వృద్ధుల స్వయం-సహాయ బృందాల (ESHG) ఏర్పాటు వంటివి పరిశీలించాలి. విస్తృతంగా వ్యాపించిన అసంక్రమిత వ్యాధుల (NCD) ను పరిష్కరించడానికి పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం అత్యవసరం. 60 ఏళ్లు పైబడిన 1,821 మందిని (54% మహిళలు) అధ్యయనం చేసిన పరిశోధన[9], ఖమ్మం మరియు వరంగల్ జిల్లాల్లో ప్రతి ముగ్గురిలో కనీసం ఒక వ్యక్తికి అసంక్రమిత వ్యాధి ఉందని అంచనా వేసింది. ఇది రాష్ట్రవ్యాప్త పోకడలను ప్రతిబింబించనప్పటికీ, ముందుగా ఈ సమస్యను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

8 The Index was created by the Institute for Competitiveness at the request of the Economic Advisory Council to the Prime Minister (EAC-PM).

9 Marmamula, Srinivas & Modepalli, Satya & Kumbham, Thirupathi & Challa, Rajesh & Keeffe, Jill. (2021). Prevalence of disabilities and non-communicable diseases in an elderly population in the Telangana state, India: a population-based cross-sectional study. BMJ Open. 11. e041755. 10.1136/bmjopen-2020-041755.

పటం 11.6

వికలాంగులకు ఇచ్చే పెన్షన్ పథకాల కింద ప్రత్యేక కేటగిరీ కాని రాష్ట్రాలలో పెన్షన్ వివరాలు



Source: Ministry of Rural Development, Government of India[10]

బతుకమ్మ పండుగ అనేది శీతాకాల ఆరంభంలో పూచే అందమైన రకరకాల ఔషధ గుణాలున్న పూలను ఆలయ గోపురం నమూనాలో పేర్చి తొమ్మిది రోజుల పాటు తెలంగాణలో ఆడపడుచులు జరుపుకొనే అతి పెద్ద పూల పండుగ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. 2017 సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం పండుగ సందర్భంగా ఆహార భద్రత పథకంలో చేరిన వయోజన మహిళలందరికి బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుంది. అదేవిధంగా, తెలంగాణలోని మైనారిటీ వర్గాల పండుగలను జరుపుకోవడానికి ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుంది. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రంజాన్ మరియు క్రిస్మస్ వేడుకల సందర్భంగా దావతే-ఇఫ్తార్ మరియు కిస్మస్ విందులను నిర్వహిస్తోంది.

11.8 వృద్ధులు మరియు వికలాంగుల సంక్షేమం

స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ (MoSPI) నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 11% మంది 60 ఏళ్లు పైబడిన వారు. 2031 సం. నాటికి రాష్ట్ర జనాభాలో 14.5% మంది వృద్ధుల కేటగిరీలో ఉంటారని అంచనా. అందుకే, తెలంగాణ వృద్ధాప్య జనాభాకు అవసరమైన విధానాలు మరియు కార్యక్రమాలపై ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. వృద్ధుల సంబంధిత అవసరాలను తీర్చాలనే ఉద్దేశ్యంతో, రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్ల కోసం కాల్ సెంటర్- హెల్ప్ లైన్ (Elder line-14567) ని ఏర్పాటు చేసింది.

MoSPI నిర్వహించిన "భారతదేశంలో వికలాంగులు" 2018 సర్వే ప్రకారం, తెలంగాణ జనాభాలో వికలాంగులు దాదాపు

10 https://pqars.nic.in/annex/256/AU909.pdf

2% ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది లోకోమోటర్ వైకల్యంతో బాధపడుతున్నారు (వికలాంగుల జనాభాలో 65%). వికలాంగుల జనాభాలో అక్షరాస్యత రేటు 40.7%. అందువల్ల, ఈ జనాభాకు సంక్షేమాన్ని విస్తరింపజేయడం అనేది వికలాంగుల జీవన గౌరవం కోసం చాలా కీలకమైనది. ప్రభుత్వం చేపట్టిన కొన్ని కార్యక్రమాల వివరాలు దిగువన ఇవ్వబడ్డాయి.

- 151 మంది వికలాంగులకు 5 రెసిడెన్షియల్ పాఠశాలలు, దృష్టి లోపం ఉన్నవారి కోసం 2 పాఠశాలలు మరియు వినికిడి లోపం ఉన్నవారికి 3 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలకు మొత్తం 830 మంది విద్యార్థులు మరియు 25 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.
- అర్హత కలిగిన దివ్యాంగుల (PWDs) కోసం పాలన సౌలభ్యం మరియు ప్రత్యేక పథకాల అమలును పోత్సహించడానికి ప్రత్యేక వికలాంగుల కార్డులు (UDID) పథకం ప్రారంభించబడింది. తెలంగాణలో 4.76 లక్షలకు పైగా కార్డులు జారీ అయ్యాయి.
- దాదాపు 5 లక్షల మంది PWD లబ్దిదారులు నెలకు రూ. 3,016 ఆసరా పింఛన్లు పొందుతున్నారు.
- ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలలో PWD అభ్యర్థులకు 4% రిజర్వేషన్లతో పాటు, అన్ని పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో దివ్యాంగులకు రిజర్వేషన్లు 3% నుండి 5%కి పెంచబడ్డాయి.
- వికలాంగుల శాఖ వారు దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని అందించడం కోసం టోల్-ఫ్రీ 'హెల్ప్ లైన్ నంబర్ 1800-572-8980ని ఏర్పాటు చేసింది.

పటం 11.6 పద్దెనిమిది నాన్-స్పెషల్ కేటగిరీ స్టేట్స్ ద్వారా అందించబడిన వికలాంగులకు పెన్షన్ మొత్తాలను చూపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం దేశంలోని అన్నీ రాష్ట్రాలకన్నా అత్యధికంగా వికలాంగులకు పింఛను నెలకు రూ.3,016 అందిస్తున్నది.

11.9 ప్రగతి వైపు...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తీవ్ర స్థాయిలో కృషి చేస్తుంది. దానికనుగుణంగానే వివిధ రకాల పథకాలను మరియు ప్రత్యేక కార్యక్రమాలను 2021-22 సం. వరకు అమలు చేస్తూ ఉన్నది. ఈ మధ్య కాలం లో వచ్చిన దళిత బంధు మరియు, యస్సీ, యస్,టి. ప్రత్యేక అభివృద్ధి నిధుల వంటి పథకాలు మరియు కార్యక్రమాల ద్వారా పౌరుల సంక్షేమానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది. ప్రభుత్వం యొక్క వినూత్న కార్యక్రమాలతో పేదరిక నిర్మూలనతో పాటు ఆర్థిక అభివృద్ధి వేగవంతం కావడానికి మరియు సామాజిక ఆర్థిక సమానత్వాన్ని సాధించడం కోసం విశేషంగా కృషి చేస్తుంది. తద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక రక్షణ కల్పిస్తుంది.

అధ్యాయం

12







అడవులు మరియు పర్యావరణం

ముఖ్యాంశాలు

- తెలంగాణ రాష్ట్రం మొత్తం 26,969.54 చ.కి.మీ. అటవీ విస్తీర్ణంను (TFC) కలిగి ఉంది. ఇది రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 24.05 శాతం ఉంది.
- రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణంలో 50 శాతం కంటే ఎక్కువ విస్తీర్ణంను ఐదు జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, నాగర్‌కర్నూల్, కొమరం భీమ్ మరియు మంచిర్యాలలు కలిగిఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దాదాపు 16 శాతం విస్తీర్ణంను కలిగిఉంది.
- తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ వృక్ష మరియు జంతుజాలాలతో పర్యావరణం పరంగా గొప్ప వైవిధ్యాన్ని కలిగి ఉంది. ఇందులో 2,939 వృక్ష జాతులు, 365 పక్షి జాతులు, 103 క్షీరద జాతులు, 28 సరీసృపాల జాతులు, పెద్ద సంఖ్యలో అకశేరుక జాతులు ఉన్నాయి.
- 2021-22లో ప్రాథమిక రంగంలోని అటవీ మరియు లాగింగ్ ఉప-రంగాల వాటా 1,944 కోట్ల రూపాయలు అదనపు స్థూల విలువ (GVA) లో 1.77 శాతం మరియు స్థిరమైన (2011-12) ధరల వద్ద మొత్తం స్థూల రాష్ట్ర అదనపు విలువలో 0.32 శాతం ఉంది.
- 2014-15 మరియు 2021-22 మధ్య అటవీ మరియు లాగింగ్ల ఉప-రంగం ద్వారా స్థిరమైన (2011-12) ధరల వద్ద అదనపు స్థూల విలువ (GVA) 2014-15లో రూ.1,715 కోట్లు ఉండగా 2021-22 లో రూ.1,944 కోట్లకు పెరిగింది. 2014-15 మరియు 2021-22 మధ్య కాలంలో 1.81 శాతం వార్షిక వృద్ధి రేటుతో మొత్తం 13.35 శాతం పెరుగుదలను కనపరిచింది.
- 2015-16 నుంచి 2021-22 మధ్య కాలానికి రాష్ట్రవ్యాప్తంగా 23,000 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, జనవరి 2022 నాటికి 23,599.5 లక్షల మొక్కలు నాటి, లక్ష్యాన్ని 102.6 శాతంతో అధిగమించింది.
- తెలంగాణలో 12 వన్యప్రాణి రక్షిత ప్రాంతాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 5,692 చ.కి.మీ. విస్తీర్ణంలో 9 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, 3 జాతీయ పార్కులు ఉన్నాయి. ఇందులోనే అమ్రాబాద్, కవాల్ టైగర్ రిజర్వ్‌లు ఉన్నాయి.
- రోజుకు 885.5 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో (MLD), రాష్ట్రంలో 29 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (STP) పనిచేస్తున్నాయి, ఇవి రోజు 735.8 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేస్తున్నాయి.
- వైకల్యం సర్దుబాటు చేసిన జీవిత సంవత్సరాల రేటు (Disability-Adjusted Life Years-(DALY)) ప్రకారం, వాయు కాలుష్యం విషయంలో (లక్ష జనాభాకు) జాతీయ సగటు 3,469 కాగా, తెలంగాణలో 2,710 ఉంది. ఈ గణాంకాల ప్రకారం, దేశ మొత్తం కంటే తెలంగాణలోని ప్రజలు వాయు కాలుష్యం కారణంగా చాలా తక్కువ మరణాలు మరియు వ్యాధులకు గురవుతున్నారని అర్థం అవుతుంది.
- 2016-17 నుండి 2020-21 వరకు, రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడిన బయోమెడికల్ వేస్ట్ (BMW) లో 100 శాతం కాల్చడం లేదా క్రిమిరహితం చేయడం (autoclaved) ద్వారా నశింపబడిందని ప్రభుత్వం నిర్ధారించింది.

12.1 ఉపోద్ఘాతము

తెలంగాణ రాష్ట్రం మొత్తం 26,969.54 చ. కి. మీ. అటవీ విస్తీర్ణంతో 2,939 వృక్ష జాతులు, 365 పక్షి జాతులు, 103 క్షీరద జాతులు, 28 సరీసృపాలు, పెద్ద సంఖ్యలో అకశేరుక జాతుల కలయికతో గొప్ప వైవిధ్యాన్ని కలిగి ఉంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48A అనేది అన్ని స్థాయిలలోని ప్రభుత్వాలు, "పర్యావరణాన్ని రక్షించడానికి, మెరుగుపరచడానికి మరియు దేశంలోని అడవులు, వన్యప్రాణులను రక్షించడానికి కృషి చేయాలని" నిర్దేశిస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51A(g), "అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతోసహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపరచడం మరియు జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం" అనే విధిని ప్రతి పౌరునిపై విధిస్తుంది.

రాజ్యాంగంలోని పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం అడవులను, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి మరియు పర్యావరణానికి జరిగే హానిని తగ్గించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతోంది. ఈ ప్రయత్నంలో, పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ మరియు ప్రజల జీవనోపాధిని కాపాడటం మధ్య సమతుల్యతను సాధించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.

ఈ భాగం అడవులు, జీవవైవిధ్యం, కాలుష్యం మరియు వాతావరణ మార్పు అనే నాలుగు అంశాలుగా విభజించబడింది. ప్రతి అంశంలో రాష్ట్ర ప్రస్తుత స్థితి, ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమాలు మరియు వివిధ సూచికల క్రింద పనితీరు చర్చించబడ్డాయి.

12.2 అడవులు

అడవి అనేది ఒక సంక్లిష్ట పర్యావరణ వ్యవస్థ. ప్రధానంగా ఇది భూమికి మరియు అనేక రకాల జీవులకు రక్షణ కవచంగా దోహదం చేసే చెట్లను కలిగి ఉంటుంది. ప్రపంచంలోని భూఉపరితలంలో దాదాపు మూడింట ఒక వంతు అడవులు ఉన్నాయి. అడవులు అనేవి చెట్ల ఉనికి మరియు ఇతర ప్రధాన భూవినియోగాలు లేకపోవడం అనే రెండింటి ద్వారా నిర్ణయించబడతాయి. ఆహార మరియు వ్యవసాయ సంస్థ (Food and Agricultural Organization) ప్రకారం, 'అడవి' అంటే (సహజ అడవులు మరియు కృత్రిమ అడవులతో కలిపి) 0.5 హెక్టార్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో 10 శాతం కంటే ఎక్కువ చెట్లు కలిగి ఉంటుంది. ఇది ప్రధానంగా వ్యవసాయం లేదా ఇతర నిర్దిష్ట అటవీయేతర భూవినియోగంలో ఉండదు.

తెలంగాణ ప్రభుత్వం జీవనోపాధికి మద్దతు ఇవ్వడం, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడటం, కార్బను ఉద్గారాలను తగ్గించడం, నేలను రక్షించడం, గిరిజన వర్గాలకు సాంస్కృతిక పర్యావరణ వ్యవస్థను అందించడం, హాని కలిగించే వన్యప్రాణులను సంరక్షించడంలో అడవుల పాత్రను గుర్తించింది. ప్రభుత్వం అటవీ రంగం అభివృద్ధి కోసం జీవనోపాధి అవకాశాలను అనుసంధానం చేయడం ద్వారా వృక్ష సంపద (green cover) ను మెరుగుపరచవచ్చనే వ్యూహాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.

12.2.1 తెలంగాణలో అటవీ విస్తీర్ణం


తెలంగాణ విస్తీర్ణం లో 26,969.54 చ. కి. మీ. అటవీ విస్తీర్ణం గా (Total Forest Cover - TFC) ఉంది. ఇది రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 24.05 శాతం. ఇందులో దాదాపుగా మూడింట ఒక వంతు, అంటే 8,484 చ.కి.మీ విస్తీర్ణంలో బహిరంగ అడవులు, 7,896 చ.కి.మీ విస్తీర్ణంలో మధ్యస్థ దట్టమైన అడవులు విస్తరించి ఉన్నాయి. అంతేకాకుండా TFCలో చిట్టడవులు 4,420 చ.కి.మీ.తో 16.4 శాతం వాటాను, చాలా దట్టమైన అడవులు 286 చ.కి.మీ.తో 1.1 శాతం వాటాను, నీటి వనరులు 157 చ.కి.మీ.తో 0.6 శాతం వాటాను కలిగి ఉన్నాయి (పటం 12.1ను గమనించండి).

తెలంగాణలోని అడవులను మూడు గ్రూపులుగా వర్గీకరించారు. అవి: 1. ఉష్ణమండల పొడి ఆకురాల్చే అడవులు, 2. ముళ్లతో

పటం 12.1

తెలంగాణలో అటవీ ప్రాంతం

మొత్తం అటవీ విస్తీర్ణం: 26,969.54 చ.కి.మీ.
వర్గం వాటా (%)



Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

కూడిన పొద అడవులు, 3. ఉష్ణమండల తేమ ఆకురాల్చే అడవులు (పట్టిక 12.1ను గమనించండి).

ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ - 2021 ప్రకారం, రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 38.93 శాతం సాపేక్ష వృద్ధితో మామిడి చెట్టు (Mangifera indica) అత్యంత సమృద్ధిగా ఉన్న చెట్ల జాతి, అలాగే పట్టణ ప్రాంతాల్లో 18.35 శాతం వృద్ధితో వేప చెట్టు (Azadirachta indica) ఉంది.

రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణంలో 15.98 శాతం విస్తీర్ణంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి స్థానంలోనూ, 10.89 శాతం విస్తీర్ణంతో ములుగు జిల్లా రెండవ స్థానంలోనూ మరియు 9.25 శాతం విస్తీర్ణంతో నాగర్‌కర్నూల్ జిల్లా మూడవ స్థానంలో ఉన్నాయి. జిల్లాలలోని మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో ఉన్న అటవీ విస్తీర్ణాన్ని గమనించినట్లయితే, ములుగు జిల్లా తన మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో 71.81 శాతం అటవీ విస్తీర్ణంతో మొదటి స్థానంలోనూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 60.95 శాతంతో రెండవ స్థానంలోనూ మరియు కొమరం భీమ్ జిల్లా 54.41 శాతంతో మూడవ స్థానంలో ఉన్నాయి.

పట్టిక 12.1

తెలంగాణలోని అడవుల రకాలు – అటవీ సమూహం

ఉష్ణ మండల పొడి ఆకు రాల్చే అడవులు

1. దక్షిణ పొడి మిశ్రమ ఆకు రాల్చే అడవులు
2. పొడి ఆకు రాల్చే చిట్టడువులు
3. పొడి టేకు అడవులు
4. ద్వితీయ పొడి ఆకు రాల్చే అడవులు
5. పొడి వెదురు
6. హార్డ్విక్కీయ అడవులు
7. బొస్వెల్లియ అడవులు
8. పొడి సవన్నా అడవులు
9. పొడి గడ్డి భూములు

ఉష్ణ మండల ముళ్ల అడవులు

1. దక్షిణ థార్న్ స్క్రబ్స్
2. దక్షిణ ముళ్ల అడవులు


ఉష్ణ మండల తేమ ఆకు రాల్చే అడవులు

1. దక్షిణ తేమ మిశ్రమ ఆకు రాల్చే అడవులు

Source: India State of Forest Report, 2021

పటం 12.2


తెలంగాణలో జిల్లాల వారిగా అటవీ విస్తీర్ణం (%)



Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

పటం 12.3

తెలంగాణలో అడవుల, పర్యావరణ నిర్వహణ (2014-15 నుండి 2021-22)



Abbreviations: AE - Advanced Estimates, FRE- First Revised Estimates, SRE- Second Revised Estimates, TRE- Third Revised Estimates
Source: Directorate of Economics and Statistics, Government of Telangana

రాష్ట్రంలోని తూర్పు, ఉత్తర ప్రాంతాలు సాపేక్షంగా ఎక్కువ అటవీ విస్తీర్ణం వాటాను కలిగిఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, నాగర్‌కర్నూల్, కొమరం భీమ్ మరియు మంచిర్యాల జిల్లాలు రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణంలో 51.75 శాతంను కలిగిఉన్నాయి.

12.2.2 పర్యావరణం సేవలు మరియు జీవనోపాధి

పర్యావరణ వ్యవస్థ మానవులకు ప్రత్యక్ష లేదా పరోక్ష సేవలను అందిస్తుంది. కార్బన్ నిల్వ, పోషకాలను పునరావృతం చేయడం (సైక్లింగ్), గాలి మరియు నీటిని శుద్ధి చేయడం, వన్యప్రాణుల సహజ ఆవాసాల నిర్వహణ అనేటటువంటివి అడవులు అందించే ప్రధాన పర్యావరణ ప్రయోజనాలుకాగా; కలప, ఆహారం, ఔషధం, ఇంధనం మరియు జీవసంబంధమైన ఉత్పత్తులు (bioproducts) మొదలగు పర్యావరణ వస్తుసేవలను అడవులు అందిస్తున్నాయి. తెలంగాణలోని అటవీ ప్రాంతాలలో కలప, వెదురు, కట్టెలు, బొగ్గు, బీడీ ఆకులు[1] లభ్యమమయ్యే ఉత్పత్తులు కాగా, గ్రామీణ ప్రాంతాల్లో కలప మరియు కలపేతర అటవీ ఉత్పత్తులు జీవనోపాధి అవకాశాలను కలిపిస్తున్నాయి.

2021-22లో ప్రాథమిక రంగంలోని అటవీ మరియు లాగింగ్ల ఉప-రంగం 1,944 కోట్ల రూపాయలు స్థూల అదనపు విలువలో (GVA) 1.77 శాతం మరియు స్థిరమైన (2011-12) ధరల వద్ద ఇది మొత్తం స్థూల రాష్ట్ర అదనపు విలువలో 0.32 శాతం ఉంది (పట్టిక 12.3 ను గమనించండి).

2014-15 మరియు 2021-22 మధ్యకాలంలో (2011-12 స్థిర ధరల వద్ద) ప్రాథమిక రంగం ద్వారా GVAలో, అలాగే మొత్తం GSVAలో అటవీ మరియు లాగింగ్ ఉప-రంగం యొక్క వాటా తగ్గింది. 2014-15 మరియు 2015-16 మధ్య ప్రాథమిక రంగంలోని ఈ ఉప-రంగం వాటా GVAలో కొద్దిగా పెరగగా, ఆ తర్వాత 2019-20 వరకు తిరోగమన ధోరణిలో ఉంటూ, 2019-20 మరియు 2020-21 మధ్య 0.05 శాతం పాయింట్లతో స్వల్పంగా పెరిగింది. కానీ 2011-12 స్థిర ధరల వద్ద 2021-22 నాటికి 0.09 శాతం పాయింట్లు తగ్గింది. మొత్తం GSVAలో కూడా అటవీ మరియు లాగింగ్ ఉప-రంగం ఇదే విధమైన ధోరణిని కనపరిచింది. (పట్టిక 12.3 ను గమనించండి).

2011-12 స్థిరమైన ధరల వద్ద అటవీ మరియు లాగింగ్ రంగం యొక్క స్థూల అదనపు విలువ (GVA) 2014-15లో రూ. 1,715 కోట్లు ఉండగా, 2021-22లో రూ. 1,944 కోట్లకు

1 Beedi Leaf: Leaves of the tendu tree (*Diospyros melanoxylon*) are used to wrap beedi, a thin cigarette or mini-cigar filled with tobacco flake.

పెరిగి 1.81 శాతం వార్షిక వృద్ధి రేటుతో మొత్తం 13.35 శాతం పెరుగుదలను కనపరిచింది. (పటం 12.3 ను గమనించండి).

12.2.3 అటవీ ఆరోగ్యం మరియు సజీవత్వం కోసం చొరవలు / సహకారాలు (Initiatives for Forest Health and Vitality)


12.2.3.1 తెలంగాణకు హరిత హారం

తెలంగాణ ప్రభుత్వం "తెలంగాణకు హరిత హారం" (Green Garland for Telangana) కార్యక్రమాన్ని 2015-16 లో ప్రారంభించి, రాష్ట్రంలోని మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో చెట్లను 24 శాతం నుండి 33 శాతంకి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి రెండంచెల వ్యూహంను కలిగి ఉంది. అవి:

- రోడ్డు పక్కన, బంజరు, కొండవాలు ప్రాంతాలు, ప్రభుత్వ/సంస్థాగత ప్రాంగణాలు, హౌసింగ్ కాలనీలు, కమ్యూనిటీ భూములు వంటి గుర్తించిన (notified) అటవీ ప్రాంతాల వెలుపల (outside) విస్తృతంగా మొక్కలను నాటే కార్యకలాపాలను చేపట్టడం.

పటం 12.4

2015-6 నుండి 2021-21 వరకు తెలంగాణకు హరిత హారం యొక్క స్థితి



*Till September 2021
Source: Department of Environment, Forests, Science and Technology

- గుర్తించినటువంటి అడవుల లోపల (inside) పెద్ద మొత్తంలో మొక్కలు నాటి అటవీ సాంద్రతను పెంచడం మరియు అడవులలో సమగ్ర నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా అడవుల సహజ పునరుద్ధరణకు సహాయం చేయడం.

ఇప్పటి వరకు 5 పర్యాయాలు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రస్తుత ఆరవ దశ "తెలంగాణకు హరిత హారం" జూన్ 2020 లో మెదక్ జిల్లా నుండి ప్రారంభంకాగా, 2020-21 సంవత్సరం లో దాదాపు 3,346 లక్షల మొక్కలు నాటబడ్డాయి (పట్టిక 12.2 ను గమనించండి).

ఈ కార్యక్రమం ద్వారా భారీగా మొక్కలు నాటే కార్యకలాపాలను కొనసాగించడానికి అనుబంధంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, పౌర సమాజం నుండి విరాళాలను స్వీకరించేందుకు "తెలంగాణ హరిత నిధి" లేదా "తెలంగాణ గ్రీన్ ఫండ్"ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

12.2.3.2 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్స్

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) పరిధిలోని ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి మరియు మానవ-ప్రేరిత అభివృద్ధి కార్యకలాపాల ద్వారా ఉత్పన్నమయ్యే అవాంతరాల నుండి పర్యావరణ వ్యవస్థ గతిశీలతను రక్షించడానికి ప్రభుత్వం నగరం చుట్టూ 'అర్బన్ ఫారెస్ట్ బ్లాక్స్' ను రూపొందించడం జరిగింది.

పట్టిక 12.2

తెలంగాణకు హరిత హారం కింద నాటిన మొక్కలు (2020-21)

వివరణ	మొక్కల సంఖ్య (లక్షల లో)
అడవుల లోపల (కృత్రిమ పునరుత్పత్తి ద్వారా)	**205.4**
అడవుల లోపల (పునరుద్ధరణ ద్వారా)	**615.0**
అడవుల వెలుపల	**1,980.1**
జిహెచ్ఎంసి	**211.9**
హెచ్ఎండిఏ	**333.8**
మొత్తం	**3,346.2**

Source:Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

129 ప్రాంతాల్లో విస్తరించి ఉన్న 1,60,660 ఎకరాల్లో 188 అటవీ భాగాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో 99 భాగాలు స్వతంత్రంగా ఉండగా, మిగిలిన 89 భాగాలు 30 సన్నిహితమైన గుంపులుగా (clusters) ఉన్నాయి. మొత్తం 129 ప్రాంతాల్లో 59 ప్రాంతాలు నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్నందున, వాటిని 'అర్బన్ ఫారెస్ట్ పార్కులు'గా అభివృద్ధి చేయబడ్డాయి. ఇవి నివాసితులకు వినోదం, విశ్రాంతి, ముఖ్యమైన ప్రజారోగ్య పరిష్కారాలు అందిస్తాయి. నివాసితులకు లేదా ఆవాసాలకు దూరంగా ఉన్న 70 భాగాలను ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ భాగాలుగా అభివృద్ధి చేసింది. HMDA పరిమితుల్లోకి వచ్చే 7 వేర్వేరు జిల్లాల్లో 129 ప్రాంతాల్లోని 19 భాగాలు ఇప్పటికే అభివృద్ధి చేయబడ్డాయి.

12.2.3.3 జియోమాటిక్స్

జియోమాటిక్స్ అనేది భౌగోళిక దత్తాంశంను సేకరించడానికి, పంపిణీ చేయడానికి, నిల్వ చేయడానికి, విశ్లేషించడానికి, ప్రాసెస్ చేయడానికి, ప్రదర్శించడానికి ఉపయోగించే పద్ధతులు మరియు సాంకేతికతలను సూచిస్తుంది. ఇది జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (GIS), గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్ (GPS), కార్టోగ్రఫీ, రిమోట్ సెన్సింగ్ మరియు సర్వేయింగ్‌లను కలిగి ఉంటుంది.

అటవీ శాఖ, అడవులను సమర్థవంతంగా నిర్వహించడానికి/ సంరక్షించడానికి "జియోమాటిక్స్" ఆధారిత ఉపకారణాలతో పాటు, "ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ" (ICT) సాధనాలను కూడా ఉపయోగిస్తుంది. ఈ శాఖ ఉద్యోగులు మరియు ఇతర సంబంధితుల కోసం మాడ్యులర్ ఆధారిత వెబ్-ఎనేబుల్డ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (FMIS)ని అభివృద్ధి చేసింది. ఈ క్రమంలో 20 మాడ్యూల్స్ అభివృద్ధి చేయబడి కార్యాచరణలో ఉండగా, 5 మాడ్యూల్స్ వివిధ అభివృద్ధి దశలలో ఉన్నాయి. ఈ వ్యవస్థలు COVID-19 మహమ్మారి లాంటి సమయంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి కూడా సహాయపడతాయి.

12.2.3.4 అటవీ నియంత్రణ చట్టం 2006(FRA)

భారత ప్రభుత్వం 2006లో, 'షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల చట్టం' ను (అటవీ హక్కుల గుర్తింపు) ఆమోదించింది, దీనినే FRA, 2006 అని కూడా పిలుస్తారు. ఆ తర్వాత 2008లో ఈ చట్టానికి సంబంధించిన నియమాలు అమలులోకి వచ్చాయి.

FRA-2006, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు అటవీ భూమిని కలిగి ఉండే హక్కును

పట్టిక 12.3

అటవీ సంరక్షణ చట్టం, 1980 ప్రకారం 31 మార్చి 2021 నాటికి పరిహార అటవీ పెంపకం యొక్క పురోగతి

పట్టిక నెంబరు	మార్చ్ 31, 2021 నాటికి విలువ
1. మళ్లించిన ప్రాంతం	41,575 ha
2. అటవీ భూమిగా మళ్లించిన ప్రాంతం	13,874 ha
3. అటవీ యేతర భూమిగా మళ్లించిన ప్రాంతం	15,227 ha
4. కాంపెన్సేటరీ అఫారెస్ట్రేషన్ స్టిపులేషన్ (మొత్తం)	**29,101 ha**
5. అదనపు & పీనల్ కాంపెంసేటరీ అఫారెస్ట్రేషన్, రక్షిత జోనులు	3,508 ha
6. అడవీ భూమి లోని అఫారెస్ట్రేషన్ అమలు చేసిన స్టిపులేటెడ్ ప్రాంతం	10,787 ha
7. అడవి కాని భూమి లోని అఫారెస్ట్రేషన్ అమలు చేసిన స్టిపులేటెడ్ ప్రాంతం	12,334 ha
8. అఫారెస్ట్రేషన్ అమలు చేసిన స్టిపులేటెడ్ ప్రాంతం (మొత్తం)	**23,121 ha**
9. అడవీ భూమి లోని అఫారెస్ట్రేషన్ అమలు చేయాల్సిన మిగతా భూమి	6,771 ha
10. అడవీ కాని భూమి లోని అఫారెస్ట్రేషన్ అమలు చేయాల్సిన మిగతా భూమి	2,892 ha
11. అఫారెస్ట్రేషన్ అమలు చేయాల్సిన మిగతా భూమి (మొత్తం)	**9,663 ha**

Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

మరియు నివసించే హక్కును, అలాగే "ఏదైనా కమ్యూనిటీ ఫారెస్ట్‌ను రక్షించడం, పునరుత్పత్తి చేయడం లేదా సంరక్షించడం లేదా నిర్వహించడం" వంటి హక్కులను మంజూరు చేసింది. జనవరి 2022 నాటికి, ప్రభుత్వం 3,08,614 ఎకరాలకు సంబంధించిన 96,676 మంది వ్యక్తులకు మరియు 4,54,054 ఎకరాలకు సంబంధించిన 721 కమ్యూనిటీలకు టైటిల్ సర్టిఫికేట్‌లను జారీ చేసింది.

12.2.3.5 అటవీ పరిహార ప్రణాళిక మరియు నిర్వహణ సంస్థ (CAMPA)

భారత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం 2014లో, తెలంగాణ రాష్ట్ర పరిహార అటవీ నిర్మూలన నిధి నిర్వహణ మరియు ప్రణాళికా ప్రాధికార సంస్థ (Telangana State Compensatory Afforestation Fund Management and Planning Authority-TSCAMPA)ని ఏర్పాటు చేసింది. ఇది అటవీయేతర ఉపయోగాలకు మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అటవీ పెంపకం మరియు పునరుత్పత్తి కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. అటవీ భూమిని అటవీయేతర వినియోగానికి మళ్లించడంతో ఏర్పడిన అంతరాన్ని భర్తీ చేయడానికి పరిహార అటవీ నిర్మాణం, అదనపు పరిహార అటవీ పెంపకం, శిక్షార్హమైన పరిహార అడవుల పెంపకం మరియు నికర ప్రస్తుత విలువల ప్రకారం అటవీ పరిరక్షణ కింద వినియోగదారు ఏజెన్సీల నుండి అందుకున్న నిధులను లేదా రికవరీ చేయబడిన ఇతర మొత్తాలను నిర్వహించే బాధ్యతను TSCAMPA కలిగి ఉంది.

CAMPA కింద పరిహార అటవీ నిర్మాణం (Compensatory Afforestation), పరివాహక ప్రాంత నిర్వహణ (Catchment Area Treatment), సమీకృత వన్యప్రాణుల నిర్వహణ ప్రణాళిక (Integrated Wildlife Management Plan), నికర ప్రస్తుత విలువ (Net Present Value), వడ్డీ మరియు ఇతర అంశాలు ఉన్నాయి. 31 మార్చి 2021 నాటికి, తెలంగాణలో CAMPA పురోగతిని పట్టిక 12.3 తెలుపుతుంది.

12.2.4 అటవీ నిర్వహణ, పరిశోధన, శిక్షణ సంస్థలు

12.2.4.1. తెలంగాణా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (TSFDC)

కలప ఆధారిత పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా తోటలను పెంచే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్‌ను (TSFDC) ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ పేపర్

పట్టిక 12.4

టిఎస్ఎస్‌డిసి నిర్వహణ కింద ఉన్న ప్రాంతం (జనవరి 2022 నాటికి)

తోట రకం	మొత్తం ప్రాంతం (హెక్టార్లలో)
1. యూకలిప్టస్	22,279
2. టేకు	275
3. వెదురు	7,077
4. ఇతరములు	4,112
మొత్తం	**33,743**

Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

మిల్లులకు కావలసిన గుజ్జు కలప (Pulp Wood) డిమాండ్‌ను తీర్చడానికి ఈ కార్పొరేషన్ నీలగిరి (Eucalyptus) మరియు వెదురు (Bmboo) వంటి వివిధ జాతుల చెట్లను పెంచుతోంది. తద్వారా సహజ అడవులకు, ముడి పదార్థాలను సరఫరా చేసే భారం నుండి ఉపశమనం కలిగిస్తుంది. TSFDC రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 33,743 హెక్టార్ల నికర విస్తీర్ణంతో విస్తరించి ఉంది (పట్టిక 12.4 ను గమనించండి).

12.2.4.2 తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ (TSFA)

అటవీ మరియు వన్యప్రాణుల విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది/అధికారులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే లక్ష్యంతో తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ (TSFA) ఏర్పడింది. ఈ అకాడమీ 2020-21లో 6,150 మందికి డివిజన్ స్థాయిలో 62 మరియు 1,625 మందికి రాష్ట్ర-స్థాయిలో 9 పునశ్చరణ (Refresher) శిక్షణా కార్యక్రమాలను నిర్వహించగా, 2021-22లో (ఆగస్టు 2021 వరకు) పునశ్చరణ (Refresher) శిక్షణా కార్యక్రమాలను 2,389 మందికి డివిజన్-స్థాయిలో 8 మరియు 533 మందికి రాష్ట్ర-స్థాయిలో 7 నిర్వహించింది.

12.2.4.3 అటవీ కళాశాల మరియు పరిశోధన సంస్థ (FCRI) ములుగు

ప్రభుత్వం సిద్దిపేట జిల్లా ములుగులో "ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్" (FCRI) ని 2016లో ఏర్పాటు చేసింది. FCRI అటవీ వనరుల పరిరక్షణ మరియు సమర్థవంతమైన నిర్వహణ కోసం అర్హత కలిగిన నిపుణులైన అటవీ అధికారులను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫారెస్ట్రీలో బ్యాచిలర్స్ లెవల్, మాస్టర్స్ లెవల్ మరియు డాక్టోరల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను FCRI అందిస్తున్నది.

పట్టిక 12.5

తెలంగాణలోని వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు

వన్య ప్రాణి సంరక్షణ కేంద్రం పేరు,	జిల్లా	ప్రాంతం (చ.కి.మీ.)
కవ్వాల్	మంచిర్యాల	892
ప్రాణహిత	మంచిర్యాల	136
సివ్వారం	మంచిర్యాల	30
ఏటూరు నాగారం	ములుగు	803
పాకాల	వరంగల్	860
కిన్నెరసాని	భద్రాద్రి – కొత్తగూడెం	635
మంజీర	సంగారెడ్డి	20
పోచారం	మెదక్	130
అమ్రాబాద్ టైగర్ రిజర్వ్	నాగర్ కర్నూల్, నల్లగొండ	2,166
మొత్తం ప్రాంతం		**5,672**

* Core area of Kawal Tiger Reserve ** Core area of Amrabad Tiger Reserve

Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

ఇది దేశీయ మరియు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా తోటల పంటలను ప్రచారం చేయడానికి నిర్దిష్టమైన పరిశోధనల ద్వారా తగిన పద్ధతులను కూడా అభివృద్ధి చేస్తుంది. FCRI రైతులకు వ్యవసాయంపై ఉన్నటువంటి జ్ఞానం, నైపుణ్యం, వైఖరి, అవగాహన, లక్ష్యాలు, మరియు విశ్వాసాలలో మార్పులు తీసుకురావడానికి విస్తృత శిక్షణ (extension training) కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇంకా, వివిధ వ్యవసాయ-పర్యావరణ వ్యవస్థలకు అనువైన వ్యవసాయ-అటవీ నమూనాలను అభివృద్ధి చేస్తుంది.

12.3 జీవవైవిధ్యం (Biodiversity)

బయోలాజికల్ డైవర్సిటీ యాక్ట్-2002 ప్రకారం, జీవ వ్యవస్థలోని అన్ని స్థాయిలలో ఉండే అన్ని రకాల విభిన్న జీవరాసులు, అవి నివసించే ఆవరణ వ్యవస్థ మధ్య నెలకొనిఉండే వైవిధ్యాల స్వరూపమే జీవవైవిధ్యం.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో జీవవైవిధ్య సంరక్షణకు అడవుల లోపల మరియు అడవుల బయట (ఇన్-సిటు మరియు ఎక్స్-సిటు) అనే రెండు పద్ధతులను అవలంబిస్తున్నది. ఇన్-సిటు సంరక్షణ పద్ధతి అనేది జీవజాతులు వాటి సహజ ఆవాసాలలోనే ఉండటాన్ని సూచిస్తుంది. ఇందులో జీవావరణం (బయోస్పియర్) రిజర్వ్‌లు, జాతీయ ఉద్యానవనాలు, వన్యప్రాణి అభయారణ్యాలు మొదలైనవి ఉన్నాయి. మరోవైపు, జీవజాతులను కృత్రిమ ఆవాసాలలోనే సంరక్షించటాన్ని ఎక్స్-సిటు పద్ధతి సూచిస్తుంది. జూలాజికల్ పార్కులు, అక్వేరియంలు, బొటానికల్ గార్డెన్‌లు, క్రియోప్రిజర్వేషన్ (కణాలు, కణజాలాలు లేదా అవయవాలను చాలా తక్కువ ఉష్ణోగ్రతల వద్ద భవిష్యత్తు ఉపయోగం కోసం నిల్వ చేయడం), DNA బ్యాంకులు మొదలైనవి ఎక్స్-సిటు సంరక్షణకు ఉదాహరణలు.

పట్టిక 12.6

తెలంగాణలోని జాతీయ పార్కులు

జాతీయ పార్క్ పేరు	జిల్లా	ప్రాంతం (చ.కి.మీ.)
కాసు బ్రహ్మానంద రెడ్డి నేషనల్ పార్క్	హైదరాబాద్	1
మృగవాని నేషనల్ పార్క్	రంగారెడ్డి	4
మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్క్	రంగారెడ్డి	15
మొత్తం ప్రాంతం		20

Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

పట్టిక 12.7

తెలంగాణలోని టైగర్ రిజర్వులు

	కీలక ప్రాంతం (చ.కి.మీ.),	బఫర్ ప్రాంతం (చ.కి.మీ.),	మొత్తం ప్రాంతం (చ.కి.మీ.)
కవ్వాల్ టైగర్ రిజర్వ్	892	1,123	**2,015**
అమ్రాబాద్ టైగర్ రిజర్వ్	2,166	445	**2,611**

Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

12.3.1 అడవుల లోపల (ఇన్-సిటు) సంరక్షణ

తెలంగాణలో ఉన్న విశిష్టమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించటానికి ప్రభుత్వం 5,692 చ. కి.మీ విస్తీర్ణంలో 12 రక్షిత ప్రాంతాల నెట్‌వర్క్‌ను ప్రకటించింది. ఇందులో 9 వన్యప్రాణి అభయారణ్యాలు (పట్టిక 12.5) మరియు 3 జాతీయ పార్కులు (పట్టిక 12.6) ఉండగా, ఈ మూడు జాతీయ పార్కులు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) పరిధిలోకి వస్తాయి.

12.3.1.1 ప్రాజెక్ట్ టైగర్

తెలంగాణ రాష్ట్రం పులుల మనుగడ మరియు వాటి సంఖ్యను పెంచే లక్ష్యంతో రెండు టైగర్ రిజర్వ్ లు కలిగి ఉంది (పట్టిక 12.7). ఇందులో ఒకటి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, ఇది నల్లమల కొండ ప్రాంతాలలో 2,611 చ.కి.మీ. విస్తీర్ణంతో మహబూబ్ నగర్ మరియు నల్గొండ జిల్లాలలో విస్తరించి ఉంది. రెండవది కవాల్ టైగర్ రిజర్వ్, ఇది మొత్తం 2,015 చ.కి.మీ విస్తీర్ణంలో మహారాష్ట్రలోని తడోబా-అంధేరి టైగర్ రిజర్వ్ మరియు ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాలను కలిగి ఉంది. కవాల్ టైగర్ రిజర్వ్ మరియు మహారాష్ట్రలోని రెండు టైగర్ రిజర్వ్‌ల మధ్య పులులు వలస వెళుతుంటాయి. 2018లో నిర్వహించిన అఖిల భారత పులుల అంచనా ప్రకారం అమ్రాబాద్‌లో 16, కవాల్‌లో 10 పులులు ఉన్నట్లు తేలింది.

భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ చొరవతో స్వదేశ్ దర్శన్ పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యావరణ-పర్యాటక (Eco-tourism) సర్క్యూట్ అభివృద్ధి చేయబడింది. నల్లమల కొండలు, తూర్పు కనుమలను చుట్టే ఈ సర్క్యూట్ నదులు, జలపాతాలు, దేవాలయాలు, సహజ గుహలను కవర్ చేస్తుంది. శ్రీశైలం దేవస్థానాన్ని కేంద్రంగా చేసుకుని తయారు చేయడం జరిగింది. ఈ పర్యాటక ప్యాకేజీని స్థానిక సంఘాల ప్రమేయంతో మన్ననూర్, ఫర్హాబాద్, మల్లెలతీర్థం మరియు దోమలపెంటలలో పర్యావరణ-పర్యాటక (Eco-tourism) ప్రాజెక్టుల ద్వారా వచ్చే ఆదాయాన్ని పులుల సంరక్షణ సంస్థ (Tiger Conservation Foundation) లో జమ చేస్తారు. దీనిని వన్యప్రాణులు, ముఖ్యంగా పులుల అభివృద్ధి మరియు సంరక్షణ కోసం వినియోగిస్తారు.

పట్టిక 12.8

తెలంగాణలోని జంతు ప్రదర్శన కేంద్రాలు, జింకల పార్కులు

వ.నెం.	పేరు	జిల్లా	విస్తీర్ణం (హెక్టార్లలో)
జూలాజికల్ పార్క్‌లు			
1.	నెహ్రూ జూలాజికల్ పార్క్	హైదరాబాద్	152.0
2.	కాకతీయ జూలాజికల్ పార్క్	వరంగల్ అర్బన్	19.2
3.	జూలాజికల్ పార్కుల కింద ఉన్న ప్రాంతం		**171.2**
ప్రభుత్వ ఆధీనం లోని జింకల పార్కులు			
4.	జవహర్ లాల్ నెహ్రూ టూరిస్ట్ కాంప్లెక్స్ (జేఎల్‌టిసి)	మేడ్చల్	26.0
5.	పిల్లల మర్రి జింకల పార్క్	మహబూబ్ నగర్	5.8
6.	కిన్నెరసాని జింకల పార్క్	కొత్తగూడెం	14.5
7.	ఎల్ఎండి జింకల పార్క్	కరీంనగర్	12.5
8.	ప్రభుత్వ ఆధీనం లోని జింకల పార్కుల మొత్తం		**58.8**
ప్రైవేటు జింకల పార్కులు			
9.	జింకల పార్కు, కేశోరాం సిమెంట్	పెద్దపల్లి	5.3
10.	సంఘీ జింకల పార్క్	రంగారెడ్డి	-
11.	ప్రైవేట్ ఆధీనం లోని మొత్తం జింకల పార్కుల మొత్తం		**5.3**
12.	**జింకల పార్కులు ఉన్న మొత్తం ప్రాంతం (8+11)**		**64.1**
13.	**జూలాజికల్ పార్కులు, జింకల పార్కులు ఉన్న మొత్తం ప్రాంతం**		**235.3**

Source: Department of Environment, Forests, Science and Technology, Government of Telangana

12.3.2 అటవీ ప్రాంతాల బయట (ఎక్స్-సిటు) పరిరక్షణ

అంతరించిపోతున్న జాతుల సంతానోత్పత్తి మరియు సహజ ఆవాసాలలో వాటి పునరావాసాన్ని సులభతరం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అటవీ ప్రాంతాల బయట (ఎక్స్-సిటు) సంరక్షణ పద్ధతులను అవలంబిస్తోంది. ఈ లక్ష్యం కోసం ప్రభుత్వం రాష్ట్రంలో హైదరాబాద్ మరియు వరంగల్‌లలో రెండు జంతు ప్రదర్శనశాలలను నిర్వహిస్తోంది (పట్టిక 12.8ను గమనించండి).

కృష్ణ జింక (Antilope cervicapra), సాంభార్ జింక (Rusa unicolor), చౌసింగ్ జింక లేదా నాలుగు-కొమ్ముల జింక (Tetracerus quadricornis) మరియు మచ్చల జింకలు (Axis axis) వంటి జింకల రకాలను సంరక్షించేందుకు ప్రభుత్వం నాలుగు ప్రదేశాలలో జింకల పార్కులను కూడా ఏర్పాటు చేసింది. అదనంగా, రాష్ట్రంలో రెండు ప్రైవేట్ జింకల పార్కులు ఉన్నాయి (పట్టిక 12.8ను గమనించండి).

12.3.3 బయోసాట్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం, వన్యప్రాణి అభయారణ్యాలలో సంరక్షణ చర్యలను అమలు చేయడానికి బయోడైవర్సిటీ కన్జర్వేషన్ సొసైటీ ఆఫ్ తెలంగాణ (BIOSOT)ను ఏర్పాటు చేసింది. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ప్రాజెక్టుకు సంబంధించి బయోసాట్ ఖాతాలో రూ.25.36 కోట్లు జమ అయ్యాయి. ఈ మొత్తం మీద వచ్చే వడ్డీని అభయారణ్యాలు మరియు పులుల రిజర్వ్‌ల రక్షణ, నిర్వహణ కోసం వినియోగిస్తారు. అంటే ఆవాసాల మెరుగుదల, సౌర విద్యుత్తుతో నడిచే పంపుతో కూడిన బోరు బావుల ఏర్పాటు, వన్యప్రాణుల కదలికలను పర్యవేక్షించడానికి కెమెరా ట్రాప్‌ల కొనుగోలు మొదలైన కార్యక్రమాలు ఇందులో ఉన్నాయి.

12.3.4 జీవవైవిధ్య చట్టం, 2002 అమలు

భారత ప్రభుత్వం సాంప్రదాయ జీవ వనరులు మరియు జ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల ఉత్పన్నమయ్యే ప్రయోజనాలను సమానంగా పంచుకోవడానికి సరైన యంత్రాంగం కోసం జీవ వైవిధ్య చట్టం, 2002 (BDA, 2002)ను రూపొందించింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో దీన్ని అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు (TSBB)ని BDA, 2002లోని సెక్షన్ 22 ప్రకారం చట్టబద్ధమైన మరియు స్వయంప్రతిపత్తి గల సంస్థగా రూపొందించింది.

జీవవైవిధ్య సంరక్షణ, దాని భాగాల స్థిరమైన వినియోగం మరియు జీవ వనరుల వినియోగం వల్ల ఉత్పన్నమయ్యే ప్రయోజనాలను సమంగా పంచుకోవడం వంటి విషయాలపై ప్రభుత్వానికి సలహా ఇచ్చే బాధ్యత TSBBకి అప్పగించబడింది. TSBB, జీవసంబంధమైన వాణిజ్య వినియోగం కోసం వచ్చేఅభ్యర్థనలకు ఆమోదాలు మంజూరు చేయడం లేదా నియంత్రించడం వంటి విధులను కూడా నిర్వహిస్తుంది.

జీవవైవిధ్య నిర్వహణ కమిటీలు: TSBB బయోలాజికల్ డైవర్సిటీ యాక్ట్, 2002లోని సెక్షన్ 41 ప్రకారం, TSBB రాష్ట్రంలో బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలను (BMCలు) ఏర్పాటు చేసింది. BMCల ప్రధాన విధులు ఏవంటే: (i) జీవ వైవిధ్య పరిరక్షణను ప్రోత్సహించడం, (ii) జీవ వైవిధ్యం యొక్క డాక్యుమెంటేషన్, (iii) పరిరక్షణ ఆవాసాలు, (iv) భూమిపై ఉన్న వివిధ జాతుల పరిరక్షణ, జానపద కథల పాత్ర మరియు వనరుల పరిరక్షణపై వాటి ప్రభావం, పెంపుడు జంతువుల నిల్వలు, జాతులు మరియు సూక్ష్మజీవుల పరిరక్షణ (v) జీవవైవిధ్యానికి సంబంధించిన జ్ఞానాన్ని క్రమబద్ధీకరించడం (vi) జీవవైవిధ్య రిజిస్టర్‌లో స్థానిక జీవ వనరుల లభ్యత మరియు పరిజ్ఞానం, వాటి ఔషధ లేదా మరేదైనా ఇతర ఉపయోగం లేదా మరేదైనా సమగ్ర సమాచారాన్ని కలిగి ఉండడం. ప్రస్తుతం రాష్ట్రంలోని 540 మండలాల్లో, 538 మండలాల పరిధిలో 13,426 BMCలు ఉన్నాయి.

పీపుల్స్ బయోడైవర్సిటీ రిజిస్టర్: పీపుల్స్ బయోడైవర్సిటీ రిజిస్టర్ (PBR) అనేది BMC లో స్థానిక జీవ వనరుల లభ్యత మరియు పరిజ్ఞానం, వాటి ఔషధ లేదా మరేదైనా ఇతర ఉపయోగం లేదా మరేదైనా సమగ్ర సమాచారాన్ని కలిగి ఉన్న చట్టపరమైన పత్రం. ఇది జీవ వనరులు నిర్వహణను మరియు స్థిరమైన ఉపయోగంలో అవగాహనను మరియు ఉపయోగకరమైన సాధనంగా ఉంటూ చట్టపరమైన సాక్ష్యంగా కూడా పనిచేస్తుంది. ఇప్పటి వరకు 213 PBRలు సిద్ధం చేయబడగా, అమీన్‌పూర్ సరస్సు జీవవైవిధ్య వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది.

12.4 కాలుష్య నియంత్రణ

12.4.1 గాలి నాణ్యత

ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (AQI) అనేది రోజువారీ గాలి నాణ్యతను తెలియచేసే ఒక సూచిక. వాయు కాలుష్య కారకాల సమాచారం మరియు వాటి వల్ల ఏర్పడే ఆరోగ్య ప్రభావాల ఆధారంగా AQI కాలుష్య స్థాయిలను నాణ్యమైన,

పట్టిక 12.9

తెలంగాణలోని ఉమ్మడి వ్యర్ధ శుద్ధి కేంద్రాలు

ప్రదేశం	సామర్థ్యం
జీడిమెట్ల	LTDS-1500 KLD, HTDS-200 KLD
పటాన్ చెరువు	LTDS-3000 KLD
బాలా నగర్	LTDS- 150 KLD
మల్లాపురం (ఉప్పల్)	LTDS- 2000 KLD

Legend: LTDS- Low Total Dissolved Solids Wastewater, HTDS- High Total Dissolved Solids Wastewater, KLD- kilolitres per day

Source: Telangana State Pollution Control Board

సంతృప్తికరమైన, మధ్యస్థంగా, తక్కువగా, చాలా తక్కువగా మరియు తీవ్రమైనవిగా వర్గీకరిస్తుంది. రాష్ట్రం లో ఏ మానిటరింగ్ స్టేషన్ కూడా 2016 మరియు 2021 మధ్య కాలం లో మధ్యస్థ స్థాయి కంటే తక్కువగా AQI స్థాయిని నమోదు చేయలేదు.

గాలి నాణ్యత కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి ప్రభుత్వం గాలి నాణ్యత పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (TSPCB) 2025-26 నాటికి 10 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణంలో ఉండే నలుసు పదార్థాన్ని (గాలిలో ఉండే దుమ్ము, ధూళి, మసి లేదా పొగ వంటి కొన్ని కణాల మిశ్రమం) 30%కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

నిరంతర పరిసర వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలను (Continuous Ambient Air Quality Monitoring Stations -CAAQMS) సంఖ్యను 5 నుండి 13కి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. TSAIR అనే మొబైల్ అప్లికేషన్‌ను కూడా TSPCB ప్రవేశపెట్టింది, దీని ద్వారా ప్రజలు, రాష్ట్రంలోని వివిధ నగరాల్లో వాయు కాలుష్యానికి సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేయవచ్చు.

ఇండియా: హెల్త్ ఆఫ్ ది నేషన్స్ స్టేట్స్-2017 నివేదిక ప్రకారం, వైకల్యం సర్దుబాటు చేసిన జీవిత సంవత్సరాల (DALY) రేటు[2], వాయు కాలుష్యానికి (1 లక్ష జనాభాకు) జాతీయ సగటు 3,469తో పోలిస్తే తెలంగాణలో 2,710గా ఉంది. దేశ మొత్తం కంటే తెలంగాణలో వాయు కాలుష్యం కారణంగా చాలా తక్కువ మంది మరణాలు మరియు వ్యాధులతో బాధపడుతున్నారని ఇది సూచిస్తుంది.


12.4.2 నీటి నాణ్యత

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (TSPCB) 244 కేంద్రాల ద్వారా నేషనల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ప్రోగ్రామ్ (NWMP) కింద నదులు, సరస్సులు, భూగర్భ జలాలు మరియు మురుగునీటి శుద్ధి కర్మాగారాలలోని నీటి నాణ్యతను పర్యవేక్షిస్తుంది.

రోజుకు 885.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం (MLD)తో 29 మురుగునీటి శుద్ధి కర్మాగారాలు (STP) రాష్ట్రంలో పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాలు రోజు 735.8 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేస్తున్నాయి. రెండు రియల్ టైమ్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్లు (RTWQMS) హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ సరస్సు మరియు ఫతేనగర్‌లలో ఏర్పాటు చేయబడ్డాయి. ఇవే కాకుండా రోజుకు 6,850 కిలోలీటర్ల మొత్తం సామర్థ్యంతో 4 సాధారణ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్

పటం 12.5

తెలంగాణలో వ్యర్థాల నిర్వహణ (2016-17 నుండి 2020-21 వరకు)



Source: Telangana State Pollution Control Board

2 DALY stands for 'Disability Adjusted Life Years', and is a time-based measure that combines years of life lost due to premature mortality (YLLs) and years of life lost due to time lived in states of less than full health, or years of healthy life lost due to disability (YLDs). One DALY represents the loss of the equivalent of one year of full health.

పట్టిక 12.10

తెలంగాణలో బయో మెడికల్ వ్యర్థాలు: ఉత్పత్తి వర్సెస్ శుద్ధి

పరిమాణం (కిలోల్లో)	2016	2017	2018	2019	2020
ఉత్పత్తైన మొత్తం బయో మెడికల్ వ్యర్థాలు	13,220	15,719	16,243	20,472	23,810
ప్రతీ రోజూ కాల్చివేత	9,858	11,317	11,841	16,082	17,819
ప్రతి రోజూ ఆటో క్లేవ్	3,362	4,402	4,402	4,390	5,991
ఉత్పత్తైన బయో మెడికల్ వ్యర్థాల్లో శుద్ధి చేసినవి	100%	100%	100%	100%	100%

Source: Telangana State Pollution Control Board

ప్లాంట్లు (చిన్నస్థాయి పరిశ్రమల నుండి ఉత్పన్నమయ్యే వ్యర్థాలను శుద్ధి చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన శుద్ధి వ్యవస్థలు) ఉన్నాయి (పట్టిక 12.9ను గమనించండి).

Centre for Good Governance, హైదరాబాద్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (TSPCB), GPS-ఆధారిత స్వయంచాలక ప్రసరించే ట్యాంకర్ ట్రాకింగ్ మరియు నివేదిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. సాధారణ ప్రసరించే శుద్ధి కర్మాగారం (CETP)లకు వ్యర్థాలను 167 వాహనాల్లో రవాణా చేయడంతో ఇది అమలు చేయబడుతోంది.

12.4.3 తెలంగాణలో వ్యర్థాల నిర్వహణ

ఘన వ్యర్థాలు (Solid Waste:): 2016-17లో రాష్ట్రంలో ఘన వ్యర్థాల సేకరణ రేటు 89.9% మాత్రమే ఉంది. అయితే ప్రభుత్వ నిరంతర కృషితో 2020-21 నాటికి ఘన వ్యర్థాల సేకరణ రేటు 100%కు చేరుకుంది. 2016-17లో ఉత్పత్తి అయిన మొత్తం వ్యర్థాల్లో శుద్ధి చేసిన వ్యర్థాల శాతం 61.4% ఉండగా, 2020-21 నాటికి 75.56%కు పెరిగింది (పట 12.5 గమనించండి).

తెలంగాణలో ఐదు చెత్త నుండి శక్తిని తయారు చేసే (Waste to Energy) ప్లాంట్లు ఉన్నాయి. చెత్త నుండి శక్తి అంటే, ఘన వ్యర్థాలను ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేయడం. రాష్ట్రంలో ఉన్నటువంటి ఐదు ప్లాంట్లలో నాలుగు ప్లాంట్లు ఒక్కొక్కటి 35.6 మెగావాట్ల సామర్థ్యంతోనూ, ఒకటి 19.8 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్నాయి.

హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో రోజుకు 6,275 టన్నుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయబడింది. అంతేకాకుండా, ఈ ప్రదేశంలో ఘన వ్యర్థాలను ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ను GHMC స్థాపించింది.

రాష్ట్రంలోని 140 పట్టణ స్థానిక సంస్థలు (Urban Local Bodies-ULB) వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయడానికి కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి భూములను గుర్తించాయి. పొడి వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి 113 ULBలు 279 పొడి వనరుల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. 102 ULBలు తడి వ్యర్థాలను కూడా ప్రాసెస్ చేయడానికి వర్మీకంపోస్టింగ్ యార్డుల సౌకర్యాలను ఏర్పాటు చేశాయి.

బయో-మెడికల్ వ్యర్థాలు (BMW): రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 100 శాతం బయో-మెడికల్ వ్యర్థాలను కాల్చడం లేదా ఆటో-క్లేవ్ (ల్యాబ్ పరికరాలు, వైద్య వ్యర్థాలను క్రిమిరహితం చేయడానికి ఆటోక్లేవ్ యంత్రంను ఉపయోగిస్తారు) ద్వారా నాశనం చేసేలా ప్రభుత్వం నిర్ధారించింది. 2016-17 నుండి 2020-21 సంవత్సరాలలో కాల్చడం, ఆటో-క్లేవ్ ద్వారా ప్రక్రియ చేయబడిన బయో-మెడికల్ వ్యర్థాల నిష్పత్తి దాదాపు 3:1 గా ఉంది (పట్టిక 12.10).

శుద్ధి చేయబడిన బయో-మెడికల్ వ్యర్థాలు అధీకృత రీసైక్లర్ల ద్వారా పారవేయబడతాయి. తెలంగాణ రాష్ట్రంలో బయో-మెడికల్ వ్యర్థాలను సేకరించడం మరియు సురక్షితంగా పారవేయడం కోసం TSPCB, 11 కామన్ బయో-మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీస్ (CBWTF) లను అనుమతించింది. రాష్ట్రంలో బయో-మెడికల్ వ్యర్థాలను మోసే 51 వాహనాలు GPS-ట్రాకింగ్‌తో అనుసంధానమైనాయి.

ఈ -వేస్ట్ మేనేజ్‌మెంట్ పాలసీ-2017

ఎండ్-ఆఫ్-లైఫ్ ఉత్పత్తులను వేరు చేయడం మరియు సరైన మార్గాల్లోకి మార్చడం ద్వారా ఈ-వ్యర్థాలను నిర్వహించడంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న ఒక అవగాహన సమాజాన్ని రూపొందించాలని ఈ పాలసీ భావిస్తుంది. రాబోయే పారిశ్రామిక పార్కులు, ఎస్టేట్‌లు మరియు క్లస్టర్‌లలో ఈ-వ్యర్థాలను

విడదీయడానికి లేదా రీసైక్లింగ్ చేయడానికి ప్రభుత్వం పారిశ్రామిక స్థలం లేదా పెడ్లను కేటాయిస్తుంది. ఈ-వ్యర్థాలను విడదీయడం మరియు రీసైక్లింగ్ చేసే ప్రక్రియలో పనిచేసే సిబ్బందికి ఉండే ఇబ్బందుల దృష్ట్యా, వీరు వ్యక్తిగత రక్షణ, పరికరాల కొరత లేదా అనైతిక పని పద్ధతులను ఎదుర్కోలేరు. అందువల్ల తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) మరియు స్కిల్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ జాబ్స్ ద్వారా ఈ-వ్యర్థాల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన నైపుణ్యాలు అందించబడతాయి.

కాలుష్య నివారణకు తీసుకున్న ఇతర చర్యలు

రాష్ట్రంలోని ఇతర కాలుష్యకాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు క్రింది విధంగా ఉన్నాయి. అవి:

- దుండిగల్‌లో ఉన్న హైదరాబాద్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టుకు ప్రమాదకర వ్యర్థాలను తరలించే 54 వాహనాలకు, ప్రమాదకర వ్యర్థాల ప్రాసెసింగ్ ఫెసిలిటీ అయిన GEPILకి వ్యర్థాలను తరలించే 11 వాహనాలకు GPS-ట్రాకింగ్ అమర్చబడింది.
- జీడిమెట్ల మరియు ఫతుల్లగూడలో రోజుకు 500 టన్నుల (Tons Per Day-TPD) సామర్థ్యంతో రెండు నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు ప్రారంభించబడ్డాయి.

12.5 వాతావరణ సంరక్షణ మరియు చర్యలు

ప్రధానంగా వాతావరణ ప్రేరేపిత ప్రకృతి విపత్తులైన కరువులు, వేడిగాలులు, ఆకస్మిక వరదలకు తెలంగాణ తీవ్రంగా నష్టపోతోంది. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఈ విపత్తులు వాటి రకాలలో, తీవ్రతలో మార్పులకు గురవుతూ తరచుగా వస్తుండడంతో అసాధారణ మానవ ప్రాణాలతో పాటు ఆస్తి నష్టానికి కారణమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వేసవి తరంగ చర్య ప్రణాళిక (Heatwave action plan)-2020, వేడిగాలుల ప్రతిస్పందనలు, ప్రభావాన్ని తగ్గించే కార్యకలాపాల అమలు, సమన్వయం మరియు మూల్యాంకనం కోసం కావలసిన అవగాహనను లేదా రూపాన్ని ప్రభుత్వానికి అందిస్తుంది. ప్రభుత్వం 2015లో తెలంగాణ రాష్ట్ర వాతావరణ మార్పు కోసం కార్యాచరణ ప్రణాళిక (TSAPCC)ని కూడా అభివృద్ధి చేసింది. ఈ TSAPCC వృద్ధి మరియు అభివృద్ధితో పాటు వాతావరణంలో వచ్చే మార్పులను తగ్గించడం మరియు పర్యావరణ స్థిరత్వానికి అనుకూలమైన చర్యలను రూపొందిస్తుంది.

12.6 ప్రగతి వైపు...

గ్లోబల్ గోల్స్ అని పిలువబడే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 (Sustainable Development Goals-SDGలు) పేదరికాన్ని అంతం చేయడానికి, పర్యావరణాన్ని రక్షించడానికి మరియు 2030 నాటికి ప్రజలందరూ శాంతి మరియు సంక్షేమాన్ని ఆస్వాదించేలా చర్యలు తీసుకోవడానికి సార్వత్రిక పిలుపుగా 2015లో ఐక్యరాజ్యసమితి ఆమోదించింది.

తెలంగాణ ప్రభుత్వం సహజ పర్యావరణాన్ని పరిరక్షించాలనే దృష్టికోణంతో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలోని 'పరిశుభ్రమైన నీరు మరియు పారిశుధ్యం' (6 వ లక్ష్యం), 'బాధ్యతాయుతమైన ఉత్పత్తి మరియు వినియోగం' (12 వ లక్ష్యం), 'వాతావరణ చర్య' (Climate Action) (13 వ లక్ష్యం) మరియు 'లైఫ్ ఆన్ ల్యాండ్' (15 వ లక్ష్యం) అనే ఈ నాలుగు పరస్పర అనుసంధాన లక్ష్యాలతో అటవీ, పర్యావరణం, జీవవైవిధ్యం మరియు వాతావరణ మార్పులకు అనుగుణంగా తన కార్యక్రమాలను ప్రణాళిక చేసింది. తెలంగాణ రాష్ట్ర వాతావరణ కార్యాచరణ ప్రణాళిక-2015 వంటి విధాన ఫ్రేమ్‌వర్క్‌లు మరియు తెలంగాణకు హరిత హారం వంటి కార్యక్రమాలు రాబోయే సంవత్సరాల్లో కూడా రాష్ట్రంలో 33 శాతం అటవీ విస్తీర్ణ లక్ష్యాన్ని సాధించడంలోను, సహజ పర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతోనూ ముందుంటాయి. ఈ చర్యలన్నీ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలు, తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ద్వారా కొనసాగుతున్న కార్యక్రమాలకు అనుబంధంగా ఉంటాయి.

అధ్యాయం

13









పంచాయతీ రాజ్ – పల్లె ప్రగతి

ముఖ్యాంశాలు

ప్రాదేశిక మరియు పరిపాలనా వికేంద్రీకరణ కోసం పరిపాలనలో పారదర్శకత, మరియు పాలనను ప్రజలపై కేంద్రీకరించడం కొరకు రాష్ట్ర ఆవిర్భావం తరువాత తెలంగాణ ప్రభుత్వం 10 జిల్లాలను 33 జిల్లాలుగా, 459 మండలాలను 594 మండలాలుగా, మరియు 8,368 గ్రామ పంచాయితీల 12,769 గ్రామ పంచాయతీలుగా పునర్వ్యవస్థీకరించింది. గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మరియు గ్రామ పంచాయతీల (GPs) పాలనను మెరుగుపరుచుకునే రెండు లక్ష్యాలతో 2019సంలో పల్లె ప్రగతి కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమము, జులై 2021 వరకు నాలుగు రౌండులు రూ. 8,614.45 కోట్లతో పూర్తి చేసింది. ఇందులో భాగంగా 12,714 వైకుంఠ ధామాలు 12,751 డంపింగ్ యార్డ్స్ మరియు గ్రామ పంచాయితీలంతటా 9.30 కోట్ల మొక్కలు నాటడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్యమైన విజయాలు. గ్రామీణ పరిపాలలోని గ్రామ పంచాయతీల యొక్క మౌళిక సదుపాయాలు మరియు మెరుగైన పారిశుధ్య సేవలను అందించటం, వీధిధీపాలు, నీటి సరఫరా, పచ్చదనాన్ని వ్యాప్తి చేయడం మరియు ఆర్థిక నిర్వహణలోని పరివర్తనను రాష్ట్రం చవిచూసింది.

రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ని ప్రకటించింది. గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉన్న అధికారాలను స్పష్టంగా నిర్వచించడం, వారి కార్యనిర్వాహకుల యొక్క పాత్రలను మరియు బాధ్యతలను వివరించడం మరియు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి గ్రామపంచాయతీల (GP) యొక్క పనితీరును తనిఖీలు చేయడానికి మండల పంచాయతీ అధికారుల పర్యవేక్షణ వ్యవస్థను ప్రవేశపెట్టినది.

పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా అనేక గిరిజన తండాలను స్వతంత్ర గ్రామపంచాయతీ(GP) లు గా ప్రకటించి సమాజం యొక్క అట్టడుగు వర్గాలను బలోపేతం చేసింది.

కొత్తగా నియమించబడిన 9,355 జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సామర్థ్యాన్ని పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శిక్షణ ఇచ్చే అధికారులకు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు విస్తరించబడ్డాయి. పంచాయత్ రాజ్ సంస్థల పురోగతిని ప్రోత్సహించే లక్ష్యంతో, పంచాయతీ రాజ్ సంస్థలలోని అన్ని స్థాయిలలో స్పష్టమైన సహాయక పర్యవేక్షణ వ్యవస్థలతో డేటా-ఆధారిత GP స్థాయి పనితీరు కొలత మరియు నిర్వహణ ఫ్రేమ్ వర్క్ ప్రారంభించబడింది.

13.1 ప్రజాస్వామ్య వికేంద్రీకరణ మరియు అభివృద్ధి

ప్రజలచేత, ప్రజలకొరకు మరియు ప్రజలచే నిర్వహించబడిన చురుకైన భాగస్వామ్యం కలిగిన సమర్థవంతమైన పాలన అనేది ప్రజాస్వామ్యానికి ప్రధానమైనది. రాష్ట్రం యొక్క విధులు మరియు వనరులు జిల్లా, మండల, పంచాయతీ మరియు వార్డు స్థాయిలలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అప్పగించినప్పుడే అటువంటి భాగస్వామ్యం మరియు ప్రభావం సాధ్యమవుతుంది. అధికార మార్పిడి అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి, వారి బలాలు మరియు సమస్యలను గుర్తించి, పరిష్కారాలను సూచించడంతోపాటు డిమాండ్ చేయడం మరియు వాటి అమలును పర్యవేక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రజాస్వామ్య వికేంద్రీకరణ యొక్క ముఖ్య లక్ష్యం.

ఒక స్ఫూర్తితో వికేంద్రీకరణ భావనను ముందుకు తీసుకెళ్లడం కోసం రాష్ట్ర ఆవిర్భావం నుండి విధానాలు మరియు కార్యక్రమాలలో ప్రజల అవసరాలను ప్రతిబింబించేలా ప్రణాళిక ప్రక్రియ రూపకల్పనను మార్చడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉంది.

తెలంగాణ ప్రభుత్వం కొత్త పంచాయతీ రాజ్ చట్టం- 2018 ను ప్రవేశపెట్టిన తర్వాత, పల్లె ప్రగతి కార్యక్రమం (Telangana Rural inclusive growth project) ద్వారా మౌళిక సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం, షెడ్యూల్డ్ ప్రాంతాలకు ప్రత్యేక నిబంధనలు రూపొందించబడ్డాయి. ప్రస్తుతం, రాష్ట్రంలోని షెడ్యూల్డ్ ప్రాంతాలు ఆదిలాబాద్, కుమురం భీమ్, మంచిర్యాలు, ములుగు, వరంగల్ (రూరల్), మహబూబాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం మరియు నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని 85 మండలాల్లో 1,180 షెడ్యూల్డ్ గ్రామాలను కలిగి ఉన్నాయి. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా, భారత ప్రభుత్వం పంచాయత్ రాజ్ సంస్థలకు (PRIలు) వారి స్వంత అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకోవడానికి, పన్నులను రూపొందించడానికి, పాఠశాలలు, ఆరోగ్య సౌకర్యాలు, అభివృద్ధికి మౌలిక సదుపాయాలు మొదలైన వాటిని నిర్వహించడానికి అధికారం ఇచ్చింది.

పంచాయతీ రాజ్ సంస్థల యొక్క 3-అంచెల నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధి మరియు పబ్లిక్ పాలసీ డెలివరీ అనే అంశాలను గుర్తిస్తుంది.

ఎన్నికైన ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారుల పాత్రలు మరియు బాధ్యతలు ఈ నిర్మాణంలో బాగా నిర్వచించబడ్డాయి మరియు వారు సామరస్యపూర్వకంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి సన్నిహిత సహకారంతో పని చేయాలని ఆశించడం జరిగింది.

13.2 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 అమలు

పంచాయితీ రాజ్ చట్టం, 2018 ప్రకారం రాష్ట్ర శాసనసభకు మాత్రమే గ్రామాన్ని నోటిపై (గుర్తించడం) చేయడానికి లేదా డీ-నోటిపై చేయడానికి అధికారం ఉంటుంది. గ్రామ పంచాయితీ ప్రాథమికంగా పారిశుధ్య నిర్వహణ, తోటల పెంపకం, వీధిలైట్లు మరియు పన్నులు & పన్నేతరల వసూళ్లకు బాధ్యత వహిస్తుంది. దీని కొరకు ప్రతి GP తప్పనిసరిగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారుచేసి సంబంధిత కార్యక్రమాలను చేపట్టాలి. ప్రణాళికల అమలును మరియు గ్రామ స్థాయి అధికారుల జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు ప్రతి రెండు నెలలకొకసారి (సంవత్సరానికి 6సార్లు) గ్రామసభ ను తప్పనిసరిగా నిర్వహించాలి. వార్షిక అభివృద్ధి నివేదిక, ఆడిట్ నివేదిక మరియు పరిపాలన నివేదికతో సహా అనేక నివేదికలు గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, వీధి దీపాలు, మొక్కలు నాటడం మరియు ఇతర పనులు అనే నాలుగు స్టాండింగ్ కమిటీలను కలిగి ఉన్న గ్రామసభ ముందు ఉంచాలి. సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శిలు ఆడిట్ నిర్వహించనట్లయితే వారిని పదవుల నుండి తొలగించాల్సి ఉంటుంది. ఇంకా వారి అధికారాలను జిల్లా కలెక్టర్ కు అప్పగించి పంచాయతీ అధికారులపై క్రమశిక్షణా చర్యలను చేపట్టవలసి ఉంటుంది. ఇదే కాకుండా సర్పంచ్‌ల తొలగింపుపై అప్పీల్ చేయడానికి గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారు.

మైదాన ప్రాంతాలలో 100% యస్.టి. జనాభా ఉన్న గ్రామాలను యస్.టి. వర్గానికి రిజర్వ్ చేయడం తో పాటు ప్రతి వర్గానికి రిజర్వేషన్లు రెండు పదవీ కాలాలకు పొడిగించడం జరిగినది. దీని ప్రకారం అన్ని గ్రామీణ స్థానిక సంస్థలకు 2019 సం.లో ఎన్నికలు నిర్వహించబడినాయి.

13.2.1 పంచాయతీ కార్యదర్శులకు రిపోర్టింగ్ వ్యవస్థ

గత రెండు సంవత్సరాలుగా, క్షేత్ర స్థాయి పంచాయతీ రాజ్ అధికారులచే సాంకేతికత ఆధారిత, ధృవీకరించదగిన సమాచార ఆధారిత రిపోర్టింగ్ కోసం ఒక ఫౌండేషన్ స్థాపించబడింది.

పంచాయితీ కార్యదర్శులు (PS) మంచి ఫలితాలపై దృష్టి పెట్టి రోజువారీ, నెలవారీ సూచికలపై నివేదించడానికి మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి చేయబడింది. నివేదించబడిన సూచికలు తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం 2018 ప్రకారం PSల బాధ్యతలకు అనుగుణంగా ఉంటాయి.

13.2.2 గ్రామ పంచాయితీల పర్యవేక్షణ

గ్రామ పంచాయతీ పనితీరు పర్యవేక్షణలో మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) ముఖ్యపాత్ర పోషిస్తారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణ రాష్ట్రం యొక్క సగటు మండల జనాభా అతి స్వల్పంగా ఉండటం వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించడం సులభతరం అయ్యింది (పటం. 13.1)

మండల పంచాయతీ అధికారులు, అలాగే తనిఖీలు నిర్వహించే ఇతర పర్యవేక్షక అధికారులు (డివిజనల్ పంచాయతీ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా ప్రజా పరిషత్‌ల డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు మరియు జిల్లా ప్రజా పరిషత్‌ల ముఖ్య కార్యనిర్వహణాధికారులు) ఉపయోగించేందుకు రెండవ మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి చేయబడింది.

మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా మరియు రాష్ట్రస్థాయి పర్యవేక్షణ అధికారుల చేత సేకరించబడిన సమాచారమునకు మరియు గ్రామ పంచాయితీ స్థాయి నివేదికల మధ్య సారూప్యతను నిర్ధారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకొనబడినవి.


పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖచే అమలు చేయబడిన ఈ పర్యవేక్షక విధానం, ప్రతి స్థాయిలోని కార్యనిర్వాహక అధికారులు, తమ బాధ్యతలో ఉన్న వారి పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి వీలు కల్పిస్తుంది మరియు బహుళ సేవా డెలివరీ విభాగాలలో పునరావృతం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

13.2.3 సేవల లభ్యత పై పౌరుల అభిప్రాయం

గ్రామపంచాయతీ నిర్వహణను మెరుగుపరచడం కొరకు పంచాయతీ విభాగము వినూత్న చర్యలను అమలు పరిచింది. గ్రామపంచాయతీ పనితీరుపై, సేవల అందజేతపై ఒక పౌర అభిప్రాయము పొందుటకు ఒక Outbound call centre ను ప్రారంభించింది. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (IVR) ఆటోమేటెడ్ కాలింగ్ సిస్టమ్ కూడా పౌరుల అభిప్రాయాన్ని సేకరించడానికి ఒక సాధనంగా పరీక్షించబడింది.

పటం 13.1

రాష్ట్రాలలో మండల సగటు జనాభా (2021)



Source: Local Governance Directory and National Commission on Population

సమాచారమును సేకరించడంలో ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు ఈ విభాగము అన్ని GP రోడ్లను, GP భవనాలను Tag చేసింది. పంచాయతీ కార్యదర్శుల కార్యక్రమాలు, నివేదికలను పూరించడానికి గ్రామపంచాయతీ కార్యాలయమునకు రోజుకు ఒక్కసారే వచ్చి హాజరు వేసేవిధంగా GPS ఆధారిత హాజరు వ్యవస్థను అభివృద్ధి చేసినది.

13.2.4 జిల్లా పరిపాలన నుండి మార్గదర్శకత్వం

పంచాయత్ రాజ్ చట్టం ప్రకారం, పంచాయతీ రాజ్ అధికారుల పనితీరును మార్గదర్శనం చేయడానికి మరియు పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్లకు అధికారాలు అప్పగించారు.

రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ మరియు జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థలపై శ్రద్ధ చూపించడానికి అదనపు పరిపాలన అధికారి (additional collector) అనే పోస్టును సృష్టించింది.

13.2.5 ఆర్థిక సహాయము (financial support)

గ్రామ పంచాయతీకి ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక సంఘం నిధులకు సమానమైన నిధులను కేటాయించి గ్రామ పంచాయతీలను (GP) బలోపేతం చేయడంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయింపు, నిధులు విడుదల మరియు బడుగు, బలహీన వర్గాల కొరకు అదనపు నిధులు కేటాయించడం జరుగుతుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో, 15వ ఆర్థిక సంఘం 1,365 కోట్ల రూపాయలను కేటాయించగా దానితో సమానంగా రాష్ట్ర ఆర్థిక సంఘం కూడా రు.1,365 కోట్లను కేటాయించింది.

గ్రామ పంచాయతీ స్థాయిలో ఆర్థిక ప్రణాళికను మెరుగుపరచడానికి ఎంతో కృషి చేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీలు 10% నిధులు పర్యావరణ సంబంధిత కార్యక్రమాల కొరకు కేటాయిస్తూ, 2023-24 సంవత్సరం వరకు వార్షిక బడ్జెట్ ను తయారు చేసుకోవడం జరిగింది. పంచాయతీరాజ్ చట్టం లోని వివిధ ముఖ్యమైన అంశాల వ్యయాలను విశ్లేషించుటకు గ్రామ పంచాయతీలలో ఒక వ్యయా కోడ్ విధానం (expenditure code system) ప్రారంభించబడింది.

13.2.6 పౌరులకు అందించే సేవలు (service delivery to citizens)

పారిశుధ్యం (sanitation): గ్రామ పంచాయతీలు గృహ వ్యర్థాలను సేకరించడం మరియు వేరు చేయడం నుండి గ్రామ రోడ్లు మరియు సంస్థలను ప్రతి నిత్యం శుభ్ర పరచడం లో కీలక పాత్ర పోషిస్తాయి. వివిధ వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను (waste management practices) ప్రోత్సహించుటకు నిధులను కూడా ఇచ్చింది.

పచ్చదన వ్యాప్తి (Green Cover):

తెలంగాణకు హరితహారం - (గ్రీన్ గార్లాండ్ ఫర్ తెలంగాణ)

ప్రభుత్వము, రాష్ట్రంలోని అడవులను (Green Cover) ను 24% నుండి 33 % వరకు పెంచడానికి ప్రారంభించిన ఒక ముఖ్యమైన కార్యక్రమము. ప్లాంటేషన్ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు గ్రామ స్థాయిలో ప్లాంటేషన్‌పై స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి.

వీధి దీపాలు: వీధిలైట్లు ప్రజా భద్రతను ప్రోత్సహించడంలో మరియు రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో అంతర్భాగమైనవి. వీధిలైట్ల రోజువారీ నాణ్యత తనిఖీలకు పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహిస్తారు. వీధిలైట్ల విద్యుత్ వినియోగ బిల్లులను ప్రతి నెలా సకాలంలో చెల్లించడాన్ని సంబంధిత శాఖ పర్యవేక్షిస్తుంది. మారుమూల ప్రాంతాల్లో వీధిలైట్ల మౌలిక సదుపాయాల నాణ్యతను మెరుగుపరచడానికి కూడా చొరవ తీసుకోబడింది.

నీటి సరఫరా(water supply): రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రధాన పథకం- మిషన్ భగీరథ లో భాగంగా త్రాగే నీటిని గ్రామంలోని చివరి అవాసము వరకు అందించడానికి గ్రామపంచాయతీ ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. అంతేకాకుండా, గ్రామ పంచాయతీలు, కుళాయి నీటి కనెక్షన్లను అందించడానికి గృహాలు మిగిలి లేవని ధృవీకరించాలి. నీటి సరఫరా విషయానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే, మిషన్ భగీరథ సంబంధిత అధికారికి సకాలంలో ఫిర్యాదు చేసి సమస్యలను సమన్వయంతో పరిష్కరించవలసి ఉంటుంది. మిషన్ భగీరథ పథకం యొక్క సమర్థవంతమైన అమలుకు నిదర్శనం, స్థిరమైన ఉపరితల వనరుల ద్వారా అన్ని గ్రామీణ నివాసాలలో పని చేసే గృహ కుళాయి కనెక్షన్లు 100% పూర్తి చేసిన సాధించిన భారతదేశంలోని మొట్టమొదటి పెద్ద రాష్ట్రం తెలంగాణ.

Covid-19 విధులు: రాష్ట్రంలో Covid-19 ను అట్టడుగు స్థాయి వరకు అదుపు చేసే కార్యక్రమంలో భాగంగా పంచాయితీ కార్యదర్శులు, గ్రామాలలో క్రిమి సంహారక చర్యలు తీసుకోవటం, ఫ్రంట్ లైన్ హెల్త్ కేర్ వర్కర్స్ ల సమన్వయంతో మాస్కుల సరఫరా, వ్యాక్సినేషన్ గురించి అవగాహన, పౌరులకు Covid పరీక్షలు చేయిస్తూ, భౌతిక దూరం గురించి అవగాహన కల్పిస్తూ ఈ మహమ్మారిని ఎదుర్కోవడంలో ఒక చురుకైన పాత్రను పోషించారు.

13.2.7 సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు (capacity building initiatives)

తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (TSIRD) అనేది ఎన్నికైన ప్రతినిధులతో సహా పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ (PR&RD) సిబ్బందికి శిక్షణ ఇచ్చే అత్యున్నత సంస్థ. 2021 సంవత్సరంలో జనవరి నుండి నవంబర్ వరకు, TSIRD హైదరాబాద్ క్యాంపస్ మరియు దాని రెండు కేంద్రాల (రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా మరియు వరంగల్ జిల్లా హసనపర్తి) ద్వారా 6,768 మందికి 218 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. శిక్షణలో పంచాయత్ రాజ్ చట్టం అమలు, IT మరియు ఇ-గవర్నెన్స్, MGNREGS

Box 13.1

పల్లె ప్రగతి ఫర్ P.S ఈ యాప్ ను ఉపయోగించి జిల్లా స్థాయి పర్యవేక్షణ ఫలితాలు

(Monitoring District level outcomes using palle pragathi for PS App)

పంచాయతీ కార్యదర్శుల కొరకు ప్రారంభించిన మొబైల్‌యాప్స్, క్షేత్రస్థాయికార్యనిర్వాహకులు అందించే సమాచారంను సేకరించడం, విశ్లేషించడంను సులువు చేయడంతోపాటు ఫలితాలను కూడా మెరుగుపరచడానికి సహాయపడుతాయి. పంచాయతీ కార్యదర్శి యొక్క రోజువారీ మరియు నెలసరి నివేదికలో భాగంగా P.S. యాప్ లో సేకరించిన జిల్లా వారి గ్రామపంచాయతీ పారిశుద్ధ్యం మరియు వీధిలైట్ల సూచికల వాటా 80% కన్నా ఎక్కువగా ఉన్నG.P లు Table 13.1 లో సంక్షిప్తముగా తెలియచేయబడినవి. పారిశుద్య సూచికలో గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే రోడ్లు, మురుడు నీటి కాలువలు(drains), సంస్థల పరిశుభ్రత మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతుల (waste Management Practice) గురించిన సమాచారం తెలియజేయబడుతుంది. పంచాయతీ కార్యదర్శి రోజువారి యాద్ఛిక తనిఖీ చేసినప్పుడు పనిచేస్తున్న వీధిదీపాల పనితీరు సమాచారాన్ని వీధిలైట్ల సూచిక తెలుపుతుంది. P.S యాప్ ప్రకారం Sub optional performance ఉన్న గ్రామ పంచాయతీలకు జిల్లా పరిపాలనా యంత్రాంగం వాటి యొక్క పనితీరును బలోపేతం చేయడానికి తగు సంబంధిత చర్యలు తీసుకుంటుంది.

పట్టిక 13.1

జిల్లాల వారిగా P.S. యాప్ నందు 80% కంటే ఎక్కువ స్కోర్ ఉన్న గ్రామపంచాయతీల సమాచారం

80% కంటే ఎక్కువ స్కోర్ ఉన్న గ్రామ పంచాయతీలు

80% కంటే ఎక్కువ, 80% కంటే తక్కువ,

	పారిశుధ్యం	వీధి దీపాలు
ఆదిలాబాద్	90.2%	85.3%
భద్రాది – కొత్తగూడెం	91.5%	80.7%
హనుమకొండ	86.5%	82.2%
జగిత్యాల	91.3%	83.7%
జనగాం	84.0%	79.4%
జయశంకర్ – భూపాలపల్లి	91.3%	82.2%
జోగులాంబ – గద్వాల్	86.3%	74.1%
కామారెడ్డి	88.0%	74.1%
కరీంనగర్	89.5%	84.3%
ఖమ్మం	87.3%	83.7%
కుమరం భీమ్	54.0%	57.9%
మహబూబ్ నగర్	92.0%	81.3%
మహబూబాబాద్	87.3%	89.1%
మంచిర్యాల	79.7%	83.6%
మెదక్	83.8%	79.5%
మేడ్చల్ – మల్కాజ్గిరి	44.3%	86.9%
ములుగు	90.8%	83.3%
నాగర్ కర్నూల్	83.9%	71.8%
నల్గొండ	73.6%	74.5%
నారాయణ్ పేట్	93.9%	70.0%
నిర్మల్	92.9%	89.6%
నిజామాబాద్	84.7%	82.5%
పెద్దపల్లి	88.7%	91.4%
రాజన్న సిరిసిల్ల	89.0%	85.9%
రంగారెడ్డి	67.9%	82.8%
సంగారెడ్డి	91.3%	79.3%
సిద్దిపేట	82.8%	82.4%
సూర్యాపేట	89.9%	77.5%
వికారాబాద్	86.4%	70.5%
వనపర్తి	88.2%	74.9%
వరంగల్	87.0%	73.4%
యాదాద్రి – భువనగిరి	70.5%	86.7%

Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

అమలు, సామాజిక తనిఖీ మరియు నీరు, పారిశుద్ధ్యం మరియు స్త్రీలు, శిశు సంక్షేమం వంటి ముఖ్యమైన అంశాలపై నేపథ్య శిక్షణ ఇవ్వడం జరిగినది. TSIRD, పంచాయతీరాజ్ కార్యనిర్వాహకులు మరియు ఎన్నికైన ప్రతినిధుల సామర్థ్య నిర్మాణాన్ని పెంచేందుకు Softnet (society for Telangana state network)ను ఉపయోగించి డిజిటల్ టూల్స్‌తో 2017-18 లో 42 శిక్షణ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సామర్థ్యం పెంపుదల కోసం సమాచార ఆధారిత విధానాన్ని ఉపయోగిస్తూనే ఉంది. పంచాయతీ కార్యదర్శులతో వివిధ సర్వేలను చేసి వారి శిక్షణా స్థాయిని అర్థం చేసుకోవటం కూడా జరిగింది

13.3 పల్లె ప్రగతి

2019 సం.లో, తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యతను పెంపొందించడం మరియు గ్రామ పంచాయతీల (GPs) పాలనను మెరుగుపరచడం అనే రెండు లక్ష్యాలతో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈకార్యక్రమం ద్వారా ప్రభుత్వం గ్రామీణ పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, మొక్కల పెంపకం మరియు గ్రామ పంచాయతీల పరిపాలనపై దృష్టి సారించింది.

గ్రాంట్-ఇన్-ఎయిడ్స్, ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్లు, పంచాయితీల యొక్క సొంత నిధులు, ఇతర పథకాల నుండి కన్వర్జెన్స్ నిధులు మరియు విరాళాల ద్వారా ఈ కార్యక్రమానికి నిధులు సమకూరుతాయి. ఇంతేకాకుండా ప్రజలు ఈ కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసే అవకాశం కూడా ఉంది. ఈ కార్యక్రమము సెప్టెంబర్ 2019 సం.లో ప్రారంభం అయినప్పటి నుండి డిసెంబర్ 2021 వరకు రూ. 8617.45 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

జూలై 2021 సం. వరకు పల్లె ప్రగతి యొక్క నాలుగు దశలను పూర్తి చేయడం జరిగింది. వీటిలో భాగంగా రోడ్లు పరిశుభ్రత, మురుగునీటి కాలువలు శుభ్రం చేయడం, లోతట్టు ప్రాంతాలను గుర్తించడం, గుంతలను పూడ్చడం, పాడైన పాత స్థంభాలను, వైర్లను, వీధి దీపాలను మార్చడం, మూడవ వైరును వేయడం, లోతట్టు ప్రాంతాలలోని నీటిని తీయడం, పాత శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి కూల్చివేయడం, కూల్చివేసిన శిధిలాలను, చెత్తను శుభ్రపరచడం మరియు ఉపయోగించని బోర్లు, బావులను పూడ్చడం, రోడ్లకు ఇరువైపులా నాటే మొక్కలు(avenue Plantation) మరియు చనిపోయిన మొక్కలను తీసి కొత్త మొక్కలను నాటడం వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది.

గ్రామపంచాయతీలన్నిటికీ రూ. 2.30 లక్షల తో village dump yard (చెత్తపారవేయు ప్రదేశం) మరియు ప్రతి గ్రామ పంచాయతీకి రూ.12.50 లక్షల వ్యయంతో వైకుంఠధామం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రతి గ్రామ పంచాయతీకి, వేరుచేయబడిన చెత్తను (segregated garbage) రవాణా చేయడానికి ఒక ట్రాక్టర్, ఒక ట్రాలీ మరియు తెలంగాణకు హరితహారం పరిధిలో వచ్చే గ్రామ పంచాయతీలలో ఉండే మొక్కలకు నీళ్ళు పోయడానికి ఒక టాంకర్ ను కూడా ఇవ్వడం జరిగింది.

13.3.1 ముఖ్య కార్యక్రమాలు

గ్రామాల్లో చేపట్టిన పలు కీలక కార్యక్రమాలు, పనులు

శ్మశానవాటికలు

రాష్ట్రంలోని మొత్తం 12,769 గ్రామ పంచాయతీల్లో వైకుంఠధామం/శ్మశాన వాటికల నిర్మాణం చేపట్టగా, వాటిలో 12,714 శ్మశాన వాటికలు రూ. 1,308.84 కోట్లతో పూర్తిచేయబడ్డాయి.

పట్టిక 13.2

పల్లె ప్రగతి దశలు మరియు ముఖ్య కార్యక్రమాలు

దశలు	సమయం	ముఖ్య కార్యకలాపాలు
1వ దశ	సెప్టెంబర్ 06, 2019 నుండి అక్టోబర్ 05, 2019	రోడ్లు / డ్రైనేజ్ ల పరిశుభ్రత, లోతట్టు ప్రాంతాలను గుర్తించడం, గుంతలు పూడ్చడం
2వ దశ	జనవరి 02, 2020 నుండి జనవరి 12, 2020	బహిరంగ ప్రదేశాలను ప్రరిశుభ్ర పరచడం, మొక్కలు నాటడం, పాడైన కరెంట్ స్తంభాల స్థానంలో కొత్తవి అమర్చడం
3వ దశ	జూన్ 01, 2020 నుండి జూన్ 08, 2020	ప్రభుత్వ సంస్థలు, ఇతర బహిరంగ ప్రదేశాలను ప్రరిశుభ్ర పరచడం, పరిశుభ్రమైన తాగునీటి సరఫరా, దోమలు పెరగకుండా చర్యలు, చెత్త సేకరణ
4వ దశ	జూలై 01, 2021 నుండి జూలై 10, 2021	అందరూ ఉపయోగించే ప్రాంతాలు, ప్రభుత్వ సంస్థలు శుభ్రపరచడం, చెత్త వేరు చేయడం, తెలంగాణాకు హరిత హారం, మొక్కల పెంపకం పనులు, విద్యుత్ సరఫరా సమస్యలు పరిష్కరించడం, అంటువ్యాధుల నివారణ చర్యలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల నిర్మాణం (వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, మొదలైనవి)

Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

డంపింగ్ యార్డులు

మొత్తం 12,769 గ్రామ పంచాయతీల్లో డంపింగ్ యార్డుల నిర్మాణం చేపట్టగా, వాటిలో రూ.277.84 కోట్లు వెచ్చించి 12,751 పూర్తి చేశారు.

పచ్చదనం

12,759 గ్రామ పంచాయతీలలో నర్సరీలు స్థాపించబడ్డాయి మరియు 2020-21 సం.లో రూ. 271.23 కోట్లు ఖర్చు చేయడం ద్వారా 18.84 కోట్ల మొక్కలను పెంచడం జరిగినది.

2021-22 సం. నందు పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ రూ. 436.02 కోట్లు ఖర్చుచేసి 9.30 కోట్ల మొక్కలను నాటడం ద్వారా '8.76 కోట్ల మొక్కలు నాటుట' అనే లక్ష్యాన్ని అధిగమించింది (106%).

పల్లె ప్రకృతి వనం (విలేజ్ నేచర్ పార్క్)

పల్లె ప్రకృతి వనం అనేది తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక ప్రకృతి వనం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో 19,472 గ్రామపంచాయతీలు, ఆవాసాలలో రూ.222.06 కోట్లతో పల్లె ప్రకృతి వనాలను గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్నారు.

బృహత్ పల్లె ప్రకృతి వనం BPPV (village nature park for mandal headquarters)

ప్రతి మండలంలో 5 BPPV లు స్థాపించబడినాయి అదనంగా 2,725 BPPV లను ఏర్పాటు చేసే లక్ష్యంతో 785 స్థలాలు గుర్తించడం పూర్తి అయ్యింది. 98 స్థలాలలో రూ.28.33 కోట్ల ఖర్చుతో మొక్కలు నాటడం (plantation) పూర్తయినది.

బహుళ వరుసలలో అవెన్యూ ప్లాంటేషన్
Multi Layer Avenue Plantation (MLAP)

తెలంగాణలో రూ.26.42 కోట్ల వ్యయంతో 8000 కి.మీ (ప్రతి జిల్లాలో 250 కి.మీ) లక్ష్యాన్ని అధిగమిస్తూ 8305 కి. మీ లు MLAP పద్ధతి ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయింది.

ఇంకుడు గుంతలు (soak pits)

రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలలో రూ.416.87 కోట్ల వ్యయంతో 11,64,643 వ్యక్తిగత మరియు 32,941 సామాజిక ఇంకుడు గుంతలు (community magic soak pits) నిర్మించబడినవి.

రైతు వేదికలు: రాష్ట్రంలో రూ. 515.18 కోట్ల వ్యయంతో 2,597 రైతు వేదికలు నిర్మించబడినవి.

కల్లాలు (Dry platforms)

రాష్ట్రంలోని 49,170 ధాన్యపు కల్లాలకు పునాది వేయడం జరిగింది. ఇందులో 19,309 కల్లాలు రూ.124.00 కోట్ల ఖర్చుతో పూర్తి చేయబడినవి.

13.3.2 పల్లె ప్రగతికి వనరులు (Resourcing for palle pragathi)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 1,365 కోట్లకు సమానంగా అంతే నిధిని రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల కింద కేటాయించడం జరిగింది. ఏప్రిల్ 2021 సం. నుండి పంచాయతీ రాజ్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.227.50 కోట్ల నిధులను ప్రతినెలా విడుదల చేస్తుంది. అదనంగా, పల్లె ప్రగతి నిధులలో అంతరాలను పూరించడానికి ప్రతి మంత్రికి రూ. 2 కోట్లు, జిల్లా పరిపాలన అధికారి (District Collector)కి రూ.1 కోటి మరియు అదనపు పరిపాలన అధికారి (additional collector)కి రూ.25 లక్షలు మొత్తం రూ.72 కోట్లు ఇవ్వడం జరిగింది.

గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్ లకు, జిల్లా పరిషత్ లకు రాష్ట్ర మరియు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.1,820.00 కోట్లు విడుదల చేయబడ్డాయి.

గ్రామ పంచాయతీల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలు కనీసం రూ.5 లక్షల వార్షిక ఆదాయం పొందగలిగేలా, 332 గ్రామపంచాయతీలకు రూ.2.84 కోట్లను విడుదల చేసింది. ఇంకా ప్రభుత్వం రూ.500.00 కోట్లు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ల కింద జిల్లా ప్రజా పరిషత్‌లు మరియు మండల ప్రజా పరిషత్‌లకు కేటాయించినది.

13.4 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క గుణాత్మక అంశాలు (Qualitative aspects of MGNREGS)

పౌరులకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో అనివార్యమైన శాశ్వత మరియు నాణ్యమైన ఆస్తులను సృష్టించడానికి పల్లె ప్రగతి కార్యక్రమం కింద అనేక పనులను అమలు చేయడానికి MGNREGS ని అనుసంధానం చేసింది.

13.3.3. అవార్డులు

పట్టిక 13.3

2019-20 అంచనా సంవత్సరానికి వివిధ కేటగిరీల కింద, 2021 సంవత్సరానికి నేషన్ పంచాయతీ అవార్డుల కింద ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయతీలు.

	Category	Mandal Parishad/ Gram Panchayat Name
1	Deen Dayal Upadhyay Panchayat Sashaktikaran Puraskar (DDUPSP)	Zilla Praja Parishad Medak at Sangareddy
2		Korutla Mandal Parishad, Jagtial District
3		Dharmaram Mandal Parishad, Peddapalli District
4		Chakrapoor Gram Panchayat, Moosapet Mandal, Mahabubnagar District
5		Mittapalli Gram Panchayat, Siddipet (Urban) Mandal, Siddipet District
6		Ruyyadi Gram Panchayat, Talamadugu Mandal, Adilabad District
7		Malyala Gram Panchayat, Narayanraopet Mandal, Siddipet District
8		Parlapally Gram Panchayat, Thimmapur (L.M.D) Mandal, Karimnagar District
9		Haridasnagar Gram Panchayat, Yellareddipet Mandal, Rajanna Sircilla District
10	Nanaji Deshmukh Rashtriya Gaurav Gram Sabha Puraskar (NDRGGSP)	Sundilla Gram Panchayat, Ramagiri Mandal, Peddapalli District
11	Child Friendly Gram Panchayat Award	Mohinikunta Gram Panchayat, Rajanna Sircilla District
12	Gram Panchayat Development Plan (GPDP) Award	Sundilla Gram Panchayat, Ramagiri Mandal, Peddapalli District
13	7 Villages out of top 10 villages in the country under Saansad Adarsh Gram Yojana are from Telangana, as per the rankings released in 2021-22.	1. Vennampally (Karimnagar); 2. Kowlas (Nizamabad); 4.Ganneruvaram (Karimnagar); 5.Kandakurthi (Nizamabad); 6.Veeranapally (Karimnagar); 9.Ramakrishnapur (Karimnagar); 10.Thana Kurd (Nizamabad).

Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

13.4.1 తెలంగాణ పనితీరులోని ముఖ్యాంశాలు (2021-22)[1]

ఉపాధి (Wage seekers): 28.13 లక్షల కుటుంబాలకు చెందిన 47.05 లక్షల మంది కూలీలకు వేతన ఉపాధి కల్పించారు.

పని దినాలు: రోజుకు రూ.172.8 సగటు వేతన రేటుతో 13.45 కోట్ల పని దినాలు సృష్టించబడ్డాయి.

జనాభా సమాచారం: మొత్తం పనిదినాలలో, దాదాపు 22% షెడ్యూల్డ్ కులాల (SC) కుటుంబాలకు, 21% షెడ్యూల్డ్ తెగల (ST) కుటుంబాలకు మరియు మిగిలిన 57% ఇతరులకు ఉపాధి కల్పించబడింది.

సగటు పనిదినాలు: సంవత్సరంలో నమోదుచేసుకున్న కుటుంబాలకు 47.83 సగటు పనిదినాలలో పని కల్పించబడినది.

జిల్లాల పనితీరు: 2021-22 సంవత్సరానికి, డిసెంబర్ వరకు, తెలంగాణలోని 15 జిల్లాలు పనిదినాల లక్ష్యాలను అధిగమించాయి మరియు దాదాపు అన్ని జిల్లాలు తమ లక్ష్యంలో 80% కంటే ఎక్కువ ప్రగతి సాధించాయి (పటం13.2).

ఖర్చు: ఏడాదిలో రూ. 3,478.25 కోట్లు ఖర్చు చేశారు, ఇందులో 66.3% (రూ. 2,306.07 కోట్లు) వేతనాలకు, 30.3% (రూ.

1 Till January 28, 2022

1,053.9 కోట్లు) శాశ్వత ఆస్తుల సృష్టికి మరియు పరిపాలనా ప్రయోజనాల కోసం 3.4% (రూ. 118.26 కోట్లు) ఖర్చు చేశారు (పటం 13.3). MGNREGA, 2005 ప్రకారం, రాష్ట్రాలు 60:40 వేతన-వస్తు సామగ్రి నిష్పత్తి ఉండేలా పాటించాలి.

13.4.2 MGNREGS అమలులో ముఖ్యాంశాలు

జాబ్ కార్డ్స్: MGNREGS జాబ్ కార్డులు కనీసం 5 సంవత్సరాల వరకు చెల్లుబాటులో ఉంటాయి. ఆ తర్వాత అవి నిర్ణీత ధృవీకరణతో మళ్లీ జారీ చేయబడతాయి. 2021-22 సం.లో క్యూఆర్ కోడ్‌లతో కూడిన 35 లక్షల జాబ్ కార్డులను ముద్రించి పంపిణీ చేశారు.

పట్టిక 13.4


సంవత్సరం వారిగా MGNREGS భౌతిక లక్ష్యాలు, సాధన మరియు వ్యయం

వ.నెం.	ఆర్థిక సంవత్సరం	లక్షిత పని దినాలు (కోట్లలో)	సృష్టించిన పని దినాలు (కోట్లలో)	సాధించిన శాతం	ఆర్థిక వ్యయం (రూ. కోట్లలో)
1	2014-15	13.08	10.39	79.0%	2,038
2	2015-16	13.56	14.18	101.0%	2,410
3	2016-17	10.00	10.87	107.0%	2,626
4	2017-18	12.00	11.50	96.0%	2,930
5	2018-19	13.00	11.72	90.0%	3,027
6	2019-20	12.00	10.72	89.0%	2,734
7	2020-21	15.50	15.79	102.0%	4,545
8	2021-22*	13.00	12.56	96.6%	3,171
	Total	**102.14**	**97.73**	**95.1% (average)**	**23,481**

*(as on 20.12.2021) Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

పటం 13.2

పనిదినాల పరంగా జిల్లాల పనితీరు (2021-22)



రాష్ట్ర సగటు **97%**

District	Physical performance (%)	District	Physical performance (%)
జోగులాంబ – గద్వాల్	125	జనగాం	97
ములుగు	122	సిద్దిపేట	97
హనుమకొండ	121	యాదాద్రి – భువనగిరి	97
సూర్యాపేట	117	మహబూబాబాద్	93
మేడ్చల్ – మల్కాజ్గిరి	113	సంగారెడ్డి	92
ఆదిలాబాద్	111	వనపర్తి	92
కుమరం భీమ్	110	నిర్మల్	90
జయశంకర్ – భూపాలపల్లి	108	ఖమ్మం	89
నల్గొండ	107	నిజామాబాద్	88
వికారాబాద్	107	కరీంనగర్	87
నారాయణ్ పేట్	106	నాగర్ కర్నూల్	86
మంచిర్యాల	104	రాజన్న సిరిసిల్ల	82
కామారెడ్డి	102	రంగారెడ్డి	78
మహబూబ్ నగర్	101	పెద్దపల్లి	73
మెదక్	101	జగిత్యాల	72
భద్రాది – కొత్తగూడెం	98	వరంగల్	64


Note: Districts arranged in descending order of physical performance.
Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

ICT ఉపయోగం

- **మొబైల్ మానిటరింగ్ సిస్టమ్:** e-MMS అనేది

పటం 13.3

2021-22 సం.లో ఖర్చు వివరములు



Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

MGNREGS ఫీల్డ్ స్టాఫ్ కోసం అధునీకరించబడిన మొబైల్ ఫోన్ ఆధారిత సాంకేతికత. ఇందులో డిమాండ్ క్యాప్చర్, పని కేటాయింపు, ఇ-మస్టర్, ఇ-మెజర్‌మెంట్, ఇ-చెక్ మెజర్‌మెంట్ మరియు ఇ-మస్టర్ వెరిఫికేషన్ వంటి మొబైల్ అప్లికేషన్‌లు ఉంటాయి.

పంచాయితీ కార్యదర్శి మొబైల్ ఫోన్ ఆధారిత సాంకేతికత ఉపయోగించి అంతర్జాల నివేదికల ద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. దీని ఫలితంగా మెరుగైన పారదర్శకత మరియు జవాబుదారీతనం ఏర్పడుతుంది.

- **పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (PFMS):** కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో చేసిన వేతనాల చెల్లింపు ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ఫర్ సిస్టమ్ (eFMS) నుండి నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (NeFMS) ప్లాట్‌ఫారమ్‌కి మారింది. వస్తు కొనుగోలు మరియు పరిపాలనా వ్యయాలను రాష్ట్ర ప్రభుత్వం eFMS ద్వారా చెల్లిస్తుంది.
- **క్వాలిటీ కంట్రోల్ వింగ్ :** చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన క్వాలిటీ కంట్రోల్ వింగ్ ఏర్పాటు చేయబడింది.
- **ఫిర్యాదుల పరిష్కారం/ కాల్ సెంటర్:** ఫిర్యాదుల పరిష్కార నియమాలను తెలియజేయడంతోపాటు పూర్తి స్థాయి ఫిర్యాదు సెల్‌ను ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారులు టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా వెబ్‌సైట్‌లో నమోదు చేయడం ద్వారా ఫిర్యాదులను దాఖలు చేయవచ్చు.
- **విజిలెన్స్ వింగ్ ద్వారా సోషల్ ఆడిట్ మరియు సోషల్ ఆడిట్ ఫలితాల అనుసరణ:** సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంటబిలిటీ & ట్రాన్స్పరెన్సీ (SSAAT) అనేది స్వతంత్ర డైరెక్టరేట్. ఇది ప్రభుత్వం మరియు సామాజిక కార్యకర్తల సహకారంతో 2009 సం. నుండి పని చేస్తోంది. సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధి పొందుతున్న గ్రామీణ వర్గాల సాధికారతను ప్రోత్సహించడం, ప్రభుత్వ నిధుల వృథాను తగ్గించడం SSAAT యొక్క లక్ష్యం. సామాజిక తనిఖీ యొక్క ఫలితాలు గ్రామసభ మరియు బ్లాక్ పబ్లిక్ హియరింగ్ ముందు సమర్పించబడతాయి. సోషల్ ఆడిట్ ఫలితాల మధింపు కోసం రాష్ట్ర స్థాయిలో మరియు ప్రతి జిల్లాలో ప్రత్యేక విజిలెన్స్ వింగ్ ఏర్పాటు చేయబడింది.

13.5 గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP)

SERP అనేది హైదరాబాద్ అర్బన్ జిల్లా మినహా, రాష్ట్రంలోని 32 జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద గ్రామీణ మహిళల సామాజిక సమీకరణను సులభతరం చేయడానికి ఒక సున్నితమైన మరియు సహాయక నిర్మాణం. సమస్య యొక్క తీవ్రత పై దృష్టి సారించి, మహిళలు మరియు వారి సమాఖ్యల స్వయం సహాయక బృందాలను (SHGs) నిర్మించడం మరియు పెంపొందించడం ద్వారా పని చేస్తుంది.

13.5.1 సంస్థ మరియు సామర్థ్య పెంపుదల

కమ్యూనిటీ ఆధారిత సంస్థల స్థితి (Community Based Organisations Status) (CBO):

మొత్తం 47.53 లక్షల SHG సభ్యులను 4.39 లక్షల స్వయం సహాయక సంఘాలుగా, 46,423 మంది

Box 13.2

2020-21 సం. ఆడిట్ వ్యవధిలో గ్రామ పంచాయతీల 100% ఆడిట్ లక్ష్యాన్ని సాధించిన మొదటి రాష్ట్రంగా, తెలంగాణ రాష్ట్రం జాతీయ అగ్రగామి రాష్ట్రంగా నిలిచినందుకు తెలంగాణను భారత ప్రభుత్వం ప్రశంసించింది.

నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి మరియు స్థానిక సంస్థలలో నిధుల వినియోగంలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించే ప్రయత్నంలో, భారత ప్రభుత్వం 2020 సం.లో గ్రామ పంచాయతీల ఆన్‌లైన్ ఆడిట్‌ను ప్రవేశపెట్టినది. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఇ-పంచాయత్ మిషన్ మోడ్ ప్రాజెక్ట్ (MMP) కింద పంచాయత్ ఎంటర్‌ప్రైజ్ సూట్ (PES) లో భాగంగా అభివృద్ధి చేయబడిన ఓపెన్ సోర్స్ అప్లికేషన్ ను ఉపయోగించి ఆన్‌లైన్ ఆడిట్‌ను తయారుచేయడం జరిగినది. గ్రామీణ స్థానిక సంస్థలలో అభివృద్ధి కార్యకలాపాల కోసం తదుపరి నిధులను స్వీకరించడానికి 15వ ఆర్థిక సంఘం ప్రతి రాష్ట్రంలోని కనీసం 20% గ్రామ పంచాయతీలలో ఆన్‌లైన్ ఆడిటింగ్‌ను తప్పనిసరి చేసింది.

2020-21 ఆడిట్ కాలానికి, గ్రామ పంచాయతీల 100% ఆడిట్ తప్పనిసరి లక్ష్యాన్ని సాధించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణను భారత ప్రభుత్వం వరుసగా రెండవ సంవత్సరం నేషనల్ లీడ్ స్టేట్‌గా ప్రకటించింది.

ఆడిట్‌లోని ముఖ్యాంశాలు

- తెలంగాణ రాష్ట్ర ఆడిట్ విభాగం 12,769 గ్రామ పంచాయతీలు, 540 మండల పరిషత్‌లు మరియు 32 జిల్లా పరిషత్‌లలో 100% ఆన్‌లైన్ ఆడిటింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది.
- రాష్ట్ర ఆడిట్ విభాగం ఆడిట్ చేసిన సంస్థల నుండి రూ. 8.78 కోట్ల మొత్తాన్ని రికవరీ చేసింది మరియు వివిధ శాఖలకు సీనరేజ్ ఛార్జీలు, I.T., లైబ్రరీ సెస్, GST మొదలైన వాటి కోసం రూ.3.96 కోట్ల చెల్లింపులను చేసింది.
- కోవిడ్ మహమ్మారి సమయంలో పంచాయతీ కార్యదర్శులు, జిల్లా-స్థాయి ఆడిటర్లు మరియు ఆడిట్ అధికారులకు విస్తృతమైన వర్చువల్ శిక్షణ ప్రక్రియ మరియు మార్గదర్శకాల జారీ వల్ల నాణ్యమైన ఆడిట్ చేసి మంచి ఫలితాలను సాధించినారు.
- ఆడిట్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించడం మరియు ఆడిట్ ప్రక్రియను క్రమబద్ధీకరించడం వలన అధికారులకు సమయానుకూల పనిని కేటాయించడం మరియు పని పురోగతిని పర్యవేక్షించే సౌలభ్యం కలిగింది.
- రాష్ట్ర ఆడిట్ బృందం, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గుజరాత్ మరియు రాజస్థాన్ వంటి రాష్ట్రాల అధికారులకు తెలంగాణలోని ఉత్తమ పద్ధతులపై మరియు ఆన్‌లైన్ ఆడిట్ వినియోగంపై శిక్షణ ఇచ్చింది.

వికలాంగులు 6,643 పిడబ్ల్యుడి గ్రూపులుగా, 17,886 విలేజ్ ఆర్గనైజేషన్‌లుగా ఏర్పాటు చేశారు.


- **సామాజిక వర్గం వారిగా వివరములు:** రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నవంబర్ 2021 వరకు షెడ్యూల్డ్ కులాల నుండి 10.24 లక్షలు, షెడ్యూల్డ్ తెగల నుండి 6.6 లక్షలు, వెనుకబడిన కులాల నుండి 25.7 లక్షలు మరియు 1.5 లక్షల మైనారిటీలను సమీకరించడం ద్వారా 92,634 SHGలను SERP ఏర్పాటు చేసింది (పటం 13.4).
- కమ్యూనిటీ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్/ రివాల్వింగ్ ఫండ్ 2015 నుండి నవంబర్ 2021 సం. వరకు కమ్యూనిటీ ఆధారిత సంస్థలకు గ్రాంట్ గా రూ. 81.60 కోట్లు పంపిణీ చేయబడ్డాయి.

13.5.2 ఆర్థిక సౌలభ్యం

SHG సభ్యులకు బ్యాంకు లింకేజీలను SERP సులభతరం చేస్తుంది మరియు SHG-బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం

పటం 13.4

సంవత్సరాల వారిగా (2014-15 నుండి నవంబర్ 2021-22) ఏర్పాటైన స్వయం సహాయక సంఘాల సంఖ్య



Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

కింద పేదల ఆదాయాన్ని పెంపొందించడానికి వైవిధ్యభరితమైన జీవనోపాధిని ప్రోత్సహిస్తోంది.

రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, స్వయం సహాయక సంఘాలకు ప్రతి సంవత్సరం పంపిణీ చేయబడిన మొత్తం 2014-15లో రూ.3,738.67 కోట్ల నుండి 2020-21 నాటికి రూ.10,448.03 కోట్లకు దాదాపు మూడు రెట్లు పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం SERP ద్వారా ప్రారంభించబడిన మండల సమాఖ్యల సహకారంతో మరియు పట్టణ స్థాయి సమాఖ్యల ద్వారా ప్రారంభించబడిన స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ (స్త్రీ నిధి) ని SHG లకు ఫైనాన్సింగ్ చేయడానికి ఒక అపెక్స్ కోఆపరేటివ్ సొసైటీగా ప్రమోట్ చేశాయి. 2020-21 సం.లో 96% రికవరీ రేటుతో 1,61,010 స్వయం సహాయక సంఘాలకు రూ.2,381.51 కోట్ల రుణం పంపిణీ చేయబడింది.

13.5.3 వ్యవసాయ జీవనోపాధి


సుస్థిర జీవనోపాధి కార్యక్రమాలలో భాగంగా, ఉత్పాదకత పెంపుదల మరియు మెరుగైన మార్కెట్ సౌలభ్యం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని సృష్టించేందుకు వీలుగా రైతు ఉత్పత్తిదారుల సమూహాలు (FPGలు) మరియు మహిళలతో పశువుల రైతు ఉత్పత్తిదారుల సమూహాలు ఏర్పాటు చేయబడ్డాయి. సామాజిక వర్గాల ప్రకారం FPG సభ్యులలో దాదాపు 49.0% వెనుకబడిన కులాలకు, 23.5% షెడ్యూల్డ్ కులాలకు, 17.5% షెడ్యూల్డ్ తెగలకు, 8.4% ఓపెన్ కేటగిరీకి మరియు 1.4% మైనారిటీకి చెందినవారు (Fig. 13.5).

నమోదుచేసుకున్న 6,728 FPG లలో మొత్తం 1,06,313 మంది సభ్యులు ఉన్నారు. ఇంకా, సెప్టెంబర్ 2019 సం.లో కార్యకలాపాలు ప్రారంభించిన రాష్ట్ర-స్థాయి సమాఖ్యలు డిసెంబర్ 2021 సం. వరకు రూ.6.04 కోట్ల కంటే ఎక్కువ విలువైన 3,041.2 MT (కూరగాయలు మరియు పండ్లు) ఉత్పత్తులను వర్తకం చేశాయి. మెట్రో, పోలిమెరాస్, Y&Gs, రత్నదీప్, రిలయన్స్ వంటి ప్రధాన కంపనీలతో మరియు Bigbasket వంటి ఇ-ప్లాట్‌ఫారమ్‌లతో మార్కెటింగ్ అవగాహన ఒప్పందాలు ఏర్పడ్డాయి.

పటం 13.5

తెలంగాణలో సామాజిక వర్గం వారిగా FPG సభ్యుల సంఖ్య

(Total 1,06,313 members in 6,728 registered FPGs)
Share of FPGs (%)



Source: Panchayat Raj and Rural Development Department, GoTS.

13.5.4 పశువుల జీవనోపాధి

పశువుల ఆధారిత జీవనోపాధి కింద, 2,913 చిన్న రూమినెంట్ లైవ్‌స్టాక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూపులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో 48,371 మంది సభ్యులు ఉన్నారు. 2,359 మంది SHG మహిళలు వెటర్నరీ సర్వీసెస్‌లో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రథమ చికిత్స సేవలను అందించడానికి పశుమిత్ర అనే వర్గం పేరుతో ప్రత్యేక శిక్షణ పొందారు.

13.5.5 వ్యవసాయేతర జీవనోపాధి

పేద SHG కుటుంబాలకు అదనపు జీవనోపాధిని కల్పించడానికి SERP, SHG మహిళలచే వ్యవసాయేతర సంస్థల స్థాపనను ప్రోత్సహించింది. గ్రామీణ పేద లబ్దిదారులకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడం కోసం, ప్రతి జిల్లాలో లీడ్ బ్యాంకుల ద్వారా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు (RSETIలు) స్థాపించబడ్డాయి.

Box 13.3

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో అన్నదాత కస్టమ్ హైరింగ్ సెంటర్ పై ప్రత్యేక అధ్యయనం

వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చేయలేని వ్యక్తులకు, ప్రధానంగా చిన్న మరియు సన్నకారు రైతులకు, అద్దె ప్రాతిపదికన అందుబాటులో ఉండేలా రైతు ఉత్పత్తిదారుల సంస్థ (FPO) అమలు చేసిన "కస్టమ్ హైరింగ్ సెంటర్" (CHC) నమూనాను SERP రూపొందించింది.

జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM) కింద ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో అన్నదాత కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాటుకు రూ. 25.00 లక్షలు మంజూరయ్యాయి. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్/అదనపు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (DRDO) మరియు FPO డైరెక్టర్లు సభ్యులుగా ఉన్న జిల్లా సేకరణ కమిటీ (DPC) ద్వారా పరికరాల కొనుగోళ్లు జరిగాయి.

అవసరమైన యంత్రాల సేకరణ (అవసరాల ప్రాతిపదికన) చేసి రైతులకు సులభంగా చేరవేయడానికి ప్రధాన రహదారిపై ఉన్న కస్టమ్ హైరింగ్ సెంటర్ (CHC) ను గుర్తించారు. పరికరాల వినియోగం మరియు అకౌంటింగ్‌పై CHC మేనేజర్ మరియు డ్రైవర్‌కు శిక్షణ ఇవ్వబడుతుంది.

11 గ్రామాలకు చెందిన రైతులకు CHC అందుబాటులో ఉండగా దాదాపు 400 మంది రైతులు ఈ పరికరాలను వినియోగిస్తున్నారు. CHC ని 1,300 ఎకరాల్లో విస్తరించాలని లక్ష్యంగా ఉన్నది. అధిక ఉత్పాదకత మరియు ఉత్పత్తి అనేవి CHC యొక్క రెండు ప్రధాన విజయాలు. విత్తడం/నాటడం మరియు కోయడం/నూర్పిడి వంటి క్లిష్టమైన వ్యవసాయ కార్యకలాపాల కోసం యంత్రాలు సకాలంలో అందుబాటులో ఉండటం వల్ల ప్రధాన పంటల ఉత్పాదకత పెరిగింది. 8 నెలల 114 పనిదినాల వ్యవధిలో, CHC ద్వారా వచ్చిన స్థూల ఆదాయం రూ. 3,75,000 మరియు ఖర్చు మొత్తాన్ని రూ. 1,50,000 తీసివేసిన తర్వాత ఆర్జించిన నికర లాభం రూ. 2,25,000.

2020-21 సం.లో 31 జిల్లాల్లో 52 CHC లు స్థాపించబడ్డాయి. ఇంకా, SERP 2021-22 సం.లో మరో 100 CHC లను స్థాపించాలని యోచిస్తోంది. దీని కోసం ఇప్పటివరకు 78 మండలాలు ఎంపిక చేయబడ్డాయి మరియు 30 ప్రతిపాదనలు మంజూరు చేయబడ్డాయి.

Source: Panchayat Raj & Rural Development Department, Government of Telangana

మధ్యవర్తుల దోపిడీని అధిగమించడానికి, వ్యవసాయం మరియు కలపేతర అటవీ ఉత్పత్తుల యొక్క సేకరణ మరియు మార్కెటింగ్ వ్యవస్థ కోసం రైతు సంఘాలు డిమాండ్ చేసినాయి. ఈ డిమాండ్‌ను తీర్చడానికి, గ్రామ స్థాయిలో ఉత్పత్తులను సేకరించి రైతులు లాభదాయకమైన ధర (MSP) పొందడం కోసం రాష్ట్రంలో 2020-21 సం. వరకు మొత్తం 10,795 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి

13.6 పంచాయతీ రాజ్ కింద ఇతర కార్యక్రమాలు

13.6.1 స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)

సార్వత్రిక పారిశుద్ధ్య కవరేజీని సాధించే ప్రయత్నాలను వేగవంతం చేయడానికి మరియు పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టడానికి 2 అక్టోబర్ 2014 న స్వచ్ఛ భారత్ మిషన్ (SBM) ప్రారంభించబడింది. ఈ మిషన్ కింద, భారతదేశంలోని అన్ని గ్రామాలు, గ్రామ పంచాయతీలు, జిల్లాలు, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు 2019 అక్టోబర్ 2 నాటికి మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో 100 మిలియన్లకు పైగా మరుగుదొడ్లను నిర్మించడం ద్వారా తమను తాము "బహిరంగ మలవిసర్జన రహితం" (ODF)గా ప్రకటించుకున్నాయి.

బహిరంగ మలవిసర్జన రహిత ప్రవర్తనలు కొనసాగేలా, ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసేందుకు, తదుపరి దశ II అయిన ODF-ప్లస్ వైపు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)/ SBMG మిషన్ కదులుతోంది. SBMG యొక్క దశ II కింద ODF ప్లస్ కార్యకలాపాలు ODF ప్రవర్తనలను బలోపేతం చేస్తాయి మరియు గ్రామాల్లో ఘన మరియు ద్రవ వ్యర్థాల సురక్షిత నిర్వహణ కోసం కార్యక్రమాలను అందించడంపై దృష్టి సారిస్తాయి.

తెలంగాణ ప్రభుత్వం SBMG కి అనుగుణంగా రాష్ట్రంలోని గ్రామీణ సమాజానికి పారిశుద్ధ్య సౌకర్యాలను అందించడానికి ప్రాధాన్యతనిచ్చింది. ఈ ప్రయత్నాల ఫలితంగా దేశంలోనే SBMG ఫేజ్-II కార్యక్రమం కింద అత్యధిక సంఖ్యలో బహిరంగ మలవిసర్జన రహిత (ODF ప్లస్) గ్రామాల జాబితాలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. దాదాపు 73.39% గ్రామాలను ODF ప్లస్ ఆకాంక్ష గ్రామాలుగా, 24.23% ODF ప్లస్ మోడల్ గ్రామాలుగా మరియు మిగిలిన 0.23% గ్రామాలు ODF ప్లస్ రైజింగ్ గ్రామాలుగా ప్రకటించబడ్డాయి.

SBMG యొక్క అనేక కీలక సూచికలలో మరియు పల్లె ప్రగతి సూచికలలో ఒకటిగా ఉన్న పారిశుద్ధ్యము నందు తెలంగాణ ఇతర రాష్ట్రాల కంటే మెరుగైన పనితీరును కనబరిచింది.

తెలంగాణ అందుకున్న ఇతర అవార్డులు:

1. **జాతీయ స్థాయి స్వచ్ఛతా అవార్డు, 2020:** 'ప్రపంచ టాయిలెట్ దినోత్సవం' సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వినియోగం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, వాటి నిర్వహణ, స్వచ్ఛ భారత్‌పై ప్రచారం చేయడంపై అవగాహన కల్పించినందుకు గానూ దేశవ్యాప్తంగా 20 జిల్లాల్లో తెలంగాణ నుంచి సిద్దిపేట, పెద్దపల్లి జిల్లాలు ఈ అవార్డుకు ఎంపికయ్యాయి.

2. **గందగి ముక్త్ భారత్ (GMB) 2020:** గందగీ ముక్త్ భారత్ లో భాగంగా తెలంగాణలో శ్రమదాన్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (SUP) ల సేకరణ, ప్లాంటేషన్ డ్రైవ్‌లు, వారం రోజుల ప్రవర్తన మార్పు ప్రచారాన్ని గుర్తించాయి. ఫలితంగా శ్రమదాన్ లో తెలంగాణ రాష్ట్రం ఉన్నతమైన అవార్డును అందుకోగా, ఉత్తరప్రదేశ్ మరియు మహారాష్ట్ర తర్వాతి స్థానాల్లో నిలిచాయి. తెలంగాణలోని కరీంనగర్ జిల్లా, అన్ని గ్రామాలలో సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్ (IEC) సందేశాలను పంపినందులకు జిల్లా జాతీయ స్థాయిలో 3వ స్థానాన్ని పొందింది.

పట్టిక 13.5

SBM(G) యొక్క ముఖ్య సూచికలలో తెలంగాణ గ్రామాల పనితీరు

మొత్తం గ్రామాలు14,200 కీలక సూచీలు	గ్రామాల శాతం	గ్రామాల సంఖ్య
ఘన వ్యర్థ నిర్వహణ ఏర్పాట్లు కలిగిన గ్రామాలు	99.88	14,183
అతి తక్కువ చెత్త ఉన్న గ్రామాలు	99.77	14,168
నిలువ నీరు అతి తక్కువ ఉన్న గ్రామాలు	99.68	14,155
బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ డంప్ లేని గ్రామాలు	99.87	14,182

Note: Data as on 23rd February, 2022
Source: Ministry of Jal Shakti, Department of Drinking Water & Sanitation, Government of India

3. **సన్సద్ ఆదర్శ్ గ్రామ్ యోజన, 2022:** సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన (SAGY) కింద, ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పది గ్రామాలలో, ఏడు తెలంగాణలోని కరీంనగర్ మరియు నిజామాబాద్ జిల్లాలకు చెందినవి. ఈ గ్రామాలు సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి, జుక్కల్ మండలంలోని కొవ్వాస్, బెజ్జంకి మండలం గన్నేరువరం, రెంజల్ మండలం కందకుర్తి, ఎల్లారెడ్డిపేట మండలం వీర్నపల్లి, వీణవంక మండలం రామకృష్ణాపూర్, నిజామాబాద్‌లోని తనకూర్డ్. SAGYలో భాగంగా, గ్రామ పంచాయతీలు పర్యావరణ కార్యకలాపాలను నిర్వహించడం, బేస్‌లైన్ సర్వే పూర్తి చేయడం మరియు సర్వే వివరాలను అప్‌లోడ్ చేయడం, ముసాయిదా గ్రామాభివృద్ధి ప్రణాళికకు గ్రామసభ అనుమతి తీసుకోవడం, పూర్తి చేసిన మౌలిక సదుపాయాయేతర ప్రాజెక్టులు, ఆర్థిక మరియు జీవనోపాధి కార్యకలాపాల సంఖ్య వంటి 12 విభిన్న పరామితుల ఆధారంగా గ్రామాలకు ర్యాంక్ ఇవ్వబడింది.

13.6.2 శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ (జాతీయ రూర్బన్ మిషన్)

శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ (SPMRM) 2016 సం.లో భారత ప్రభుత్వం ద్వారా స్థానిక ఆర్థికాభివృద్ధిని ఉత్తేజపరిచే లక్ష్యంతో ప్రారంభించబడింది. ప్రణాళికాబద్ధమైన క్లస్టర్‌లను సృష్టించడం ద్వారా ప్రాథమిక సేవలను మెరుగుపరుస్తుంది. మొత్తం 17 క్లస్టర్ల కోసం సమీకృత క్లస్టర్ యాక్షన్ ప్లాన్‌లు (ICAPS) మరియు డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (DPRలు) తయారు చేయబడ్డాయి. రూర్బన్ క్లస్టర్లలో వివిధ పనుల నిర్వహణకు రూ.1,574.21 కోట్లు వినియోగించబడ్డాయి. ఇందులో కన్వర్జెన్స్ నిధులు రూ.1,373.75 కోట్లు మరియు క్రిటికల్ గ్యాప్ ఫండ్ రూ.200.46 కోట్లు.

డిసెంబర్ 2021 సం.లో, శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ (SPMRM) అమలులో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మొత్తం 300 క్లస్టర్లలో సంగారెడ్డి జిల్లాలోని ర్యాకల్ క్లస్టర్, కామారెడ్డి జిల్లాల్లోని జుక్కల్ క్లస్టర్లు మొదటి, రెండో స్థానంలో నిలిచాయి.

13.7 ప్రగతి వైపు...

గ్రామీణ ప్రాంతాల్లో సేవల పంపిణీ, జవాబుదారీతనం మరియు డిమాండ్‌ను బలోపేతం చేయడం ద్వారా అభివృద్ధి చక్రాలను సమతుల్యం చేస్తూ 'బంగారు తెలంగాణ' సాకారం కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం, 2018 అమలులో పటిష్టమైన పర్యవేక్షణ మరియు పౌరుల జవాబుదారీ చర్యలను నిర్మించడంలో సాంకేతికతను ఉపయోగించుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

గ్రామీణ ప్రజల అభివృద్ధికి సంబంధించిన అన్ని కీలక రంగాలలో గొప్ప సంస్కరణలను తీసుకురావడానికి దాని వారసత్వాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వీటిలో క్రెడిట్‌కు ఎక్కువ సౌకర్యం, లింకేజీలను అనుసంధానించడం, వివిధ రంగాలకు తగిన సాంకేతికతలను అందించడం వంటివి ఉంటాయి. ఇది కోరుకున్న అభివృద్ధి ఫలితాలను సాధించడంలో కీలకమైన సమాజ స్థాయి సంస్థలు మరియు పాలనా సంస్థలను బలోపేతం చేయడానికి దారి తీస్తుంది.

అధ్యాయం

14







పట్టణాభివృద్ధి

ముఖ్యాంశాలు

- 2022 నాటికి, తెలంగాణలో పట్టణాలలో నివసించే అంచనా వేసిన జనాభా 46.8% గా ఉంది తెలంగాణ భారతదేశం కన్నా ఎక్కువగా పట్టణీకరణ చెందింది. దేశంలో కేవలం 34.7 శాతం జనాభా మాత్రమే పట్టణాలలో నివసిస్తున్నారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, తెలంగాణ ప్రచురించిన జనాభా అంచనాల ఆధారంగా భారత దేశంలోని మిగతా ప్రాంతాలకన్న తెలంగాణ వేగంగా పట్టణీకరణ చెందుతుంది మరియు రాష్ట్ర జనాభాలో పట్టణాలలో నివసించే వారి వాటా 2036 నాటికి 57.3 శాతానికి చేరుతుందని అంచనా వేయడం జరిగింది.
- 2019-20లో తెలంగాణ పట్టణ ప్రాంతాలలో శ్రామిక శక్తి పాల్గొనే రేటు (LFPR) మరియు కార్మికుల జనాభ నిష్పత్తి (WPR) వరుసగా 57.2 శాతం మరియు 51.0 శాతంగా ఉండింది. ఇది జాతీయ స్థాయి LFPR మరియు WPR లు వరుసగా 53.5 శాతం మరియు 49.6 శాతం కన్నా ఎక్కువగా ఉన్నది.
- తెలంగాణలోని పట్టణ శ్రామికులు ఎక్కువ భాగం (55.1 %) సాధారణ ఉద్యోగం లేదా జీతంతో కూడిన ఉద్యోగం కలిగి ఉన్నారు.
- 2021 నవంబర్ లో ప్రధాన మంత్రి స్వానిధి పధకం క్రింద 3.4 లక్షల మంది వీధి వ్యాపారులకు ఋణాల పంపిణీ లక్ష్యాన్ని చేరుకొని తెలంగాణ, దేశంలోనే మొదటి రాష్ట్రంగా నిలిచింది.
- 2020 లో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వారు హైదరాబాద్ నగరాన్ని ట్రీ సిటి ఆఫ్ ది వరల్డ్ గా గుర్తించడం జరిగింది.
- ప్రపంచం వేడెక్కడం (గ్లోబల్ వార్మింగ్)మరియు వాతావరణ మార్పును ఎదుర్కొనడానికి తెలంగాణ యొక్క పట్టణ స్థానిక సంస్థలు (ULBs) తమ ఖర్చులో 10 శాతం వాటను " గ్రీన్ బడ్జెట్" కొరకు పక్కన పెట్టారు.
- హైదరాబాద్ లో భారీ వర్షపాతం నుండి కలిగే హానిని తగ్గించడానికి హైదరాబాద్ మహానగర పాలక సంస్థ వ్యూహాత్మకమైన నాలా అబివృద్ధి కార్యక్రమాన్ని (SNDP) మొదటి దశ క్రింద 858 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రారంబించడం జరిగింది.
- భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2021లో నిర్వహించిన స్వచ్చసర్వేక్షణలో తెలంగాణ పట్టణ స్థానికసంస్థల (ULBs) ను వివిధ కేటగిరిల క్రింద గుర్తించడం మరియు సత్కరించడం జరిగింది. మొత్తం మీద తెలంగాణ పట్టణ స్థానిక సంస్థలు తొమ్మిది అవార్డులను అందుకున్నాయి. మొత్తంగా తెలంగాణ పట్టణ స్థానిక సంస్థలు 'అత్యుత్తమ స్వయం మనుగడ కలిగిన నగరం', 'అత్యంత పరిశుభ్ర నగరం', 'ఆవిష్కరణలు మరియు ఉత్తమ పద్ధతులలో అత్యుత్తమ నగరం', 'వేగంగా పెరుగుతున్న నగరం', 'స్వయం మనుగడ కలిగిన కంటోన్మెంట్' మొదలైన అవార్డులతో పాటు మొత్తం 9 అవార్డులను అందుకున్నాయి.
- పరిపాలన భారాన్ని సులభతరం చేయడానికి భవనాల యొక్క లే-అవుట్లను ఆమోదించడం కొరకు తెలంగాణ రాష్ట్ర భవనాల అనుమతి మరియు స్వీయ ధృవీకరణ పద్ధతిని (TS-bPASS) ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. దేశంలోనే మొట్ట మొదటి సారిగా పూర్తి స్థాయిలో ఆన్ లైన్ సేవలను అందించడందేశంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం.
- హైదరాబాద్ లో మున్సిపల్ ఘన వ్యర్థాలనుండి 63 మెగావాట్లు విద్యుచ్చక్తిని ఉత్పత్తి చేయడానికి జవహర్ నగర్ నందు 2021 లో తెలంగాణ ప్రభుత్వం దక్షిణ బారతదేశంలోనే అతిపెద్ద చెత్త నుండి విద్యుచ్చక్తిని (waste to Energy) తయారుచేసే ప్లాంటును నెలకొల్పడం జరిగింది.
- 2020-21 నాటికి తెలంగాణ యొక్క 100 శాతం పట్టణ వార్డులు ఇంటినుండి చెత్తను సేకరించే సామర్థ్యం ను కలిగి ఉన్నాయి.
- కోవిడ్-19 మహమ్మారి సమయంలో మహిళల నేతృత్వంలోని పరిశ్రమలకు మద్దతు ఇవ్వడంకోసం ప్రభుత్వ 6603 పట్టణ స్వయం సహాయక బృందాలకు (SHGs) రూ.36.83 కోట్ల ఋణ సహకారం అందించింది.

14.1 పట్టణ ముఖచిత్రం


శతాబ్దాలుగా పట్టణ ప్రాంతాలు రాజకీయ మరియు ఆర్థిక శక్తులకు కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. ఆర్థిక వృద్ధిని మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నాయి. పట్టణ ప్రాంతాలు చుట్టుపక్కల నుండి ప్రజలను మరియు నైపుణ్యాలను ఆకర్షిస్తాయి. ప్రతిభ, జ్ఞానము మరియు సంపదల యొక్క బలమైన ప్రాదేశిక ప్రయోజనం పొందుతాయి. అయితే, పట్టణ ప్రాంతాలు ఆర్థిక మూల ధనం మరియు మానవ సమూహం నుండి లాభం పొందుతుండగా అటువంటి సముదాయాల అధిక సాంద్రత వలన కొన్ని పర్యవసానాలు ఎదుర్కోవలసి ఉంటుంది. ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం,గృహ మరియు పారిశ్రామిక వ్యర్థాల ఉత్పత్తి, సరసమైన గృహాల గురించి ఆందోళనలు మరియు నేరం లాంటివి పర్యవసానాలకు కొన్ని ఉదాహరణలు. పట్టణ విధానాలు ఈ వ్యయాలను కనిష్టం చేస్తూ పట్టణ ముఖచిత్రం యొక్క ప్రయోజనాలను గరిష్టం చేయడానికి కృషి చేస్తాయి. లింగ మరియు సామాజిక సమూహాల మధ్య పట్టణ లాభాలను సమానంగా పంపిణీ జరిగేటట్లు కృషి చేస్తాయి.

2014 సం.లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో సుస్థిరమైన మరియు సమానమైన పట్టణ జీవావరణం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుంది. జనాభా పై జాతీయ కమిషన్ (భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ) విడుదల చేసిన జనాభా అంచనాల ప్రకారం, 2022 సంవత్సరం నాటికి రాష్ట్ర జనాభా లో 46.84% (1.79 కోట్లు) పట్టణ ప్రాంతంలో నివసించనున్నారు. ఇది 2036 నాటికి 57.32% (2.2 కోట్లు) పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది (పటం 14.1).

ఇది రెండు సంవత్సరాల మధ్య 10.5 శాతం పాయింట్లు పెరిగింది. అదే కాలంలో జాతీయ స్థాయిలో 2022 సంవత్సరం లో పట్టణ ప్రాంతంలో నివసించే వారి శాతం 34.75% నుండి 2036 నాటికి 39.06% నికి పెరుగనుందని అంచనా వేశారు.

పటం 14.1


తెలంగాణ మరియు భారత దేశంలో పట్టణ జనాభా వాటా అంచనా (2011-2036)



Source: Population Projections for India and States 2011-2036 (National Commission on Population, Ministry of Health and Family Welfare, Government of India; 2020)

పటం 14.2

జిల్లాల వారిగా పట్టణ ప్రాంతాలలో నివశిస్తున్న జనాభా వాటా (2011)



State average **38.9%**

హైదరాబాద్	100.0	కుమరం భీమ్	16.9
మేడ్చల్ – మల్కాజ్గిరి	91.5	వనపర్తి	16.0
వరంగల్ అర్బన్	68.5	యాదాద్రి – భువనగిరి	16.0
రంగారెడ్డి	57.7	సూర్యాపేట	15.6
మంచిర్యాల	43.9	సిద్దిపేట	13.7
పెద్దపల్లి	38.2	వికారాబాద్	13.5
సంగారెడ్డి	34.7	జనగాం	13.3
భద్రాది – కొత్తగూడెం	31.7	కామారెడ్డి	13.3
కరీంనగర్	30.7	జోగులాంబ – గద్వాల్	10.4
నిజామాబాద్	29.6	జయశంకర్–భూపాలపల్లి	10.2
మహబూబ్ నగర్	29.0	నాగర్ కర్నూల్	10.2
ఆదిలాబాద్	23.7	మహబూబాబాద్	9.9
నల్గొండ	22.8	మెదక్	7.7
ఖమ్మం	22.6	నారాయణ్ పేట్	7.4
జగిత్యాల	22.5	వరంగల్ రూరల్	7.0
నిర్మల్	21.4	ములుగు	3.9
రాజన్న సిరిసిల్ల	21.2		

Source: Census 2011

ఇది దేశం మొత్తం మీద పట్టణ జనాభా వాటా 4.31 శాతం పెరుగనుంది. 2022 సంవత్సరం లో తెలంగాణలోని పట్టణ జనాభా దేశంలోని పట్టణ జనాభా కంటే 12.1 శాతం పాయింట్లు అధికంగా ఉంటుందని అంచనా వేసినారు. ఈ అంతరం 2036 నాటికి 18.3 శాతం పెరుగనుందని అంచనా వేసినారు. అందువల్ల తెలంగాణలో భారతదేశంలో కన్నా వేగవంతంగా పట్టణీకరణ జరుగుతుంది.

2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ పట్టణ జనాభాను జిల్లాల వారి వాటాను పటం 14.2 సూచిస్తున్నది. రాష్ట్రం లో 33 జిల్లాలకు గాను 29 జిల్లాలలో 50 శాతం కన్నా తక్కువ జనాభ పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. రాష్ట్రంలోని హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వరంగల్ అర్బన్ మరియు రంగారెడ్డి అనే నాలుగు జిల్లాలలోనే గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలోనే ఎక్కువ మంది ప్రజలు నివసిస్తున్నారు.

రాష్ట్రంలో అతిపెద్ద పట్టణ ప్రాంతం హైదరాబాద్. ఇది రాష్ట్ర మొత్తం భూవైశాల్యంలో 0.6 శాతం ఆక్రమిస్తుంది. కానీ రాష్ట్ర మొత్తం జనాభా లో 20 శాతం పైబడి జనాభాకు ఆశ్రయమిస్తుంది. హైదరాబాద్ లో అధిక జన సాంద్రత ఉన్నప్పటికి నగరాన్ని పచ్చదనంతో కప్పి ఉంచడానికి ప్రయత్నించారు. ఫలితంగా 2020లో ది ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఆహార మరియు వ్యవసాయ సంస్థ) వారు హైదరాబాద్ నగరాన్ని "ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్" పేరుతో సత్కరించడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం యొక్క విధాన పరమైన ప్రధమ లక్ష్యం, సుసంపన్నమైన పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేయడం. ఈ లక్ష్యాన్ని రాష్ట్రంలోని ప్రస్తుత 142 పట్టణ స్థానిక సంస్థల ద్వారా సాధించడం జరుగుతుంది.

14.2 పట్టణ మౌలిక సదుపాయాలు

మౌలిక సదుపాయాలలో పెట్టుబడి అనేది పట్టణ అభివృద్ధి యొక్క ముఖ్యమైన భాగం. ఈ పెట్టుబడులు పట్టణ ఆర్థిక కార్యకలాపాల ఉత్పాదకత పెంపుదలకి కాకుండా ఆర్థిక కార్యకలాపాల విస్తృతికి తోడ్పడుతూ, పెట్టిన పెట్టుబడులకు అనేక రెట్లు విలువను అందిస్తాయి. అందువలన పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వమే ముఖ్యమైన పెట్టుబడులు పెట్టి మౌలిఖ సదుపాయాలను నిర్మించి మరియు నిర్వహించడం జరుగుతుంది.

14.2.1 పట్టణ ప్రగతి

పట్టణ ప్రజల జీవన ప్రమాణాలకు బలమైన పునాది వేయడానికి ప్రభుత్వం 2020 ఫిబ్రవరిలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దీని ద్వార పట్టణ ప్రాంతాలను పరిశుభ్రంగా మరియు పచ్చదనంగా ఉంచడం మరియు అంతిమంగా పట్టణ ప్రజలకు మెరుగైన సేవలను అందించడం జరుగుతుంది.

పట్టణ ప్రగతిని మూడు దశల్లో అమలు చేశారు మొదటగా పట్టణ వినియోగ మౌలిక వసతులను అభివృద్ధి చేయడంపై దృష్టిని కేంద్రీకరించడం, పారిశుద్ధ్యంపై రెండవ దశ మరియు పట్టణ వినియోగ మౌలికవసతులతో పాటు పారిశుద్ధ్యంపై మూడవ దశలో దృష్టి సారించింది. పట్టణ ప్రగతి మొదటి మరియు రెండవ దశలను 2020-21 లో అమలు చేయగా మూడవ దశను 2021-22 లో పూర్తి చేశారు.

పట్టణ ప్రగతి క్రింద 2020-21 సంవత్సరంలో ప్రతి నెలా ప్రభుత్వం 148 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అందులో హైదరాబాద్ మహా నగరపాలక సంస్థకు (GHMC) 78 కోట్ల రూపాయలు కేటాయించగా మిగతా నిధులను మిగిలిన 141 పట్టణ స్థానిక సంస్థలకు పంచడం జరిగింది. 2021-22 సంవత్సరంలో ప్రభుత్వం ప్రతి నెలా 59 కోట్ల రూపాయలను జిహెచ్ఎంసికి, మిగిలిన ఇతర మున్సిపాలిటీలకు 53 కోట్ల రూపాయలను విడుదల చేయటం జరుగుతుంది.

ఈ నిధులను పట్టణ స్థానిక సంస్థలు పౌర కేంద్రంగా అందించే సేవల కోసం, మౌలిక సదుపాయాల కొరతను తీర్చడానికి ఉపయోగించబడుతున్నాయి. పారిశుద్ధ్యం మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు, ఉద్యాన వనాలు, మార్కెట్లు, వైకుంఠధామాలు మరియు జంతువుల ఆశ్రయాలు వంటి బహిరంగ ప్రదేశాల రూపకల్పన మరియు పట్టణ ప్రాంతాలను హరితమయం చెయ్యడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడం జరిగింది.

పారిశుధ్య సౌకర్యాలను మెరుగు పరచడానికి, పట్టణ స్థానిక సంస్థలు 2,214 నూతన పారిశుద్ధ్య వాహనాలను కొనుగోలు చేయడం జరిగింది. ఇవి రాష్ట్రంలో చెత్తను ఎత్తివేయడానికి ప్రస్తుతం ఉన్న 2,628 వాహనాలకు అదనంగా సమకూర్చడం జరిగింది ఇవి అన్నీ కలిపి పట్టణ స్థానిక సంస్థల్లో ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే చెత్తను 100% సేకరించగలవు. అదేవిధంగా పై నిధుల నుండి 37.19 లక్షల చెత్త డబ్బాలను కొనుగోలు చేయడం జరిగింది.

అయితే చెత్త సేకరణ ఆవశ్యకమైనప్పటికీ, ఈ చెత్తను శుద్ధి చేయడానికి నిధులను కూడా కేటాయించినారు. 29 పట్టణ స్థానిక సంస్థలలో కొత్త డంప్ యార్డులను సృష్టించడానికి నిధులను వినియోగించడం జరిగింది. అదనంగా 224 నూతన కంపోస్ట్ పెడ్లకు మరియు 206 నూతన పాడి వనరుల సేకరణ కేంద్రాల(DRCC) నిర్మాణానికి, 71పట్టణ స్థానిక సంస్థలలో మల వ్యర్థాల శుద్ధి కర్మాగార నిర్మాణానికి 250 కోట్ల రూపాయల నిధులను ఉపయోగించినారు. మల వ్యర్థాల శుద్ధి కేంద్రాలు ప్రతిరోజు 1,565 కిలో లీటర్ల వ్యర్థాలను శుద్ధిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.

చెత్త సేకరణ మౌలిక సదుపాయాలకు అదనంగా పబ్లిక్ టాయ్ లెట్లను నిర్మించడానికి పట్టణ ప్రగతి నిధులను వినియోగించడం జరిగింది ఈ పథక నిధుల నుండి పట్టణ ప్రాంతాలలో 4,071 నూతన పబ్లిక్ టాయిలెట్లను నిర్మించి ప్రతి వెయ్యి మందికి ఒక టాయిలెట్ నిర్మించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం సాధించింది.

తెలంగాణలో అటవీ భూభాగాన్ని 24 శాతం నుండి 33 శాతానికి పెంచడానికి, పట్టణ ప్రాంతాలలో అటవీ భూభాగాన్ని పెంచడానికి ప్రభుత్వ విధానమైన తెలంగాణకు హరితహారం(TKHH) లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టణ స్థానిక సంస్థలు పట్టణ ప్రగతి నిధులను వినియోగించనున్నాయి. ఈ పథకంలో పట్టణ స్థానిక సంస్థలు 1,053 నర్సరీలను నెలకొల్పినారు,వాటిలో 51 కేంద్ర నర్సరీలు మరియు అదనంగా 2021-22 సంవత్సరంలో 34.69 లక్షల మొక్కలను పెంచడం జరిగింది. 2,265 పట్టణ ప్రకృతి వనాలను (Treeparks) 64.27 లక్షల మొక్కలతో అభివృద్ధి చేశారు. అదనంగా రోడ్లవెంబడి 723.76 కిలోమీటర్ల పొడవున బహుళ వరుసలలో మొక్కలను పెంచడానికి పట్టణ

పట్టిక 14.1

స్వచ్ఛ సర్వేక్షణ్ 2021 లో తెలంగాణ లోని పట్టణ స్థానిక సంస్థలు అందుకున్న ప్రధాన అవార్డులు

వ.నెం.	పట్టణ స్థానిక సంస్థ పేరు	అవార్డు కేటగిరీ	అవార్డు
1	జిహెచ్ఎంసి	40 లక్షలకు పైగా	ఉత్తమ స్వయం సమృద్ధి పట్టణం
2	సిరిసిల్ల	50 వేలు – 1 లక్ష (దక్షిణాది ప్రాతం)	పరిశుభ్రమైన పట్టణం
3	సిద్దిపేట	50 వేలు – 1 లక్ష (దక్షిణాది ప్రాతం)	స్వయం సమృద్ధి పట్టణం
4	నిజాంపేట్	25 వేలు – 50 వేలు (దక్షిణాది ప్రాతం)	బెస్ట్ సిటీ ఇన్నొవేషన్ – బెస్ట్ ప్రాక్టీసెస్
5	ఇబ్రహీంపట్నం	25 వేలు – 50 వేలు (దక్షిణాది ప్రాతం)	ఫాస్టెస్ట్ మూవర్ సిటి
6	ఘట్కేసర్	25 వేలు – 50 వేలు (దక్షిణాది ప్రాతం)	కీనెస్ట్ సిటి
7	కోస్గి	25 వేలు – 50 వేలు (దక్షిణాది ప్రాతం)	ఇన్నోవేషన్ అండ్ బెస్ట్ ప్రాక్టీసెస్
8	హుస్నాబాద్	25 వేలు – 50 వేలు (దక్షిణాది ప్రాతం)	ఫాస్టెస్ట్ మూవర్ సిటీ
9	సికింద్రాబాద్ కంటోన్మెంట్	స్వయం సమృద్ధి కంటోన్మెంట్	స్వయం సమృద్ధి కంటోన్మెంట్

Source: Swachh Survekshan Awards, 2021

ప్రగతి నిధులను ఉపయోగించినారు. తెలంగాణకు హరితహారం క్రింద సమకూర్చిన మొక్కలను 90 శాతం బతికించాలి అనే లక్ష్యంతో నిత్యం వాటికి నీటి సరఫరా, కలుపు తీయడం మరియు నిర్వహణచేయడం జరుగుతుంది.

చివరగా, ఈ నిధులను వినియోగపరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ఉపయోగించారు. వాటిలో 369 ఓపెన్ జిమ్ ల నిర్మాణం, వీధి వ్యాపార కూడళ్లలో 1,037 షెడ్ల నిర్మాణం,16 జిల్లాలలో జంతు సంరక్షణ షెడ్లు,265 వైకుంఠ దామాలు మరియు సమీకృత కూరగాయల మరియు మాంసం మార్కెట్లు ఉన్నాయి.

భారత ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన సఫాయి మిత్ర సురక్ష పోటీలో అన్ని రాష్ట్రాలలో తెలంగాణ రెండో ర్యాంకును సాధించడం ద్వారా ఈ పథకం క్రింద చేసిన ప్రయత్నాలు ఫలితాన్ని ఇచ్చాయి అనేది తెలుస్తుంది. మూడు లక్షల లోపు జనాభా ఉన్న నగరాలలోని పోటీలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వితీయ బహుమతిని పొందింది.

2021 సం.లో భారత ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించినస్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో కూడా తెలంగాణలోని పట్టణ స్థానిక సంస్థలు గుర్తించబడి సన్మానించ బడినాయి. పటం 14.1 లో రాష్ట్రం వివిధ కేటగిరీలలో గెలిచిన అవార్డులు మరియు బిరుదులు.

14.2.2 తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ అనుమతి మరియు స్వయం ధృవీకరణ వ్యవస్థ (TS-bPASS)

పరిపాలనా పరమైన భారాలను తొలగించడానికి ప్రభుత్వ నిబద్ధత కొత్త భవనాల అభివృద్ధికి కూడా విస్తరించింది. 2020లో ప్రభుత్వ భవనాల లేఔట్లను ఆమోదించడానికి TS-bPASSను ప్రవేశపెట్టింది. ఎటువంటి సంప్రదింపులతో పని లేకుండా పూర్తిగా ఆన్లైన్ సేవలను అందించడానికి దేశంలో ఇదే మొదటి ప్రక్రియ కావడం గమనార్హం. ఇది భవనాల విస్తృత కేటగిరీల వర్గీకరణ పై ఆధారపడి, భవనాల డిజైన్లను ఆమోదించే ఏక గవాక్ష వ్యవస్థ (సింగిల్విండో వ్యవస్థ). డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ స్థానంలో టి ఎస్-బి పాస్ తేవడం జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్ మరియు గ్రౌండ్ ప్లస్ వన్ ఫ్లోర్ నివాస భవనాలకు బిల్డింగ్ పర్మిషన్ పొందే అవసరాన్ని నూతన నిబంధనలు తొలగించాయి. ఆన్లైన్ దరఖాస్తు ద్వారా తాత్కాలిక లేఅవుట్ అప్రూవల్ ను ఇవ్వడం జరుగుతుంది. భూ వినియోగ సర్టిఫికేట్ మరియు ల్యాండ్ కన్వర్షన్ సర్టిపికెట్ల ప్రాసెసింగ్ ను కూడా అందిస్తుంది.

14.2.3 ఆస్తి పన్ను మాఫీ

కోవిడ్-19 ఆర్థిక భారాలను గుర్తిస్తూ ప్రభుత్వం 2020-21 సం.లో ఆస్తిపన్ను విషయంలో కొన్ని సడలింపులను కల్పించడం జరిగింది దాని వలన ప్రధాన పట్టణ ప్రాంతాలలో పేద

ప్రజల పై భారం తగ్గించారు. వివిధ పన్నుల మినహాయింపు కింద 58.6 లక్షలకు పైగా కుటుంబాలు రూ. 671.58 కోట్ల వరకు ఆస్తి పన్ను మాఫీ పొందినారు.

14.2.4 వైకుంఠ ధామాలు

పార్కింగ్, మరుగుదొడ్లు, వర్షనీటి సంరక్షన నిర్మాణాలు, లైటింగ్, పచ్చదనం మరియు సిసిటివి కెమరాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వార 265 శ్మశాన వాటికలు(వైకుంఠ ధామాలు) అభివృద్ధి చేయబడ్డాయి. ఈ పధకానికి 2021-22 సం.లో ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించింది.

14.2.5 అధునాతన వ్యర్ధ నిర్వహణ పద్ధతులు

నేషనల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ 2018 సం.లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, దేశంలో హైదరాబాద్ అత్యధిక తలసరి పట్టణ వ్యర్థాలను సృష్టిస్తోంది. హైదరాబాదులో రోజుకు ఒక వ్యక్తి 0.57 కిలోగ్రాముల పట్టణ వ్యర్థాన్ని ఉత్పత్తి చేయడం జరుగుతుంది. పట్టణ పల్లపు ప్రాంతాలు మరియు పర్యావరణ వ్యవస్థ పై వ్యర్థాల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అధునాతన చర్యలను చేపట్టింది.

తెలంగాణ ప్రభుత్వం 2021 సం.లో జవహర్ నగర్ నందు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద వేస్టు-టు-ఎనర్జీ (వ్యర్థాల నుండి శక్తి) (WTE) ప్లాంట్ ను ప్రారంభించింది. హైదరాబాదులోని మున్సిపల్ ఘన వ్యర్థాల ద్వారా 63 మెగావాట్ల విద్యుత్ శక్తి ఉత్పత్తి చేయాలన్నది దీని లక్ష్యం. మొదటి దశలో 19.8 మెగావాట్ల ప్లాంటును నిర్వహణలోకి తేవడం జరిగింది. ఇది రోజుకు 1200 టన్నుల వ్యర్థాన్ని వినియోగిస్తుందని భావించడం జరుగుతోంది. మరొక 15 మెగావాట్ల వేస్టు టు ఎనర్జీ (WTE) ప్లాంటును దుండిగల్ లో ఏర్పాటు చేయటానికి నిర్ణయించారు. WTE ప్లాంటు పల్లపు ప్రాంతం పై ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆ ప్రాంతంలో దుర్వాసనను తగ్గిస్తుంది. నేల, మృత్తిక మరియు నీటి కాలుష్యాన్ని నివారిస్తుంది.

మరొక సంఘటనలో, పట్టణ ప్రాంతాల్లో నిర్మాణం మరియు కూల్చివేత(సి &డి) ద్వారా ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను రీసైకిల్ చేసే వసతులను ఏర్పాటు చేయడానికి జిహెచ్ఎంసి, రాంకీ ఎన్విరా తో భాగస్వామ్యం ఏర్పరచుకుంది. ఇప్పటివరకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో జీడిమెట్ల మరియు ఫతుల్లాగూడ వద్ద రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. హయత్ నగర్ మరియు మరో రెండు ప్రదేశాలలో ప్లాంటు నిర్మాణం కాబోతున్నాయి. ఫతుల్లాగూడ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద (సి &డి) వసతులతో ఒకటిగా ఉంది. రెండు ప్లాంట్లు రోజుకు 500 టన్నులకు పైగా వ్యర్థాలను నిర్వహించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. నిర్మాణ వ్యర్థాల నుండి 90% రీసైకిల్ మరియు రికవరీ చేయగలుగుతాయి


సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్ మెంట్ ద్వారా వేయబడిన జాతీయ అంచనాల ప్రకారం ప్రస్తుతం భారత దేశ వ్యాప్తంగా కేవలం 1% నిర్మాణ వ్యర్థం మాత్రమే రీసైకిల్ చేయబడుతుంది. అందువల్ల రాష్ట్రానికి ఇది పెద్ద విజయంగా చెప్పవచ్చు. 2018 ఏప్రిల్ నుండి ఈ ప్లాంట్లలో 15.26 లక్షల మెట్రిక్ టన్నుల (సి &డి) వ్యర్థం సేకరించబడింది. జీడిమెట్ల ప్లాంట్ వద్ద 7.97 లక్షల మెట్రిక్ టన్నులు, ఫతుల్లాగూడ ప్లాంట్ వద్ద 5.38 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది. ఈ ప్లాంట్ల నుండి సి&డి వ్యర్థాన్ని కాలిబాటలు, రోడ్ సబ్ బేస్ లు మొదలగు పలు రకాల నిర్మాణేతర ప్రయోజనాల కోసం వినియోగించడం జరుగుతోంది.

ఈ రంగంలో మూడవ ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (TS-Agros) నుండి వచ్చింది. పట్టణ తెలంగాణ రోజువారీ ప్రాతిపదికన 7,000 మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాన్ని ఉత్పత్తి చేస్తోందని గుర్తించి, సిటీ కంపోస్టును తెలంగాణ లోని మృత్తికల సారాన్ని మెరుగుపరచడానికి ఎరువుగా ఉపయోగించేందుకు, భవాని బయో ఆర్గానిక్ ప్రైవేట్ లిమిటెడ్ & HIMSW లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీఎస్ ఆగ్రోస్ ద్వారానే సిటీ కంపోస్ట్ సరఫరా చేయాలని ప్రభుత్వం అన్ని ఎరువుల కంపెనీలను ఆదేశించింది.

చెత్త సేకరణలో మెరుగుదలకు రాష్ట్రం చేసిన కృషి ఫలితాలు ఇస్తోంది. 2020-21 సం.కు సంబంధించి తెలంగాణలోనే 100% వార్డులు ఇంటింటికి చెత్త సేకరణ వసతులు కలిగి ఉన్నాయని భారత ప్రభుత్వ గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ సమాచారము సూచిస్తోంది.

పటం 14.3


విస్తృత ఉపాది స్థితి, పట్టణ తెలంగాణ (2019-20) సంస్థల ప్రకారం పని చేసే వయోజనుల శాతం



Source: PLFS 2019-20

పటం 14.4

విస్తృత ఉపాది స్థితి, గ్రామ తెలంగాణ (2019-20) సంస్థల ప్రకారం పని చేసే వయోజనుల శాతం



Source: PLFS 2019-20

14.2.6 సమీకృత మార్కెట్లు

పట్టణ స్థానిక సంస్థల్లో మౌలిక వసతులలో లోపాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం మొత్తం 142 పట్టణ స్థానిక సంస్థల్లో సమీకృత కూరగాయలు మరియు మాంసం మార్కెట్లను నిర్మించేందుకు రూ 500 కోట్లు కేటాయించింది. ఈ కేటాయింపు క్రింద 25,000 కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణ స్థానిక సంస్థలు ఒక ఎకరం విస్తీర్ణంలో ఒక సమీకృత మార్కెట్ ను, పెద్ద పట్టణ స్థానిక సంస్థలు 2 ఎకరాలలో విస్తరించి ఉండే మార్కెట్లను పొందుతాయి.5 పట్టణ స్థానిక సంస్థలలో (గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల, ఖమ్మం మరియు ఐజ) ఇప్పటికే మార్కెట్లు నిర్మించబడ్డాయి. మరో 6 పట్టణ స్థానిక సంస్థల లో పనులు జరుగుతున్నాయి. మిగిలిన పట్టణ స్థానిక సంస్థల్లో నిర్మాణ స్థలాలను గుర్తించడం జరిగింది.

14.3 పట్టణ ప్రాంతాలు మరియు ఉద్యోగాలు

ఎక్కువమంది ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస పోవడం వలన, పట్టణ ప్రాంతాలలో వస్తువులు మరియు సేవలకు డిమాండ్ పెరుగుతోంది. ఇది కొత్త సంస్థల అభివృద్ధిని ఆవశ్యకం చేస్తుంది. తద్వారా మరిన్ని ఉద్యోగాలు మరియు శ్రేయస్సు యొక్క సద్గుణ వలయాన్ని సృష్టిస్తుంది. ఈ సద్గుణ వలయం వ్యక్తిగత

డిమాండ్ ద్వారా సృష్టించబడినప్పటికీ, కొత్త వ్యాపారాలను స్థాపించడం మరియు నిర్వహించడం వంటి ప్రక్రియను సులభతరం చేసే సహాయక ప్రభుత్వ విధానాల ద్వారా మాత్రమే ఇది గ్రహించబడి వేగవంతం చేయబడుతుంది.

14.3.1 పట్టణ తెలంగాణలో ఉపాధి

ప్రపంచ బ్యాంకు ప్రకారం, ప్రపంచ జీడీపీలో 80% పట్టణాలలో ఉత్పత్తి అవుతుంది. ఆర్థిక వ్యవస్థలో నూతన ఉపాధి కల్పించే వ్యాపారాలు, సేవలు మరియు సంస్థలకు పట్టణాలు కేంద్రాలు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి స్థితిని సంగ్రహించే రెండు కీలక సూచికలు - కార్మిక శక్తి భాగస్వామి రేటు (LFPR)[1], శ్రామిక జనాభా నిష్పత్తి (WPR)[2]. LFPR ను కార్మిక శక్తిలో జనాభా శాతం గా నిర్వచిస్తారు. కార్మిక శక్తి లో పనిచేస్తున్న (ఉపాధి కలిగి ఉన్న) లేదా పని కోరుతున్న (నిరుద్యోగులు) వారు ఇద్దరూ ఉంటారు. WPR ను మొత్తం జనాభాలో ఉపాధి పొంది ఉన్న వ్యక్తుల శాతంగా నిర్వచిస్తారు. ఆవర్తన కార్మిక శక్తి సర్వేలు (PLFS), 2018 -19 మరియు 2019-20 ప్రకారం పట్టణ తెలంగాణలో పనిచేసే వయస్సు జనాభా యొక్క LFPR 2018-19 లో 53.2% నుండి 2019-20 లో 57.2% కి పెరిగింది. అనగా 4 శాతం పాయింట్లు పెరిగింది. అదనంగా రాష్ట్రంలోని LFPR, జాతీయ పట్టణ LFPR 2018-19(51.6%) మరియు 2019-20 (53.5%) కంటే అధికంగా ఉంది. 2019-20 సంవత్సరంలో 5 దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ రెండవ అత్యధిక పట్టణ LFPR కలిగి ఉంది.


పట్టణ తెలంగాణ లో WPR 2018-19 లో 47.1 % నుండి 2019-20 లో 51% కు పెరిగింది సంవత్సర కాలంలో WPR 3.9 శాతం పాయింట్లు పెరిగింది తెలంగాణ పట్టణ WPR 2019-20 లో జాతీయ పట్టణ WPR (49.6%) కంటే అధికంగా ఉంది.

14.3.1.1 పట్టణ తెలంగాణలో ఉపాధి స్థితి

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని మొత్తము ఉపాధి స్థితిని పోల్చడం, రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో ఉపాధి స్థితిగతులలో పూర్తి వ్యత్యాసాన్ని ప్రతిబింబిస్తుంది.

పటం 14.5

పట్టణ తెలంగాణ లో పని పరిశ్రమ ద్వారా ఉపాధి వాటా - 2019-20



Source: PLFS 2019-20


PLFS 2019-20 నుండి వచ్చిన సమాచారం తెలంగాణలో, లింగత్వంకు అతీతంగా పట్టణ కార్మికులు సాధారణ జీతాలతో కూడిన ఉద్యోగులను కలిగి ఉన్నారని సూచిస్తుంది. లింగ పరంగా గ్రామీణ కార్మికులు స్వయం ఉపాధి లేదా సాధారణ కార్మికులుగా పనిచేసే అవకాశం ఉంది. తెలంగాణలోని పట్టణ ప్రాంత శ్రామిక పురుషులలో 55.2% మంది సాధారణ జీతాలతో కూడిన ఉద్యోగాన్ని కలిగి ఉన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో 11.9% మాత్రమే జీతాలతో కూడిన ఉద్యోగాన్ని కలిగి ఉన్నారు.

1 LFPR is defined as the percentage of population in the labour force. Labour force comprises persons who are either working (employed) or actively seeking work (unemployed).

2 WPR is defined as the percentage of employed persons in the total population.

పటం 14.6

గ్రామీణ తెలంగాణ లో పని పరిశ్రమ ద్వారా ఉపాది వాటా - 2019-20




Source: PLFS 2019-20

అదేవిధంగా పట్టణ ప్రాంత శ్రామిక మహిళల్లో 54.9% మంది జీతాలతో కూడిన ఉద్యోగాలు కలిగి ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 8.4% మంది శ్రామిక మహిళలు మాత్రమే జీతాలతో పని చేసే అవకాశం ఉంది.

పటం 14.7

గ్రామీణ మరియు పట్టణ తెలంగాణలో 2019 జులై -సెప్టెంబర్ లో వేతనాలు పొందే వారిలో నెలవారి సంపాదన



Source: PLFS 2019-20

14.3.1.2 పట్టణ తెలంగాణలో ఉపాధి రంగాల వారి పంపిణీ [3]

పటం14.5 PLFS 2019-20 ప్రకారం తెలంగాణలో పరిశ్రమల వారిగా పట్టణ శ్రామికులకు ఉపాధి స్థితిని చూపుతుంది. 'వర్తకం మరియు ఆటోమొబైల్ మరమ్మతు' అతిపెద్ద ఉపాధికల్పన


3 PLFS classifies industries of work based on the following NIC-2008 classification:
Section A: Agriculture, forestry and fishing, Section B: Mining and quarrying, Section C: Manufacturing, Section D: Electricity, gas, steam and air conditioning supply, Section E: Water supply; sewerage, waste management and remediation activities, Section F: Construction, Section G: Wholesale and retail trade; repair of motor vehicles and motorcycles, Section H: Transportation and storage, Section I: Accommodation and Food service activities, Section J: Information and communication, Section K: Financial and insurance activities, Section L: Real estate activities, Section M: Professional, scientific and technical activities, Section N: Administrative and support service activities, Section O: Public administration and defence; compulsory social security, Section P: Education, Section Q: Human health and social work activities, Section R: Arts, entertainment and recreation, Section S: Other service activities .Section T: Activities of households as employers; undifferentiated goods and services producing activities of households for own use, Section U: Activities of extraterritorial organizations and bodies.

For the purpose of this chapter, in the case of urban areas, Trade and automobile repair includes Wholesale and retail trade; repair of motor vehicles and motorcycles, Administration includes Public administration and defence; compulsory social security, Health & social work includes Human health and social work activities, Professional, scientific and technical activities includes Professional, scientific and technical activities, and all other sectors are as per NIC classification. All NIC sectors other than those with slices on the graph are included within 'Other Services'

For the purpose of this chapter, in the case of rural areas, Trade and automobile repair includes Wholesale and retail trade; repair of motor vehicles and motorcycles, and all other sectors are as per NIC classification. All NIC sectors other than those with slices on the graph are included within 'Other Services'

పటం 14.8


గ్రామీణ మరియు పట్టణ తెలంగాణలో 2019 జులై -సెప్టెంబర్ లో స్వయం ఉపాధి వారి నెలవారి సంపాదన



Source: PLFS 2019-20

పటం 14.9

గ్రామీణ మరియు పట్టణ తెలంగాణలో 2019 జులై -సెప్టెంబర్ లో సాధారణ కూలీల వేతనాలు



Source: PLFS 2019-20

రంగంగా ఉంది. పట్టణ తెలంగాణలోని పని చేస్తున్న వయోజనులందరిలో 25 శాతం పైగా ఉపాధి కల్పిస్తోంది. తదుపరి అత్యధిక ఉపాధి తయారీ రంగం 16.13% కల్పిస్తుంది. ఆ తర్వాత నిర్మాణరంగం (9.06%), రవాణా మరియు స్టోరేజ్ (8.45%) ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణలోని పట్టణ ఉద్యోగాల మొత్తంలో సుమారు 66%సేవల రంగం నుండి వస్తున్నాయి, దీనికి భిన్నంగా గ్రామీణ తెలంగాణలో పని చేస్తున్న వయోజనుల్లో 70.76% వ్యవసాయం, అడవులు మరియు మత్స్య రంగాలలో ఉపాధి పొందుతున్నారు (పటం 14.6).

14.3.1.3 పట్టణ vs గ్రామీణ తెలంగాణలో సంపాదనలు మరియు వేతనాలు

పటం 14.7 గ్రామీణ మరియు పట్టణ తెలంగాణలో వేతనాలు పొందుతున్న జనాభా యొక్క సగటు నెలవారీ ఆదాయాలను పోలుస్తుంది. పట్టణ ప్రాంతాల్లో, వేతనాలు పొందుతున్న శ్రామికులు 55.1% తో అతిపెద్ద శ్రామిక కేటగిరి గా ఉంటారు. రాష్ట్రంలోని గ్రామీణ శ్రామికుల్లో 10.4% మంది వేతనాలు పొందుతున్న శ్రామిక కేటగిరిగా ఉన్నారు. సగటు వేతనాలు పొందుతున్న వ్యక్తి గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో నెలకు 58.3% అధికంగా ఆర్జిస్తుండగా, పట్టణాల్లోని మహిళలు గ్రామీణ ప్రాంత మహిళల కంటే నెలకు రెండింతలు ఎక్కువ సంపాదిస్తున్నారు.

అదే విధంగా మొత్తం పట్టణ శ్రామికులల్లో 32.8% ఉన్న పట్టణ తెలంగాణ స్వయం ఉపాధి వ్యక్తుల సగటు సంపాదన, రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల (గ్రామీణ ప్రాంత శ్రామికుల్లో 54.7%తో స్వయం ఉపాధి పొందే శ్రామికులు అతిపెద్ద కేటగిరిగా ఉంటారు) కంటే 33% అధికంగా ఉంది. పట్టణ స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి పొందుతున్న మహిళల కంటే రెండింతలు ఎక్కువ సంపాదిస్తున్నారు.

సాధారణ కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో శ్రామికశక్తిలో 34.9%, పట్టణ శ్రామికశక్తిలో 12.0% ఉంటారు. 2019 జులై - సెప్టెంబర్

Box 14.1

ప్రధాన స్రవంతి లోకి మార్పు

పట్టణ ప్రాంతాల్లోని నివాసితులకు సరసమైన ధరల్లో వస్తువులు, సేవలు అందిస్తూ వీధి వ్యాపారులు కీలక పాత్ర పోషిస్తారు. తెలంగాణ మున్సిపల్ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ 2020, 2021లో నిర్వహించిన సర్వేల ప్రకారం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 6.04 లక్షల మంది వీధి వ్యాపారులు ఉన్నారు. వీరిలో 85,289 మంది వ్యాపారుల వివరాలు అందుబాటులో ఉన్నాయి. అత్యధిక సంఖ్యలో వీధి వ్యాపారులు (25,855) హైదరాబాద్‌లో ఉన్నారు, తరువాత ఖమ్మం (4,428), నిజామాబాద్ (4,851) ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం వీధి వ్యాపారుల్లో ఈ మూడు జిల్లాల్లోనే 41% పైగా ఉన్నారు.

2020 వరకు అందుబాటులో ఉన్న రాష్ట్రంలోని వీధి వ్యాపారుల వివరాల ప్రకారం 56.2% వ్యాపారులు మగవారు, 43.8% ఆడవారు. 100% వ్యాపారులు ఆధార్ కార్డు కలిగి ఉన్నారు. వ్యాపారుల్లో చాలా మంది పండ్లు, కూరగాయలు (33% పైగా) విక్రయిస్తున్నారు. తరువాత స్థానంలో టైలరింగ్ (4.6%), ఫాస్ట్ ఫుడ్ (4%) ఉన్నాయి.

రాష్ట్రంలో 50% వీధి వ్యాపారులు బ్యాంకు ఖాతా కలిగి ఉన్నారు. రాజన్న సిరిసిల్ల, వరంగల్ గ్రామీణ, సూర్యపేట్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 85% పైగా వ్యాపారులు ఖాతా కలిగి ఉన్నారు. మహిళా వీధి వ్యాపారుల్లో 54.2% బ్యాంక్ ఖాతా కలిగి ఉన్నట్టు తెలుస్తోంది.

రాష్ట్రంలోని వీధి అమ్మకందారులలో 3% మంది స్వయ సహాయక బృందాలకు (SHG) చెందిన సభ్యులు. SHG లతో కలిసిన గరిష్ట అమ్మకం దారులు భద్రాద్రి కొత్తగూడెంలో (23%) ఉన్నారు. హాకర్స్, వీధి వ్యాపారులు అనధికారిక ఆర్థిక వ్యవస్థలో పనిచేస్తున్నందున అధికారిక రుణాలను పొందడం చాలా కష్టం.

వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక సూక్ష్మ ఋణ సౌకర్యం అయిన PM-స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి క్రింద వారిని అధికారిక ఋణ పరిధిలోకి తీసుకురావడానికి వీధి వ్యాపారులపై సమాచార సేకరణను ప్రభుత్వం చేపట్టింది. ఆదాయాన్ని మెరుగుపరుచుకునేందుకు వ్యాపారులకు రుణ ఆంక్షలు ఉంటాయి కాబట్టి, వీధి వ్యాపారులు వారి పరికరాలు నవీనీకరణ చేసుకునేందుకు, కొత్త రంగంలోకి మారడానికి, వారి ఉత్పత్తులు వైవిధ్యపరచడానికి నిధులు సమకూర్చడంలో ఈ కార్యక్రమం సహాయపడుతుంది.

రాష్ట్రంలో భారీ స్థాయి అనధికారిక ఆర్థిక వ్యవస్థను లాంఛనప్రాయం చేయడంలో ఆర్థిక సమిష్టితత్వాన్ని కీలకమని గుర్తించడంతో ఆర్థిక వ్యవస్థ పరిధి, ప్రయోజనాలు విస్తరించడంలో సహాయపడే విధానాలను తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తుంది.

జూన్ 2020లో 3.4 లక్షల మంది వీధి విక్రేతలకు రుణాలు పంపిణీ చేయాలని తెలంగాణ లక్ష్యాన్ని నిర్దేశించింది. చెప్పిన లక్ష్యాన్ని చేరుకోవడమే కాదు నవంబర్ 2021 లో దానిని అధిగమించి దేశంలో మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. మెగా సిటీస్ శ్రేణిలో GHMC మొదటి స్థానాన్ని సాధించింది. వీధి వ్యాపారులకు ఋణ పంపిణీలో ప్రధాన నగరాల విభాగంలో మొదటి స్థానాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కైవసం చేసుకుంది.

లో తెలంగాణలోని సాధారణ కూలీల రోజు వారి సంపాదన గ్రామీణ ప్రాంతాల్లో రూ.281.5 ఉండగా పట్టణ ప్రాంతాల్లో 446.4 గా ఉంది. ఇది స్వయం ఉపాధి మరియు జీతం పొందే శ్రామికుల పట్టణ ఆదాయాల ప్రీమియాన్ని ప్రతిబింబిస్తుంది.

14.3.2 ప్రభుత్వ కార్య క్రమాలు

కొత్త ఉద్యోగాలను సృష్టించే విధానాలను అనుసరించడానికి, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో అవసరమైన కొత్త ఉద్యోగాల సరిపోయేలా నైపుణ్యం లేని వ్యక్తులను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విషయంలో నైపుణ్యాల శిక్షణ మరియు ప్లేస్మెంట్ కార్యక్రమం ద్వారా ప్రజలకు నైపుణ్యాల శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను అందించే కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమం కింద అందించబడిన నైపుణ్యాలు పట్టణ పేదలకు ప్రైవేట్ రంగంలో జీతాలతో కూడిన ఉపాధిని పొందడంలో సహాయపడతాయి. 2021 డిసెంబర్ వరకు ఈ కార్యక్రమం కింద శిక్షణ పొందిన 37,422 మంది అభ్యర్థుల్లో 17,233 మందికి ఉపాధి కల్పించారు.


14.4 పట్టణ ప్రాంతాలు మరియు వాతావరణ మార్పు

భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా వాతావరణ మార్పిడి అంచనా మరియు భారతదేశంలో దాని పర్యవసానాలను 2020లో ప్రచురించింది. భారత దేశ సగటు ఉష్ణోగ్రత 1901 మరియు 2018 మధ్య సుమారు 0.7 డిగ్రీల సెల్సియస్ పెరిగినట్లు పేర్కొంది. ఇంకా, వివిధ అంచనాల క్రింద 2040 మరియు 2070 మధ్య ఉపరితల ఉష్ణోగ్రత 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ పెరుగుతుందని అంచనా వేసింది. కావున, 21వ శతాబ్దం చివరి నాటికి భారతదేశంలో ఉష్ణోగ్రత పెరుగుదల దాదాపు 4.4 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. అదే సమయంలో, తక్కువ వర్షపాతాలు, మరిన్ని కరువులు మరియు సముద్ర మట్టాల పెరుగుదలను కూడా నివేదిక అంచనా వేసింది.

వాతావరణ మార్పిడి అనేది ఒక ప్రపంచ సవాలు అయినందున, దీనిపై పోరాటంలో ప్రపంచవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుంది. ప్రపంచ కార్బన్ డై యాక్సైడ్ ఉద్గారాలలో 75% నగరాల నుండి ఉద్భవిస్తున్నాయని అంచనా వేయడం జరిగింది. ఆ విధంగా, భవిష్యత్ కర్బన ఉద్గారాలను తగ్గించడం, భూతాపాన్ని పరిమితం చేయడానికి సుస్థిర నగరాల సృష్టి మరియు నిర్వహణ కీలకంగా ఉంటుంది.

పటం 14.10

జీహెచ్ఎంసీ గ్రీన్ బడ్జెట్, (2021-22) కింద ఖర్చుల పంపిణీ



Source: GHMC Budget 2021-22

14.4.1 ప్రభుత్వ కార్యక్రమాలు

14.4.1.1 వ్యూహాత్మక నాలా అభివృద్ధి కార్యక్రమం

8 అక్టోబర్ 2021న హైదరాబాద్, పరిసర జిల్లాల్లో రెండు గంటల్లో 100 మి.మీ వర్షపాతం కురిసింది. అక్టోబర్ 2021 వర్షపాతం ఏకైక సంఘటన కాదు. 2020లోనూ హైదరాబాద్‌లో రెండు భారీ అధిక వర్షపాత సంఘటనలు నమోదయ్యాయి. వాస్తవానికి, తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (TSDPS), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ (DES) 2021 నివేదిక ప్రకారం, గత శతాబ్ద కాలంలో హైదరాబాద్ నగరంలో 24 గంటల్లో అత్యధిక వర్షం కురిసిన 5 సందర్భాల్లో నాలుగు గడిచిన రెండు దశాబ్దాలలోనే చోటుచేసుకున్నాయి.

భవిష్యత్తులో వరదలు వచ్చే అవకాశాన్ని తగ్గించడానికి రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో డ్రైనేజీ మౌలిక సదుపాయాలు విస్తరించడం, మెరుగుపరచడం చాలా అవసరం. భవిష్యత్తులో తలెత్తే వరదలకు తగినట్టుగా వరద నీటి పారుదల వ్యవస్థలను రూపొందించాలి. అందువల్ల, నగరంలో ప్రస్తుతం ఉన్న 1.296 కిలోమీటర్ల వరద నీటి కాలువలకు అనుబంధంగా హైదరాబాద్, 26 ఇతర మునిసిపాలిటీలు / మునిసిపల్ కార్పొరేషన్లలో స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం (SNDP) ని ప్రభుత్వం చేపట్టింది.

భవిష్యత్తులో అసాధారణమైన వర్షపాతం కురిసినా అది వరదలకు దారితీయకుండా నగర డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం SNDP లక్ష్యం. నాలాల అభివృద్ధికి, ఈ కార్యక్రమం మొదటి దశలో అధిక ప్రాధాన్యత ప్రాంతాలను గుర్తించేందుకు ప్రభుత్వం రూ. 855 కోట్లు మంజూరు చేసింది. ఈ పథకం కింద 55 ప్రాజెక్టులు ఉన్నాయి.

14.4.1.2 గ్రీన్ బడ్జెట్

ఉపశమన వ్యూహాలతో పాటు అనేక క్రియాశీల చర్యలను కూడా ప్రభుత్వం తీసుకుంది. 2020 నుంచి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు తమ బడ్జెట్లో 10% "గ్రీన్ బడ్జెట్" గా కేటాయించాయి. "గ్రీన్ బడ్జెట్" లక్ష్యం పట్టణ ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో నగర అటవీ అభివృద్ధి, పచ్చదనం పెంచడం, నర్సరీలు, తోటలు ఏర్పాటు చేయడం, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఇది జరుగుతుంది. మొత్తంగా తెలంగాణలోని 142 పట్టణ స్థానిక సంస్థలు 2021-22లో గ్రీన్ బడ్జెట్ కోసం రూ. 590.39 కోట్లు కేటాయించాయి. 2021-22లో జీహెచ్ఎంసీ గ్రీన్ బడ్జెట్ కోసం రూ.306.67 కోట్లు కేటాయించింది. జీహెచ్ఎంసీ ప్రతిపాదించిన ఈ వ్యయానికి సంబంధించిన వివరాలను చిత్రం 14.10లో వివిధ పద్దుల కింద చూడవచ్చు. గ్రీన్ బడ్జెట్ లో ఎక్కువ భాగం కాలనీ పార్కులు (47%) నగర పార్కుల నిర్వహణకు (44%) కేటాయించడం జరిగింది. పబ్లిక్ పార్కుల అభివృద్ధి, నిర్వహణ వల్ల అనేక ప్రయోజనాలు అందుతాయి. ముఖ్యంగా నివాసితులు, పిల్లలకు వినోద ప్రదేశాలుగా నిలుస్తూ నగరంలో పచ్చదనాన్ని పెంచుతున్నాయి.


14.4.1.3 తెలంగాణ రాష్ట్ర వేడి గాలుల కార్యాచరణ ప్రణాళిక

వేడి గాలులు అన్నవి "నిశ్శబ్ద విపత్తు" వలె ఉంటూ రాష్ట్ర ప్రజలు, జంతువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తెలంగాణ ప్రభుత్వపు రెవెన్యూ (విపత్తు నిర్వహణ) విభాగం ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం తెలంగాణలోని 589 మండలాలకు గాను 568 మండలాలు వేడి గాలుల ప్రభావానికి గురవుతున్నాయి. రాష్ట్రంలో వేడి గాలులు చోటుచేసుకున్నప్పుడు సంబంధిత శాఖలు ఎలా తమ పాత్రలు, విధులను మార్చుకోవాలో తెలియజేసే రాష్ట్ర వేడిగాలుల కార్యాచరణ ప్రణాళికను తెలంగాణ ప్రభుత్వం నిర్దేశిస్తుంది.

వేడిగాలుల ప్రభావం నిర్మాణ కార్మికులు, పిల్లలు, స్త్రీలు, వీధి వ్యాపారులు, పేదలు, అణగారిన వర్గాలపై తీవ్రంగా ఉంటుందని ఈ ప్రణాళిక గుర్తించింది. పౌరులందరిపై ముఖ్యంగా అణగారిన వర్గాలపై వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ ప్రణాళిక చర్యలు కూడా సూచిస్తుంది. ఎండ తీవ్రంగా ఉండే సమయంలో

పటం 14.11

తెలంగాణలో ఉపాధి కోసం వ్యక్తుల భాగస్వామ్య రేటు & వెచ్చించే సమయం (2019)



ఆధారం: సమయ వినియోగ భారత సర్వే 2019. జాతీయ గణాంక కార్యాలయం. గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ.

ప్రధాన నగరాల్లో పని వేళలు మార్చడం, వేడిగాలుల సమయంలో ఎలా వ్యవహరించాలనే సమాచారం పంపిణీ చేయడం, పశువుల కోసం వసతి సదుపాయలు, ప్రధాన బస్ స్టాపుల్లో వైద్య బృందాలను మొహరించడం, ఎండ తీవ్రంగా ఉండే సమయంలో లోడ్ షెడ్డింగ్ రీషెడ్యూల్ చేయడం వంటి సూచనలు ఇందులో ఉన్నాయి.

14.4.1.4 వరద సూచనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థ

జాతీయ పర్యవేక్షణ వ్యవస్థల నుండి వచ్చే సమాచారం స్థానిక అధికారులకు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో స్థానికంగా వరద ముప్పును అంచనా వేసేందుకు సరిపోదు. జాతీయ నెట్వర్క్ స్టేషన్లు జలసంబంధ, వాతావరణ అవసరాలకు అనుగుణంగా ఉంటాయి కాబట్టి నెట్వర్క్ సాంద్రత సరిపోదు.

రాష్ట్ర ఏర్పాటు సమయంలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతంలో 33 ఆటోమ్యాటిక్ వాతావరణ కేంద్రాలు (AWS లు) ఉన్నాయి. వీటి పరిధి 10x10 కి.మీ. హైదరాబాద్‌లో వరద అంచనా హెచ్చరిక వ్యవస్థ యొక్క ఖచ్చితత్వం, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వ ప్రణాళిక విభాగం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) కి చెందిన డాక్టర్ కపిల్ గుప్తా సిఫార్సుల మేరకు GHMC లో 99 కొత్త ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (AWS లు) ఏర్పాటు చేసింది. వీటితో మొత్తం AWS ల సంఖ్య 132కి పెరిగింది.

తెలంగాణలో AWSల పరిధి ఇప్పుడు 2x2 కి.మీ. కి మెరుగుపడింది. ఇవి వర్షపాత వివరాలు (మి.మీ), ఉష్ణోగ్రత (డిగ్రీ సెల్సియస్), తేమ (9%), గాలి దిశ, గాలి వేగానికి సంబంధించిన సమాచారమును గంట గంటకు అందిస్తాయి. ఈ స్టేషన్ల నుంచి అందే సమాచారమును GSM టెక్నాలజీ ద్వారా తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ (TSDPS), హైదరాబాద్‌లోని ప్రధాన సర్వర్‌కు బదిలీ చేయడం జరుగుతుంది. నాణ్యత నియంత్రణ తర్వాత రియల్ టైమ్ డేటా, ఉత్పత్తులు వివిధ వినియోగదారులకు అంటే విపత్తు నిర్వహణ కోసం సకాలంలో నిర్ణయాలు తీసుకునే వారికి ఈ సమాచారము పంపిణీ చేయడం జరుగుతుంది.

14.5 పట్టణ ప్రాంతాలలో, లింగత్వం

దేశవ్యాప్తంగా, పురుషులు, స్త్రీల సామాజిక, ఆర్థిక ఫలితాల మధ్య అసమానత ఉందనే విషయం నిరూపితమైంది. పెరిగిన రవాణా సదుపాయాలు, పట్టణ ప్రాంతాలలో మెరుగైన, నాణ్యమైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటం వలన ఆర్థిక వ్యవస్థలో మహిళలు ఎక్కువగా నిమగ్నమవ్వడానికి అవకాశం ఉన్నప్పటికీ వాస్తవ స్థితి దానికి విరుద్ధంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలతో పోల్చితే పట్టణ ప్రాంతాల్లోని మహిళా ఉద్యోగినులు మెరుగ్గా సంపాదిస్తున్నారు. క్రమబద్ధమైన, జీతభత్యాలు పొందే ఉద్యోగాల్లో ఉంటున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలతో పోల్చితే పట్టణ ప్రాంత మహిళలకు ఉపాధి విషయంలో పరిమితులు ఉన్నాయి.

2022లో రాష్ట్రంలోని మొత్తం పట్టణ జనాభాలో 49.7% మంది మహిళలు ఉన్నారని అంచనాలు సూచిస్తున్నందున రాష్ట్రంలో సమానమైన ఫలితాలను సాధించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.

పట్టణ ప్రాంతాల్లో జెండర్ డైనమిక్స్ విభిన్న రీతుల్లో వ్యక్తమవుతుంటాయి. NSO 2019లో నిర్వహించిన టైమ్ యూజ్ ఇన్ ఇండియా సర్వే - గ్రామీణ ప్రాంతాల్లోనే కాక పట్టణ ప్రాంతాల్లోనూ తక్కువ మంది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారని చూపుతోంది. పట్టణ ప్రాంతాల్లో పురుషులు, స్త్రీల మధ్య ఉపాధి అంతరం (గ్రామీణ ప్రాంతాల్లో 24.8% పాయింట్లు ఉంటే పట్టణ ప్రాంతాల్లో 44.9% పాయింట్లు తో చాలా ఎక్కువగా ఉంది. (పటం 14.11 చూడండి). భారతదేశం విషయంలో ఈ ధోరణి మరింత తీవ్రతరం కనిపిస్తోంది. ఉపాధి కార్యకలాపాల్లో పురుషులతో పోల్చితే పట్టణ మహిళలు వెచ్చించే సగటు సమయం 25% తక్కువ ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమయం అంతరం 18% మాత్రమే.

14.5.1 ప్రభుత్వ కార్యక్రమాలు

పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా మహిళల ఆర్థిక ఫలితాలను తగ్గిస్తుందనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ పట్టణీకరణ, ఆర్థిక ప్రగతిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు ప్రారంభించింది. అవి:

- మహమ్మారి సమయంలో 6,603 పట్టణ స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ.36.83 కోట్ల రుణ సదుపాయాన్ని ప్రభుత్వం సమకూర్చింది.

- మహిళల ఆరోగ్యం, పోషణ విషయంలో కుటుంబాలు తక్కువ ఖర్చు చేస్తాయనే విషయాన్ని గుర్తిస్తూ నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ కింద 42 మున్సిపాలిటీలోని మురికివాడల్లో 7,531 మహిళా ఆరోగ్య సమితులను (MAS) ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2020-21లో 2,929 MASల కోసం రూ.1.4 కోట్లు ప్రభుత్వం విడుదలచేసింది.

- బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు మరింత భద్రత కల్పించేందుకు తెలంగాణ పోలీసులు అనేక కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలోని మహిళల భద్రత కోసం బహిరంగ ప్రదేశాల్లో 331 SHE (సేఫ్టీ, హెల్త్, ఎన్విరాన్మెంట్) బృందాలు పనిచేస్తున్నాయి.

- బహిరంగ ప్రదేశాల్లో మహిళలను వేధించే వారి కోసం పోలీసులు కౌన్సెలింగ్‌ను కూడా చేపట్టారు. డిసెంబర్ 2021 వరకు 27.898 దోషులకు కౌన్సెలింగ్‌ను ఇచ్చారు.

- ఇంటిలోనూ, వెలుపల హింసను ఎదుర్కొనే మహిళలకు సాయమందించేందుకు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో భరోసా మద్దతు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగింది.

- జులై 2021లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC) మహిళలు, పిల్లల కోసం రిక్వెస్ట్ స్టాప్‌ల విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది రాత్రి 7:30 గంటల తర్వాత బస్సుల్లో ప్రయాణించే మహిళలకు బస్సు ఎక్కడం, దిగడం కోసం నిర్దేశించిన బస్టాప్‌లలోనే కాకుండా, ప్రయాణంలో ఏ సమయంలోనైనా బస్సును ఆపడానికి వీలు కల్పిస్తుంది. జీహెచ్ఎంసీ రూట్లలో పైలట్ ప్రాతిపదికన ఈ వ్యవస్థను ప్రారంభించారు.

14.6 హైదరాబాద్‌ని అభివృద్ధి చేయడం

తెలంగాణలో అతిపెద్ద నగరం, దేశంలో నాలుగో అత్యధిక జనాభా కలిగిన నగరం హైదరాబాద్. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) పట్టణ సేవలు అందిస్తోంది. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (HMRL), హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (HMWSSB), హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ లిమిటెడ్ (HiMSW), హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) వంటి అనేక ఇతర ఏజెన్సీలు కూడా ప్రాథమిక సేవల్లో నిమగ్నమై ఉన్నాయి.

14.6.1 శాశ్వత, తాత్కాలిక గృహాలు

పట్టణ ప్రాంతాల్లో అధిక జనాభా సాంద్రత భూమి, గృహనిర్మాణ వనరులపై తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తుంది. కాబట్టి పట్టణీకరణలో సురక్షితమైన, సరసమైన గృహాలు అన్నది కీలకం. దీన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన (BPL) నివసించే ఆశ్రయం లేని పేదలకు 2 BHK గృహాలు నిర్మించి ఉచితంగా అందజేస్తారు. పథకం ప్రారంభించిన 2015 సంవత్సరం నుంచి రూ.8598.58 కోట్ల వ్యయంతో లక్ష గృహాలు నిర్మించాలని GHMC లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం లక్ష్యంలో 64,628 – 2BHK ఇళ్ల నిర్మాణం పూర్తయింది, మిగిలిన 35,372 ఇళ్లు మార్చి 2022 నాటికి పూర్తవుతాయి.

ఇటీవల, ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాలోని కొల్లూరులో భారీ 2BHK ప్రాజెక్టు పూర్తి చేసింది. రూ.1422.15 కోట్లతో ఒకే చోట 15,660 ఇళ్లు ఇక్కడ నిర్మించారు. 2019-20లో గృహనిర్మాణం, పట్టణ పేదరిక, మౌలికసదుపాయాల థీమ్ కింద హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (HUDCO), అవార్డ్ ఫర్ బెస్ట్ ప్రాక్టీసెస్ ను గెలుచుకుంది. ఈ గృహ సముదాయంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (STP లు), లిఫ్ట్ లు, ఆటస్థలాలు, జిమ్ములు, వాన నీటి ఇంకుడు గుంతలతో పాటు లిఫ్టులకు పవర్ బ్యాకప్, ఎలక్ట్రికల్ ఉపకరణాలు, వాణిజ్య సముదాయాలు, పార్కింగ్ స్థలం, బాహ్య విద్యుదీకరణ, పైపుల ద్వారా తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ వంటి సదుపాయాలతో (ప్రైవేట్ హౌసింగ్ సొసైటీలతో సమానంగా) ఉన్నాయి. సమీప భవిష్యత్తులో 80,000 మంది ఇక్కడ నివసిస్తారని అంచనా.

శాశ్వత గృహనిర్మాణ పథకాలకు నిధులు అందిచడంతో పాటు హైదరాబాద్ నగరంలోని వైద్య సదుపాయాలు, ఆర్థిక శక్తి నుంచి ప్రయోజనం పొందేందుకు నగరానికి వచ్చిన వారికి తాత్కాలిక వసతి సదుపాయాలు కూడా GHMC ఏర్పాటు చేసింది. నగరంలోని ఆసుపత్రులకు వచ్చే ఆర్థికంగా వెనుకబడిన రోగులు, వారి వెంట వచ్చే సహాయకుల కోసం GHMC నైట్ షెల్టర్లు నిర్మించి, నిర్వహిస్తోంది. 2021-22 నాటికి 862 మందికి వసతి కల్పించేలా ఏడు ఆస్పత్రుల్లో నైట్ షెల్టర్ల నిర్మాణం పూర్తి చేయబడింది.

14.6.2 మురుగునీటి పారుదల, డ్రైనేజీ సదుపాయాలు

పట్టణ ప్రాంతాల్లో మురుగు, చెత్త పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతుంది. ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ హైజిన్ (భారత ప్రభుత్వపు పర్యావరణం, అడవుల మంత్రిత్వ

శాఖ) అంచనాల ప్రకారం పట్టణ తెలంగాణా ఒక్కటే, రోజు 2,660 మిలియన్ లీటర్ల మురుగునీటిని ఉత్పత్తి చేస్తుంది. కాబట్టి, మురుగునీటి నిర్వహణ అన్నది పట్టణ విధానంలో శ్రద్ధ చూపాల్సిన ప్రధాన విషయం.

హైదరాబాద్ నగరంలో ఔటర్ రింగ్ రోడ్ లోపలి ప్రాంతం, అంటే దాదాపు 1,492 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నీరు, మురుగునీటి సేవలను HMWSSB అందిస్తుంది. ప్రధాన నగరం, శివారు గ్రామాలు, బెటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లోని 62 మురుగు శుద్ధి కేంద్రాలను (STP) కవర్ చేసేలా మురుగునీటి మాస్టర్ ప్లాన్‌ను HMWSSB రూపొందించింది. 2021-22లో మూసీ నదికి ఉత్తరాన రూ. 1,230.21 కోట్లతో 8 STP ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూసీ నదికి దక్షిణంగా రూ.1,355.13 కోట్లతో మరో 6 STP ల నిర్మాణ పనులు కూడా మంజూరయ్యాయి. ORR సమీపంలోని గ్రామాల్లో మలం, మురుగు శుద్ధి చేసేందుకు 3 ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణాన్ని HMWSSB చేపట్టింది.

HMWSSB కృషి ఫలితంగా భారత ప్రభుత్వపు గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి ఆగస్టు 2021లో వాటర్ ప్లస్ నగరం అనే బిరుదును GHMC అందుకుంది. బహిరంగ మలవిసర్జన రహిత (ODF) నగరం అనే గుర్తింపును కూడా నగరం కైవసం చేసుకుంది. అంతకు ముందు సంవత్సరం కూడా నగరం ఈ బిరుదు గెలుచుకుంది. నగరంలోని నీటి వనరులలోకి అసురక్షితమైన లేదా శుద్ధి చేయని నీరు విడుదల కావడం లేదని ఈ గుర్తింపు తెలియజేస్తుంది. అలాగే సెప్టిక్ ట్యాంకులు శుభ్రపరచడానికి తగిన సామర్థ్యం గల వాహనాలు, జెట్టింగ్ యంత్రాలు కూడా ఉన్నాయి.

అదనంగా, GHMC 1,300 కిలోమీటర్ల వరద నీటి కాలువలను నిర్వహిస్తుంది. 2021-22లో కార్పొరేషన్ 803 రీమోడలింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు మంజూరు చేసింది, వీటిలో 247 ప్రాజెక్టులు పూర్తయ్యాయి, ఈ డ్రైన్ లలో పూడిక తొలగించే పనులను GHMC చేపడుతుంది.

14.6.3 అర్డన్ మొబిలిటీ

హైదరాబాదు సహా పట్టణ ప్రాంతాల్లో రాకపోకలకు సంబంధించి రకరకాల ఒత్తిళ్లు ఉంటాయి. ఈ సమస్యలు పరిష్కరించేందుకు వాటిని రెండు వర్గాల క్రింద విభజించవచ్చు. అని వ్యక్తిగత రవాణా అనుభూతి సాఫీగా సాగేలా చూసేందుకు రోడ్లు మెరుగుపరచడం, ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడం.

14.6.3.1 రోడ్ లు , బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ లు

హైదరాబాదులోని ప్రధాన మార్గాల్లో రోడ్డు ప్రమాద మరణాలు, వాహన కాలుష్యాన్ని తగ్గించేలా రహదారి నెట్‌వర్క్ రూపొందించే లక్ష్యంతో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (SRDP) ని GHMC రూపొందించి అమలు చేస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు, వంతెనల నిర్మాణం ఉంటుంది. ఇప్పటి వరకు 22 పనులు పూర్తి కాగా, మరో 25 పనులు పురోగతిలో ఉన్నాయి.

వీటితో పాటు ప్రధాన రహదారుల (3 వరుసల కంటే ఎక్కువ ఉన్న రోడ్లు) నిర్వహణ కోసం కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ (CRMP) కింద ప్రభుత్వం రూ.1,839 కోట్లు మంజూరు చేసింది. ఈ పథకం కింద నిధులు 5 సంవత్సరాల వ్యవధిలో వాయిదాలలో విడుదల చేయడం జరుగుతుంది. 401 మార్గాలు, 7 ప్యాకేజీలను ఈ పథకం కవర్ చేస్తుంది. ఈ పథకం కింద కేటాయించిన మొత్తం నిధుల్లో డిసెంబర్ 2021 వరకు GHMC రూ.594.1 కోట్లు ఖర్చు చేసి మొత్తం 496.8 కి.మీ పొడవైన మార్గాన్ని రీకార్పెట్ చేయడానికి, ఫుట్‌పాత్‌లు, కెర్బులు, సెంట్రల్ మీడియన్, లేన్ మార్కింగ్‌లు, స్వీపింగ్ (యంత్రాల ద్వారా), రోడ్ల వెంట పచ్చదనం నిర్వహణ చేపడుతోంది.

ప్రధాన రహదారులే కాకుండా ఇతర దారుల మరమ్మతులు, నిర్వహణ పనులను కూడా GHMC నిర్వహిస్తుంది. 9,013 కిలోమీటర్లకు పైగా రోడ్లను GHMC నిర్వహిస్తోంది. 2020-21 లో, GHMC 13,000 గుంతలు పూడ్చింది, 2021-22లో మరో 15,230 గుంతలను పూడ్చింది. అదనంగా రూ. 1,123.8 కోట్ల వ్యయంతో దాదాపు 4,560 అదనపు రోడ్డు పనులు మంజూరు చేయడం జరిగింది.

GHMCతో పాటు హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (HRDCL) కూడా రోడ్డు నిర్మాణం, నిర్వహణ పనులు చేపడుతుంది. హైదరాబాద్ నగరంలో రోడ్డులు లేని ప్రాంతాలను రోడ్డుతో అనుసంధానించే పనులను 2021-22లో కార్పొరేషన్ చేపట్టింది మూడు దశల్లో ఈ ప్రాజెక్టుపై రూ. 2,984 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో భాగంగా అనుసంధానం లేని దారులను గుర్తించి హైదరాబాద్ రోడ్లలో ట్రాఫిక్ సమంగా

ఉండేలా చూస్తుంది. రాకపోకలు మెరుగుపరిచేందుకు, ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు, ఆంబులెన్స్, అగ్నిమాపక వాహనాల వంటి అత్యవసర సర్వీసులు వేగంగా రాకపోకలు సాగించేందుకు, రోడ్ల భద్రతను మెరుగుపరిచేందుకు, వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు, నగరంలో విసిరేసినట్టుగా ఉండే ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచి అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ఈ రహదారి లింకులు అతి తక్కువ దూరం ఉండే ప్రత్యామ్నాయ మార్గాలుగా పని చేస్తాయి.

అంతే కాకుండా హైదరాబాద్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం, నిర్వహణకు హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (HGCL) బాధ్యత వహిస్తుంది. 158 కి.మీ మార్గాన్ని రూ.8828 కోట్లతో ఈ మొత్తం కారిడార్ పూర్తి చేయడం జరిగింది. జనవరి 2021 నుంచి ORR పై ఉన్న టోల్ ప్లాజాల నిర్వహణ, రహదారిపై హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ నిర్వహణ బాధ్యతను కూడా HGCL చేపట్టింది. ఇవే కాకుండా జంక్షన్ల సుందరీకరణ, ORR వెంబడి LED లైటింగ్‌ను కూడా HGCL చేపట్టింది.

14.6.3.2 మెట్రో రైల్

హైదరాబాద్ మెట్రో ను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (HMRL) నిర్వహిస్తుంది. 69 కిమీ పరిధిలో అత్యాధునిక, సౌకర్యవంతమైన, అనుకూలమైన రవాణా వ్యవస్థను నిర్వహిస్తుంది. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్య విధానంలో రూ.22,000 కోట్లతో మెట్రో వ్యవస్థను అభివృద్ధిపరచడం జరిగింది.

పట్టణ పరిసరాలను మెరుగుపరిచేందుకు HMRL 57 మెట్రో స్టేషన్ల పరిధిలో పట్టణ పునర్జీవ పనులు చేపట్టింది. ఇందులో నడక దారులు, పచ్చదనం, మెట్రో స్టేషన్లకు సమీపంలో పౌరులకు వినియోగానికి పనికొచ్చే ఫర్నీచర్, సర్వీసు లేన్లు అభివృద్ధిపరచడం ఉన్నాయి.

నాంపల్లిలో HMRL చేపట్టిన కొత్త మల్టీ లెవల్ పార్కింగ్ మార్చి 2022 నాటికి పూర్తవుతుందని అంచనా. అంతే కాకుండా రాయదుర్గ్ టెర్మినల్ స్టేషన్ నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వరకు 31 కి.మీ దూరం మార్గాన్ని నిర్మించే ప్రణాళికలున్నాయి. దీనికి రూ.5,100 కోట్లు ఖర్చవుతుందని అంచనా. అంతే కాకుండా KPHB నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ఖర్చు తక్కువతో, ఎత్తులో ప్రయాణంలో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (BRTS)/మెట్రో నియోకు ప్రణాళికలు ఉన్నాయి.

14.6.4 ఆరోగ్యం, పోషకాహారం

పట్టణ ప్రాంత నివాసితులు సమాజంలో ఉత్పాదక సభ్యులుగా నిలిచేందుకు ఆరోగ్యం, పోషకాహారం మెరుగుపరచడమన్నది పట్టణ విధానంలో కీలక లక్ష్యంగా ఉంటుంది. నగర ఆరోగ్య మౌలికసదుపాయాలకు చేయూత అందించేందుకు తెలంగాణలో అన్నపూర్ణ భోజనం, బస్తీ దవఖానాల ఏర్పాటు జరిగింది.

14.6.4.1 బస్తీ దవఖానాలు

నగర పేదలకు ఉచితంగా ఔషధాలు సహా రోగనిర్ధారణ పరీక్షలు, అరోగ్య సంరక్షణ సేవలందించేందుకు 256 బస్తీ దవఖానాలను GHMC నిర్మించింది. ప్రతీ దవఖానాలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్, సహాయక సిబ్బందితో పాటు ప్రత్యేకంగా పాథాలజీ ల్యాబ్ కూడా ఉంటుంది. ఔట్ పేషెంట్, యాంటీ నాటల్ కేర్, కొవిడ్ 19 వ్యాక్సినేషన్, పిల్లలకు టీకాలు, డయాబెటీస్ వంటి సంక్రమణేతర వ్యాధులు, బ్లడ్ ప్రెషర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, మూత్రపిండాల పనితీరు పరీక్ష, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, పూర్తి రక్త నమూనా వంటి పరీక్షలు ఇందులో చేస్తారు.

14.6.4.2 అన్నపూర్ణ భోజనం

2014 నుంచి రూ.5కే అన్నపూర్ణ భోజనం పేరుతో పోషకాలతో కూడిన ఆహారాన్ని జీహెచ్ఎంసీ అందిస్తోంది. ప్రతీ రోజు మధ్యాహ్నం 45 వేల మందికి ఈ భోజనం అందుతోంది.

మొదటి లాక్‌డౌన్ సమయంలో అన్నపూర్ణ భోజన కేంద్రాలు పూర్తి ఉచితంగా భోజనాలు పంపిణీ చేశాయి. ప్రస్తుతం మొబైల్ వ్యానుల సహా 373 కేంద్రాల ద్వారా మధ్యాహ్నం వేళ అన్నపూర్ణ భోజనం సరఫరా అవుతోంది. రాత్రి వేళల్లో 259 కేంద్రాల ద్వారా పంపిణీ జరుగుతోంది. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి 7,36,69,487 భోజనాలు అందించడం జరిగింది. ఇందులో 2020-21లోనే 2,29,46,080 భోజనాలు ఉన్నాయి. ప్రజా సౌకర్యార్థం అన్నపూర్ణ క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు 32 ప్రదేశాలను జీహెచ్ఎంసీ గుర్తించింది.

14.6.5 వ్యర్థాల నిర్వహణ

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణా బోర్డు ప్రకారం 2020-21 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ రోజు 9,965 టన్నుల ఘనవ్యర్థాలు ఉత్పత్తయ్యాయి. వీటిలో 100% వ్యర్థాలను సేకరించడం జరిగింది. ఇందులో 75.6% శుద్ధి చేయడం జరిగింది. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం కింద GHMC, HiMSW సంయుక్తంగా నగరం లోని మున్సిపల్ పరిధిలో ఘనవ్యర్థాలను హ్యాండిల్ చేస్తున్నాయి. హైదరాబాద్‌లో వ్యర్థాల సేకరణకు నవంబర్ 2020లో ప్రభుత్వం 55 అడ్వాన్సడ్ కాంపాక్టర్లను ప్రవేశపెట్టింది. అలాగే చెత్త కోసం కొత్త ట్రాన్స్‌ఫర్ కేంద్రాలు ప్రారంభించింది. చెత్త నుంచి వచ్చే దుర్గంధాన్ని తగ్గించేందుకు కొత్తగా నిర్మించిన షెడ్లన్నీమూసిఉండేలా డిజైన్ చేయడం జరిగింది. వీటితో పాటు కొత్త తరహా చెత్త సేకరణ వాహనాలను కాల్ సెంటర్ల నుంచి ట్రాక్ చేసే సదుపాయం కూడా ఉంది. ఇవన్నీ కూడా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్ నగర పనితీరును మెరుగుపరచడంలో దోహదపడతాయి. 10 లక్షలకు పైబడిన 48 నగరాల జాబితాలో హైదరాబాద్ నగరం ప్రస్తుతం 13వ స్థానంలో ఉంది.

14.6.6 పచ్చదనం, జీవ వైవిధ్యం

తెలంగాణకు హరితహారం అమలు బాధత్య జీహెచ్ఎంసీ, 'హెచ్ఎండీఏ' కు చెందిన పట్టణ అటవీ విభాగంపై ఉంది. తెలంగాణకు హరిత హారం లక్ష్యం 230 కోట్ల మొక్కలు నాటడం తద్వారా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 24% నుంచి 33% పెంచడం. 132.24 లక్షల విత్తనాలు నాటడం, 113.96 లక్షల మొక్కలను HMDA పంపిణీ చేసింది. తెలంగాణకు హరితహారంలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డుపై HMDA గ్రీన్ కారిడార్లు అభివృద్ధిపరిచింది. అంతే కాకుండా 16 అటవీ బ్లాకుల్లో పార్కులు అభివృద్ధి చేయడంతో పాటు 39 అర్బన్ పార్కులు (ఎన్టీఆర్ గార్డెన్, సంజీవయ్య పార్కు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో పచ్చదనం) నిర్వహిస్తోంది. అలాగే 41 నర్సరీలను అభివృద్ధిపరిచింది.

ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రయత్నాలకు హైదరాబాద్ నగరానికి ప్రపంచ వృక్ష నగరం అనే గుర్తింపును 2020లో FAO అందించింది. ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్, 6వ స్మార్ట్ సిటీస్ ఇండియా ఎక్స్ పో లో గ్రీన్ అండ్ క్లీన్ సిటీ శ్రేణిలో బేగంపేట్ రెయిన్ గార్డెన్ 2021లో అవార్డు అందుకుంది.

14.6.7 పట్టణ ప్రణాళిక

పట్టణ ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధిపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. జనాభా అవసరాలు, పరిమాణ పెరుగుదలకు అనుగుణంగా పట్టణ ప్రగతి ఉండేలా చూడటం దీని ఉద్దేశం. హైదరాబాద్ నగరానికి ప్రణాళిక ఏజెన్సీ HMDA. ప్రణాళిక, సమన్వయం, పర్యవేక్షణ, హైదరాబాద్ మెట్రోపాలిటిన్ ప్రాంతంలో ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి ఇది బాధ్యత వహిస్తుంది. 2021- 22లో కోకాపేట అభివృద్ధికి లేఔట్, ఉస్మాన్ సాగర్ ల్యాండ్‌స్కేప్ పార్క్, మెహిదీపట్నం, ఉప్పల్ లో స్కైవాక్స్ నిర్మాణం, మంగళంపల్లి, బాటసింగారంలో లాజిస్టిక్స్ పార్క్ నిర్మాణం, సంజీవయ్య పార్క్ మరియు బుద్ధ భవన్ మధ్యలో నైట్ బజార్, జల్పల్లి చెరువులో రాక్ గార్డెన్స్ అభివృద్ధి, 20 చెరువుల సుందరీకరణ, వారసత్వ కట్టడాలు, మొదలైన వాటి పునరుద్ధరణ, నిర్వహణ సహా అనేక ప్రాజెక్టులు HMDA చేపట్టింది.

14.6.8 విశ్రాంతి, వినోదం

ఐటీ కేంద్రంగా హైదరాబాద్ నిలవడమే కాదు అద్భుతమైన వినోద సదుపాయలు కూడా కలిగి ఉంది. ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లోని మెట్రోపాలిటన్ నగరాల తరహాలో హైదరాబాద్ నగరాన్ని వినియోగదారుల నగరంగా అభివృద్ధి చేసేందుకు ఈ సదుపాయాలు తప్పనిసరి. నివాసితుల విశ్రాంతికి అవసరమైన పట్టణ ఖాళీ ప్రదేశాలు, ఉద్యానవనాలను ప్రభుత్వం అభివృద్ధిపరిచింది. 2000 సంవత్సరంలో ప్రారంభించిన బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు, హుస్సేన్ సాగర్ చుట్టు బహిరంగ వినోద ప్రదేశాలు రూపొందించేందుకు ఉద్దేశించిన పథకం. చెరువు అభివృద్ధి, చుట్టుపక్కల పర్యావరణ నవీకరణ, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, ఈ ప్రాంతంలో ఏకో టూరిజం ప్రోత్సహించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ప్రాజెక్టు కింద లుంబిని పార్క్, ఎన్టీఆర్ గార్డెన్స్, నెక్లెస్ రోడ్డు, పీపుల్స్ ప్లాజా, సంజీవయ్య పార్కు హుస్సేన్ సాగర్ చెరువు, లేక్ వ్యూ పార్క్ వంటివి ప్రభుత్వం అభివృద్ధిపరిచింది. పౌరుల విశ్రాంతికి ఈ ప్రాంతాలు చక్కని గమ్యస్థానాలుగా నిలవడంతో పాటు చిన్న వ్యాపారులకు జీవనోపాధి వనరుగా నిలుస్తూ ప్రభుత్వానికి ఆదాయాన్ని అందిస్తున్నాయి.

2021లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై జీహెచ్ఎంసీ సండే-ఫన్డే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో మార్కెట్

పట్టిక 14.2

తెలంగాణ లోని జిల్లాల వారీగా పట్టణ స్థానిక సంస్థలు

Municipal corporations

S.No.	District	No. of ULBs	Name of Municipality/Municipal Corporation
1	**Adilabad**	**1**	1. Adilabad
2	**Asifabad**	**1**	2. Kagaznagar
3	**Hyderabad**	**1**	3. **GHMC**
4	**Jagitial**	**5**	4. Dharmapuri 5. Jagityal 6. Koratla 7. Metpalli 8. Raikal
5	**Jangaon**	**1**	9. Jangaon
6	**Jayashankar**	**1**	10. Bhupalpally
7	**Jogulamba Gadwal**	**4**	11. Alampur 12. Gadwal 13. Leeja 14. Waddepalle
8	**Kamareddy**	**3**	15. Banswada, 16. Kamareddy 17. Yellareddy
9	**Karimnagar**	**5**	18. Choppandandi 19. Huzurabad 20. Jammikunta 21. **Karimnagar** 22. Kothapalli
10	**Khammam**	**4**	23. **Khammam** 24. Madhira 25. Sattupalli 26. Wyra
11	**Kothagudem**	**4**	27. Kothagudem 28. Manuguru 29. Palvancha 30. Yellandu
12	**Mahabubabad**	**4**	31. Dornakal 32. Mahabubabad 33. Maripeda 34. Thorrur
13	**Mahbubnagar**	**3**	35. Bhoothpur 36. Jadcherla 37. Mahabubnagar
14	**Mancherial**	**7**	38. Bellampally 39. Cheenur 40. Kyathanpally 41. Luxettipet 42. Mancherial 43. Mandammari 44. Naspur
15	**Medak**	**4**	45. Medak 46. Narsapur 47. Ramayampet 48. Thoopran
16	**Medchal-Malkajgiri**	**13**	49. **Boduppal** 50. Dhammaiguda 51. Dundigal 52. Ghatkesar 53. Gundlapochampally 54. **Jawaharnagar** 55. Kompally 56. Medchal 57. Nagaram 58. **Nizampet** 59. **Peerzadiguda** 60. Pocharam 61.Thumkunta
17	**Nagarkurnool**	**4**	62. Achampet 63. Kalwakurthy 64. Khollapur 65. Nagarkurnool
18	**Nalgonda**	**8**	66. Chandur 67. Chityal 68. Devarakonda 69. Haliya 70. Miryalaguda 71. Nakrekal 72. Nalgonda 73. Nandikonda
19	**Narayanpet**	**3**	74. Kosgi 75. Makthal 76. Narayanpet
20	**Nirmal**	**3**	77. Bhainsa 78. Khanapur 79. Nirmal
21	**Nizamabad**	**4**	80. Armoor 81. Bheemgal 82. Bodhan 83. **Nizamabad**
22	**Peddapalli**	**4**	84. Manthani 85. Peddapalli 86. **Ramagundam** 87. Sulthanabad
23	**Rangareddy**	**16**	88. Adibatla 89. Amangal 90. **Badangpet** 91. **Bandlagudajagir** 92. Ibrahimpatnam 93. Jalpally 94. Kothur 95. Manikonda 96. **Meerpet** 97. Narsingi 98. Pedda-Amberpet 99. Shadnagar 100. Shamshabad 101. Shankarpally 102. Thukkuguda 103. Turkayamjal
24	**Sangareddy**	**8**	104. Ameenpur 105. Andol-Jogipet 106. Bollaram 107. Narayankhed 108. Sadasivapet 109. Sangareddy 110. Tellapur 111. Zaheerabad
25	**Siddipet**	**5**	112. Cherial 113. Dubbaka 114. Gajwel 115. Husnabad 116. Siddipet
26	**Sircilla**	**2**	117.Sircilla 118. Vemulavada
27	**Suryapet**	**5**	119. Huzurnagar 120. Kodada 121. Neredcherla 122. Suryapet 123. Tirumalagiri
28	**Vikarabad**	**4**	124. Kodangal 125. Parigi 126. Tandur 127. Vicarabad
29	**Wanaparthy**	**5**	128. Amarchinta 129. Atmakur 130. Kothakota 131. Pebbair 132. Wanaparthy
30	**Warangal-Rural**	**3**	133. Narsampet 134. Parakala 135. Wardhannapet
31	**Warangal-Urban**	**1**	136. **GWMC**
32	**Yadadri Bhuvanagiri**	**6**	137. Alair 138. Bhongir 139. Choutuppal 140. Mothkur 141. Pochampally 142. Yadagirigutta
33	**Mulugu**	**0**	No ULBs

Source: Municipal Administration & Urban Development Department, GoTS

కార్యకలాపాలు, సరదా ఆటలు, బ్యాండ్లు, ఆర్కెస్ట్రా, ఫైర్ వర్క్, జానపద ప్రదర్శనలు, ఆహార కేంద్రాలు ఉంటాయి. చెరువు చుట్టుపక్కల ప్రాంతాన్ని అభివృద్ధిపరిచి, నవీకరించడం ద్వారా ఇది సాధ్యమైంది. హైదరాబాద్‌లోని కుటుంబాలకు ఈ కార్యక్రమాలు బాగా నచ్చాయి. రాత్రివేళ నిర్వహించే కార్యక్రమాలకు తరలివచ్చే జనాల కారణంగా చిరు వ్యాపారాలకు సంపాదన పెంచుకునే అవకాశం లభిస్తోంది.

14.7 పట్టణ పరిపాలన

1992లో చేసిన 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పట్టణ ప్రాంతాల్లో పౌర సేవలందించడం, నగర ప్రణాళిక, భూవినియోగ నిబంధనల వంటి పరిపాలనపరమైన విధులకు సంబంధించిన బాధ్యతలన్నీ పట్టణ స్థానిక సంస్థలే నిర్వర్తించాలి. పట్టణ స్థానిక సంస్థల స్వరూపం, స్థితికి అనుగుణంగా చట్టాలు రూపొందించే బాధ్యత ఆయా రాష్ట్రాలకు ఈ సవరణ కల్పిస్తుంది. జీహెచ్ఎంసీ కాకుండా ఇతర పట్టణ స్థానిక సంస్థలకు పరిపాలనాపరమైన మార్గదర్శకత్వం కోసం తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019ను ప్రభుత్వం రూపొందించింది. పట్టణ స్థానిక సంస్థలు మరింత పాదర్శకంగా, జవాబుదారీతనం, సమర్థంగా ఉండేలా ఈ చట్టం చూస్తుంది. ఈ చట్టానికి అనుగుణంగా గుర్తించిన కొన్ని ముఖ్యమైన రంగాలు:

- పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంచడం, దాని కోసం ప్రత్యేకంగా గ్రీన్ బడ్జెట్‌తో నిధులు కేటాయింపు
- పౌర పాలనను ప్రోత్సహించేందుకు మున్సిపాలిటీల్లో పౌర సేవా కేంద్రాల ఏర్పాటు
- నీటి పొదువు, పారిశుధ్యం మెరుగుపరచడం, నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు డ్రైనేజీ వ్యవస్థను నవీకరించడం.
- సకాలంలో, ఎటువంటి ఇబ్బందుల్లేకుండా భవనాల ధ్రువీకరణ ప్రక్రియ కోసం తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ అనుమతులు, స్వీయ ధ్రువీకరణ వ్యవస్థ (TS-BPASS) - సింగిల్ విండో ఆన్లైన్ వ్యవస్థ ప్రవేశపెట్టడం.

తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కలిపి 142 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. పట్టిక 14.2 లో ప్రతీ జిల్లాలో ఉన్న పట్టణ స్థానిక సంస్థలను చూడవచ్చు. పట్టణ స్థానిక సంస్థలు కాకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వం పట్టణాభివృద్ధి ప్రాదేశిక సంస్థలను (UDA) నోటిఫై చేస్తుంది. పట్టణీకరణ ప్రక్రియ ప్రణాళిక లేకుండా జరగకుండా చూడటంతో పాటు పట్టణీకరణకు తగిన ప్రణాళికకు చేయూత అందించడం ఈ UDA ల ఏర్పాటు యొక్క ఉద్దేశం. ఇందులో మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పన, భూవినియోగం కోసం లే-అవుట్లు, నీటి వినియోగం, పారిశుధ్య సదుపాయాలు, కొత్తగా పట్టణీకరణ ప్రాంతాల్లో రోడ్ మార్గాలు ఉంటాయి. 2014-15 కు ముందు హైదరాబాద్ కోసం HMDA, వరంగల్ కోసం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (KUDA) మాత్రమే తెలంగాణలో ఉన్నాయి. 2014-15 నుంచి 2022 ఫిబ్రవరి వరకు క్రింద ఇవ్వబడిన 8 UDAలు ఏర్పాటు చేయగా, రాష్ట్రంలో మొత్తంగా 10 UDA లు ఏర్పాటయ్యాయి:

- యాదాద్రి- భువనగిరి జిల్లాలో యాదగిరి దేవాలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ
- రాజన్నసిరిసిల్ల జిల్లాలో వేములవాడ దేవాలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ
- కరీంనగర్ కోసం శాతవాహన పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ
- నిజామాబాద్ కోసం నిజామాబాద్ పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ
- ఖమ్మం కోసం స్తంభాద్రి పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ
- సిద్దిపేట కోసం సిద్దిపేట పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ
- మహబూబ్‌నగర్ కోసం మహబూబ్‌నగర్ పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ
- నల్లగొండ కోసం నీలగిరి పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ

14.8 పట్టణాభివృద్ధికి నిధులు

పట్టణాభివృద్ధికి గణనీయ స్థాయిలో ప్రభుత్వ పెట్టుబడి అవసరం. ఫ్లై ఓవర్లు, మెట్రో సర్వీసుల వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి స్థానిక ఆర్థిక వ్యవస్థకు గణనీయ స్థాయిలో ఊతమిస్తాయి. అయితే వాటి నిర్మాణం కోసం నిధులు సమకూర్చడం అన్నది అత్యంత ప్రధాన సమస్య. తెలంగాణలోని స్థానిక పట్టణ సంస్థలకు తమకున్న విస్తృత పన్ను వనరుల ద్వారా లభించే నిధులు ఆయా పట్టణాల అభివృద్ధికి సాయపడుతోంది. వ్యయ విభాగం (ఆర్థిక

Box 14.2

అభివృద్ధికి డ్రోన్లు

డ్రోన్ అన్నది మానవరహిత చిన్న ఎగిరే వాహనం (అన్‌మాన్ట్ ఏరియల్ వెహికిల్ UAV). ఇది తక్కువ ఎత్తులో ఎగురుతూ అమర్చిన సెన్సార్ల ద్వారా చుట్టు పక్కల వాటిని క్యాప్చర్ చేస్తుంది. పట్టణ ప్రాంతాలలో మార్పు తీసుకురాగల సత్తా డ్రోన్లకు ఉంది. దానిలో ఉన్న శక్తిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం 2019లో తెలంగాణ రాష్ట్ర డ్రోన్ విధానాన్ని ప్రకటించింది. నిబంధనలు, తెలంగాణ కోసం డోన్ల ద్వారా లభించే అభివృద్ధి శక్తిని సమతుల్యం చేయడం ఈ విధాన ఉద్దేశం.

పన్ను విధించేందుకు వీలుగా భూవైశాల్యానికి సంబంధించిన లెక్కల విషయంలో డ్రోన్ల ద్వారా గణనీయమైన లాభం ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో ఆస్తి పన్ను వసూళ్లలో ఎదురయ్యే సాధారణ సమస్యలు అధిగమించడంలో డ్రోన్లు బాగా సాయపడగలవు. స్థానిక సంస్థలకు అస్థి పన్ను ప్రధాన వనరుగా (ఉదాహరణకు జీహెచ్ఎంసీ పన్ను ఆదాయంలో ఆస్తి పన్ను ద్వారా వచ్చే మొత్తం 90%) ఉంటాయి. అదే సమయంలో వాటి వలన పరిపాలనపరంగా అధిక భారం కూడా ఉంటుంది. ఆస్తి పన్ను వసూళ్లు అంటే ఆస్తులకు సంబంధించి ప్రాదేశిక ఆస్తుల రికార్డుల నిర్వహణ, అప్డేషన్ ఇమిడి ఉంటాయి. వీటిని సరిగ్గా నిర్వహించకపోతే అది ఆస్తి పన్ను వసూళ్లను తగ్గిస్తాయి.

పట్టణ ప్రాంతాల్లో మ్యాప్స్ అప్డేట్ చేయడంలో ఎదురయ్యే ఆటంకాలను డ్రోన్లు గణనీయంగా తగ్గిస్తాయి. సర్వేయింగ్ టెక్నిక్స్ ను ఇవి తక్కువ ఖర్చు పరిష్కారాలు అందిస్తాయి. అలాగే పరిమాణం, సామర్థ్యం, నగరంలోని వివిధ భవనాల ఉపయోగరీతిని తేల్చడం ద్వారా భూవినియోగ సంబంధిత డేటాను అందిస్తాయి. ఈ డేటాను ఆధారం చేసుకొని స్థానిక ప్రభుత్వాలు తమ ఆస్తి పన్ను వసూళ్లను గణనీయ స్థాయిలో పెంచుకోవచ్చు.

ఆస్తి పన్ను వసూళ్లలో డ్రోన్ల ఉపయోగం ద్వారా కలిగే ప్రయోజనాలు, ఖర్చు తగ్గించుకోవడంపై బెంగళూరు, హైదరాబాద్ లలో ప్రయోగం జరుగుతోంది.


తన ఆదాయ వనరులు పెంచుకునేందుకు ఇతర జీఐఎస్ పరికరాలతో పాటు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఛత్తీస్‌గఢ్ చెందిన రాయపూర్ మున్సిపల్ కార్పొరేషన్ (RMC) ఉపయోగించింది. ఈ క్రమంలో ఆస్తి యాజమాన్యాన్ని మదింపు చేసేందుకు ఇంటి ఇంటి సర్వేతో పాటు డిజిటల్ మ్యాపులు, నగరవ్యాప్తంగా. డ్రోన్లు తీసిన ఏరియల్ షాట్స్‌ను RMC ఒక్కటిగా చేసింది. అంతే కాదు ఆస్తి పన్ను సేకరణ ప్రక్రియను డిజిటైజ్ చేసేందుకు మొబైల్ యాప్స్ అందించాలని ఒక బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రయత్నం సానుకూల ఫలితాలు తీసుకువచ్చింది. మదింపు చేసిన ఆస్తులు సంఖ్య 1.5 రెట్లు పెరిగింది. దీంతో మొత్తం ఆస్తి పన్ను డిమాండ్ రూ.83 కోట్ల నుంచి రూ139 కోట్లకు పెరిగింది.

ఆధారం: అవస్తి ఆర్. నాగరాజన్స, ఎం & డైనింగర్, కె.డబ్యూ (2021) భారతదేశంలో ఆస్తి పన్నుల తీరు: ఆదాయ పనితీరును ప్రభావితం చేస్తున్న సమస్యలు, సంస్కరణలకు సూచనలు, భూవినియోగ విధానం, 110. 104539

పటం 14.12

జిహెచ్ఎంసి మొత్తం బడ్జెట్లో వివిధ ఆదాయ వనరుల వాటా (2021-22)

Total revenues : Rs. 6,757 crore



Source: GHMC Budget 2021-22

మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం) నిర్దేశించిన సంస్కరణలు చేపట్టడంతో జనవరి 2021లో ఇతర రాష్ట్రాల (రాజస్తాన్, గోవా, కేరళ ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్) సరసన తెలంగాణలోని పట్టణ స్థానిక సంస్థలు చేరాయి. ఇది చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే రేట్లను బట్టి ఆస్తి పన్ను రేట్ల ఫ్లోర్ రేట్లు మార్చడంలో దోహదపడుతుంది. దీని ద్వారా పట్టణ స్థానిక సంస్థలు తమ ప్రాంతాల్లో ఆరోగ్యం, పారిశుధ్యం మెరుగుపరిచేందుకు నిధులు సమీకరించేందుకు అనుమతిస్తుంది. అంతే కాదు, ఈ రేట్లను క్రమానుగతంగా పెంచేందుకు ఒక యంత్రాంగాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

14.8.1 గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC)

రాష్ట్రంలో అతి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ, మొత్తం 79 లక్షల జనాభా ఉన్నారు. 2021-22 సంవత్సరంలో జీహెచ్ఎంసీ రూ.5,600 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించింది. మూడు వనరుల ద్వారా జీహెచ్ఎంసీకి నిధులు అందుతాయి. అవి పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయం, మూలధన గ్రాంట్లు.

GHMC కి సమకూరే మొత్తం ఆదాయం లో 37% పన్నుల రూపంలో వస్తుంది. (పటం 14.12) ఈ పన్ను వసూళ్లలో 90% పైగా కార్పొరేషన్ విధించే ఆస్తి పన్ను నుంచి వస్తుంది. డిసెంబర్ 2021 వరకు, GHMC 2021-22లో రూ.1,047.45 కోట్లు ఆస్తి పన్ను రూపంలో వసూలు చేసింది. పన్నేతర ఆదాయంలో ప్రధానంగా జీహెచ్ఎంసీ పరిధిలోని ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ప్రకటనల ఫీజులు ద్వారా లభిస్తాయి. మొత్తంగా చూస్తే పన్నేతర ఆదాయాలు GHMC బడ్జెట్లో 15.8% వరకు ఉంటాయి. 2021-22లో, GHMC ప్రకటన ఫీజుల రూపంలో రూ.12.59 కోట్లు, లైసెన్స్ ఫీజుగా రూ.70 కోట్లు వస్తాయని అంచనా వేసింది.

చివరగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించే మూలధన నిధుల నుంచి డబ్బును GHMC పొందుతుంది. ఇవి దాని బడ్జెట్ లో 11.4% పైగా ఉన్నాయి. 2021-22 మధ్య కాలంలో మూలధన నిధుల రూపేణ GHMC రూ.2,012 కోట్లు అందుకోనుంది. ఈ డబ్బులో ఎక్కువ భాగం నిర్దిష్ట పథకాలు లేదా ప్రాజెక్టుల కోసం కేటాయించబడతాయి. ఉదాహరణకు, 2021-22 గ్రాంట్లో సుమారు 62% 2-బిహెచ్కె హౌసింగ్ ప్రాజెక్టుకు కేటాయించడం జరిగింది.

14.8.2 ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు

రాష్ట్రంలో మరో 12 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (GWMC) రెండవ అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్. 8.19 లక్షల జనాభాతో 2021-22లో, GWMC రూ. 559.8 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించింది. GWMC ప్రాథమిక ఆదాయ వనరులు: పన్ను ఆదాయాలు (14.3%), పన్నేతర ఆదాయాలు (18.4%), మూలధన నిధులు (67%).

తరువాత 3.1 లక్షల జనాభా కలిగిన నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉంది. 2020-21 కాలానికి కార్పొరేషన్ రూ. 341.79 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించింది. నిధుల కోసం ప్రధానంగా నాలుగు వనరులను ఆధారం చేసుకొని బడ్జెట్ రూపొందించడం జరిగింది. అవి - పన్ను ఆదాయం (15.5%), పన్నేతర ఆదాయం (11.6%) మూలధన నిధులు (61.5%), డిపాజిట్లు రుణాలు (11.4%).

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనాభా 2.61 లక్షలు. 2020-21 సంవత్సరానికి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రూ. 220.1 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించింది. కార్పొరేషన్‌కు ప్రధాన ఆదాయ వనరులు - పన్ను రసీదులు (18.8%), పన్నేతర రసీదులు (19.66%), మూలధన నిధులు (57.9%).

14.9. ప్రగతి వైపు...

2022 నాటికి తెలంగాణ జనాభా లో 47% పైగా పట్టణ ప్రాంతాలల్లో నివసిస్తారని అంచనా. 2027 నాటికి తెలంగాణ లో ఎక్కువ జనాభా గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే నివసిస్తారు.

కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, విధాన ప్రతిపాదనలపై ప్రయోగాలు చేయడానికి పరిపూర్ణ పర్యావరణ వ్యవస్థతో తెలంగాణలో పట్టణ అభివృద్ధి భవిష్యత్తు అవకాశాలతో నిండి ఉన్నది. ఉదాహరణకు, అనేకమంది ఆర్థిక వేత్తలు పట్టణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించే ఆలోచనను ఇటీవలనే ఆమోదించారు. పట్టణ బహిరంగ ప్రదేశాలను చైతన్యం చేయడానికి ఈ ప్రధకం ఉపయోగపడుతుందనే చెప్పాలి. సాంకేతిక రంగంలో ఆస్తి పన్ను వసూళ్లు మెరుగుపరిచేందుకు రాయ్‌పూర్ వంటి మున్సిపాలిటీలు, బెంగళూరు వంటి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ లు భౌగోళిక సమాచార వ్యవస్థల (GIS) అపారమైన సామర్థ్యాన్ని చూపుతున్నాయి. అదే విధంగా రోడ్లపై రద్దీ తగ్గించడానికి స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ వాడకం, పట్టణ చైతన్యాన్ని మెరుగుపరచడానికి ఆన్-డిమాండ్ సేవలు వంటి వాటిని అన్వేషించేందుకు కావల్సిన విస్తృతి ఉంది. పట్టణ అనుభూతిని మెరుగు పరచేందుకు తెలంగాణ ఐటి హబ్స్, సాంకేతిక నిపుణులు అర్థవంతమైన ఆర్థిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో మార్గదర్శకులుగా వ్యవహరించడానికి చక్కగా సరిపోతారు. తెలంగాణలో పట్టణ అభివృద్ధి, పౌరుల పై దృష్టి కేంద్రీకరించడం వలన మరింత సమగ్ర పట్టణీకరణ కోసం భవిష్యత్తు సిద్ధంగా ఉంటుంది.

అధ్యాయం

15









పాలన (గవర్నెన్స్)

ముఖ్యాంశాలు

- 2014 మరియు 2022 మధ్య దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రతి 1,000 జనాభాకు అత్యధిక సంఖ్యలో ఇ-లావాదేవీలు జరిగిన రాష్ట్రం తెలంగాణ. గత మూడు సంవత్సరాలుగా (2019 నుండి) ఇ-లావాదేవీల సంఖ్యా పరంగా దేశంలోనే రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది.
- 2020లో తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ మరియు సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్ (TS-bPASS)ని సింగిల్ విండో సిస్టమ్‌గా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇది పట్టణ స్థానిక సంస్థలలో (ULBs) భూమి అభివృద్ధి మరియు భవన నిర్మాణ సమయంలో అవసరమైన వివిధ అనుమతులను సమయానుకూల పద్ధతిలో స్వయంగా ప్రాసెస్ చేసే ధృవీకరణ వ్యవస్థ. ఫిబ్రవరి 25, 2022 నాటికి, TS-bPASS కింద 90,412 దరఖాస్తులు స్వీకరించబడి 69.1% దరఖాస్తులు ఆమోదించబడ్డాయి. మిగిలినవి తప్పనిసరి అవసరాలు నెరవేర్చనందున తిరస్కరించబడ్డాయి లేదా ప్రాసెస్ చేయబడుతున్నాయి.
- ప్రభుత్వం 2020లో ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టింది. ఇది వ్యవసాయ భూముల లావాదేవీల కోసం సేవా-రంగం ఆవిష్కరణ. ఇది 100% ముందస్తు స్లాట్ బుకింగ్‌లు, తక్షణ మ్యుటేషన్‌లు మరియు రిజిస్ట్రేషన్‌లను అందిస్తుంది. ఒక సంవత్సరం వ్యవధిలో, పోర్టల్ 8 లక్షలకు పైగా లావాదేవీలను పూర్తి చేసింది.
- ప్రస్తుతం రాష్ట్రంలో 8,51,644 CCTV కెమెరాలు వివిధ పథకాల కింద సున్నితమైన ప్రదేశాలు, కమ్యూనిటీ స్థలాలు మరియు సంస్థల్లో ఏర్పాటు చేయబడ్డాయి. కమ్యూనిటీ CCTV నిఘా ప్రాజెక్ట్ ద్వారా కమ్యూనిటీలు, CCTV ప్రాజెక్ట్‌లో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహిస్తుంది మరియు వారి మెరుగైన భద్రత కోసం సమీపంలోని పోలీస్ స్టేషన్‌లతో అనుసంధానం చేస్తుంది.
- వివిధ విభాగాలలోని ఉద్యోగుల పాత్రలు, పనితీరు మరియు తగిన వనరుల అవసరాలను అధ్యయనం చేయడానికి నలుగురు సభ్యులతో ప్రభుత్వం 2022లో పరిపాలన సంస్కరణల ప్యానెల్‌ను రూపొందించింది.

15.1 ఉపోద్ఘాతము

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) పాలనను "అన్ని స్థాయిలలో దేశం యొక్క వ్యవహారాలను నిర్వహించడానికి ఆర్థిక, రాజకీయ మరియు పరిపాలనా అధికారాన్ని ఉపయోగించడం" అని నిర్వహించింది. పౌరులు మరియు సమూహాలు తమ భావాలను వ్యక్తీకరించడానికి, చట్టపరమైన హక్కులను వినియోగించుకోవడానికి, బాధ్యతలను నెరవేర్చడానికి మరియు వారి వివాదాలకు మధ్యవర్తిత్వం చేసే యంత్రాంగాలు, ప్రక్రియలు మరియు సంస్థల పాలన కలిగి ఉంటుంది. పాలన సూక్ష్మంగా ఉండి సులభంగా గమనించదగినది కాకపోవచ్చు. ఇది ప్రభుత్వ వ్యవస్థలతో పాటు, పౌరులు మరియు సంస్థలకు కూడా విస్తరించి ఉంటుంది.

"సుపరిపాలన (Good Governance)" అనేది అత్యంత ముఖ్యమైనది భాగస్వామ్య, పారదర్శక మరియు జవాబుదారీతనంతో కూడుకొని ఉంటుంది. ప్రజలకు "సుపరిపాలన" అందించాలనే బలీయమైన కాంక్షతో తెలంగాణ ప్రభుత్వం కింది చర్యలు మరియు కార్యక్రమాలను చేపట్టింది:

1. వికేంద్రీకరణ
2. పౌర కేంద్రీకృత పరిపాలన
3. ప్రజా భద్రత, పోలీసింగ్ & ఖైదీల సంక్షేమం.

సుపరిపాలన అందించడం కోసం వివిధ సంస్థలు స్థాపించబడ్డాయి. అదేవిధంగా వివిధ పథకాల అమలు తీరును పరిశీలించడం కోసం 'పర్యవేక్షణ & మూల్యాంకనం' అనే విధానం ద్వారా పథకాల ప్రయోజనాలను అంచనా వేస్తూ, అమలు విధానంలో పారదర్శకత తీసుకురావడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ ఉంది. తద్వారా పథకాల అమలుకు అయ్యే ఖర్చును గణనీయంగా తగ్గించుకోవడంతో పాటు, పెద్ద ఎత్తున కార్యక్రమాలు తిసుకువచ్చి భారీ మార్పుకు శ్రీకారంచేసే ప్రయత్నం నిరంతరం కొనసాగిస్తుంది.

15.2 సుపరిపాలన కోసం వికేంద్రీకరణ

సుపరిపాలన యొక్క ముఖ్య లక్షణం వికేంద్రీకరణ. వికేంద్రీకరణ ద్వారా మారుమూల స్థాయిలో కూడా అధికారాన్ని చేరవేయడంతో సామాన్య ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు వేగంగా చేరడానికి అవకాశం ఉంటుంది. అలాగే ప్రభుత్వ అధికారులతో పాటు పౌర సమాజం కలసి పనిచేయడంతో ప్రభుత్వం ఆశించిన లక్ష్యాన్ని సులువుగా చేరుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారంతో పాటు ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయడానికి మరియు అవసరమైన నిర్ణయాలు త్వరితగతిన చేయడానికి పూర్తిస్థాయి ఆస్కారం ఉంటుంది.

2014 సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రీకరణ అమలు చేయడానికి అనేక రకాలైన సంస్కరణలు తీసుకువచ్చి, స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయడం జరిగింది. పరిపాలనా సౌలభ్యం మరియు ప్రభుత్వం పథకాలను వేగంగా అమలు చేయడానికి, ఉమ్మడి రాష్ట్రంలోని పది జిల్లాలుగా ఉన్న వాటిని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 31 జిల్లాలుగా 2016వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజాభీష్టం మేరకు 2019వ సంవత్సరం లో31 జిల్లాలకు అదనంగా మరో రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, మొత్తం జిల్లాలు 33 నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వికేంద్రీకరణ ద్వారా ప్రజల కేంద్రంగా పరిపాలన కొనసాగిస్తూ, స్థానిక ప్రభుత్వాలు, ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధి గానే కాకుండా ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక ప్రభుత్వాలు కూడా ప్రజల సమస్యల పరిష్కరించడానికి పూర్తి స్వేచ్ఛను మరియు వనరులను సాధ్యమైనంత మేరకు అందిస్తూ వస్తుంది. వికేంద్రీకరణ విధానం

పట్టిక 15.1

రాష్ట్రం లో పరిపాలన విభాగాల వృద్ధి (2015-21)

పరిపాలనా విభాగం	2015	2021	మార్పు
జిల్లాలు	10	33	**23** ↑
రెవెన్యూ డివిజన్లు	42	74	**32** ↑
మండలాలు	464	594	**130** ↑
జిల్లా ప్రజా పరిషత్ లు	9	32	**23** ↑
మండల ప్రజా పరిషత్ లు	438	540	**102** ↑
గ్రామ పంచాయతీలు	8,691	12,769	**4,078** ↑
మున్సిపల్ కార్పొరేషన్లు	6	13	**7** ↑
మునిసిపాలిటీలు	67	129	**62** ↑
కంటోన్మెంటు బోర్డు	1	1	**0** ↔

Source: Directorate of Economics and Statistics, Government of Telangana

మరియు 'ఇ గవర్నెన్స్" ద్వారా అన్ని పరిపాలన విభాగాలను కలుపుతూ రూపొందించడం జరిగింది. పాలనా విభాగాలు అన్ని కూడా పూర్తిస్థాయి సమాచారం మరియు కమ్యూనికేషన్ వ్యవస్థను కలిగి ఉన్నాయి. తద్వారా పరిపాలనా రోజువారి కార్యక్రమాలను నిర్వహిస్తూనే, ఫిర్యాదుల పరిష్కారం మరియు ప్రజలకు నిత్యం అవసరమైన సమాచారాన్ని చేరవేస్తుంది.

రాష్ట్రంలో వికేంద్రీకరణను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చట్టాలను కూడా రూపొందించింది మరియు స్థానిక పాలనా సంస్థలను ఏర్పాటు చేసింది (పట్టిక 15.1).

గ్రామీణ పాలన కోసం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 (2021లో సవరించబడింది), రాజ్యాంగం (73వ సవరణ) చట్టం 1992కి అనుగుణంగా ఏర్పాటు చేసిన ప్రధాన చట్టం. ఎన్నికైన ప్రతినిధులకు అధికారం మరియు వనరుల ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ద్వారా అట్టడుగు స్థాయిలో భాగస్వామ్య పాలనను సులభతరం చేయడం ఈ చట్టం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ చట్టం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు మరియు జిల్లా ప్రజా పరిషత్‌ల ఏర్పాటు మరియు నిర్వహణకు వీలు కల్పిస్తుంది.


అదే విదంగా, 74వ రాజ్యాంగ సవరణ చట్టం, నగరాలు మరియు పట్టణాలలో పరిపాలన యొక్క అత్యల్ప యూనిట్‌గా పట్టణ స్థానిక సంస్థలు (ULBలు) లేదా నగర ప్రభుత్వాలకు అధికారాలను ఏర్పాటు చేయడం, పంపిణీ చేయడం తప్పనిసరి చేసింది. ప్రస్తుతం, రాష్ట్రవ్యాప్తంగా 142 ULBలు మరియు 10 పట్టణ అభివృద్ధి అథారిటీలు (UDA) ఉన్నాయి. మొత్తం 142 ULBలలో, 97 తెలంగాణ పట్టణ ప్రణాళిక చట్టం, 1920 పరిధిలోకి వస్తాయి. రాష్ట్రంలోని మునిసిపాలిటీలు మరియు మునిసిపల్ కార్పొరేషన్‌లను పరిపాలించడానికి ప్రభుత్వం తెలంగాణ మునిసిపాలిటీల చట్టం 2019ని రూపొందించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం, 1955 (2020లో సవరించబడింది) హైదరాబాద్ పట్టణ సముదాయాన్ని నియంత్రిస్తుంది.

15.3 పౌరపాలన

పౌరుల సంక్షేమం మరియు సంతృప్తిని నిర్ధారించే లక్ష్యంతో ఉన్న స్థానిక, రాష్ట్ర లేదా జాతీయ ప్రభుత్వాలకైనా పౌర కేంద్రీకృత సుపరిపాలన కీలకం. పాలనను పౌర ఆధారితంగా మార్చడానికి తెలంగాణ అనేక యంత్రాంగాలను ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలను చేపట్టింది.

పటం 15.1

ప్రతీ 1,000 జనాభాకు ఈ-లావాదేవీలు (జూన్ 2014 నుంచి జనవరి 2022 వరకు)



Source: e-Taal Portal, Government of India

తెలంగాణ ప్రభుత్వం పౌరులకు సేవల అందుబాటును మెరుగుపరచడానికి మరియు సేవలను సకాలంలో అందించడానికి, అలాగే సేవల పంపిణీలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంచడానికి వ్యవస్థ అంతటా ఇ-గవర్నెన్స్ అనుసరించడం ద్వారా సాంకేతికతను ఉపయోగించుకుంది. రైతు బంధు లబ్దిదారులకు మొత్తాలను నేరుగా బదిలీ చేయడం ఒక ఉదాహరణ.

2014 మరియు 2022 మధ్య దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రతి 1,000 జనాభాకు అత్యధికంగా ఇ-లావాదేవీలు జరిగిన రాష్ట్రం తెలంగాణ (చిత్రం 15.1). గత మూడు సంవత్సరాలలో (2019, 2020 మరియు 2021) ప్రతి 1,000 జనాభాకు వార్షిక ఇ-లావాదేవీల సంఖ్య పరంగా రాష్ట్రం స్థిరంగా దేశంలో మూడవ స్థానంలో ఉంది.


15.3.1 మీ సేవ

ప్రజాసేవలను పౌరులకు మరింత చేరువ చేసేందుకు మరియు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రభుత్వ సేవలను పొందేందుకు వీలుగా మీ సేవ ప్రారంభించబడింది. మీ సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన 90 పైగా శాఖల నుండి 800 పైన సేవలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వివిధ రకాలైన సౌకర్యాలను ప్రజలకు నేరుగా అందిస్తుంది.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4,500కు పైగా మీ సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ మీసేవలు సగటున, రోజుకు 1 లక్ష నుండి 1.5 లక్షల లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. విద్యుత్ మరియు టెలిఫోన్ బిల్లుల చెల్లింపులు, పోలీసు ఫిర్యాదులు మరియు పన్ను చెల్లింపు అప్లికేషన్లు పౌరులు చేసే అత్యంత ప్రజాదరణ పొందిన సేవలు. 2021-22 సంవత్సరంలో (సెప్టెంబర్ 2021 వరకు) మీ సేవ 1.11 కోట్ల మంది పౌరులకు సేవలను అందించింది (పటం 15.2).

పటం 15.2

సంవత్సరాలవారీగా మీ సేవా ద్వారా సేవలందుకున్న పౌరుల సంఖ్య



*Up to Sept. 2021
Source: Department of Information Technology, Electronics & Communication, Government of Telangana


2015-16 నుండి మీ-సేవ ద్వారా సేవలలో క్షీణతకు డిజిటల్ చెల్లింపుల యాప్ ల సంఖ్య పెరగటం మరియు రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాల వసతుల వ్యాప్తి పెరగటం కారణంగా చెప్పవచ్చు. మొబైల్ ఫోన్‌ల ద్వారా లావాదేవీలను సులభతరం చేసే ప్రసిద్ధ డిజిటల్ వ్యాలెట్లు, ఇప్పటికే ఉన్న మీ-సేవా వినియోగదారులను అలాగే కొత్త చెల్లింపుదారులను ఆకర్షించాయి. ఏది ఏమైనప్పటికీ, మీ-సేవలు రాష్ట్రవ్యాప్తంగా గణనీయమైన సంఖ్యలో పౌరులకు, ముఖ్యంగా ఇంటర్నెట్ సౌకర్యాలు తక్కువగా లేదా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాల్లోని వారికి సేవలను అందిస్తూనే ఉన్నాయి.

15.3.1.1. T App Folio:

మీ-సేవా 2.0లో భాగంగా తన ఎం-గవర్నెన్స్ (మొబైల్ గవర్నెన్స్) ప్రభుత్వం చొరవ, T-యాప్ ఫోలియో అప్లికేషన్‌ను

పటం 15.3

టి-యాప్ ఫోలియో ద్వారా సేవలందుకుంటున్న పౌరుల సంఖ్య




Source: Department of Information Technology, Electronics & Communication, Government of Telangana

2018లో ప్రారంభించింది. ఇది మీ-సేవ, ప్రాంతీయ రవాణా అథారిటీ సేవలు, రుసుము చెల్లింపులు మరియు బిల్లు చెల్లింపులు వంటి సేవలను పౌరులకు అందించడానికి రాష్ట్రంలో మొబైల్ వినియోగం యొక్క లోతైన వ్యాప్తిని ప్రభావితం చేసే సమీకృత యాప్. ప్రస్తుతం, యాప్ 14.75 లక్షల డౌన్‌లోడ్‌లను కలిగి ఉంది మరియు నెలకు దాదాపు 2 లక్షల లావాదేవీలను నమోదు చేసింది. T-App ఫోలియో 2019-20 మరియు 2020-21 మధ్య సేవ చేసిన పౌరుల సంఖ్యలో 42.04% పెరుగుదలను చూసింది (పటం 15.3).

పటం 15.4

ధరణి పోర్టల్ ద్వారా పూర్తైన లావాదేవీలు (అక్టోబర్ 2020 నుంచి అక్టోబర్ 2021 వరకు)



Note: Others (Number of transactions= 6,183) include partition, General Power of Attorney, Development Agreement-cum-General Power of Attorney (DAGPA), Agreement of sale cum GPA and leases

Source: Revenue Department, Government of Telangana

15.3.2 మెరుగైన భూ రికార్డుల నిర్వహణ

15.3.2.1 ధరణి పోర్టల్

రెవెన్యూ పరిపాలన ప్రక్రియను మరింత పారదర్శకంగా, పౌర స్నేహపూర్వకంగా, విచక్షణ రహితంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం 2020లో ధరణి పోర్టల్‌ను ప్రారంభించింది. ధరణి అనేది వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌లు మరియు మ్యుటేషన్‌ల కోసం ఏక కేంద్ర పరిష్కారాన్ని అందించే సరళమైన మరియు వినియోగ అనుకూల వెబ్ పోర్టల్. నవంబర్ 2021 నాటికి, ధరణి పోర్టల్‌లో 31 లావాదేవీ మాడ్యూల్స్ మరియు 10 సమాచార మాడ్యూల్స్ అందుబాటులో ఉంచబడ్డాయి.

ఈ పోర్టల్ పౌరుల ఇంటి వద్దకే రిజిస్ట్రేషన్‌లను తీసుకువస్తుంది మరియు 100% ముందస్తు స్లాట్ బుకింగ్, తక్షణ మ్యుటేషన్ మరియు రిజిస్ట్రేషన్‌ను అందిస్తుంది. స్టాంప్ డ్యూటీ రుసుము సిస్టమ్ ద్వారా స్వయంగా లెక్కించబడుతుంది. అక్టోబర్, 2020 మరియు అక్టోబర్, 2021 మధ్య ఒక సంవత్సరం వ్యవధిలో పోర్టల్ ద్వారా 8,52,874 లావాదేవీలు పూర్తయ్యాయి (పటం 15.4). పోర్టల్‌లోని మొత్తం లావాదేవీలలో అతిపెద్ద లావాదేవీల వర్గాలుగా 58.9% భూమి 'విక్రయాలు' మరియు 18.6% 'కానుకలు' కలిగి ఉన్నాయి.

15.3.2.2 తెలంగాణ రాష్ట్ర భవన అనుమతి ఆమోదం మరియు స్వయం ధృవీకరణ వ్యవస్థ (TS-bPASS):

TS-bPASS అనేది తెలంగాణ మునిసిపాలిటీల చట్టం, 2019కి అనుగుణంగా స్వీయ ధృవీకరణ వ్యవస్థ ద్వారా పట్టణ స్థానిక సంస్థల (ULBs) ప్రక్రియలో భూ-అభివృద్ధి మరియు భవన నిర్మాణ సమయంలో అవసరమైన వివిధ అనుమతులను ప్రాసెస్ చేయడానికి ప్రభుత్వం ప్రారంభించిన సమీకృత పద్ధతి.

25 ఫిబ్రవరి 2022 నాటికి, TS-bPASS కింద 92,945 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి, వాటిలో 68.64% (63,797) ఆమోదించబడ్డాయి. మిగిలినవి అవసరమైన నిబందనల మేరకు లేనందున తిరస్కరించడం లేదా తదుపరి చర్యలు తీసుకొనబడుతున్నాయి. TS-bPASS ద్వారా అందిన మొత్తం దరఖాస్తుల్లో దాదాపు సగం (49.18%) డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (DT&CP)కి వచ్చినవే ఉన్నాయి. HMDA మరియు GHMCకి వరుసగా 29,161 (మొత్తం 31.37%) మరియు 18,078 (మొత్తం 19.45%) దరఖాస్తులు వచ్చాయి.

మొత్తం ధరఖాస్తులలో, 70% అనుమతుల రేటు తో HMDA ముందుండగా, 68.34% మరియు 67.47% లతో GHMC మరియు DT&CP లు తరువాతి స్థానంలో ఉన్నాయి.

15.3.3 T Wallet

T-Wallet, 2017లో ప్రారంభించబడింది, ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని మొట్టమొదటి డిజిటల్ వాలెట్. దీన్ని ఆన్‌లైన్ బ్రౌజర్‌లు, స్మార్ట్ ఫోన్‌లు, ఫీచర్ ఫోన్‌ల ద్వారా అలాగే 'నో ఫోన్' మోడ్‌లో యాక్సెస్ చేయవచ్చు. T-Wallet ప్రభుత్వ మరియు ప్రైవేట్ లావాదేవీలు రెండింటి కోసం ఉపయోగించవచ్చు. టోల్‌లు, వినియోగాలు మరియు ప్రభుత్వ ప్రయోజనాలు/సబ్సిడీల చెల్లింపుతో సహా 73 విభాగాల్లో 1,032 సేవలను వినియోగదారులు సౌకర్యమైన చోట పొందవచ్చు.

ఫిబ్రవరి 2022 నాటికి, T-Walletలో మొత్తం 12,94,085 మంది వినియోగదారులు మరియు 15,827 మంది వ్యాపారులు నమోదు చేయబడ్డారు మరియు 11,59,179 ప్రభుత్వ మరియు 1,55,27,521 ప్రభుత్వేతర లావాదేవీలు జరిగాయి.

15.3.4 Portability of PDS

తెలంగాణ 2018 నుండి PDS సేవల యొక్క ఇంట్రా-స్టేట్ (లేదా అంతర జిల్లా) పోర్టబిలిటీని కలిగి ఉంది. ఈ సదుపాయం యొక్క సజావు పనితీరును నిర్ధారించడానికి, ప్రభుత్వం ప్రతి చౌకధరల దుకాణానికి ముందుగానే 120% నిత్యవసర వస్తువులను కేటాయించి, తదుపరి కేటాయింపులను తగ్గిస్తుంది.

PDS పోర్టబిలిటీ, కార్డుదారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది, ఎందుకంటే వారు తమ కార్డులు నమోదు చేయబడిన చౌకధరల దుకాణం (FPS) తో సంబంధం లేకుండా సమీపంలోని FPS నుండి PDS సేవలను పొందవచ్చు. అందువల్ల, కార్డుదారులు కొత్త ప్రదేశానికి మారినప్పటికీ (కొత్త రిజిస్ట్రేషన్ అవసరం లేదు), ఏదైనా FPS మూసివేయబడినా లేదా సస్పెండ్ చేయబడినా లేదా సరఫరాను అందించడంలో సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, అవసరమైన వస్తువులు అందరికీ అందజేయబడతాయి. పోర్టబిలిటీ, డీలర్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ పద్ధతులను అభివృద్ధి చేస్తుంది.

అంతర్ రాష్ట్ర పోర్టబిలిటీ: తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లలో 2019లో ప్రజా పంపిణీ వ్యవస్థ యొక్క సమీకృత నిర్వహణ (IMPS) (ఒక దేశం-ఒక రేషన్ పథకం) పథకం ప్రయోగాత్మకంగా ప్రారంభించబడినది. ఈ పథకం ద్వారా జాతీయ ఆహార భద్రతా చట్టం కార్డుదారులందరు వారికి కేటాయించిన ఆహార ధాన్యాలను IMPS కింద ఉన్న ఏ రాష్ట్రంలోనైనా తీసుకోవచ్చు.

15.3.5 ప్రాంతీయ రవాణా అథారిటీ (RTA)లో ఎక్కడైనా-ఎప్పుడైనా సేవలు

పౌరులు ప్రాంతీయ రవాణా కార్యాలయాలను వెళ్ళే పనిలేకుండా ప్రాథమిక RTA సేవలను పొందడానికి ప్రభుత్వం 'ఎక్కడైనా-ఎప్పుడైనా' అనే ఒక m-గవర్నెన్స్ ప్రాజెక్ట్ ప్రవేశపెట్టింది. ఈ ప్రాజెక్ట్ కింద లైసెన్సులు మరియు రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన 71,072 లావాదేవీలు నమోదు చేయబడ్డాయి.

15.3.6 ప్రజావాణి

ప్రజావాణి' అనేది కేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ఇందులో భాగంగా, ప్రతి సోమవారం అన్ని జిల్లాలలో ఫిర్యాదుల పరిష్కార సమావేశాలను నిర్వహిస్తారు. పౌరులు తమ ఫిర్యాదులను ఫోన్ ద్వారా లేదా కాగితంపై చేయవచ్చు, అవి నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించబడతాయి. మొత్తంగా 1 ఫిబ్రవరి 2022 నాటికి 3,68,583 సమస్యలు లేవనెత్తగా వాటిలో 2,97,251 సమస్యలు పరిష్కరించబడ్డాయి.

15.4 ప్రజా భద్రత, పోలీసింగ్ మరియు ఖైదీల సంక్షేమం

శాంతిభద్రతల పరిరక్షణలో, అలాగే ప్రజల భద్రతకు భరోసా ఇవ్వడంలో పోలీసు బలగాలు కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రంలో సంఖ్యాపరంగా మరియు సేవాపరంగా పోలీసు బలగాలను తెలంగాణ ప్రభుత్వం పెంచింది.

పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ

ప్రభుత్వం 'పౌర కేంద్రీకృత ఏకరూప సేవల బట్వాడా యూనిట్లు'గా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోలీస్ స్టేషన్‌లను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 'స్మార్ట్ అండ్ రెస్పాన్సివ్ పోలీస్ స్టేషన్'లుగా ఆధునీకరించింది. నిఘా మరియు పర్యవేక్షణలో సామర్థ్యాన్ని పెంచడం మరియు దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేయడం ఈ పోలీస్ స్టేషన్ల లక్ష్యం. చలనశీలతను పెంచడానికి, ప్రతి పోలీస్ స్టేషన్ కు రెండు 4-చక్రాల మరియు నాలుగు 2-చక్రాల గస్తీ వాహనాలు అందించబడ్డాయి. ఈ పోలీస్ స్టేషన్లలో ఫిట్‌నెస్ సెంటర్లు మరియు హెల్త్ క్లినిక్‌లు వంటి అదనపు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పోలీసు సిబ్బంది డొమైన్ నిపుణులు మరియు రిసోర్స్ పర్సన్ల ద్వారా విస్తృతమైన వృత్తిపరమైన శిక్షణను కూడా పొందుతారు. 2014 మరియు 2020 మధ్య, రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీసు విభాగాలకు చెందిన 22,347 సైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(SCTPC)కు ప్రభుత్వం తొమ్మిది నెలల శిక్షణను అందించడం జరిగినది.

పోలీసు పరిపాలన

పోలీసు పరిపాలనలో పౌరుల ప్రాధాన్యత మెరుగుపరచడానికి, పోలీసు జిల్లాల సంఖ్యను 10 నుండి 20కి మరియు కమిషనరేట్ల సంఖ్యను 2 నుండి 9కి పెంచడం ద్వారా పోలీసు శాఖను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. రాష్ట్రంలో కొత్త జిల్లాలు (2016) ఏర్పడిన తర్వాత మొత్తం 103 పోలీస్ స్టేషన్లు, 29 సర్కిళ్లు, 24 సబ్ డివిజన్లు, 15 జిల్లా పోలీసు కార్యాలయాలు అదనంగా ఏర్పాటు చేయబడ్డాయి.

15.4.1 పోలీసింగ్ కోసం డిజిటల్ సాధనాలు

15.4.1.1 CCTV నిఘా వ్యవస్థ

రాష్ట్రంలో నేర కార్యకలాపాలను నిరోధించడం, గుర్తించడం మరియు తగ్గించడం కోసం, రాష్ట్రవ్యాప్తంగా CCTV కెమెరాల యొక్క బలమైన నెట్‌వర్క్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం 8,51,644 CCTV లతో తెలంగాణ, దేశంలోని అన్ని

రాష్ట్రాల్లో అత్యధిక పబ్లిక్ CCTV కెమెరాలను కలిగి ఉన్న రాష్ట్రంగా నిలిచింది. వాటిలో 90% కంటే ఎక్కువ (మొత్తం 7,76,284) ప్రభుత్వ నిధులు (నేను సైతం పథకం మరియు MP/MLA/MLC నిధులు) మరియు మిగిలినవి కమ్యూనిటీ నిధులతో ఏర్పాటు చేయబడ్డాయి. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ గవర్నమెంట్ (BPRD) నివేదిక 2020 ప్రకారం, దేశంలోని మొత్తం CCTV కెమెరాలలో తెలంగాణ రాష్ట్రంలో 61.3% ఉన్నాయి. 'కమ్యూనిటీ CCTV ప్రాజెక్ట్' ద్వారా, ప్రభుత్వం కమ్యూనిటీలు, CCTV ప్రాజెక్టులో పెట్టుబడి పెట్టి వారి సురక్షిత మరియు భద్రతను పెంపొందించడానికి సమీపంలోని పోలీస్ స్టేషన్‌లతో అనుసంధానం చేస్తుంది.

15.4.1.2 Hawk Eye App

పౌరులు ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరాలు, నేర సమాచారం మరియు పోలీసు సిబ్బంది ఉల్లంఘనలను నివేదించడానికి మరియు పోలీసింగ్‌ను మెరుగుపరచడానికి, సూచనలను అందించడానికి ప్రభుత్వం 'హాక్ ఐ యాప్' అనే మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో 5 లక్షలకు పైగా డౌన్‌లోడ్‌లను కలిగి ఉంది.

15.4.1.3 VERIFAST App

పాసుపోర్టుల తనిఖీ మరియు జారీకి పట్టే సమయాన్ని తగ్గించడానికి ప్రభుత్వం VERIFAST App మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. SMS సందేశ సేవల ద్వారా దరఖాస్తుదారులకు తమ దరఖాస్తు స్థితి గురించి నిరంతరం సమాచారం అందించబడుతాయి. దరఖాస్తు చేసిన సమయం నుండి పాస్‌పోర్ట్ తనిఖీ రిపోర్ట్ జారీ చేయడానికి సగటున పట్టే సమయం దేశంలో 21 రోజులుగా ఉండగా, రాష్ట్రంలో 4 రోజులు మాత్రమే ఉంటుంది .

15.4.2 పోలిసింగ్ మౌలిక సదుపాయాలు

15.4.2.1 కమాండ్ కంట్రోల్ సెంటర్

సేఫ్ అండ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్‌లో ఆధునిక ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ICT) తో కూడిన అత్యాధునిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇది రాష్ట్ర స్థాయి విపత్తు/ సంక్షోభ నిర్వహణ కేంద్రంగా కూడా పనిచేస్తుంది. అట్టడుగు స్థాయి భద్రత మౌలిక సదుపాయాలు, వీడియో నిఘా, రవాణా మరియు ట్రాఫిక్ వ్యవస్థ, జియోస్పేషియల్ టెక్నాలజీలు, అత్యవసర వ్యవస్థ, పౌర సేవల అప్లికేషన్‌లు మరియు రేడియో-ఫ్రీక్వెన్సీకి అనుసంధానించబడిన ICT మరియు సమాచార వ్యవస్థల సహాయంతో ఈ కేంద్రం అత్యవసర పరిస్థితులకు ప్రతిస్పందిస్తుంది.

15.4.2.2 సమీకృత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ
(Integrated Traffic Management System)

ట్రాఫిక్ అనుమతి, రహదారి భద్రత మరియు ప్రజల చైతన్యాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం సమీకృత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ(ITMS)ని ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద వేచి ఉండే సమయాన్ని క్రమబద్ధీకరించడానికి ITMS నుండి అందుకున్న సమాచారాన్ని ట్రాఫిక్ పోలీసులు ఉపయోగిస్తారు. అదనంగా, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు మరియు VIP వాహనాలు వంటి అత్యవసర సేవలను సజావుగా క్లియరెన్స్ చేయడానికి ప్రాధాన్యత గల వాహన నిర్వహణ కోసం ITMS ఉపయోగించబడుతుంది. బ్లాక్ లిస్ట్ వెహికల్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా కావాల్సిన, దొంగిలించబడిన మరియు విడిచిపెట్టిన వాహనాల కోసం సంబంధించిన హెచ్చరికలను కూడా రూపొందిస్తుంది.

కింది వాటి ద్వారా పైన పేర్కొన్న లక్ష్యాలను ITMS నెరవేరుస్తుంది

- ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) ట్రాఫిక్ ఉల్లంఘనలను పసిగడుతుంది మరియు వాహనాల యజమానులకు ఆటోమేటిక్‌గా ఇ-చలాన్‌లను ఉత్పత్తి చేస్తుంది.
- LED వేరియబుల్ మెసేజ్ బోర్డులు (VMB) లైవ్ ట్రాఫిక్ హెచ్చరికలను ప్రచురిస్తాయి. ఇవి ట్రాఫిక్ రద్దీ విషయంలో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను తీసుకోవడానికి సహాయపడతాయి.
- డిజిటల్ పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ ట్రాఫిక్ అవగాహనను సృష్టిస్తుంది మరియు జంక్షన్‌లలో ఉల్లంఘించేవారిని హెచ్చరిస్తుంది.
- ఆటోమేటిక్ ట్రాఫిక్ కౌంటర్ మరియు క్లాసిఫైయర్ (ATCC) వాహనాల సంఖ్యను గణిస్తుంది, తద్వారా అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ (ATCS) ని ఉపయోగించి కారిడార్ ట్రాఫిక్ స్థాయి రద్దీని పర్యవేక్షించడంలో సహాయపడుతుంది.

15.4.3 మహిళల భద్రత

15.4.3.1 షీ టీమ్స్

రాష్ట్రంలోని మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి ప్రభుత్వం భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణ (SHE) బృందాలను ప్రారంభించింది. ఆపదలో ఉన్న మహిళలు వాట్సాప్, డయల్ 100, హాక్ ఐ యాప్, ఇ-మెయిల్ లేదా సోషల్ మీడియా వంటి విభిన్న వ్యవస్థల ద్వారా షీ టీమ్‌లను సంప్రదించవచ్చు. రాష్ట్రంలోని 331 షీ టీమ్‌లు కలిసి 2014 మరియు 2021 మధ్య 37,193 ఫిర్యాదులను స్వీకరించాయి[1]. వీటిలో 22,574 కేసులు (ఎఫ్ఐఆర్‌లు మరియు చిన్న కేసులు) వివిధ సెక్షన్ల కింద బుక్ చేయబడ్డాయి. ఈ బృందం 2020లో 4,687 మరియు 2021లో (నవంబర్ వరకు) 5,145 ఫిర్యాదులను స్వీకరించింది.

15.4.3.2 NRI సెల్‌లు, భరోసా కేంద్రాలు మరియు అత్యవసర ప్రతిస్పందన

NRI/విదేశీ భారతీయ భర్తలు మరియు వారి బంధువులకు వ్యతిరేకంగా మహిళలు దాఖలు చేసిన వివాహ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ పోలీసు తన మహిళా భద్రతా విభాగంలో ఎన్ఆర్ఐ సెల్‌ను ఏర్పాటు చేసింది.

హింస నుండి బయటపడిన మహిళలు మరియు పిల్లల మద్దతు మరియు పరిష్కార కేంద్రాలుగా భరోసా కేంద్రాల స్థాపన పోలీస్ శాఖ యొక్క మరో ముఖ్య చొరవ. ప్రస్తుతం, 6 భరోసా కేంద్రాలు పనిచేస్తుండగా, 7 కేంద్రాల ఏర్పాటు పురోగతిలో ఉన్నాయి. మహిళలు మరియు పిల్లలపై సైబర్ నేరాలకు సంబంధించిన కేసులను వ్యవహరించేందుకు 2021 నవంబర్ 2న హైదరాబాద్‌లోని మహిళా భద్రత విభాగంలో తెలంగాణ పోలీసులు షీ-భరోసా సైబర్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేశారు.

తెలంగాణ పోలీసులు డయల్ 112/100 అత్యవసర ప్రతిస్పందన వ్యవస్తను కూడా "ప్రతిస్పందన సమయాన్ని తగ్గించడం" గోల్డెన్ అవర్ సూత్రానికి అనుగుణంగా ఆధునికీకరించారు.

15.4.4 ఖైదీల సంక్షేమం

ప్రజా భద్రత మరియు సామాజిక న్యాయం అందించడంలో దిద్దుబాటు సంస్థల పాత్రను తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్రంలోని పోలీసు మరియు జైళ్ల శాఖలు సమర్థ న్యాయ సంస్థల ద్వారా నేరస్థులకు చట్టం ప్రకారం శిక్షలు పడేలా చూస్తాయి. అదే సమయంలో, దోషుల రాజ్యాంగ హక్కులను

పటం 15.5

తెలంగాణలో వర్గాలవారీగా జైళ్ళు

సంస్థ	సంస్థల సఖ్య
సబ్ జైళ్లు	24
జిల్లా సబ్ జైలు కార్యాలయాలు	9
జిల్లా జైళ్లు	7
ప్రత్యేక సబ్ జైళ్లు	4
సెంట్రల్ జైళ్లు	3
ఖైదీల వ్యవసాయ కాలనీ	1
SICA, హైదరాబాద్	1
ప్రత్యేక మహిళా జైలు, హైదరాబాద్	1
బోస్టల్ స్కూల్, నిజామాబాద్	1

Source: Department of Home Affairs, Government of Telangana

సమర్థించడం మరియు దిద్దుబాటు శిక్షణ ద్వారా వారిని గౌరవప్రదమైన జీవితానికి తిరిగి తీసుకురావడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రభుత్వానికి బాగా తెలుసు.

తెలంగాణలో 51 జైళ్లు ఉన్నాయి, వాటిలో 24 సబ్ జైళ్లు మరియు 7 జిల్లా జైళ్లు (చిత్రం 15.5).

